# 1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి.



1

గతంలోని ఒక కల వర్తమానము గురించి చెప్తుంది.


2

ఒకనాడు మతి మరుపు విద్వాంసుడు రైలులో ప్రయాణిస్తూ, చదువుటలో మునిగిపోయాడు.

కండక్టర్ వచ్చి, అతన్ని టికెట్ అడిగాడు.

విద్వాంసుడు తన జేబులలో వెదకినా, అది కనుగొనలేకపోయాడు.

మరల వెదకుట మొదలుపెట్టాడు.

అప్పడు కండక్టర్ సానుభూతితో ఫర్వాలేదండి, మీరు దాన్ని కనుగొన్నపుడు కంపెనీకి పంపండి.

అది మీ దగ్గరే వుందని నా నమ్మకం అన్నాడు.

అందుకు విద్వాంసుడు, మీకు తెలియదు.

దాన్ని నేనిప్పడే కనుగొనాలి.

ప్రపంచములో నేనెక్కడికి వెళ్ళాలో తెలుసుకోడానికి నాకా టిక్కెట్ అవసరం అన్నాడు.

ప్రపంచములోని లక్షల ప్రజలు ఈ రాత్రి, ప్రపంచములో మనమెక్కడికి వెళ్తున్నాము? అని ప్రశ్నిస్తున్నారు.

భవిష్యత్తు అగమ్యగోచరంగా వుంది.

వారు కలవరపడుచున్నారు.

మనము యిక ఎంత మాత్రం కలవరపడనవసరము లేదు.

ఇరవై ఐదు వందల సంవత్సరాల క్రితం, ఒక ప్రాచీన రాజుకు వచ్చిన కల ఈ ప్రపంచ చరిత్రను సూచించింది.





3

మనమందరము ప్రతి రాత్రి ఎన్నోసార్లు కలలు కంటామని శాస్త్రజ్ఞులు చెప్తారు.

కాని మనకు వచ్చిన కలలలో మనము గుర్తుంచుకొనము.


4

బహుశ చరిత్రలోనే అతి ప్రాముఖ్యమైన కల, ప్రాచీన రాజ్యమైన బబులోనులో 2,600 సం. క్రిందట జరిగినట్లుగ నమోదైంది.

ఆ కలలోని కథ చక్కగా లభించబడింది.

ఆ కలను కన్న వ్యక్తి చేతనే అది రచించబడింది.

# 1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి.




5

బైబిలులోని దానియేలు గ్రంథము, రెండవ అధ్యాయము ఆ కథను చెప్తుంది.
అయినప్పటికీ, ఆ కలను కన్న వ్యక్తి, శక్తిమంతుడగు రాజైన నెబుకద్నెజరు తాను కన్న కలను మరచిపోయాడు.
అది సామాన్యమైన కలకాదని అతనికి తెలుసు.
ఆ గూఢమైన కలకు అత్యంత ప్రాముఖ్యమైన భావముండే వుంటుందని అతనికి తెలుసు, అతననుకున్నదే నిజం.


6


నెబుకద్నెజరు రాజు నాటి నుండి మొదలుకొని అంత్యదినముల వరకు, ప్రత్యేకించి ఐరోపా మరియు మధ్య ప్రాచ్య దేశాల గురించి ప్రపంచ చరిత్రను మనకు సంక్షిప్తంగా తెలుసుకుందాము.


7

భవిష్యత్తు ఏమైయున్నదో మనకు కనబరిచిన దేవునికి వందనములు.
మొదటి ప్రపంచ సామ్రాజ్యమైన బబులోను ఘనమైనది. అప్పటి నాగరిక ప్రపంచములోని సామ్రాజ్యాలన్నిటిలో ఈ రాజు తన శత్రువులందరిని బలవంతముగా అనిచి వేసి రాజ్యాలన్నిటికి శిరస్సుగా తన రాజ్యాన్ని నిలిపాడు.


8

తన యేలుబడి యందు రెండవ సంవత్సరమున రాజైన నెబుకద్నెజరు తన రాజ్యము ఏంత కాలము నిలుచునోయను ఆలోచనతో పడకపై పరుండెను. ఆ రాత్రి దేవుడు పరలోకము నుండి చూచి, భవిష్యత్తులో జరుగబోవునది కనబరచుటకై ఆ రాజును ఎన్నుకొనెను.


9

ఉదయాన్నే నిద్రనుండి మేల్కొనిన రాజు కలత చెందాడు.
అతనొక కలకన్నాడు, దాని కేదో ప్రాధాన్యత కలదని అతనికి తెలుసు. కాని ఆ కల మాత్రం గుర్తు రాలేదు.
బబులోను దేశస్తులు కలలకెంతో ప్రాధాన్యత నిచ్చేవారు.
రాజు కలను, కలయొక్క భావాన్ని తెలుసుకొనగోరాడు.


10

అతని వద్ద జ్యోతిష్యులు, మాంత్రికులు గారడీ విద్యగలవారు, శకున గాండ్రు ఉన్నారు . వారు తప్పక ఆ కల ఏమైయన్నదో చెప్పగలరు.
ప్రాత: కాలమైనప్పటికి, వారు రాజు ఆస్థానమునకు యొదుట నిలిచినప్పుడు, ఆయన వారిలో

# 1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి.



11

దానియేలు 2 : 3

--- నేనొక కల కంటిని, ఆ కల భావము తెలిసికొనవలెనని నేను మనో వ్యాకుల మొందియున్నాను.

దానియేలు 2 : 3


12

భవిష్యత్తు తమకు తెలునని, జరుగ బోయేది చెప్పగలమని నంటించే వారు కల భావాన్ని వూహించ గలరే తప్ప కల అర్థము వారికి నిజముగా తెలియదు. వారు కాల హరణ్యము చేసిరి. చివరికిలా అన్నారు.



13

దానియేలు 2 : 4

--- రాజు చిరకాలము జీవించుగాక

తమ దాసులకు కల సెలవియ్యుడి, మేము దాని భావమును తెలియజేసెదము. వారి ఆత్మ

విశ్వాసము నశించింది. విసిగిన గర్విష్టి రాజు ఇట్లన్నాడు.



14

దానియేలు 2 : 4

రాజు ఉత్తరమిచ్చి కల్దీయులతో చెప్పినది ఏమనగా, నేను చెప్పిన మాట ఖండితము.




15

కలను, దాని భావమును మీకు తెలియజేయని యెడల మీరు తుత్తునియలుగా చేయబడుదురు.



16

మీ యిండ్లు పెంటకుప్పగా చేయబడును



17

కలను, దాని భావమును తెలియజేసిన యెడల దానములును బహు మానములును మహా ఘనతయు నా సముఖములో నొందుదురు.

# 1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి.



18

బహు మానములు మరియు మహా ఘనత గనక కలను దాని భావమును తెలియ జేయుడి

4 - 6 వచనములు


19

మరల వారు రాజు చేత కలను చెప్పించాలని ప్రయత్నించారు.

వారు వంచకులని రాజు కీపాటికి తెలిసి పోయింది.

అతను మళ్ళీ వారిని బెదిరించాడు.

చివరికి వాళ్ళు అంగీకరించారు.




20

(దానియేలు 2 : 10,11

అందుకు కల్దీయులు ఈ లాగు ప్రత్యుత్తర మిచ్చిరి

భూమి మీద ఏ మనుష్యుడును రాజు అడిగిన సంగతి చెప్పజాలడు.



21

ఏ చక్రవరియు, అధికారియు శకుని గాని యొద్దను, గారడీ విద్య గలవాని యొద్దను, కల్దీయని యొద్దను ఇట్టి సంగతి విచారింపలేదు.



22

--- దేవతలు కాక మరెవరును ఈ సంగతి తెలియ జెప్ప జాలరు.


దేవతల నివాసము శరీరుల మధ్య ఉండవు గదా.

దానియేలు 2 : 10, 11



23

రాజు అత్యాగ్రహము గల వాడై జ్ఞానులందరిని సంహరింప వలెనని తన సైనికులకు ఆజ్ఞ యిచ్చెనని బైబిలు చెప్పుచున్నది.


24

రాజు తన కల, కల భావాన్ని చెప్పవారు లేరు. దానియేలు తన స్నేహితులు జ్ఞానులుగా పరిగణింపబడ్డారు. సైనికులు దానియేలును సంహరించుటకు వచ్చినపుడు, అతడు ఆశ్చర్య పోయాడు. కాని రాజు యొక్క స్వప్న భావమును తెలియ చెప్పటకై జ్ఞానము నొసగుమని, మనుష్యుల మధ్య నివసించని దేవుని సంప్రదించుటకు సమయము కావాలని అడిగాడు.

# 1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి·


25


విధేయుడైన ఈ యువకుని యెడల గల గౌరవముతో రాజు, సృష్టికర్త యైన దేవునితో మాట్లాడుటకు దానియేలుకు సమయమునను(గ్రహించెను·
దానియేలు భుజములపై యెంతటి బాధ్యత మోపబడినది·
ప్రాణాలే గాక, బబులోను లోని జ్ఞానులందరి ప్రాణాలు ప్రమాదములో ఉన్నాయి·
దానియేలు యింటికి వచ్చి, పరిస్థితిని వవరించాడు·


26

వారు బబులోనులో తక్కిన జ్ఞానులతో కూడ నశింపకుండునట్లు ఆ కల యొక్క మర్మవిషయములో పరలోక మందున్న దేవుని కటాక్షము పొందుటకు ఎటువంటి ప్రార్థనా వారు చేసిఉండవచ్చును· అన్యుడైన రాజుకు కలిగిన కలను, దురదృష్టకరమైన గడువునకు ముందు బయలు పరచుమని దేవుని ప్రార్థిస్తున్నారు·



27

దేవుడు అదే రాత్రి దర్శనము చేత ఆ కల మర్మాన్ని దానియేలుకు పరలోక మందున్న దేవుడు వారి ప్రార్థనలు విని గౌరవించుట మానలేదు· కనుక దానియేలు పరలోక మందున్న దేవుని స్తుతించెను·



28

(దానియేలు 2 : 23
మా పితరుల దేవా, నీవు బలమును వివేకమును నాకనుగ్రహించియున్నావు· గనుక నేను నిన్ను స్తుతించుచు ఘనపరచుచున్నాను·



29

మేమడిగిన ఈ సంగతి ఇప్పడు నాకు తెలియదేసి యున్నావు·
రాజు యొక్క సంగతి నివే మాకు తెలియ జేసితివి· వచనము 23·
దానియేలు, హెబ్రీయులైన అతని ముగ్గురు స్నేహితుల హృదయాలు ఎంతగా పులకరించాయో· దానియేలు, సంహారకుడైన అర్యోకునొద్దకు పరిగెత్తాడని బైబిలు చెప్పుచున్నది·



30

(దానియేలు 2 : 24
దానియేలు బబులోనులోని జ్ఞానులను నశింప జేయుటకు రాజు నియమించిన అర్యోకునొద్దకు వెళ్లెను· అతని వద్దకు వెళ్లి ఇట్లనెను·



31

బబులోనులోని జ్ఞానులను నశింపచేయవద్దు· నన్ను రాజు సముఖమునకు తోడుకొని పొమ్ము, నేను ఆ కల, ఆ కల భావమును రాజునకు తెలియ జేసెదననెను·

## 1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి.


32

దానియేలు రాజు సన్నిధిక వచ్చినపుడు, నేబుకద్నెజరు తాను చూచినకలను, దాని భావమును తెలియ జెప్పట అతనికి సాధ్యమా?

అని అడిగెను దానియేలు రాజుకు ఏమని ప్రత్యుత్తర మెచ్చాడో చూద్దాము.



33

(దానియేలు 2 : 27

... రాజడిగిన యీ మర్మము జ్ఞానులైనను, గారడీ విద్యగలవారైనను, శకున గాండ్రయినను, జ్యోతిష్కులైనను తెలియ జెప్పజాలరు.



34


అయితే మర్మములను బయలు పరచగల దేవుడొకడు పరలోక మందున్నాడు, అంత్య దినముల యరదు కలుగబోవు దానిని ఆయన రాజగు నెబుకద్నెజరుకు తెలియ జేసెను

.

27, 28 వచనములు


35

తనకున్న జ్ఞానాన్ని బట్టి దానియేలు అతిశయ పడలేదని గమనించండి. దేవుడు మాత్రమే జరుగబోవు దానిని బయలు పరచగలడని అతనికి తెలుసు.




36

(యెషయా 46 : 9, 10

అతడు యెషయా 46 : 9, 10 చదివాడనుటలో సందేహములేదు.

...దేవుడను నేనే మరి ఏ దేవుడును లేడు.

నేను దేవుడను, నన్ను పోలిన వాడెవడును లేడు.



37

ఆది నుండి నేనే కలుగ బోవు వాటిని తెలియ జేయు చున్నాను.

పుర్వకాలము నుండి నేనే యింక జరుగని వాటిని తెలియ జేయుచున్నాను.


38

ఈ జ్ఞానము దేవుని యెద్దనుండి వచ్చెను. 2,600 సంవత్సరాలకు పైగా నున్న ప్రపంచ చరిత్రను రాజైన నెబుకద్నెజరుకు, మనకు కనబరచుటకు దేవుడు ఈ సంధర్భాన్ని వాడుకున్నాడు.

మొదటిగ, దానియేలు రాజు కల గనుటకు పూర్వము జరినది చెప్తాడు.

# 1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి.



39


( దానియేలు 2 : 29 )

రాజా ప్రస్తుత కాలము గడచిన పిమ్మట ఏమి జరుగునో అనుకొని తాము పడక మీద పరుండి మనోచింత గల వారై యుండగా,



40


మర్మములను బయులు పరచువాడు కలుగ బోవు దానిని తమకు తెలియ జేసెను.



41

(దానియేలు 2 : 31)

తర్వాత, దానియేలు కలను చెప్పున్నాడు. రాజా తాము చూచుచుండగా బ్రహ్మాండమగు ఒక ప్రతిమ కనబడెను.



42


ఈ గొప్ప ప్రతిమ మహా ప్రకాశమును, భయంకరమునైన రూపమును గలదై తమరి యెదుట నిలిచెను.

31 వచనము.



43

అవును, అవును అదే ప్రతిమ. అన్నిటి కంటె ఏత్తైన బ్రహ్మాండమైన ప్రతిమ అని రాజు ఉద్రేకములో పలుకుట మీకు వినిపించుట లేదా? దానియేలు కలను స్పష్టముగా వివరించుటచే, తనకు కలిగిన కల అదేననుటలో నెబుకద్నెజరుకు ఎటువంటి సందేహము లేదు.



44

(దానియేలు 2 : 32)

ఆ ప్రతిమ యొక్క శిరస్సు మేలిమి బంగారము, దాని రొమ్మును భుజములును వెండియు దాని ఉదరము తొడలు ఇత్తడివినై యున్నవి.



45

దాని మోకాళ్లు ఇనుపవియు, దాని పాదములలో ఒక భాగము ఇనుపదియు, ఒక భాగము మట్టిదియునై యుండెను.

## 1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి.



46

తను కలలో చూచినట్లుగానే ప్రతిమను వర్ణిస్తూ దానియేలు చెప్పుచుండగా, నెబుకద్నెజరు ఆశ్చర్యంగా వింటున్నాడు.
తల ప్రకాశవంతమైన బంగారము, రొమ్ము, భుజములు వెండి, ఉదరము, తొడలు ఇత్తడి. మోకాళ్ళు ఇనుము, పాదాలు ఇనుము, మట్టి కలయికతో కూడినవి.




47

( దానియేలు 2 : 34, 35 )
చేతి సహాయము లేక తీయబడిన ఒక రాయిని తమరు చూచారు.




48

ఇనుమును, మట్టియు కలిసిన పాదముల మీద పడి, వాటిని తుత్తునియలుగా విరుగ గొట్టెను.



49

అంతట ఇనుమును మట్టియు ఇత్తడియు వెండియు బంగారమును ఏకముగా దంచబడెను.




50

కళ్లములోని చెత్తవలె కాగా వాటికి స్థలము ఎచ్చటను దొరకకుండ గాలి వాటిని కొట్టుకొనిపోయెను.



51

ఎక్కడి నుండో అతి వేగముగా దొర్లుకుంటూ వచ్చిన రాయి ప్రతిమ పాదాల పైపడి, వాటిని చెదుకగొట్టి, ప్రతిమనంతటిని ధ్వంసంచేసి, మెత్తని ధూళి వలె దంచగ, ఆనవాలు లేకుండ అది గాలికి కొట్టుకొని పోవుట చూచి రాజు ఉలిక్కిపడి వుంటాడు.



52

(దాని యేలు 2 : 35
ప్రతిమను విరుగగొట్టిన ఆ రాయి సర్వ భూతల మంత మహాపర్వతమాయెను.
దాని యేలు 2 : 29-35



53

అవును, దానియేలు, చేతి సహాయము లేక వేయబడిన ఒకరాయి, ప్రతిమను విరుగగొట్టి సర్వభూతల మంత మహా పర్వత మాయెను అని రాజు అని వుంటాడు. కల మొత్తము రాజుకు కలిగిన కల వలెనే వుంది. తాను చూచిన విధంగానే కలలోని ప్రతి వివరాన్నీ ఆ యువకుడు విశదంగా చెప్పినపుడు, నెబుకద్నెజరు యెంతగ అబ్బురపడి వుంటాడో ఊహించండి.


54

ఒక విషయం మాత్రం రాజుకు రూఢిగా తెలిసింది. వేరొకరి కల చెప్పట ఎవరికీ సాధ్యం కాదు. కేవలము దానియేలు మాత్రమే చెప్పగలడు.


55

ఇప్పుడా కలకు తనతో గల సంబంధమేమిటాయని రాజు ఆశ్చర్యపడి వుంటాడు. మనకు కూడ అదే ఆలోచన వస్తుంది.
నెబుకద్నెజరు కల ప్రాముఖ్యమైన ప్రపంచ రాజ్యాల అతని కలలో సూచించబడిన రాజ్యాలు ప్రత్యేకించి ఆధునిక యుగములో ప్రపంచములోని ప్రతిదేశాన్నీ ఏదో విధంగా ప్రభావితం చేశాయి.


56

క్రీస్తుకు 600 సంవత్సరాల పూర్వము గల బబులోను మొదలుకొని లోక అంతము వరకు గల చరిత్రలోని ముఖ్య ఘట్టాలను కొద్ది మాటలలో దేవుడు వివరించాడు. చివరగా, దానియేలు కల యొక్క భావాన్ని వివరించాడు.



57

దానియేలు 2 : 38
దానియేలు రాజువైపు సూటిగా చూస్తూ తామే ఆ బంగారపు శిరస్సు అన్నాడు.
38 వచనము
బబులోను శిరస్సు మేలిమి బంగారుమయమైన రాజ్యము.
ఈ మాటలు విన్నప్పుడు రాజు ముఖముపై సంతృప్తితో కూడిన చిరునవ్వు కన్పించి ఉండవచ్చు.


58

బబులోను సైనిక విజయాలు శిల్పకళా వైభవము వాటికవే సాటి.
బబులోను రాజ్యాన్ని సూచించడానికి బంగారమె సరైన చిహ్నమని చరిత్రకారులు ధృవీకరించారు.




59

బబులోనులోని భవనాలను అలంకరించడానికి బంగారాన్ని విరివిగా వాడేవారు. గొప్పదైన ఆ ప్రాచీన నగరాన్ని గురించి చరిత్రకారుని వర్ణన గమనించండి.





60

ఈ కోట చదరంగాకారములో యున్నది. దాని చుట్టూ కాలువలు తూర్పు దిక్కున వనములతో సుందరముగా వున్నది.





61

దాని ఇత్తడి ద్వారములు, వ్రేలాడే తోటలు, అంతస్తు మీద అంతస్తులు, దాని రెండు రాజ గృహాలు




62

లోకమంతా తన పాదాల చెంత సాష్టాంగ పడిన అసమాన శోభగల రాణి వలె ఉండాలని ఆశించాడు.




63

బంగారు శిరస్సును సూచిస్తున్న రాజ్యానికి సరియైన ముఖ్య పట్టణముగ ఈ నగరం విరాజిల్లింది.
ఉరియా స్మిత్, దానియేలు మరియు ప్రకటన గ్రంథ ప్రవచనాలు
పేజీ 33, 34





64

బబులోనులో వూహకందని వ్రేలాడే తోటలు ప్రాచీన ప్రపంచములోని ఏడు వింతలలో ఒకటి.



65

దానియేలు బబులోనులో పేరు తెచ్చుకోవాలనుకునే తెలివైన రాజకీయ నాయకుడైనట్లైతే అ కీలక భావాన్ని అక్కడితో ఆపేవాడు. దేవుడు ప్రపంచానికి తెలియ పర్చాలనుకున్న వర్తమాన మొకటి దానియేలు వద్ద నుండి, అది తన కాలానికి సంబంధించిన వర్తమానము.



66

దానియేలు 2 : 39

దానియేలు వినయముతో ధైర్యముగా రాజుకిట్లు ప్రకటించాడు. తాము చనిపోయిన తరువాత తమరి రాజ్యము కంటే తక్కువైన రాజ్యమొకటి లేచును.


67

దానియేలు నుండి ఆ మాటలు విన్నప్పుడు రాజు ముఖముపై నున్న సంతృప్తితో కూడిన చిరునవ్వు దుహంకారియైన బబులోను వెంటనే మాయమై వుంటుంది. చక్రవర్తికి ఈ లోకాన్ని మరొక రాజ్యం ఏలగల దన్న ఆలోచన వచ్చివుండదు.



68

నిజానికి, పురావస్తుశాస్త్రజ్ఞులు నెబుకద్నెజరు మాటలు చెక్క బడిన మట్టి పలకలను పురాతన తవ్వకాలలో కనుగొన్నాను.



69

నా పరిపాలన పేరు చిరస్థాయిగ నుండునట్లు, ఎస్గెలా బబులోను కోటలను బలపరచి స్థాపించాను.



70

దానియేలు 4 : 3o

దురహంకారియైన నెబుకద్నెజరు బబులోనును, ఈ మహా విశాల పట్టణము నేను కట్టించినది కాదా? అనుకొనెను అని బైబిలు చెప్పచున్నది.



71

నా బలాధికారమును, నా ప్రభావ ఘనతను కనపరచుటకై నా రాజధాని నగరముగా నేను కట్టించినది కాదా?

దానియేలు 4 : 3o

అయినప్పటికీ, బంగారు రాజ్యమైన బబులోనును తలదన్నే రాజ్యము మరొకటి లేచునని దేవుడు సెలవిచ్చెను. అది జరుగుట చూచుటకై దానియేలు జీవించియుండెను.



72

నెబుకద్నెజరు యొక్క గర్విష్ఠి మనుమడైన బెల్సజరు పాలనలో మాదీయుడైన దర్యావేషు బబులోనును ముట్టడించెను.

1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి.

## 1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి·




73

క్రీ·పూ· 539, అక్టోబరు 13న బంగారు రాజ్యమైన బబులోను



74

నగరము ఎవరి ద్వారా, యెట్లు ఆక్రమించబడుతుందో, ఉన్నదున్నట్లుగా దేవుడు సూచించినట్లు గమనిస్తాము·
బబులోను పతనానికి 200 సంవత్సరాల పుర్వము·





75

(యోషయా 45 : 1)
దేవుడు యోషయా ప్రవక్త ద్వారా అన్నాడు·
అతని పక్షమున జనములను జయించుటకు నేను అతని కుడి చేతిని పట్టుకొని యున్నాను·




76

నేను రాజుల నడికట్లను విప్పెదను, ద్వారములు అతని యెదుట వేరు బడకుండ తలుపులు తీసెదను అని యెహూవా తాను అభిషేకించిన కోరెషను గురించి సెలవిచ్చుచున్నాడు·
యెషయా 45 : 1





77

ఎవరి వలన జరుగుతుందో కూడ దేవుడు చెప్పాడు· మాదీయుడైన కోరేషు వలనే జరుగుతుందని, అతని పుట్టుకకు 150 సంవత్సరాల ముందే చెప్పబడింది·




78

ఎత్తుగ, మందంగానున్న గోడలను పడగొట్టలేని దర్యావేషు మరొక మార్గాన్ని ఎంచుకున్నాడు· పట్టణము మధ్యలో ప్రవహిస్తున్న నదిని దారి మళ్లిస్తాడు· అప్పుడతని సైన్యం నదీ మార్గం గుండా నగరంలోకి వెళ్తుంది· ఎవరో అజాగ్రత్తవలనో లేక ద్రోహము చేతనో లోపలున్న ఎత్తయిన ఇత్తడి ద్వారాలను కాపలా లేకుండా తెరిచి వుంచారు·



79

దర్యావేషు సైనికులు పట్టణములో ప్రవేశించి రాజైన నెబుకద్నెజరు యెరూషలేము పట్టణమును ముట్టడించినప్పుడు తీసుకొని వచ్చిన బంగారు ఉపకరణములలో ద్రాక్షారసమును త్రాగి మత్తులై కొన్ని సంవత్సరముల పూర్వమే సోలోమోను ఆలయములోని సువర్ణోపకరణములను నెబుకద్నెజరు దొంగిలించాడు·


80

బంగారు రాజ్యమైన బబులోను తర్వాత, వెండి రొమ్మును, భుజములును కలిగి, బబులోను కంటె తక్కువైన రాజ్యమొకటి అధికారమునకు వచ్చునని దానియేలు ప్రవచించాడు.


81

మాదీయ పారశీకుల ప్రభుత్వము శోభాయమానమైన బబులోను సామ్రాజ్యము కంటె నిశ్చయముగా తక్కువైనది.
అయినప్పటికి, అది మధ్య ప్రాచ్యాన్ని రెండు శతాబ్దాలు పాలించింది. వెండి రాజ్యానికి పరిమితులుంటాయని దానియేలు ప్రవచించాడు.



82


(దానియేలు 2 : 39)
అటు తరువాత లోకమంత యేలునట్టి మూడవ రాజ్యమొకటి లేచును. అది యిత్తడి వంటిదగును.
దానియేలు 2 : 39
అది నెరవేరిందా? అవును. అలాగే జరిగింది.


83

తెలివైన యువ సేనా నాయకుడు అలెగ్జాండర్ ది గ్రేట్, పరియాకు చెందిన మూడవ దర్యావేషను క్రీ.పూ. 331 లో అర్బెలా యుద్ధములో ఓడించినపుడు యిత్తడి ఉదరమును, యిత్తడి తొడలును గల లోహ ప్రతిమను గూర్చిన ప్రవచనము నెరవేరింది. ఈ మూడవదైన ప్రపంచ సామ్రాజ్యము గ్రీసు.



84

యువకుడైన అలెగ్జాండర్, 25 సం.ల చిరు ప్రాయములోనే, ప్రపంచములోని విశాలమైన సామ్రాజ్యాలలో ఒకదానికి రాజయ్యాడు.



85

గ్రీకు చరిత్రకారుడైన ఏరియన్, అలెగ్జాండరు గురించి ఇలా వ్రాశాడు. అతని పేరు తెలియని రాజ్యము, నగరము, ప్రజలు లేరని నేను నమ్ముచున్నాను.



86

దైవ హస్తమేదో అతని పుట్టుకను, పనులను నియంత్రించినట్లుగ నాకనిపిస్తుంది.
చారిత్రక గ్రంథాలయము.
16 వ పుస్తకము, 12 వ అధ్యాయము.


1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి.


87

ఇందుకు తగినట్లుగా, గ్రీకు కాల్బలము ధరించే కవచాలు ఎక్కువగా నెబుకద్నెజరు కలలో కన్పించిన మూడవ లోహమైన యిత్తడితో చేయబడినది·


88

అలెగ్జాండర్, తన 33వ జన్మ దినానికిముందు జ్వరముతో మరణించాడు· ఆయన మరణం తర్వాత, ఆయన సామ్రాజ్యము బలహీనమై అనేక భాగాలుగా చీలిపోయింది · చివరకు




89

అతను మతణించిన 144 సంవత్సరాల తర్వాత క్రీ·పూ· 168 జూన్ 22న జరిగిన పిద్నా యుద్ధములో అలెగ్జాండర్ సామ్రాజ్యము అంతమైనది· రోమా దేశపు చరిత్ర· 3 వ గ్రంథము, 1o వ అధ్యాయము·




90

ఇప్పుడు వచ్చేది ఈ ప్రాచీన రాజ్యలన్నిటిలో భయంకరమ్తైనది·
నాలుగు ప్రపంచ సామ్ర్యాజ్యాలు ఒక దాని తర్వాత మరొకటి వస్తాయన్న దేవుని ప్రవచనం మీకు గుర్తుండే వుంటుంది·




91

నాల్గవ ప్రపంచ సామ్రాజ్యము కనికరము లేని యినుప పాదములు గూర్చి దానియేలు రాజుకు వివరించెను·



92

(దానియేలు 2 : 4o)
పిమ్మట నాలుగవ రాజ్యమొకటి లేచును· అది ఇనుము వలె బలముగా ఉండును· (దానియేలు 2 : 4o)


93

సీజర్లు తమను తాము దేవుళ్లుగా పిలుచుకొని ప్రజలందరూ తమను విధేయతతో ఆరాధించాలని కోరుకునేవారు· ఈ రోమా పరిపాలనా కాలములోనే అతి ప్రాముఖ్యమైన రెండు సంఘటనలు ఈ రాజ్యములో సంభవించాయి·



94

1· యేసు బెత్లెహేములో జన్మించెను· బెత్లెహేములో రెండు సంవత్సరములు మొదలు కొని తక్కువ వయస్సు గల మగపిల్లలనందరిని వధించాలని రోమా అధిపతి ఆజ్ఞయిచ్చెను· అతడు యేసును చంపాలని ఆశించాడు·


95

2. యేసు రోమా ప్రభుత్వ అధీనములోని యూదయలో సిలువ వేయబడెను. రోమా అధిపతి యొకడు క్రీస్తు శిక్షనొందుటకు అనుమతినిచ్చెను. యేసు రోమా సైనికులచే సిలువకు మేకులతో కొట్టబడెను. యేసును సమాధిలో నుంచుటకై, దానిమీద రోమా ముద్ర వేయబడెను. ఇప్పుడు ప్రవచన విధము మారింది.


ఏ ఒక్క ప్రపంచ సామ్రాజ్యమును రోమాను అనుసరించదు.



96


(దానియేలు 2 : 41)

పాదములును వ్రేళ్ళును కొంతమట్టునకు కుమ్మరి మట్టిదిగాను కొంత మట్టునకు ఇనుపదిగా నున్నట్టు కనబడెను.



97

గనుక ఆ రాజ్యములో భేదములుండును.



98

అటువలె మనుష్యజాతులు మిళితములై యినుము మట్టితో అతకనట్లు వారు ఒకరితో ఒకరు పొసగక యుందురు.



99

ఇనుము మట్టితో అతకనట్లు

దానియేలు 2 : 41, 43


100

వేరే మాటలలో చెప్పాలంటే ఐదవ ప్రపంచ సామ్రాజ్యము లేచునని కాదు కాని ఇనుప రాజ్యమైన రోములో చీలిక వస్తుందని ప్రవక్త ప్రవచించాడు.



101

ఎన్నో రాజ్యాలుగా రోము విభజించ బడుతుంది.

1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి.


102


దాదాపు 600 సంవత్సరములు పాలించిన విశాలమైన రోము సామ్రాజ్యము యినుప ముక్కలుగా విడిపోయాయి.


103

విలాసము, రాజకీయ అనైతికత, నైతిక పతనము వలన స్థిరత్వాన్ని బలాన్ని కోల్పోయిన రోము క్రీ.శ. 351-476 వరకు రాజ్యముపై దండెత్తిన అనాకరిగ తెగలకు సులువుగా లొంగిపోయింది.


104

చక్రవర్తియైన ఆగస్టస్ సింహాసనము నుండి పడద్రోయబడ్డాడు.
ఇనుము, మట్టితో కూడిన ప్రతిమ పాదముల వ్రేళ్లును సూచించు రోము ఎన్నో భాగాలుగా విభజించబడింది.



105

(దానియేలు 2 : 43)
ఇనుమును మట్టి మిళితమై యుండుట కనబడెను, అటువలె మనుష్య జాతులు మిళితములై యుందురు.



106

ఇనుము మట్టితో అతకనట్లు వారు ఒకరితో ఒకరు పొసగకయుందురు
(దానియేలు 2 : 43)
అనాగరిక తెగల ఆక్రమణలు రోమా సామ్రాజ్యాన్ని విభజించాయి.
ఇనుము, మట్టి కలిసిన పాదాలను సూచించిన ఈ విభజనలు నేటి ఐరోపాలోని రాజ్యాలకు పునాదులు వేశాయి.



107

ఈ అనాగరిక తెగలలోని పది తెగలు ఎందరో చరిత్రకారులచే క్రింది విధముగా పొందుపరచబడ్డాయి. అలమన్ని, జర్మన్లు, బుర్గండియన్లు, స్విస్, ఫ్రాంకులు, ఫ్రెంచి, లొంబార్డియన్లు, ఇటాలియన్లు, సాగ్జన్లు, ఇంగ్లీషు



108

సువీ, పోర్టీకీసు, విసిగోత్స్, స్పానిష్ హెరువి, ఆస్ట్రోగోత్స్, వందాలులు ఇప్పడు అంతరించిన లేక చుట్టూవున్న రాజ్యాలతో కలిసిపోయారు.



109

ఈ రాజ్యాములు ఇంకెప్పడూ ప్రపంచ సామ్రాజ్యముగా ఏకము కావన్న దేవుని ఆజ్ఞానుసారము ఈ దేశాలు చేసే పనులకు పరిమితులున్నాయి.




110

ఐరోపా యింకను విభజించబడే వుంటుంది. వారు కలిసి ఉండరు, యూరోపియన్ మార్కెట్, ఉమ్మడి కరెన్సీలున్నప్పటకీ, వారు యింకను విడిపోయివున్నారు.




111

వారు మనుష్య జాతులలో మిళితులై యున్నప్పటిని అని ఆయన అన్నాడు. వేరు మాటలలో, వారు దేవుని జనుల (మిశ్రజాతి) వివాహము చేసి కొందురు.



112

డెన్మార్క్‌లోని ఒక రాజసౌధములో ఐరోపా రాజకుటుంబీకుల వంశ వృక్షము చిత్రీకరించబడింది. వారందరు బంధువులు ఆ సంబంధము యుద్ధాలను నివారిస్తుందని వారు ఆశించారు. కాని అలా జరుగలేదు.




113

వారు కలిసి ఉండలేకపోయారు. అందువలన, ఐరోపాలో జరిగిన యుద్ధాలు చాల వరకు కుటుంబ తగాదాలే. వారు కలిసి వుండలేరని దేవుడు ప్రవచించాడు. వారు రోమా సామ్రాజాన్ని తిరిగి పునరుద్ధరించాలని ప్రయత్నించారు. కాని యినుము, మట్టి కలవని రీతిగా యిది కూడ ఎక్కువ కాలము నిలవదు.



114

ఐరోపా దేశాలను తిరిగి కలపాలని చేసిన ప్రయత్నాలన్నిటి గురించి ఆలోచించండి. విభజించబడిన ఐరోపాను కలపాలని ప్రయత్నించిన ఈ కాబోయే ప్రపంచ నాయకులకు జరిగినదేమిటి?




115

చార్ల్‌మేన్-ఓడిపోయాడు, చార్లెస్ 5 ఓడిపోయాడు, లూయిస్ 14-ఓడిపోయాడు నెపోలియన్-ఓడిపోయాడు కైసర్ విల్హెల్మ్-ఓడిపోయాడు. హిట్లర్-ఓడిపోయాడు. 1800 లకు పూర్వము బలవంతుడైన ఫ్రెంచి వీరుడు నెపోలియన్ ఎల్బ ద్వీపములో బంధించబడినప్పడు దేవుడు తనను మించిన వాడని అంగీకరించాల్సి వచ్చింది. దేవుడు వారందరికీ అధికుడే

1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి.



116

వారు ఒకరితో ఒకరు పొసగకయుందురు అని దేవుడు చెప్పాడు. వీటన్నిటికి సరైన సమాధానము కాబోయే ప్రపంచ నాయకులు అయినప్పటికీ, ఐరోపా దేశాలను ఒకటిగా చేయాలని మానవులింకను ప్రయత్నిస్తూనే వున్నారు. కాని దేవుడు చెప్పినట్లుగ వారు కలిసి ఉండలేకపోతున్నారు. వారు దగ్గరకు చేర్చబడవచ్చు కాని కలిసి ఉండలేరు.




117

మలుపు తిరిగిన ప్రవచనాన్ని చూసి నెబుకద్నెజరు కలవరపడి వుండవచ్చు. అతి గొప్పవైన నాలుగు ప్రపంచ సామ్రాజ్యాల విధి వ్రాతను దేవుడు ముందుగానే తెలియచెప్పాడు. రోము తర్వాత అనేక రాజ్యాలు లేస్తాయని ఆయన ప్రవచించాడు. నేడు వాటిలో ఏడు పశ్చిమ ఐరోపాలో ఉన్నాయికొన్ని బలమైనవి, కొన్ని బలహీనమైనవి, కాని అవి విభజించబడి వున్నాయి.


118

తర్వాత ఏమి జరుగనైయుంది? గొప్పదైన లోహ ప్రతిమను గూర్చిన కల భావాన్ని చెప్పటలో దిగ్భ్రాంతిని గొలిపే విధమును యిప్పుడు దానియేలు ఉత్సాహముతో, నమ్మకముతో స్పష్టముగ తెలియపరుస్తున్నాడు.



119

(దానియేలు 2 : 44, 45)
ఆ రాజుల కాలములో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించెను. దానికెన్నటికిని నాశనము కలుగదు.



120

దానిని పొందిన వారికి గాక మరెవరికి చెందదు, అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును, గాని అది యుగముల వరకు నిలుచును.



121

కలలోని రాయిని గురించిన భావమిదే, చేతి సహాయము లేక పర్వతము నుండి తీయబడిన ఆ రాయి



122

ఇనుమును, ఇత్తడిని, మట్టిని, వెండిని, బంగారమును ముక్కలుగా పగులగొట్టిన రాయి

# 1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి.



123

మహాదేవుడు ముందు జరుగబోవు సంగతి రాజునకు తెలియజేసియున్నాడు, కల నిశ్చయము దాని భావము నమ్మదగినది. దానియేలు 2 : 44, 45


124

మానవ చరిత్రలో వేదికపై తర్వాత గొప్ప సంఘటన క్రీస్తు రెండవ రాక మరియు ఆయన రాజ్యస్థాపన చేతి సహాయము లేక తీయబడిన రాయిని సూచిస్తుంది. ఆయన రాజ్యము మానవ హస్తాలతో కాక దేవుని బలమైన హస్తముచే స్థాపించబడును, ఆ రాజ్యము సర్వ భూతలమును ఆక్రమించును.



125

ప్రకటన 11 : 15

అప్పుడు ప్రవచనము నెరవేరును. ఈ లోక రాజ్యము మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యము, ఆయన యుగయుగముల వరకు ఏలుననెను.


ప్రకటన 11 : 15


126


అద్భుతమైన ప్రవచన రూపములో దానియేలు గ్రంథములో బయల్పరచబడిన ఆఖరి సంఘటనలు గమనించండి


127

యేసు ప్రభువు రెండవ రాకడ


128

ప్రపంచరాజ్యాలు అంతరించిపోతాయి.



129

దేవుడు తనరాజ్యమును స్థాపించెను.


# 1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి.


130

ఈ రాజ్యము యుగముల వరకు నిలుచును.


131

యేసు ప్రభువు రాజులకు రాజుగా, ప్రభువులకు ప్రభువుగా అభిషేకము నొందును.


132

శాశ్వతమైన రాజ్యము నేలుటకు ఆయన ఈలోకమునకు వచ్చుట.


133

అంతట దానియేలు రాజునకు కలిగిన స్వప్నదర్శనమును, దాని భావాన్ని చెప్పట ముగించినపుడు, రాజగు నెబుకద్నెజరు తన సింహాసనముపై నుండి లేచి, తన వివేకమును బలమును మనస్సునకు హత్తుకొనునట్లు బయలు పరచిన గొప్పదేవుని గౌరవార్థము వినయముగా దానియేలునకు సాష్టాంగ నమస్కారము చేసెను.


134

(దానియేలు 2 : 47)
మరియు రాజు నీ దేవుడు దేవతలను దేవుడున, రాజులకు ప్రభువును మర్మములు బయలు పరచు వాడునై యున్నాడుని దానియేలునకు ప్రత్యుత్తర మెచ్చెను.
దానియేలు 2 : 47


135

క్రీస్తు పుట్టుకకు ఆరు శతాబ్దముల పుర్వము నెబుకద్నెజరు తన కలలో చూసిన బ్రహ్మండమయినలోహ ప్రతిమ ద్వారా రాబోవు శతాబ్దముల మర్మాలను దేవుడు బయలు పర్చాడు.


136

అవును స్నేహితుడా, కల నిశ్చయము దాని భావము నమ్మదిగినది. ఈ యాత్ర దాదాపు ముగిసినది. తరువాత గొప్ప సంఘటన శాశ్వత ప్రభుత్వాన్ని స్థాపంచుటకై క్రీస్తు మేఘా రూఢుడై రానైయున్నాడు.



137

బంగారము, వెండి, ఇత్తడి మరియు ఇనుముచే సూచించబడిన రాజ్యాలు చరిత్రలో గతించి పోయినవి. ఇక తర్వాత దివ్యమైన సంఘటన మన ప్రభువు త్వరలో రానైయుండుట


138


కల్వరి సిలువపై చిందిన రక్తముచే సుందరమైన రేపటి రోజును ఏర్పరచుట ఆయనకు సాధ్యమైంది. ఈ సంగతులన్నీ నెరవేరుటకు ఇక కొద్ది కాలం మాత్రమే వుంది. ప్రస్తుతం దేవుడు తన రాజ్యాన్ని, ఆ రాజ్యంలో భాగమై వుండే వారిని ఏర్పరచుకొనుచున్నాడు.



139

క్రీస్తుతో పాటు భూమికి ఆకాశానికి మధ్య సిలువపై వ్రేలాడుచున్న దొంగ ఏమి చేశాడో, విశ్వాసముతో మనము కూడా అదే పని చేస్తే తప్పక ఆ రాజ్యంలో పాలి వారమై ఉంటాము. అతను క్రీస్తుకు దగ్గర కాలేదు. కాని తను రక్షింప బడాలని అతనికి తెలుసు.

అతడు లోక రక్షకుని వైపు చూశాడు. తలపై నున్న ముళ్ళ కిరీటము వలన ముఖముపై కారుచున్న రక్తాన్ని చూశారు. అతని హృదయం చలించింది. తన పాపాలను ఒప్పకొని ఇలా అన్నాడు.



140


(లూకా 23 : 42)

యేసు, నీవు ని రాజ్యములోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసి కొనుమనెను.


లూకా 23: 42

అందుకు క్రీస్తు అతడు తనతో కూడ పరలోకములో ఉంటాడని నిశ్చయముగా చెప్పెను

.


141

మీరు కూడా అదే పార్థన చేసి, క్రీస్తు ఈ లోకములో త్వరలో స్థాపించనై యున్న ఆయన రాజ్యములో ఆయనతో ఉండుటకై వాగ్దానము పొందగలరు.



142

(మార్కు 25 : 34)

క్రీస్తు తిరిగి వచ్చునపుడు ఆయన నోటి నుండి ఈ పిలుపును వింటారు. నా తండ్రి చేత ఆశీర్వదింప బడిన వారలారా, రండి, మీకొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి.

1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి.

## 1 - భవిష్యత్తును ఎలా తెలుసుకోవాలి.


143

ఈ ప్రపంచము మానవుల చేతులలో లేదు.
అది దేవుని చేతిలో వున్నది. మనము భవిష్యత్తును మరెక్కువ విశ్వాసముతో ఎదుర్కొందాము. యేసు త్వరలో రానై యున్నాడు.
చేత సహాయము లేక తీయబడిన రాయి ప్రతిమను చితుక కొట్టును. ఈ లోక రాజ్యాలు కూలి పోతాయి. దేవుడు నిత్యము, శాశ్వతమైన రాజ్యమును స్థాపించును. ఈ దేవుని పై మీరు విశ్వాసముంచవచ్చు.


144

ఆయన చేతులలో మీరు సురక్షితముగా నుండవచ్చు. ఆయన ఈ రోజె మిమ్ములను పిలుస్తున్నాడు. ఈ రోజే రమ్మని మిమ్మల్ని ఆయన ఆహ్వానిస్తున్నాడు. ఆయనిప్పడే మీ హృదయాలకు విజ్ఞప్తి చేస్తున్నాడు. అవును ప్రభువా, నేను నిన్ను పూర్తిగా విశ్వసిస్తున్నాను. నేను నా జీతాన్నిప్పడే పూర్తిగా నీకు సమర్పిస్తున్నాను, అని మీరు చెప్పగలరా?

# 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు·



1

భయపడకుండా భవిష్యత్తు నెదుర్కొనుట·


2

ఎండాకాలంలో ఒక మంచిరోజున తండ్రి కుమార్తె 9 సం· సముద్రములో ఈతకొట్టుచున్నారు, వారు నీటి అలలతో ఆడుచుండగా బలమైన కెరటము పైకి లేచింది·
ఆ చిన్నపాప ఆ కెరటానికి కొంత దూరం కొట్టుకుపోయింది·
ఆ తండ్రి బాలికను అందుకోలేకపోయాడు·
ఒడ్డుకు చేరాలంటే ఆ పిల్లకు సహాయము అవసరము, అదృష్టవశాత్తు తండ్రి కంగారుపడకుండా పైకి తేలి ఈదాలి·
భయపడవద్దు·
నేను నీయొద్దకు వస్తానని చెప్పాడు, వెంటనే ఒక పడవ కొరకు వెదికాడు, కొంతమంది సహాయముతో తండ్రి ఆ స్థలానికి చేరుకునేసరికి తన గుండె ఆగినంత పనయింది·
ఆయన కుమార్తె అక్కడ లేదు, దూరముగా సముద్రములోనికి కొట్టుకొని పోయింది, కాని వారు ఆ బాలికను సమీపించే సరికి ఆమె నెమ్మదిగా తండ్రి చెప్పినట్లు నీటిపై తేలుతూ ఈదుచున్నది·


3

నీవు ఒంటరిగా అంతనెమ్మదిగా ఎలా వుండగలిగావు?
అని ప్రశ్నించినపుడు ఆమె ఈ విధంగా జవాబిచ్చింది·
నా తండ్రి ఏమి చెప్పాడో అది చేసాను, ఆయన తిరిగి వస్తాడని నాకు తెలుసు, అందువలన నేను భయపడలేదు, ధైర్యవంతురాలైన ఆ చిన్నబాలిక నిరీక్షణ ఆమెను జీవముతో వుంచింది·
ప్రమాదము నుండి రక్షించుటకు బ్రతికియున్నది, వినాశనానికి దగ్గరగా వున్న ఈ భూమిపై జీవిస్తున్న క్రైస్తవులు పరలోకపు తండ్రి రక్షిస్తాడు అనే నిరీక్షణ కలిగియుంటారు·



4

ఇంకొకా వెయ్యి సంవత్సరాలక ఈ భూమి ఉనికిలో వుండదని ఇటీవల ఒక శాస్త్రజ్ఞుడు చెప్పాడు, మానవుల వలన కలుగుచున్న వాతావరణ కాలుష్యము యావత్ ప్రపంచము యొక్క ఉష్ణోగ్రత
పెరిగిపోవడానికి కారణము·

# 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు·


5

ధృవాలలోవున్న మంచు కరిగిపోవుట వలన సంభవించే ఖండాంతర వరదలు, భూమిపై మరణప్రాయమైన వడగాల్పులు·



6

మనలను మనమే అణు యుద్ధములో నాశనము చేసుకుంటాము అనేవారు కొందరు·


7

ప్రపంచ జనాభ పెరుగుచుండగా ఆహారము కొరత ఏర్పడుట వలన మిగిలిన సహజ సంపద వనరులు తరిగిపోవుట వల్ల నాశనమగును·


8

భూమిని ఒక పెద్ద తోకచుక్క లేక నక్షత్రము ఢీకొనుట వలన విపత్తు సంభవించవచ్చు ·


9

ఇతర గ్రహాల నుండి అపరిచితులు వచ్చి మనలను నాశనము చేస్తారని కొందరంటారు·

వీటికన్నా చాలా మంది మనలో ఆలొచించి బాధపడటానికి ఎన్నో విషయాలుంటాయి ·


10

అనారోగ్యము, దు:ఖము, మరణము వంటి బాధలను అధిగమించి ఇతరులతో కలిసిమెలసి జీవించడానికి, కుటుంబ అవసరాలకు సరిపడు డబ్బులు సంపాదించుటకు మనము ఎన్నో అవస్థలు పడుతున్నాము·


11

మనలో చాలామందికి లేక మనందరికి జీవితము సులభముకాదు·

ఈ ప్రపంచం అంతమైపోతే ఎంతబాగుండును అని కొన్ని కష్టసమయాల్లో అనుకుంటాము·

అయితే జీవితమంటే కేవలం బాధలు, ఆకలి, ఆందోళనలు, బలహీనులతో నిండినది మాత్రమే కాదు, మనకొక మంచి లోకం కావాలి·

# 2 - గుర్తులను నీవు నిర్లక్ష్యము చేయకు.


12

స్నేహితుడా, ఒక శుభవార్త వున్నది, ఈ ప్రపంచం అంతం కాబోతుంది, ఒక మంచి లోకం రాబోతుంది.


13

ఏ విధంగా ఎప్పడు, ఈ లోకం అంతం కాబోతుందో తెలుసుకోవాలని మనందరకు ఆశ కలదు.


అదేదో 10 వేల సంవత్సరాలలో లేక వెయ్యి సంవత్సరాలకు లేక మనం బ్రతికి యుండగనే అంతమగును.


14

ఏవిధంగా ముగిస్తుంది?

అని ఎవరు నిజం చెప్పచున్నారు?

ఈ విషయము గూర్చి అనేక మంది ప్రవక్తలు ప్రవచించారు.



15

ఏ ప్రవక్తల ప్రవచనాలు ఖచ్చితంగా నెరవేరాయని తెలుసుకోవడం ఒక సమస్య.



16

చివరి ప్రవచనముతో సహా ప్రవచించిన అన్ని ప్రవచనాలు నెరవేరిన ఒక ప్రవక్తవున్నాడని మీకు తెలుసా?

ఈ లోకము ఏ విధంగా అంతం కాబోవుచున్నదో అది త్వరలో జరగనైయున్నదా?

లేక కొన్ని వేల సంవత్సరాలు పడుతుందా అని ఖచ్చితముగా చెప్పగల ఒక ప్రవక్త వున్నాడా?

ఇందులో ఆశ్చర్యపడవలసింది లేదు, ఎందుకంటే ఈ భూమి ఉనికిలోనికి వచ్చినపుడు వున్న ఒక వ్యక్తి వున్నారు.

ఆయనకు అది ఎప్పడు అంతం కాబోతున్నదో తెలుసు.

స్నేహితులారా, తన మాట ద్వారా సృష్టించిన దేవుడు యేసుక్రీస్తు మనలను భవిష్యత్తులోనికి నడిపించగలడు, ఆయన నమ్మకమై దాని అంతము భూమి ఆరంభము తెలిసిన వ్యక్తి కన్నా ఇంకెవరకు తెలుసు.

## 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు.


17

క్రీస్తు యొక్క జీవితములో ఒక
ఆసక్తికరమైన సంఘటన బైబిలు వివరించుచున్నది.
ఒకరోజున తన శిష్యులు ఆయనను ప్రక్కకు తీసుకొని వెళ్లి రోమా ప్రభుత్వము
వారిచే నిర్మింపబడిన ఆలయం చూపించారు.


18

రోమా సామ్రాజ్యమంతటిలోను గొప్పగా చెప్పకోదగిన ఒక సుందరమైన ఆలయము,
ఆ కట్టడాన్ని చూచిన యేసు కలవరము కలిగించే ఒక విషయాన్ని తన శిష్యులకు
చెప్పాడు.



19

మీరు ఇవన్నియు చూచుచున్నారు గదా?
నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో అనెను.



20


రాతి మీద రాయి ఒకటియైనను ఇక్కడ నిలిచి యుండకుండ పడద్రోయబడును.
మత్తయి 24 : 2


21

ఇశ్రాయేలు దేశములో ఇది చాలా
పెద్ద కట్టడము, కాని అది పూర్తిగా నాశనమగునని యేసు ముందే చెప్పెను.


22


శిష్యులందరు ఆశ్చర్యపడిరి.
ఒలీవ కొండమీదికి వారు వెళ్ళుచున్నప్పుడు వారు యేసును ప్రశ్నించిరి.



23

శిష్యులాయన యొద్దకు ఏకాంతముగా వచ్చి , ఇవి ఎప్పుడు జరుగును అని అడిగిరి.

# 2 - గుర్తులను నీవు నిర్లక్ష్యము చేయకు·




24

నీరాకడకు ఈ యుగ సమాప్తికి సూచనలేవి?

మత్తయి 24 : 3



25

చూడండి·

ఆ కట్టడము నాశనము చేయబడాలంటే అది కేవలము క్రీస్తు వారి రాకడ మరియు ఈలోకము యొక్క అంతమైయుండాలి అని శిష్యులు అనుకున్నారు·



26

మత్తయి సువార్త 24 అధ్యాయములో యేసు రెండు వేర్వేరు సంఘటనల గూర్చి మాట్లాడెను·



27

వాటిలో ఒకటి యేసు రెండవ రాకడ, మహిమతో భూమికి తిరిగివచ్చుట, భూమిపై నిత్య రాజ్యమును స్థాపించుట·




28

రెండవది జరుగుచుండగా సజీవులైన వారిలో కొందరు చూసే విషయమే అది

ఆలయము·

యెరుషలేము పట్టణము కూల్చి వేయబడుట·

ఇప్పడు దేవాలయమునకు ఏమి జరగనైయున్నది·

యేసుతన శిష్యులకు వివరిస్తున్నాడు·




29

కాబట్టి ప్రవక్తయైన దానియేలు ద్వారా చెప్పబడిన నాశనకరమైన హేయ వస్తువు మీరు చూడగానే




30

పరిశుద్ధ స్థలమందు నిలుచుట చదువు వాడు గ్రహించుగాక

## 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు.



31

యూదయలో ఉండువారు కొండలకు పారిపోవలెను.



32

యెరుషలేము నాశనము గూర్చి దానియేలు ముందే ప్రవచించెను.
దానిని యేసు శిష్యులకు గుర్తుచేసి ప్రవక్తయైన దానియేలు యొక్క హెచ్చరిక త్వరలో నెరవేరునని చెప్పెను.



33

మత్తయి 24 : 17
మిద్దె మీద ఉండువాడు తన యింటిలో నుండి ఏదైనను తీసికొనిపోవుటకు దిగకూడదు.




34

పొలములో ఉండువాడుతన బట్టలు తీసికొనిపోవుటకు ఇంటికి రాకూడదు.


35

వేరే మాటలలో చెప్పునదేమన మీ ప్రాణములకొరకు పారిపోవుడి ఎందు చేతననగా వారు సైనికులు యెరూషలేము పట్టణము చుట్టుముట్టినచో నాశనము తప్పదు.




36

లూకా 21 : 20 లో  యేసు ఇట్ల చెప్పెను యెరూషలేము సైన్యము చేత చుట్టబడుట మీరు చూచునపుడు దాని నాశనము సమీపమై యున్ననని తెలిసికొనండి. వారు ఎక్కడ ఉన్నప్పటికి సైన్యమును  చూడగానే పారి పోవలెను.



37


లూకా 21 : 22, 24
లేఖనములలో వ్రాయబడినవన్నియు నెరవేరుటకై అవి ప్రతిదండన దినములు.



38


వారు కత్తివాత కూలుదురు చెరపట్టబడినవారై సమస్తమైన అన్య జనముల మధ్యకు పోవుదురు.

## 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు.



39

అన్యజనముల కాలములు సంపూర్ణమగు వరకు యెరుషలేము అన్యజనముల చేత త్రొక్కబడును.

లూకా 21 : 22,24



40

సిరియా ప్రాంతానికి రోమా గవర్నరైన సిస్టియస్ యేసు ప్రవచించిన 32 సం. తరువాత క్రి. శ. 66 సం. లో రోమా సైన్యాన్ని తీసుకువచ్చి


41

యెరుషలేములో తిరుగుబాటు జరిగినది.

రోమా సైన్యము యొక్క క్రూరపోరాటమును ఆ పట్టణము ఎదిరించింది.


42

పట్టణాన్ని స్వాధీనం చేసుకోలేక దిక్కుతోచని స్థితిలో రోమా సైన్యము వెనుతిరిగెను.

ఎసుబియస్ సంఘచరిత్ర

3 పుస్తకము 5 అధ్యాయము



43

యెరూషలేము పట్టణము నాశనము చేయబడుచుండగా యేసు ఇచ్చిన సూచనలను పాటించినవారు మరణము నుండి తప్పించుకున్నారు.

## 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు·


44

సుమారు 11 లక్షల మంది ఆ భయంకరమైన ముట్టడిలో మరణించారు·
క్రి·శ·66 సం· రోమా సైన్యము వెళ్లనపుడు పట్టణము విడిచి పారిపోవలసిందని యేసు ఇచ్చిన హెచ్చరికను పాటించలేదు, ప్రవచనాలను చదివి ఆయా సమయాలకు ఏర్పాటు చేసిన గురుతుల యొక్క ప్రాధన్యతను తెలుసుకోవటం ఎంతైన అవసరం అని తెలుస్తున్నది·
క్రీస్తు చెప్పిన సూచనలు మరువక వాటి కొరకు కనిపెట్టుకొని ఆయన యందు విశ్వసించినవారు రక్షింపబడ్డారు·
అది నమ్మనివారు మృతిచెందారు·
అదే విధముగా చివరి దినాలలో కూడ జరగనైయున్నది, విశ్వములో మెళకువ కలిగి యుండు వారు విమోచింపబడుదురు, నిర్లక్ష్యము చేయువారు అ విశ్వాసులు నాశనమగుదురు·



45

మహా వైభవముతో కూడిన దేవాలయము గూర్చి ఏమిటి?
టైటస్ అనే రోమా సైన్యాధిపతి పట్టణాన్ని స్వాధీనము చేసుకొనే సందర్భములో యెరుషలేములో వున్న దేవాలయాన్ని విడిచిపెట్టమని ఆజ్ఞాపించాడు·
కాని ఒక సైనికుడు వెలుగుచున్న ఒక కాగడ తెరచియుంచిన కిటికీ గుండా లోపలికి విసిరాడు·


46

అపుడు దేవాలయము అగ్ని గుండము వలె కాలిపోయింది·
రాయిమీద రాయి నిలువదు అనుట ఇదే·


47

యెరుషలేము నాశనము గూర్చి 40 సం· ముందుగానె శిష్యులతో యేసు ప్రవచించిన ప్రవచనాలన్నీ చెప్పిన ప్రకారము నెరవేరినది·
ప్రపంచమునకు చివరి దినముల గూర్చి యేసు యిచ్చిన సూచనలను నమ్మి సిద్ధ పడుదుమా?
లేక వాటిని నిర్లక్ష్యము చేద్దామా?
యుగాంతపు దినాల్లో వున్నామని మనకెట్లు తెలుస్తుంది·
యేసు గుర్తులన్నిటిని విపులంగా చెప్పియున్నాడు·

# 2 - గుర్తులను నీవు నిర్లక్ష్యము చేయకు.



48

మన కాలములో జరుగుచున్న కొన్ని గుర్తులను చూద్దాము.

మత్తయి 24 : 7



49

జనము మీదికి జనమును రాజ్యము మీదికి రాజ్యము



50

అక్కడక్కడ కరవులును, భూకంపములును కలుగును,

మత్తయి 24 : 7

మానవుని చరిత్రలో 20 వ శతాబ్దము చాలా భయంకరమైనది.



51

మొదటి ప్రపంచ యుద్ధంలో 20 మిలియన్ల ప్రజలు మరణించారు. రెండవ ప్రపంచయుద్ధంలో 50 మిలియన్ల ప్రజలు నాశనమయ్యారు.

అవి జరిగిన తరువాత హింస, అసూయలకు ముగింపు అనుకున్నా యుద్ధాలు వున్నాయి.


దీనిని బట్టి చూస్తే ప్రపంచం పిచ్చిదిలా మారుతుంది, ఆఖరి దినాలకు ఇది ఒక సూచన.



52

అన్ని దేశము వారు శాంతి గురించి మాట్లాడుతూ యుద్ధ సన్నాహాలు చేసుకుంటున్నారు.

బైబిలులో మరియొక ప్రవచనము శాంతి - సన్నాహాలు గూర్చి వ్రాయబడినది.



53

లోకులు - నెమ్మదిగా ఉన్నది.

భయమేమియు లేదని చెప్పుచుండగా ఆకస్మికముగా నాశనము వారిపై వచ్చును

మనం శాంతి గురించి మాట్లాడతాంకాని శాంతి లేదు, ప్రతి వానికి శాంతి అవసరము కాని అది మాటల వరకే.


54

బైబిలు చెప్పునదేమనగా అంత్యదినములలో మానవునికి భూమిని నాశనము చేయు శక్తి వచ్చును.

2 - గుర్తులను నీవు నిర్లక్ష్యము చేయకు.

## 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు.





55

జనములు కోపగించినందున నీకు కోపము వచ్చెను. భూమిని నశింప చేయుదును ప్రకటన 1 : 18, భూమి సృష్టింపబడినప్పటి నుండి



56

అణు బాంబును కనిపెట్టిన తరువాత మానవుడు ఈ భూమినంతటిని నాశనంచేయ గలిగే సామర్థ్యం కలిగియున్నాడు.



57


ఇంతవరకు ఎంతో అసాధారణమైన పద్ధతిలో దాచబడిన అణు మారణాయుధాలను ఏదో విధంగా కొనుట లేక దొంగిలించుట ద్వారాఉగ్రవాదులు వాటిని కలిగియున్నారు .

ఈ మరణాయుధాలు కొన్ని దొంగిలింపబడి వాటిని అమ్ముటకును లేక ఉపయోగించుటకు సిద్ధముగా వున్నవి.




58

అణుబాంబును తయారు చేసే విధానాన్ని పుస్తకాల రూపంలో పెద్దపెద్ద గ్రంథాలయాల్లో లభిస్తుంది. పేరుగాంచిన ఒక మాసపత్రికను ప్రకటించింది.





59

ఎవరు ఏ విధముగా వాటిని వాడుదురు?
ఒక చిన్న పెట్టెలో ఒక దానిని అమర్చి ఎక్కడైనా పాతినచో అది ఒక మహా నగరాన్ని నాశనం చేస్తుంది.




60

ఆఖరి దినములలో అక్కడ రకరకాల విపత్తులు సంభవించునని దేవుడు చెప్పెను.




61

కరవులు వచ్చును

# 2 - గుర్తులను నీవు నిర్లక్ష్యము చేయకు.


62

ప్రపంచములో అనేక చోట్ల కరువులు వచ్చును


63

ఈ ఒక్క సంవత్సరంలో 57 మిలియన్ల ప్రజలు ఆకలితో బాధపడినట్లు అంచనావేసిరి. అనగా 1,56,000 ఆకలితో ప్రతిరోజు చనిపోయారు.


64


ఈ భూమి పైన కోట్లాది ప్రజలలో 60 శాతం మంది పోషక విలువలు లోపించిన ఆహారంతోను, 20 శాతం ఆకలితో వున్నారు.

చివరిదినాల్లో కరువు ఒక గుర్తుగా వుంటుందని యేసు చెప్పాడు.



65

మనకు లభించిన సమాచారాన్ని బట్టి చూస్తే ఆహారధాన్యాల ఉత్పత్తిని మించి జనాభా పెరిగితే ప్రపంచమంతా కరువు ఆకలిబాధ, వ్యాధులు, ఆహారంకొరకు యుద్ధాలు తప్పవు, ప్రపంచం మూడు వంతులు ప్రజలలో రెండు వంతులు ఆకలితో బాధపడుచుండగా ఆహారం ఏ విధంగా అందించగలం?




66

యేసు భూమి యొక్క ఆఖరి ఘడియను వివరిస్తూ ఇట్లు
చెప్పెను.
భూమి మీద ఘోష వలన కలవరపడిన జనములకు
శ్రమయు కలుగును
లూకా 21 : 25


67

ఉపద్రవములు కలుగునని యేసు చెప్పెను.



68

అనేకచోట్ల కరువులు, ఉపద్రవములు, భూకంపములు కలుగును.

ఉపద్రవములు అనుమాట నిఘంటువు ప్రకారము వింతైన రోగము.

## 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు·



69

క్రొత్తవైన మందులెన్ని వున్నా చాలా రకాల రోగములు వచ్చుచున్నవి·



70

ఎయిడ్స్, మలేరియా, న్యూమోనియా, క్షయ, కలరా మొదలగు వ్యాదులు·



71

కాని ఇపుడు ప్రపంచ ఆరోగ్యసంస్థ వారు 40 మిలియన్ల ప్రజలు
హెచ్· ఐ· వి· గురి కాబడిరని చెప్పుచున్నారు·
దీనిని నివారించనిచో దేశాల్లో ప్రజలు నాశనమగుదురు·




72

ఆఖరిఘడియల్లో మరొక గుర్తు చుట్టుప్రక్కల కాలుష్యములొ
కలదు· ఈ ప్రపంచము పాతదైపోవును అని బైబిలు ముందుగానే చెప్పినది·
యెషయా 51 : 6 లో దేవుడు
చెప్పెను·





73

ఆకాశము వైపు కన్నులెత్తుడి క్రిందభూమిని చూడుడి·




74

అంతరిక్షము పొగవలె అంతర్ధానమగును భూమి వస్త్రము వలె పాతగిలిపోవును·
భూమ్యాకాశముల అంతముగూర్చి ఇంతకంటె ఏమని వర్ణించగలము·



75

మన పెద్దపెద్ద పట్టణాల పై నున్న ఆకాశంలో విషపూరితమైన రసాయన పదార్థాలను
మన ఊపిరితిత్తులలోనికి పీల్చుకొనుచున్నాము·

## 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు.




76

కలుషితమైన గాలిని గూర్చి అనేక పట్టణాలలో హెచ్చరికలు చేస్తున్నారు.




77

అనేక ప్రాంతాలలో త్రాగు నీటిలో ప్రమాదకరమైన పదార్థాలు కలిసిపోవుట వల్ల త్రాగుటకు పనికిరావడం లేదు.





78

అణు పదార్థములోని చెత్తను పారవేయుటకు అనువైన స్థలాలు దొరుకుట  లేదు, అణు పరిశ్రమలో పనిచేసే ఒక ప్రాంతపు ప్రజలకు సోకిన విషము వల్ల వచ్చిన అనారోగ్యమునకు ప్రతిఫలముగా ఎంతో డబ్బును ఇచ్చియున్నారు.



79

స్వచ్ఛమైన నీరు, గాలి, శక్తి ఎక్కడ సంపాదించగలము?
మనకు ఆహారము ఎక్కడ దొరుకును?




80

ప్రపంచంలో జనాభా పెరుగుచున్న విధానము వల్ల మానవుడు భూమిపై బ్రతకటానికి ఎన్నో సమస్యలు ఎదుర్కొనుచున్నాడు.




81

భూమి మీద ఘోష వలన కలవరపడిన జనములకు శ్రమ
లూకా 21 : 25




82

భూకంపముల సంఖ్య
పెరుగుచున్నట్లు బైబిలు చెప్పుచున్నది.




83

అనేక చోట్ల భూకంపాలు సంభవించుచున్నవి.
భూకంపముల సంఖ్య తీవ్రముగా పెరుగుచున్నట్లు మనము చూచు చున్నాము కదా.

## 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు.



84

ప్రపంచమందు ప్రతి సంవత్సరము 6000 సార్లు భూకంపాలు కలుగుచుండెను.



85

గతించిన 90 సంవత్సరాలలో మనకు 15 లక్షల మంది మరణించినట్లు తెలియుచున్నది.


86

కొద్దికాలము క్రితమే ఒక భూకంపములో 20 లేదా 30 వేల మంది దుర్మరణము చెందినట్లు చూసాము.


ఈమధ్యలో జరిగిన భూకంపములు వేరు వేరు దేశాల ప్రజలు అనుభవించారు.



87


బైబిలు చెప్పుచున్నది.

అక్కడక్కడ గొప్ప భూకంపములు కలుగును తెగుళ్ళును, కరువులను తటస్థించును.



88

అనేక భయంకరమైన దృశ్యాలు గొప్పసూచనలు ఆకాశంలో కనిపిస్తాయి.



89

మరియు సూర్య చంద్ర నక్షత్రములలో సూచనలు కనబడును.



90

భూమి మీద తరంగము ఘోష వలన జనులు కలవరము చెందెదరు.

లూకా 21 : 11, 25

# 2 - గుర్తులను నీవు నిర్లక్ష్యము చేయకు·



91

గాలి, సముద్రపు కెరటాలు ఘోషిస్తాయి అనే హెచ్చరికను చూడండి,
ప్రపంచమంతటిలో అసాధారణమైన వాతావరణాన్ని గమనించండి·
ఉప్పెనలతో కూడిన తుఫానులు, సుడిగుండాలు, హరికేనులు, అగ్నిపర్వతాలు
పగిలిపోవుట మొదలగునవన్నీ భయాందోళనలతోపాటు అపారమైన ఆస్తినష్టం,
ప్రాణనష్టం కలుగుతుంది·



92

బైబిలు మనకు ఇంకొక గుర్తును కూడా ఇచ్చింది, చివరి దినాల్లో నీతి స్థితిని గూర్చి
చెప్తుంది·
భూమి మీద వెలిసిన బహు దుర్మార్గపు పట్టణాలైన సొదొమా, గొమొఱ్ఱాలలో
వున్నస్థితికి చివరి దినాల యొక్క స్థితి వుంటుందని పోల్చియున్నాడు·
వాటిని దేవుడు చివరగా పరలోకము నుండి దిగి వచ్చిన అగ్నితో నాశనము చేసెను·



93

లూకా 17 : 28, 30
లోతు దినములలో జరిగినట్లు జరుగును·




94

ఆ ప్రకారమే మనుష్య కుమారుడు ప్రత్యక్షమగు దినమున జరుగును·
లూకా 17 : 28, 30




95

యుదా వ్రాసిన విధమెట్టి దనగా సొదొమ గొమొఱ్ఱాలును వాటి చుట్టు పట్లనున్న
పట్టణములును వ్యభిచారము చేయుచుండిరి
యుదా 7వ వచనము


96


పౌలు రెండు పట్టణములలో జరుగుచున్న అవినీతిని గూర్చి చెప్పెను·



97


రోమా 1 : 26, 27
వారి స్త్రీలు సయితము స్వాభావికమైన ధర్మమును విడిచి స్వాభావిక విరుద్ధమైన
ధర్మమును అనుసరించిరి·

# 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు.



98

అటువలె పురుషులు కూడా స్త్రీ యొక్క స్వాభావిక ధర్మమును విడిచి పురుషులతో పురుషులు ఒకరి యెడల ఒకరు కామ తప్తులైరి.



99

పురుషులతో పురుషులు చేయకూడనిది చేసిరి.



100

మనుష్యులు స్వార్థప్రియులు, ధనాపేక్షులు, బింకము లాడువారు, అహంకారులు, దూషకులు తల్లిదండ్రులకు అవిధేయులు, కృతజ్ఞతలేనివారు, అపవిత్రులు.



101

అనురాగ రహితులు, అతిద్వేషులు, అపవాదకులు, అజితేంద్రియులు, క్రూరులు, సజ్జనద్వేషులు.



102

మూర్ఖులు, ద్రోహులు, గర్వాంధులు దేవునికంటె సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు. .



103

పైకి భక్తిగల వారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించనివారు.

**2 తిమోతి 3 : 2, 5**



104

అంత చెడిపోవుదురా? అవును నేను చాలా బాధతో చెప్పుచున్నాను. దుర్జనులును వంచకులును ఇతరులను మోస పరచుచు తామును మోసపోవుచు అంతకంతకు చెడిపోవుదురు.



105

యేసు చెప్పిన ముఖ్యమైన గుర్తులలో ఒకటి ఏమంటే అబద్ధపు ప్రవక్తలు వత్తురు. ప్రపంచమును మోసగించుటకు ఇటువంటి అబద్ధపు క్రీస్తులు, అబద్ధపు ప్రవక్తలు వత్తురని క్రీస్తు ముందుగానే హెచ్చరించెను.

## 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు.



106

మత్తయి 24 : 23, 24

కాబట్టి ఎవరైనను ఇదిగో చూడుడి లోపలి గదిలో క్రీస్తు ఉన్నాడు లేదా  అక్కడ ఉన్నాడని చెప్పినను నమ్మకుడి



107

అబద్దపు క్రీస్తులు, అబద్దపు ప్రవక్తలు మోసపరచుటకై గొప్పసూచక క్రియలను మహాత్కార్యములను కనబరచెదురు.



108

సాధ్యమైతే ఏర్పర్చబడిన వారిని సహితము



109

కాబట్టి ఎవరైనను ఇదిగో అరణ్యములో వున్నాడని మీతో చెప్పినను వెళ్లకుడి.

మత్తయి 24 : 26

యేసు చెప్పినదేమనగా ఎక్కడకు వెళ్లవలసిన అవసరము లేదు.



110

మెరుపు తూర్పున పుట్టి పడమటి వరకు ఏలాగు కనబడునో



111

అలాగే మనుష్య కుమారుని రాకడయు నుండును.



112

ప్రకటన 1 : 7 లో మరియొకసారి చెప్పబడినది.

ఇదిగో ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు.

ప్రతి నేత్రము ఆయనను పొడిచిన వారును చూచెదరు.


113

ఆయన వచ్చుచున్నపుడు మనందరము చూతుము.

యేసు తన పరిశుద్ధ దూతలతో వచ్చుచున్నపుడు మనకు ఎవరును చెప్పనవసరములేదు.

## 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు.




114

గుర్తులన్నిటిలో గొప్పదైన ఆఖరి గుర్తు ఏమనగా ఈ సువార్త లోకమంతట ప్రకటింపబడుట.

అన్ని గుర్తులలో ఇది ఒక్కటి మాత్రమే ఇంకను నెరవేరలేదు.




115

మత్తయి 24 : 14 లో యేసు చెప్పెను.

మరియు ఈ రాజ్య సువార్త సకల జనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును.

అటు తరువాత అంతము వచ్చును.




116

ప్రకటన పుస్తకములో దేవుడు గొప్ప ప్రకటన గూర్చి వర్ణించినట్లు చూడగలము.




117

అప్పడు ఒక దూత ఆకాశ మధ్యమున ఎగురుచుండుట చూచితిని.




118

నిత్యము వార్తను కలిగి యుండి భూమి మీద నివసించు వారికి బోధించుటకు బయలు దేరెను.




119

ప్రతి జన్మమునకును, ప్రతి వంశమునకును, ఆయా భాషలు మాటలాడు ప్రజలకును ప్రకటన 14 : 6

ఈ రాత్రి మీటింగులో ప్రవచనము నెరవేరబోవు చున్నట్లు మీరు గ్రహించారా?


నిత్య సువార్తను ప్రకటించుట ప్రతి జీవికి తెలియుట అవసరము



120

ప్రపంచమంతటిలో ఉత్తర ప్రత్యుత్తర పాఠశాలద్వారాను వ్యక్తిగత అనధికార బైబిలు పఠనముల ద్వారాను కంప్యూటర్లను ఉపయోగించి ఇతర దేశాలలో అనుసంధానము చేయుట ద్వారాను టెలివిజన్ ద్వారాను సువార్త ప్రకటింపబడుచున్నది.

## 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు.


121

జ్ఞానము అభివృద్ధి చెందును అని దానియేలు చెప్పాడు. మూయబడిన దానియేలు గ్రంథము అతి ప్రాముఖ్యమైన చివరి దినాలలో తెరువబడినది. తెరువబడిన గ్రంథము ద్వారా దేవుని యొక్క రక్షణను గూర్చిన జ్ఞానమును మరియు ప్రంపంచములో శాస్త్రీయ జ్ఞానము అభివృద్ధి చెందును.



122


సమయము త్వరగా గడిచిపోతుంది.

నోవహు యొక్క దినములు ఏలాగుండెనో ఈ దినములు పాపము కలిగి ప్రపంచ నాశనమునకు దారి తీస్తున్నాయి.



123

ఈ రోజుల్లో జరుగుచున్న సంఘటనలు మానవుడు స్వనాశనమునకు లోబడుచున్నట్లు సాక్ష్యమిస్తున్నాయి.

మన దినములు నోవహు దినములతో పోల్చి యేసు చెప్పెను.


124


నోవహు దినములలో జీవించిన ప్రజలు వారి ఇహలోక జీవితమునకు ప్రాధాన్యత ఇచ్చేరి, కాని ఆత్మీయ విషయాలు మరిచారు.



125


మత్తయి 24 : 37-39 లో యేసు ఇట్లు చెప్పెను.

నోవహు దినములు ఏలాగుండెనో మనుష్య కుమారుని రాకడయు అలాగే ఉండును.



126


జల ప్రళయమునకు ముందటి దినములలో వారు తినుచు త్రాగుచు నుండిరి.



127


నోవహు ఓడలోనికి వెళ్ళిన దినము వరకు పెండ్లి చేసికొనుచు పెండ్లికిచ్చు చునుండిరి.

## 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు.



128

జలప్రళయము వచ్చి అందరిని కొట్టుకొనిపోవు వరకు ఎరుగక యుండిరి.



129

ఆలాగుననే మనుష్య కుమారుని రాకడ ఉండును.


130

యేసు ఇట్ల చెప్పెను. ఆయన రెండవ రాకడ నోవహు దినముల వలె ఉండెను.
ప్రజలకు అన్నిటికి చాలా సమయముండును కాని దేవుని కొరకు కాదు.
ప్రేమించుటకంటే భోగములను ఎక్కువ ప్రేమింతురు.


131

సమయాన్ని సూచించే గంటజాడిలోని ఆఖరి ఇసుక రేణువులు జారిపోవు చున్నవి.
లెక్కింప జాలని దూతగణముతో దేవుని కుమారుడు నక్షత్రాల సముదాయములో వున్న ఆకాశమును దూసుకొని రాబోవుచున్నాడు.
ఈ భూమిని నాశనం చేయడానికి కాదుగాని తన జనులను తాను ఏర్పాటు చేసిన గృహమునకు తీసుకొని వెళ్ళుటకు దేవుడు ఆ దినము కొరకు ఆసక్తితో ఎదురు చూచుచున్నాడు.
ఆ గృహము సిద్ధముగానుండి ఎదురు చూస్తుంది.



132

ఈ లోకములో జరుగుచున్న గుర్తులను చూచుచుండగా క్రీస్తు యొక్క రాకడ సమీపముగా వున్నది.
ఖచ్చితముగా చూడగలము పూర్వకాలములో కూడా యేసు ఈ లోకములోనికి ఎప్పుడు వస్తాడో తెలియ జేయుటకు దేవుడు ఎన్నో గుర్తులు ఇచ్చియున్నాడు.



133

గడియారము 4 వేల సంవత్సరాల కాలము సూచించు చున్నది.
అప్పుడు ఆయన రాకడను తెలియ జేయుటకు దేవదూతలను జ్ఞానులను దేవుడు పంపాడు.



134

కాని విచారముతో చెప్పేదేమంటే ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెను. ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు.
వారు ఆయన కొరకు సిద్ధపడలేదు.

## 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు.



135

స్నేహితులారా, ఆయన చెప్పిన సూచనలన్ని జరుగునపుడు ఆయన త్వరలో రానై యున్నాడు. యేసు చెప్పెను.





136

మీరు ఈ సంగతులన్నియు జరుగుట చూచునపుడు ఆయన రాకడ సమీపముననే లేక ద్వారము దగ్గరనే యున్నాడని తెలిసికొనుడి.




137

ఇవన్నియు జరుగు వరకు ఈ తరము గతింపదనో
నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.
మత్తయి 24: 33, 34



138

ఈ సారి ఆయునను మనము కలుసుకుంటాము? లేక ఆయనను మరొకసారి నిరుత్సాహ పరుస్తామ? గడియ
ఆలస్యమైనది. పొంద వలసినది ఎంతో విలువైనదైవున్నది. ఒక క్షణం కూడా పోగొట్టు కొనుటకు లేదు.

## 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు.


139

మధ్య అమెరికా అనబడే నీటి ఆవిరియోడ ఒకటి, న్యూయార్కు ఓడరేవు నుండి బయలు దేరి దక్షిణ అంట్లాంటిక్ సముద్రంగుండా పనమా కాలువ ప్రాంతానికి చేరే సరికి ఆ ఓడకు చిల్లు పడింది.

ఈ ఓడ పంపించే చిన్న ప్రమాదసూచనలను గమనించి సహాయము చేయటానికి వేరొక ఓడ బయలు దేరింది. సహాయాన్ని అందించడానికి వచ్చే ఓడ నాయకుడు జరిగిన ప్రమాద మేమిటని వర్తమానం పంపించాడు. వీలుగాని మరమ్మత్తు చేస్తున్నాము. ఓడమునిగి పోవుచున్నది.

ఉదయము వరకు కనిపెట్టండి అని వర్తమానం తిరిగి వచ్చినది. ఆవిరి ఓడ నీటి మీద అల్లాడుట చూచి సహాయాన్ని అందించే ఓడ నాయకుడు నీ ప్రయాణికులను నా ఓడలోనికి ఇప్పడే తీసుకుంటాను అని వర్తమానం ఇచ్చాడు.

చీకటి సమయం అయింది. మధ్య అమెరికా ఓడ నాయకుడు చీకటిలో ప్రయాణికులను వేరొక ఓడలోనికి మార్చటం ప్రమాదంతో కూడుకున్నదని తలంచి ఉదయం వరకు కనిపెట్టండి అని సమాధానమిచ్చాడు. ఇప్పడే సహాయకార్యక్రమమే మంచిదని వేరొక ఓడ నాయకుడు బదులిచ్చాడు. కాని ఆ సలహాను తిరస్కరించాడు. సహాయము చేసే ఓడ ఆ చీకటిలో కొంత దూరముగా వుండి చూస్తున్నది. మధ్య అమెరికా ఓడ దీపాలు సముద్రపు అలలతో నెమ్మదిగా కలిసిపోవుచున్నవి. గంటన్నర సమయం తరువాత ఆ దీపాలు పూర్తిగా కను మరుగైనవి. వారందరితో ఆ ఓడ పూర్తిగా మునిగి పోయింది. అందులో వున్న వారందరు మరణించారు.

# 2 - గుర్తులను నీవు నిర్లక్షము చేయకు.


140

వేచి యుండుట వలన చిరకాలము పోగొట్టుకోవలసి వస్తుంది. కొన్ని సార్లు, కొన్ని సమయాల్లో నిర్ణయాలు తీసుకోవలసి వస్తుంది. మధ్య అమెరికా ఒక నాయకుడు ఉదయం వరకు వేచి యండుటలో సమస్య లేదని అనుకున్నాడు. అతడు మరణాంతకమైన పొరబాటు చేసాడు. ఈ దినమే రక్షణ దినము అని బైబిలు చెప్తుంది.

వేచి యుండకు, సందిగ్ధములో పడక ఆలస్యము చేయకు.
క్రీస్తు కొరకు నీవిపుడే నిర్ణయం ఎందుకు తీసుకోకూడదు?
హృదయాన్ని దేవుని వైపు త్రిప్పి త్వరలో రానైయున్న క్రీస్తు కొరకు నిన్ను సిద్ధపర్చమని అడగలేవా?
క్రీస్తు రాకడ కొరకు నిన్ను సిద్ధ పడనీయకుండా ఆటంక పర్చే విషయమేమైన వున్నదా?
మనము ప్రార్థించుచుండగా ఆ ప్రత్యేక పర్చే విషయాన్ని ఎందుకు విడిచిపెట్టకూడదు?
నీకు నిజముగా క్రీస్తును అంగీకరిచాలనే కోరిక వున్నట్లయితే ఇప్పుడే నీహస్తము పైకెత్తి, అవును ప్రభువా నీవు మరలా వచ్చునపుడు నిన్ను కలుసు కొనుటకు నేను సిద్ధ ముగా వుండాలని కోరుతున్నాను.

# 3 - గొప్ప పలాయనం



1


మీరు శాశ్వత జీవితములోనికి అడుగిడిన రోజు.


2

మేరి అలసిపోయింది. అది చాలా పనితో కూడిన వారము. ఆమెకు జీవితం సుడిగాలిలా నిరంతరం కొనసాగే పనితో కూడుకున్నట్టు తోచింది. దుకాణం నుండి యింటికి వెళ్తూ, ముఖ్య రహదారి నుండి యింటికి వెళ్ళే సన్నని కాలిబాటపైకి కారు మళ్ళించింది.


3

ఆకస్మాత్తుగా ఉల్కపాతము రాత్రి ఆకాశాన్ని వెలిగించింది. రాలుచున్న నక్షత్రాలు ఆకాశాన్ని దేదీప్యమానంగా ప్రకాశింపజేశాయి.


4

అటువంటి నక్షత్ర పదర్శనకు అలవాటుపడని ఆమె యాక్సిలేటర్‌ను క్రిందికి నొక్కింది. ఆమె వెంటనే ఇలా ఆలోచించింది. ఇది లోక అంతము. క్రీస్తు వచ్చుచున్నాడు. నేను యింటికి వెళ్ళి నా కొడుకుతో ఉండాలనేదే నా కోరిక. మేరి తర్వాత ఈ అనుభవం గురించి మాట్లాడుతూ, ఆకాశము అంత ప్రకాశవంతముగ వుండుట చూచినపుడు, యేసు అదే క్షణములో వస్తున్నాడని నేను అనుకొన్నాను అని అన్నది.



5

ఈ ప్రపంచము ఏదో ఒకనాడు అంతమవ్వబోతున్నదని మీరెప్పడైనా తలచారా? ఒకవేళ తలచినట్లయితే, అది ఏవిధముగా అంతం కాబోతుందని ఆలోచించి వుండవచ్చు. బ్రహ్మాండమయిన ఉల్కపాతము అంతాన్ని సూచిస్తుందా?



6

ఈ ప్రపంచం అణు యుద్ధముతో ముగియనుందని, మానవులు తమనుతాము, భూమిపైనున్న సమస్త జీవాన్ని నాశనం చేస్తారని కొందరు అనుకుంటున్నారు.


7

ప్రపంచ జనాభా భూమి భరించలేనంతగా పెరిగి, సామూహిక ఆకలిచావులు సంభవిస్తాయని యింకొందరు అంటున్నారు.

# 3 - గొప్ప పలాయనం



8

ఏదో రోజు ఒక తోకచుక్క భూమిని ఢీకొట్టి, దాన్ని నాశనం చేస్తుందని మరికొందరు ఆవేదన చెందుతున్నారు.




9

కాని, ఈ ప్రపంచం ఎలా అంతరించబోయేది చాలా కాలం క్రిందటే బైబిలులతో ప్రవచించబడినట్లు మీకు తెలుసా?

స్నేహితులారా, శుభవార్త ఏమిటంటే యుద్ధము ద్వారా, ఆకలి వలన లేక అంతరిక్షములో వేరే వస్తువును ఢీకొనుట ద్వారానో మానవ జాతి అంతరించదు.



10

దాని బదులు, యేసు క్రీస్తు ఈ భూమికి విజయవంతముగ తిరిగివచ్చునపుడు ప్రపంచము అంతమవుతుందని బైబిలు చెప్పచున్నది.

సుమారు 2,000 సంవత్సరాల క్రిందట ఆయన వదలి వెళ్ళిన భూమికే తిరిగి వస్తాడు

.



11

క్రీస్తు తిరిగి వచ్చుచున్నపుడు, ఏమి జరుగుతుందని ప్రజలు అనుకుంటున్నారోనని కనుగొనుట

ఆసక్తికరంగా వుంటుంది.




12

అవును, స్నేహితులారా రాజైన యేసు త్వరలో వస్తున్నాడు. ఈ లోక సమస్యలు మానవ సహాయానికి అతీతమైనవనుటలో సందేహము లేదు. క్రీస్తు ఆయన తండ్రి మాత్రమే ఈ భూగ్రహాన్ని కలవరపరచే సమస్యల్ని చక్కపెట్టగల సమర్థులు. రాజు తిరిగి రానైయుండుట ఎంతటి దీవెనకరము.



13

అపొస్తులుడైన పౌలు చీకటి మేమర్‌టీన్ కారా గృహములో, ఖైదీగా, శిరచ్ఛేదము గావించబడుటకు వేచియున్నపుడు ఇలా వ్రాశాడు.




14

శుభ ప్రదమైన నిరీక్షణ నిమిత్తము అనగా మహాదేవుడును మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమ యొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచున్నాము. తీతుకు 2 : 13


తీతుకు వ్రాసాడు విశ్వాసమును బట్టి ఆయన ప్రియమైన కుమారునికి మన ప్రభువైన యేసు యొక్క మహిమాన్వితమైన రాకనుగూర్చి తీతుకు జ్ఞాపకం చేసాడు.

# 3 - గొప్ప పలాయనం




15

నీ జీవితంలో కొన్నిసార్లు చీకటిరాత్రులు లాంటి నిరాశ సందర్భాలు కనుగొనగలిగితే పైకి చూచి జ్ఞాపకం చేసుకొనుము మనకు శుభ నిరీక్షణ యున్నదని ఈ భూమి మీదకు ప్రభువు రెండవ రాకడ సంభవించినపుడు అన్ని సంగతులు సరియైపోతాయి .



16


25 వచనాలలో ఒక్క వచనము రెండవ రాకడతో సంబంధం కలిగి యున్నది.




17

యోహాను 3 : 16

అందరికి బాగా తెలిసిన ఒకే ఒక వాక్యం యోహాను 3 : 16 లో దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన దానిని మనకనుగ్రహించెను.




18


ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందును. రెండవది ఒక చక్కని వాగ్దానము యేసు ఆయన సిలువానుభవము, ఆరోహణమునకు ముందుగానే తెలియపర్చెను.




19

యెహాను 14 : 1 - 3


మీ హృదయములను కలవరపడనియ్యకుడి దేవునియందు విశ్వాసముంచుచున్నారు. నా యందును విశ్వాసముంచుడి.




20

నా తండ్రి యింట అనేక నివాసములు కలవు,


లేని యెడల మీతో చెప్పుదును. మాకు స్థలము సిద్ధపర్చ వెళ్ళుచున్నాను.




21

నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేను మరలా వచ్చెదను.

# 3 - గొప్ప పలాయనం




22

నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరలావచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసుకొని పోవుదును.




23

శతాబ్దాలు గడుచుకొలది, నిరాశలు, కష్టాలు లేక మరణాలు ఎప్పడు సంభవించినా క్రీస్తుని వెంబడించు వారిని భయక్రాంతులనుగా
చేయుచున్నవి.




24

ఈ నక్షత్రము యొక్క నిరీక్షణ -
ఆయన తిరిగిరాకను గూర్చిన వాగ్దానము అనేకులకు
శాశ్వతమైన ధైర్యమును బలమునిచ్చింది.
యేసును వెంబడించిన ప్రతివారు ఈ వాగ్దానం ఎప్పడు నెరవేరుతుందోయని ఆశతో ఎల్లప్పడు ఎదురు చూస్తు వున్నారు.





25

2 తిమోతి 4 : 7, 8
పౌలు జీవితం తరువాత భాగములో ఒక నిందితుడుగా నిలబడినాడు. అయితే వెనుకకు తిరుగాలని అనుకొనవచ్చును. అయితే పౌలు జయశీలుడుగా ప్రకటించాడు.
నేను మంచి పోరాటమును పోరాడితిని. నా పరుగును కడ ముట్టించితిని. నా విశ్వాసమును కాపాడుకుంటిని.




26

ఇకమీదట నా కొరకు నీతి కిరీట ముంచబడియున్నది. ఆ దినమందు నీతి గల న్యాయాధిపతియు మరియు ప్రభువునై యున్నాడు.




27

ఆ దినమందు ఆ నీతి కిరీటము నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అనుగ్రహించెను.
2 తిమోతి 4 : 7, 8



28

పౌలు ఆ దినమందు శిక్షించు వాని కత్తి వాత ననుభవించేవాడే అయితే ఆయనకు క్రీస్తు యొక్క రాక వాగ్దానమునందు
విశ్వాసముంచాడు.

# 3 - గొప్ప పలాయనం


29

ఔను, యేసు మరలా వస్తాడు. స్నేహితుడా, శిష్యులకు యేసు చేసిన వాగ్దానము మనకును వర్తించుచున్నది. యేసు తప్పక వస్తాడు.


30

ఒకప్పుడు శిష్యులు యేసుప్రభువును ఈ లోకాంతము ఎప్పుడు జరుగును, ఆయన రాకకు గుర్తులేమని అడిగారు. అప్పుడు యేసు, ఆయన రాకడకు ముందు జరుగు సంఘటనల జాబిత వివరంగా ఇచ్చాడు.



31

మత్తయి : 24 :4,5

దానిని గూర్చి చదువుకుందాం

యేసు, వారితో ఇట్లనెను, ఎవడును మిమ్మును మోసపరచకుండ చూచుకొనుడి.




32

అనేకులు నా పేరట వచ్చి - నేనే క్రీస్తునని చెప్పి పలువురిని మోస పరచెదరు.

మత్తయి 24 : 4, 5


24వ వచనంలో యేసు ఈ సంఘటనను గూర్చి విశధీకరించుచున్నాడు.



33

మత్తయి 24 : 24

అబద్ధపు క్రీస్తులును, అబద్ధ ప్రవక్తలును వచ్చి గొప్ప చూచక క్రియలను మహాత్కార్యములను కనుపరిచి మోస పుచ్చెదరు.



34

సాధ్యమైతే ఏర్పరచబడిన వారిని సహితము మోసపరిచెదరు



35

ఈ తేడాను ఎలా చెప్పాలో తెలియక పోయినట్లైయితే - మోసమును తెలుసుకొనేదెలానో - కొన్నిసార్లు మనము మారువేషమును నమ్మి ఆయనే క్రీస్తుయని కలసిపోవచ్చును. అలాంటిది జరుగుతుందని ముందుగానే హెచ్చరిక నిచ్చాడు యేసయ్య, ఆయన అర్థంలేని మోసాలను గురించి మాట్లాడుట లేదు.

# 3 - గొప్ప పలాయనం



36

ఆయన నిజము కాని వాస్తవాలను గురించి మాట్లాడుచున్నాడు.
ఈ లోకమంతటిని ఏ విధముగా మోసపరచవలెనో తగు జాగ్రత్తయైన ప్రణాళికలు వేసి శిక్షార్హులుగా చేయవలెనని యోచించియున్నాడు.
చూడుడి, ఈ తప్పడు పద్ధతులు ద్వార అద్భుతములు చేయుచు, రోగులకు స్వస్థపర్చుచు దయ్యములు బోధలను చేయచు వారు చెప్పిన వన్నీ నిజములని మాయం చేయుచున్నారు.



37

క్రీస్తు యొక్క నిజరాకడను గూర్చి మేము తప్పచేయము. == ఎవరు ఆవిధముగా చేయకూడదు. అయితే క్రీస్తు రాక విషయములో మనం క్రీస్తువారమని మోసపరచువారిని బట్టి ఆయన ఆగమన సమయంలో వేళన చేయబడుదుము. దీనిని గూర్చి ఆలోచించండి.



38

సాతాను, దయ్యము ప్రభువు రాకను గూర్చి ప్రజలను గలిబిలి చేయుటకు అబద్ధపు క్రీస్తులను మరియు అబద్ధపు ప్రవక్తలను ఉపయోగించుచున్నాడు.




39

2 కొరింథి 11 : 13, 14 == అట్టి వారు క్రీస్తు యొక్క అపోస్తులుల వేషము ధరించుకొనువారై యుండి, దొంగ అపోస్తులులను మోసగాండ్రగు పనివారునై యున్నారు.




40

ఇది ఆశ్చర్యము కాదు, సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు.
2 కొరింథి సాతాను తానే ఆయన రెండవ రాకడ సమయంలో క్రీస్తు వేషము ధరించి మోసము చేయును.

# 3 - గొప్ప పలాయనం



41

అప్పడప్పుడు ఎవరో ఒకరు కనబడి నేనే క్రీస్తునని చెప్పకొనును. వారు క్రీస్తు ధరించిన వస్త్రముల వంటివి వేసుకొని ప్రజలు ఈయనే క్రీస్తు అన్న భావనను కలిగింతురు. వారు దయగల, వినసొంపైన స్వరముతో మాట్లాడెదరు. వారు అనేక వాక్యములను చెప్పదురు, చూపుదురు. కొందరు అనేకమైన జన సమూహాలను ఆకర్షించి యేసు ఈ భూలోకానికి మరల తిరిగి వచ్చియున్నాడని నమ్మింతురు. ఈలాంటివి నమ్మువారు క్రీస్తువారు కారు. ఈలాంటివి తప్పక జరుగ గలవని చెప్పవచ్చును. ఎందుకని? == నీవు క్రీస్తు కొరకు కనిపెట్టి చూచినట్టే ఆ వ్యక్తి కూడ నీతో కనిపెట్టినట్లు నటిస్తాడు. క్రీస్తు నీతో మాట్లాడవలెనని నీవు కనిపెట్టినట్లే అతడు కూడ నీతో ఉండి కనిపెట్టినట్లే అగుపడతాడు.


42

సాతాను ప్రజలను స్వస్థపరచి, అనేకములైన ఆశ్చర్యకార్యములు గుర్తులు, అద్భుతాలు చూపించి బైబిలు చెప్పేవన్నీ నిజము కాదని శోధించి, ఆనందపర్చి అనుమానం కలిగిస్తాడు. అయితే మన స్పర్శ అవయవాలను ధైర్యంగా నమ్మలేము - మనం వినునది, చూచునది, మరియు అనుభవించు విశయాలలో అనుమానం కలుగవచ్చును.


43

మనలను ఏ మార్గమునకు నడుచుచున్నది. అది నిజమైనది కానిదని నిర్ణయించుటకు సహాయపడునది పరిశుద్ధ గ్రంథము మాత్రమే



44

ఆయన రాకడకు సంబంధించుకొని సూచనలు గుర్తులను వాటి ప్రత్యేకతలను తెలుసుకొని, మనం మోసపర్చబడకుండగ చూచుకొందుము.



45

క్రీస్తు రెండవ రాకడ అందరికి కనబడే రాకడ అయివున్నది



46

మత్తయి 24 : 29 మెరుపు తూర్పున పుట్టి పడమటి వరకు ఏలాగు కనబడునో అలాగే మనుష్య కుమారుని రాకడయు నుండును. మత్తయి 24 : 27 అయితే ప్రకటన 1 :7 లో మనం ఇలా చదువుతాము.

# 3 - గొప్ప పలాయనం




47

ప్రకటన 1 : 7
ఇదిగో ఆయన మేఘారూరుడై వచ్చు చున్నాడు. ప్రతీ నేత్రము ఆయనను చూచును.



48

మోసపు మెరుపు ఇక్కడ అక్కడ కనబడవచ్చును. కాని ప్రతీ నేత్రము చూడగలగిన విధముగా పరలోక మేఘములలో తప్పడు సాతాను కనబడలేదు.



49

యేసు క్రీస్తు వారు ఈ భూమిపై తన పనిని ముగించిన తరువాత, ఆయన పరలోకానికి ఆరోహనుడవుటకు సిద్ధపడియున్నాడు.




50

ఆయన, ఆయనకు అతి సమీపంగా వున్న అనుచరులను తీసుకొని ఒలీవల కొండకు తీసుకొని వెళ్ళి, ఆయన అనుచరులకు శిష్యులకు బోధించిన తరువాత ఆయన ఆకరి మాటలు చెప్పి వెంటనే పరలోకమునకు తీసుకొనిపోబడెను.




51

ఈ సంఘటనను గురించి బైబిలు ఏమి చెప్పుచున్నదో గమనిద్దాము




52

అపొస్తులుల కార్యములు 1 : 9 - 11
ఈ మాటలు చెప్పి, వారు చూచుచుండగా ఆయన ఆరోహణమాయెను, అప్పడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను




53

ఆయన వెళ్లుచుండగా, వారు
ఆకాశమువైపు తేరి చూచుచుండిరి. ఇదిగో తెల్లని వస్త్రములు ధరించుకొనిన యిద్ద
రు మనుష్యులు వారి
యొద్ద నిలిచెను.




54

గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశము వైపు చూచు చున్నారు? అని అనిరి.




55

మీ యొద్ద నుండి పరలోకమునకు చెర్చుకొనబడిన ఈ యేసే ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పెను.

అపోస్తులుల కార్యములు 9 : 11



56

యేసు తన శిష్యులకిచ్చిన వాగ్దానము తప్పక నెరవేరునని దేవుని యొద్ద నుండి వచ్చిన యిద్దరు దేవదూతలు అభయమిచ్చిరి.




57

లూకా 21 : 27

అప్పుడు మనుష్య కుమారుడు ప్రభావముతోను మహిమతోను మేఘారూఢుడై వచ్చుట వారు చూతురు.



58


యేసు ఎప్పుడు వస్తాడో ఎవరూ మీకు చెప్పనవసరం లేదు. ఆయన మేఘారూఢుడై వచ్చుట మీరు చూతురు. దీనితో పాటు వేరె కొన్ని సూచనలున్నవి. వాటిని సాతాను ఏమాత్రమును మోసం చేయలేదు.

క్రీస్తు ఆకస్మికముగా ఎక్కడో ఏకాంత స్థలములోకి గాని, ఆకాశ విశాల ఓడ నుండి మెట్టు దిగరు.



59

యేసు ఒంటరిగా తిరిగిరానేరాడు. ఆ రాక మహిమతో నుండును.




60

మత్తయి 25 : 51

తన మహిమతో మనుష్య కుమారుడును ఆయనతో కూడ సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమ గల సింహాసనము మీద ఆసీనుడై యుండును అని యేసు చెప్పెను.

# 3 - గొప్ప పలాయనం



61

**మత్తయి 24 : 31**

యేసు ఆయనతో దూతలను తీసుకొని ఎందుకు వస్తాడు? ఆయనే జవాబిస్తాడు, మరియు ఆయన గొప్ప భూర శబ్దముతో తన దూతలను పంపును.



62

వారు ఆకాశము యొక్క ఈ చివర నుండి ఆ చివర వరకు నలుదిక్కుల నుండి ఆయన ఏర్పరచుకొనిన వారిని పోగుచేతురు.

**మత్తయి 24 : 31**


63

ఔను, యేసు పరిశుద్ధ దూతల సమూహముతో వస్తాడు. ఆకాశమంతా వర్ణనకు అతీతమైన మహిమతో నిండియుండును. ఇప్పుడు మీకు తెలుసు. ఎందుకు క్రీస్తువారమని చెప్పకొనే ప్రజలు ఆయన వలె వుండలేరు.

యేసు రాకను తారుమారు చేయవలెనని ప్రయత్నాలు చేయుదురు కాని వారికి అది అసాధ్యమైన సమయము దానిని ఎవరు మార్చలేరు. అయితే అనేకమైన సంఘటనలు యేసు రాకడకు సంబంధించినవే.



64

అది అందరు వినగలిగిన రాకడ మరియు మరణించిన నీతిమంతులు తిరిగి సజీవులుగా లేపబడుదురు.



65

**1 థెస్సలోనీయులకు 4 : 16**

ప్రధాన దూత శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగివచ్చును.



66

మరియు దేవుని భూర శబ్దము వినగానే క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు.


67

మీరు చూడండి, యేసు రాక కేవలం చూడగలగడముతో పాటు వినగలము కూడ. అందరూ వింటారు. ఆయన పిలుపు ఎంతో ధ్వనితో వుండడమే కాక ఆయన భూర శబ్దము క్రీస్తు నందు మృతులైన వారు సహితము మెలకువ కలిగి సమాధులలో నుండి బయటకు వత్తురు.


68

ఆ సమాధులు తెరువబడినప్పడు ఆ కుటుంబాలు కలిసి ఐక్యమైనప్పడు ఎంత ఆనందంగా ఉంటుందో ఊహించుము.



69

యేసుక్రీస్తు నిజమైన రెండవ రాకడను సాతాను మోసము చేయుట ఎంత అసాధ్యమో మనం చూడగలం.




70

దీనికంటే మరెక్కువ శుభ వర్తమానమున్నది. క్రీస్తు యొక్క రెండవ రాకడ సమయంలో సజీవులుగా వున్న నీతిమంతులకు ఏమి జరుగనున్నదో గమనించుము.



71

1 థెస్సలోనీకయులు 4 : 17
ఆ మీదట సజీవులమై నిలచి యుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశ మండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము.



72

మరియు కాగా మనము సదా కాలము ప్రభువుతో కూడ నుందుము.
1 థెస్సలోనీకయులు 4 : 17



73

యేసుక్రీస్తును వెంబడించు
విశ్వాసులు మరణమును గెల్చి లేచిన వారితో ప్రభువును
ఆకాశములో ఎదుర్కొనుటకు కొనిపోబడుదురు.
అనేకమైన కుటుంబాలకు అసంభవము తిరిగి కలుసుకోవడం ఎంత ఆనందమో.



74

యేసు తిరిగి వచ్చునప్పడు ఏమి సంభవించునో విషధీకరించుచున్నాడు.
అపోస్తులుడైన పౌలు


# 3 - గొప్ప పలాయనం



75

1 కొరింథి 15 : 51- 53

ఇదిగో, నేను మీకొక మర్మమును తెలియజేయుచున్నాను. మనము మార్పు పొందుదుము.




76

నిమిషములో, ఒక రెప్ప పాటున, కడబూర మ్రోగగానే



77

అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము.



78

క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొనవలసి యున్నది. మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించుకొనవలసి యున్నది.

1 కొరింథి 15 : 51 - 53


79

క్రీస్తునను సరించు ప్రతివానికి దేవుడు తన ప్రేమా వరమును అనుగ్రహిస్తాడు - అదే నిత్య జీవము.

అమరత్వము అనే వరం లేకుండ ఎన్ని వరాలు పొందినా అర్థముండదు.



80

ఫిలిప్పీ : 3 : 20, 21

మరియు ఆయన ప్రజలకు ఇచ్చేది మరొకటియున్నది.

ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము.



81

మన అహస్యకరమైన శరీరమును ఎవరు మార్చుదురు?

ఆయన మన దీన శరీరమును తన మహిమగల శరీరముగా సమరూపము గల దానిగా మార్చును.

ఫిలిప్పీ 3 : 20, 21

క్రీస్తు యొక్క శరీరము వలే మార్చును. నొప్పలుండవు లేక బాధలుండవు, రోగముండదు. ఇంతకంటే మంచి శుభ వర్తమానమేమున్నది?

# 3 - గొప్ప పలాయనం




82

మరియొక తరగతి ప్రజలున్నారు, వారికి ప్రభువు యొక్క రెండవ రాకడ అనేది ఆహ్వానించదగిన వర్తమానం కాదు బైబిలు వర్ణించు ఈ భూమి కదిలించు - అంత్యకాల సంఘటనల చరిత్ర ఎలా వుంటుందో వినండి.




83

మరియు ఆకాశమండలము చుట్టబడిన గ్రంథము వలనై తొలగిపోయెను.




84

ప్రతి కొండయు, ప్రతి ద్వీపమును వాటివాటి స్థానములు తప్పెను.





85

భూరాజులును, ఘనులును, ధనికులును మరియు బలిష్ఠులును




86

కొండ గుహలలోను బండల సందులలోను దాగుకొని




87

మీరు మా మీదపడి సింహాసనాసీనుడై యున్న వానికిని, ఆయన సన్నిధికిని గొఱ్ఱెపిల్ల ఉగ్రతకును మమ్మును మరుగుచేయుడి అని పర్వతములతోను బండలతోను చెప్పచున్నారు.




88

ఆయన ఉగ్రత మహాదినము వచ్చెను దానికి తాళ్ల జాలిన వాడెవడు?

ప్రకటన 6 : 14-17




89

అప్పుడు మెరుపులను ధ్వనులును పుట్టెను, పెద్ద భూకంపమును కలిగెను.

# 3 - గొప్ప పలాయనం




90


మనుష్యులు భూమి మీద పుట్టినది మొదలుకొని అట్టి మహా భూకంపము కలుగలేదు అది అంత గొప్పది.


91

ఈ మహా భూకంపము భూమి మీద వున్న పట్టణములన్నింటిని పడగొట్టెను. క్రీస్తు రెండవ రాకడ వచ్చుచున్నపుడు ఈ లాంటి భూకంపమును సాధ్యమైనంత మట్టుకు ఎవరూ తప్పించుకొనలేరు.


92

ఆయన రాకడ వచ్చు గడియ ఎవరూ అనుకొనని గడియలో ఆయన రాకడ వచ్చునని యేసు హెచ్చరించినాడు. ప్రజలు వారి జీవితములను వృథా చేయుటలోను బుద్ధి హీనమైన వైభవాలతోను పనిగలిగి యుందురని యేసు చెప్పెను.



93


మత్తయి 24 : 30 లో మనకు ఇలా చెప్పబడింది. యేసు రెండవసారి వచ్చినపుడు భూమి మీదనున్న సకల గోత్రముల వారు రొమ్ముకొట్టుకుందురు.


94

ఆ దినము కొరకు సిద్ధపడని వారికి ఏమి సంభవించునో యేసు చెప్పినది ఇదే. వారు తప్పిపోయిన వారు - అని వారికి బాగా తెలుసు అది ఎంత విశాద చిత్రమో, అది మహా తేడాగా కనిపించినప్పుడు, స్నేహితుడా, ఆ దినము నిజమైనది నీవు మెలుకువ కలిగి యుండలేవు అది కల వలె జరిగిపోవును.


95

ఆయన ఈ లోకానికి వచ్చునప్పుడు మనము సిద్ధపడి యేసును ఎదుర్కొవడం తప్ప ఈ భూమి మీద మరొక పని మనకేమియు లేదు. మనము ఖర్చు పెట్టి సంపాదించిన ఈ లోక ధనము ఎంత త్వరగ మాయమైపోతుందో చూడము. ఒక్క భూకంపము వచ్చును. అది నాశనమగును.



96

కాబట్టి మీరు జరుగబోవు వీటినెల్లను తప్పించుకొని, మనుష్య కుమారుని ఎదుట నిలువబడుటకు శక్తి గలవారగునట్లు ఎల్లప్పుడును ప్రార్థన చేయుచు మెలుకువగా ఉండుడని చెప్పెను.

# 3 - గొప్ప పలాయనం



97

మరియు మనుష్య కుమారుని యెదుట నిలువబడుటకు శక్తిగలవారగునట్లు



98

మనము బైబిలును కలిసి చదువుకొనిన దానిని నేర్చుకొనిన దానిని మళ్ళీ తిరిగి పునర్విమర్శన త్వరగా చేసుకుందాము.




99

అబద్ధపు ప్రవక్తలు మరియు క్రీస్తులు ప్రతివారిని మోసము చేయుటకు ప్రయత్నించెదరు.



100

సాతాను వెలుగు దూత వలే వేషము ధరించుటకు ప్రయత్నించెను.



101

క్రీస్తు రెండవ రాకడ రహస్యమైనది కాదు




102

యేసు రాకను ప్రతినేత్రము చూచును.



103

యేసుతో, పరిశుద్ధ దూతలందరూ కలసి వత్తురు.



104

కడబూర శబ్దముతో ఆయన దిగివచ్చును.

# 3 - గొప్ప పలాయనం



105

ప్రధాన దూత శబ్దముతో ఆయన దిగివచ్చును.



106

మృతులైన నీతిమంతులు తిరిగి పునరుద్ధానులౌతారు.




107

సజీవులైన నీతిమంతులు మరణమును రుచిచూడకుండానే పరలోకమునకు ఎక్కి పోవుదురు.




108

నీతిమంతులందరికిని నిత్యము జీవించే భాగ్యం లభిస్తుంది.




109

వారు యేసును చూచినప్పడు ఈ భూమిపైనున్న దైవభీతి లేని వారందరు దు:ఖించెదరు.



110

మహాగొప్ప భూకంపము ఈ భూమిని నాశనము చేయును.



111

తప్పించుకొనిన వారందరు నశించెదరు


112

క్రీస్తు యెక్క మాహిమన్వితమైన రెండవ రాక ఎంత వైభవంగా ఉంటుందో సగభాగముగాని చెప్పలేము లేక మనవుని కలము వర్ణించలేదు.

# 3 - గొప్ప పలాయనం


113

ఆయన రెండవ రాకడ ఎవరును అనుకొనని గడియలో వచ్చును.
ఆయన కుమారుని రాకడ సమయం దినం గంట దేవుని స్వరము మహాగొప్ప ధ్వని వుంటె ఉరుము వలే భూమిని చుట్టవేసినట్టు ప్రకటించెను.


114

ఆకాశములు కాగితపు చుట్టవలె చూడబడెను. భూమి ఆయన ఎదుట వణుకును మరియు ప్రతీ పర్వతము, వాటి స్థలములలో నుండి కదిలించబడినవి.


115

త్వరలో తూర్పు దిక్కు నుండి ఒక చిన్న నల్లని మేఘము కనబడును, అది మానవుని చెయ్యిలో సగభాగమంత మోతాదులో కనబడుతుంది.


116

ఆ మేఘము భూమంతా కమ్ముకొనుచుండగా అది ఇంకా అధికమైన వెలుతురుతో మరెక్కువ మహిమతో నిండి మహా పెద్ద మేఘవముగా తయారై ధనస్సు దానిపై నుండును. నిశబ్ధములో దేవుని ప్రజలు ఆ దృష్యమును చూచుచు మాటలు లేక యుండిరి. ఇది ఊపిరి పీల్చుకొనినట్టుండెను.


117

ఆకాశమంతా మహాకాంతివంతమైన రూపముతో నిండియుంటుంది, యేసు యొక్క సింహాసనం చుట్టూ కొట్లాను కొట్ల దేవదూతలతో నిండియుంటుంది.


118

ఆకారములు వాటి వైభవంతో భూమిని ఆవరించుచున్నప్పుడు ప్రతీ నేత్రము వచ్చుచున్న ఆ రాజును ఘనపరచుచు వుంటారు. ఆయన పరిశుద్ధమైన తలపై ఏలాంటి ముళ్ళ కిరీటాల మచ్చలు కనిపించవు, కాని తన మహిమ కిరీటము ఆ పరిశుద్ధమైన నొసటిపై తళతళ మెరియుచునుండెను. మరియు ఆయన దుస్తులుపై, ఆయన తొడపైన ఇలా వ్రాయబడియుండును. రాజులకు-రాజు ప్రభువులకు-ప్రభువు అని వుండును.


119

మరియు ఈ భూరాజులును, గొప్పవారును ధనికులును, ప్రధానాధికారులు మహాబలాఢ్యులు, దాసులను మరియు ప్రతీ స్వతంత్రులు, కొండ గుహలలోను బండ సందులలోను దాగుకొని మామీద పడుమని గొఱ్ఱెపిల్ల సన్నిధి నుండి మమ్మును మరుగుచేయమని ఏడ్చుచు చెప్పచున్నారు.

# 3 - గొప్ప పలాయనం


120


దేవుని ప్రజలను హింసించినవారు, చంపినవారు పరిహాసము చేసినవారు, యేసు క్రీస్తు దేవుని కుమారుడని తృణీకరించినవారు, ఆయనను సిలువవేయుడి సిలువవేయుడి అని కేకలు వేసినవారు కూడ ఆయన యెదుట నిలువబడుటకు లేపబడిరి.

వారి హృదయములు కరిగినవి, వారి మోకాళ్లు కలసి తట్టినవి. మరియు భక్తికరమైన సంభ్రముతో విచారమైన అరుపుతో పిలుచుచుందురు.



121

ఆయనే దేవుని కుమారుడు, ఆయనే నిజమైన మెస్సయ్య


122

ఇప్పుడు, వారు ఆయన మహోత్తరమైన మహిమతో ఆయనను ఘనపర్చుచున్నారు. ఇంకను వారు ఆయన శక్తివంతమైన సింహాసనము మీద కూర్చోని యుండే దృష్యమును చూడవలసియున్నారు.


123

ఆయన దేవుని కుమారుడని చెప్పకొనుచున్నాడని వెటకారంగా నవ్విన వారందరి నోళ్లు మూయబడును. అక్కడి తలబిరుసు గల హేరోదు క్రీస్తు రాజు అను బిరుదు విషయం హేళ్లనగానవ్వి ఆ యేసును రాజుగా కిరీటం ధరించుడియని హేళ్లనగా దూషించు సైనికులకు ఆజ్ఞనిచ్చెను.


124

వారిలో కొందరు అపవిత్రమైన చేతులతో ఆయనకు ఉదారంగు వస్త్రమును ధరింపజేసి, ఆయన పరిశుద్ధమైన నొసటి మీద ముళ్ల కిరీటం పెట్టి, అపహాస్యంతో కూడిన రాజదండము విశ్రాంతి లేని ఆయన చేతులలో పెట్టి, దేవదూషణ మాటలతో వెక్కిరించుచు ఆయన యెదుట వంగి నమస్కారం చేసిరి.


125

జీవమునకు ప్రభువు అయిన యేసును కొట్టి ఆయన మీద ఉమ్మివేసినవారు ఇప్పడు ఆయన చుట్టు ఆవరించిన మహిమ ఆయన ప్రసన్నతను బట్టి పారిపోవుటకు దారి వెదకుచున్నారు.

# 3 - గొప్ప పలాయనం



126

ఆయన చేతులలో, కాళ్ళలోను మేకులు కొట్టిన వారును, ప్రక్కన బల్లెపు పోట్లను పొడిచిన వారు ఆ మచ్చలను చూచి భయాక్రాంతులై పశ్చాతాప మనస్సుతో వణుకుచున్నారు.


ప్రధాన యజకులను, అధికారులను ఆకలువరిలో జరిగిన సంఘటనా దృష్యాలను క్షుణ్ణంగా తిలకించి జ్ఞప్తికి తెచ్చుకొనుచున్నారు.

వారు సాతానుప్రేరణను బట్టి ఆనందిచుచు, వారి తలలూపుచు ఆయన ఇతరులను రక్షించి, ఆయనను ఆయనే రక్షించుకొనలేదని సంగతులు ఇప్పుడు వణుకుతోను, తీవ్రమైన బాధతో జ్ఞాపకం చేసుకొనుచున్నారు.



127

ఆయన ఇశ్రాయిలీయులకు రాజైనట్లైతే ఆ సిలువ మీద నుండి ఇప్పడే దిగి రమ్మను, అప్పడు మేమును విశ్వసిస్తామని కేకలు వేసిరి. ఆయన దేవుని నమ్మెను గనుక ఆయననే విడుదల చేయనిమ్ము అనిరి.



128

యేసుక్రీస్తును మరియు విశ్వాస సమూహమును నాశనము చేయాలనుకొనిన వారు ఇప్పడు వారిమీద దేవుని మహిమ ఆవరించియుండుట వలన సాక్షులై యున్నారు. వారు భయక్రాంతుల మధ్యనుండియు దేవుని స్వరమును వినగలిగిన భక్తులు సంతోషములో ప్రచారము చేయుచున్నారు.




129

యెషయా 25 : 9

ఇదిగో మనలను రక్షించునని మనము కనిపెట్టుకొనియున్న మన దేవుడు




130

గుండ్రముగా తిరిగే భూమి మధ్యలోను కాంతివంతంగా, తళతళ మెరియుచు, ఉరుముల గర్జన వినబడుచున్నట్టు దేవుని కుమారుని స్వరము నిద్రించుచున్న పరిశుద్ధులను బయటకు రమ్మని పిలుచుచున్నది. ఆయన నీతిమంతుల యొక్క సమాధుల వంక చూచిన తరువాత ఆయన హస్తములను పరలోకమువైపు ఎత్తి, ఆయన ఆనందమైన బిగ్గర కేక ఇలా వేసినాడు. నిదురలెమ్ము లెమ్ము మెళుకువ కలిగి లెమ్మయని మట్టిలో నిద్రించుచున్న వారలారా లెమ్ము అని పెద్దకేక వేస్తాడు.

# 3 - గొప్ప పలాయనం


131

భూమి యందంతట వున్న మృతులు ఆయన స్వరమును విందురు, ఆ స్వరము వినువారందరు సజీవులై లేతురు అప్పడు ఈ భూమి మీద ప్రతి జాతి వారును, ప్రతీ ప్రజలు ఆయా భాషలు మాట్లాడు వారందరు ఏకముగా మహాగొప్ప ఆనందకరమైన సైన్యము వలె ధ్వనియించుచు నడుకొనుచు వెళ్ళుదురు.


132

మరణమనే ఖైదీ నుండి వారు విడపించబడుదురు. వారు అమరత్వమనే మహిమతో కప్పబడి, ఆనందమైన కేక వేయుదురు: ఓ మరణమా నీ ముల్లెక్కడ? ఓ సమాధి, నీ విజయమెక్కడ?

బ్రతికియున్న నీతిమంతులు, పునరుద్ధానులైన పరిశుద్ధులు వారి వారి స్వరములను కలిపి దీర్ఘముగా, ఆనందముతో జయధ్వనులు చేయుదురు. వారికి వున్న పాపపు డాగులును, అంగవైకల్యములును సమాధిలోనే విడిచి బయటకు వచ్చిరి.

ఓ ఎంత అద్భుతకరమైన విమోచనము, ఎంతో కాలంగా మాట్లాడుకొనిన, దీర్ఘకాల నీరీక్షించిన, ఆనంద ధ్యానములతో ఎదురుచూచిన ఆయన వాక్యం ఎవరు సంపూర్ణంగా గ్రహించలేకపోయాము.


133

సజీవులైన నీతిమంతులు నిమిషములో, ఒక రెప్పపాటున మార్పు చెందుదురు. దేవుని స్వరము వినగానే వారు మహిమ పర్చబడుదురు. ఇప్పడు వారు అమర్త్యతను ధరించెదరు. వారు పునరుద్ధానులైన పరిశుద్ధులతో కలసి మధ్యాకాశములో ప్రభువు నెదుర్కొనుటకు కొనిపోబడుదురు.


134

నలుమూలల నుండి దేవుని దూతలు ఆయన ఏర్పరచుకొనిన వారందరిని, ఈ చివరి నుండి ఆ చివరి వరకు వున్న వారిని ప్రోగు చేయుదురు. పసిపిల్లలైతే పరిశుద్ధ దూతలు ఎత్తుకొని వారిని వారి తల్లుల ఒడిలో నుంచుదురు.


135

స్నేహితులారా మరణం ద్వార దీర్ఘకాలంగా వేరైనవారు మరలా తిరిగి కలసుకొందురు, ఆ తరువాత మరెన్నడును వేరుచేయబడరు, మరియు ఆనందకరమైన గీతములతో దేవుని పట్టణములోనికి కలసి ఆరోహణమగుదురు.


136

మరియు వారు పరలోకమునకు ఆరోహణమౌచుండగా పరిశుద్ధ దూతలు ఆనందముతో కేకలు ఇలా వేయుదురు, పరిశుద్ధం, పరిశుద్ధం, పరిశుద్ధం ప్రభువును ఘనుడైన దేవుడు అని అనుచు వారితో పాటు విమోచించబడినవారు వారు పరిశుద్ధ పట్టణమునకు వెళ్ళుచూ హల్లేలూయ అని స్తుతిగానాలు చేయుదురు.


137

వారు పరిశుద్ధ పట్టణములోనికి వెళ్లకముందు, రక్షకుడు ఆయనను అనుసరించువారికి జయించినందుకు గుర్తులును ఇచ్చి ఉన్నత స్థితికి తీసుకొని వెళ్టుటకు రాజవంశస్థాయిలో వారిని గౌరవించి తీసుకొని వెళ్తాడు. విమోచింపబడి లేక్కించలేనంత జన సమూహము వారి దృష్టంతా ఆయన మీదనే కేంద్రీకృతమైయుంటుంది.

ప్రతీ నేత్రము ఆయన మహిమను కొనియాడుచున్నపుడు ఆయన ముఖము మానవుని కంటెను, మానవుల కుమార్లకంటెను కాంతివంతగా నుండును.


138


ఈ లోకమును జయించిన వారి తలలపై యేసు మహిమా కిరీటములు ధరింపజేస్తాడు. ప్రతీ కిరీటం మీద పరిశుద్ధుడని వ్రాయబడును. ఆ సమయంలో, వర్ణించలేనంత ఆనందం ప్రతి హృదయం నిండియుంటుంది. వారు తమ స్వరమునెత్తి గొప్ప జయధ్వనులు చేయుదురు.


139

రక్షింపబడిన జన సమూహము ముందు పరిశుద్ధ పట్టణం వున్నది. యేసుక్రీస్తు

ఆ ముత్యములతో వున్న ద్వారములను తెరచి ప్రతీ జాతివారిని దేవుని ఆజ్ఞలను గైగొనువారిని మరియు యేసు యొక్క ఓర్పు గలిగిన వారిని అందులో ప్రవేశించుమని ఆహ్వానించును. వారు దేవుని పరదైసును కొనియాడుతూ పాపము చేయకముందు ఆదామవ్వల గృహమువలెనుందురు ఆ తరువాత అన్నీ వాయిద్యముల కంటే ఘనమైన స్వరమొకటి వినబడును. ఆ ధ్వని మానవ చెవిన పడలేదు, వినబడలేదు.





140

మత్తయి 25 : 34

నా తండ్రి చేత ఆశీర్వదించబడిన వారలారా రండి లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపర్చిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి.

## 3 - గొప్ప పలాయనం


141

ఇదే మన నిరీక్షణ, ఇదే మన గమ్యం· ఇదే మన భవిష్యత్తు మనము క్రీస్తుతో నిత్యము పరలోకములో జీవించుదుము· మనము పరలోకమును పోగొట్టుకుంటే మనకంతాపోయినట్టే·

యేసు మీరు క్షమాపణ పొందుటకు రమ్మంటున్నాడు· ఆయన కరుణను పొందుటకు రమ్మనుచున్నాడు· నీ పాపములపై అధిక శక్తిని పొందుటకు రమ్మనుచున్నాడు· నిత్యజీవమును పొందుటకు రమ్మనుచున్నాడు· వచ్చి నా రాజ్యములో చేరండి ఆయన చేయు విజ్ఞప్తికి ఇప్పుడే ఔను అని చెప్పగలవా?

నీవు ఆయన రాజ్యములో నిత్యము జీవించాలని కోరిక నీకున్నట్లైతే మేము ప్రార్థన చేయుచుండగా లేచి నిలబడు·



1

జీవిత మర్మములు తెలుసుకొనుట.


2

నీవొక సముద్ర తీరాన జీవించుచున్నట్లయితే, సూర్యోదయమున నిదుర లేచి సముద్ర తీరాన ఇసుకలో నడుస్తున్నట్లు నిర్ణయించుకున్నట్లయితే, ఇది ఒక మహోన్నతమైన దృశ్యము సూర్యకిరణాలు నీటితో నృత్యములు అలలు తీరమునకు గొట్టు దృశ్యాలు ఉంటాయి.


3

నిశ్శబ్దమైన సముద్రతీరములో ఇసుకలో అడుగుజాడలు నీవు గమనించితివి. రెండు జతలు, మూడు జతల అడుగుజాడలు కనుచూపు మేరకు నీవు గమనించాము. ఈ కాలు అడుగుజాడలు నీకు ఏమి చెప్పుచున్నవి. నీవు అక్కడ ఎవ్వరిని చూడనప్పడు, ఎవరో ఒకరు ఇటు వెళ్లారు.

ఒక ప్రశ్న అడుగుతాను.


4

నీవు ఇంటి వాకిలి ఎదుట నిలిచి చుట్టు చూస్తే ఏమి చూడగలవు?

గడ్డిచెట్లు, గుట్టలు, కొండలు, పువ్వులు, సెలయేర్లు, బహుషా జంతువులు.


5

నీవు నిలబడినప్పడు దేని మీద నిలబడియున్నావు.

అవును నీవు భూమి మీద నిలబడి యున్నావు.


6

పైకి చూడు, నీకు ఏమి కనబడుచున్నది?


7

పగలు నీవు సూర్యుడు, ఆకాశం, మేఘములు చూడగలవు.

4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?


## 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?


8

రాత్రిలో వేలకొలది నక్షత్రములు, ఒకవేళ చంద్రుని చూడగలవు.


9

అది అక్కడకు ఎలా వచ్చింది?  నీవు ఇక్కడకు ఎలా వచ్చావు?
నిన్ను ఎవరు చేశారు?


10

కొందరు ఇలా చెప్పుతారు.
చిన్న జీవులు సముద్రంలో నుండి వచ్చాయి.
చిన్న జీవకణాలు పెరిగి పెద్దవై చాలా తయారైనవి.
ఈ చిన్న జీవకణాలు పెరిగి కొన్ని మిలియన్ల సంవత్సరాలకు పెద్ద జీవులుగా పెరిగి సముద్రం నుండి బయటకు కాళ్లతో వచ్చాయి.


11

మిలియన్ల ప్రజలు, ఈ విశ్వము, ఈ భూమి జీవకోటి ఏవిధముగా ఉనికిలోనికి వచ్చిందో నమ్మారు.
వారు ఇది సృష్టికర్త చేసినట్లు నమ్మారు.  అయితే ఆ నిజం ఆ దేవుడెరుగు?


12

ప్రజలు అనేక దేవుళ్లను పూజిస్తున్నారు.  బుద్ధుడు, మహమ్మద్, షింటో, హిందువుల దేవుళ్లు, ఇంకా ఇతర దేవుళ్లు )
దేవుళ్లను పూజించే భక్తుడు, వారి దేవుడే ఉన్నతమైన దేవుడని అంటున్నారు.


13

అయితే నీకు తెలుసా, ఈ ప్రపంచమందున్న దేవుళ్లలో, ఒక దేవుడు మాత్రం తాను సృష్టికర్తనని చెప్పకున్నాడు.  ఆ దేవుడు పరిశుద్ధ గ్రంథమందలి దేవుడు.  ఆ సృష్టికర్త దేవుని గూర్చి మనము తెలుసుకుందాము.


14

నీవు ఒక వేళ ఒక ఇల్లు చూసినప్పుడు, ఆ ఇల్లు తానంతట అది కలిగిందా లేక ఎవరో ఒకరు చేసినారు అని నమ్ముదువా.

# 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?


15

నీవు ఒక రహదారి చూసినప్పడు ఆ రహదారి తానంతట అది వచ్చినదా లేక ఎవరయినా దాన్ని నిర్మించారా ?
అయితే ఈ రహదారి, లేక ఇళ్లు, సహజమైనవి.
నీవు, ప్రజలు, జంతువులు, నక్షత్రములు చూచినప్పడు ఇవి ఒకరు చేసారని నిర్ణయంలోకి వస్తావు.


16

ఈ సృష్టిని అపురూప కల్పన చేసిన దానిని గూర్చి నేర్చుకుందాం.
ఆయన పుస్తకం బైబిల్ గ్రంథము.
ఈ బైబిల్ ఆయన సృష్టిని గూర్చి, భూమి, విశ్వము గూర్చి చెప్పచున్నది. మొదటిగా మొదటి దినమున ఏమి జరిగిందో తెలుసుకుందాము.



17

ఆదికాండము 1 : 1
ఆదియందు దేవుడు భూమి, ఆకాశములను సృష్టించెను.



18

దేవుడు - వెలుగు కమ్మని పలుకుగా వెలుగు కలిగెను.
ఆదికాండము 1 : 3



19

ఆదికాండము 1 : 4,5
వెలుగు మంచిది అయినట్లు దేవుడు చూచెను. దేవుడు వెలుగునకు పగలు అనియు, చీకటికి రాత్రి అనియు పేరు పెట్టెను.



20

అందువలన ఒక అస్తమయం, ఉదయం ఒక దినము.
ఆదికాండము 1 : 5
వారములో మొదటి దినము దేవుడు భూమిని సృష్టించెను. రాత్రి, పగలును కాలక్రమమును మొదలుపెట్టెను.



21

ఆదికాండము 1 : 6 రెండవ దినము
మరియు దేవుడు - జలముల మధ్య ఒక విశాలము కలిగి ఆ జలములను, ఈ జలములను వేరుపరుచుగాక అని పలికెను.

4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?


# 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?



22

ఆదికాండము 1 : 7

ఆ ప్రకారము అయ్యెను.



23

ఆదికాండము 1 : 8

దేవుడు ఆకాశవిశాలమునకు ఆకాశము అని పేరుపెట్టెను, అస్తమయం ఉదయమును కలువగా రెండవ దినము అయ్యెను. రెండవ రోజు మన పైన ఉన్న ఆకాశము, భూమి పైన ఉన్న నీటిని మబ్బులలోని నీటిని వేరు పరిచెను.



24

ఆదికాండము 1 : 9 మూడవ దినము


దేవుడు - ఆకాశము క్రిందనున్న జలములు ఒక చోటనే కూర్చబడి ఆరిన నేల కనబడును గాక అని పలుకగా ఆ ప్రకారం ఆయెను.



25

ఆ ప్రకారం అయ్యెను.

ఆదికాండము 1 : 9



26

ఆదికాండము 1 : 11

దేవుడు గడ్డి విత్తనములు ఇచ్చు చెట్లను, భూమి మీద తమతమ జాతి ప్రకారం మొలపించెను.



27

తమలో విత్తనముల గల ఫలము ఇచ్చు ఫల వృక్షములను భూమి మొలపించుగాక అని పలుకగా ఆ ప్రకారం అయ్యెను.

ఆదికాండము 1 : 11



28

ఆదికాండము 1 : 13

అస్తమయం ఉదయమును కలుగగా మూడవ దినము అయ్యెను.

మూడవ దినమున ఆ దేవుడు ఆరిన నేలను కనబడచేసెను.

సముద్రములను వేరుపరిచెను. భూమి, వృక్షములను మొలపించెను.

# 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?




29

నాలుగవ దినము దేవుడు పగటిని, రాత్రిని వేరుపరచునట్లు ఆకాశ విశాలమందు జ్యోతులు కలుగజేసెను.



30

అవి సూచనలు, కాలములను దిన సంవత్సరములను సూచించుటకై ఉండెను.



31

భూమిపై వెలుగు ఇచ్చుటకు అవి ఆకాశ విశాలమందు జ్యోతులై యుండెను.



32

ఆదికాండము 1 : 18,19

అదీ మంచిదని దేవుడు చూసెను.



33

అస్తమయము ఉదయమును కలుగగా  నాలుగవ దినము అయ్యెను.

నాలుగవ రోజున దేవుడు సూర్యచంద్రులను కలుగజేసి నక్షత్రములను సృష్టించెను.



34

ఐదవ దినము : ఈ ఐదవ దినమున దేవుడు ఏమి సృష్టించెను ?


దేవుడు - జీవము కలిగి చలించువాటిని జలములో సమృద్ధిగా పుట్టించెను.



35

పక్షులు భూమిపైన, ఆకాశవిశాలములో ఎగురుగాక  అని పలికెను.

ఆదికాండము  1 : 2o



36

ఆదికాండము  1 : 23

అస్తమయమును ఉదయమును కలుగగా ఆరవ దినము అయ్యెను.

ఐదవ దినమున దేవుడు ఆకాశ పక్షులు సముద్ర మత్స్యములను చేసెను.

4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?

## 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?




37

ఆరవ దినము

సృష్టి యొక్క ఆరవ దినము చాలా ప్రాముఖ్యమైనది.

దేవుడు - భూమి వాటివాటి జాతి ప్రకారం జీవము గల వాటిని సృజించెను.




38

పశువులు, పురుగులను, అడవి జంతువులను వాటివాటి జాతిప్రకారం భూమి పుట్టించుగాకని పలికెను, ఆ ప్రకారం ఆయెను.

ఆదికాండము 1 : 24




39


ఆదికాండము 1 : 26,27

మన స్వరూపము నందు మన పోలికచొప్పున నరులను చేయుదుము.




40


వారు సముద్రపు చేపలను, ఆకాశ పక్షులను, పశువులను, సమస్త భూమిని, భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదరు గాక అని పలికెను.




41

సమస్త భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురనెను.

ఆదికాండము 1 : 20




42


దేవుడు తన స్వరూపమందు నరుని సృష్టించెను.

దేవుడి స్వరూపమందు వానిని సృజించెను.




43

వారిని పురుషునిగాను స్త్రీని గాను సృష్టించెను.




44

ఆదికాండము 1 : 31

దేవుడు తాను చేసినది యావత్తును చూచినప్పుడు అది చాలా మంచిదిగా నుండెను.

# 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?



45

అస్తమయము ఉదయమును కలుగగా ఆరవ దినము ఆయెను.

ఆదికాండము 1 : 31

ఆరవ దినమున దేవుడు జంతువులను మరియు సృష్టికి మహోన్నత కార్యమయిన మానవులను చేసెను.


46


ఆదాము అవ్వలు స్వతాహాగా ఉద్భవించలేదు. బైబిల్ ప్రకారం దేవుడు వారి శరీరములను, వారి పోలికలు తన స్వరూపమందు పొందుపరిచెను.


47

ఆయన మహా గొప్ప సూత్రకారుడు, మహా తెలివైన చిత్రకారుడు మనలను మానవులుగా సృష్టించెను.

ఏడవ దినము దేవుడు సృష్టి సంపూర్తి చేసి విశ్రమించెను.


ఏడవ దినమును ప్రత్యేక పరిచి సబ్బాతుగా ఎర్పరిచి విశ్రాంతి దినము చేసెను.



48

ఆదికాండము 2 : 1,2

ఆ ప్రకారముగా ఆకాశము మరియు భూమి వాటిలో ఉన్న సమూహం సంపూర్తి చేయబడెను.



49


దేవుడు తాను చేసిన పని అంతటి నుండి ఏడవ దినములోగా సంపూర్తి చేసి ఏడవదినము విశ్రమించెను.

తాను చేసిన పని అంతటి నుండి ఏడవ దినమున విశ్రమించెను.



50

ఆదికాండము 2 : 1,2




51

కాబట్టి దేవుడు ఆ ఏడవ దినమున ఆశీర్వదించి పరిశుద్ధపరిచెను.

ఏల యనగా దానిలో దేవుడు తాను చేసినట్టియు, సృష్టించినట్టియు తన పని అంతటి నుండి విశ్రమించెను

దేవుడు సృష్టించిన సబ్బాతు విశ్రాంతిని గురించి రానైయున్న కూటములలో మరి ఎక్కువగా ప్రస్తావించుకుందాము.

# 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?


52

దేవుడు భూమిని, దానిలో సమస్తమును, మానవులను సహితం ఎట్లు సృష్టించెనో అక్కడ మనము క్లుప్తముగా చూచుచున్నాము.


53


దేవుడు ఎంత అద్భుతమైన సృష్టికర్త మరియు నిర్మితుడు బహు స్పష్టముగా, బహు దగ్గరగా  పరిశీలనతో చూద్దాం.


54

మానవుని దేహం అమోఘమైన రూపమును, రూపకర్త ఉనికిని చూపించుచున్నది.



55

మానవుని దేహములో ఒక భాగమైన కంటిని పరిశీలన చేసెదము.




56

శాస్త్రజ్ఞులు చెప్ప రీతిగా కన్ను బహు సున్నితముగా రూపొందించబడి దానిలో ఉన్న కార్నియా అను కనుపాప మరియు లెన్స్‌లు బహు ఆధునికమై భూమి మీద లభించు కెమెరా సైతం కనుపాపతో పోల్చినపుడు చంటిబిడ్డ ఆడుకొనే ఆటవస్తువుతో సమానం.


57

కన్ను వెలుగును వర్తమానములుగా మార్చగా, దానిని మెదడు అర్థం చేసుకొను రీతిగా ఈ భూమి పై నుండి బహు/ ఆధునిక శాస్త్రీయ ప్రయోగ శాలలు కూడా తిరిగి రూపొందించలేవు.

మెదడులో నున్న కనులు ఈ వర్తమానములను మార్చి అతి ఆశ్చర్యకరమైన చూపుగా మార్చును. భూమిపై ఏదియు ఈ అద్భుతమునకు సాటిరాదు.


58

మానవుని కన్ను, యావత్ ప్రపంచంలో  అందాలను చూచుటకు ప్రేమ గల సృష్టికర్త ఉనికి ఆధారమును కనబర్చుచున్నది.

## 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?



59

కీర్తనలు 139 : 14

నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.

నేను నిన్ను పొగడదెను, ఘనపరచెదను.

ఎందుకనగా నీవు నన్ను భయముగా, ఆశ్చర్యముగా, సుందరముగా నన్ను పుట్టించియున్నావు.



60

నీ కార్యములు ఆశ్చర్యకరములు, ఆ సంగతి నాకు బాగుగా తెలిసియున్నది.

కీర్తనలు 139 : 14

మానవ దేహము మరియు అతని మనస్సు బహుక్లిష్టమైనది.

అందును బట్టి వాటిని రూపొందించినవాడు బహుజ్ఞాని, గొప్పయోచనపరుడు.



61

అయితే మిగిలిన యావత్ ప్రపంచం సంగతి ఏమిటి?

ఈ విశ్వమంతటిని సృష్టించడానికి దేవునికి గల పాత్రకు ఆధారాలు ఏవి?


62


ప్రవక్తయైన యెషయా, మన చుట్టు ఉన్న చిన్న చిన్న వస్తువులను ఆకాశమందున్న దేవుడు చేసిన ఆకాశ జ్యోతును చూడమన్నాడు.



63

(యెషయా 4o : 26

నీ కన్నులు పైకెత్తి చూడుడి, వీటిని ఏవడు సృజించెను. వీటి లెక్కచొప్పున వీటి సమూహములను బయలు దేరజేసి వీటిన్నిటికిని పేరులు పెట్టి పిలుచువాడేగదా.



64

తన అధిక శక్తి చేతను తనకు కలిగియున్న బలాతిశయం చేతను ఆయన యొక్కటియైనను విడిచి పెట్టడు.



65

ఒక్కటి కూడ తప్పిపోదు.

యెషయా 4o : 26

4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?


# 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?


66

లెక్కింప జాలని చుక్కలు గల అంతరిక్షంలోనికి నీవు ఎప్పుడైనా చూచితివా? ఇవి ఎక్కడ నుండి వచ్చెనని అవి ఎన్ని వాటి లెక్క ఎంత అని విస్మయమొందితివా?


67

వీటన్నిటిని గ్రహించులాగున దేవుడు ఒక సాదృశ్యమును ఉపయోగించెను· ఒకసారి అరబ్బు, యూదాజాతుల పితామహుడైన అబ్రహామును బయటకు నడిపించి నక్షత్రరాశిన లెక్కించమని సవాలు చేసెను·



68

( ఆదికాండము 15 : 5 )

నీవు ఆకాశమ వైపు తేరచూసి నక్షత్రములను లెక్కించుటకు నీచేతనైతే లెక్కించుమని చెప్పి నీ సంతానం అలాగవునని

చెప్పెను·

ఆదికాండము 15 : 5


69

ప్రపంచములోనున్న సముద్ర తీరాలన్నింటిలోగల ఇసుక రేణువుల సంఖ్య ఆకాశములో నున్న తారల సంఖ్య బహుశా సమానంగా ఉండవచ్చునని ఒక ఖగోళ శాస్త్రజ్ఞుడు చెప్పెను·


70


ఈసారి నీవు సముద్ర తీరంనకు వెళ్ళినపుడు ఒక బకెట్ ఇసుకను తీసుకొని లెక్కించుము· దావీదు ఈవిధంగా చెప్పటలో విడ్డూరం ఏమైన కలదా·



71

(కీర్తనలు 8 : 4

నీ చేతి పనియైన నీ ఆకాశములను, నీవు కలుగజేసిన చంద్రనక్షత్రములను నేను యోచించినపుడు



72

నీవు మనుష్యని జ్ఞాపకం చేసికొనుటకు వాడేపాటివాడు·

నీవు వరపుత్రుని దర్శించుటకు  వాడే పాటివాడు·

# 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?



73

యావత్ ప్రపంచమును పాలించు పోషించుచున్న శక్తివంతమైన దేవుడు మనయెడల, మన సమస్యల యెడల శ్రద్ధ కలిగి ఉన్నాడని ఎప్పుడైనా యోచించితివా?

దేవునికి తెలియకుండ ఒక్క పిచ్చుక కూడా నేల రాలదు.



74

( మత్తయి 10 : 31 )

మీరు భయపడకుడి, మీరనేకమైన పిచ్చుకలకంచె

శ్రేష్టులు, యేసు ప్రభువు దేవుని ప్రేమ భద్రతలను గూర్చి వక్కాణించి చెప్పెను.




75

( మత్తయి 10 : 30 )

మీ తల వెంఢ్రుకలన్నియు లెక్కింపబడియున్నవి.

ఎటువంటి దేవుడు


76

బైబిల్ నందు పేర్కొనబడిన దేవుడు ఏ అధికారం వలన అందరు ఆయన్ని మాత్రమే పూజింవలెనని కోరుచున్నాడు.

బైబిల్‌లో పేర్కొనబడ్డ దేవుడు మరియు క్రైస్తతత్వము ఆయనను మాత్రమే పూజించి ఆరాధింప కోరుచున్నాడు.


ఎందువలనగా ఆయనే సృష్టికర్త, ఆయనే దేవుడు.


77

ఆయనే సృష్టికర్తయిన పక్షములో ఆయనే పూజింపదగనివాడని నీకు సమ్మతమేనా?


78

బైబిల్‌నందు గల ఆఖరి పుస్తకమైన ప్రకటన గ్రంథ కర్త యోహాను పద్మాసు ద్వీపంలో దర్శనం కలిగినపుడు పరలోక సింహాసన గదిని చూచెను. ఆయన ఏమి చూచునో గమనించుము.




79

(ప్రకటన 4 : 10, 11

ఆ యిరువది నలుగురు పెద్దలు సాగిలపడి సింహాసనాదీసుడైన వానికి నమస్కరించిరి.

# 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?




80

యుగయుగములు జీవింతువని చెప్పచు, తమ కిరీటములను ఆ సింహాసనము ఎదుట వేసిరి.



81

ఓ ప్రభువా, నీవే మహిమ, ఘనత ప్రభావములు పొందనర్హుడవు.



82

నీవు సమస్తమును సృజించితివి. నీ చిత్తమును బట్టి అవి సృష్టించబడెను.
ప్రకటన 4 : 10,11


83

ఆ ఇరువది నలుగురు పెద్దలు సింహాసనాసీనుడైయున్నవానికి సాగిలపడి స్తుతించిరి.
ఈ కారణము వల్లనే పరలోక మందున్న దేవుని మనము పూజించాలి.


84

ఆయనే ఈ ప్రపంచమును, మనందరిని సృజించెను.
దేవుడే సృజించెను అనుటకు హేతువులేమని నీవు అడుగవచ్చు.
దేవుడే స్వయముగా తెలియపరచెను.
మన చుట్టూ వున్న విషయాలు సృష్టికర్తను తెలుపుచుండెను.



85

ఆయన నిత్య శక్తియు, దైవత్వమును సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తెలియుచున్నవి.



86

ఆయన నిత్య శక్తియు మరియు దైవత్వము రోమా 1 : 20
జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వల్ల తేటబడుచున్నవి.

# 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?



87

ఇసుక దారిలో వున్న పాదాల ముద్రలను బట్టి ముందు ఆ వ్యక్తిని చూడక పోయినను, ఒక వ్యక్తి ఎటు వెళ్ళి యున్నాడని గుర్తించగలము.




88

నీ చూట్టూ ఉన్న వస్తువులను నీవు చూచినపుడు ఎవరో ఒకరు సృష్టించారని నమ్ముదువు. ఒకరి పాదాల అడుగుజాడలు నీవు చూచినపుడు, ఆయనను సృష్టించిన వ్యక్తి ఎవరో ఒకరు ఉనికిలో వున్నారని నమ్ముదువు.



89

తండ్రియైన దేవుడు అని బైబిలులో పిలువబడిన ఆయన ఒక్కరే సృష్టించలేదు.




90

ఆదికాండములో దేవుడిట్లు పలికెను, మన స్వరూపమందు మన పోలిక చొప్పన నరులను చేయుదము.

యోహాను సువార్త ఎక్కువగా వివరించెను.




91

ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను. ఆ వాక్యము దేవుడైయుండెను.





92

ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను.




93


సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగి యున్నదేదియు ఆయున లేకుండ కలుగలేదు.




94


ఆవాక్యమ శరీర ధారయై మన మధ్య నివసించెను. మనము ఆయన మహిమను కనుగొంటిమి.

# 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?




95

తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమ వలె, కృపా సత్య సంపూర్ణుడుగా నివసించెను. యోహాను 1 : 14




96

త్రిత్వమును గూర్చి బైబిలు మాట్లాడుచున్నది. తండ్రియైన దేవుడు, పరిశుద్ధాత్ముడైన దేవుడు, కుమారుడైన దేవుడు, త్రిత్వములో ముగ్గురు వ్యక్తులు ఒకేవిధముగా ఆలోచిస్తారు. కాని వేరువేరుగా వుంటారు.


97

సృష్టియావత్తును సృజించుటలో దేవుడైన తండ్రి యేసు సహాయ పడెను.




98

ఎఫెసీయలకు 3 : 9 :

యేసు క్రీస్తు ద్వారా సమస్తమును సృష్టించిన దేవునియందు పూర్వకాలము నుండి ఒక మర్మము మరుగైయున్నది, మానవులు కలిగియన్న ప్రతి మంచి వరము సృష్టికర్త మనుష్యజాతికి అనుగ్రహించిన దీవెనలలో భాగమై యున్నది.



99

దేవుడు మానవుని తన పోలికచొప్పున సృష్టించి ఒక సుందరమైన భూమిమీద నివసింప చేయుటయే గాక మానవుని అవసరతలను గూర్చి ఆయన జ్ఞాపకము చేసుకొనుచున్నాడు.



100

సర్వజీవుల కన్నులు నీవైపు చూచుచున్నవి. తగిన కాలమందు నీవు వారిటి ఆహారమిచ్చుదువు.



101

నీవు నీ గుప్పిలిని విప్పి ప్రతి జీవి కోరికను తృప్తి పరచుచున్నావు.


# 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?


102

దేవుడు సమస్త జీవుల అవసరాలను గూర్చి ఎట్లు శ్రద్ధ వహిస్తున్నాడో చూద్దాం. కొండలు, పిరమిడ్ల కన్నా పురాతన మైన త్రాగే నీటిని గూర్చి ఆలోచించండి.


103

నీరు రసాయన పదార్థముల వలన లేక చెత్తవలన కలుషితముగును, కాని దానిని సూర్యరశ్మిచే ఆవిరిగా మార్చబడి తిరిగి వాతావరణములో ప్రవేశించినచో


104

అది తిరిగి ఉపయోగ పడుటకు వీలుగా శుభ్రపరచబడి వరము లేక మంచు రూపములో లభించుచున్నది. గంభీరమైన నీటి చక్రమును దేవుడు ఏర్పాటు చేసెను.


105

దేవుని యొక్క శక్తి ఆకాశములో చూపబడింది-మన సూర్యుని గూర్చి ఒక్క క్షణం ఆలోచించండి.


106

సూర్యుడు కొంచెం పెద్దగా గాని లేదా భూమికి దగ్గరలో గాని ఉండి వుంటే మన సముద్రాలు కాగుతాయి.


107

సూర్యుడు కొంచెం చిన్నగా వున్నా లేక దూరంగా వున్నా మన వాతావరణం చాలా చల్లగా వుండేది. భూమి మీద ప్రాణుల ఉనికి కష్టము, కాని అన్నిటిని సృష్టించిన దేవుడు సంరక్షిస్తున్నాడు
మనము పీల్చేగాలి ఆయన ఇచ్చిన బహుమానము. బైబిలు చెప్పన దేమనగా,



108

జీవరాసుల ప్రాణమును, మనుష్యులందరి ఆత్మలను ఆయన వశమునన్నవిగాదా? యోబు 12 : 10

## 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?


109

విశ్వము యొక్క రూపాన్ని దేవుడే ఏర్పర్చెను. భూమి మీద ఆరోగ్యవంతమైన జీవితాన్ని కలిగి యుండుటకు వీలుగా మనము పీల్చే గాలి యొక్క సరియైన నిష్పత్తి ఆయనకు తెలుసు.




110

ప్రాణవాయువు, బొగ్గుపులుసు వాయువు, నత్రజని, ఆర్గాన్ వాయువు సమపాళ్లలో వాతావరణమందున్నవి. వాటంతట అవి ఉనికిలోనికి రాలేదు.


111


ప్రపంచ ప్రకృతిలో అనేక ఆశ్చర్యకరమైన విషయాలతో పాటు దేవుడు చూపించే శ్రమకు అంతులేదు. వలస పోయే పక్షులు చాల గొప్ప వింతను కల్గిస్తాయి.


112

ఒక ఔన్సు బరువుకంటె తక్కువగా వున్న పక్షులు, వేల మైళ్ల దూరంలో గల గమ్యాన్ని చేరుటకు విరామం లేకుండా ఎట్లు ఎగర గలుగుచున్నవి?


113

చేపలు అవి పుట్టిన స్థలము నుండి 1200 మైళ్ల దూరములో అవి పెరగవలసిన సముద్ర స్థావరాలను చేరుటకు మార్గాన్ని ఎట్లు కనుగొనగలవు?


114

ఆకారంలో గుండుసూది కన్నా చిన్నదైన మెదడు కలిగిన తేనెటీగకు ఎంతో సాంకేతక నైపుణ్యము గల తేనెపట్టును నిర్మించుటను ఎవరు నేర్పారు? వీటన్నిటి వెనుక వున్న ఆ మహాజ్ఞాని ఎవరు? యోబు ఇట్లంటున్నాడు.



115

అయినను మృగములను విచారించుము, అవి నీకు బోధించును
ఆకాశ పక్షులను విచారించుము, అవి నీకు తెలియజేయును.



116


భూమిని గూర్చి ధ్యానించిన యెడల అది నీకు బోధించును. సముద్రములోని చేపలును నీకు దానిని గూర్చి వివరించును.

# 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?




117

వీటి అన్నింటిని బట్టి యోచించుకొనిన యెడల యెహోవా హస్తము వీటిని కలుగజేసెనని తెలిసికొనలేని వాడెవడు?



118

యెహోవా యే దేవుడని తెలిసి కొనుడి ఆయనే మనలను పుట్టించెను· మనము ఆయన వారము·




119

మనము ఆయన ప్రజలము· ఆయన మేపు గొఱ్ఱెలము·

కీర్తనలు 100 : 3

దేవునికి మన అవసరతలు తెలుసు, వాటిని తీర్చగల శక్తి ఆయనకున్నది·



120

యిర్మియా చెప్పనదేమనగా మహాదేవా నీయధిక బలము చేతను, చాచిన బాహువు చేతను భూమ్యాకాశములను సృజించితివి·




121

నీకు సాధ్యము కానిది ఏదియులేదు·



122

నీ వ్యక్తిగత జీవితంలోను, విశ్వమందు జరుగు ప్రతి సంఘటనను, దేవుని స్వాధీనములో వుంటాయి· జరుగనయిు ఉన్న ప్రతి విషయము ఆయనకు ముందుగానే తెలియును·



123

ఆయన చెప్పనదేమనగా నేనే దేవుడను, నావలె వేరొక దేవుడులేడు·



124

అదినుండి నేనే కలుగ బోవు వాటిని తెలియజేయు చున్నాను·

యెషయా 46 : 10

# 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?



125

మనలను కాపాడుట కొరకు దేవునికి అసాధ్యమైన దేది లేదని తెలుసు కొనుట వలన, మనకు నమ్మకము, సమాధానము కలుగును.



126

దేవుడు ప్రేమయై యున్నాడు యేసు చెప్పెను.




127

తండ్రి తానే మిమ్మును ప్రేమించును.



128

బ్రహ్మండమైన విశ్వమును సృష్టించి దానిని పోషించుచున్న దేవుడు తన ఆలోచనంతా నీగూర్చే అని తెలిసినప్పుడు నీకు ఆశ్చర్యము కలుగుటలేదా?
ఆయన సర్వాంతర్యామి. ఆయనకున్న అపారమైన శక్తిని, జ్ఞానము గూర్చి మానవుడు గ్రహింప జాలడు, కాని ఆయన ప్రేమను మాత్రము అర్థము చేసికొనగలము, ఆయన ప్రేమనుండి మనలను ఎవరూ వేరు చేయలేరు.




129

ఒకటి రూఢిగానమ్ముచున్నాను. మరణమైనను, జీవమైనను, దేవ దూతలైనను, ప్రధానులైనను, అధికారులైనను.



130

ఉన్నవియైనను, రా బోవునవియైనను



131

ఎత్తైనను, లోతైనను, సృష్టింప బడిన మరి ఏదైనను మన ప్రభువైన క్రీస్తు యేసు నందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాపనేరవు.

# 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?



132

ప్రభువైన క్రీస్తు యేసు నందలి దేవుని ప్రేమ

రోమా 8 : 38, 39



133

మనము ప్రేమింప బడుటకు అర్హులమైనపుడు, కానప్పడు దేవుడు మనలను ప్రేమించుచున్నాడు, అది నీవు గ్రహించుచున్నావా? మనము నలుపైనను, తెలుపైనను, స్త్రీ, పురుషులమైన ఆయన మనలను ప్రేమించును, నిత్యము ఆయన మనలను ప్రేమంచును, ఇది చాలా ముఖ్యము.



134

శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమించుచున్నాను.



135

దావీదు వ్రాసినదేమనగా యెహోవా దయాళుడు, ఆయన కృప నిత్యముండును.

కీర్తనలు 100 : 5

దేవుడు మనలనెన్నడు విడువడు, మనము జీవించినంత కాలము ఆయన మనకు తోడైయున్నాడు. దేవుని ప్రేమను గూర్చి మనలో కొందరు ఇంకను సందేహించుచున్నారు. కాని మనకు సుళువుగా అర్థము చేసుకొనుటకు వీలుగా దేవుడు వివరిస్తున్నాడు.



136

స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ తన చంటి పిల్లను మరచునా?



137

వారైనా మరచుదురు గానీ నేను నిన్ను మరువను.



138

చూడుము నా యరచేతుల మీదనే నిన్ను చెక్కియున్నాను.

యెషయా 49 : 16

## 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?


139

మానవునికి తన ప్రేమను తెలియ జేయుటకు దేవుడు ప్రయత్నించాడు. కానీ దేవదూతల ద్వారా, ప్రవక్తల ద్వారా పంపిన వర్తమానములు సరి పోలేదు, ఆ వర్తమానములు మనకు అందలేదు.


140

కాబట్టి దేవుడు తన కుమారుని పంపెను. యేసు తండ్రి యొక్క స్వరూపమును గుణమును బయలు పరచి యున్నాడు.



141


ఎవరైతే నన్ను చూచిరో వారు నా తండ్రిని చూచినట్లగును.


142

దేవుడు ఎటువంటి వాడు, ఎట్లా వుంటాడు, మన గూర్చి ఏమను కుంటున్నాడు అని తెలుసు కొనగోరినయెడల యేసు యొక్క జీవితాన్ని గూర్చి మనము చదవాలి. మన అవసరతలు తీర్చుటకు ఆయన మన స్వభావమును ధరించెను. పేదలకు రక్షణ సువార్తను బోధించెను, గ్రుడ్డి వారికి చూపును, విరిగి నలిగిన హృదయములకు స్వస్థతనిచ్చెను.


143

ఆకలిగొన్న వారికి ఆహారమునిచ్చెను. వారితో కలిసి వారి గృహములలో భుజించెను. వారి పాపములను క్షమించి వారికి గొప్ప నిరీక్షణ అనుగ్రహించెను.



144

కొంతమంది చూచిన ముఖాలలో క్రీస్తు ముఖమే మొదటిది. ఆయన వెళ్ళిన పట్టణాలలో, పల్లెలలో, సంతోషమును, జీవమును వెదజల్లెను, ఇతరుల క్షేమంకోరిన వాడైన నిస్వార్థ జీవితాన్ని గడిపెను.


145


ఆయన సహించిన తిరస్కారములు, హేళనలు, అవమానములు, కల్వరిలో పగిలిన ఆయన హృదయము పొందిన మరణమును గూర్చి ధ్యానించినట్లైతే దేవుడు తన బిడ్డలకు చూపిన ప్రేమను కొంతవరకు అర్థం చేసుకోగలము.

## 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?



146

దేవుడు లోకమును ప్రేమించుటచే తన ఏకైక కుమారుని అనుగ్రహించెను.



147

ఆయన యందు విశ్వాసముంచువారు నశించిపోక నిత్య జీవము పొందెదరు.

**యోహాను 3 : 16**


148

ఈ విశ్వమునకు దేవుడెవరు?

ఆయన గొప్ప శక్తిగల సృష్టికర్త ఆయన సమస్తమును అనుగ్రహించువాడు

ఆయన నైపుణ్యశాలి

ఆయన ప్రేమించు తండ్రి



149

చాలా సంవత్సరాల క్రితము ఒక బాలుడు ప్రమాదములో చిక్కుకున్నాడు, కష్టపరిస్థితుల్లో వున్న ఆ బాలుడు ఆసుపత్రికి తీసుకు వెళ్ళారు. బాలునికి రక్తము ఎక్కించవలసి వచ్చింది. రక్తదానము చేయువారు లేరు. తండ్రి రక్తము కుమారుని రక్తము ఒకే గ్రూపునకు చెందింది. కాబట్టి తన రక్తమును దానము చేయుటకు తండ్రి అంగీకరించెను. తండ్రి చేతినుండి నేరుగా కుమారుని రక్తము వైద్యుడు ఎక్కించారు. గొట్టము ద్వారా తన రక్తము కదలక పడియున్న బిడ్డ దేహములోనికి వెళ్ళుట తండ్రిచూచి డాక్టరు గారూ, నా కుమారునికి నా రక్తమంత ఇచ్చుటకు సిద్ధంగా వున్నాననెను.


150

మన పరలోకపు తండ్రి తాను సృష్టించిన ఈ లోకము పాపముతో పతనమైనట్లు చూచాడు. పరలోకము మొత్తము కుమారుని ద్వారా అనుగ్రహించాడు. తండ్రీ అవసరమైనచో నా రక్తమును నా కుమారునికి, నా కుమార్తెకు, నా స్నేహితునికి తీసుకోమంటున్నాడు.

## 4 - ఒక సంభవమా లేక కల్పన చేయబడిందా?


151

అట్టి ప్రేమ నుండి నీవు ఎట్లు తొలిగి పోగలవు? ప్రేమ స్వరూపి, సర్వశక్తి సంపన్నుడైన దేవుడు నిన్ను సృజించెను, మానవ జాతి పాపము చేసినపుడు దేవుడు తన సమస్తమును నీకు అనుగ్రహించెను, వివరించలేనట్టి ప్రేమను ఆయన నీ యెడల కలిగి యన్నాడు· ఈ రాత్రి మనము తలలు వంచి ప్రార్థింస్తుండగా చేతులు పైకెత్తి, ప్రభువా ఇప్పడే నీ ప్రేమకు నా హృదయమును తెరచి యున్నాను· నన్ను సృష్టంచి విమోచించునందుకు వందనాలు· ఇపుడే నా జీవితాన్ని సమర్పిస్తున్నాను·



1

ఈ దినాన అవినీకు ఎట్టి అర్థాన్నిస్తున్నవి?


2

కొన్ని సంవత్సరాల క్రితం మారే అనే వ్యక్తి తన పేరును మరణించిన చెన్నమ్మ వ్రాసిన విల్లులో తనే వారసుడుగా పేర్కొంది.
నా ప్రియమైన స్టీవెనే మారే నా కుటుంబ బైబిలును దానిలో వున్న వన్నియు మరియు మిగిలిన ఆస్థి అంతా నీకిస్తున్నాను అని వ్రాసింది. తోటను అమ్మివేయగా వచ్చిన డబ్బుతో ఆమె అప్పులు తీర్చి నపుడు కొన్ని వందల డాలర్లు మాత్రమే మిగిలాయి. త్వరలోనే ఆ డబ్బు ఖర్చయి పోయింది. పెట్టెలో వుంచి అటకమీద పెట్టిన కుటుంబ బైబిలు మాత్రము మిగిలింది. చాలా తక్కువ ఫైనన్‌తో స్టీవెనే మారే పని నుండి విరమంచాడు. సుమారు 30 సం. లు పేదరికంలో అతను బ్రతికాడు.



3

చివరిగా 9 సం. లు వయస్సులో తన కుమారుని ఇంటికి వెళ్లాలని నిశ్చయించుకున్నాడు. తన సామాన్లు సర్దుకొనుచుండగా చెన్నమ్మ ఇచ్చిన ఆ బైబిలు కన్పించింది దానిలో ప్రతి పేజీ త్రిప్పి చూస్తున్నాడు. ఆ బైబిలు పేజీల మధ్యవున్న నోట్లు చూసి ఆశ్చర్యపోయాడు. 5000 డాలర్ల కంటె ఎక్కువ లెక్కపెట్టారు. ఆ రోజుల్లో అది చాలా గొప్పమొత్తము ధనవంతుడై యుండ వలసిన రోజుల్లో తన జీవిత కాలమంత పేదవానిగా బ్రతికాడు. తనకు అందు బాటులో దేవుని యొక్క వాక్యములో ధన నిధి వుంది. మనకు కూడా అందు బాటలో ఆశ్చర్యమును గొల్పే ధన నిధివున్నా గ్రహించలేక పోవుచున్నామేమో? వ్రాయబడిన అన్ని పుస్తకాలకంటే బైబిలు ఉన్నత మైనదని లక్షలాదిమంది నమ్ముతున్నారు. నిత్యజీవితాన్ని ఎలా పొందాలో తెలియజేయుటకు కావలసిన సమాచారమును విపులముగా బైబిలులో దేవుడిచ్చి యున్నాడనయు అది దేవుని ఆత్మావేశము వలన కలిగిందని అందరు అంగీకరించియున్నారు.
ప్రతిదేశస్థుడు, ప్రతి భాషవారు, ఒక ప్రాంతానికి చెందిన తెగవారు దేవుని యొక్క వాక్యమునకు జీవితాలను కూర్చగలిగే ప్రశస్తమైన విధియని గ్రహించారు. మిగిలినప్రజలకు కొన్ని బలమైన సందేహాలు వున్నవి. వారికి చాలా ప్రశ్నలున్నాయి.

5 - పురాతన పత్రాలలోని రహస్యాలు

## 5 - పురాతన పత్రాలలోని రహస్యాలు


4

ప్రపంచములో ఎక్కువగా అమ్ముడు పోతున్న ఈ పరిశుద్ధ గ్రంథము గూర్చి యేమిటి?
అది నమ్మతగినదేనా?
అది నిజం చెప్పచున్నదా?
అదిసరియైనదేనా?
కొంతమంది బైబిలును నిరభ్యరంతరంగా నమ్మవచ్చు అంటారు మరికొందరు.
నీవు బైబిలును నమ్మటానికి వీలు లేనిది అంటారు, ఎవరు నిజమైన వారు.



5

దీనికి సమాధానం చాలా ప్రాముఖ్యమైనది. ఎందువలనంటే బైబిలు సత్యమైన యెడల దానిని నీవునమ్మిన నమ్మకపోయిన అది జీవన్మరణాలకు సంబంధించినది, బైబిలు సత్యమైనచో దానిని అంగీకరించి నమ్ముట ద్వారా నీ నిత్యజీవిత గమ్యం ఆధారపడి వుంటుంది, దేవుని గూర్చి నీవేమి నమ్ముచున్నావో అది నీవు బైబిలును నమ్ముటను బట్టి వుంటుంది.
ఒకే ఒక చోట నీకు దేవుని గూర్చి పూర్తి వివరాలు దొరుకును.


6

ఆయన ప్రవక్తల ద్వారాను ఆయన కుమారుని మనకు తెలియచేసిన ఆ కనిపించని దేవుని గూర్చి అది మనకు తెలియజేయుచున్నది.


7

దేవుని వాక్యము మరియు బైబిలు అనబడే ఈ గొప్ప పుస్తకము నమ్మదగినది లేక సత్యమైనది అని రూఢిగా తీసుకొనుటకు దానిని ఒకసారి చూడవలసియున్నది.



8

బైబిలు ఒక పుస్తకము మాత్రమే కాదు. అది ఒకే అట్ట క్రిందవున్న గ్రంథాలయము. 1600 సం. ల కాలములో వేర్వేరుసమయాలలో వేర్వేరు గ్రంథకర్తలచే లిఖింపబడినది . దీనిలో పాత నిబంధన యందు 39 క్రొత్త నిబంధనలో 27 పుస్తకాలున్నాయి.


9

ఈ పుస్తకాలను 40 మంది వ్రాసారు. కాని వారి మధ్య కలిగిన ఆశ్చర్యకరమైన ఏకాభిప్రాయమునకు లభించిన సమాచారమునకు ఒక మూలాధారము వుంది. ఈగ్రంథకర్తలందరు ఎప్పడూ ఒకరికొకరు కలుసుకోనప్పటికిని వీరి మధ్య ఏకాభిప్రాయం వచ్చినది.



10

వీరు వేర్వేరు వృత్తులకు చెందినవారు, కొంతమంది జాలరులు, కొందరు కాపరులు కొందరు రాజులు వారిలో కొందరు ప్రభుత్వ నాయకులు, కొందరు వ్యవసాయదారులు కొంతమంది బోధకులు కొందరు రాజనీతి యోధులు, ఒకరు వైద్యుడు ఈ విధాలుగా ఆయా వృత్తులకు చెందినటువంటివారు.



11

అయినప్పటికి వారు వ్రాసిన పుస్తకాలలో సంపూర్ణమైన ఐకమత్యము కనబడుట మాత్రమేగాక ఒకదాని కొకటి బలపర్చుకొనుచున్నవి. ఇది నిజముగా ఒక అద్భుతం దేవుడే ఈ పుస్తకాన్ని మనతో మాట్లాడుట కొరకు ఇచ్చాడని మనము గుర్తించనివాడు వాటి మధ్యనున్న ఒప్పందము వివరింపబడును.



12

పేతురు వ్రాసినదేమనగా-ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడిన వారైదేవుని మూలముగా పలికిరి
.

**2వ పేతురు 1 : 21**



13

అపొస్తలుడైన పౌలు వ్రాసినదేమనగా దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ప్రయోజనకరమైయున్నది.



14

ఉపదేశించుటకును, ఖండించుటకును తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును.



15

దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకుపూర్ణముగా సిద్ధపడియుండును.

**2 తిమోతి 3 : 16,11**



16

దేవుడు, ఆదాము ఇద్దరు కలిసి మాట్లాడుచూ ఏదెను వనములో తిరిగేవారు. మనుష్యుడు ఏమి చేయాలో వ్రాయుటకు ప్రవక్తవసరము లేకపోయెను.

# 5 - పురాతన పత్రాలలోని రహస్యాలు



17

ఆదాము పాపము చేసినపుడు అతడు దేవునికి భయపడి దాగుకొనెను. యెహోవా ఆదామును పిలిచి నీవెక్కడ వున్నావని అడుగగా ఆదాము సమాధానమిచ్చెను.




18

నేను తోటలో నీ స్వరము వినినప్పడు దిగంబరినిగా నుంటిని గనుక భయపడి దాగుకొంటిననెను.



19

దేవుడు ముఖాముఖిగా మాట్లాడుట మానివేసెను.
మనకు సంగతులు తెలియజేయుటకు తన ప్రవక్తలను తరువాత తన స్వంత కుమారుని ఎన్నుకొనెను.



20

ఆమోసు 3 : 17
తన సేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించిన దానిని బయలుపరచకుండ ప్రభువైన యెహోవా యేమియుచేయడు
ఆమోసు 3 : 17


21

దైవావేశము వలన మోషే యోబు గ్రంథమును మరియు పాత నిబంధనలోని మొదటి 5 పుస్తకాలు వ్రాసెను. ఆ ఐదింటిని ధర్మశాస్త్రమని పిలుతురు. ఇది రమారమి క్రీ .పూ. 1500 సం. లోనిది.


22

అప్పటికి ఇశ్రాయేలు లక్షలాది జనముతో బలమైన దేశముగా ఎదుగుట వలనదేవుని యొక్కచిత్తమును వారికి తెలియజేయుటకు వ్రాతరూపముగా అవసరమైనది. ఆ సమయానికి సంజ్ఞల రూపములో నుండి అక్షరమాలను కనిపెట్టారు.


23

దేవుని కొరకు మోషే వ్రాసిన ధర్మశాస్త్ర పుస్తకమును దేవుని స్వంత వ్రేలితో వ్రాసిన 10 ఆజ్ఞనలను ఆ ప్రజలు చదవగలిగే స్థితిలో వున్నారు.




24

దేవుడు ఇచ్చినట్లుగానే వున్నదివున్నట్లుగా దీని యందున్నది· దీనిపై ఆధారపడ తగినదా? అనే ప్రశ్న వున్నది· 1947 సం· వరకు మనకు లభించిన పాత నిబంధనకు సంబంధించిన పురాతన చేవ్రాత ప్రతులు క్రీ·శ· 900 నుండి తిరిగి వ్రాసినది·



25


చుట్టబడిన యెషయా గ్రందము క్రీ·పూ 125 సం·లోనిది· ఆ కాలములో లభించిన పురాతన చేవ్రాత ప్రతులు అప్పటికి 1000 సం·ములు తిరిగి వ్రాయుబడినది· అందులో యెషయా గ్రంథమంతా వుంది·



26

బ్రిటిష్ స్కూల్ ఆఫ్ ఆర్కియాలజీలో నిపుణుడు ఆ సంస్థకు అధ్యక్షుడైన సర్ ఫ్రెడిక్ కెన్యోన్ ఈ విధముగా వ్రాసాడు·

1000 సం· కాలములో తిరిగి వ్రాసిన ప్రతులలో 166 మాటలు కలిగిన ఒక అధ్యాయములో ఒక మాట (మూడక్షరములు) ను గూర్చి సందేహము కలిగినది·




27

మరియు వర్తమానము యొక్క భావాన్ని ఏవిధముగాను మార్చలేదు·




28

సర్ ఫ్రెడ్రిక్ కెన్యోన్ ఆ విషయమై అన్న మాటలివి·



29

బైబిలునంతటిని తన చేతిలో పట్టుకొని క్రైస్తవుడు భయముగాని సంకోచము గాని లేకుండా తనచేతిలో వున్నది· సత్యమైన దేవుని మాట అని చెప్పవచ్చును·



30

ఒక తరమునుండి మరొక తరమునకు శతాబ్దముల తరబడి మార్పు చేయబడకుండా అందించబడినది·

5 - పురాతన పత్రాలలోని రహస్యాలు

# 5 - పురాతన పత్రాలలోని రహస్యాలు



31

సర్ ఫ్రెడ్రిక్ కెన్యోన్ గారు తన జీవిత కాలమంతా వెచ్చించి బైబిలు ఏవిధంగా అందించబడినది. అది అందింపబడేటప్పుడు సందేశములో ఏమైనా మార్పు వచ్చిందా అని ఆధారాలను పరిశీలించి ప్రకటన చేసాడు.


32

ఒక శతాబ్దమునకు పూర్వము అనేక కారణాలను చూపించే బైబిలును గూర్చి బైబిలు విమర్శకులు అనేక అనుమానాలను లేవనెత్తారు. కాని పురావస్తు శాస్త్రజ్ఞులు కనుగొన్న విషయాలలో ఆ విమర్శలన్నింటిని త్రోసి పుచ్చారు.


33

19వ శతాబ్దము వరకు పురాతన విషయాలను గూర్చి బైబిలులో చెప్పబడిన విషయాలు తప్ప తెలిసిన వేరే విషయాలు చాలా తక్కువ.



34

ఐగుప్తీయులు వాడిన బొమ్మల వ్రాతలలో పురాతన చరిత్ర మూత వేయబడియున్నది. ఐగుప్తులో గాని ప్రపంచ మంతటిలో గాని దానిని వివరించే వారు లేరు.



35

1798 సం. నెపోలియన్ ఐగుప్తుమీదికి దండయాత్ర
చేసెను. ఎన్నో రహస్యాలు దాగి యున్న ఆ దేశ చరిత్రను అర్థము చేసుకొనుటకు తన చెంత 38,000 మంది సైనికులలో తన వెంట 100 మంది కళాకారులను భాషా నిపుణులను, శాస్త్రజ్ఞులను తీసుకొని వెళ్లాడు.


36

పురాతన కాలపు చరిత్ర గురుతులు, చదవటానికి వీలు పడని రాతిపై చెక్కన వ్రాతలు అలంకరింపబడిన పురాతన కట్టడాలు గుడిగోడలును ప్రతిచోట వారు కనుగొన్నారు. బొమ్మలతో కూడిన ఆ వ్రాతలలో దాగియున్న రహస్య సమాచార మేమిటని నెపోలియన్ ఆయన పండితులు ఆశ్చర్య పోయారు.


37

ఒక సం. తరువాత 1799లో ఆ సమయము వరకుకనుగొన్న విషయాలన్నిటలో అతి ప్రాముఖ్యమైన విషయాన్ని
ఆర్కియాలజీ ద్వారా కనుగొన్నారు.

# 5 - పురాతన పత్రాలలోని రహస్యాలు



38

రోసెట్టా స్టోన్ అనబడే 4 అడుగులపొడవు 2.5 అడుగుల వెడుల్పు గల నల్లని రాయి పలకను నెపోలియన్ సైనకులలో ఒకడు భూమిలో నుండి వెలికి తీసాడు. శతాబ్దముల తరబడి మూత వేయబడియున్న రహస్య సమాచారాన్ని బొమ్మల వ్రాత సహాయములో అర్థం చేసుకోవచ్చును.


39

ఈ రోసెట్టా రాత పలక బ్రిటిష్ వారి పురాతన వస్తు ప్రదర్శనశాల భద్ర పర్చియున్నారు.



40

నదీతీర ప్రాంతాన వున్న రోసెట్టా అనే పట్టణానికి దగ్గరలో ఈ రాతి పలకను కనుగొన్నారు.




41

దాని మీద ఒక పురాతన శాసనమును మూడు రకాలైన లిపిలో అనగా బొమ్మల వ్రాతలోను పురాతనమైన ఐగుప్తు లిపిలోను వ్రాయబడిన శాసనమును సులభముగానే తర్జుమా చేయగలిగారు. కాని బొమ్మలతో వేరే విషయమనుకొండి.



42

20 సం.ల తరువాత 1822లో ఫ్రాన్సు దేశానికి చెందిన ఒక తెలివైన యవనస్తుడు జీన్ ఫ్రాంకోయిస్ చాంపోలియన్ రోసెట్టా రాతి పలక మీద వున్న బొమ్మల వ్రాతను క్రోడీకరించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు.


43

ఆ విధముగా ఐగుప్తు దేశము యొక్క పురాతన వైభవ సంపదను ప్రంపచంలో వున్న విద్యావేత్తలకు వెల్లడైనది.


44


అంత ప్రాముఖ్యమైన విషయమేమంటే ఎంతోకాలం క్రితము మర్చిపోక ఐగుప్తు చరిత్ర ఇపుడు లేఖనములున్నవని గట్టిగా చెప్పుచున్నది. బైబిలు ఏది సత్యమని చెప్పుచున్నదో దానినే ఆ రాతి పలకలు గొప్ప స్వరముతో చెప్పుచున్నవి.

# 5 - పురాతన పత్రాలలోని రహస్యాలు




45

పురాతన వస్తు శాస్త్రజ్ఞుల త్రవ్వకాల ద్వారా లభించిన సాక్ష్యాలు బైబిలు చరిత్రను పురాతన నాగరికతలను ఎక్కువగా ధృవీకరించుచున్నవి.



46

ఈ మధ్య టెల్ మర్థుక్ త్రవ్వకాలలో లభించిన సమాచారము శాస్త్రాన్ని ఉత్తేజపరిచింది. ఎబ్లా అనబడే పట్టణము సిరియాలో వుంది. అది ఒకప్పుడు 3 కోట్ల మంది ప్రజలతో సకల సంపద సౌకర్యాలతో తులతూగినది.



47

మృతసముద్రపు భద్రత చట్టాలు కనుగొనబడినపుడు ఆ శాస్త్రానికి సంబంధించిన అనేక మంది విద్యావేత్తలు సంబరపడ్డారు. కాని బైబిలు విద్యార్థులకు మరింత ఎక్కువ ఆసక్తిని కలిగించాయి.



48

పట్టణంలో రాజ భవనానికి దగ్గరలో వున్న స్క్రిబల్ పాఠశాలలో 141000 వ్రాయబడిన మట్టిపలకలు, విరిగిన కొన్ని పలకలను కనుగొన్నారు. అవి సుమారు క్రీ.పూ. 2300 సం.కు చెందినది. అతి పురాతనమైన ప్రభుత్వపు పురాతన పత్రాల కార్యాలయములో ఒక శతాబ్ద కాలములోని ఎబ్లా రాజ్యపు అధికార పత్రాలున్నవి.



49

మోషేకాలమునాటికి హెబ్రీయులు వ్రాయగలిగే నైపుణ్యాన్ని పొందారా అని కొంత మంది చరిత్రకారులు ప్రశ్నిస్తున్నారు. దానిని నిరూపించటానికి 19వ శతాబ్దము వరకు ఎటువంటి చరిత్ర కల్గిన ఆధారాలు లేవు.



50

అయినప్పటికిని ఎబ్లా పలకలు, ఇతర ఆధారాలు మోషేకాలముకన్నా ఎంతో పురాతనమైనవి. మోషేకన్నా ఎన్నో శతాబ్దాల ముందున్న పూర్తి గ్రంధాలయాలను పురావస్తు శాస్త్రజ్ఞులు కనుగొన్నారు.



51

సృష్టిని గూర్చిన కథ జలప్రళయమును గూర్చిన కథలు ఎబ్లా పలకలలో ఉదహరించారు ఇస్సాకు, అబ్రహము, ఇశ్రాయేలు, సీనాయి చివరికి యెరూషలేము, సీనాయి చివరికి యెరూషలేము వంటి బైబిలు పేర్లను వాటిలో వ్రాయబడి యున్నాయి .


52


అన్నిటికన్నా ఆశ్చర్యాన్ని గొలిపే విషయమేమంటే పాపభూయిష్టమైన సొదొమ, గొమొఱ్ఱాలైన ఆ రెండు పట్టణాల పేర్లు అందులో వున్నాయి.
ఈ పాప కలను కనుగొనక పూర్వము బైబిలులో తప్ప వేరొక చోట ఆ పట్టణాలను గూర్చి ఎవరికి తెలియదు. అందువలన అవి కల్పనా కథలలోని స్థలాల పేర్లని అనుకున్నారు.


53

ఆ కాలములోని భౌగోళిక సంధర్భమైన పేర్లు వాటలో కనుగొన బడుట వలన అనేక పుస్తకాలను తిరిగి వ్రాయవలసి వచ్చియున్నది.


54

ఆది కాండము పూర్వకాలములో గొఱ్ఱెలకాపరులు పాడకున్న పాటలు చెప్పకున్న ఒప్పకోవలసియున్నది. సత్యముతో కుడుకొన్న దీని ఎబ్లా మరియు వేరొక చోట కనుగొన్న విషయాలను ధృవీకరించు చున్నది.



55

దావీదు ఇట్లు చెప్పెను.
మొదటి నుండియు నీవాక్య సారాంశము సత్యము.
కీర్తనలు 119 : 160




56

యెషయా 45 : 19
ఈ లాగున చెప్పియున్నాడు.
నేను న్యాయమైన సంగతులు చెప్పవాడను
యధార్థమైన సంగతులు తెలియ జేయువాడను.


57

మరణించిన వారు కథలు చెప్పలేరని కొంతమంది అంటారు. కాని కొంత మంది అంటారు. కాని అభూత కల్పనలకన్నా ఆసక్తికరమైన కథలను వారు చెప్పదురు. దేవుని వాక్యము తప్పలులేని నమ్మకమైనదని ఎప్పడో మరణించిన నాగరికతలు దుమ్ముతో కప్పబడిన వారి సమాధుల నుండి మాట్లాడు చున్నది.


58

సెమిరమెస్ రాణి బబులోను పట్టణాన్ని నిర్మించిందని 19 వ శతాబ్దము వరకు చాలామంది విద్యావేత్తలు నమ్మారు.
అయితే బైబిలులో రాజైన నెబుకద్నెజరు ఏమన్నాడో దానియేలు చెప్పియున్నాడు.

# 5 - పురాతన పత్రాలలోని రహస్యాలు



59

బబులోనను మహా పట్టణము నేను కట్టించినది కాదా?

దానియేలు 4 : 30

ఎవరు నిజము?



60

బబులోను యొక్క పురాతన శిదిలాలలో 1899 లో జరిగిన త్రవ్వకాల ఫలితంగా రాబర్డు కోల్‌దే అనునతడు శిథిలమైన పట్టణపు గోడలనుండి, గుడులనుండి బట్టీలలో కాల్చబడిన వేలాది ఇటుకలను ప్రోగుచేసాడు. వాటన్నిటిపైన రాజైన నెబుకద్నెజరు యొక్క ముద్ర వుంది.



61

బబులోను యొక్క శాస్త్రజ్ఞుల ద్వారా నెబుకద్నెజరు కార్యాలను సూచించే బొమ్మల వ్రాత పలకను ఒకదాన్ని కనుగొన్నారు.



62


వాటిని గూర్చి రాజు ఈ విధంగా అన్నాడు.

బబులోను ఎసాగిలా పట్టణాల ప్రాకారాలను గట్టిగా నిర్మించి నా రాజ్య పాలన యొక్క గొప్పతనాన్ని చిరకాలము నిలిచియుండునట్లు చేసితిని.



63

బైబిలులో చెప్పబడిన ప్రకారము నెబుకద్నెజరు గర్వముతో చెప్పిన దేమనగా నేను కట్టించిన గొప్ప బబులోను ఇది కాదా?



64

ఈ మహా విశాల పట్టణము నా బలాధికారమును, నాప్రభావ ఘనతను కనపరచుటకై రాజధాని నగరముగా నేను కట్టించినది కాదా?

దానియేలు 4 : 30


65

నెబుకద్నెజరు నిర్మించిన మహా గొప్ప కట్టడాలను గూర్చిన వివరణ ఇచ్చుటకు ఇపుడు లండనులో వున్న ఈస్టు ఇండియా హౌస్ ఇన్‌స్క్రిప్షన్ వారు అవసర స్థలాన్ని కేటాయించారు. ఈ విషయము కూడా దేవుని వాక్యాన్ని సమర్థించింది.



66

బబులోనుకు రాజైన బెల్సజరు పేరు లౌకిక చరిత్రలో లేక పోవడం ఇంకొక మర్మము. విందు శాల గోడమీద చేవ్రాతను చూసిన బబులోను రాజు బెల్సజరు అని బైబిలు చెప్పుచున్నది. దానియేలు తెలివి తేటలతో తన మనసుకు తోచిన విధముగా అతనిని కనుగొన్నాడా.




67

నెబుకద్నెజరు తరువాత రాజైన నెబొనిదస్ పది సంవత్సరాల పాటు అరేబియాలో వున్న టెమా అనే ప్రాంతములో వుండుట వల్ల తన కుమారుడైన బెల్సజరుకు తన రాజరికాన్ని అప్పగించాడు.





68

భూగర్భ శాస్త్రజ్ఞులు కనుగొన్న పలకలలో యువ రాజైన బెల్సజరుకు రాజ్యాధికారము అప్పగించబడిందని ధృవీకరించుచున్నవి.
దాని విషయమై ఈ విధంగా వ్రాయబడింది.




69

బెలాజరు హెచ్చింపబడిన కుమారుడా నాశరీరములో నుండి జన్మించిన వాడా నీవు పాపమునకు చోటివ్వక ఆ గొప్ప దేవతకు పూజ చేయుము.




70

నా మొదటి సంతానము ఇష్టుడైన కుమారుడగు బెల్సజరు జీవితములో కలిగిన సమృద్ధిని బట్టి అతడు సంతృప్తి చెంది దేవుని యెడల భక్తి తన హృదయములో నివసించును గాక.




71

దానియేలు గ్రంథము చివరి అధ్యాయములో ఆసక్తి కరమైనది చదువు కుందాము.
దానియేలు నీవు ఈ మాటలను మరుగు చేసి అంత్య కాలము వరకు ఈ గ్రంథమును ముద్రింపుము.




72

చాలామంది నలుదిశల సంచరించినందున తెలివి అధికమగును.
శాస్త్రీయ ప్రపంచంలో జ్ఞానము అభివృద్ధి చెందుటే కాదుగాని దేవుని యొక్క వాక్యములో పొరపాట్లు లేవని తెలుసుకునే జ్ఞానముకూడా అభివృద్ధి చెందును.

5 - పురాతన పత్రాలలోని రహస్యాలు

# 5 - పురాతన పత్రాలలోని రహస్యాలు



73

పురాతన త్రవ్వకాలలో దొరికిన ఇటుకలు, స్తంభాలు, పలకలు మరియు చేతి వ్రాత ప్రతులు బైబిలు ఏమి చెప్పుచున్నదో అది సత్యమని నిరూపించుచున్నవి.


74

భవిష్యత్తును గురించి ఖచ్చితముగా చెప్పటానికి దేవుని చేత ప్రేరేపింపబడిన బైబిలుకున్న శక్తి మరొక బలమైన సాక్ష్యము.



75

దేవుడను నేనే మరి ఏ దేవుడు లేడు.



76

ఆది నుండి నేనే కలుగ బోవు వాటిని తెలియజేయుచున్నాను.
పూర్వకాలమునుండి నేనే యింక జరుగని వాటిని తెలియ జేయుచున్నాను.


77

అవును, కాలమనే తెరను ఒకసారి వెనుకకు తీసి భవిష్యత్తును గూర్చిన జ్ఞానాన్ని చూపిస్తుంది. బైబిలు ఒక పుస్తకం మాత్రమే కాక అది ఆయన పుస్తకము అని లోకమునకు ఋజువు చేయుచున్నాడు.


78

బబులోను అధికారమందును, వైభవములోను గొప్ప ఎత్తుకు ఎదగక ముందే దానియొక్క పతనము గూర్చి దేవునియొక్క పుస్తకము ముందుగానే తెలియ జేసింది.



79

మరియు బబులోను రాజ్యములకు భూషణమును, కల్దీయులకు అతిశయాస్పదము మహాత్యము గలది.



80

దేవుడు పాడు చేసిన సొదొమ గొమొఱ్ఱా

యెషయా 13 : 19

అంత గొప్ప సామ్రాజ్యమును పాడు చేసే శక్తిని గూర్చి బైబిలు ముందుగానే చెప్పియున్నది.




81

బబులోనును నశింప జేయుటకు యెహోవా ఆలోచించుచున్నాడు.

మాదీయుల రాజుల మనస్సును దాని మీదికి రేపుచున్నాడు.


82

బబులోను సైన్యానికి వ్యతరేకముగా పోరాడే మనుష్యుని పేరును తన విధానమును తాను పుట్టుటకు 150 సంవత్సరాలముందే ప్రవచింపబడినది.



83

యెహోవా తాను అభిషేకించిన కోరెషును గురించి సెలవిచ్చుచున్నాడు.


నేను ద్వారములు అతని యెదుట వేయకుండ తలుపులు తీసెదను.



84

బబులోను యొక్క శిధిలాలనుండి కనుగొనబడిన కోరెషు స్తంభము బ్రిటిష్ మ్యూజియమ్‌లో పరియన్ విభాగము ఇప్పటికి వున్నది.

ఈ మట్టి స్తంబముపై కోరెషు తన విజయాలను గూర్చి వివరించాడు. ఇవ్వబడిన సమాచారమంతా నిజమైనదే.



85

బైబిలు బబులోను నాశనమును గూర్చి చెప్పుటయేగాక ఇంకా చెప్పినదేమనగా



86

యిర్మియ 51 : 37


బబులోను నిర్జనమై కసువు దిబ్బలుగా ఉండును.

# 5 - పురాతన పత్రాలలోని రహస్యాలు



87

అది మరెన్నడును నివాస స్థలముగా నుండదు.



88


నక్కలు అక్కడ పండుకొనును.

గురుపోతులు వారి యిండ్లలో ఉండును. 13 : 2౦, 21




89

బలమైన బబులోను యొక్క పతనమును గూర్చి దేవుడొక్కడే అని ఖచ్చితంగా చూడగలడు. ఆస్టిన్ హెచ్ లేయర్డ్ అనే పరిశోధకుడు పురాతన బబులోను ఎక్కడుందో ఆ స్థలమును కనుగొన్నాడు.



90

చెత్తతో పాటు ఎన్నో ఎకరాల విస్తీర్ణములో శిధిలాలు కుప్పలు కుప్పలుగా పడి యున్నవి.



91

నక్కలు బొరియలుగుండా సంచరించును,


గుడ్లగూబలు అక్కడ కూడ బెదరి యున్న పాదలలోనుండి బయలు దేరును.

బబులోను నినెవే పట్టణాల శిధిలాల నుండి కనుగొన బడినవి.



92

రోడ్డు ప్రక్కన వున్న స్తంభముపై బబులోను అనే పేరు తప్ప ఆ రాజ్యము యొక్క పూర్వ వైభవము ఏమీ మిగిలి లేదు. బైబిలు ఆత్మావేశము వలన కలిగినదని దానిలో ఏకత్వము వున్నదని పురాతన బబులోను యొక్క శిధిలాలు కుప్పలు కుప్పలుగా చెదిరిపడియుండుట ఒక సాక్షముగా వుంది.



93

ఈ ప్రవక్తతో అంగీకరించవచ్చు

గడ్డి యెండి పోవును దాని పువ్వు వాడిపోవును మన దేవుని వాక్యము నిత్యము నిలుచును.

# 5 - పురాతన పత్రాలలోని రహస్యాలు


94

స్నేహితుడా అనేకా శతాబ్దాలకు పూర్వం పురాతన రాజ్యాల భవిష్యత్తును గూర్చి దేవుడు ఖచ్చితంగా ప్రవచించాడు.
అట్లే మన కొరకు మన భవిష్యత్తు ఏమి దాచి యుంచాడో తెలిసినప్పుడు దేవుని యొక్క జ్ఞానమును ఆయన శక్తిన సంధించగలమా? అసాధ్యము.


95

ఈ మానవుని మనుగడకే సవాలుగా మారిన సమస్యలను వాటికి ఏర్పాటు చేసిన పరిష్కార మార్గాలను బైబిలు ప్రవచనాల ద్వారా భవిషత్కాలము యొక్క తెరను తొలగించి దేవుని నేత్రముతో మనకు చూపిస్తున్నాడు. అది సత్యం


96

నెరవేరిన ప్రవచనాలకన్నా శాస్త్రీయ పరమైన వాస్తవాలకన్నా ఆధారపడదగిన చరిత్రకన్నా బైబిలు చాలా మిన్న. అదే నిజము కాని యెడల బైబిలులో మనుష్యలు ఏమి చేసారన్నది ప్రాముఖ్యము కాదు.


97


ఆ పుస్తకము యొక్క ముఖ్యాంశము దానికున్న ప్రాధాన్యతలన్నీ కూడా 1990 సం. పూర్వము యెరుషలేమునకు వెలుపలవున్న కఠిన కొండపై జరిగిన సంఘటన యొక్క వివరణయై యున్నది.
దానిని నమ్ముట వలన మనలో జరుగు మార్పును చూడగలము.


98

జీవించియున్న దేవుని కుమారుడు సిలువపై మరణించాడా?
లేదా? బైబిలు చెప్పచున్న క్రీస్తు ఆయనేనా కాదా?
కల్వరి భ్రాంతియా లేక సత్యమా?
అనేదే మార్పును కలిగిస్తుంది. మనము దాని గురించి తెలుసుకోవలసిన అవసరముంది.


99

బహుశా బైబిలు గూర్చిన అతి గొప్ప సాక్ష్యము జీవితాన్ని మార్చగల శక్తి ఆ గ్రంథానికి గలదు. ఆ శక్తి ఒకే వ్యక్తిలో యిమిడియున్నది.
ఆయనే యేసుక్రీస్తు.




100

యోహాను 5 : 39
లేఖనముల యందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు.
అవే నన్నుగూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి.

# 5 - పురాతన పత్రాలలోని రహస్యాలు


101

క్రొత్త నిబంధన యింకను వ్రాయబడనందున, యేసు నూతన నిబంధన గూర్చి మాట్లాడుచున్నాడు. మీరు పాత నిబంధన పుటలను త్రిప్పినట్లయితే, అవి రాబోవు యేసయ్యను గురించి, ఆయన యొక్క ప్రేమ, రక్షణలను గురించి ప్రవచించి




102

లూకా 24 : 44

యేసు తన శిష్యులతో

- - - నేను మీ యొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటలు నెరవేరినవని చెప్పెను

.




103

మోషే ధర్మ శాస్త్రములోను, ప్రవక్తల గ్రంథములలోను కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడినవి.


104

పాత నిబంధన క్రీస్తును గూర్చి ప్రవచించగ, క్రొత్త నిబంధన ఆయన జీవితకథయై యున్నది.

కనుక మీరు చూచిన విధముగ బైబిలు గ్రంథమంతయు తిరుగుబాటు చేసిన గ్రహానికి తన తండ్రి నిజరూపాన్ని చూపించుటకై వచ్చిన యేసు క్రీస్తును సూచించుచున్నది.



105

అందువలననే బైబిలు జీవము గల దేవుని వాక్యము అని పిలువబడుచున్నది. అది వెళ్లిన ప్రతిచోటికి అద్భుతమైనశక్తిని తనతో తీసుకువెళ్తుంది. అది జీవితాల్ని మార్చగల శక్తి, మానవ ప్రవర్తనను మార్చునది, బలహీనులకు శక్తినిచ్చునది, నిరాశపరులకు ధైర్యము కలిగించునది. నశించువారికి నిరీక్షణనిచ్చునది. బైబిలు మానవులను మార్చగలదు.


106

అవినీతిపరులు పవిత్రులుగా మారారు.

త్రాగుబోతులు త్రాగుడు నుండి దొంగలు దొంగతనము నుండి, మోసగాళ్ళు మోసము నుండి విముక్తులయ్యారు.

బైబిలుకున్న శక్తి ద్వారా ఖైదులోని కర్కోటక హంతకులు నేడు ఆనందించు క్రైస్తవులుగ మార్పుచెందుట మీరు కనుగొనగలరు.

# 5 - పురాతన పత్రాలలోని రహస్యాలు


107

విడాకులకు దారితీసిన వివాహాలు బైబిలు శక్తి ద్వారా కాపాడబడి నూతన ప్రేమతో నింపబడినట్లుగ కనుగొంటారు.
దేవుని గ్రంథము తమలో మార్పును కలిగించకుండ, విశ్వాసముతో ప్రతిరోజూ బైబిలును ఎవరూ చదువలేరు.
స్నేహితుడా, ప్రతిరోజూ నీవు బైబిలు చదవాలి.


108

ప్రజలను మార్చుటలో యేసు తన సమయాన్ని వెచ్చించాడు.
క్రైస్తవ మతానికి అదే గుండెవంటిది.
బైబిలుకు హృదయము వంటిది, దాని శక్తి యొక్క రహస్యము.



109

**యోహాను 8 : 32**
మనుష్యుల్ని మార్చే శక్తి ఏమైయున్నదో యేసుకు తెలియును.
మీరు సత్యాన్ని కనుగొందురు, మరియు సత్యము మిమ్మల్ని స్వతంత్రులునుగ చేయును.
**యోహాను 8 : 32**


110


మానవుల్ని స్వతంత్రులుగ చేయునది, వారిలో మార్పుతెచ్చునది-సత్యమే.
త్రాగుబోతును ప్రేమించు తండ్రిగా మార్చేది సత్యము. మాదక ద్రవ్యాలకు బానిసలను మోసముతో కూడిన నేటి ప్రపంచములో సత్యమంటే ఏమిటి? అని మనము అడుగుతాము.



111

**యోహాను 17 : 17**
యేసు ఉత్తరమిచ్చెను. నీ వాక్యమే సత్యము యోహాను 17 : 17 దేవుని వాక్యము సత్యమైయున్నది. బైబిలు స్త్రీ-పురుషుల హృదయాలను మార్చగలదు.

# 5 - పురాతన పత్రాలలోని రహస్యాలు


112

కాని దేవుని వాక్యము మార్పుచెందగోరువారిని, గ్రంథమునందలి వ్యక్తియైన యేసుక్రీస్తును అంగీకరించువారిని మాత్రమే ఈ బైబిలు చదువుట వలన లక్షల కొలది ప్రజల జీవితాలు మార్పుచెందాయి. హృదయాలను తాకి, జీవితాలను మార్చగల గొప్పశక్తి ప్రపంచములో మరొకటి చూడు స్నేహితుడా, ఈ పుస్తకాన్ని మనమేమి చేస్తున్నామనేది ముఖ్యము. అది ఆలయానికి తీసుకుని వెళ్ళి మన గృహాలను అలంకరించే, పుస్తకాల కంటే గొప్పది అది మనకు పనికివచ్చే సమాచారం లేక సలహాకంటే గొప్పది.

అది దేవుడు మన అది భూగోళముపై నున్న తన పిల్లలకు ఆయన ప్రేమతో వ్రాసిన లేఖ. అందులో జీవిత రహస్యము, నిత్యానందము మనశ్శాంతి యిమిడియున్నవి.



113

జీవితాల్ని మార్చుటలో శక్తిని గురించి మీకొక కథ చెప్తాను. కొన్ని సంవత్సరాల క్రిందటి బాంటీ అనే పేరు గల ఓడ కలదు. వెస్ట్ ఇండీస్‌లోని బానిసలను చౌకగా లభించే ఆహారముగా బ్రెడ్ ఫ్రూట్ అనే చెట్టు మొక్కలను తీసుకుని వచ్చి నాటవలెనని 1790లో కెప్టెన్ బ్లై తన పరివారముతో ఇంగ్లాండ్ నుండి బయలుదేరాడు.



114

బ్లై క్రూర నాయకత్వము వలన, తన సహచరులను సరిగా చూడనందున తిరుగుబాటు జరిగింది. తిరుగుబాటు నాయకుడైన ఫ్లెచర్ క్రిస్టియన్, సముద్రములో కొట్టకొని పోవునట్లుగ బ్లైని, అతని సహచరులతో చిన్న పడవలో వదిలాడు. సముద్రయానములో కెప్టెన్ బ్లైకు గల సామర్థ్యము వలన వారు తిరిగి ఇంగ్లాండుకు చేరుటలో సఫలమయ్యారు.



115

బౌంటీ ఓడలోని వారు కూడ సుఖంగా ప్రయాణించలేదు.
వారు నిర్జనమైన పిటికెరన్ ద్వీపాన్ని చేరుకున్నారు.



116

తమ జాడ తెలియకుండుటకై బౌంటీని కాల్చివేశారు.
వారు తహితిలో ఉన్నప్పుడు, బ్లై ఎందరో స్త్రీలను, పిల్లలను ఆ దేశస్థులైన కొందరు పురుషులను ఓడలోనికి తీసుకున్నాడు.
మద్యాన్ని చేయడము నేర్చుకున్నపుడు, తిరుగుబాటుదారులకు కష్టాలు మొదలయ్యాయి. హత్యలు, నేరాలు మొదలయ్యాయి.
కొద్ది కాలంలో జాన్ ఆడమ్స్ అనే ఒకే ఒక పురుషుడు, స్త్రీలు, పిల్లలు మాత్రం మిగిలారు.

# 5 - పురాతన పత్రాలలోని రహస్యాలు



117

జాన్ ఆడమ్స్ బౌంటీ ఓడ పెట్టెలోని బైబిలును వెదికాడు.
దాన్ని చదువుట ప్రారంభించాక, అతనిలో గొప్ప మార్పుగోచరించింది. పిల్లలకు భవిష్యత్తును కలుగజేయుటలో తనకు గల మహత్తర బాధ్యతను గుర్తించాడు. వారికి చదువుట వ్రాయుట, ఎలా జీవించాలి అనే విషయాల్లో చదువు నేర్పుట మొదలుపెట్టాడు.
ఆ ద్వీపంలోని జనాభాలో కల్గిన ఆశ్చర్యకరమైన మార్పు, ఆ మార్గంలో పయనించే ఓడలను, తర్వాత బ్రిటిష ప్రభుత్వాన్ని, చివరకు ప్రపంచం మొత్తాన్ని ఆకరించారు.


118

స్నేహితుడా, ఇదే బైబిలు నీ జీవితాన్ని శతాబ్దాల క్రిందట బైబిలు రచయితలను ప్రేరేపించిన పరిశుద్ధాత్మ మనము బైబిలు చదివినప్పుడు, మన జీవితాన్ని కూడ మార్చగలదు.
తెరచిన హృదయముతో దేవుని వాక్యము నొద్దకు వచ్చి, విశ్వాతములో ఓ దేవా, నీ సత్యాన్ని నాకు కనబరుచు, నేను దాన్ని అనుసరిస్తాను.
దేవా, నా జీవితంలో ఏమైన మార్పులు అవసరమైనచో, నాకు తెలియపరచు.
దేవా, ప్రేమించి, క్షమించి, జీవితాన్ని మార్చే రక్షకుడుగ నీ వాక్యపుటలలో నిన్ను కలవాలని కాంక్షిస్తున్నాను.


119

అవును, స్నేహితుడా.
కేవలం పుస్తకం వలన మాత్రమే కాదు.
ఆ పుస్తక రచయిత వలన భేదం కనబడుతుంది.
ఆ రచయిత క్షణ మాత్ర దర్శనమున మన విశ్వాసము ఉవ్వెత్తున లేస్తుంది.
ఆయనను తెలుసుకొనుట అనగా అతన్ని ప్రేమించుట, ఆయనయందు నమ్మికయుంచుట.



1

ప్రేమగల దేవుడు ఎట్లు దీనిని అనుమతిస్తున్నాడు?


2

సాన్ ఫ్రాన్సిస్కోలో క్లేరా ఆండ్రుసన్ అనే ఆమె చాలా నెమ్మదస్తురాలు· మంచిమనస్సాక్షి గలది· 15 సం· ఒకరి దగ్గరే పని చేసిన ఈమె హఠాత్తుగా కనిపించలేదు· ఆమె ఎచటికి వెళ్లినదో అన్న సంగతి యజమానునికి తెలియదు, సాంఘిక సంక్షేమ శాఖవారు అనేక దినములు వెదుకగా ఆశ్చర్యముగా ఒక దినాన కనబడ్డది· సాన్ ఫ్రాన్సిస్కో పట్టణానికి చివర్లో వున్న పర్వత ప్రాంతంలో ఆకలితో అలమటిస్తూ మరణావస్థలో వున్నట్లు ఒక రహస్య ప్రదేశములో వుంది· నన్ను విడిచి పెట్టండి, నాకు చనిపోవాలనివుంది అని అన్నది· ఆమెను కనుగొన్న పత్రికా విలేఖరి కొన్ని ప్రశ్నలడుగగా క్లేరా ఇట్లు జవాబిచ్చెను· చూడండి నన్నెవరు పట్టించుకోవడంలేదు · నేనొక పని మనిషిగా ఇళ్లల్లో పనిచేసున్నాను· ఈ సమాజంలో వేల సంఖ్యలలో వుండే పనివారిలో నేనొకతెను· నా జీవితానికి విలువ లేదు, నాకు స్నేహితులు లేరు· సంసారంలేదు· నేను ఒంటరి దాన్ని, నాకిక జీవించాలని లేదు· నాతో మాట్లాడుట కెవరులేరు· నాహృదయాన్ని విప్పి చెప్పినా విను వారులేరు· అందుచే నన్ను చావనివ్వండి· నన్నెవరూ ఆదరించుట లేదు·


3

ఎవరూ పట్టించు కోవడంలేదు· ఈ భూమిపై స్త్రీ, పురుషులు చేసే రోదన, ఈ మధ్య ఒక సమాచార సేకరణ సంస్థ దేవుని గూర్చి ప్రజలను ప్రశ్న అడిగారు, మీరు దేవుణ్ణి ఒక ప్రశ్న అడిగే అవకాశం వస్తే ఏమని ప్రశ్నిస్తావు? లక్షలాది మంది దేవా నీవు నన్ను కాపాడుతున్నావా? నీవు అంత మంచి వాడవైతే ఈ లోకములో ఎందుకింత అనారోగ్యము, మరణము సంభవిస్తున్నది? ఎందుకింత హృదయ వేదన, విచారము, కరువులు, వరదలు, ప్రకృతి ప్రళయాలు, యుద్ధాలు ఇవన్నీ ఎందుకు సంభవిస్తున్నాయి?


4

ఈ ప్రంపంచములో ఎటు చూసినా దుష్ట శక్తులే వున్నవని గ్రహించవలసి యున్నది· ప్రతి దినము ప్రతిచోట భయంకరమైన ప్రమాదములు జరుగు చున్నవి·

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?



5

ఈ ప్రపంచములో జరుగుచున్న దుఃఖము, బాధలు, దుర్మరణమునకు కారకులెవరు? కష్టములు అనుభవిస్తున్నపుడు చాలా మంది దేవుని నిందింతురు. తరచుగా వారు ఈ ప్రశ్నను అడుగుదురు. దేవుడు నాకెందుకు ఈ కష్టమును కలిగించు చున్నాడు?


6

మంచి చెడ్డల మధ్య జరుగుచున్న గొప్ప పోరాటమును గూర్చి బైబిలు ఏమి వివరించుచున్నదో ఒకసారి తెలుసుకుందాము.
ఈ ప్రపంచంలో మనము చూస్తున్న బాధలకు, దుఃఖములకు దేవుడే కారకుడు అని అనుకోవచ్చు.


7

ఈ నిందకు కారకు లెవరో బైబిలు సూటిగా చెప్పుచున్నది, యేసు వ్యవసాయదారుని గూర్చి ఒక ఉపమానము చెప్పాడు, వ్యవసాయదారుడు తన పొలములో మంచి విత్తనాలను చల్లాడు, కాని అవి మొలకెత్తినపుడు


8

గురుగులు కూడా పొలములో ఎక్కువగా నుండెను,



9

అప్పుడు ఇంటి యజమానుని దాసులు అతని యొద్దకు వచ్చి అయ్యా నీ పొలములో మంచి విత్తనములు విత్తితివి గదా?



10

అందులో గురుగులెక్కడనుండి వచ్చినవి? కలుపు మొక్కలు ఎక్కడనుండి వచ్చినవో తెలుసుకొనవలెనని కోరిరి.



11

మంచి విత్తనములు విత్తిన వాడు మనుష్యకుమారుడు అని వారకి సమాధానమిచ్చెను.

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?



12

ఈ ప్రపంచము పంటపొలము మంచి విత్తనములు రాజ్యసంబంధులు, గురుగులు దుష్ట సంబంధులు.



13

శత్రువైన సాతాను గురుగులు చల్లెను.
మత్తయి 13 : 37, 39



14

మీరు చూడండి. దేవుడు ప్రతివానికి తన ప్రేమను దయను చూపాలని ప్రయత్నిస్తుండగా, మరియొక శక్తి ఈ ప్రంపంచములో నాశనము, మరణము విచారము, రోగము దేవుని బిడ్డలకు తెస్తుంది.



15

భూమి మీద జరిగిన ఈ విపత్తు అంతటికి కారణమైన ఒక సంఘటన పరలోకములో ఏట్లు సంభవించెనో బైబిలు నందు చివరి పుస్తకమైన ప్రకటన గ్రంథము వివరించు చున్నది. పరలోకములో ఒకసారి యుద్ధము జరిగినదని నాకు ఆశ్చర్యము కలుగుచున్నది, పాపము యొక్క ప్రారంభస్థితిని తెలుసుకుందాము.




16

అంతట పరలోకమందు యుద్ధము జరిగెను. మిఖాయేలును అతని దూతలును ఆ ఘటసర్పముతో యుద్ధము చేయవలెనని యుండగా ఆ ఘటసర్పము దాని దూతలును యుద్ధము చేసిరి.



17

కాని గెలువలేకపోయిరి, గనుక పరలోకమందు వారికిక స్థలము లేక పోయెను.



18

కాగా సర్వలోకమును మోసపుచ్చుచు అపవాది యనియు సాతాననియు పేరుగల ఆదిసర్పమైన ఆ మహాఘట సర్పము పడద్రోయ బడెను.

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?




19

సాతాను భూమి మీద పడద్రోయబడెను. దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి.


20

మహాఘట సర్పము లేదా సాతాను ప్రకటన 12 :3,4 లో పరిచయము చేయబడెను .




21

పరలోకమందు ఇంకొక సూచన కనబడెను. ఎఱ్ఱని మహాఘట సర్పము ఏడు తలలును పది కొమ్ములును ఉండెను.



22

దాని తలల మీద ఏడు కిరీటములుండెను.




23

దాని తోక ఆకాశనక్షత్రములలో మూడవ భాగమునీడ్చి వాటిని భూమి మీద పడవేసెను.



24

పరలోకమందున్న దేవదూతలలో మూడు వందల మంది మోసగాని వెంబడించి దేవునిపై తిరుగుబాటు చేసిరి. ఆ పడిపోయిన ముఖ్యదూత లూసిఫర్ పాతనిబంధనలో తూర్పు రాజును గూర్చి వర్ణించి చెప్పబడెను.



25

దేవుడైన యోహోవా సెలవిచ్చినదేమనగా పూర్ణ జ్ఞానమును సంపూర్ణ సౌందర్యమును గల కట్టడమునకు మాదిరివి.



26

నీవు దేవుని తోటయగు ఏదెనులో ఉంటివి.
అమూల్య రత్నములతో నీవు కప్పబడితివి.

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?



27


నీవు అభిషేకము పొందిన కెరూబువు దేవునికి ప్రతిష్టంపబడిన పర్వతము మీద నీవుంటివి.




28

కాలుచుచున్న రాళ్లమధ్యను నీవు సంచరించు చుంటివి.

యెహెజ్కేలు 18 : 14


29


లూసిఫర్ అందమైన దేవదూత, అన్ని విషయములలో పరిపూర్ణుడు. దేవుని తరువాత ముఖ్యదూత. కెరూబుతో కప్పబడినది.


30

పరలోకములో ఉన్నత పదవి కలిగినది లూసిఫర్‌కే, దేవుని సింహాసనము ప్రక్క కుడివైపు ఒకరు ఎడమ వైపు వున్న దూతలలో ఒకరు లూసిఫర్.


31

దేవుని తరువాత వుండుటతో తృప్తిలేదు. అతనే దేవునిగా ఉండాలని కోరుకొనెను, లూసిఫర్‌కి మధ్యగల అన్యోన్య సంబంధము తెగిపోయి దేవుడు లూసిఫర్‌తో ఇట్లు పలికెను.



32

నీవు నియమింపబడిన దినము మొదలు కొని నీయందు పాపము కనబడు వరకు ప్రవర్తన విషయములో యధార్థవంతుడవుగా వుంటివి

యెహెజ్కేలు 28 : 15



33

నీ సౌందర్యము చూచుకొని నీవు గర్వించిన వాడవై, నీ తేజస్సు చూచుకొని నీ జ్ఞానమును చెరుపుకొంటివి.

యెహెజ్కేలు 28 : 17

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?


34


అందమైన, హెచ్చించబడిన ఈ దూత గర్విష్టుడయ్యెను.

దేవునికే చెందవలసిన మహిమ స్తుతిని అతడు ఆశించెను.

అతడు అధికారము కొరకు ఆశించెను.

తనను సృష్టించిన సృష్టికర్తక పైగా అధికారములో వుండాలనే సాహసించాడు.


జాగ్రత్తగా వినండి.



35

ఓ లూసిఫర్, నీవు ఎట్లు ఆకాశమునుండి పడితివి?

వేకువచుక్కా, నీవు నేలమట్టము వరకు ఎట్లు నరకబడితివి?



36


నేను ఆకాశమునకు ఎక్కి పోయెదను దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును  అని నీవు మనస్సులో అనుకొంటివి గదా?



37

మహోన్నతునితో నన్ను సమానునిగా చేసి కొందును.

యెషయా 14 : 14


38

లూసిఫర్ యొక్క గర్వపుమాటలు ద్వారా పరలోకములో వున్న పరిపూర్ణ ప్రేమ, సంఘీభావము చెల్లాచెదురైపోయింది.


39

లూసిఫర్ యితర దూతలతో చేరి ఆందోళన వ్యాపింప చేయటం ప్రారంభించాడు.

దేవుని యొక్క ప్రేమను, న్యాయమును నెమ్మదిగా నిర్లక్ష్యము చేయసాగాడు.

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?


40

ఒక పెట్టెలో గల చెడిపోయిన పండు ఏవిధముగా మిగిలిన వాటిని పాడు చేయునో ఆ విధముగానే తన తిరుగు బాటును ఇతర దూతలకు వ్యాపింప చేసాడు, ఆ సమయములో దేవుడు సాతానుని ఎందుకు నాశనము చేయలేదని నీవు ఆశ్చర్య పడవచ్చును. లూసిఫరును అతని తిరుగుబాటును అనుమానించిన దూతల సమూహమును దేవుడు నాశనము చేయగలిగిన వాడే, కాని ఆవిధముగా చేసియున్నయెడల ఆయన సృష్టించిన ప్రజలు కేవలము ఆయనను భయముతోనే సేవించేవారు.


41

దేవుడు మనకు నిర్ణయము చేసుకొనే స్వేచ్ఛను ఇచ్చాడు. ఒకవేళ మనలను మరమనిషిగా చేసాడనుకుందాము. మీ బిడ్డలు మరమనిషిని పోలిన బిడ్డలుగా ఉంటే వారు మీకు విధేయతను చూపిస్తారా? మీ కన్న బిడ్డైతే అమ్మా నేను అన్నం తింటాను, నేను ఇల్లు శుభ్రం చేస్తాను అని అంటాడు. అదే మర బిడ్డైతే, నిన్ను ప్రేమగా, ఆప్యాయతగా ఏదీ అడుగలేడు. గనుక మీకు మర బిడ్డ కావాలని దేవుడు కూడా కోరుకోడు.


42

దేవుడు ప్రేమగల దేవుడు, ఆయన సృష్టించిన వారు ఆయనతో ప్రేమ సంబంధము కలిగి ఆయన యందు నమ్మక ముంచి ఆరాధించినచో ఆయన సంతోషిస్తాడు.


43

సాతానుడు దేవుని చట్టాలను, ఆయన న్యాయవిధులను సవాలు చేసినపుడు ఎవరు అధిపతి అని నిరూపించుటకు ఆచట్టములతో శిక్షించలేదు. మనుష్యులకు సంతోషమును సమాధానము కలిగి వారిని కాపాడుటకు వాటిని నియమించెను.



44

మనలను కాపాడుటకును, క్షేమంగా వుంచుటకు ఆయన చట్టములు రోడ్డు గుర్తులుగా వుపయోగపడును, కాని దేవుని చేత సృష్టింపబడి, దూతలందరికన్నా ఎక్కువ గౌరవము పొందిన ఈ దూత దేవునికన్నా ఎంతో మంచిగా విశ్వాన్ని పరిపాలించ గలననుకున్నాడు.


45

దేవునికి విరోధియైన సాతాను ఒక దయ్యముగా మార్పు చెందాడు.

## 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?



46

విధేయత లేదా అవిధేయత చూపే నిర్ణయము తీసుకొనుటకు స్వేచ్ఛను దేవుడు అందరికి ఇచ్చియున్నాడు, ఈ లోకమును తన ఇష్టప్రకారము నడిపించుటకు సాతాను నిర్ణయించు కున్నపుడు దేవుడు ప్రేమతోను నిష్పక్ష పాతముతో అతనికి ఆ స్వేచ్ఛను ఇచ్చియున్నాడు.

దేవుడు అందరియెడల ప్రేమగలిగి యుండగా ఈ సంఘటనలు ఎలా జరగినవో మనకైతే అర్థం కాదు.


47

సర్వలోకములో ప్రారంభమైన యుద్ధము ఆగిపోలేదు, అది స్థలాలు మాత్రము మారింది. మంచి చెడుల మధ్య మహా పోరాటము భూమి మీద జరుగనైయుంది. ప్రపంచాన్ని ఏవిధంగా పరిపాలన చేస్తాడొ ఇక్కడే పరలోకములోనే నిరూపిస్తాడు.



48

మన భూమి మీదనే ఎందుకు జరగాలి?



49

లోకమునకును, దేవదూతలకును, మనుష్యలకును వేడుకగానున్నాము

1 కొరింథీయులకు 4 : 9


50

వివరింపశక్యముగాని, సుందరమైన, వైభవముతో కూడిన భూమి సృష్టికర్తయైన దేవుని హస్తము నుండి ఉనికిలోనికి వచ్చింది, ఏదైనా తన స్వంతము చేసుకోడానికి ఈ భూమికి మించినది లేదని సాతానుడు ఊహించాడు. నూతనముగా సృష్టింపబడిన అందమైన భూలోకమును తన స్వాధీనమందుంచు కొనుటకు ప్రయత్నించెను.


51

మానవజాతికి తల్లిదండ్రులైన ఆదామవ్వలు పరిపూర్ణులుగా సృష్టింపబడినప్పటికిని వారు వున్న చోటు తప్పుచేయుటకు వీలులేనిది కాదు. దేవునిని ప్రేమించి ఆయనను అనుసరించుటకును లేక తిరస్కరించుటకును వీలుగా వారికి స్వేచ్ఛతో కూడిన నిర్ణయాధికారం ఇవ్వబడింది.



52

ప్రతి చెట్టు పండును నీవు అభ్యంతరము లేకుండా తినవచ్చును.

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?




53

అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తినకూడదు.
నీవు వాటిని తినుదినమున నిశ్చయముగా చచ్చెదవు.
ఆదికాండము 2 : 16, 17
ఈ హెచ్చరిక చాలా సామాన్యంగా వుంది.
ప్రమాదము పొంచివున్నట్లు వారికి అనుమానం కలుగలేదు. ఎట్టి ప్రమాదము లేదని అనుకున్నపుడే ఊహించనివి జరుగుతాయి.


54

అదే అవ్వకు సంభవించినది. ఆమెను మోసగించుటకు అత్యద్భుత శక్తిని సాతాను ఉపయోగించాడు. సాతాను బహిరంగాంగా పనిచేయుట అరుదు. అతడు చాలా మోసగాడు, ఒక సంస్థను, మనుష్యలను లేదా సర్వరూపమును వాడుకుంటాడు.


55

అందుచేతనే పౌలు ఈలాగు పలికెను.



56

మీరు అవవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనండి.



57

ఏలయనగా మనము పోరాడుచున్నది శరీరులతో కాదు గాని ప్రధానులతోను అనేక శక్తులతోను పోరాడుచున్నాము.



58

అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధలగు లోకనాధలతోను, ఆకాశమందున్న దురాత్మల సమూహముతోను పోరాడుచున్నాము.
ఎఫెసీ 6 : 11,12


59

అవ్వ మోసపరచబడి యుండెను. మాట్లాడుచున్న సర్పము యొక్క మాటలు సాతానుది అన్న అనుమానము రాలేదు. కాని సాతాను పాములో నుండి ఆమెతో మాట్లాడెను.

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?




60

సాతాను ఆ స్త్రీతో ఇది నిజమా? ఈ తోటచెట్లలో దేని ఫలములనైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా?

ఆదికాండము 3 : 1




61

అవ్వ ఈవిధముగా సమాధానమిచ్చెను. మేము ఈ తోటచెట్ల ఫలములను తినవచ్చును .




62

అయితే తోట మధ్యనున్న చెట్టుఫలములను గూర్చి




63


దేవుడు - మీరు చావకుండునట్లు వాటిని తినకూడదనియు, ముట్టకూడనదనియు చెప్పెను.




64


అందుకు సర్పము - మీరు చావనేచావరు అని అవ్వతో చెప్పెను.

ఆదికాండము 3 : 2, 4



65

దేవుడు చెప్పిన దానికి బిన్నముగా సర్పము మాట్లాడుచున్నట్లు అవ్వ తన మనసులో అనుకొనుచున్నది. ఆమె కొంత కలవరము చెందినట్లు సర్పము గమనించి త్వరగా ఏదో చెప్పుచున్నది.




66

ఏలయనగా మీరు వాటిని తినుదినమున మీ కన్నులు తెరువబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగినవారై దేవతల వలె ఉందురని దేవునికి తెలియును.

ఆదికాండము 3 : 5

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?


67

దేవుడు న్యాయవంతుడు కాడు అని సాతాను సలహా ఇచ్చుచున్నాడు. దేవుడు ఒక మంచి విషయాన్ని వారికి అందకుండా చేస్తున్నాడన్నాడు. దేవునివలె వుండాలనే బలమైన కోరిక తనపతనం అదే కోరిక అవ్వకు కూడా మంచిదనిపించింది. ఊహించని క్షణంలో ఆమె అమ్ముడయింది.



68


స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదిగా కన్పించెను.



69


వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొనితినె.

ఆదికాండము 3 : 6


70

అవ్వ తిని ఆదామునకు ఆ పండు ఇచ్చెను.

అతడు కూడ తినెను.


71

ప్రేమ, విధేయత అనుదేవుని పరీక్షలో ఆదామవ్వలు తప్పిపోయారు.

వారు తప్పచేసారని తెలుసుకోడానికి ఎంతో సమయం పట్టలేదు.


72

నూతనముగా పుట్టిన భూమిని సాతానుడు అపహరించాడు.

ఆ సమయము నుండి ఈలోకాధిపతి అనే బిరుదును స్వంతం చేసుకున్నాడు.

తిరుగుబాటుతో వున్న భూమికి పరిపాలకుడయ్యాడు.

అట్టి దుర్మార్గుని స్వరానికి ఆదామవ్వలు విధేయతచూపారు.


73

ఈ విషాదముతో కూడుకొన్న దినము పూర్తి కాబోయే సమయానికి చల్లటి వాతావరణములో యధాప్రకారము ఆదామవ్వలను పలకరించుటకు దేవుడు వచ్చాడు. ఇంతవరకు సంతోషంగా మాట్లాడుతూ తిరుగుతూ వుండే సృష్టికర్తతో ఈ రోజున పొదల వెనుక దాగియుండవలసి వచ్చింది.

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?


74

చివరికి ఆదాము తోట చెట్ల మధ్య దాగుకొని ఒప్పుకొనెను.



75

నీ స్వరము వినినప్పుడు దిగంబరినిగానుంటిని గనుక భయపడి దాగుకొంటిననెను.

ఆదికాండము 3 : 10


76

ఆదాము మునుపు ఎన్నడు భయపడలేదు.

పాపమే అట్లు చేసినది.

అది దేవునికి భయపడునట్లు చేయును.




77

నీవు తినకూడదని నేను నీకాజ్ఞాపించిన వృక్షఫలములను తింటివా?

11వ వచనము

అందుకు ఆదాము




78

నాతోనుండుటకు నీవునాకిచ్చిన ఈ స్త్రీయే ఆ వృక్షఫలములను నాకియ్యగా నేను తింటిననెను.

కొన్ని గంటల క్రితం ఆదాము అవ్వతో మరణించుటకు సిద్ధపడెను.

కాని ఇపుడు ఆమె, ఆమెను సృష్టించిన దేవుని నిందించెను.

పవిత్రప్రేమను పాపము ఎట్లా చేస్తుందోకదా.


79

కాని అవ్వ కూడా నిందించుటలో తక్కువ కాదు. దేవుడు ఆమెను నీవు చేసినది ఏమిటి అని అడుగగా.



80

సర్పము నన్ను మోసపుచ్చినందున తింటిననెను


ఆదికాండము 3 : 13

అవ్వ కూడ దేవునిపై నిందమోపింది.

మరొకవిధంగా ఆమె చెప్పేదేమంటే నీవు చేసిన సర్పమే నన్ను మోసగించినది అనెను.


81

పాపము చేసిన దినమే ఆదామవ్వలు మరణమునకు పాత్రులు, జీవ వృక్ష ఫలములు తిందురేమో అని ఏదెను తోటలో నుండి వారిని పంపివేసెను. సాతాను మీరుచావరని చెప్పెను.



82

ఆదాము బ్రదికిన దినములన్నియు తొమ్మిది వందల ముప్పది యేండ్లు, అప్పుడతడు మృతిబొందెను.
ఆదికాండము 5 : 5
సాతాను ఏమిటో వారు ఆలస్యముగా గ్రహించిరి.



83

వాడు అబద్ధికుడును అబద్ధమునకు జనకుడునైయున్నాడు.
యోహాను 8 : 44



84

ప్రపంచములో జరుగుచున్న నాశనమునకు దేవుని నిందించుట సులభమే కాని దానికి నిజంగా బాధ్యుడు సాతాను మాత్రమే.



85

ప్రారంభమునుండి ఈ భూమిపై కష్టము, పాపము, బాధలు తెచ్చువాడు సాతానే. యేసు సాతాను యొక్క ముసుగును తొలగించి ప్రజలకు చూపాడు.



86

ఒక సబ్బాతు దినమున యేసు దేవాలయములో బోధించుచుండగా కుంటికాళ్ళు గల స్త్రీని గమనించెను.


87

యేసు విశ్రాంతి దినమున స్వస్థపరచినందున అధికారులు వెంటనే విమర్శించిరి. కాని ఆయన తన పని ఎట్లు సమర్థించుకొనెనో గమనించండి.

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?



88

ఇదిగో 18 ఏండ్ల నుండి సాతాను బంధించిన అబ్రాహాము కుమార్తె



89


ఈమెను విశ్రాంతి దినమందు ఈ కట్ల నుండి విడిపించగలదా?


90


యేసు ఇట్లుచెప్పెను సాతాను ఈ స్త్రీని 18 సంవత్సరాలు బంధించెను.
సాతాను నిందితుడు అంతేగాక ఈ సాతానుడు రోగములకు, బాధలకు దు:ఖములకు, మరణముకు కారకుడు.


91

దేవునికి సాతానుకి మధ్య జరిగే సంభాషణలో సాతాను యొక్క కుట్ర యోబు మొదటి అధ్యాయములో వివరించినట్లు బైబిలులో వేరొకచోట కనిపించదు.



92

సాతానుడు భూమి మీదకు పడద్రోయబడిన కొంతకాలమునకు దేవుని కుమారులు దేవుని సన్నిధికి వెళ్లియున్నారు.
ఆహ్వానము లేకుండానే సాతానుడు కూడా కుమారులతో జరుగుచున్న కూటమునకు వెళ్లాడు.



93

నీవు ఎక్కడి నుండి వచ్చితివని యెహోవా అపవాదిని అడిగెను.
యోబు 1 : 7
మరియొక మాటలో  చెప్పాలంటే నిన్ను ఎవరు ఆహ్వానించిరి?
ఇక్కడ వుండటానికి నీ హక్కు ఏమి? సాతాను ప్రత్యుత్తరయేమనగా



94

భూమి మీద ఇటు అటు తిరుగులాడుచు అందులో సంచరించుచు వచ్చితిని.
యోబు 1 : 7
సాతాను భూగ్రహముపై అధికారము పొందుటకు ప్రయత్నించెను.
ఆదాము యొక్క స్థానమును ఆక్రమించెను.

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?



95

ఆదాము దేవుని కుమారుడుగా పిలువ బడెను. దేవుని తో మాట్లాడుటకు వచ్చిన వారు కూడా ఆ విధముగానే పిలువబడిరి.


96


మన భూమి మీద పెద్దవాడైన ఆదాము వలె ఆ పెద్దలు కూడా వేరొక ప్రపంచం నుండి వచ్చి యుండవచ్చునేమో

అయినప్పటికి భూమి నుండి తానే ప్రతినిధినని సాతాను చెప్పుకొనుచుండగా అది సరికాదని ప్రభువు ఈ విధముగా సవాలు చేసి యున్నాడు.



97

నీవు నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా? భూమి మీద అతని వంటి వాడెవడును లేడు.




98

అతడు యథార్థవంతుడును, న్యాయవంతుడునై దేవుని యందు భయభక్తులుకలిగి చెడుతనము విసర్జించినవాడు.



99

సాతాను దేవునికి ప్రత్యుత్తరమిచ్చినదేమనగా యోబు ఊరకయే దేవుని యందు భయభక్తులు కలవాడాయెనా?



100

అయినను నీవు ఇప్పుడు నీచేయి చాపి అతనికి కలిగిన సమస్తమును మొత్తిన యెడల అతడు నీ ముఖము ఎదుటనే దూషించును.


యోబు 1 : 8, 9, 11


101

దేవునిని ప్రేమించి ఆయనయందు నమ్మక ముంచుట వల్ల యోబు దేవునికి విధేయత చూపుట లేదుగాని దేవుడు అతనిని విస్తారముగా దీవించుట వలననే విధేయత చూపుచున్నాడని సాతాను వాదించాడు


ఇది ఒక గొప్ప సవాలు.

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?



102

యెహోవా - ఇదిగో అతనికి కలిగిన సమస్తమున నీవశమున ఉన్నది. అతనికి మాత్రము ఏ హానియు చేయకూడదు.



103

అపవాది యెహోవా సన్నిధి నుండి బయలువెళ్లెను.

యోబు 1 : 2

యోబుకు కలిగిన సంపదను పాడుచేయుటకు సాతాను తనచేతులు చాపి వెంటనే వెళ్లిపోయెను.


104

యోబుకు బాధలు ప్రారంభము మొదటిది - షెబాయీయులు యోబు వృద్దులను పట్టుకొనిపోయి ఖడ్గముతో పనివారిని హతముచేసిరి.


105

రెండవది - దేవుని అగ్ని ఆకాశము నుండి పడి గొఱ్ఱెలను పనివారిని తగులబెట్టి కాల్చివేసేను.


106

మూడవది - కల్దీయులు వచ్చి యోబు ఒంటెలను కొనిపోయిరి.


107

నాలుగవది - హృదయం పగిలే సంఘటన.

భోజనము చేయుచుండగా గొప్ప సుడిగాలి వచ్చి యింటి నాలుగుమూలలు కొట్టగా కుమారులు కుమార్తెలు యోబు బిడ్డలు 10 మంది చనిపోయిరి.



108

పాపం యోబు ఆలోచించినదేమంటే దేవుడే తన సంపద యావత్తుతీసికొని తనకు హృదయవేదన కల్గించాడనుకున్నాడు.

అట్లు జరుగుటకు సాతానుడే కారణమని అనుకోలేదు.


వేదనతో నిండియున్నప్పటికి దేవుని యెడల తనకున్న విధేయతలో ఎట్టి మార్పులేదు.

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?




109

యోబు ఇట్లనెను· యెహోవా ఇచ్చెను· యెహోవా తీసికొనిపోయెను·
యెహోవా నామమునకు స్తుతి కలుగునుగాక యోబు 1 : 21
ప్రమాదముల ద్వారా పోగొట్టుకున్న బిడ్డలను సంపదను గూర్చి గాని అతనికి అర్థము కానప్పటికి దేవుని యొక్క మంచితనము గూర్చి యోబు కున్న నమ్మకములో ఎటువంటి మార్పులేదు, అంతటితో సాతాను విడిచిపెట్టలేదు· మరొకసారి ఈ విధంగా సవాలు చేస్తున్నాడు·




110

అవును మనుష్యుడు తనను కాపాడుకొనుటకు తనకున్న సమస్తమును విడిచిపెట్టుటకు వెనుకాడడు·



111

ఇంకొక సారి నీవు నీ చేయిచాపి అతని మొత్తిన యెడల అతడు నీ ముఖము ఎదుటనే దూషించి నిన్ను విడిచిపోవును



112

అందుకు యెహోవా - అతడు నీవశముననున్నాడు·
అతని ప్రాణమును మాత్రము నీవు ముట్టవద్దని సాతానుతో చెప్పెను·



113

పరీక్ష సమయము ఆసన్నమయింది· యోబు జీవితము కష్టాల సుడిగుండములో వుండగా దేవునికి విధేయుడైయుంటాడా? లేక విడిచిపెడతాడా?



114

అపవాది యెహోవా సన్నిధి నుండి బయలువెళ్ళెను·
యోబు 2 : 7



115

అరికాలు మొదలుకొని నడినెత్తి వరకు బాధగల కురుపులతో యోబును మొత్తెను·
యోబు 2 : 7


# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?


116

నీ దేహములో ఒక పుండు వున్నట్లయితే అది ఎంత బాధపడుతుందో నీకు తెలుసుగదా? తల నుండి అరికాలి వరకు పుండ్లు ఏర్పడితే వాటి బాధను గూర్చి ఆలోచించండి.


117

యోబుకున్న బిడ్డలను, ఆస్తిని, ఆరోగ్యమును సాతాను వల్ల పోగొట్టుకున్నప్పటికి యోబు మాత్రము దేవునికి విధేయుడైయున్నాడు. యోబు ఎంతో గొప్ప వ్యక్తి అని బైబిలు చెప్పుతుంది.




118

ఈ సంగతులలో ఏ విషయమందును యోబు ఏ పాపమును చేయలేదు. దేవుడు అన్యాయము చేసెనని చెప్పలేదు.




119

యోబును ఎవరు గాయపర్చారు ? యోబుకు వ్యాధికలుగ చేసిందేవరు? సాతానుడు.




120

తన సేవకులను చంపి తన పశుసంపదను దొంగిలించిందెవరు? సాతాను.




121

తన కుమారులు కుమార్తెలు మరణించడానికి కారణమైన సుడిగాలి ఎవరు తెచ్చారు. సాతానుడు.



122

మన నిజాయితీ, ప్రేమను పరిక్షించుటకు దేవుడు శోధనలు రానిస్తాడు.



123

భూ ప్రపంచము మీద దో□ము తీసుకోనిరావటానికి కారణము సాతానుడు.


# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?


124

ఈ ప్రపంచమనే నాటకములో అధికారమునకు అరాచకమును సృష్టి కర్తకును ఆదియందు తిరుగు బాటు చేసిన సాతానుకును జరుగుచున్న ఈ పోరాటములో నీవు, నేను చిక్కుకున్నాము, మనము ప్రేక్షకులము కాదు. మనకు అవసరమున్న లేకున్న అందులో చిక్కుబడ్డాము.


125

ఎంతో తెలివి తేటలుగల సాతాను కేవలము ఒక అపోహ మాత్రమే అని అనుకుంటే ఈ పోరాటములో మనము పూర్తగా సిద్ధపాటు లేని వారముగా వుంటాము.


126

ప్రకటన గ్రంథము చెప్పనదేమనగా



127


అందుచేత పరలోకమా, పరలోకనివాసులారా, ఉత్సహించుడి, భూమీ సముద్రమా, మీకు శ్రమ



128

అపవాది తనకు సమయము కొంచెమే అని తెలిసికొని బహు క్రోధము గలవాడై మాయొద్దకు దిగి వచ్చి యున్నాడని చెప్పెను.


ప్రకటన 12 : 12. పేతురు ఇచ్చిన  హెచ్చరక ఏమంటే



129

1 పేతురు 5 : 8

నిబ్బరమైన బుద్ధిగల వారై మెలకువగా ఉండుడి. మా విరోధియైన అపవాది గర్జించు సింహము వలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు.



130

ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు.

1 పేతురు 5 : 8

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?


131

కాని సాతాను చేయగలిగినంత వినాశనము చేసినను సృష్టకర్త యైన క్రీసు ద్వారా తిరిగి సృష్టించే ప్రణాళిక ఒకటున్నది.
ఆయన కుమారుడు మనకు నిత్య జీవము కలుగునట్లుగా మన ఋణమును తన మరణము ద్వారా చెల్లించుటకు సిద్ధంగా వున్నాడు.


132

బైబిలు చెప్పన దేమనగా సాతాను గర్జించు సింహము వలె వచ్చును.


133

బాలుడైన క్రీస్తును చంపుటకు సాతానుడు రాజైన హేరోదు ద్వారా ప్రయత్నించాడు.
(అప్పడు సాతానుడు అపజయము పొందాడు)



134

పరలోకమునుండి దిగి వచ్చిన దూత వేషములో సాతాను మూడు గొప్ప శోధనలతో అరణ్యములో వున్న క్రీస్తు యొద్దకు వచ్చెను.
(అప్పడు సాతానుడు అపజయమును పొందాడు)


135

కల్వరి యెద్ద క్రీస్తును నాశనము చేయాలని జనముల గుంపును సాతాను రెచ్చగొట్టాడు.
(అతడు ఓడిపోయిన నిత్య శత్రువు)


136

కల్వరి వున్నప్పటికి, పునరుత్థానము కూడా వున్నది.
దేవునికి మహిమ కలుగును గాక. దేవుడు తనకుమారుని అనుగ్రహించెను.
మనయొక్క స్థితిని మార్చుటకు కుమారుడు తనను తాను అర్పించు కొనెను. భూమి మీద సాతానుకు బందీలుగా వున్నవారు విడుదల పొందే ఉత్సాహ సమయమిది.


137

ఆ దినము సాతానుడు ఓడిపోయిన శత్రువుగా మిగిలాడు.
బాధలను, దుర్మార్గమును రూపు మాపుకు క్రీస్తు తన మరణము ద్వారా అధికారము పొందెను.
హెబ్రీ 2 : 14 లో పోలు వివరించాడు.

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?



138

**హెబ్రీ 2 : 14**

కాబట్టి ఆ పిల్లలు రక్త మాంసములు గలవారైనందున ఆయన కూడ రక్త మాంసములలో పాలి వాడాయెను.



139

మరణముపై అధికారముగల అపవాదిని
ఆయన మరణము ద్వారా నశింప చేయును.


140

సాతాను ఎట్టివాడో లోకజ్ఞానమునకు నిరూపంచుకున్నాడు.
ఈ ప్రపంచాన్నీ ఇప్పడు కూడా ఎలా పరిపాలిస్తాడో వివరిస్తున్నాడు.
ఉప్పెనలు, భూకంపములు, వరదలు నేరములు, వ్యాధులు, హృదయాలు పగిలే సంఘటనలు, బాధలు మనము చూస్తున్నాము.



141

మనుష్యలకు కనిపంచకుండా సాతాను వారి వెనుక వుండి వూహకందని కార్యములు చేస్తాడు.



142

జరిగే ప్రమాదములు దేవుని కార్యములు కావు.
ఆ అపవాది క్రియలు.


143

జీవితములో సంభవించే విచారము గుండెలు పగిలే సంఘటనలు, ఇబ్బందులు, విషయమై నీవు ఆశ్చర్యపడవచ్చును. బిడ్డలు మరణించినపుడు, ఆత్మీయులను కోల్పోయినపుడు దేవుడెక్కడ వున్నాడని నీవు ప్రశ్నించవచ్చును.


144

దేవుడున్నాడని బైబిలు బోధించుచున్నది.
నాకు సంభవించే దు:ఖములయందు విచారములయందు బాధలయందు ఆయన వున్నాడు.
పాపము వలన వచ్చే సమస్య నుండి, బాధలనుండి విడుదల చేయుటకు ఆయన త్వరలో రానైయున్నాడు.

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?


145

సంతోషకరమైన వార్త ఏమిటంటే సాతాను ద్వారా బందీగా చేయబడిన ఈ విశ్వము విడుదల కాబోవుచున్నది.

ఈ భూమి మీద ఆ విషపూరితమైన భయాందోళనలలో పెడత్రోవన పడిన వారికి ఈ వార్త నెమ్మది నిచ్చును. మోసగాడైన సాతానుని నాశనము చేయుటకు దేవునికి ఒక ప్రణాళిక వుంది.

రాబోవు కూటములలో ఆ ప్రణాళికలను గూర్చి తెలుసుకుందాము. సాతానుని గూర్చి బైబిలు ఏమి చెప్పచున్నదో తెలుసుకుందాము.



146

ఆశ్రయముగా ఉన్న కెరూబూ నిన్ను నాశనము చేసితిని.



147

గునుక నీలో నుండి నేను అగ్ని పుట్టించెదను.



148

అది నిన్ను కాల్చివేయును. జనులందరు చూచుచుండగా దేశము మీద నిన్ను బూడిదెగా చేసెదను. యెహెజ్కేలు 28 : 18.

పాపము బాధలు శాశ్వతంగా పోయినవి.


149

అవును స్నేహితుడా, యేసు త్వరలో రానైయున్నాడు. అపహసించువాడుగాను, తృణీకరింపబడిన వాడుగాను, ఉమ్మి వేయబడిన వాడుగాను, ఎన్నికలేని గలలీయుడుగా కాకుండా సిలువ మీద వ్రేలాడే వాడుగా కాదు.


150

కాని రాజ్యమేలుటకు అధికారము గలిగిన ప్రభువులకు ప్రభువుగాను, రాజులకు రాజుగాను రానైయున్నాడు. ఆయనను ఎదుర్కొనుటకు మనము సిద్ధముగా వుండాలి. ఆయన రాకడను మనము పోగొట్టుకుంటే అన్నీ పోగొట్టుకున్నట్లే.

# 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?



151

ఈ రోజు యెక్క ముఖ్యాంశ మేమనగా మనమెవరిని నమ్మాలి?

ఎవరిని అనుసరించాలి?


ప్రేమమయుడైన దేవునినా?

లేక పడి ద్రోయబడిన దూతనా?


గీతలు గీయబడును. ఈహ లోకము రెండు భాగాలుగా విభజింపబడును.

నీనమ్మకమెక్కడుంది?

ఎవరి పక్షాన వున్నారు?


152

విరిగి నలిగి మనసులను, కలవరముతో వ్యధ పొందుచు ఒంటరిగా జీవించేవారికి, తిరుగా బాటు చేసిన ఈ భూమి మీద వున్న ప్రతి వారికిని ప్రేమతో కూడిన ఆహ్వానాన్ని యేసు అందిస్తున్నాడు.



153

ప్రయాస పడి భారము మోసి కొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకురండి. నేను

మీకు విశ్రాంతి కలుగ జేతును.

మత్తయి 11 : 28



154

యోహాను 6 : 37

నాయొద్దకు వచ్చు వానిని నేనెంత మాత్రమును త్రోసి వేయను.

ఇది చాలా అద్భుతమైన వార్తయే కదా.

## 6 - ఎందుకింత శ్రమ కలుగుతుంది?


155

జీవితములో ఎదురయ్యే ఆపదలలో, విచారాలలో, నిరుత్సాహాలలో, విషాదాలలో యేసు వున్నాడు.

నీవిప్పుడు అనుభవిస్తున్న బాధను ఆయన అర్థం చేసికొనగలడు.

రోగములతో పీడింపబడుచున్న నీ దేహమును గూర్చి ఆయనకు తెలుసు.

ఆయన గూర్చి ఆయనకు తెలుసు.

ఆయన చేతులలో క్రూరులైన మనుష్యులు కొట్టిన మేకుల వలన కలిగిన బాధ ఆయనకు తెలుసు.

ఒంటరితనమంటే ఏమిటో ఆయనకు తెలుసు.

చీకటిలో సిలువ మీద వ్రేలాడిన అనుభవము ఆయనకున్నది.

పేదరికమంటే ఆయనకు తెలుసు.

ఒంటరిగా తినుటకు ఆహారములేని స్థితిలో దుమ్ముతో నిండిన పాలస్తీనా వీధులలో తిరిగాడు.

ఈ దినమే ఆయన యొద్దకురండి.

ఆయన నూతన నిరీక్షణను, ప్రోత్సాహమును ఇస్తాడు.

అన్నిటికన్నా మంచి వార్త ఒకటుంది.

ఒక దినాన యేసు త్వరలో రానైయున్నాడు.

అప్పుడు జీవితములో ఎదుర్కొనుచున్న శ్రమలను అంతమొందిస్తాడు.

ఒక నూతన ప్రపంచక్రమాన్ని నెలకొల్పుతాడు.

పాపము, పాపులు నాశన మొందుదురు.

చివరికి సాతాను పూర్తిగా ఓడి పోవును.

నూతన పర్చబడిన ఈ భూమి మీద నీకు నిత్య జీవమును అనుగ్రహించుటకు నిన్ను దేవుని కుటుంబములో చేర్చుటకు ఎదురు చూస్తున్నాడు.

అయితే తీర్మానము తీసుకోవలసి యున్నది.



1

ఆయన నీ జీవితమును కూడా మార్చగలడు.


2

అమెరికాలో ఇద్దరు వ్యక్తులు రైలెక్కి వందలాది మైళ్ళ ప్రయాణం చేస్తున్నారు.
ప్రయాణము చాలా దూరం కాబట్టి వారి మనసుకు తోచిన ప్రతి అంశమును గూర్చి చర్చించుకుంటున్నారు.
రాజకీయాలను గూర్చి చర్చించుకున్నారు.
వారి బాల్యదినాల గూర్చి, వివాహాల గూర్చి, కుటుంబాల గూర్చి మాట్లాడుకున్నారు.
చివరిగా వారి సంభాషణ మతముగూర్చి చర్చించుట జరిగింది.
వారిరువురిలో ఒకరు నాస్తికుడు మరొకరు క్రైస్తవుడు, ఒకడు దేవుడున్నాడని నమ్మని వ్యక్తి
మరొకడు దేవుని మీద బలమైన విశ్వాసము గలవాడు.
ఒకరు ఎన్నడూ బైబిలు చదువలేదు
రెండవ వ్యక్తి క్రమముగా చదువువాడు.


3

ఆ వేసవి మధ్యాహ్న సమయమందు యేసు క్రీస్తును గూర్చి తర్కించుకొనుట అంశము, నాస్తికుడు, క్రైస్తవున్ని కొన్ని ముఖ్య ప్రశ్నలడిగాడు. అవేమంటే నీవు క్రైస్తవుడెందుకయ్యావు?
అదేదో ఒక భౌగోళిక ప్రాంతములో జరిగిన ప్రమాద ఫలితమా? నీవు క్రైస్తవ వంశములో జన్మించుట వలననే కదా?
అవునా? గొప్ప మనుష్యులలో యేసు యొక్క ప్రత్యేకత ఏమిటి?
యేసు ఆధ్యాత్మిక తత్త్వవేత్తకన్నా నీతిని బోధించే ఉపాధ్యాయుని కంటె గొప్పవాడా?
యేసు తన్ను గూర్చి చెప్పకున్న ప్రతి విషయము నిజమని ఎట్లు నమ్మగలుగుచున్నావు?
వేసవిలో రైలునందు ప్రయాణిస్తున్న నాస్తికుని ప్రశ్నలన్నియు మంచివే, తన క్రైస్తవ స్నేహితుడు కొన్ని సమాధానాలు ఆయనతో పంచుకున్నాడు. ఆ ప్రశ్నలకు ఏవో బలమైన జవాబులున్నాయనిగానీ, వాటి యొక్క భావములు నిత్య జీవమునకు సంబంధించినవని అనుకోలేదు.



4

లోకంలో ప్రఖ్యాతిగాంచిన మనుష్యులు ఎందరో కలరు.
ఈ ప్రపంచాన్ని మరేక్కువ ప్రయోజనకరమైనదిగా మార్చుటకు వారు చేసిన కృషి గొప్పది.

7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం

# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం


5

రాజులు, అధ్యక్షులు, సైన్యాధికారులు మతనాయకులు, శాస్త్రజ్ఞులు, కళాకారులు
మొదలగు వారెందరో వారి గురుతులను లోకంలో విడిచి వెళ్ళారు.
యావత్ప్రపంచంలో ప్రఖ్యాతి గాంచిన పేర్లు ఎన్నో వున్నాయి.


6

అన్ని నామముల కన్నా గొప్ప నామమొకటి వుంది.
చరిత్ర కూడా ఆయన మరణముకు ముందు వెనుక అని విడిదీయబడ్డది . ఆయన పేరు యేసు.
చరిత్రలోనే యేసు పేరు ప్రఖ్యాతమైనది.
అయితే ఆయనపేరు వినుటవేరు, ఆయనెవరో తెలుసుకొనుట వేరు.


7

చరిత్రలో వున్న యేసు, బైబిలులో వున్న యేసును గూర్చి ఈ రాత్రి ఎక్కువ వివరాలతో పరిచయము చేయాలనుకొనుచున్నను. మన వర్తమానము ఆదినుండి ప్రారంభిద్దాము .

ఈ యేసు ఎవరని నీవు ఆశ్చర్యపడవచ్చు.
ఆయన ఏవిధంగా ప్రత్యేకించబడినవాడు.
ఆయన కేవలము ఒక మంచి వ్యక్తేనా?
లేక నీతిని బోధించే ఉపాధ్యాయుడా? తత్వవేత్తా?
ఈ విషయాన్ని గూర్చి? ఇద్దరు శిష్యులు కూడా ఆశ్చర్యపడ్డారు.


8

ఆయన పునరుత్థానుడైన ఆదివారము ఎమ్మాయి మార్గమున పోవుచుండగా ఇద్దరు శిష్యులు ఆయనను కలిసారు.


9

గతించిన కొన్ని దినములలో నెరవేరిన కొన్ని ప్రవచనాలను వారికి చూపించాడు.



10

అవివేకులారా, ప్రవక్తలు చెప్పిన మాటలన్నిటిని నమ్మని మందమతులారా.

# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం



11

యెషయా సమస్త ప్రవక్తలును మొదలుకొని



12

లేఖనములన్నిటిలో తన్ను గూర్చిన వచనముల భావము వారికి తెలిపెను.


13

యేసు మెస్సయా అను ఆధారంను ఒకసారి చూద్దాము.



14

ఆయన అద్భుతకరమైన జన్మ యేసు మరియకు జన్మించక పూర్వమే యెషయా ప్రవచించెను.



15

కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును.



16

ఆలకించుడి. కన్యక గర్భవతియైన కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును.

యెషయా 7 : 14



17

యేసుకు చాలా పేర్లున్నాయి.

ఇమ్మానుయేలు, యేసు, రక్షకుడు, క్రీస్తు, మెస్సయ్య, యెషయా ప్రవచించిన ప్రకారము కన్యక పుట్టబోవు యేసును గూర్చి ఆయన జన్నించక ముందే 600 సం. క్రితం వ్రాసాడు.

యేసే మెస్సయ్యా అని తెలుసు కొనునట్లు ఒక దూత ఈ ప్రవచనాన్ని గుర్తు చేస్తుంది . కన్యయైన మరియ గర్భమున యేసు జన్మించును.


# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం



18

మత్తయి 1 : 28

యేసు క్రీస్తు జనన విధమెట్లనగా ఆయన తల్లియైన మరియ యోసేపునకు ప్రధానము చేయబడెను.



19

వారేకము కాక మునుపు ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భవతిగా ఉండెను.



20

ఆయన జన్మించిన స్థలము



21

బెత్లెహేమా ఇశ్రాయేలీయులను ఏల బోవువాడు నీలో నుండి వచ్చును. యేసు జన్మించిన పట్టణము బెత్లెహేము అని 700 సం. ముందే ప్రవచించుట చాలా గొప్ప విశేషము.



22

మత్తయి 2 : 1

యూదయ దేశపు బెత్లెహేములో యేసు పుట్టెను.

మీకా ప్రవచనము నెరవేరినట్లు నూతన నిబంధన ధృవీకరించినది.

యేసు ఒక మంచి వ్యక్తి కన్నా, నీతి బోధకుడకన్నా, తత్త్వవేత్త కన్నా గొప్పవాడు.

యెషయా దేవుని యొక్క కుమారుడు.

యెషయా ప్రవక్త ప్రవచించినట్లు ఒక కన్య గర్భమున జన్మించాడు.

మీకా ప్రవచించినట్లుగా ఆయన బెత్లెహేములో జన్మించాడు.

# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం


23

వందలాది సంవత్సరములకు పూర్వమే క్రీస్తు యొక్క జీవిత విశేషాలను గూర్చి బైబిలు ప్రవచించింది. అట్లే అవి నెరవేరినవి.
ఆదామవ్వలు పాపము చేసినపుడు దేవునికి ఒక ప్రణాళిక వున్నది. ఆయన ప్రేమ ఆయన కుమారుడైన యేసును పిలిచెను. యేసు భూమి మీద జన్మించెను. యేసు భూమీ మీద జన్మించి పరిపూర్ణమైన జీవితాన్ని జీవించి, మన పాపముల కొరకు మరణించమని దేవుడు నిర్ణయించాడు.
ఆయన మన రక్షకునుడినీ, మనకు నిత్య జీవము దొరుకునట్లు ఆయన మనస్థానమును తీసుకొనెను. ఇదే రక్షణ ఏర్పాటు.


24

సుమారు 2 వేల సం. పూర్వము జ్ఞానులు లేఖనములు చదివిరి, ఒక గొప్ప రాజు ఉద్భవించబోవు చున్నాడని ఆయన వచ్చే ఆసమయము వచ్చిందని వారు గ్రహించిరి.


25

అదే సమయమని వారికి తెలుసు, నక్షత్రము నూతనముగా జన్మించిన రాజుకు గుర్తైయున్నదని వారికి తెలుసు. వారు బెత్లెహేములో ఆ బాలుని కనుగొని వంగి యేసుని పూజించిరి.



26

లూకా 2 : 7
తన తొలి చూలి కుమారుని కని, పొత్తి గుడ్డలతో చుట్టెను.



27

సత్రములో వారికి స్థలము లేనందున ఆయనను పశువుల తొట్టిలో పరుండ బెట్టెను.
లూకా 2 : 7



28

సత్రములో వారికి స్థలము లేనందున యేసును పశువుల తొట్టిలో పరుండ బెట్టిరి. నిస్సహాయకుడుగా ఆయన జన్మించెను.


29


దేవుని కూమారునికి నీవు జన్మనివ్వబోవు చున్నావని దూత చెప్పేసరికి ఆయన తల్లి దయగలిగిన యవనస్తురాలు.

# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం



30

ఆయన దేవుని కుమారుడైనను తండ్రివలె ఆయన కూడా దేవుడు అపోస్తలుడైన పౌలు చెప్పినదేమనగా ఆయన దేవునితో సమానమైనప్పటికి మనుష్యుల పోలికగా పుట్టి దాసుని రూపము ధరించెను.



31

దేవుని స్వరూపము కలిగిన వాడై యుండి దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు.



32

దాసుని స్వరూపమును ధరించుకొని తన్నుతానే రిక్తునిగా చేసికొనెను.



33

మనుష్యుల పోలికగా పుట్టెను.

ఫిలిప్పీయులకు 2 : 6, 7


34

ఈ భూమిపై జీవించుటకు యేసు మానవ రూపమును ధరించాడు.

అయితే ఆయన పరిశుద్ధుడు, మచ్చలేని వాడు.


మనకు నిత్య జీవము కల్గునట్లు ఆయన ప్రాణత్యాగము చేసెను.

ఆయన జీవితం ఆఖరి దినమందు 24 గంటల సమయంలో చాలా కాలం క్రింద చెప్పబడిన ప్రవచనాలు ఎన్నో నెరవేరాయి.



35

యూదా వల్ల ఆయనకు జరిగిన ద్రోహము ఒక ఉదాహరణ.



36

నేను నమ్ముకొనిన నా స్నేహితుడు నా యింట భోజనం చేసిన వాడు నన్ను తన్నుటకై మడిమనెత్తెను. పేతరు ఎవరు నిన్ను అప్పగింతురు అని యేసుని అడుగగా యేసు ఈ విధముగా జవాబిచ్చెను.

# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం



37

నేనొక ముక్క ముంచి ఎవని కిచ్చెదనో వాడే అని చెప్పి

యోహాను 13 : 26



38

మోసగానికి చెల్లించిన క్రయధనము



39


వారు నాకు ముప్పది తులముల వెండి చెల్లించిరి.



40

మత్తయి 26 : 14,15

అప్పుడు పండ్రెండు మందిలో నొకడగు ఇస్కరియోతు యుదా ప్రధాన యాజకుల యొద్దకు వెళ్లెను.



41


నేనాయనను మీకప్పగించిన యెడల నాకేమి ఇత్తురని వారిని అడిగెను.

అందుకు వారు ముప్పది వెండి నాణెములు తూచి వానికి ఇచ్చిరి.



42


ఆయన కొట్టుట మరియు అపహసించుట



43

యెషయా 50:6

కొట్టువారికి నా వీపును అప్పగించితిని వెంట్రుకలు పెరికి వేయువారికి నా చెంపలను అప్పగించితిని.



44

ఉమ్మివేయు వారికిని, అవమాన పరుచు వారికిని, నా ముఖము దాచుకొనలేదు.

యెషయా 50:6

7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం

# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం



45


అప్పుడు వారు ఆయన ముఖము మీద ఉమ్మివేసి ఆయనను గుద్దిరి, కొందరు ఆయనను అరచేతులతో కొట్టిరి.

మత్తయి 26 : 67



46


వారు ఆయన చేతులను పాదములను పొడిచిరి.



47

వారు నా చేతులను పాదములను పొడిచియున్నారు.

క్రీస్తు పునరుత్థానుడైన  తరువాత పంద్రెండు మందిలో ఒకడైన తోమా అనుమానించి ఆయన చేతులలో పాదములలో మేకుల గురుతులు కలవని చెప్పి.



48

నేనాయన చేతులలో మేకుల గురుతును చూచి నా వ్రేలు ఆ మేకుల గురుతులో పెట్టితే గాని.



49

నేను నమ్మనే నమ్మను.


యోహాను  20 : 25



50

అతిక్రమము చేయువారితో లెక్కింపబడెను.

ఈ ప్రవచనము ఏ విధముగా నెరవేరినదో గమనించండి.



51

అతిక్రమము చేయువారిలో ఎంచబడినవాడాయెను.


యెషయా  53:12



52

మరియు కుడి వైపున ఒకరిని ఎడమవైపున ఒకనిని ఇద్దరు బందిపోటు దొంగలను ఆయనతో కూడ సిలువవేసిరి.

# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం




53

కాబట్టి లేఖనములు నెరవేరి చెప్పనదేమనగా ఆయన అతిక్రమము చేయువారితో లెక్కింపబడెను.

మార్కు 15 :27,28




54

ఆయన వస్త్రముల కొరకు చీట్లు వేసిరి.

రాజైన దావీదు, యేసు మరణమునకు వెయ్యిసంవత్సరముల పూర్వమే యేసు వస్త్రముల గూర్చి చెప్పియున్నాడు.




55

కీర్తనలు 22 : 18

నా వస్త్రములు వారు పంచుకొనుచున్నారు.

నా అంగీ కొరకు చీట్లు వేయుచున్నారు.




56

యోహాను 19 : 23, 24


తరువాత ఆయన వస్త్రములు

సైనికులు తీసికొని వాటిని నాలుగు భాగములుగ చేసిరి.




57

ఆయన అంగీ కుట్టు లేకుండ పై నుండి క్రింద వరకు నేయబడెను.




58

వారు - దానిని చింపక అది ఎవనికి వచ్చునో అని దాని కోసము చీట్లు వేయుదమని చేప్పుకొనిరి.


యోహాను 19 : 23, 24




59

సిలువ మీద ఆయన మాటలు

# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం




60

కీర్తనలు 22 : 1

నాదేవా నాదేవా నీవు నన్నేల విడనాడితివి ?

నాదేవా నాదేవా నన్నెందుకు చెయ్యి విడిచేతివి?

మత్తయి 27:46



61

నాదేవా నాదేవా నన్నెందుకు చెయ్యి విడిచేతివి?

యేసు చనిపోయే ముందు పలికిన ఆఖరి మాటలు




62

అనేక లేఖనముల పూర్తిగా మానవుని స్వాధీనమునకు మించిపోయినవి.




63

జన్మించిన స్థలము  కూడా ఆయన ఏర్పాటు చేసుకోలేకపోయాడు.



64

ఆయన పుట్టిన తీరు



65

ఆయనకు ద్రోహము చేయుట



66

ఆయన మరణముతో చుట్టుకోబడ్డ సంఘటనలు

# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం


67

యేసు ప్రకటించుకున్నట్లుగానే ఆయన నిజమైన రక్షకుడు, (మెస్సయ్య) దెబ్బలచేత నలుగ గొట్టబడి, కాళ్లకు మేకులు, చేతులకు మేకులు గ్రుచ్చబడి ముళ్ల కిరీటముతో అటు ఇటూ నెట్టబడి, అపహసింపబడి ఆ క్రూరమైన సిలువపై వ్రేలాడుచుండగా.


68

10 వేల దూతలను పిలిచి ఈలోకమును నాశనము చేసియుంటే ఆయన తన్నుతాను రక్షించుకోలేక పోయేవాడు.

మనలను కూడా రక్షించలేక పోయేవాడు.


69

నిన్ను గూర్చి జాగ్రత్త తీసుకొనువారున్నారని నీవు ఆశ్చర్యపడుతున్నావా?

యేసు జాగ్రత్త తీసుకుంటాడు.

ఎంతోకాలం క్రితం యొరూషలేము పట్టణానికి వెలుపల ఆయ దానిని నిరూపించాడు, ఎట్టి ప్రేమ.


అది మన గర్వ హృదయాలను పగులగొట్టును, ఆయన 10 వేల దూతలను పిలువ సమర్థుడే, కాని దేవునికి వందనాలు.

ఆయన అట్లా పిలువలేదు దానికి బదులుగా ఆయన నీ కొరకు నా కొరకు మరణించెను.



70

చాలా ముఖ్యమైన ప్రశ్న ఏమంటే యేసు నీకు ఎవరు?


71

మన పాప జీవితముల స్థానములో ఆయన పరిశుద్ధ జీవితము జీవించుటకు ఈ భూమికి వచ్చెను.

మనము పొందవలసిన మరణము ఆయన పొంది మనకు నిత్య జీవము అనుగ్రహించెను.


బైబిల్ ఆయన చేసిన త్యాగమును వివరిస్తుంది.



72

అతను తృణీకరింపబడినవాడును, మనుష్యులవల్ల విసర్జింపబడిన వాడును వ్యసనాక్రాంతుడుగాను.

# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం



73

మన అతిక్రమములను బట్టి  అతడు గాయపరచబడెను. మన దోషములను బట్టి నలుగగొట్టబడెను.  అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది.



74

మన మందరము గొఱ్ఱెల వలె త్రోవతప్పిపోతిమి.



75


బాధింపబడినను అతడు నోరు తెరువలేదు. వధకు తేబడు గొఱ్ఱె పిల్లవలె నుండెను.

యెషయా 53 : 3 - 7


76

ఇచట యేసు గొఱ్ఱెపిల్లకు దృష్టాంతముగా వున్నాడు.

ఆయన గొఱ్ఱెపిల్లగా బైబిలుతో చాలాసార్లు పిలువబడెను.



77

ప్రకటన 13 : 8 లో చెప్పినదేమనగా జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న గొఱ్ఱెపిల్ల యొక్క జీవగ్రంథము.



78

ఆ ఇరువది నలుగురు పెద్దలును గొఱ్ఱెపిల్ల యెదుట సాగిలపడిరి.



79

వధింపబడిన గొఱ్ఱెపిల్ల విలువ

ప్రకటన 5 : 8,12

యేసు అను గొఱ్ఱెపిల్ల మనలను నిత్య మరణము నుండి రక్షించి నిత్యజీవమునకు నడిపించెను.

# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం




80


పాపము వలన వచ్చు జీతము మరణము




81

అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము.

రోమా 6 : 23



82

ఆదామవ్వలు పాపముచేసి దేవుని నుండి వేరుపడిరి.

దేవుడు వారిని ఏదెను తోటలో నుండి తోలివేయగా జీవవృక్ష ఫలము భుజించలేకపోయిరి.

క్రమముగా శరీరము క్షీణించి మరణించిరి.




83


దేవుడు ఆదామును వెళ్లగొట్టి ఏదెను తోటకు తూర్పు దిక్కున కెరూబులనుంచెను.




84


మరియు జీవవృక్షమునకు పోవు మార్గమును కాచుటకు ఇటు అటు తిరుగుచున్న ఖడ్గ జ్వాలను నిలువబెట్టెను.

ఆదికాండము 3 : 24



85

ఆయన వారిని రక్షించు ప్రణాళికను వారితో చెప్పెను.





86

ఆదికాండము 3 : 15

మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను.

# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం





87

మరియు ఆయన (యేసు) నిన్ను (సాతాను యొక్క) తలమీద కొట్టును మరియు నీవు (సాతాను) అతని (యేసు) మడిమె మీద కొట్టుదువు.




88

నలుగగొట్టు - అను మాటకు అర్థమేమి ?




89

హెబ్రీ మాటలో నున్న నలుగ గొట్టు అనుమాటకు చితకకొట్టు అని అర్థము మడమ చితక గొట్టుట కన్నా ఒకని తల నలుగ గొట్టుట ఎక్కువ నేరము.
క్రీస్తు సాతానుపై విజయము సాధిస్తాడు
మానవునికి తన రక్షణ ఏర్పాటును గూర్చి వివరించుటకు దేవుడు వేరొకటి చేసియన్నాడు.



90

దహన బలులను అర్పించుటకు
ఆయన నియమించి యన్నాడు, దేవుని యొక్క గొఱ్ఱె పిల్ల అయిన యేసు మనకు నిత్యజీనము అనుగ్రహించుటకు ఒకదినమున యేసు మరణించవలసి యున్నది.



91

అర్పణలర్పించే పద్ధతి ఎప్పుడు ప్రారంభమైనదో బైబిలు ఖచ్చితముగా చెప్పట లేదు.
ఆదామవ్వలు దిగంబరులుగా వున్నపుడు దేవుడు వారికి చర్మపు దుస్తులను తయారుచేసి ఇచ్చాడు.
తరువాత అధ్యాయంలో కయీను హేబెలు అర్పణలు తెచ్చినట్లు వున్నది.




92

హేబెలు కూడ తన మందలో తొలి చూలున పుట్టిన వాటిలో క్రొవ్వినవాటిని కొన్నిటిని తెచ్చెను.




93

యెహోవా హేబెలును అతని యర్పణను లక్ష్యపెట్టెను.

# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం



94

దేవుడు కయీనును అతని యర్పణను లక్ష్యపెట్టలేదు కాబట్టి కయీను మిక్కిలి కోపము వచ్చెను.

ఆదికాండము 4:5

దేవుని గొఱ్ఱెపిల్లను సూచించే గొఱ్ఱెపిల్లను హేబేలు తెచ్చాడు.


కాని కయీను నేలనుండి ఉత్పత్తి చేసిన ఫలములు తెచ్చాడు.

కయీను అర్పణ వధించబడిన దేవుని గొఱ్ఱెపిల్లపై విశ్వాసమున్నట్లు చూపబడలేదు.



95


రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదు.


96

మోషే నిర్మించిన గుడారములో జరుగు అనుదిన అర్పణల ద్వారా నేర్చుకోవలసిన అనేక పాఠాలను ఇశ్రాయేలీయులను ఐగుప్తునుండి తీసుకువచ్చినపుడు దేవుడు వారికి నేర్పాడు. పరలోకములోవున్న నిజమైన గుడారమునకు ప్రతిరూపమే ఆ గుడారము.


97

ఆ పండుగలలో పస్కా ఒకటి.


98

మొదటినెల 14వ దినమున ఒక గొఱ్ఱెపిల్లను వధించి దాని రక్తమును ద్వారబంధములకు పూయవలెనని ప్రజలకు బోధించెను.

వారు క్రీస్తు యొక్క రక్తముతో కప్పబడియున్నారనుటకు అది ఒక గురుతు.


99

ఏయే గృహములపై రక్తము ప్రోక్షించబడెనో ఆ రాత్రి నాశనము చేయు దూత ఆ గృహాల్లోవున్న వారికి ఎట్టి నష్టము చేయకుండా దాటి పోయింది.


100

గొఱ్ఱె పిల్లయొక్క రక్తమే మనలను కాపాడునని పస్కా గుర్తు చేస్తుంది.

అర్పింపబడిన జంతువులు పాపము నుండి రక్షింపవు.

కాని దేవుడు చేసిన బలియాగముపై మనుష్యులకున్న విశ్వాసమే పాపమునుండి వారిని రక్షించును.

# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం



101

పాప నివారణ చేయుటకై యొక్కసారే ప్రత్యక్ష పర్చబడెను.


హెబ్రీయులు 9:26




102

ఏలయనగా ఎడ్ల యొక్కయు మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము.

హెబ్రీయులు 10 : 4


103

బాప్తిస్మమిచ్చు యోహాను మెస్సయా అని యేసును చూపిస్తూ ప్రకటించినదేమనగా



104

ఇదిగో లోక పాపమును మోసుకొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల

యోహాను 1:29


105

దహనబలులర్పించే ఆచారము గొఱ్ఱెపిల్లయైన మెస్సయ్యాను సూచించుచున్నది. పాత నిబంధన కాలములో అనేక శతాబ్దములకు పూర్వము వధింపబడిన గొఱ్ఱెపిల్లల రక్తము మన కొరకు క్రీస్తు చిందించిన రక్తమునకు సూచనగా వున్నది.


106

యేసు లోకమునకు రక్షకుడు

యేసు మన్నించును

యేసు క్షమించును

యేసు మన తప్పిదములనుండి విడిపించును

యేసు జీవించుట ఎట్లో నేర్పించును

యేసు జీవితము మనకు మాదిరి

యేసు మన జీవితములపై అధికారి

యేసు మనలను మార్చును

యేసు నూతన జీవితమునిచ్చును

# 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం


107

1914 సం. లో అంటార్కిటిక్ సముద్రం దాటాలనే ప్రయత్నంలో ఎర్నస్ట్ షేక్లిటన్ తాను ప్రయాణము చేయుచున్న ఎండ్యూరెన్స్ అనే ఓడ మంచు శిలల మధ్య నలిగిపోయింది .

అందులోవున్న నావికులు దినముల తరబడి కొట్టుకుపోయి ఎలిఫెంటా దీవిని చేరారు.
షేక్లిటన్ తనతోవున్న నౌకా దళాన్ని ఒకచోట చేర్చి రాబోవు శీతాకాలములో
బ్రతుకుటకు వారివద్దనున్న ఆహార పదార్ధములను జాగ్రత్తపరిచాడు.
కానివారిని రక్షించుటకు ఎవరూ రారని త్వరలో తెలుసుకున్నాడు.
వీరందరు ఎక్కడ చిక్కుబడిపోయారో ఎవరికి తెలియదు.
గడ్డగట్టే మంచు తుఫాను వాతావరణములో వారి బాహ్యప్రపంచంతో సంబంధాలు కోల్పోయారు.
వారిని రక్షించుటకు ఒక మార్గమున్నది.
ఎవరైన అలజడిగా వున్న ఆ సముద్రాన్ని దాటివచ్చి వారికి సాయపడాలి.
తిమింగలములు వేటాడే 20 అడుగులు పొడవున్న ఒక పడవను తీసుకున్నాడు.
తనతో వెళ్ళుటకు 6గురు సహాయకులను ఎన్నుకున్నాడు.
మంచుతో కప్పబడిన దక్షిణ జార్జియా ద్వీపముకు చేరుటకు అలజడిగా వున్న సముద్రములో 800 మైళ్ళు ప్రయాణించి తిమింగలాలను వేటాడే నావ వారి కేంద్రానికి బయలుదేరారు.


108

తుఫానులు ఎక్కువగా వచ్చే సంవత్సరములో గూడులేని పడవలో ప్రయాణము అసాధ్యమనిపించింది. కాని షేక్లిటన్ తన పరివారముతో ముందుకు సాగాడు. కేన్వాసే బట్టతో తయారు చేసిన తాత్కాలికమైన తెర చాపను ఎత్తి ప్రంచండమైన గాలులను అలలను చీల్చు కుంటూ వారి పడవకేమీ ప్రమాదము కలగదని ప్రార్ధించుకుంటు వెళ్లాడు ఎముకలు కొరికే చలిని, ఆకలిని, దాహమును, మంచుతో గడ్డకట్టిన నిద్రసంచులు వీటన్నిటిని సహించుకొని ప్రయాణిస్తున్నారు. 14 దినముల సముద్ర యాత్రలో మరణకరమైన పరిస్థితుల్లో పశ్చిమ జార్జియాలో వున్న నల్లని కొండ శిఖరాలు కనిపించాయి. షేక్లిటన్ చివరికి సాధించాడు. త్వరలో ఒక ఓడ వచ్చి మిగిలిన వారిని రక్షించనైయున్నది. అవధులులేని పాపమనే సముద్రములో మనము కొట్టుకొనిపోయి ఒంటరిగా ఏదో ఒక ద్వీపంలో చిక్కుకొని యుండుట పైనున్న దేవుడు చూచినపుడు ఆయనే స్వయంగా భయంకర స్థితిలోనికి దూకియున్నాడు.

## 7 - ప్ర పంచాన్ని మార్చిన ఒక జీవితం



109

మానవ రూపములో వున్న మంచువంటి హత్యపాపము
 ఆయనపై వేసుకున్నాడు. యేసువంటి వారు ఈ విశ్వములో మరొకరు లేరు. ఆయన ఒక్కడు మాత్రమే మనలను రక్షించగలడు. మనలోవున్న దోషమును తీసివేసి మన జీవితాలను మార్పుచేయగల వాడాయనొక్కడే మనకు నిత్యజీవము అనుగ్రహించ గలవాడొక్కడే. నీవే నా ప్రభువు నా రక్షకుడవని అంగీకరించుచున్నావని ఈ రాత్రి నీ చేయి ఎత్తి చూపించగలవా?
అవును ప్రభువా నీవు నాకొరకు మరణించావు.
నా జీవితాన్ని సమర్పించుకుంటను, నేను మీ కొరకు ప్రార్థించుచుండగా చేతులుపైకెత్తుడి.

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట



1

నిత్య జీవిత రహస్యము



2

భూమి కంపించింది. బలమైన కంపనాలు నగరమంతటిని కుదిపివేశాయి. ఆఫీసు భవనాలు పడిపోయాయి. ఇండ్లు కూలి పోయాయి. ఆస్పత్రులు పానశాలలు మరియు పాఠశాలలు అన్నీ నాశనమయ్యాయి. 2001 ఫిబ్రవరిలో ఎల్‌శాల్వడార్‌లో జరిగిన భూకంపంలో దాదాపు 3,000 జనులు వెంటనే చనిపొయారు. వేలమంది నిర్వాసితులయ్యారు. తక్షణ చికిత్స నందించే పనివారు అలసట లేకుండ రాత్రీ పగలు గాయపడిన వారిని వెదికారు. వారు కొద్ది మందిని మాత్రమే జీవముతో కునుగొన్నారు. వరుసగా నాలుగు రోజులు త్రవ్వీన తర్వాత శిథిలాలలో మధ్య సగం కూరుకు పోయిన చేయి కన్పించింది. రక్షించే పని వారు త్వరగా త్రవ్వారు. ఒక మధ్య వయస్సు వ్యక్తిని శిథిలాల క్రింద నుండి పైకి తేవడానికి వారికి దాదాపు 4 గంటల సమయం పట్టింది. అతను జీవించే వున్నాడు. ఆహారం, నీరు లేకుండ నాలుగు రోజులు జీవించాడు, అనంతరం ఆస్పత్రిలో అటువంటి పరిస్థితులలో బ్రతికి వుండుట ఎలా సాధ్యమైనదని ప్రశ్నించగా, నేను బ్రతకాలని కోరుకున్నాను. గాలి కొరకు ఆరాట పడ్డాను. నేను చావాలనుకోలేదు సహాయము వస్తుందని ఆశించాను అని సమాధానమిచ్చాడు.


3

మనము బ్రతకాలన్నా కోరికతో జన్మించాము. మనమీ లోకములోనికి వచ్చినపుడు, మీకు నాకు ఆ కోరిక వుంది. జీవించిన ప్రతి ఒక్కరూ యిది కలిగి వున్నారు. బహుశా మనకున్న బలమైన కోరికలో మానవులమైన మనము ఒకరి కోకరు సంబంధము కలిగి యున్నాము.


4

మానవ జీవితానికి ప్రమాద మేర్పడినపుడు, కాపాడడానికి ప్రజలెంతటి సాహసానికైన పూనుకుంటారు. అది బావిలో పడిన బిడ్డ కావచ్చు, లేక సముద్రంలో శిథిలమైన ఓడలోని ప్రయాణికులు కావచ్చు.


5

లేక ప్రమాద కరమైన పర్వతము అంచున వున్న పర్వతారోహకుడు కావచ్చు, లేక శిథిలాల మధ్య చిక్కుకున్న భూకంప బాధితులు కావచ్చు. కాని ఎవరి జీవితమైన ప్రమాదంలో ఉన్నపుడు, ప్రజలు వారిని కాపాడటానికి పరిగెడతారు.

8 - శాశ్వత జీవితముకై పుట్టుట

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట


6

మనలో ఎవ్వరము ఆలోచించడానికి యిష్టపడని సత్యం ఏమిటంటే మనలో ప్రతి ఒక్కరి జీవితాలు ప్రమాదంలో ఉన్నాయి.
అది ప్రమాదము మాత్రమే కాదు. మనలో ప్రతి ఒక్కరము మరణానికి పాత్రులమై ఉన్నాము.



7

(రోమీయులు 6 : 23)
ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము.
రోమా 6 : 23


8

పాపము విషపూరతమైనది. అది మరణ ప్రాయమైనది. ఎందుకని?
ఎందుకంటే జీవానికి మూలము, మనల్ని సృష్టించిన దేవుని నుండి అది మనల్ని వేరు చేస్తుంది. మనలో ప్రతి ఒక్కరము పాపం చేశాము.



9

(రోమా 3 : 23)
అందరును పాపము చేసి, దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు.
రోమా 3 : 23



10

(రోమా 3 : 10-12)
--- నీతిమంతుడులేడు, ఒక్కడునులేడు.



11

గ్రహించు వాడెవడును లేడు. దేవుని వెదకు వాడెవడును లేడు.




12

అందరును త్రోవ తప్పిరి. మేలు చేయువాడు లేడు, ఒక్కడైనను లేడు
రోమా 3 : 10 - 12


13


సమస్త మానవ జాతికి కారకులు, మన ప్రాచీన తల్లిదండ్రులైన ఆదాము అవ్వలు, అవిధేయతతో దేవుని నుండి విడిపోయి, తమ కిష్టమైన దారిలో తాము వెళ్ళడానికి నిశ్చయించుకున్నారు.



14

(రోమా 5 : 12)

ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో,



15


ఆలాగుననే, మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను.


16

పాపానికి సహజమైన ఫలితము మరణము. పాపము ద్వారా సంభవించు మరణాలు నూరు శాతం. పాపము వలన ఆదాము మరణించును. అదేవిధముగా అతని నుండి వచ్చిన మనలో ప్రతి ఒక్కరము మరణించాలి.


17

అందు వలన మన మందరము ఒక గోతిలో పడి పోయి నిస్సహాయులమై ఉన్నాము ఎవరైన రక్షించనట్లయితే మరణిస్తాము చెడ్డవార్త ఏమిటంటే ఎవరో ఒకరు రక్షించనిదే మనము మరణిస్తాము. రక్షించే వారెవరో ఉన్నారనేది శుభవార్త.



18

(ఎఫెసీ 2 : 8, 9)

మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడి యున్నారు.

ఇది మీ వలన కలిగినది కాదు. దేవుని వరమే.



19

అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు.

ఎఫెసీ 2 : 8, 9

అవును మన మందరము పాపము చేశాము దానిలో సందేహము లేదు. ప్రతి స్వార్థపూరితమైన పని, మాట లేక ఆలోచనలో కూడ మనం పాపం చేస్తాము.

8 - శాశ్వత జీవితముకై పుట్టుట

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట



20

ప్రతి రోజు లెక్కించలేని సార్లు మనం చేసిన పాపాలను ఊహించుకోండి మనం చేసిన పాపాలొక్కటే మన సమస్య కాదు. మనం పాపాత్ముల మనేది మన సమస్య.


21

ప్రాణంతకమైన జబ్బుతో బాధ పడుతున్న వ్యక్తి తన సమస్యను గుర్తించక పోయినా లేక వైద్య చికిత్స పొందక పోయినా చని పోతాడు.
తమ ఆధ్యాత్మిక స్థితిని గుర్తించక సహాయము పొందని పాపాత్ముల పరిస్థితి కూడ అదే.



22

(యెషయా 59 : 2)
మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగు పరచెను.
యెషయా సమస్త జీవానికి ఆదాము పాపము చేసినప్పుడు అతడు మరణించుట మొదలయ్యెను. మన మందరము మరలా శాసనము నొంది యున్నాము కాని ప్రేమ గల దేవుడు మోక్షమనే నిరీక్షణను మనకు యివ్వకుండ పాప ఫలితాన్ని చెప్పలేదు.




23

(రోమా 6 : 23)
పాపము వలన వచ్చు జీవితము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్య జీవము
రోమా 6 : 23



24

మోక్షము ఒక వరము. మనము దానికి పాత్రులము కాము.
మన మంచి పనులచే దాన్ని సంపాదించలేము. వెలపెట్టి దాన్ని కొనలేము.


25

మరెక్కువ మంచి పనులు చేయుట ద్వారా పాప క్షమాపణను, నిత్యజీవనమును పొందవచ్చునని చాలా మంది నమ్ముతారు.
తమ శరీరాలను చిత్రహింసలు పెట్టుట ద్వారా దేవుని ఆదరణ పొందవచ్చునన్న నమ్మకముతో ప్రజలు ముళ్ళపడకలపై కూర్చుంటారు.


26

కొందరు కొరడాలతో, ఇనుప గొలుసులతో తమ శరీరాలను కొట్టుకుని గాయపర్చుకుంటారు. ఇంకొందరు వాడియైన సూదులతో గుచ్చుకుంటారు.

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట


27

దైవ ఆదరణ పొందుటకై కొందరు వేడి నిప్పుల మీద నడుచుట వంటి అసాధారణమైన పనులచే శరీరాన్ని శ్రమపెడతారు.


28

ఆలయాలను కట్టించుట ద్వారా పరిశుద్ధులకు ఆహారమునిచ్చుట ద్వారా రానైయున్న జీవితానికి యోగ్యత పొందవచ్చునని కొందరు నమ్ముతారు.


29

మరికొందరికి మక్కాయాత్రకు వెళ్ళుట కంటె లేక ఇస్లామును సమర్ధించుటలో మరణించుట కంటె గొప్ప ఆనందము లేక దైవానుగ్రహము పొందే మార్గము మరొకటి లేదు.


30

చాలా మంది క్రైస్తవులు అప్రయత్నంగా ఇదే చేస్తారు. బైబిలునందలి బంగారు సూత్రాన్ని అనుసరించి, ఆలయానికి వెళ్ళి, కానుకలు సమర్పించుట ద్వార దేవుని అనుగ్రహము పొందవచ్చునని, నిత్యజీవము పొందుటకు పాత్రులని అనుకుంటారు. కాని అది సాధ్యమా?


31

మానవుడు క్షమాపణను, నిత్యజీవమును పొందుటకు శారీరక శ్రమ, మానసిక యాతన లేక జాలితో చేసిన పనులను దేవునికి లంచముగ యివ్వగలడా?


32

ఆటలలో ట్రోఫీని లేక బంగారు పతకమును పొందినట్లుగ మనము మోక్షమును సంపాదించుకోగలమా? లేక సాధించగలమా?



33

(ఎఫెసీ 2 : 8, 9)

మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు, ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే

## 8 - శాశ్వత జీవితముకై పుట్టుట



34

క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు.

ఎఫెసీ 2 : 8, 9


35

మన స్వకార్యములచే మనల్ని మనము రక్షించుకొనలేము.

దేవుడు ఉచితముగ యిచ్చు కృప, ప్రేమ అనుగ్రహముపై మనము ఆధారపడాలి,


మనము రక్షణను సంపాదించుకోగలిగితే, అది వరము కాదు.


36

మీ యజమాని మీకు ఒక కవరు నిచ్చి దానిలో మీకు బహుమానముందని చెప్పాడనుకుందాం.


37

గత రెండు వారాలుగా మీకు రావల్సిన జీతము అందులో ఉన్నట్లైతే, అది మీకు బహుమానమా? కాదు. అది మీ జీతము.


38

కాని విశ్వాన్ని యేలే బలవంతుడైన దేవుడు.



39

అంతరిక్షపు అంచున వున్న గ్రహములోని ప్రజలను గురించి యెందుకు శ్రద్ధ వహించాలి?

స్వార్థము, తిరుగుబాటు గుణము గల మానవుని శ్రమనొందడానికి, తన పాప ఫలితము అనుభవించడానికి ఎందుకు వదిలి వేయలేదు.



40

(1 యోహాను 4 : 8)

దీనికి సమాధానము యోహాను మొదటి పత్రికలో గలదు.

దేవుడు ప్రేమ స్వరూపి

1 యోహాను 4 : 8


# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట


41

మీలో కొందరు తల్లిదండ్రులు



42

జబ్బు చేసిన చంటిబిడ్డ రాత్రి పగలు ఏడుస్తుంటే, ఎలా వుంటుందో మీకు తెలుసు. మీరు పరిస్థితి మెరుగుపర్చడానికి అన్నివిధాలా ప్రయత్నిస్తారు, కాని ఏదీ సాయపడదు . మీరు బిడ్డ నెత్తుకొని త్రిప్పుతారు, పాడతారు, స్నేహితులిచ్చిన సలహా ప్రకారం అన్ని విధాల ప్రయత్నిస్తారు. కాని ఏది పని చేయదు. కాని మిమ్మల్ని ఒకటి అడుగుతాను. మీరెంత అలసి ఉన్నప్పటికిని, బిడ్డ ఎంత కాలం జబ్బు పడనప్పటికిని, బిడ్డను వేరొకరికి యిచ్చి వేయాలని కాని ఒంటరిగా బాధపడేటట్లు వదిలివేయాలని కాని మీరెప్పుడైనా అనుకుంటారా?



43

ఇవ్వరు ఎందుకని?
నిస్సహాయమైన ఆ చిన్నబిడ్డ భరిస్తున్న బాధను నొప్పిని చూసి మరెక్కువగా ప్రేమిస్తారు, దేవుడు కూడా అదే విధముగా ఉన్నాడు.


44

భూగ్రహము పైనున్న ఆయన బిడ్డలు పాపమనే రోగముతో జబ్బుపడియున్నారు.


45

మరియు దాని వలన వారు భరించు నొప్పి, కష్టాలను బట్టి దేవుడు వారిని మరెక్కువగ ప్రేమిస్తున్నాడు.


46

మనల్ని విడిచి వెళ్ళాలని దేవుడెప్పుడూ అనుకోలేదు. తిరుగుబాటు ఫలితంగా కష్టపడి చనిపోవునట్లు మనల్ని విడిచి పెట్టాలని దేవుడెప్పుడూ అనుకోలేదు.

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట



47

**2 పేతురు 3 : 9**

యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారు మనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము గలవాడైయున్నాడు అని బైబిలు చెప్పుచున్నది.

**2 పేతురు 3 : 9**

---


48

మీ మంచి చెడులతో నిమిత్తము లేకుండ, దేవుడు మిమ్మల్ని ప్రేమిస్తున్నాడు. మీరు రక్షించబడాలని కోరుకుంటున్నాడు , మీరు మరణించాలని ఆయన కోరుకొనుటలేదు.

---


49

ఏమయినప్పటికీ, మనమందరము పాపము చేశాము.

మనమందరము దేవునికి వ్యతిరేకముగ తిరుగుబాటు చేసి, ఆయన ఆజ్ఞను అతిక్రమించాము.

---


50


భూలోక ప్రభుత్వాలు చట్టరహిత్యాన్ని సహించి ఎక్కువ కాలం నిలువలేవు.

---


51

చట్టాన్ని ఉల్లంఘించేవారు శిక్షించబడుదురు. కాని దేవుని ఆజ్ఞను ఉల్లంఘించుట మరింత తీవ్రమైనది, ఎందుకంటే మనకు సహాయము చేసే రక్షించగల ఒకే ఒక దేవుని నుండి పాపము మనల్ని వేరు చేస్తుంది.


---


52

దేవుడు ఎడతెగని ప్రేమ గల దేవుడైనప్పటికీ, ఆయన న్యాయము గల దేవుడు కూడా.

సీనాయి పర్వతము మీద ఆయన తనను గురించి ఇలా వివరించాడు.

---



53

**నిర్గమ కాండము 34 : 7**

యెహోవా కనికరము, దయ దీర్ఘశాంతము, విస్తారమైన కృపా సత్యములు గల దేవుడైన యెహోవా

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట



54

ఆయన వేయి వేలమందికి కృపను చూపుచు దోషమును, అపరాధమును క్షమించును గాని ఆయన ఏ మాత్రమును దోషులను నిర్దోషులుగా ఎంచడు

నిర్గమ కాండము 34 : 7


55

దీనికి పరిష్కారము లేదా?

బయటపడే మార్గం లేదా?

అవును, దీనిలో నుండి బయటపడే మార్గముంది.

ప్రేమించే దేవుడు మనల్ని రక్షించడానికి మరియు న్యాయము గల వాడై వుండుటకు మార్గం కనుగొన్నాడు.


56

మనము జీవించు లాగున, మన పాపాలకు పరిహారము చెల్లించి, మన స్థానములో మనకు బదులుగా మరణించుటకు పరిపూర్ణమైన ప్రతినిధిని కనుగొన్నాడు. ప్రియ శిష్యుడైన యోహాను ఈలాగు వర్ణిస్తున్నాడు.



57

(యోహాను 3 : 16)

దేవుడు లోకమునెంతో

ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసము.



58

ఆయన యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను


యోహాను 3 : 16


59

యేసు ప్రభువు ఈ లోకములో మానవునిగ జీవించడానికి వచ్చాడు.

ప్రతి వ్యక్తి ఎదుర్కొనే సమస్యల్ని, శోధనల్ని ఆయన ఎదుర్కొన్నాడు.

ఆయన పరిపూర్ణ విధేయతతో కూడిన జీవితాన్ని జీవించాడు, మానవజాతికి పాపరహితుడైన ప్రతినిధిగా క్రీస్తు ప్రతి వ్యక్తి పాపాన్ని తనపై వేసుకుని వారు నిత్యము జీవించునట్లుగ, వారికి బదులుగా మరణించెను.




60

(రోమా 5 : 19)

ఎలయనగా ఒక మనుష్యుని అవిధేయత వలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట



61

అలాగే ఒకని విధేయత వలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు.


62

యేసు మరణము కోపము గల దేవుని సంతృప్తి పరచడానికి ఉద్దేశించినది కాదు. యేసు తన మరణము ద్వారా పాపమునుండి మనలను రక్షించుటకు తన్ను తాను అర్పించు కొనెను. దేవుడు మనలనెంతగానో ప్రేమించెను. కాగా తన ఏకైక కుమారుని మన కొరకు అర్పించుటకు సమ్మతించెను. యేసు దేవుని గొఱ్ఱెపిల్ల బలికై తేబడిన గొఱ్ఱెపిల్ల.




63

దేవునిచే ఏర్పరచ బడిన జనాంగమైన ఇశ్రాయేలీయులు,
ఐగుప్తినుండి మోషేద్వారా విడిపించబడిన తర్వాత అరణ్యములో సీనాయి పర్వము వద్ద తిరుగునపుడు, అనుదినము వారు ఆచరించే ధర్మశాస్త్ర విధుల ద్వారా, పడిపోయిన మానవుని రక్షించుటకై దేవుడు ఏర్పరచిన ప్రణాళికను చూచేవారు. దేవుడేర్పచిన విధులను నెరవేర్చుటకై దేవుని సూచనల మేరకు నిర్మించబడిన ఎడారి గుడారము పాప క్షమాపణ, రక్షణ నిమిత్తమైన నిరీక్షణను కలిగిస్తూ, సమస్త మానవ జాతి పాపములకు అర్పించబడే నిజమైన గొఱ్ఱెపిల్లను యేసు చనిపోయె పర్వత శిఖరాన్ని, భవిష్యత్తులోని కల్వరి వైపు మానవుని దృష్టిని నిరంతరం ఆకరించింది.


64

పాప బలి పశువును తీసుకు వచ్చాడు. అతడు తన చేతులను పశువు తలపైనుంచి తన పాపములను ఒప్పకున్నాడు.
అంతట, తన పాపముల కారణముగా క్రీస్తును సూచించే బలి పశువు మరణము సంభవించినదనడానికి గుర్తుగా కత్తితో దాన్ని సంహరించేవాడు.



65

హేయకరము. అవును మానవులకు నిత్యజీవన వాగ్దానము తీసుకొని వచ్చిన కల్వరి సిలువ ఇంకను హేయ కరమైనది. ఏమైనప్పటికి, పాపము పాపికి లేక అమాయకమైన ప్రాణికి మరణాన్ని కలుగ చేస్తుందని దేవుడు ఈ క్రియమూలమున తెలియ చేశాడు.


66

బైబిలు కాలములో దేవుని ప్రజలు మనిషికి బదులుగా అతని స్థానములో మరణించుటకు రానైయున్న దేవుని కుమారుని మరణమందు తమకు గల విశ్వాసాన్ని కనబరచుటకు బలులను అర్పించేవారు.

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట



67

యేసు నిజమైన బలిపశువు.
యేసు బాప్తిస్మము తీసుకోడానికి వచ్చినపుడు యోహాను --- ఇదిగో లోక పాపమును మోసి కొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల. అని చెప్పాడు.
యోహాను 1 : 29
ఆయన రక్షించాలని కొందరు వ్యక్తులే ఆయన ప్రాణం తీయాలని పథకం వేయడమెంత అత్యంత హేయమైన శిక్షలలో ఒకటైన సిలువ శిక్ష వేయబడుటకు అప్పగించ బడ్డాడు.



68


(1 పేతురు 2 : 22)
బైబిలు చెప్పినట్లు ఆయన పాపము చేయలేదు. ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు.
అయినప్పటికీ, ఆయన సిలువపై మరణించాడు.
1 పేతురు 2 : 22


69

పస్కా పండగ సమయములో క్రీస్తు సిలువ వేయబడ్డాడు.
ఈ సమయములో వారి నమ్మకాన్ని చూపించుటకు ఒక నేరస్థుడిని విడిచిపెట్టుట రోమా పాలకులకు ఆనవాయితీ. జన సమూహము బరబ్బాను విడిచి పెట్టి యేసును సిలువ వేయాలని కోరుకుంది.


70

మరణములో యేసు పాపులతో పోల్చబడ్డాడు. ఆయన ఇద్దరు దొంగల మధ్య సిలువ వేయబడ్డాడు. ఎలయనగా దేవుడు సమస్త లోక పాపాలను ఆయనపై మోపెను.



71

(మత్తయి 27 : 46)
ఆయన బిగ్గరగా కేక వేసెను, నాదేవా నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివి?.
మత్తయి 27 : 46
పాపము తీసుకుని వచ్చే భయంకరమైన ఎడబాటు అనుభవించాడు. తండ్రి ఎడబాటు వలన కలిగిన వ్యధను యేసు సహించ లేకపోయాడు. ఆయన హృదయాన్ని పగుల గొట్టింది.

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట



72

(మార్కు 15 : 31)

--- వీడితరులను రక్షించెను. తన్ను తాను రక్షించుకొనలేదు. అని జనసమూహము అరిచింది.

మార్కు 15 : 31


73

మరి అది నిజమే. ఆయన తన్ను తాను రక్షించు కొనలేదు.
ఇతరులను రక్షించగలడు. ఆయన దారి తప్పిన మానవ జాతికి, అజ్ఞాత క్రమమును, పాపము వలన వచ్చు జీతమునకు మూల్యాన్ని చెల్లిస్తున్న దేవుడు. అట్లు దేవుడు మానవుడు తిరిగి తన కుటుంబాన్ని చేరువరకు సంతృప్తి చెందని ప్రేమలో మానవునికి బదులుగ అతని స్థానములో మరణించుటకు తన ఏకైక కుమారుని అనుగ్రహించెను.


74


ఆయన పొందవలసిన యోగత్యమము పొందవలెనని ఆయన మనలను యోగ్యులుగా చేసెను. మన పాపముల నిమిత్తము ఆయన మరణము పొందెను. ఈవిధముగా మనకు ఆయన నిత్య జీవము అనుగ్రహించెను. మనలో మంచి ఉన్నదని కాదు, క్రీస్తు ప్రభు పవిత్రమై జీవితము జీవించి మనకొరకు త్యాగము చేసెను.




75

(ఎఫెసీ 2 : 8)

మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింప బడియున్నారు.
అని అన్యులకు అపొస్తలుడైన పౌలు చెప్పెను. రక్షణకు విశ్వాసమే గుండె వంటిది.


76


ఫిలిప్పీయుడైన చెరసాల నాయకుడు తాను రక్షించ బడడానికి ఏమ చేయాలని పౌలును అడిగినప్పుడు, పౌలు యిట్లు సమాధాన మిచ్చాడు.



77

(అపోస్తలుల కార్యములు 16 : 31)

ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము. నీవు రక్షణ పొందుదువు.



78

ఏమైనప్పటికీ యేసు భూమిపై జీవించెను అని మనస్సులో అంగీకరిస్తే చాలదు.
అది రక్షణ విశ్వాసము కాదు.
అంతకంటె మరెక్కువైనది అందులో ఉంది.

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట



79

(యాకోబు 2 : 19)

దయ్యములను నమ్మి వణకు చున్నవి అని బైబిలు చెప్పచున్నది.


80

క్రీస్తును నమ్మడమంటే ఆయన 1900 సంవత్సరాల క్రిందట మరణించాడని నమ్ముట కంటే ఎక్కువే.

బైబిలు యిట్లు చెప్పచున్నది.



81

(సామెతలు 3 : 5)

నీ స్వబుద్ధిని ఆధారము చేసుకొనక నీ పూర్ణ హృదయములో యోహోహ యందు నమ్మక ముంచుము.



82

నీ ప్రవర్తన అంతటి యందు ఆయన అధికారముకు ఒప్పకొనుము అప్పడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును.

సామెతలు 5 : 6

నీ వాయన్ని నమ్ముతావా? నీవు ఆయన్ని నిజముగా నమ్ముతావా?

నీ జీవితాన్ని ఆయన స్వాధీనము చేయునంతగ నమ్ముతావా?


83


క్రీస్తు యొక్క బలిదానము మనము చేసిన ప్రతీ పాపమునకు మూల్యము సంపూర్ణముగా చెల్లించినదని నమ్ముటయే రక్షణ విశ్వాసము. దానర్థం మనము చేసిన వాటి వలన కాక క్రీస్తు క్వరిపై మనకు చేసిన దాన్ని బట్టి రక్షించ బడతాము.



84

తన్ను తాను రక్షించుకొంటినని ఏ మానవుడును అతిశయపడలేడు. మహిమంతయు దేవునికి చెల్లును.

అది దేవుని తరపు నుండి కృప. మనవైపు నుండి విశ్వాసము - దేవుని పూర్తిగా విశ్వసించుట.


85

రక్షణ పొందుట చాల సులువు. కాని చాల మంది దానిని కష్టమైనదిగా కన్పించేటట్లు చేస్తారు. ఆ భయంకరమైన రాత్రి భూకంపము, కారా గృహ ద్వారములను తెరిచినప్పడు ఫిలిప్పీయుడైన కారాగారాధిపతి ఎలుగెత్తి పౌలు సిలలను అడిగిన ప్రశ్నకు నచ్చిన సమాధానమే మను ప్రశ్నకు వచ్చిన సమాధానమే మన ప్రశ్నకు కూడ సమాధాన మైయున్నది.

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట



86

(అపోస్తలుల కార్యములు 16 : 3o)

రక్షణ పొందుటకు నేనేమిచేయవలెను?



87

మీరు రక్షించబడడానికి రక్షణ గురించి తెలుసుకోవాల్సిన నిజాలు నాలుగుమాత్రమే ఉన్నాయి.



88

(ఎఫెసీ 2 : 8, 9)

మొదటి నిజము :


మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు.

ఇది మీ వలన కలిగినది కాదు. దేవుని వరమే, అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలు లేదు.

ఎఫెసీ 2 : 8, 9

ఎందువలన రక్షణ ఉచిత బహుమానము? అనేది ప్రశ్న

అది ఎందువలన ఉచిత బహుమానము అనే దానికి కారణము, మనల్ని రెండవ అంశానికి తీసుకువస్తుంది.



89

(రోమా 3 : 23 == రెండవ నిజం: == అందరూ పాపం చేశారు. అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు.


90

దానర్థం నేనా బహుమానమునకు అర్హుడనుకాను.

నేను రక్షణకు అర్హుడను కాను.

మీరు చూడండి, నేను పాపం చేశాను.

నేను దేవుని అను గ్రహము పొందలేకపోయాను.

రక్షణ నా మంచి తనముపై ఆధారపడి వుంటే, నేనెప్పటికీ దాన్ని సంపాదించలేను ఎందుకంటే నేను పాపం చేశాను. నాలో మంచి అన్నది లేదు.

రక్షణ ఉచిత బహుమానముగ ఉచితముగ నాకివ్వబడటానికి అదే సరైన కారణం. ఎందుకంటే నేను దాన్ని సంపాదించలేను. అందుకు నాకు అర్హత లేదు, మనమందరము పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నాము.



91

(రోమా 6 : 23)

మూడవ నిజం :


సమస్య:

పాపమనగా మరణము

రోమా 6 : 23 పాపము వలన వచ్చు జీతము మరణము

అది మనమందరము ఎదుర్కొనె గొప్ప సమస్య· నేను పాపిని, అందువలన నేను మరణానికి పాత్రుడను· రక్షణా వరము పొందుటకు నేను అర్హుడను కాను· ఆ ఉచిత బహుమతికి నేను పాత్రుడను కాను, అందుకనే అది ఉచిత బహుమానమైయున్నది· మీరు చూడండి, ఎందుకంటే మనమందరము పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నాము·

సమస్య ఏమిటంటే ఒక పాపిగా నేను మరణించుటకు పాత్రుడను, కాని ఈ సమస్యకు దేవుని వద్ద పరిష్కారమున్నది·



92

(రోమా 5 : 8)

నాలుగవ నిజము :

పరిష్కారము :

యేసు మనకొరకు మరణించెను·

అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు, ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను·

అది శృంగారమైనది కాదా? పాపినైన నా కొరకు యేసు మరణించెను·



93

నాలుగు సామాన్య నిజాలు వాటిని పునశ్చరణ చేద్దాము



94

1· రక్షణ ఉచిత బహమానము



95


2· మనమందరము పాపము చేశాము

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట



96

పరిష్కారము : పాపమనగా మనందరికి ప్రాప్తించు మరణము. స్నేహితుడా, ఆయన నీ కొరకు కూడా మరణించెను.



97

పరిష్కారము :

యేసు మన కొరకై మరణించెను.

ఆయన్ని మన రక్షకునిగ అంగీకరించినట్లయితే, మనకు నిత్యజీవము కలదనిదానర్థం.


98

మనవింకను పాపులుగా నుండగానే, యేసు మన కొరకై మరణించెను

నా స్నేహితులార, మీరాయన్ని ప్రేమించరా?

మీ పాపమల కొరకు, నా పాపముల కొరకు మరణించిన ఆయన్ని మీరు ప్రేమించలేరా?

మనకు రక్షణ అనే ఉచిత బహుమతినిచ్చిన ఆయన్ని ప్రేమించరా?


99

ఇప్పుడు మీరు అడుగవచ్చు, ఆ ఉచిత బహుమతిని నేనెలా పొందగలను?



100

(ప్రకటన 3 : 20)

దానికి సమాధానము ప్రకటన 3 : 20లో బైబిలు

ఇదిగో నేను తలుపు నొద్ద నిలుచుండి తట్టుచున్నాను.

నిత్యజీవము నిచ్చువాడు మీయింటి తలుపు తట్టిన యెడల, ఆయన్ని లోపలికి ఆహ్వానిస్తారా లేక బయటనే ఉండనిస్తారా


101

మీరు తలుపు తెరిచి ఆయన్ని లోపలికి ఆహ్వానించండి.

మీరు క్రీస్తును అంగీకరించుట ద్వారా ఆయన తీసుకువచ్చే నిత్యజీవమనే బహుమతిని పొందుదురు. అది సొగుసు లేదా?

యేసు మన జీవితాలలోనికి రావాలని ఆశిస్తున్నాడు మనము ఆయన్ని లోపలికి ఆహ్వానిద్దాం.

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట


102

అట్లు మనము ఉచిత వరాన్ని పొందుతాము, మనము అందుకుని నీకు ధన్యవాదాలు యేసు అంటాము. నా జీవితములోనికి రమ్ము.
నా హృదయములోనికి రమ్ము. నా జీవితాన్ని స్వాధీనం చేసుకో, నా హృదయాన్ని స్వాధీనం చేసుకో. యేసులోనికి వచ్చినపుడు, మనము ఆయన్ని స్నేహితునిగ, రక్షకునిగ, మన ప్రభువుగ, యజమానిగ అంగీకరిస్తాము.



103

మనము యేసును మన హృదయాలలోనికి రమ్మనినపుడు, మన జీవితాలలో ఆయన్ని అంగీకరించినపుడు రెండు ముఖ్యమైన సంగతులు జరుగుతాయి.



104

(1 యోహాను 1 : 9)
మొదట, మన పాపములను ఒప్పుకొని, ఆయన క్షమాపణ పొందాలని. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును, నీతి మంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించును.



105

సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.
1 యోహాను 1 : 9
స్నేహితులారా, అది ఒక అందమైన వాగ్దానము.


106

మనము యేమి చేసినప్పటికి, ఎక్కడున్నప్పటికి, ఎటువంటి జీవితాలు జీవించినప్పటికి, ఘోరాతి ఘోరమైన పాపియైనప్పటికి, మనము యేసు నొద్దకు వచ్చి రక్షణ అనే ఉచిత వరమును పొందవచ్చు.
మన పాపములను ఒప్పుకొని సంపూర్ణ క్షమాపణ పొందవచ్చును.



107

మళ్లీ గుర్తుకు రాకుండ యేసు మన పాపములను సముద్రపు ఆగాధములలో వేయునని బైబిలు గ్రంథము చెప్పుచున్నది.




108

నా స్నేహితులారా, యేసు క్షమించినప్పుడు ఆయన మరచిపోతాడు.
యేదో పాపము దేవుని యెదుట ఒప్పుకొని, ఇంకను ఆ పాపభారముతో ఖండింపబడినట్లుగ భావిస్తున్నారా?
బహుశా, దేవుడు కూడ క్షమించలేని ఘోరమైన పాపమేదో వుందని మీరు తలంచవచ్చు.
మనము దేవుని నమ్మని యెడల, ఆయనను అబద్ధికునిగా చేస్తామని 1 యోహాను 5 : 10 లోని మాటలు స్పష్టముగా చెప్పచున్నది.




109

( యోహాను 5 : 10 )
దేవుని కుమారుని యందు విశ్వాసముంచువాడు తనలోనె యీ సాక్ష్యము కలిగి యున్నాడు.



110

దేవుని నమ్మనివాడు ఆయనను అబద్ధికునిగా చేసినవాడే.



111

దేవుని నమ్మనివాడు ఆయన తన కుమారుని గూర్చి యిచ్చిన సాక్ష్యమును నమ్మలేదు.
యోహాను 5 : 10
మన పాపములను క్షమించి, మన తప్పిదాలను తొలగిస్తానని వాగ్దానము చేసిన యేసు, తాను చేస్తానన్నది తు.చ తప్పకుండ చేయును.



112

యేసు క్షమించినపుడు, మరచిపోతాడు, మనము కూడా మరచిపోవాలి.



113

(అపోస్తలుల కార్యములు 3 : 19)
అపోస్తలుల కార్యములు 3 : 19లో పేతురు మాటలలో మీ పాపములు తుడిచి వేయబడు నిమిత్తమును మారు మనస్సు నొంది తిరుగుడి.

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట


114

చూడండి మనము యేసు వద్దకు వచ్చి, రక్షణ అను ఉచిత బహుమానము అంగీకరిస్తాము.
ఆయన్ని మన జీవితాలలోనికి ఆహ్వానించినప్పుడు, మొదట జరిగే సంగతి ఏమనగా ఆయన మనల్ని క్షమించి, శుద్ధిపరిచి, మన పాపాల్ని సముద్రము అట్టడుగునకు విసిరివేస్తాడు.
నా స్నేహితులారా? అది సొంపైనది కాదా?
మీ యొక్క నా యొక్క రక్షకుని మీరు ప్రేమించరా? కాని యేసును మన జీవితాలలోనికి ఆహ్వానించినప్పుడు, మరింకేదో జరుగుతుంది.



115

పాపాలను జయించి, ఆయన అడుగుజాడలలో నడిచి, ఆయన వలె ఉండునట్లుగ ఆయన మనకు శక్తిని అనుగ్రహిస్తాడు.
దొంగ యింకను దొంగిలించడు.
అబద్ధికుడు యిక అబద్ధమాడడు.
త్రాగుబోతు యిక త్రాగడు.



116

(యోహాను 1 : 12)
యోహాను 1 : 12 గమనించండి.
తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించును.



117

తన నామమున విశ్వాసముంచిన వారికి తన కుమారులు, కుమార్తెలు, తన పిల్లలగుటకు ఆయన మనకధికారమునిచ్చును.
మనమిక సాతాను ఆధీనములో ఉండుము.
మనము యిక ఎంత మాత్రమును అంధకార సంబంధము కాదు.


118

ఆయన అడుగుజాడలలో నడచుటకు శక్తిని అనుగ్రహించును.
ఆయన యందు విశ్వసించి, ఆయన రక్షణ వరమును అంగీకరించినపుడు, శోధనను జయించడానికి శక్తిని ఆయన మనకను గ్రహించును.

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట



119

మనమా వరము పొందిన తర్వాత తొట్రిల్లి, పడిపోయిన యెడల, ఆయన మనల్ని మళ్లీ, మళ్లీ క్షమించును.
అప్పుడాయన యేసువలె మారెక్కువగ యెదుగునట్లు శోధనను జయించు శక్తిని మనకు యిచ్చును.
మన రక్షకుడైన యేసునందు విశ్వాసము, నమ్మిక కలిగియుండుట పెరుగుదలకు మార్గమైయున్నది.
మనము సంపూర్ణులము కానప్పటికీ, మనం క్షమించబడతాము.
సాతానుడు ఎన్నటికి మన ప్రభువుకాడు. యేసు మన ప్రభువు



120

చూడండి, నమ్మకము అనగా విశ్వాసము నమ్మిక కలిగియుండుట మరియు విశ్వ రక్షణ అను వరమును అంగీకరించుట.
ఆయన మన పాపముల నుండి మనల్ని క్షమిస్తాడు.
ఆయన అడుగుజాడలలో నడిచే శక్తిని మనకిస్తాడు.



121

హృదయమనెడు తలుపును ఆయన తట్టునపుడు, దానికి సమాధానములో మనము ఆయన్ని లోపలికి ఆహ్వానించినచో, ఆయన మన పాప హృదయాలను శుద్ధిచేసి మనలను క్షమించును.
మనము ఆయన వలె మార్పు చెందుటకు పాపాన్ని జయించుటకు ఆయన మనకు శక్తినిచ్చును.



122

యేసు మనలో నివసించునపుడు, మనలో నిత్యజీవము కలదని మనము నిశ్చయముగా తెలిసికొందుము.
మీకది తెలుసా?
మనము రక్షణ నొంది యేసులో నిత్యము జీవించగలమా? అని వ్యాకుల పడనక్కర్లేదు
.





123

(1 యోహాను 5 : 12, 13)
దేవుని కుమారుని అంగీకరించువాడు జీవము గలవాడు.
దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవము లేనివాడే.




124

దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను.



125

మీరు నిత్యజీవము గలవారిని తెలిసికొనునట్లు


1 యోహాను 5 : 12, 13


126

మనకు నిత్యజీవము కలదని యిక్కడే యిప్పడే తెలుసుకోవాలని యేసు కోరుచున్నాడు .

యేసును మన హృదయాల్లోకి ఆహ్వానించినపుడు, యిక్కడే యిప్పడే రక్షణ వాగ్దానము పొందగలమని తెలుసుకుంటాము.

యేసు ప్రతిచోట, ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నాడు. ఏలయనగా



127

యోహాను 3 : 16

విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించును.

యోహాను 3 : 16

మీరు నిరీక్షణ లేని పాపినని భావించవచ్చు.

కాని అది నిజం కాదు.

దేవుడు అసాధ్యమైన పరిస్థితిని విజయముగ మార్చగలడు?

క్షమించడానికి క్రీస్తుకు ఏ జీవితమూ చెడ్డది కాదు.

ఏ పాపమూ గొప్పది కాదు.

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట



128

డిసెంబరు 31, 1995లో న్యూయార్కు నగరంలోని అగ్నిమాపక దళాధికారియైన జాన్‌క్లెన్సీ, దిగువ మాన్‌హటన్ జిల్లాలో మండుచున్న ఖాళీ అపార్ట్‌మెంట్ భవంతిలోనికి తన అగ్నిమాపక దళంతో చేరాడు. ఆ అపార్ట్‌మెంట్ భవనాన్ని ఉపయోగించేవారు తిరుగుబోతులు, మత్తుమందు బానిసలు, త్రాగుబోతులు మరియు వేశ్యలు అయినప్పటికీ అగ్ని అదుపు తప్పి వ్యాపించేటపుడు, అగ్నిమాపక దళ సభ్యులు అందులో యింకా ఎవరో ఉండే ఉంటారని అనుకున్నారు. వారిని వెదకి సహాయ కార్యక్రమాలు చేపట్టడానికి, క్లెన్సీ, అతనితోటి పనివారు మండుచున్న భవనంలోనికి ప్రవేశించాలని నిర్ణయించారు. భవనమంతా పొగతో నిండిపోయి, కళ్ళకేమీ కన్పించలేదు. ఆ భవనాన్ని తాత్కాలిక గృహముగ ఉపయోగించుకుంటున్న తిరుగుబోతుల్ని కనుగొనటకు అగ్ని మాపక దళ సభ్యులు తమ ప్రాణాల్ని పణంగా పెట్టారు. అకస్మాత్తుగా కూలిన రెండవ అంతస్తు పై కప్పు క్రింద జాన్ క్లెన్సీ చిక్కుపడిపోయాడు. మండే కొలిమి నుండి అతన్ని రక్షించడానికి తోటి పనివారు చాలా శ్రమించారు. చివరికతన్ని బయటకు లాగేటప్పటికి సమయం మించిపోయింది.

అతన్ని శరీరం గుర్తుపట్టలేనంతగ కాలిపోయింది. 1995 సం. చివరి దినము సాహిసికుడైన ఈ అగ్నిమాపక దళ సభ్యుడి జీవితంలో చివరిదినము ఆరునెలల గర్భిణియైన భార్యను, వారు కలిసి యేర్పరచుకున్న భవిష్యత్తును వదలి వెళ్ళిపోయాడు. జీవితం విలువైనదని జాన్‌క్లెన్సీ నమ్మాడు. అందువలన ఆ భవనంలో ఎవరు ఉన్నప్పటికి, వారిని కాపాడడానికి తను ఆపదలో పడ్డాడు. తన గృహములోని రక్షణను వదులుకొని తీవ్రమైన అగ్ని ప్రమాదంలో పడ్డాడు. ప్రాణాలు కాపాడాలని మంటలలోనికి వెళ్ళి తన ప్రాణం పోగొట్టుకున్నాడు. విధి నిర్వహణ పట్ల గల అంకిత భావమే అతని ప్రాణాలు బలిగొన్నది. ఇతరులు చనిపోతున్నారని తెలిసినప్పుడు అతను చూస్తూ ఊరకుండలేదు. ఈ కథ వివరాలను పరిశీలించిన పరిశోధకులకు ఆ అగ్ని ప్రమాదం మందు గుండు సామాగ్రి వలన జరిగినట్లుగ తెలిసింది. ఆ భవనములో ఉన్నట్లుగా కనుగొనబడిన ఎడ్విన్ స్మిత్ నిప్పపెట్టాడు. ఆ భవనాన్ని దహించిన వ్యక్తినే జాన్‌క్లెన్సీ రక్షించాలనే ప్రయత్నం చేశాడన్నది కఠోర సత్యం. యేసు క్రీస్తు గురించి ఎంత చక్కటి ఉదాహరణ.

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట


129

యేసు తన పరలోక గృహ వదులుకొని మండుచున్న అగ్ని గుండం వంటి ఈ లోకపు అగ్ని జ్వాలలోనికి ఎందుకు దూకాడు? మన రక్షకుడు సిలువపై వ్రేలాడెను. పాప జ్వాలలు ఆయనను పూర్తిగా దహించి వేశాయి. మనము స్వంతగా చేసుకున్న ఎంపిక ద్వారా పాపం చేశాము. కోపము, అన్యాయము, కామము, దురాశ, వ్యభిచారము, అబద్ధముతో మనము ఈ లోకానికి నిప్పు పెట్టాము. మనము జీవించులాగున క్రీస్తు చనిపోయాడు. పాపాన్ని శాశ్వతముగా కాల్చివేయుటకు యేసు వచ్చునపుడు, మనము నరకపు జ్వాలలు అనుభవించకుండునట్లు, ఆయన పాప జ్వాలను సిలువపై అనుభవించాడు. నీవు శాశ్వతముగా జీవించగలవనే వాగ్దానాన్ని నీకివ్వడానికి నేడు యేసు యెదురు చూస్తున్నాడు.


130


ఆయన వినుచున్నాడు మరియు వేచి యున్నాడు. ఈనాడే మీ హృదయ ద్వారమును తెరిచి, ఆయనను మీ జీవితానికి రక్షకునిగ, ప్రభువుగా ఎందుకు లోపలికి ఆహ్వానించరు?

ఆయన వేచియున్నాడు. ఆయన వినుచున్నాడు. యేసు చేయలేనిది ఒకటుంది. అదేమిటంటే మీ హృదయపు తలుపు తెరువమని మిమ్మల్ని బలవంతము చేయడు. ఆయన మనలో ప్రతి ఒక్కరికి ఎంపిక చేసుకొనే శక్తి నిచ్చాడు.


మనము తలుపు తెరచు వారమై ఉండాలి. మనము తలుపు తెరచినచో, ఆయన సంతోషముగా లోనికి వచ్చును. స్నేహితుడా, నీవా పని యిప్పుడే చేయగలవా? క్షణ మాత్రమైన వేచియుండక, యేసును మీ హృదయములోనికి ఆహ్వానించగలరా?


131

అయితే, ఈ ప్రార్థన నాతో ప్రార్థించండి


132

ప్రియమైన ప్రభువా, నేను పాపినని గ్రహించాను. మరియు నాకు సహాయం అవసరం.


133

నేను యేసును నా రక్షకుడు, ప్రభువుగ అంగీకరించాలని అనుకుంటున్నాను.

# 8 - శాశ్వత జీవితముకై పుట్టుట



134

ఆయన పిలుపునకు సమాధానముగ, ఆయనను యిప్పుడే నా హృదయములోనికి ఆహ్వానించాలనుకుంటున్నాను.



135

దయచేసి, నేను చేసిన ప్రతి పాపమును క్షమించుము. దయచేసి, నా జీవితాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకో.


136

యేసు నా హృదయము లోనికి వచ్చి నన్ను శుద్ధిపరిచి నేను ఆయన కొరకు జీవించునట్లు సహాయము చేయాలని కోరుకుంటున్నాను.
నా ప్రార్థన ఆలకించి, సమాధానమిచ్చినందుకు యేసు నామమునకు వందనములు ఆమేన్.



1

న్యాయాధిపతి మీ
పక్షమున ఉన్నాడు.


2

జేమ్స్ 1 ఇంగ్లాండు రాజులలో ఒకరైన ఈయన ఒకసారి న్యాయాధిపతిగా చేశారు. ఒక ప్రక్క వాదన ఆయన జాగ్రత్తగా విన్నాడు. నిర్ణయం తీసుకోవాలి అనే లోపు మరో ప్రక్క వాదనను విన్నాడు. పూర్తిగా అయోమయంలో పడి ఏం చేయాలో తోచలేదు. మొదట నిర్ధోషులు అనుకున్నవారు ఇప్పుడు దోషులుగా కనబడ్డారు మొదట దోషులు అనుకున్నవారు ఇప్పుడు నిర్ధోషులుగా ఉన్నారు. తద్వారా న్యాయాధిపతిగా ఆయన స్థితి నిరాశ గొలిపింది. అప్పుడు రాజైన జేమ్స్ 1 ఇలా చెప్పాడు. ఒక ప్రక్క విన్న తరువాత నాకు అర్థమైంది. కాని ఇరుపక్షాల వాదన విన్న తరువాత ఏది నిజమో నాకు తెలియుట లేదు. అయోమయంలో పడిన న్యాయాధిపతికి సరియైన నిర్ణయం తీసికోవటం కష్టతరమే. దేవుడు పక్షపాతి కాదు, పూర్తిగా న్యాయమైన న్యాయమూర్తి మనకి తీర్పుతీర్చునపుడు ఆయన తికమకపడాడ్డు.



3

మనలో ప్రతిఒక్కరికీ మన స్థితి దేవుని ముందు వ్యాజమునకు ఉన్నది.



4

మనం ఎలా జీవించామో, ఏమేమి చేసామో న్యాయ పీఠం ముందు లెక్క చెప్పటకు మనం పిలుపు ఇవ్వబడుచునే ఉన్నాము. ప్రపంచంలోనే మహోన్నతమైన తీర్పునందు ప్రతి ఒక్కరి స్థితి తీర్పుకు ఎదురుచూస్తున్నది. ప్రపంచం యావత్తు ఇయ్యబడిన ఆ సమయం గూర్చి అపొస్తులుడైన పౌలు చెప్పచున్నాడు.



5

అపోస్తుల కార్యములు 17 : 31
భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి ఒక దినమును నిర్ణయించి యున్నాడు. ఎవ్వరూ విడిచిపెట్టబడరు. ఒక్కడూ ఆ తీర్పు నుండి తప్పించుకోలేడు. ప్రతి ఒక్కరూ తీర్పునందు నిలుచుదురని బైబిలు స్పష్టముగా చెప్పచున్నది.



6

2వ కొరింథీయులు 5 : 10
ప్రతివాడును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును.

9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ

# 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ



7

మనం విశ్వసించినా లేకున్నా మనకి ఇష్టం వున్నా లేకున్నా. క్రైస్తవులమని చెప్పకున్నా లేకున్నా ఎవరిమైనప్పటికిని మనమంతా ప్రత్యక్షమవ్వాలి. దేవునికి పక్షపాతం లేదు. తీర్పునకు రావలసిన దాని పిలుపు వచ్చినపుడు అందరూ ప్రత్యక్షం కావలసినదే. ఎందుకు? పౌలు జవాబు ఇస్తున్నాడు.




8

రోమా 14 : 12

గనుక మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను.



9

న్యాయ తీర్పులో చెప్ప తీర్పును బట్టి ప్రతివాని గమ్యము శాశ్వతంగా నిర్దే శితమౌతుంది. ఆ తీర్పును మించినది మరిలేనందున ఇవ్వబడిన తీర్పునకు తిరుగులేదు.




10

అయితే తీర్పు ఇవ్వక ముందు, లేక శిక్ష వేయకముందు విచారణ జరుగుతుంది. బైబిలులో దానియేలు రచించిన పరలోకపు ఆ ధర్మాసనమును లేక న్యాయస్థానము చూద్దాం.




11

దానియేలు 7 : 9, 10

నేను ఇంక సింహాసనములు వేయుట చూచితిని, మహావృద్ధుడొకడు కూర్చుండెను.




12

ఆయన వస్త్రము హిమము వలె ధవళముగాను, ఆయన తలవెంట్రుకలు శుద్ధమైన గొఱ్ఱెబొచ్చు వలె తెల్లగాను ఉండెను.





13

ఆయన సింహాసనము అగ్నిజ్వాలలవలె మండుచుండెను, దాని చక్రములు అగ్నివలె ఉండెను.



14

అగ్నివంటి ప్రవాహము ఆయన యొద్దనుండి ప్రవహించుచుండెను.



15

వేవేలకొలది ఆయనకు పరిచారకులుండిరి.




16

కోట్లకొలది మనుష్యులు ఆయనయెదుట నిలిచిరి, తీర్పుతీర్చుటకై గ్రంథములు తెరువబడెను.

దానియేలు 7 : 9, 10


17

ఇచ్చట దానియేలు దేవుడు, తండ్రి లేక మహావృద్ధుడు, మహిమ సింహాసనము మీద లెక్కింపలేని దూతల మధ్య కూర్చునట్లు చూపుచున్నాడు. దానియేలు తన దర్శనములో తరువాత ఏం చూచాడు గమనించండి.



18


దానియేలు 7 : 13

రాత్రి కలిగిన దర్శనములను నేనింక చూచుచుండగా



19

ఆకాశమేఘారూఢుడై మనుష్యకుమారుని పోలిన ఒకడు



20


వచ్చి, ఆ మహావృద్ధుడగు వాని సన్నిధిని ప్రవేశించి దానియేలు 7 : 3

ఆయన సుముఖమునకు తేబడెను.

# 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ


21

ఇచ్చట దేవుని కుమారుడు ఆ మహావృద్ధుని ముందు నిలిచినట్లుగా చూపుచున్నారు. భూమి మీద న్యాయవిచారణ దృశ్యం లాగా వుంది అచట న్యాయవాది ఉన్నాడు. పరిశుద్ధ దూతలు వ్రాసిన గ్రంథములు ఉన్నవి. వీరు మన ఉత్తరవాది యేసు ప్రభు ముందర నిలిచియున్నారు.


22

1 యోహాను 2 : 1
నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రి యొద్ద మనకున్నాడు.



23


మంచిదే ప్రతివాడు అచ్చట ఉంటారని మీరు చెబుతున్నారు. కాని విచారణ చేయబడేవారే కదా ఉండాల్సింది. లోకరీత్య చూస్తే అది నిజమె, కాని బైబిలు ఏమి చెబుతుందో చూద్దాం.


24

దానియేలు 7 : 10
తీర్పు తీర్చుటకై గ్రంథములు తెరువబడెను. సలోమోను వ్రాసిన విధంగా ఆ గ్రంథములలో విచారణకు వచ్చు ప్రతివాని క్రియలు రచించబడి యుండెను.



25

ప్రసంగి 12 : 14
గూఢమైన ప్రతి అంశమును గూర్చి దేవుడు విమర్శ చేయునపుడు ప్రతిక్రియను అది మంచిదేగాని, చెడ్డదేగాని తీర్పులోనికి తెచ్చును.


26

మలాకి 3 : 16
అప్పుడు, యెహోవా యందు భయభక్తులు గల వారు ఒకరితో ఒకరు మాట్లాడుకొనుచుండగా యెహోవా చెవియొగ్గి ఆలకించెను.

## 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ



27

యెహోవా యందు భయభక్తులు కలిగి ఆయనను ధ్యానించువారిని గూర్చి ఆయన ముందు జ్ఞాపకముగా ఒక గ్రంథము వ్రాయబడెను.

మలాకి 3 : 16

మన హృదయాలు ఆయనకి దగ్గరగా వచ్చిన ప్రతిసారి దేవుడు గమనిస్తూనే ఉంటాడు. ఇతరులను ధైర్యపరస్తూ కనికరంతో మాటలాడిన ప్రతిమాటను, దయగల క్రియను ఆయన పుస్తకంలో రాసుకుంటాడు. దావీదు రాజుకి కూడా గ్రంథాలను గురించి తెలుసు కనుక ఇలా అంటున్నాడు.



28

కీర్తనలు 56 : 8

నా కన్నీళ్ళు నీ బుడ్డిలో నుంచబడియున్నవి. అవి నీ పుస్తకములలో కనబడును గదా? నీ జీవితంలో తీవ్ర విచారం కూడా దేవునికి తెలియును. దావీదు వ్రాసినట్లుగా దేవునికి మనలను గూర్చిన దంతయు తెలియును.



29

కీర్తనలు 139 : 1, 3 16

యెహోవా నీవు నన్ను పరిశోధించు తెలిసికొని యున్నావు.



30

నా చర్యలన్నిటిని నీవు బాగుగా తెలిసికొని యున్నావు.



31

నా దినములన్నియు నీ గ్రంథములో లిఖితములాయెను.

కీర్తనలు 139 : 16


32


దేవునికి మన గురించి అంతా తెలిసినపుడు, ఆయన కొరకు లిఖిత పుస్తకములు ఉంచుకొనే అవసరం లేదు. లోకము కొరకు గ్రంథములను ఉంచుతున్నారు కనుక దేవుని ప్రేమ గూర్చి మరియు ఆయన న్యాయమును గూర్చి ప్రతివాని విషయంలో రుజువు ఉంటుంది. దేవునికి లెక్కచెప్పకోవడం అనేది ఒక మంచి తలంపు.

# 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ



33

అతి విలువైన బహుమానమైన జీవితానికి మనమందరం లెక్కచెప్పవలసి ఉన్నది. ఈ విషయమునే సలోమాను వ్రాసినపుడు చెప్పుచున్నాడు.




34

ప్రసంగి 11, 19

యౌవనుడా, నీ యౌవనకాలమందు సంతోషపడుము, నీ యౌవన కాలమందు నీ హృదయము సంతుష్టిగా ఉండనిమ్ము.




35

నీ కోరిక చొప్పునను, నీ దృష్టియొక్క ఇష్టము చొప్పునను ప్రవర్తింపుము.





36

అయితే వీటన్నింటిని బట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపకముంచుకొనుము

.


ప్రసంగి 11, 19




37

మత్తయి 12 : 36, 37

మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతిమాటను గూర్చియు విమర్శ దినమున లెక్క చెప్పవలసి యున్నది.




38


నీ మాటలను బట్టి నీతిమంతుడవని తీర్పునొందుదువు, నీ మాటలను బట్టియె అపరాధివని తీర్పునొందుదువు.




39

ఒకరు లెక్కించారు, ఒక వ్యక్తి వారంలో సరిపడిన మాటలు మాట్లాడితే అవి సగటున 320 పేజీల పుస్తకం నింపుతాయట


60 సం.రాలలో అలాంటి పుస్తకాలు 3,000 పై దాకా తయారవుతాయట.



40

నీ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు తీర్పు గురించి ఏం చెప్పుచున్నవి? దానికంటే ముఖ్యంగా దానివెనక ఉన్న ఆలోచనలు, మాటలు, క్రియలు అన్నియు విమర్శకు వచ్చును.

# 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ




41

1 కొరింథీ 4 : 5

ఆయన అంధకారమందలి రహస్యములను వెలుగులోనికి తెచ్చి హృదయములలోని ఆలోచనలను బయలుపరచునపుడు.



42

ఆ దినమున కొట్టివేతలుగాని, దాచిపెట్టడం గాని ఉండదు, మనుష్యులు తన స్నేహితులను, కుటుంబాన్ని వెర్రి వాళ్ళను చేయవచ్చునుగాని, దేవుని మాత్రము చెయ్యలేరు. ఆయన హృదయ రహస్యములను ఎరిగినవాడు.



43

విమర్శ దినమందు మనం రెండింటిలో ఎదో ఒక స్థానంలో నిలబడతాము, మనం గతంలో చేసిన పాపాలన్ని క్రీస్తు రక్తంలో కప్పబడిపోవుట, లేక మనతప్పిదములు మనల్ని శిక్షించుట. ఇది మనం చెప్పడం కాదుగాని, మనమేమై యున్నామో, ఏం చేస్తున్నామో అన్నది తేడా తెలుపుతుంది.




44


మత్తయి 16 : 27

యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చునపుడు ఎవని క్రియల చొప్పున వానికి ప్రతిఫలము ఇచ్చును. మన సత్క్రియలు మనకి రక్షణ కలిగించవు గాని దేవుని కృపమాత్రమే. అయితే మన సత్క్రియలు మన హృదయాన్ని దేవునికి సమర్పించుకున్నామని మాత్రం తెలుపుతాయి.





45

ఇప్పుడు ఒకవేళ నీవు ఈ విధంగా చెప్పవచ్చు మనం ఆయన కృపచేత రక్షింపబడితే, మన క్రియలను బట్టి తీర్పు ఎందుకు




46


తీర్పు మన క్రియలనుబట్టి లేనట్లయితే ఏం అర్థానిస్తుందో తెలుసుకుందాం.




47

మన రంగును బట్టి, మన తెగను బట్టి, మన సామాజిక స్థితిని బట్టి, మన విద్యను బట్టి, మన చూపులను బట్టి, మన తలంతులను బట్టి, మన శక్తిని బట్టి, దేనిని బట్టి దేవుని తీర్పు ఉంటుంది?

# 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ




48

మన సంఘ సభ్యత్వమును బట్టి లేక ఆయన సేవను బట్టి? దేవుడు కేవలం మన క్రియలను బట్టి చెడ్డవేగాని మంచివేగాని తీర్పుతీర్చును.




49

దేవునికి మనుష్యునికి గల ప్రేమ నిండిన హృదయమును బట్టి యధేచ్ఛగా పనితనం ఉండును. దేవునితో ఏర్పరచుకున్న ఆ ప్రేమ బంధమే తన బిడ్డల్ని మంచిపనులు చేయుటకు ప్రోద్భవిస్తుంది. ప్రసంగి గ్రంథంలో సలోమాను ముగింపుగా ఇలా చెప్పాడు.




50

ప్రసంగి 12, 13, 14

ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థపు ముగింపు విందాం.




51

దేవుని యందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడల ననుసరించి నడుచుచుండవలెను, మానవకోటికి ఇదియేవిధి.




52

విమర్శ చేయుటకు ఆయన ప్రతిక్రియను తీర్పులోనికి తెచ్చును. ప్రసంగి 12 : 13, 14

మానవుని బుద్ధిని బట్టి దేవుడు తీర్పుతీరుస్తాడని మానవునకు క్రీస్తుకు ఉన్న సంబంధమైతే దానిని కొలుచుటకు ఒకస్థాయి తప్పక ఉండే ఉంటుంది.



53

భూలోకములోని న్యాయపద్ధతులను చూస్తే, సాధారణంగా అసలు నేరం జరిగిందా? చట్ట ఉల్లంఘన జరిగిందా అనే విషయాలే
విమర్శలోవస్తాయి. చట్టం ఉల్లంఘించినపుడు మాత్రమే వ్యక్తి అపరాధి అవుతాడు.



54

దేవుని తీర్పునందు ఒక చట్టము ఉంటుంది. ఏ చట్టాన్ని అవలంభిస్తారన్నది యాకోబు పత్రికలో స్పష్టం చేస్తున్నాడు.

# 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ



55

**యాకోబు 2 : 12**

స్వాతంత్ర్యము ఇచ్చు నియమము చొప్పున తీర్పు పొందబోవు వారికి తగినట్టుగా మాటలాడుడి



56

**యాకోబు 2 : 12**

10.వ వచనంలో యాకోబు రెండు ఆజ్ఞలను గూర్చి చెప్పాడు. వ్యభిచరించవద్దు, నరహత్య చేయవద్దనియు దేవుని పది ఆజ్ఞల ధర్మశాస్త్రము స్వేచ్ఛాయుతమైనది, దీనిని బట్టి మనుష్యుల తీర్పు తీర్చబడుతుంది.



57

దేవునికి, సాతానునికి మధ్య జరుగు పోరాటంలో నీవు, ఎవరి పక్షమున ఉందువో దానిని బట్టి నీ తీర్పు ఉండును.

మనం క్రీస్తుతో ఉన్నామా? మన జీవితాల్లో ఆయన చిత్తాను సారంగా జీవించుటకు ఒప్పుకుంటున్నామా?


58

ఆయన పది ఆజ్ఞలో చెప్పినట్లుగా మనం ఆయన యెడల గొప్ప ప్రేమను గలిగి ఉన్నామా? ఆయన శక్తితో ఆయన చిత్తానుసారంగా నడుచుకోడానికి ఆశ కలిగి ఉన్నామా? ఆయన ఆజ్ఞలను మన హృదయంలో ముద్రించుకున్నామా?


59

పరదేశులు ఒక దేశ పౌరులు కావాలని కోరుకున్నపుడు ఆ దేశము యొక్క ఆంక్షలుకు నమ్మకంగా ఉండి, నిజాయితీగల పౌరునిగాను, వారి చట్టాన్ని గౌవరవిస్తున్నట్లుగాను ప్రతిజ్ఞ చేయ వలయును.



60

క్రైస్తవులలో కూడా ఇదేవిధంగా వున్నది. క్రీస్తుని అంగీకరించి ఆయన రాజ్యానికి వారసులవ్వాలని కోరుకుంటే, వారి ప్రేమను, ఆంక్షలను ఆయనకి ప్రతిజ్ఞ చేయమని దేవుడు కోరుకుంటున్నాడు. ఆయన రాజ్య ధర్మశాస్త్రాన్ని కూడా అనుసరించి గౌరవించమంటున్నాడు.


61


ఏమైనప్పటికిని అందరు పరదేశులు వారు చేసిన ప్రమాణాలకి కట్టుబటి ఉందురు. కొంతమంది బైటికి మాత్రం నీజాయితిగ పౌరుల్లాగ ఉంటారు గాని తరువాత వారి కుయుక్తి బయటపడుతుంది. అది నిరూపించబడితే, ఆవ్యక్తి యొక్క పౌరసత్వం రద్దు చేయబడి స్వదేశానికి తిరిగి వెళ్ళవలసి వస్తుంది.

# 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ




62

అలాగుననే క్రైస్తవులందరూ వారి ప్రమాణాలకి కట్టుబడి ఉండరు. ఇప్పుడు నీతిమంతులుగా తీర్చబడటంకాదుగాని, ఆయన వచ్చు పర్యంతము ఆయన యందు విశ్వాసముతో ఉండవలెను.
క్రీస్తుని వెంటడిస్తున్నామని చెప్పకుంటే సరిపోదు, క్రీస్తు జీవితంలాంటి మచ్చలేని, విధేయత, విశ్వాసపూరితమైన జీవితం జీవించగలగాలి.



63

మత్తయి 7 : 21
ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకములో ప్రవేసింపడు,




64

గాని పరలోకమందున్న నా తండ్రి, చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును.
మత్తయి 7 : 21.
మంచికి చెడుకి మధ్య, క్రీస్తుకు సాతానుకు మధ్య పోరాటమంతా కూడ దేవుని ప్రేమాగుణమును గూర్చియే.



65

ఆ వ్యక్తికి నిదర్శనం లిఖితమైన చట్టమే చిన్న విచిత్రాలే చివరి తీర్పులో అతి ముఖ్యంగా కనిపిస్తాయి.



66

క్రైస్తవులకి తెలిసిన ఆశ్చర్యం గొలిపే కొద్దినిజం ఏమంటే ఇప్పడు తీర్పు జరుగుచున్నదని. ప్రకటన గ్రంథం మనకి ఇప్పడు తీర్పుజరుగుచున్నదని విశద పరుస్తున్నది.



67


అందుకే యోహాను ప్రకటన గ్రంథం ఆఖరి అధ్యాయాలలో లోకానికి చివరి వెచ్చరికను, మరియు ఆహ్వానాన్ని ఈ మాటలలో చెపుతున్నాడు.



68


వచనం ప్రకటన 14 : 6, 7. అప్పడు ఆకాశ మధ్యమున ఎగురుచున్న వేరొక దూతను నేను చూచితిని.

# 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ




69

భూనివాసులకు ప్రకటించునట్లు నిత్య సువార్తను కలిగి యున్నది.




70

ప్రతి రాజ్యమునకును ప్రతి
వంశమునకు ప్రతి భాషవారికి ప్రతి ప్రజలకు.



71

మీరు దేవునికి భయపడుడి ఆయనను మహిమ పరచుడి ఆయన తీర్పు తీర్చు ఘడియ వచ్చినది.



72

ఆకాశమును భూమిని సముద్రమును జలధారలను కలుగజేసిన వానికే నమస్కారము చేయుడి అని చెప్పెను.




73

ఈ వాక్యములో తీర్పు తీర్చు ఘడియ వస్తుంది అని చెప్పడంలేదు. కాని తీర్పు తీర్చు ఘడియ వచ్చి యున్నది అని చెప్తుంది.



74


మొదిటి దూత వర్త మానంలోని రెండవ భాగం అబద్దపు మత విధానాలనుండి బయటికి రమ్మని పిలుపునిస్తుంది. ఆఖరి భాగం మృగము యొక్క శక్తికి నమస్కారము చేయకుండునట్లు దేవుని ప్రజల్ని హెచ్చరిస్తున్నది ప్రకటన 13



75

ప్రకటన 14 : 9, 10
ఎవడైనను క్రూరమృగము నొసటి యందుగాని, చేతిమీదగాని ఆ ముద్ర వేయించుకొనిన యెడల

# 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ




76

దేవుని ఉగ్రత పాత్రలో పోయబడిన దేవుని కోపమను మద్యమును త్రాగును ప్రకటన 14 : 9, 10

ఇప్పడు త్రిదూత వర్తమానమును అనుసరించు వాక్యమును 14, 15 వచనాల్లో గమనించండి.




77

ప్రకటన 14 : 14, 15

ఇదిగో నేను చూడగా తెల్ల మేఘము కనబడెను మనుష్య కుమారుని పోలిన యొకడు ఆ మేఘముపై కూర్చుండెను.




78

ఆయన శిరస్సు మీద సువర్ణ కిరీటము చేతిలో వాడిగల కొడవలి యుండెను.




79

మరియొక దూత దేవాలయములో నుండి వెడలి వచ్చి గొప్ప స్వరముతో మేఘము మీద కూర్చున్న వానితో చెప్పెను.




80

భూమి పైరు పండియున్నది కోతకోయుము మనెను.




81

భూమి పైరు పండి యున్నది. ప్రకటన 14 : 14, 15




82

భూమి పైరు ఏమిటి? అది లోకపు అంతం కోత క్రీస్తు రెండవ రాకడకు సూచనగా ఉన్నది. యేసు రెండవ రాకడకు ముందు ఏమి జరుగుతుంది? దేవుని తీర్పు రాకడకు సిద్ధంగా ఉన్న వానిని ఆయన తీర్పు ప్రకటన చేస్తున్నది. లోతుగా ఈ విషయం పరీక్షించుకోడాన్కి మనం కొంచెం ఆగాలి. ఆయన తీర్పు ఎప్పడు మొదలైందోనని ఆశ్చర్యపడొచ్చు.


83


దానికి ఆధారము దానియేలు గ్రంథంలో ఉన్నది.



84

దాని 8 : 14 రెండు వేల మూడు వందల దినముల తరువాత ఆలయ పవిత్రతను గూర్చిన తీర్పు తీర్చబడును.


ఇది పరిశుద్ధ గ్రంథంలో దీర్ఘమైన ప్రవచనం.


85

యెహెజ్కేలు 4 : 6 ప్రవచనంలో ఒక రోజు ఒక సంవత్సరానికి సూచనగా ఉంది.

యెహేజ్కేలు 4 : 6 సంవత్సర మొకటి ఒక దినము చొప్పున నిర్ణయించి యున్నారు.

కాబట్టి 2300 దినములు అనగా 2300 సంవత్సరాలు.



86

దానియేలు 7, 8, 9, అధ్యాయాలో ఉన్న ప్రవచనాల సంక్షిప్త భాగం 2300 సంవత్సరాలు



87


ప్రభువు యొక్క బాప్తిస్మము మరణముల తారీఖును ఈ ప్రవచనం తప్పనిసరిగా సూచిస్తున్నది. తీర్పు ఎప్పుడు మొదలౌతుందో కూడ చెప్తుంది.



88

అహష్వేరోషు రాజుకాలంలో యెరుషలేమును తిరిగి కట్టమని ఆజ్ఞ జారి చేసినపుడు ఈ 2300 వ్రచనదినాలు ప్రారంభమయ్యాయి.

ఇశ్రాయిలు 70 సంవత్సరాలు బబులోను దాసత్వంలో ఉండి వారు ప్రేమించిన యెరుషలేము నగరాన్ని పున:నిర్మాణం జేయడానికి ఆశతో ఎదురు చూస్తారు.


89

ఆఖరికి క్రీ. పూ. 457 లో యెరుషలేము కట్టమని రాజు ఆజ్ఞ ఇచ్చాడు. అప్పటి నుండి 2300 సంవత్సరాల ప్రవచనం ముగిసింది. మరల వచనంలోకి వద్దాం. 2300 దినములు అనగా 2300 నిజమైన సంవత్సరాల తరువాత ఆలయ పవిత్రత జరుగును. ఈ ప్రవచనం 1844 లో ఆలయ పవిత్రత తీర్పు ప్రారంభమైనది. తీర్పు అంటే ఏమిటి?

9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ

# 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ



90

1844 లో దేవుని తీర్పు తీర్చు ఘడియ మొదలైందని పరిశుద్ధం చెప్తుంది. గడియారం గంటకొట్టింది. 2300 దినము తరువాత జరిగే ఆలయ పవిత్రతకు తీర్పుకు సంబంధం ఏమిటి?




91

ఆలయ పవిత్రత అంటే ఏమిటి?
దానికి తీర్పుకి సంబంధం ఏమిటి?
రెండు గుడారాలు ఉన్నట్లు పరిశుద్ధ గ్రంథం చెప్తుంది.


92

పురాతన ఇశ్రాయేలీయులు అను దినము గుడారానికి వారు బలులు తెచ్చేవారు.


93

వారు పాపాలు ఒప్పుకొని దేవుని కుమారుడైన యేసు బలికి సూచనయైన గొర్ఱె పిల్లను విశ్వాసంతో బలియిచ్చేవారు.


94

ఈ రోజు మనం పాపంజేస్తే క్షమించమని దేవున్ని అడుగుతాం. ఎందుకంటే యేసు మన స్థానంలో పాపక్రమధనంగా చనిపోయాడు.


95

అయితే కల్వరికి ముందు వారి బలివైపు చూడ్డానికి ఎవరికి నిజమైన బలిలేదు కాబట్టి విశ్వాసంతో భవిష్యత్తులో యేసు బలి కొరకు ఎదురు చూశారు. ఒక కల్మషములేని జంతువును బలిచేయుట ద్వారా వారి పాపాల్ని క్షమించడానికి ఒక రక్షకుడు వచ్చి మనకొరకు బలియై క్షమిస్తాడని నమ్మారు.


96

కాబట్టి యాజకులు ఆలయ తెరమీద బలి పశువు యొక్క రక్తాని ప్రోక్షించుట ద్వారా వార పాపాలు సూచన ప్రాయంగా ఆలయానికి బదిలీ అయ్యాయి.

# 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ






97

ఆలయ పవిత్రత లేక ప్రాయశ్చిత్త దినము అను పవిత్ర దినం సంవత్సరానికి ఒకసారి ఇశ్రాయేలీలు పాటించేవారు

ఇశ్రాయేలీలులకు ఆ దినం తీర్పు దినం.


98

ప్రాయశ్చిత్త దినానికి పదిరోజుల ముందు బూర వూదేవారు. వారు జీవితాల్ని పరిక్షించు కోవడానికి జీవితాల్ని సరిజేసుకోడానికి సమయం వచ్చె అది అన్నట్లు బూర వూదేవారు. ఎవరైతే వారి జీవితాల్ని పరీక్షించుకొనరో వారు సంఘ బహిష్కరణ చేయబడేవారు.



99

ఆ దినమున యాజకుడు మీనిమిత్తము ప్రాయశ్చిత్తము చేసి మిమ్ములను పవిత్ర పరుచును.




100

దేవుని యెదుట సమస్త పాపములనుండి పవిత్రులగునట్లు లేవీకాండము 16 : 3౦


101


ఇహలోక గుడారపు సేవ పరలోకంలో మన ప్రధాన యాజకుడైన క్రీస్తు ఉన్న గుడారమునకు నమూన.



102

హెబ్రీ 8 : 1, 2

పరలోకమందు మహామహుని కుడి పార్శ్వమున ఆసీనుడైన అట్టి ప్రధాన యాజకుడు మనకు ఒకడున్నాడు అని పౌలు చెప్తున్నాడు.



103

మనుష్యులు కాక దేవుడే స్థాపించిన నిజమైన గుడారపు పరిచారకుడు.

హెబ్రీ 8 : 1, 2

# 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ



104

**హెబ్రీ 9 : 11, 12, 24**

మళ్ళీ ఈ రచనల్లో కూడ ప్రధాన యాజకుడుగా వచ్చిన క్రీస్తు అని ఉన్నది.




105

తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధ ఆలయములో ప్రవేశించెను.




106

మనకొరకు నిత్యమైన విమోచన సంపాదించెను.




107

హస్త కృత్యము కాని గుడారములో క్రీస్తు ప్రవేశించెను.



108

పరిశుద్ధ స్థలమును పోలిన గుడారములో కాక పరలోకమందే ప్రవేశించెను.



109

దేవుని సముఖమందు కనబడుటకు మన నిమిత్తము.

**హెబ్రీ 9 : 11, 12, 24**

క్రీస్తు యొక్క కల్వరి యాగము మనందరికి సంపూర్ణమైన అపరాధ పరిహార (ప్రాయశ్చిత్త) బలి అయ్యింది.



110

**హెబ్రీ 7 : 25**

తన ద్వారా దేవుని యొద్దకు వచ్చువారిన ప్రక్షమున రక్షించుటకు శక్తిమంతుడైయున్నాడు.



111

విజ్ఞాపన జేయుటకు జీవించుచున్నాడు.
హెబ్రీ 7 : 25 నిజమైన గుడారము ఆలయము పరలోకంలో ఉంది. భూమ్మీద జరిగేది రక్షణ ప్రణాలికలలో భాగంగా పరలోకంలో జరిగేదాని పద్ధతే మరణమై నున్న గొఱ్ఱెపిల్ల యేసు మన ప్రధాన యాజకుడు. యేసు మన ప్రధాన యాజకునిగా సంవత్సరానికొకసార అతి పరిశుద్ధ స్థలములములోకి ప్రవేశించాడు. కాబట్టి కడవరి కాలంలో తీర్పు తీర్చడానికి అతి పరిశుద్ధ స్థలంలోకి ప్రవేశించాడు.




112

మత్తయి 10 : 32, 33
క్రీస్తు యెడల మనకున్న ఐక్యత భావమే మనలను నిత్యగమ్యానికి నడిపిస్తుంది. క్రీస్తు మనకు చెందినవాడు. మనల్ని రక్షించడానికి తాను చేయగలిగిందంతా చేస్తున్నాడు. అందుకని మనుష్యుల యెదుట నన్ను ఎవడు ఒప్పకొనునో వానిని.



113

పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును ఒప్పకొందును.



114

మనుష్యుల యెదట నన్ను ఒప్పకొనని వానిని పరలోక మందున్న తండ్రి యెదుట నేనును ఒప్పకొనను.
మత్తయి 10 : 32, 33


115


తీర్పులో మీరు ఒక్కడే నిలబడనవలెదు. క్రీస్తును మనము ఒప్పకొనిన యెడల తండ్రి ముందు మనల్ని ఆయన ఒప్పకుంటారు. మనము క్రీస్తు వారమైతే ఆయనే మన ఉత్తరవాది. యేసు ద్వారా దేవున యెదుట ఎన్నడూ పాపంచేయని వారిగా నిలబడతాం.


116

మన జీవిత పట్టీలు రక్షకుని పాపరహిత జీవితాన్ని చూపెడతాము.
కాబట్టి స్నేహితుడా పూర్ణ హృదయంతో పూర్ణాత్మతో దేవుని వెంబండించువారు. తీర్పు దినం గూర్చి భయపడనవసరంలేదు. ఒప్పకొనిన ప్రతి పాపాన్ని కప్పడానికి క్రీస్తు తాను కార్చిన రక్తమును సమర్పిస్తాడు.

9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ

## 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ


117

**యోహాను 1 : 7**

యేసు క్రీస్తు రక్తము సమస్త పాపముల నుండి పవిత్రులనుగా చేయును.



118

మనం ఇహలోకపు ఆఖరి ఘడియల్లో జీవిస్తున్నాం. గమన తీర్పు పరలోక న్యాయస్థానములో 1844 నుండి జరుగుతుంది.



119

భూమ్మీద మొట్ట మొదటి చనిపోయిన నరుడు నీతి మంతుడైన హేబేలుతో ఈ తీర్పు మొదలయ్యింది.


120

**1 పేతురు 4 :17**


పేతురు వ్రాసున్నారు తీర్పు దేవుని ఇంటి ఎదుట ఆరంభమగు కాలము వచ్చి యున్నది . అంటే దేవుని బిడ్డలమని చెప్పుకొనిన వారితో తీర్పు మొదలవుతుంది.


121

న్యాయస్థానములో హేబేలు తీర్పుదినాన్ని మన కనులారా చూడగలము. ఆయన కేసు న్యాయ సభలోకి వచ్చును. దేవుడు హేబేలు నీతి జీవితాన్ని చూస్తాడు. అయితే హేబేలు దేవుని గొఱ్ఱెపిల్ల మరణాన్ని అంగీకరించినట్లు వ్రాయబడి ఉంటుంది.


122

హేబేలు చేసిన ఆఖరి కార్య బల్యర్పణ ఈ అర్పణ రానున్న రక్షకుణ్ణి చూపిస్తుంది. క్రీస్తు జీవితం ఆయన పేరున నమోదు చేయబడుతుంది. క్రీస్తు రక్తం చేత అతని పాపాలన్నీ కప్పబడ్డాయి.


123

హేబేలు ఉత్తరవాది అయినా యేసు మేకులు కొట్టబడిన చేతులు చాపి తండ్రి నా రక్తము హేబేలు పేరు జీవగ్రంథములో ఉంటుంది. అని యేసు చెప్పినపుడు దేవదూతల సమూహము ఉత్సహానందం మీరు వినలేరా క్రీస్తు వాగ్దానం చేసిన విధంగా అతని పేరు ఇంకా అక్కడే ఉంది.

# 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ



124


ప్రకటన 3 : 5

జయించువాడు తెల్లని వస్త్రములు ధరించికొనును.



125

జీవ గ్రంధములోనుండి అతని పేరెంత మాత్రమును తుడుపు పెట్టను.



126

నా తండ్రి యెదుటను దేవదూతల యెదుటను అతని పేరు ఒప్పుకొందును.


127


యూదా ఇస్కరియోరు పేరు కూడ పరలోక సభలో ప్రస్తావనొచ్చింది యూదా క్రీస్తు శిష్యులలో ఒకడుగా ఆయన్ని వెంబండించాడు. అతడంత చెడ్డవాడు కాడు. కాని అతని జీవితం తగినట్లుగా లేదు. క్రీస్తును ఉన్నతంగా ప్రేమించలేదు


128

కొన్ని సార్లు క్రీస్తువైపుకు ఆకరితుడయ్యాడు కాని ఒక బలహీనత మహా బలహీనతకు ద్వారా ప్రభువు 30 వెండి నాణెములకు అమ్మునంత వరకు తెచ్చింది. తరువాత వేధనతో తన్నతాను ఉరిదీసుకున్నాడు.



129

యేసు యూదాను ప్రేమించాడు ప్రభు రాత్రి భోజన వినయసంస్కారంలోను యూదాకాళ్ళు కడగడానికి కూడ క్రీస్తువంగాడు ఆ గర్వపు హృదయం ముట్టాలని క్రీస్తు ఆశించాడు. తీర్పు రోజు యూదా ప్రక్కన తను ఉత్తరవాదిగా నిలబడాని క్రీస్తు ఆశించాడు.


130

అయితే యూదా వెనదిరిగాడు. యేసు యూదా పేరు అవలోకన జేయడు ఎంత విచారకరము. మన స్వనీతి తీర్పు ఎందుకు కొరగాదు. వినండి.

# 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ




131

యెషయా 64 : 6
మేమందరము అపవిత్రుల వంటి వారమైతిమి. మా నీతి క్రియలన్నియు మురకి గుడ్డవలె నాయెను.


132

క్రీస్తును తమ జీవితంలో ప్రథమునిగా చేసుకొనిన వారే
ఆయన నీతి వస్త్రాన్ని ధరిస్తారు. అది లేకుండ ఎవరూ న్యాయవిమర్శలో నిర్ధోషులుగా తీర్పు తీర్చబడరు. జీవగ్రంథంలో నుండి యూదా పేరు తుడిచి వేయబడింది.



133

మనం నివసించే కాలం పవిత్రమైంది. ఇశ్రాయేలీయుల వలె మనం మన జీవితాన్ని పరిక్షించుకోవాలి. యేసు యెడల మన సమర్పణను కాపాడుకోవాలి. త్వరలో కృపకాలం ముగుస్తుంది
ఆజ్ఞ జారి అవుతుంది.



134

ప్రకటన 22 : 11 అన్యాయము చేయువాడు ఇంకా అన్యాయమే చేయనిమ్ము. అపవిత్రుడైన వాడు ఇంకను అపవిత్రునగానే యుండనిమ్ము. ఆ సమయంలో మన యందు నిలిచిన దేవుని కృప, క్షమాపణలు వెనక్కి తీసుకొనబడతాయి. క్రీస్తును తమ రక్షకునిగా అంగీకరించని వారినోట అతి దు:ఖకరమైన మాటలు వస్తాయి.



135

యిర్మీ 8 : 2౦
కొత్త కాలము గతించి యున్నది. గ్రీష్మ కాలము జరిగి పోయెను మనము రక్షణ నొందకయే యున్నామని చెప్పదురు.
అప్పడు యేసు భూమికి తిరిగి వస్తాడు.



136

ప్రకటన 22 : 12
ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను వాని క్రియ చొప్పున ప్రతి వానికిచ్చుటకు నేను సిద్ధ పరచిన జీతము నా యొద్ద ఉన్నది.


137

స్నేహితుడా యేసు న్యాయవిమర్శలో మన ఉత్తర వాదిగా నుండగోరుచున్నాడు. కల్వరి బలి త్యాగము నీవు అంగీకరించాలని కోరుచున్నాడు. నీ పాపాలు ఆయన తుడిచివేయునట్లు నీవు నీ పాపాల్ని ఒప్పకోవాలని కోరుచున్నాడు నీ పేరు జీవగ్రంథములో వ్రాయబడియుండాలని ఎదురు చూస్తున్నాడు. పరిశుద్ధ పట్టణంలోనికి వీరు వెళ్ళతారో ఎవరు వెళ్ళలేరని యోహాను వర్ణిస్తున్నాడు.

# 9 - తీర్పుని నమ్మకంతో ఎదుర్కొంటూ



138

**ప్రకటన 21 : 27**

**నిషిద్ధమైనదేదైనను అసహ్యమైన దానిని జరిగించు వాడైనను దానిలోకి ప్రవేశించనే ప్రవేశింపరు.**



139


143

అపోస్తలుల కార్యములు 13 : 42, 44
వారు సమాజమందిరములో నుండి వెళ్లుచుండగా ఈ మాటలను మరుసటి విశ్రాంతి దినమున తమతో చెప్పవలెనని జనులు వేడుకొనిరి.



144

మరుసటి విశ్రాంతి దినమున దాదాపుగా ఆ పట్టణమంతయు దేవుని వాక్యము వినుటకు కూడివచ్చెను.
అపోస్తలుల కార్యములు 13 : 42, 44

# 11 - కొంత మంచి కొరకే మనం సృష్టించబడియన్నాము.




145

ఇది నిజము పౌలు 84 సబ్బాతు దినమునములు గడిపెనని అపోస్తలుల కార్యములలో వ్రాయబడెను.




146

సబ్బాతు ఒక బంగారు దారములా
ఆదికాండము నుండి ప్రకటన వరకు నడిపిస్తుంది, క్రీస్తుప్రభు రెండవరాకడ కొరకు సిద్ధపరుస్తుంది.




147

ప్రకటన 14 : 12
దేవుని ఆజ్ఞలను యేసును గూర్చిన విశ్వాసమును గైకొనుచున్న పరిశుద్ధుల ఓర్పు ఇందులో కనబడును.




148

యోహాను 14 : 15
క్రీస్తుప్రభు చెప్పాడు
మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు. సబ్బాతు దినము జ్ఞాపకముంచుకొనవలెనని ఒక ఆజ్ఞ చెప్పచున్నది.




149

మనము ఎక్కడ నుండి వచ్చాము, మనలను ఎవరు సృష్టించారు, మన చుట్టు ఉండువారు తెలుసుకొనునట్లు మన సృష్టికర్త ఏడవ దిన సబ్బాతును ఆరాధించవలెను.




150

మనము ప్రతివారము సబ్బాతును ఆచరిస్తే, మనము ఎవరము అనే ఆలోచన అవసరం లేదు - ఆయన ఈ ప్రపంచమునకు రాజు, మనము ఆయన కుమారులము, కుమార్తెలము.



151

ఇక్కడకు ఎలాగు వచ్చామనే
ఆలోచన అవసరం లేదు దేవునికి మనము అవసరం ఎందుచేత
ఆయన మనలను సృజించెను.

# 11 - కొంత మంచి కొరకే మనం సృష్టించబడియున్నాము.


152

ఆ ప్రభువే మనలను సబ్బాతు జ్ఞాపకముంచుకొనుమని ఈ రాత్రి తన చేతులను చాపియున్నాడు, నీ పాపముల కొరకు గాయములైన చేతులతో నన్ను వెంబడించు అని దీనముగా పిలుస్తున్నాడు.



153

నీవు నీ సృష్టకర్తను అనుసరిస్తావా?
ఆయన నీకొరకు సబ్బాతుదినము ఏర్పరచాడు.
ఆ దినము ఒక ఆజ్ఞగా ఆచరిస్తావా? ఇకనుండి ప్రతివారు 7 వ దినము వచ్చు సబ్బాతును నీవు గైకొందువా?
ఏడవ దినవ సబ్బాతు దినము ఆ దినము క్రీస్తు ప్రభువు,
ఆయన శిష్యులు సృష్టికర్తను
ఆరాధించారు. నీవు క్రీస్తు ప్రభువు మాదిరిగా ఆచరిస్తావా?


154

సబ్బాతు కాకుండ ఏ దినమైతే ఏముందని అంటున్నావా స్నేహితుడా?
క్రీస్తు ప్రభు అనుసరించిన మార్గము మనము అనుసరించాలి.
ఆదాము అవ్వలు మెదటిగా సబ్బాతు దేవుని ఆజ్ఞప్రకారము ఏదెనులో ఆరాధించారు. సబ్బాతు దినము పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము యెషయా, యిర్మీయా, దానియేలు పాత నిబంధన కాలములో సబ్బాతును
ఆచరించారు.
పేతురు, యాకోబు యోహాను
ఆ సబ్బాతున సృష్టికర్తను
ఆరాధించారు. ప్రకటన గ్రంథము ప్రకారము లోక చివరి కాలపు ప్రజలు దేవుని ఆజ్ఞలు గైకొనాలి. నీవు ఈ విధముగా చెప్పగలవా, అవును ప్రభువా, నేను నీతో నిలువ బడి, నేను, నీకు ప్రథమ స్థానమిస్తాను.
నా జీవితాంతము నిన్ను అనుసరిస్తాను. ఇది నీకొరకైతే నీవు చేతులు పైకి ఎత్తిన యెడల ప్రార్థిస్తాను.



1

ఇది నీకు జరగకుండ చూచుకొనుము.


2

కల్పితకథలకు త్వరగా మోసపోతారు. ఉదాహరణకు క్రీ.పూ. 350 వ గ్రీసు వేదాంతవక్త అరిస్టాటిల్ సాలెపురుగునకు ఆరు కాళ్ళు ఉన్నవని చెప్పాడు. అప్పటినుండి ఇప్పటి శతాబ్దము వరకు ఆరు కాళ్లని నమ్మారు. ఎవ్వరు దాని కాళ్ల లెక్కపెట్టి అరిస్టాటిల్‌ను తప్పు పట్టలేదు. ఎందుచేత ఆమనగొప్ప జీవశాస్త్ర, జంతు శాస్త్రజ్ఞుడు గనుక. సాలే పురుగు జాగ్రత్తగా పరీక్ష చేస్తె, ఎన్ని కాళ్ళు వుంటాయి. ఎనిమిది కాళ్లవున్నివి. ఇది కల్పితమైనది చాలా శతాబ్ద ములు ఈ సత్యమును గుర్తించలేదు. అయితే లేమార్గు పరీక్షించి చెప్పే వరకు లోకము గుడ్డిగా నమ్మింది.


3

ఇతర మత కల్పిత కథలు క్రైస్తవ సంఘములోనికి వచ్చాయి. ఇచ్చట మనము సాలేపురుగునకు కాళ్లు లేక ఎనిమిది కాళ్ల విషయము జాగ్రత్తపడాలి. మిలియను ప్రజలు మొదటి దినమును బైబిలు సబ్బాతు విశ్వసించుచున్నారు. గత సభలో ఏడవ దినము శనివారము దేవుని విశ్రాంతి దినమని తెలుసుకొన్నాము.
గత 2000 సంవత్సరములు తప్పగా సాలెపురుగుకి ఆరు కాళ్ల వున్నవని గుడ్డిగా నమ్మారు. అదే విధముగా మిలియన్ల ప్రజలు కల్పిత సబ్బాతు ఆరాధిస్తున్నారు. మీరు ఈ కూటములకు వచ్చి బైబిలు సత్యములు తెలుసుకోవాలన్న ఆశ గొప్పది. మా క్రైస్తవ నాయకులు బోధించే వాటిని కాదు. బైబిలులో దేవుడు ఏమి చెప్పచున్నదో అదిప్రాముఖ్యము.



4

వారమునకు ఒక ప్రత్యేక దినము దేవుడిచ్చాడు అది సబ్బాతు దినము. ఆ రోజు మనము దేవుని ఆరాధించాలి. సృష్టికర్తను జ్ఞాపకము చేసుకోవాలి. సబ్బాతు ఇతర దినములాంటిది కాదు.ఈ ప్రపంచమంతము వరకు సబ్బాతు కాపాడాలి. మనము సృష్టికర్తతో పరలోకములో ఉన్నప్పుడు ఆయనతో సబ్బాతు ఆరాధిస్తాము.


5

ఈ ప్రపంచములో ఎక్కడ చూసిన చాలమంది మనము చూసే ప్రతి వారు ఏడవ దినమున దేవుని ఆరాధించుటలేదు.

12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.

# 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు·



6

చాలామంది బైబిలులో ఉన్న దేవుని ఆరాధించుటలేదు, అయితే ఇతర దేవుళ్లని ఆరాధిస్తున్నారు·




7

ఆయన ఏర్పాటు చేసిన పరిశుద్ధ దినమున ప్రజలు ఆరాధించకుండ, వేరొక దినము తమకొరకు ఏర్పాటు చేసుకొని వ్యర్థముగా ఆరాధిస్తున్నారు· అది ఏమిటి? ఇది దేవుని దినము కాదు, ఏడవ దినము సబ్బాతు దినము· దేవుడు దినమును మార్చెనా? ఇతర్లు ఎవరైన మార్చరా? ఎందుకు చాలా మంది వేరొక దినాన్ని ఆరాధిస్తున్నారు· అనగా ఆదివారము·



8

బైబిలులో దేవుని ఆజ్ఞలను గూర్చి చెప్పచున్నట్లు తెలుసుకొన్నాము· దేవుడు ఈ భూమి మీదనున్న వారందరికి గుర్తు ఇచ్చాడు· అది చాల ప్రాముఖ్యమైన గుర్తు·




9

యెహెజ్కేలు 20 : 12, 20




10

యెహోవానగు నేనే వారిని పవిత్ర పరచువాడనని వారు తెలిసికొనవలెను·



11

నా విశ్రాంతి దినములు నాకును మీకును మధ్యను సూచనగా ఉండును·



12

నేను మీ దేవుడనైన యెహోవానని మీరు తెలిసికొనవలెను·

# 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.



13

బైబిల్లో మొదటినుండి చివరవరకు దేవుడు సబ్బాతును వారమునకు ఏడవ దినముగా స్థాపించెనని నిజముగా రుజువు పర్చుచున్నది.
బైబిలులో ఎక్కడ కూడ ఆరాధన దినము లేక సబ్బాతు మార్చినట్లు వ్రాయబడలేదు.
విశ్రాంతి మీకును నాకును మధ్య గుర్తుగా నన్నదిని చెప్పెను.



14

దేవుని వాక్యమునుండి, ఈ వర్తమానములు ఒకసారి తిరిగి పరీక్ష చేస్తాము. దేవుడు సృష్టిని మానవుని సంపూర్తి చేసిన తరువాత ఆయన సబ్బాతును ఏర్పాటు చేసెను.



15

ప్రపంచ భూమి చరిత్ర అంతటిలో మొదటి వారములో ఏడవ దినము సృష్టికి జ్ఞాపకార్థముగా చేసెను.



16

దేవుడు సినాయి పర్వతము మీద పది ఆజ్ఞలలో సబ్బాతు ఆజ్ఞ ఇశ్రాయేలీయుల హృదయములో ఉంచి యున్నాడు.



17

ఈ ఆజ్ఞ ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకొనమని దేవుడు మానవునికి చెప్పాడు. తానంతట అదే ఉనికిలోనికి రాలేదు.


18

ఆయన భూమిని ఆరు దినములలో సృజించి, మనుష్యులను ఏడవ దినము ఆచరించమని చెప్పెను.


19

ఆయన ఏడవ దినమున
విశ్రమించెను. ఈ ఆజ్ఞలను ఏదినము తీసివేయకూడదు, కలుపకూడదని దేవుడు మోషేకు ఆజ్ఞాపించెను.

12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.

## 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.



20

ద్వితీయోపదేశకాండము 4 : 2
నేను మీ కాజ్ఞాపించిన మాటతో దేనిని కలుపకూడదు, దానిలో నుండి దేనిని తిసివేయుకూడదు.



21

మీ దేవుడైన యెహోవా ఇచ్చిన ఆజ్ఞలను మీకాజ్ఞాపించుచున్నాను.
ద్వీతి 4 : 2 లో దేవుడు ఈ విధముగా చెప్పాడుకూడ




22

కీర్తనలు 89 : 34
నా నిబంధనను నేను రద్దుపరచును నా పెదవుల గుండా బయలు వెళ్లిన మాటను మార్చను.


23

సీనాయి పర్వతము మీద ఇచ్చిన ధర్మ శాస్త్రమును ఆయన గౌరవించాడు. ఆయన కొండ మీద ప్రసంగములో ధర్మ శాస్త్రమును కొట్టివేయుటకు రాలేదు. నెరవేర్చుటకు వచ్చితినని చెప్పెను.




24

మత్తయి 5 : 17-19
ఈ మాటలు గమనించండి. ధర్మ శాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయ వచ్చితినని తలంచ వద్దు, నెరవేర్చుటకే గాని కొట్టివేయటకు నేను రాలేదు.




25

నిశ్చయముగా ఆకాశముయు భూమియు గతించి పోయిననేగాని



26

ధర్మ శాస్త్రమంతము నేరవేరు వరకు దాని నుండి యొక పొల్లయినను తప్పిపోదు.



27

కాబట్టి యీ ఆజ్ఞలలో అల్పమైన యొక దానినైనను మార్చి, అలాగు బోధించువాడెవడో

# 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.



28

వాడు పరలోక రాజ్యములో మిగుల అల్పుడనబడును.

మత్తయి 5 : 17 - 19

ఆయన పరిశుద్ధ పెదవుల నుండి పది ఆజ్ఞలను తన ప్రజలకిచ్చినపుడు, ఆ ఆజ్ఞలు ఏమార్పు లేక సరిచేయుట చేయకూడదు.


---


29

ప్రపంచ చరిత్రలో ప్రభువు ఆయన తండ్రి పవిత్ర దినము వారములో ఏడవ దినము చేసి గౌరవించారు.

ఆ ప్రభువే ఆ దినమునకు మాదిరిగా ఉన్నాడు.

---




30

లూకా 4 : 16

తరువాత ఆయన తన వాడక చొప్పన, తాను పెరిగిన నజరేతునకు వచ్చెను.

---



31

విశ్రాంతి దినమందు సమాజమందిరములోనికి వెళ్లి చదువుటకై నిలుచుండగా


లూకా 4 : 16

---


32

మతాధికారులు క్రీస్తుతో నీ శిష్యులు సబ్బాతు మీరుచున్నారని చెప్పినప్పుడు ప్రభు నేను సబ్బాతుకు ప్రభువుననెను.


---



33

మార్కు 2 : 27, 28  విశ్రాంతి దినము మనుష్యుల కొరకే నియమింపబడెనుగాని మనుష్యులు విశ్రాంతి దినముకొరకు నియమింపబడలేదు.

---



34

అందువలన మనుష్యకుమారుడు విశ్రాంతి దినమునకు ప్రభువైయున్నాడని వారితో చెప్పెను.

మార్కు 2 : 27, 28

## 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.


35

క్రీస్తు ప్రభు మాత్రమే సబ్బాతును గౌరవించటం గాదు తన శిష్యులు సబ్బాతును పరిశుద్ధముగా ఎల్లప్పుడు
ఆరాధించమని ప్రార్థనపూర్వకముగా చెప్పాడు.



36

ఈ విన్నపము మత్తయి 24 : 20 నందు కనుగొనగలము. కాబట్టి మీరు పారి పోవుట చలికాలమందైనను విశ్రాంతి దినమందైనను సంభవింపకుండ ప్రార్థించుడి.


37

ఇక్కడ క్రీస్తు వారు తన్ను అంగీకరించిన వారిని గురించి మాట్లాడుచూ,
యెరూషలేము నుండి పారిపోవుటను చెప్పచున్నాడు.



38

క్రీ.శ. 70 సం. రోమా ప్రభుత్వము ద్వారా నాశనము చేయ్యబడుట


39

ఆయన సిలువ వేయబడిన పిదప ఆయన అనుచరులు సబ్బాతును అచరించుచు గౌరవించవలెనని ఆయనకోరిక.



40

3500 సం. క్రీతము నుండి. ఈ పూర్వకులైన యుదులు ఐగుప్తు దేశమునుండి వచ్చినప్పటినుండి సబ్బాతును ఏడవ దినమున
ఆచరించుచుండిరి. ప్రపంచములో వారెక్కడ వున్నప్పటికైనను దేవుడు ప్రత్యేకపరచిన విధముగా శనివారము ఏడవదినమున సబ్బాతుగా ఆచరించిరి.


41

బైబిలు గ్రంథము ఒక్కటి మనకు ఆధారమయ్యినప్పటికిని  ఏడవదినము ఎందుకు సబ్బాతు దినమును తెలుసుకొనగలము. సిలువ వివరములు పరికించినచో లూక గ్రంథము చాలా చక్కగా తెలుపుచున్నవి.
క్రీస్తు శుక్ర వారము సిలువపై మరణించిన పిదప  బైబిలు
ఈ విదముగా చెప్పచున్నది.

## 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు·



42


(లూకా 23 : 54 - 56, 24 : 1)

ఆదినము సిద్ధపరచు దినము, విశ్రాంతి దినారంభము కావచ్చెను·



43

అప్పడు గలలీయానుండి ఆయనతో కూడా వచ్చిన స్త్రీలు వెంట వెళ్లి ఆ సమాధిని, ఆయన దేహము ఏలాగుంచబడెనో చూచిరి·



44

తిరిగివెళ్లి, సుగంద ద్రవ్యములను పరిమళ తైలము సిద్ధపరచి ఆజ్ఞ చొప్పన విశ్రాంతి దినమున తీరికగా ఉండిరి



45

ఆదివారమున తెల్లవారుచుండగా ఆ స్త్రీలు·



46

తాము సిద్ధపరచిన సుగంధ ద్రవ్యములను తీసికొని సమాది యొద్దకు వచ్చిరి·

లూకా 24 : 54 - 56, 24 : 1



47

ఎక్కువ భాగం క్రైస్తవులు మంచి శుక్రవారము అని క్రీస్తు వారి మరణమునకు గుర్తుగాను ఈస్టరు ఆదివారమును క్రీస్తువారి పునరుద్ధానమునకు సూచనగా జరుపుచూ వుంటారు·



48

ఆజ్ఞ ప్రకారము రెండుదినములకు మధ్యనున్నది సబ్బాతుదినము·




49

చాలా సంవత్సరములు గడిచిన తరువాత వ్రాసినప్పటికిన్నీ రచయిత లూకా ఆదివారము వారములో మొదటి దినమని, ఏడవదినము సబ్బాతు దినమనిను వ్రాసెను · బైబిలు గ్రంథము ఈ రెండు దినములు గుర్చి చాలా విపులముగా తెల్పుచున్నది·

12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు·

## 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు·


50

నిజము చెప్పాలంటె, ఆపోస్తలులు సిలువ తరువాత అనేక సంవత్సరములు సబ్బాతు పాటించి ప్రసంగములు చేయుచు వచ్చిరి·



51

(అపోస్తలుల కార్యములు 13 : 14, 42, 44)
పౌలు వాని సహచరులు వారు అంతియొకయాకు వచ్చినప్పడు వారు దేవాలయములోనికి కూర్చుండిరి, అది సబ్బాతు దినము·




52

అపోస్తలుల కార్యములు 13 : 14 తరువాత భాగము యూదులు సమాజమందిరములో నుండి వెళ్లుచుండగా ,



53

యుదా మతమునకు చెందని వారు ఈ మాటలను మరుసటి విశ్రాంతి దినమున తమతో చెప్పవలెనని వేడుకొనిరి·




54

మరుసటి విశ్రాంతి దినమున దాదాపుగా ఆ పట్టణమంతయు దేవుని వాక్యము వినుటకు కూడి వచ్చెను·
అపోస్తలుల కార్యములు 13 : 44, 42, 43
ప్రతి సబ్బాతునందు సమాజ మందిరమునందు ఆరాధించుట పౌలు యొక్క ఆచారము
.



55


(అ·కా· 18 : 4)
ప్రతి విశ్రాంతి దినమందున సమాజ మందిరములో తర్కించుచు యూదులను, గ్రీకు దేశస్తులను ఒప్పించుచునుండెను·
పైనున్న బైబిలు వాక్యములను బట్టి చూచినట్లయితే ఎవ్వరైనను సరె, క్రీస్తుప్రభు గానీ, ఆయన శిష్యులుగాని సబ్బాతు దినమును మార్చలేదని తెలియుచున్నది· అటువంటి మార్పు కలిగినదని బైబిలు గ్రంథమందు ఎక్కడ కూడా వ్రాయబడలేదు·




56

నూతన నిబంధన గ్రంథ రచయితలెవ్వరు కూడా సబ్బాతు దినము మార్చినట్లు తెలుపలేదు· ఆట్టి మార్పు జరిగినట్లయ్యినచో నూతన నిబంధనంతటిలో చాలా బాహ్యమున తెలియపర్చబడి ఉండేది·

# 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.


57


(కీర్తనలు 89 : 34)
దేవుని ధర్మ శాస్త్రము మార్చలేదు. ఎవ్వరైనను ఆయన ధర్మ శాస్త్రమును మార్చుటకు శక్తిలేదు. ఆది వారమును
ఆరాధించెడి జ్ఞానులు సైతము ఇది సత్యమని ఒప్పుకున్నారు.


58

కతోలికుల కార్డినల్ జేమ్స్ గిబ్బన్ ఈ విధముగా వ్రాసిరి.
ఆదికాండము నుండి ప్రకటన వరకూ చదివిననుగాని,
ఆదివారము పవిత్రపరచబడినదన్న మాట ఒక్కసారైనను కనుగొనలేము.


59

దైవవాక్యము నొక్కి చెప్పదేమనగా మతపరమైన శనివార ఆచరణ మన పితరుల విశ్వాసము 111, 112 పుటలు


60


క్లోవిస్ జీ. చప్పల్, మతడిస్ట్, మనము మొదటి దినమును అనగా ఏడవ దినమునకు బదులుగా ఆచరించె ఆచరణ, సాధారణమైన ఆజ్ఞలపై
ఆధారపడి లేనేలేదు అని చెప్పెను


61

ఏడవదినమునుండి, మొదటి దినమునకు మార్చినట్లు దైవ గ్రంథమునందు ఎంత వెదకినను అది నిరర్థకము, నిష్ప్రయోజనము.
జీవనమునకై పది ఆజ్ఞలు, పుట 61.



62

క్రీస్తు ప్రభువు లేక శిష్యులుగాని ఏదినమైనను ఆచరించవచ్చునని చెప్పినట్లు బైబిలు చెప్పట లేదు. దాదాపు అన్ని సంఘములు ప్రపంచ వ్యాప్తముగా ప్రభు రాత్రి భోజనమును ప్రతి సబ్బాతు దినము చాలా విశేషముగా ఆచరించుచున్నారు. అయితే ఆదివారము ఆచరణ ఏవిధముగా మొదలైనదని మీారడగవచ్చు.


63

అయిదవ శతాబ్దమునకు చెందిన సోక్రటీసు స్కోలస్టికస్సు ఈ చరిత్రకారుల దగ్గర నుండి నేర్చుకున్న సత్యములేమనగా

# 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.



64

అయినప్పటికినీ,
అలెగ్జాండ్రీయాలోను, రోమా రాజ్యమందు వున్న సబ్బాతు చాలా పూర్వకాలమునుండి వచ్చుచున్నది కాబట్టి ఆధారమును విడిచి పెట్టుటకు ఇష్టపడలేదు.
సంఘచరిత్ర సి.బి.వైనస్ గారు వ్రాసిన పుస్తకము
సబ్బాతునుండి ఆదివారమునకు పుట 35

---



65

చరిత్ర మధ్య కాలమందున్న అనేక సంఘములు సెవంత్ డే సబ్బాతును ఆచరించిరని ఇతర క్రైస్తవ చరిత్ర కారులు వ్రాసియుంచిరి. ఈ విషయమును ప్రస్తుత క్రైస్తవలోకము క్రమ రీతిలో బధ్రపరచి యుంచిరి.

---



66

అనేక మంది సంఘ చరిత్రకారులు క్రమేన మార్పు
క్రీ.శ. 70 నుండి 135 క్రీ.శ. ఈ రోజుల్లో ఉద్రిక్తమయిన యూదా మతకలహములను రోమా ప్రభుత్వము అణిచివేసింది..


---



67

క్రైస్తవులు యూదులతో సమానమన్న భయము పుట్టించినందున యూదా మతస్తులను రోమా ప్రభుత్వము అణచివేసింది. యూదులకు క్రైస్తవులకు మధ్య జరిగిన కలహము వలన రోమీయులకు బలము వచ్చినది. యుదా మతమునకు వ్యతిరేకమయిన రచనలు రోమా సామ్రాజ్యమంతట వ్యాపించినవి.
క్రైస్తవులు యూదులతో సమానమని యితరులకు వారి యెడల భయము పుట్టించినందున మరి సబ్బాతు ఆచరణ యూదా మతముతో కూడి యుండటను స్పష్టపరచినందున, అనేక క్రైస్తవులు యూదా మతముతో సంబంధమును క్రమముగా తగ్గించివేసిరి.


---



68

బలమైన గుర్తు ఏమనగా
ఆదివారమును విశ్రాంతిగా
ఆచరించుట ఈ దినములలోనే ప్రభు పునరుత్థాన ఆదివారమునకు సూచించుచు ఉనికిలోనికి తెచ్చిరి.

---



69

క్రైస్తవులను యూదులను వేరు వేరుగా మతములని విడదీయుటకు రోమా ప్రభుత్వము చేసిన ఒక గొప్ప ప్రయత్నము.

# 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.


70

పై విషయము చూచినట్లయిన రోమా సామ్రాజ్యమందు నివసించుచున్న క్రైస్తవులు సబ్బాతు ఆచరించుచున్న క్రైస్తవులు దూరముగా ఉంటూ వచ్చారు.



71

రోమా నగరమునందున్న క్రైస్తవులు, ఎక్కువ భాగము అన్యులు, వారు ముఖ్యముగా దేవుని ఎదురుగ నిలిచి క్రైస్తవ మతములోనికి వచ్చిన వారు. అందుచేత రోమా ప్రభుత్వము వారి దౌర్జన్యమునకు సబ్బాతు ఆచరణమునుండి సులువుగా మారి పోయిరి.



72

రోమా 11 : 13

పౌలు రోమాలోనున్న సంఘమును ఉద్దేశంచి చెప్పినదేమనగా, అన్యజనులగు మీతో మాట్లాడుచున్నాను.


73

ఈ క్రైస్తవులు అన్య మతములనుండి రక్షించబడినవారు.

యూదులంత గట్టిగా సబ్బాతు ఆచరణయందున్న వారు కారు. సబ్బాతు దినమును అవలంభించువారు.



74

అయితే ఆదివారమును మాత్రమే ఏందుకు ఏన్నుకొన్నారు. మరి వారములో ఏ యితర దినమైన ఎందుకు కాకూడదూ? అది చాలా మంచి ప్రశ్న. రోమా రాజ్యమందున్న రోమా క్రైస్తవులు చాలా సంవత్సరములు సూర్యుని దేవునిగా ఆరాధించెడి వారు. ఆ సుర్యారాధన ఆదివారము జరుపుచుండిరి.


75

రోమా చక్రవర్తి సూర్య దేవునితో పోల్చుకొనిరి. సూర్యని ముద్ర వారి కట్టడముల పైన, వారి నాణెముల పైన ముద్రించి వారి ప్రజలను ఆరాధించమని ఒత్తిడి చేసిరి. కొంతమంది తత్వజ్ఞానముగలవారు భక్తిలేని ప్రజలతో కూడినట్లైయితే మేలు జరుగుననుకొనిరి. ఈ విధముగా చేయుట ద్వారా క్రైస్తవ మతము ప్రభలముగా వ్యాపించెను.


76


శతాబ్దముల తరబడి

ఆదివారమును సెలవుదినముగా వాడుచున్నారుకాని, పరశుద్ద దినముకాదు.


తదుపరి రెండు దినములు

పరిశుద్ద దినములుగా మారినవి

# 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.


77

ఈ క్రింది వాక్యములు అపోస్తులుల చట్టము నుండి చదువుదము
అధ్యాయము 23
క్రైస్తవులు  మాత్రమే కాదు అజాగ్రత్త పరులై నెమ్మదిగా క్రమక్రమముగా వారి విశ్వాసమును భగ్నపరచుకొనిరి.


78


అపోస్తలుల సంఘము యొక్క  పవిత్రత స్తిరముగాను పరిశుద్ధముగా నుండెను. అయితే రెండు మూడు తరములు జరిగిన పిదప క్రైస్తవులను చూచినచో.


79


క్రమ క్రమముగా పద్దతులకు లొంగిపోవుటను మత భ్రష్టత్వమును కనబడినవి.


80

మత పద్ధతులు క్రుంగిపోవుట మొట్ట మొదటిగా ఆదివార చట్టము
రోమాన్ చక్రవర్తి కన్స్టంటైన్ అనే ఆయన క్రీ.శ. మార్చి 7, 321 సంవత్సరము


81

తాను అన్యునిగా ఉన్నప్పడు ప్రత్యేక దినమైన సూర్యదినమున తీర్పుతీర్చు చట్టపాలకులు పట్టణములలో జీవించుచున్న ప్రజలు విశ్రాంతి పొందవలెనని తక్కిన వారి అన్ని కార్యాణములు మూసి వేయమని ఆజ్ఞాపించెను.



82

పల్లెలలో నున్న వారు వ్యవసాయము చేసుకొనుచున్నవారు  చట్టరీత్య వారి పనులు యదావిదిగా కొనసాగించు కొనవచ్చు.
క్రైస్తవ సంఘ చరిత్ర సంపుటి 1902, వాల్యూం 3, పుట 380



83

ఆదివార ఆచారణము క్రైస్తవులలో చాలా సన్నిహితముగా చేసిన తరువాయి మెట్టు. లవోదికయ మీటింగులలో ప్రప్రథముగా
ఆదివారము ఆచరించవలెనని చట్టములు అమలులోనికి తెచ్చిరి.

## 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.


84

325 సం. సిల్ విష్టరు, రోమా బిషప్ గారు మొదటి దినమును ప్రభు దినముగా మార్చినారు.
ఎక్లిసియా చరిత్ర, పుట 739
వేరే లవోదికియా మీటింగులందు క్రీ.శ. 364 నందు క్రింది చట్టము అమలు పరిచెరి.


85

క్రైస్తవులు యూదులుగా చెయ్యరాదు (సబ్బాతు ఆచరించి) పనిపాట్లు లేకుండా వుండరాదు. ---కాని ఆ దినమున పనిచెయ్యవలెను.


86


సాధ్యమయ్యినట్లయితే, క్రైస్తవులుగా ప్రభు దినమును ప్రత్యేకముగా సన్మానించవలెను.


87

ఆ దినమున పని చేయ్యరాదు. సంఘ కౌన్సిలుల చరిత్ర,
వాల్యూం 2, పుట 316


88

ఇట్టి చట్టబద్ధమైన మార్పులు జరిగినను, 16వ శతాబ్దమునందు సబ్బాతును గైకొనుచున్న వారుండిరి. సబ్బాతు గైకొనుచున్న వారిపై పోపు గ్రగరి గారు మండిపడిరి.


89

అంత్య క్రీస్తు యొక్క ప్రవక్తలుగా పరిగణింపబడినవారు ఏడవ దినమున పనిచెయ్యరాదనిరి. ఆదివార చట్టము, సి.బి. హైనస్ గారు చెప్పిరి. సబ్బాతునుండి ఆదివారమునకు పుట 43.



90

ఆ దినములలో ఈ రోజులలో మనకు దొరికినట్లు బైబిలు వారికి లేదు. దేవ సిద్ధాంతములు నోటి ద్వారా ఒకరు చెప్పినది ఇంకొకరికి చెప్పకొనుచూ చివరికి అనభిషక్తునకు ఇది వాక్యమా లేక పరంపర్యాచారమా అనిన విషయము విపులముగా తెలియక పోయెను.

12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.

## 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.


91

ఎక్కువమందికి నిజమైన సత్యము క్రీస్తు వారి శిష్యులు స్పష్టముగా తెలుసే సరికి శతాబ్దము గడిచిపోయినవి.



92

దేవుని వాక్యములో చెప్పబడిన కల్పితములను ప్రొటస్టాండు విప్లవకారులు వచ్చి ఈ పారంపర్యచారములు తదితరములను ప్రశ్నించిరి.




93

క్రైస్తవ విప్లవము యొక్క అన్నిటికి నినాదమేమనగా బైబిలు. బైబిలు మాత్రమే మా విశ్వాసమునకు మూలము.


94

హస్, జెరొము వంటి బైబిలునకు నమ్మకముగా నుండినందున వారికి సజీవముగా దహణము చేసిరి.


95


అయితే ఆరవ శతాబ్దము తరువాత సబ్బాతు సత్యము దాదాపు నిద్రలోనికి వెళ్ళినది. శతాబ్దములుగా పారంపర్యచారముల వెనుక దాయబడినది. కొద్ది మంది దైవ వాక్యమును వెతుకుట ప్రారంభించి యుండిరి. వారందరు తరముల వెంబడి వచ్చుచున్నది అంగీకరించిరి. అది నిజమా, అది సత్యమా కాదా? అన్న ప్రశ్నలేనే లేదు

.


# 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.


96

కొన్ని పర్యాయములు ప్రశ్నించకుండగా ఏదైనను సరే ప్రజలు అంగీకరింతురు. శతాబ్ద ముల తరబడి ప్రజలు భూమి, మన విశ్వమునకు కేంద్రమని నమ్మిరి. సూర్యుడు తదీతరమయిన ఉపగ్రహములు భూమి చుట్టు ప్రదక్షణము చేయుచున్నవని నమ్మిరి. కోపర్నికోస్ ఆధునిక శాస్త్రవేత్త ఈ విధమయిన ఆలోచనలను భగ్నపరచి యున్నాడు. ఆయన భూమి కాదు సూర్యుడు విశ్వామునకు కేంద్రము ఆయన సిద్ధాంతమును ఎవరు అడ్డగించిరో తెలుసునా? సంఘనాయకులు, మత పెద్దలు, వారు కేకలు వేసి దేవుని పరలోకమును మీరు మార్చజాలరు. కోపర్నికస్ దేవుని పరమును మార్చలేదు. తరతరాలుగా పాతుకు పోయిన అనాది ఆచారములను, ఎట్టి పునాదులు లేని ఆచారములను బయట పెట్టినాడు. కోపర్నికస్ సత్యమును ప్రకటించినాడు. ఏదైనను అనేక సంవత్సరములుగా నమ్మినంత మాత్రమున అది సత్యముగా మారదు. సబ్బాతు ఎలాగ మార్చబడినది? ఆశ్చర్యకరమయిన ఈ క్రింది వాక్యములు చూడుడి. కెతోలిక్కు అధికారులు సబ్బాతును మార్చుటలో మార్గదర్శులైరి.


97

దైవ సంఘమన్న నెపముతో ప్రాటస్టాంటు సంఘములు ఉనికి లోనికి రాకముందే దాదాపు వెయ్యి సంవత్సరములకు పూర్వమే.


98


శనివారము నుండి

ఆదివారమునకు మార్చి వేసిరి.


క్రైస్తవ సబ్బాతు, 16 వ పుట


99

కన్వర్ కేటకిసమ్‌నుండి ఈ విధముగా చదువుదము.


100


ప్రశ్న : సబ్బాతు దినము ఏది?


101

జవాబు : శనివారము సబ్బాతు దినము.


102

ప్రశ్న : శనివారమునకు బదులు
ఆదివారము ఎందుకు పాటించుచున్నాము?


103

జవాబు --- ఎందుకనగా కెతోలిక్కు సంఘము వారు శనివారము యొక్క పవిత్రతను ఆదివారమునకు మార్చివేసిరి.


104


ఎందుకు అని మీరు అడగవచ్చు. కెతోలిక్కు సంఘము నేనే ఈ మార్పు తీసుకు వచ్చానని ఒప్పకున్న అధికారమును బట్టి అన్న మాటలోనే సగము జవాబు మనకు కనబడుచున్నది.


105


తొలిదిద్దుపాటు కాలముతో, కెతోలిక్కు సంఘము మరియు ప్రోటస్టంట్ సంఘమునకున్న వ్యత్యాసాలు సంప్రదాయాలు, అధికారాలు వాటిని మార్చిన లూథర్ బైబిలు అనుసరించాలని, బైబిలే మూలాధారమని, కెతోలిక్కు సంప్రదాయాల ఎత్తి వేయమన్నాడు.


106

కౌన్సిల్ ఆఫ్ ట్రెంట్‌లో కెతోలిక్కు సంఘము బైబిలు ఆచారాలు లేక సంప్రదాయాలు పాటించాలనే తీర్మాణము చివరకు తీసుకున్నారు. ఈ పరిస్థితిని మార్చిన వ్యక్తి మాటలు హెచ్. హెచ్. హిల్మమన్ గారు రికార్డు చేసారు.


107

చివరకు, ఆకరి కూడికలు కెతోలిక్కులు 18, జనవరి 1562, అన్ని వివాదములు పక్కకు
పెట్టివేసిరి.


108

దీ అర్చ్ బిషప్పగారయిన రెగ్గియోగారు వారిచ్చిన బహిర్గత ప్రసంగమునందు చెప్పినదేమనగా దేవుని వాక్యము కాదు. సంఘ పారంపర్య చారములె అన్నింటి కన్న మిన్న. కానన్ మరియు పారంపర్యచారములు పుట 263.
అయితే బైబిలు పారంపర్యాచారములు ఇతర సిద్దాంతములన్నియు కొట్టివేయచున్నది.

## 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.


109


ఒక ప్రశ్న అడిగియున్నారు.

మీకు గుర్తున్నదా యేసు క్రీస్తువారు ఆయన దినములలోనున్న మతగురువును



110

(మత్తయి 15 : 3, 9 క్రీస్తు వారు అడిగెను, నీ మత పారాంపార్యచారములను బట్టి దేవుని ఆజ్ఞలను ఎందుకు మీరు చున్నారు?




111

ఆయన ఈ విదముగాననెను:

మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు.


మత్తయి 15 : 3, 9.




112

అసలు విషయము చూడగలుగుచున్నదా?

నీవు క్రీస్తుని, బైబిలును అనుకరింతువా లేక మానవుల పారంపర్యాచారాలనా? ఇది కేవలము దినములు సంఖ్యలు మాత్రమే కాదు. నీవెవ్వరికి దాసుడవ్వుదవు. అది అసలు విషయము. యేసు క్రీస్తుకా లేక ఇతర సంస్థలకా?


113


అనేక మంది చాలా అనుభవపరులు చరిత్రకారులు యొక్క రచనలు మనము చూచాము. అయితే ఆధునిక గ్రంధకర్తల వాక్కులను సబ్బాతు మార్పులను గురించిన విషయములు గమనించగలము.



114

ఈ క్రింది వాక్య పునరుత్థాన దినమును గౌరవించుటకు కెతోలిక్కు సంఘము వారు ఆదివారము క్రైస్తవలోకమంతా ప్రార్థింపవలసిన

ఆరాధనదినముగా ఏర్పాటు చెయ్యడమయ్యినది.




115

వేరొక వాక్యములో పరిశుద్ధ కేతరిన్ కెతోలిక్కు సంఘ

సెంటినల్ పేజీ 21, 1995 ఈ విధముగా చెప్పచున్నది.


చాలా ధైర్యముగను గొప్ప తిరుగు బాటులతో కూడిన మార్పు సంఘములో మరెన్నడు జరుగని విషయం మొదటి శతాబ్దములో సంఘమునకు మార్పు తెచ్చారు.

# 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు·



116

సబ్బాతు దినమును శనివారమునుండి
ఆదివారమునకు మార్చినది· --- బైబిలు గ్రంథం మందు వ్రాయబడిన విధానమును బట్టి కాదుగాని సంఘము తనకున్న శక్తిని బట్టి వారి అనుకూలతను బట్టి చేసారు·



117

దైవ వాక్యము మాత్రమే సర్వాధికారము గలది అని అనుకున్న వారు మామూలుగా ఆలోచించి సెవంతు-డే-ఎడ్వంటిస్టు వారిగా మారి శనివారము సబ్బాతుగా ఆచరించుచూ పరిశుద్ధముగాను పవిత్రముగాను పాటించవలెను·



118

దానియేలు గ్రంథమందున్న ప్రవచనలలో దానియేలు 7 : 21 - 25 లో వ్రాయబడిన చిన్న కోమ్మును గురించి దేవుడు దానియేలు ప్రవక్తకు ప్రవచనములో తెలియపరిచాడు·



119

(దానియేలు 7 : 25)
పండుగ కాలములను దేవుని న్యాయపద్దతులను మార్పు చెయ్య పూనుకొనెను· ఆ చక్కనిప్రవచనము ఈ లోకపువాడు· దేవుని చట్టములు మార్చుటకు ప్రయత్నించునవి ముందుగానే చెప్పబడినది· పది ఆజ్ఞలలో సమయమును గూర్చి చెప్పినది సబ్బాతు ఆజ్ఞమాత్రమే·


120

రోమా సంఘము ఈ మార్పు చెయ్యుటకు ప్రయత్నించినది· అయితే మన దేవుడు మార్పులేని వాడు· భూమ్యాకాశములు సృష్టించినప్పటి నుండి ఇప్పటి వరకు


121

ఈ ప్రవచనము ప్రజలను పిలుచుచున్నది· యేసు రెండవ సారి మేఘములపై వస్తున్నప్పుడు ఆయనను



122

(ప్రకటన 14 : 12)
దేవుని ఆజ్ఞలను యేసుని గూర్చిన విశ్వాసమును గైకొనుచున్న పరిశుద్ధుల ఓర్పు ఇందులో కనబడును· ప్రకటన 14 : 12

## 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.



123

ఇక మారు మాట్లడకుండా యేసునందు విశ్వాసముంచినవారు దేవుని యెడల ప్రేమగల హృదయము గలవారు దేవుని ఆజ్ఞలు గైకొందురు.



124


అవును, దేవుడు ఆయన సృష్టికర్త అని జ్ఞాపకముంచు కొనుటకు ఆయన పరిశుద్ధ దినమును పాటించుచూ, ఆయన చెప్పినట్లు చేయుటను మనము ఆయన గౌరవించుటకు గుర్తెయున్నది. ఎప్పుడయినను మనుష్యుడు మానవుడు కల్పించిన సబ్బాతును ఆచరించి, మానవ పారంపర్యాచారములు ఆచరించుచున్నప్పుడు దేవుని చిత్తమును తెలుసుకొని ఆయనను అనుసరించుట గొప్ప ఆనందము కాగలదు.



125

(మార్కు 7 : 6, 7)


ఈ ప్రజలు పెదవులలో నన్ను ఘనపరచుదురుగాని, వారి హృదయము నాకు దూరముగా ఉన్నది.



126

మానవులు కల్పించిన పద్ధతులు దేవుని ఉపదేశములని బోధించుచునన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు.

మార్కు 6 : 7




127

(మార్కు 7 : 9)

మీరు మీ పారంపర్యాచారమును గైకొనుటకు దేవుని అజ్ఞలను బొత్తిగా నిరాకరించుదురు.

మార్కు  7 : 9



128

(మార్కు 7 : 6)

యేసు అన్నాడు. వారి హృదయము నాకు దూరముగా నున్నది.

నీవు గ్రహించినట్లయితే ఇది నిజముగానే హృదయమునకు సంభందించిన విషయము ప్రేమతోకూడిన విషయము.



129

( 1 యోహాను 5 : 3 )

బైబిలు బోధించుచున్నది. మనమాయన ఆజ్ఞలను గైకొనటమే దేవుని ప్రేమించుట ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు. (1 యోహాను. 5 : 3 )


12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.

# 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు.




130

యేసు, ఒక రోజు బోధించుచుండగా, వినుచున్నవారికి చెప్పునవి ప్రతివాడును పరలోకము చేరడు.
వాని ఫలములను బట్టి అది మంచిదో చెడ్డదో అన్న విషయము తెలుయును.




131

(మత్తయి 7 : 21)
అప్పుడు ఆయన చెప్పెను. ప్రభువా, ప్రభువా చెప్పు ప్రతి వాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు.




132

కాని ఎవ్వరైతే పరలోకమందున్న నా తండ్రి చిత్తము నెరవేర్తురో వారే ప్రవేశింతురు.
మత్తయి 7 : 21



133

ఇది చాలా విపులముగా యున్నది. దేవునికి తెలుసు వారి ఫలములను చూచి, వారి జీవితములను నేను దేవుని వాడను అని చెప్పుట మాత్రము చాలదు. అయితే ఆయన చెప్పినది చేయువారు పరలోక రాజ్యమునకు ఆహ్వానించబడుదురు.



134

నీవు ఆయనను ప్రేమించిన యెడల నీవు ఆయననే జీవిత విధానమును నడిపింపనిత్తువు అప్పుడు ఆయన చిత్తము నీవు నెరవేర్తువు. మనము సబ్బాతును పాటించినప్పుడు, మనము దేవుని ఆజ్ఞలను పాటించుట మాత్రమే కాదుగాని మనము ఆయన ఆశీర్వాదముల కొరకు ద్వారము తెరుచుదుము.




135

ప్రతివారము ఆ ప్రత్యేకదినముగా పాటించినప్పుడు మన సృష్టికర్తను స్మరణ చేసుకొనుచూ ఆయనను చేరుటకు ప్రయత్నించి రానురాను ఆయనను ఎక్కువగా తెలుసుకుందాము.
ఈ రోజులలో మన జీవితములు ఎంతో పనిగలిగినందున అటు ఇటు దిరుగుచునున్నను సరే, పని పూర్తి కావటములేదు.



136

వారమంతట పనినుండి బయటకు రమ్మని విశ్రాంతి తీసుకొమ్మని మనలను పిలుచుచున్నాడు. మనలను సృష్టించిన ప్రభువుతో మాట్లాడుట, ప్రార్థించుట మనకెంతో ఆనందము.

# 12 - మిలియన్ల ప్రజలు కల్పిత కథకు మోసపోతారు·


137

స్నేహితుడా  ఒక విషయము తెలియ జేయుదును వినుము· వేరొక ప్రక్క సత్యము వేరొక ప్రక్క పారంపర్యాచారము· ఒక ప్రక్క బైబిలు వేరొక ప్రక్క మనుష్యబోధలు· ఒక ప్రక్క దేవుని ఆజ్ఞలు వేరొక ప్రక్క మానవ సిద్ధాంతములు· ఒక ప్రక్క సబ్బాతు వేరొక ప్రక్క మనకు ఆదివారము ·ఇది దినములో కూడినది కాదు కాని మనకు అధికారి ఎవరు· ఇది దేవుని మాట వినుట కాదు· ఇది యేసు క్రీస్తువారిని వెంబడించుట· మనుష్యుల మాట వినుట కంటే దేవుని సత్యమును అనుసరించుట మంచిదని నీ జీవితమును దేవునికి సమర్పించుము· ఆహా ఎంతటి భాగ్యము మనలను సృష్టించిన వానిని గురించి ఆలోచన, ఆయనతో ముఖా ముఖీ మాట్లాడుటా· దేవుని సత్యమును పాటించెదనని దేవునికి సమర్పించుదవా లేక మానవుని పారంపర్యాచారములు అనుసరించెదవా? మనము ప్రార్థన చేసుకొనుచుండగా అయ్యా మేము నీ మార్గములోనే వుంటాము అని యేసు ప్రభువారితో చెప్పదువా?

# 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?·



1

పరలోకము, నరకము మరేమియు లేదా?


2

1956వ సంవత్సరములో బెల్జియన్ కాంగో బహుచెడ్డ అంతర్యుద్ధానికి గురైంది· డాక్టర్ పాల్ కారల్‌సన్ హాస్పిటల్ తిరుగబాటు దారుల సమూహముచే ముట్టడించబడి వారి వశములోనికి వెళ్లింది· చాలా మంది ఆస్పత్రి పనివారు చంపబడియున్నారు· దురదృష్టవశాత్తు చంపబడిన వారిలో డాక్టర్ కారల్‌సన్‌గారు కూడా ఉన్నారు· చంపబడిన కొన్ని రోజుల తరువాత అతని జాకెట్ జేబులో కొత్త నిబంధన గ్రంథమును కనుగొన్నారు· ఆ గ్రందములో కొన్ని పేజీలలో డాక్టర్ ఒక తారీఖును వ్రాశాడు· ఆ తారీఖునకు ఒక రోజు ముందుగా చంపబడ్డాడు· అక్కడ ఒక మాటను వ్రాశాడు· అది సమాధానము అనేక క్లిష్టపరిస్థితిలో కూడా సమాధానమును కలిగియుండుట


3

మనము మరణించినపుడు నమ్మరాని ఇలాంటి సమాధానమును కలిగియుండుట సాధ్యమేనా , మనకు మరణము సంభవించినపుడు దాని ప్రభావమునకు లోనుకాకుండ ఉండేందుకు ఏది సహాయపడుతొంది? మరణమును గూర్చి జవాబులేని అనేకమైన ప్రశ్నలున్నాయి· ఒక వ్యక్తి మరణించినపుడు అసలు ఏమి జరుగుతోంది? అది పరలోకమా లేక నరకమా లేక ఏది లేక పోవుటయా? మీకు తెలుసు ఈ భౌతిక హానికి ఏమి జరుగుతుందో దానిలో జీవించిన ఆత్మ ఏమవుతోంది? ప్రజలు మరణించినప్పుడు పూర్తిగా ఉనికిలో లేకుండా పోతారా లేక ఎక్కడైనా జీవించెదరా? మరణమందును సమాధానమును కలిగియుండుట· అలాంటి సమాధానాన్ని ఏది ఆయనకు ఇవ్వగలిగింది?


4

మరణము వలన వచ్చు బాధ భరింపరానిది· మనము ప్రేమించిన వారు పూర్తిగా నశించిపోరు కాని ఎక్కడో జీవించి ఉంటారనే నమ్మికను మనము కలిగి ఉంటాము· మనము వెతికినట్లయితే ఇంకనూ వారితో మనము మాట్లాడగల అవకాశమును కనుగొనగలము·

# 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?·


5

చాలా ఖచ్చితంగా ఇదంతా నిజమని మరియు సాధ్యమని అభయాన్నిచ్చే స్వరాల్ని మనము వింటాము· మానసిక శాస్త్రజ్ఞుడు జేమ్స్ వాన్ ప్రాగ్‌ను ఉదాహరణకు తీసుకోండి· ఆయన వ్రాసిన పరలోకముతో మాట్లాడుట అనే గ్రంథాన్ని చూడండి· మరణము తరువాత మాట్లాడగలుగుట· ల్యారీ కింగ్ లో అతడు కనిపించిన తరువాత



6

మరణమును గూర్చిన నిజమైన సత్యాన్ని గ్రహించేందుకు మన హృదయాలు తపించిపోనున్నాయి· మరణానంతరము సమాధికి వెళ్ళునప్పుడు సమాధానాన్ని కలిగి ఉంటామా ?



7

ఈ అంశము పై దేవుడు మాట్లాడేందుకెమైనా ఉందా? మనము మరణించినపుడు చెప్పడానికి బైబిలుకేమైనా ఉందా? ఔను అనే సమాధానము గట్టిగా వస్తుంది·


8

యేసుక్రీస్తు యొక్క పునరుత్థానములో దీనికి సమాధానము కనుగొనబడుతోంది·


9

యేసు సిలువపై మరణించిన పిదప ఆయన స్నేహితులు ఆయన శరీరాన్ని యోసేపుకు కట్టించబడిన నూతన సమాధిలో ఉంచబడినట్లు బైబిలు చెబుతోంది·


10

రోమా ప్రభుత్వపు గవర్నర్ పిలాతు సమాధి తలుపును మూసివేసి ముద్రను వేసి కాపలా ఉండేందుకు రోమా ప్రభుత్వపు సిపాయిలను పంపించాడు· అందుచేత ఎవరును ఆయన శరీరాన్ని తీసుకొనివెళ్ళే అవకాశము లేదు· అయితే అది ఒక్క క్రీస్తు యొక్క తండ్రికి మాత్రమే సాధ్యము·


11

ఆదివారమున ఇంకా తెల్లవారకముందే
ప్రకాశమానమైన దూత
ఆకాశము నుండి దిగివచ్చి సమాధి తలుపును దొర్లించి క్రీస్తును లేవమని చెప్పాడు·

## 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?·



12

లేచిన రక్షకుడు మరణముపై సంపూర్ణ విజయాన్ని పొందాడు· మహాగొప్పజయశీలుడయ్యాడు· ఆ దూత మహిమను చూడలేక అక్కడున్న సిపాయిలు మూర్ఛిల్లారు·




13

సమాధి తరువాత నిరీక్షణ లేని రోమీయులకు యేసు పునరుత్థానపు కథ మొదటి క్రైస్తవ సంఘపు శక్తిగా రూపొంది వారికి సవాలుగా పరిణమించింది· వారు గ్రహించిన ఒక విషయమేమనగా ఆ సమాధి చాలా లోతైన చీకటి గల గొయ్యి దానిలోను నుండు ఎవ్వరూ బయటకు రాలేరనే నమ్మకము· ఇప్పుడు క్రైస్తవులు నిజమైన నిరీక్షణ· వర్తమానమును కలిగియున్నారు· చిట్టచివరి అంతయు సమాధికాదు· ఎవరైతే క్రీస్తు నందు మరణించెదరో అట్టి వారు ఏదో ఒక రోజు లేచెదరు·




14

రోమా నగరములో శవములను
పెట్టు స్థలము అన్యుల మరణమునకు మరియు క్రైస్తవుల మరణమునకు గల వ్యత్యాసమును చూపించుతుంది· ఆ సమాధులపై వ్రాసిన వ్రాతలు అన్యులయొక్క నిరీక్షణ లేకుండ చనిపోయినట్లు చూపిస్తాయి



15

దు:ఖముతో కూడిన ఈ మాటలు పదేపదే వ్రాయబడియున్నవి· ఎన్నటికిని లేక నిత్యము సెలవు· క్రైస్తవుల సమాధులపై బడిన మాటలను పరిశీలించండి·



16

మరలా మనము కలుసుకొను వరకు సెలవు లేక శుభరాత్రి మరలా మనము కలుసుకొను ఉదయము వరకు· వారి సమాధులపై చెక్కబడిన మాటలు వారికున్న నిరీక్షణను మరియు ధైర్యాన్ని తెలియజేస్తాయి· అంతే కాదు పునరుత్థాన దినము కొరకు వేచియున్నట్లు తెలియజేస్తాయి·




17

( ప్రకటన 1 : 18 మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనైయున్నాను
.

# 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?·




18

మరియు మరణము యొక్కయు పాతాళపు చెవులు నా స్వాధీనములో నున్నవి·
ప్రకటన 1 : 18
మరణాంతరము భవిష్యత్తును గూర్చిన నిజమైన నిరీక్షణ లేదు, దేవుడు తన కొరకు ఏమి కలిగియున్నాదో అనునది క్రైస్తవుడు తెలుసుకొను వరకు



19

కొరింథీ 15 వ అధ్యాయము పౌలు మరణమును గూర్చి మరియు పునరుత్థానమును గూర్చి వ్రాసిన విపులమైన గ్రంథము· అక్కడ ఆయన చాలా స్పష్టంగా వ్రాశాడు· క్రైస్తవునకు పునరుత్థానము లేకపోతె తనకు భవిష్యత్తే ఉండదని



20

1 కొరింథీ 15 : 16 - 18
పౌలు ఏమి చెప్పాడు గమనించండి మృతులు లేపబడని యెడల క్రీస్తు కూడ లేపబడలేదు·



21

క్రీస్తు లేపబడని యెడల మీ
విశ్వాసము వ్యర్థమే మీరింకను మీ పాపములోనే యున్నారు·




22

అంతేకాదు, క్రీస్తునందు నిద్రించినవారును నశించిరి·
1 కొరంథీయులు 15 : 16, 18



23

అయితే మనము అర్థము ఎందుకు చేసుకోవాలి ఆయన ఏమి చేసాడు· మరణము గూర్చి బైబిలు ఏమి బోధిస్తుంది మనం అర్థము చేసుకోవాలి·


24

దేవుడు మానవుని సృష్టించినపుడు అతను చనిపోవాలని ఆయన ఉద్ధేశము కాదు ఆదికాండము 1 : 32 ఆయన చూచినపుడు అది చాల మంచిదిగ నుండెను· ఆదామునుండియు అవ్వ పాపములోపడిపోవకముందు మరణము, విచారము జబ్బులు ఏమిలేవు దేవుడు ఏమి చేప్పాడో మనము గ్రహించాలి·


# 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?·




25

ఆదికాండము 2 : 16, 17

దేవుడైన యెహోవా ఈ తోటలోనున్న ప్రతివృక్షఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును·




26


అయితే మంచి చెడ్డల తెలివి నిచ్చు వృక్ష ఫలములను తినకూడదు·




27


నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని చెప్పెను·

ఆదికాండము 2 : 16, 17




28

తదుపరి అధ్యాయము కథలో సంతోషం లేదు ఆదికాండము 3· అధ్యాయములో చాల విచారకరమైన కథ వ్రాయబడినది·



29

సాతానుడు సర్పరూపములో వచ్చి అవ్వను శోధించి, తినవద్దని వృక్షఫలములను తినిపించెను· దేవుడు మమ్ములను ఆ ఫలమును తినుదినమందు మీరు చచ్చెదరని చెప్పెను·




30

ఆదికాండము 3 : 4

అందుకు ఆ సర్పము మీరు చావనె చావరు మరణము గూర్చి బైబిల్‌లో వ్రాయబడిన మొదటి అబద్ధము· అవ్వ సాతాను మాటనమ్మి ఆ మంచి చెడులను చెప్పె ఫలమని తినెను·



31

దేవుడు ఆదాము అవ్వలను జీవవృక్ష ఫలముల చెట్టు నుండి దూరపరచెను, ఎందువలన


# 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?.


32

ఆదికాండము 3 : 22, 23

మంచి, చెడ్డలను ఎరుగునట్లు


ఆదాము మనలో ఒకనివంటివాడాయేను.


33


అతడు ఒకవేళ తన చెయ్యిచాచి జీవవృక్షఫలమును కూడా తిని నిరంతరము జీవించునేమో అని


34

అందువలన దేవుడు ఆదామును ఏదెను తోట నుండి పంపివేసెను


35


అతడు ఏ నేల నుండి తీయబడెనో దాని సేద్యపరచుటకు


36


దేవుని నుండి వేరుచేయబడిన తరువాత మరణము వచ్చెను

జీవవృక్షము-జీవమునకు


ఆధారము


37

అతడు ఏ నేల నుండి తీయబడెనో దాని సేద్యపరచుటకు


38

నీవు నేలకు తిరిగి చేరు వరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు.


39

ఏల యనగా నేల నుండి నీవు తీయబడితివి నీవు మన్నే గనుక తిరిగిమన్నైపోదువని చెప్పెను.

ఆది కాండము 3 : 18, 19

# 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?


40

మరణమంటె ఏమిటో అర్థము చేసుకొనుట ఒక సూత్రము ఇచ్చెను· మనము ఆయన వద్ద నుండి నిత్య ఎడబాటు లేకుండుటకు రక్షణ ఏర్పాటు చేసెను·


41

బైబిలు చెప్పుచున్నది మానవుడు నేల నుండి తీయబడెను గనుక మరల మన్నై పోవును· దేవుడు ఆదామును ఏవిధముగా సృజించెను·




42

ఆది కాండము 2 : 7
దేవుడైన యెహోవా నేల మట్టితో నరుని నిర్మించెను·



43

ఆదామ నాసికా రంధ్రములలో జీవవాయువును ఉదగానరుడు జీవాత్మ ఆమెను


44

నేలమట్టితో నరుని సృజించెను· ఆయన మనిషిని రూపమును చేసెను· కేవలము ప్రాణము లేని శరీరమును చేసెను· ఆ మనిషిని జీవము గల వానిగా చేయుటకు ప్రాణము అవసరము దేవుడు ఆదాము నాసిక రంధ్రములలో జీవవాయువును ఊదగ నరుడు జీవాత్మ ఆయెను·



45

మనము ఒక సమీకరణము చేస్తాము
శరీరము + ఊపిరి = జీవాత్మ



46

మరణము ఈ విధముగా గుర్తించండి జీవము గల వ్యక్తి - ఊపిరి శవము·

# 13 - నీవు మరణించినప్పడు ఏమి జరుగుతుంది?·



47

ప్రసంగి 12 : 7

జ్ఞానియైన సోలోమాన్ ఈ విధముగా చెప్పెను· మన్నయినది వెనుకటివలె మరల భూమికి చేరును·

ఆత్మదాని దయచేసిన దేవుని యెద్దకు మరల పోవును·


48

మరణము విషయము యోబు గ్రంథములో బైబిలు మొదటి పుస్తకము ఆదికాండములో వ్రాయబడెను·




49

యోబు 27 : 2

దేవుని ఆత్మ నాసికరంధ్రములలో ఉన్నది· గమనించండి బైబిలు ఏమి చెపుతుంది·

దేవుని ఆత్మ నా నాసికరంధ్రములో ఉన్నది·


50

నరుని సృష్టించినపుడు దేవుడు మానవుని నాసికరంధ్రములో ఏమి ఉంచెను·



51

కీర్తనలు 146 : 3, 4


వేరొక వాక్యం చూద్దాము రాజులైనను, నరుని కుమారుడైనను నమ్మకుడి, వీరి వలన సహాయము దొరుకదు·



52


వారి ప్రాణము వెడలిపోవును వారు మట్టి పాలగుదురు వారి సంకల్పము నాడే నశించును·

కీర్తనలు 146 : 3, 4


53

దావీదు రాజు మరణ విషయమై చెప్పే సత్యము, మనుష్యుడు చనిపోయిన తరువాత శరీరము మన్నై పోవును· ఊపిరి శరీరమును విడుచును·

# 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?.



54

ప్రసంగి 9 : 6

సలోమాను ఏమి చెప్పెను. బ్రదికి యుండువారు తాము చత్తురని ఎరుగుదురు అయితే చచ్చిన వారు ఏమియు ఎరుగరు. వారి పేరు మరుబడి యున్నది. వారికిక ఏలాభము కలుగదు.


55

వారు ఏమియు ఎరుగరు


56

వారిక ప్రేమింపరు, పగపెట్టుకొనరు, అసూయాపడరు, దేనియందు వంతులేదు ప్రసంగి 9 : 5, 6



57

అతని కేమియు తెలియదు

ఏమి తెలియదు

లేదు

ఏమి తెలియదు

దావీదు వ్రాసినది చనిపోయిన వారు పరలోకము వెళ్లరు దేవుని పూజింపరు ఐతే వీరు ఎక్కడ వున్నారని మీరు అడుగవచ్చు.


58

కీర్తనలు 115 : 17

దావీదు తేటతెల్లగా చెప్పుచున్నాడు

మృతులు మౌనస్థితిలోనికి దిగి పోవుదురు వీరు యోహోవాను స్థుతింపరు.


59

యోబు 14 : 10, 12, 13

అయితే నరులు మరణమై కదలక పడి యుందురు. నరులు ప్రాణము విడిచిన తరువాత వారేమై పోవుదురు.


60


అలాగునే నరులు పండుకొని తిరిగి లేవరు ఆకాశము గతించి పోవువరకు వారు మేలుకొనరు.

# 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?·



61

ఎవరును వారిని నిద్ర లేప జాలరు·



62

నీవు పాతాళములో నన్ను దాచిన యెడల ఎంతో మేలు

నీ కోపము చల్లారు వరకు నన్ను చాటున నుంచిన యెడల ఎంతో మేలు·



63

నీవు కొంత కాలము నీవు నియమించి తరువాత నన్ను జ్ఞాపకము చేసుకొనవలేనని నేనెంతో కోరుచున్నాను·

యోబు 14 : 1౦, 12, 13


64

ఇచ్చట దేవుని వాక్యము ఏమి చేపుతుంది మనుష్యుడు చనిపోయిన తరువాత ప్రభువచ్చు పర్యంతము సమాధిలోనే వుంటాడు·



65

యోబు 14 : 14, 15


మరణమైన తరువాత నరులు బ్రతుకుదురా?

నాకు విడుదల కలుగు వరకు నేను కనిపెట్టి యుందును·



66

నీవు పిలిచెదవు నేను నీకు ప్రత్యుత్తర మిచ్చెదను·



67

యోబు 17 : 3

యోబు ఏమి చెప్పచున్నాడు·

ఆశ ఏదైన నాకుండిన యెడల పాతాళము నాకు ఇల్లు అను ఆశయే· చీకటిలో నాపక్క పరచుకొను చున్నాను·

# 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?




68

యోబు మరణమును నిద్రకు పోల్చియున్నాడు.
బైబిలు రచయితలు కూడ అదే విషయము వ్రాసారు.



69

కీర్తనలు 13 : 3
దావీదు వ్రాస్తున్నాడు. యెహోవా నా దేవా, నా మీద దృష్టియుంచి నాకుత్తరమిమ్ము నేను మరణ నిద్ర నొందకుండను నాకన్నులకు వెలుగిమ్ము. దావీదు మరణ నిద్రకు భయపడెను. తాను జీవించాలని ఆశించెను.



70


దానియేలు 12 : 2
చనిపోయినవారు లేపబడుదురని దావీదు చెప్పుచున్నాడు. మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు కొందరు నిత్యజీవము అనుభవించుటకును, కొందరు నిందలపాలగుటకును నిత్యముగా హేయులగుటకును మేలుకొందురు.


71

ఆదరణ గల సత్యము దేవుని వాక్యములోనున్నది. మనుష్యుడు చనిపోయిన తరువాత అతను ఆమె ఎట్టి సమస్యలు లేకుండ
నిశ్శబ్ధముగా విశ్రాంతి పొందెదరు ప్రాణదాత పిలుచువరకు అక్కడ నేయుందురు
బైబిల్ మరణము నిద్రకు పొల్చబడినది.


72

ప్రవక్త నాతాను దావీదు ఏమి చెప్పాడు నీవు చనిపోవు సమయము వచ్చినపుడు నీకు ఏమౌతుంది.




73

2 సమూయేలు 7 : 12
నీ దినములు సంపూర్ణములగునప్పుడు నీవు నీ పితరులతో కూడ నిద్రించెదవు.


74

క్రీస్తు ప్రభు మరణమును నిద్రగా పిలిచియున్నాడు. తన స్నేహితుడు లాజరు మరణించినపుడు లాజరు నిద్రించుచున్నాడని చెప్పెను. క్రీస్తు ప్రభు ఆయన సన్నిహిత స్నేహితులు మరణము గూర్చి ఏమి చెప్పారు. చేతని లోనున్న లాజరు, మరియ, మార్త గృహమును ప్రభు చాలసార్లు దర్శించాడు.

## 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?·



75

**యోహాను 11 : 5**

బైబిలు చెప్పుచున్నది·

క్రీస్తు మార్త, ఆమె సహదరి మరియు లాజరును ప్రేమించెను·


76

ఒక దినమున క్రీస్తు ప్రభు తన శిష్యులు యొర్ధానున దగ్గర వున్నప్పడు· ఆయన స్నేహితుడు బేతనిలో చాల జబ్బు పడినట్లు వర్తమానము వచ్చింది· అయితే ప్రభు 2 దినములు అచ్చటనే ఉండెను·



77

క్రీస్తు ప్రభువు చెప్పెను·

**యోహాను 11 : 11, 12, 14, 15**

మన స్నేహితుడు లాజరు నిద్రించుచున్నాడు· అతని మేలుకొలుప వెళ్లుచున్నామనెను·




78

శిష్యులు అందరు ఇష్టపడి అతడు నిద్రించిన యెడల బాగుపడుననిరి·



79

కావున యేసు లాజరు చనిపోయెనని స్పష్టముగా చెప్పెను·



80


మీరునమ్మునట్లునే అక్కడ ఉండలేదని మీ నిమిత్తము సంతోషించుచున్నాను, అయినను అతని యొద్దకు మనము వెళ్ళుదము·

**యోహాను 11 : 11 - 15**


81

అక్కడకు వెళ్లెదమని వారు బేతని వెళ్లిరి వారా పట్టణము దగ్గరకు రాగానే మార్త పరుగెత్తుకొని వచ్చెను·


# 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?·



82


**యోహాను 11 : 21, 23, 24**

మార్త యేసుతో - ప్రభువా నీ విక్కడ ఉండిన యెడల నా సహోదరుడు చావకుండ ఉండెడి వాడే· ఆమె చెప్పినది నిజమే· అయితే క్రీస్తు ప్రభుకు వేరే ఏర్పాటుగలదు·



83

ఆయన - ఆమెతో నీ సహోదరుడు మారల లేచునని చెప్పెను· ఈ మాటకు మార్త ఏ సమాధానము చెప్పెనో గ్రహించండి·




84

మార్త - ఆయనతో - అంత్యదినమున పునరుత్థాన మందు లేచునని మేమెరుగుదుమనెను·


85

మార్త - క్రీస్తుతో తప్పక తన సహోదరుడు ప్రపంచము అంత్యదినమందు బ్రతుకునని నమ్మెను· అయినప్పటికి క్రీస్తు ప్రభు రానున్న సంభవము నిరూపించుటకు చేసెను·



86

**యోహాను 11 : 25**

యేసు వారికి సాదరణముగా

చెప్పెను· యేసు- పునరుత్థానమును, జీవమును నేనే, నా యందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును·


87

యోహాను మనకు చెప్పచున్నాడు క్రీస్తు ప్రభు లాజరు సమాధి యొద్దకు వచ్చెను·



88

**యోహాను 11 : 35**

లాజరు గూర్చి యేసు ప్రభు ఏడ్వలేదు ఆయన లాజరును బ్రతికించనైయున్నందున ఏడ్చెను·

# 13 - నీవు మరణించినప్పడు ఏమి జరుగుతుంది?.


89

లాజరు కుటుంబము, స్నేహితులు ఇతర్లు గతములో పొందిన విచారము, అతిగా ప్రేమించినవారు చనిపోయినప్పడు ఎంత దు:ఖించిరో వారికొరకు ఆయన కన్నీళ్లు విడిచెను.


90

యేసు - రాయి తీసివేయుడని చెప్పెను.


91

తీసివేయుడి




92

యోహాను 11 : 39

మార్త - అభ్యంతరము చెప్పెను. ప్రభువా ఇప్పటికి నాలుగు దినములైనది. వాసన కొట్టునని చెప్పెను. క్రీస్తు - నాలుగు దినముల వరకు బేతని రాకుండ వేచియుండెను.


93

అంతట వారు ఆ రాయి తీసివేసిరి. యేసు బిగ్గరగా లాజరు బయటకి రమ్మని పిలిచెను.


94

క్రీస్తు ప్రభు కేవలము లాజరును ఉద్దేశించి పలికెను, లేనట్లయితే భూమిలోనున్న అన్నీ సమాధులలో నున్న వారు బయటకు వచ్చే వారేయని ఒకరు అన్నారు.


95


బేతనిలోనున్న ముగ్గురు స్నేహితులకు ఎట్టి మంచిదినము. ఎంతో సంతోషించు - ఆనంద దినము స్నేహితులరా బేతినిలో ఇది గొప్ప ఆశ్చర్యకార్యము.

# 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?.



96


క్రీస్తు ప్రభు రెండవసారి వచ్చునపుడు ఆయనను నమ్మినవారు, ఆయన స్నేహితుల సమాధులు తెరువవబడి ఆయనను కలుసుకొనుటకు ఆకాశమండలములకు ఎత్తబడెదరు. ఈ సంతోషకరమైన వర్తమానము పౌలు తన విశ్వాసులకు చెప్పి ఆదరించెను.




97

1 థెస్సలోనీయులకు 4 : 13, 16

సహోదరులారా, నిరీక్షణ లేని యితరులవలె మీరు దు:ఖపడకుండు నిమిత్తము, నిద్రించుచున్న వారి గూర్చి తెలియకుండట మాకిష్టము లేదు.





98

నిరీక్షణ లేని యితరుల వలె ఉండుట.


1 థెస్సలోనీయులకు 4 : 13

క్రీస్తు ప్రభు రెండవసారి వచ్చునపుడు ఏమి చేయనైయున్నాడొ పౌలు చెప్పెను.




99

ఆర్భాటముతోను, ప్రధాన దూత శబ్దముతోను దేవుని భూర తోను పరలోకము నుండి ప్రభువు దిగివచ్చును.




100


దేవుని బూరతోను క్రీస్తు నందు మృతులైన వారు మొదట లేతురు.

1 థెస్సలోనీయులకు 4 : 16



101

క్రీస్తు ప్రభు వచ్చునపుడు జరుగు సంభవములను పౌలు చక్కగా వర్ణించెను.





102

1 థెస్సలోనీయులక 15:51-55

ఇదిగో ఒక మర్మము తెలుపుచున్నాను. మనమందరము నిద్రించముగాని నిమిషములో, ఒక రెప్ప పాటున మార్పు పొందుదుము.


13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?.

# 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?·



103

నిమిషములో, ఒక రెప్పపాటున కడ బూర మ్రోగగానే




104

మనము ఏవిధముగా మార్పు చెందనైయున్నామని పౌలు చెప్పచున్నాడు·


1 థెస్సలోనీయులకు 15 : 52

బూరమ్రోగను, అప్పడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము·




105

క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించు కొనవలసియున్నది·



106

మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించు కొనవలసియున్నది·



107

విజయమందు మరణము మ్రింగివేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును·



108

ఓ మరణమా, నీ విజయమెక్కడ?

1 థెస్సలోనీయులకు 15 :  54 - 55


109

క్రీస్తు తన శిష్యులతో ఆ కాలమున సమాధులలోనున్న వారందరు బయటికి వచ్చేదరు·

# 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?.



110

**యోహాను 28 : 29**

దీనికి ఆశ్చర్యపడకుడి, ఒక కాలమువచ్చుచున్నది ఆ కాలమున సమాధులలో నున్న వారందరు ఆయన శబ్ధము వినెదరు.



111

మేలు చేసినవారు జీవ పునరుత్థానమున బయటకి వచ్చెదరు.



112

కీడు చేసిన వారు తీర్పు పునరుత్థానమునకు బయటికి వచ్చెదరు.

**యోహాను 5 : , 28, 29**



113

ఒక నిమిషము ఆలోచించండి, మరణించిన తరువాత మనుష్యులు పరలోకముగాని, నరకమునకు గాని వెళ్ళురు. ఎందువలన నీతిమంతులకు, అనీతిమంతులకు పునరుత్థానము?

ఎందుచేత క్రీస్తు రెండవసారి వస్తున్నాడు.



114

**ప్రకటన 22 : 12**

ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వాని వాని క్రియచొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నా యొద్ద ఉన్నది.


115

ఇది చక్కగా వర్ణించబడింది మనుష్యులు చనిపోవునపుడు వారు నిద్రించెదరు. వారి పని నుండి, శ్రమల నుండి విశ్రాంతి పొందెదరు.


116

ఎందువలన ఆయన వస్తున్నాడు ? ఆయన మన కొరకు చేసిన త్యాగమును అంగీకరించిన వారిని తనతో తీసుకొని వెళ్ళుటకు వస్తున్నాడు. ఆయనను వెంబడించిన, విశ్వాసులను

ఆహ్వానించుటకు వస్తున్నాడు.

ఆ శుభవార్త వినండి.

13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?.

## 13 - నీవు మరణించినప్పడు ఏమి జరుగుతుంది?.



117

**1 థెస్సలోనీకయులు 4 : 17**

ఆ మొదట సజీవులమై నిలిచి యుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు
ఆకాశమండలమునకు మేఘముల మీద కొనిపోబడుదము.



118

మనము సదాకాలము ప్రభువుతో ఉందము.

**1 థెస్సలోనీకయులు 4 : 17**


119


రక్షించబడినవారు క్రీస్తు వలె అక్షయ శరీరులై యుందురు. వీరు అమర్త్యతను ధరించుకొందురు నిత్యము ప్రభుతో జీవించెదరు.


120


సిలువ మీద దొంగ విషయము ఏమిటని మీలో ఒకరు అడుగవచ్చు


121

బైబిలు ఏమి చెపుతుందో క్రీస్తు ప్రభువు దొంగకు ఏ వాగ్దానము చేసెనో చూద్దాము. క్రీస్తు నేరము గలవానిగా ఇద్దరు దొంగల మధ్యన సిలువవేసిరి.


122

మార్కు సువార్త ఏమి చెపుతుంది. ఇద్దరు దొంగలు ప్రభుతో మాట్లాడారు. ఒకడు నీకు శక్తి ఉన్నట్లయితే నీవు రక్షించుకొని, మమ్ము కూడ రక్షించమనెను, ఒక దొంగ మారు మనస్సు పొంది రక్షణ దయచేయమని అడిగెను.




123

**లూకా 23 : 42, 43**

ఆయనను చూచి - యేసూ - నీవు నీ రాజ్యముతో వచ్చునప్పడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను.

# 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?·



124

అందుకాయన వానితో-నేను నీవు నాతో కూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చేప్పుచున్నాననెను·

లూకా 23 : 42, 43


125

ఆయన వాగ్దానమును చూద్దాము అవును స్నేహితుడ· ఇప్పడే, నేడే అట్టి అభయము నీవు పొందవచ్చును క్రీస్తు నందు అట్టి అభయము గలదు·


126

క్రీస్తు మృతి పొంది ఆదివారము ఉదయము వరకు సమాధిలో పరుండి యుండెను నేను సమాధి నుండి పారిపోతానని చెప్పాడా



127

లూకా 23 : 43

చావసిద్ధమైన దొంగకు ఎట్టి అభయము ఇచ్చాడు, దొంగకు నిరీక్షణలేదు అతని ఆత్మ చీకటితో ఆవరించింది సమాధి తరువాత వాగ్దానము చేసాడు· నేడు , నీతో చెప్పచున్నాను· నీవు నాతో పరలోకములో ఉంటావని చెప్పెను·



128

కొంతమంది క్రీస్తు వాగ్దానము చేసాడు ఆ రోజే వెంటనే పరలోకము వెంటనే వెళ్లలేదు

ఆయన మరణించాడు·


129

శుక్రవారము చనిపోయి సమాధి చేయబడినని బైబిలు చెప్పచున్నది·


130

ఆదివారము ఉదయము క్రీస్తు మరియకు కనిపించెను· ఆమె ఆయనను పూజించుటకు సిద్ధపడగా ఆయన నివారించి నేను నా తండ్రి యొద్దకు ఎక్కిపోలేదని ఆమెతో చెప్పెను·

13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?·

# 13 - నీవు మరణించినప్పడు ఏమి జరుగుతుంది?·



131

**యోహాను 20 : 17**


నేను ఇంకను తండ్రి యొద్దకు ఎక్కిపోలేదు· ఇది ఆదివారము ఉదయము ఆయన చెప్పెను నేను ఇంకను తండ్రి యొద్దకు ఎక్కిపోలేదు·

**యోహాను 20 : 17**

క్రీస్తు శుక్రవారము పరలోకము వెళ్లలేదు·


132


ఆ శుక్రవారము ఆదొంగ పరలోకము వెళ్లలేదని బైబిలు చెప్పచున్నది·



133


**యోహాను 19 : 31, 33**

ఆ దినము సిద్ధపరచు దినము మరుసటి విశ్రాంతి దినము మహాదినము గనుక ఆ దేహములు విశ్రాంతి దినమున సిలువ మీద ఉండకూడదు·




134

వారి కాళ్లు విరుగగొట్టించి వారిని తీసివెయించమని యూదులు పిలాతును అడిగిరి·



135

కాబట్టి సైనికులు వచ్చి మొదటి వానికాళ్లును, రెండవ వానికాళ్లను విరగగొట్టిరి·



136

వారు యేసు నొద్దకు వచ్చి అంతకు ముందే ఆయన మృతిపొంది యుండుట చూచి ఆయన కాళ్లు విరగ గొట్టలేదు·

**యేహాను 19 : 31 - 33**


137

ఇక్కడ వారువచ్చి అ ఇద్దరు దొంగల కాళ్లు విరగ గొట్టి చంపిరి· వారు తప్పించుకొని పోలేదు·

# 13 - నీవు మరణించినప్పుడు ఏమి జరుగుతుంది?·


138

అయితే వారు క్రీస్తు కాళ్ళు విరగ గొట్టలేదు ఆ శుక్రవారము అప్పటికే చనిపోయెను·
ఇద్దరు దొంగలు కాని క్రీస్తు ప్రభువుగాని శుక్రవారము పరలోకము ఎక్కిపోలేదు·


139

మనలను విమోచించి పూర్వ స్థితిని తెచ్చుటకు తన ప్రాణము త్యాగము చేసెను·


140

నిత్య జీవము మరణముపై విజయము దేవుడు మనకిచ్చిన ఉన్నతమైన బహుమానము
ఇతర బహుమానములు విలువలేనివి నీవు దేవుని అడగవలెను·


141

నీ నిత్య జీవము నీ మీద
ఆధారపడి యున్నది నీవు ఇట్టి నిర్ణయము నీవే చేసుకొన వలెను·


142

క్రీస్తుని స్వరక్షకుడిగా ఎవరైతే అంగీకరిస్తారో అట్టివారికి ఆయన ఉచితముగా నిత్యజీవము ఇస్తాడు ఏ రుసుము లేక నీ హృదయము ఆయనకు సమర్పిస్తే చాలు హృదయములు పరిశుభ్ర పరిచి మార్చుతాడు· గర్వము, స్వార్థము తీసివేసి నూతన హృదయముగా తన సిలువ నొద్ద ఇస్తాడు· సమస్త మా సిలువ వద్ద మనకు సాధ్యము చేసాడు·


143

నీకు కావలిస్తే నిత్యజీవము ఇస్తాడు·


144

ఆయన సజీవుడై యున్నాడు మరణము తరువాత జీవిస్తాము ఇదే గొప్ప నిరీక్షణ·

# 13 - నీవు మరణించినప్పడు ఏమి జరుగుతుంది?·


145

అమెరికాలో తూర్పుప్రాంతములో చిన్న పట్టణములో సువార్త కూటములు జరుగుచున్నవి· నిరాశ చెందిన ఒక యువకుడు ఆ కూటములకు వచ్చాడు·


146

సమాధుల దగ్గరనే
ఆడిటోరియము ఉన్నది·
ఆడిటోరియమునకు రాక ముందు సమాధుల దొడ్డిలో నడిచి జీవితమంటే ఏమిటని ప్రశ్నించుకొన్నాడు· తనకు మారు మనస్సు మనశ్శాంతి కావాలి మరణము గూర్చి ఆలోచించునపుడు తనకు నిత్యజీవితము అవసరమని గ్రహించాడు·


147

ఆ రోజు ఆ కూటములో మరణం తరువాత ఏమిటి నిరీక్షణ అనే వాక్యము బోధించాడు· యవనస్థుడు సభలో కూర్చొని విన్నాడు· ఆ రాత్రి తన జీవితము క్రీస్తుకు సమర్పించాడు· ఆ రాత్రే క్రీస్తు తనకొరకు చనిపోయి తిరిగి లేచి తనకు నిత్య జీవమిచ్చాడు·
ఆ రాత్రే తన జీవితం మార్చుకొని క్రీస్తుకు సమర్పించుకొన్నాడు·
ఆ రాత్రే తనకు శాంతి సమాధానములో హృదయము నిండి పోయింది· ఆ రాత్రే నూతన అభయము తన హృదయంలోనికి వచ్చింది·


148

ఇట్టి హృదయ శాంతి నీవు పొందగలవు ఆ నిరీక్షణ నిత్య జీవము ప్రభువు ప్రసాదీస్తాడు· అట్టి అభయము నీకు కావాలంటే నీవు ఈ రాత్రి లేచి నిలబడ గలవా? మనము ప్రార్థించుకొందాము·

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు



1

సజీవులు మృతులతో మాట్లాడతారా?


2

మనుష్యులు మరణించి
ఆత్మలై వస్తారా?
బ్రతికున్న వారితో మాట్లాడలేరా?
బ్రతుకున్న వాళ్ళతో చచ్చిన వాళ్ళు మాట్లాడగలరా? శరీరం మాత్రమే చచ్చి ఆత్మ మాత్రం జీవిస్తుందా?


3

మంత్ర తంత్రాలతో ఆత్మలను రప్పించి మనతో మాట్లాడే వీలు కల్పిస్తామని చెప్పే దయ్యాల రాజులు, పిచ్చి పట్టిన వారు చెప్పే మాటల్లో నిజమెంత?


4

బ్రతికి వున్న వారి దేహాల్లోకి
చనిపోయిన వారి ఆత్మలు దూరటం, వారిలా మాట్లాడటం వారిలా ప్రవర్తిండం
ఆత్మలు చెయ్యగలవా?


5

మనం చాలా గంభీరమైన భయంకరమైన, అంశాన్ని చర్చించ బోతున్నాము.


6

అది ఎంత గంభీరమైన
అంశమంటే జీవన్మరణ సమస్య. మన నిత్య జీవాన్ని ఫణంగా
పెట్టేది. కాబట్టి దేన్ని క్షుణ్ణంగా తెలుసు కోవలసిన అవసరత ఎంతైనా వుంది. కొన్ని సార్లు మన అనుభవాలు నిజాల మధ్య సంకట స్థితిలో మనల్ని పడద్రోస్తాయి.


7

దీనికి సమాధానం బైబిలులో యేసు ప్రభువు చాలా స్పష్టంగా సత్యాన్ని బయలు పరిచాడు.

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు


8

యేసు ప్రభువు మనకు హితుడు మరణాంధకారలోయలో మనం మన ప్రియుల్ని జార విడుచుకొన్నప్పడు పడే వేధన మన ప్రభువు అర్థం చేసుకోగలడు అందుకే మన ప్రియుడు యేసు ప్రభవు ఇచ్చే వివరణ : మరణ, పునరుత్థాన, నిత్య జీవాలు గురించి నేర్చుకొందాం. యేసు ఫ్రభువు ఏది చెబితే దాన్ని అంగీకరిద్దామా?


9


మన బలహీనతలలో పాలివాడైన యేసుకు స్తోత్రం



10

యోహాను 11 : 35

తన ప్రియ స్నేహితుని మరణం వలన యేసు కన్నీరు విడిచెను. ఆ మరణ చాయలలోయలలో ఆయన కూడా సంచరించాడు.



11

భయపడకుడి నేనే ఆదియు అంతమునై యున్నాను.




12

మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై యున్నాను.



13


మరియు మరణము యొక్కయు పాతాళలోకము యొక్క తాళపు చెవులు నా స్వాధినములో నున్నవి. యేసు మరణమును జయించి సజీవుడై మనకు ఆ జీవమును సమృద్దిగా యివ్వవలెనని ఆయన వచ్చియున్నాడు.



14

జీవము నిచ్చుటకు అది సమృద్ధిగా వారి కిచ్చుటకు నేను వచ్చితిని. ఆయన సంపూర్ణముగా విమోచింప బడిన నిత్య జీవము మనకు వాగ్దానము చేయుచున్నాడు .

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు




15

యేసు ఆమెతో, నేనే పునరుత్థానమును, జీవమును నాయందు నమ్మక ముంచిన వాడు చనిపోయినను మరల బ్రతుకును. యోహాను 11 : 25
ఆయన సృష్టికర్త గనుక జీవధాత జీవము గూర్చి
ఆయనకు తెలిసినంతగా మరియెవ్వరికి తెలియజాలదు.




16

ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్దవుండెను. వాక్యము దేవుడై యుండెను.



17

చేయబడిన వన్నియు ఆయన ద్వారా చేయబడెను. కలిగిన దేదియు
ఆయన లేకుండా కలుగలేదు.
యోహాను 1 : 1, 3



18

కొలస్సీయలకు 1 : 16
సర్వమును ఆయన ద్వారా
ఆయనను బట్టియ సృజింపబడెను. ఆయన సర్వసృష్టికి
ఆదారభూతుడు ఆదిసంభూతుడు


19

మనమింత వరకు నేర్చుకొనిన అంశాలు మరల (పునశ్చరణ) చూద్దాము. మేము ఖచ్చితంగా చెప్పిన విషయం మరణము మరణమే - జీవముకాదు లేదా జీవానికి మరో రూపం కాదు.



20

యోహాను 11 : 11
యేసు తన స్నేహితుడైన లాజరు నిద్రించుచున్నాడని చెప్పెను. మరణించిన ఒకని గూర్చి యేసు పలికిన మాటలివి. గమనించినట్లైతే బైబిలులో మరణము శాశ్వత లేక దీర్ఘ నిద్రకు పోల్చబడింది.



21


యోహాను 11 : 14
అందుకు శిష్యులు అపార్థం చేసుకున్నారు. యేసు స్పష్టంగా లాజరు చావు గురించే మాట్లాడాడు. అంతేగాని లాజరు మరేదో అవతారంలో బ్రతికి వున్నాడని అర్థంతో ఆ మాటలు అనలేదు.

## 14 - సమాధి అవతలి నుండి స్వరాలు



22


అతడు మరణించాడు. అతని శరీరం సమాధిలో పెట్టబడింది. ఇక్కడ యేసు పునరుత్థానము వరకు ఎవరు బ్రతుకరని ప్రభువు చెప్పాడు. అయితే నేనే పునరుత్థానమును జీవమునై ఉన్నానని చెప్పెను.




23

యోహాను 6 : 4o

కుమారుని చూచి, ఆయన యందు విశ్వాసముంచు ప్రతి వాడును నిత్యజీవము పొందుటయే నా తండ్రి చిత్తము. అంత్య దినమందు నేను వానిని లేపుదును.




24


అంత్యదినమందు నేను అతనిని లేపుదును - అతడు నిత్యము జీవించును.

యెహాను 6 : 4o



25


యేసు ప్రభువు మరలా వస్తాడని మన హృదయాలు ఎంతో సంతోషిస్తున్నాయి. చనిపోయినవారికి తిరిగి జీవము ఇవ్వటం ఆయన ముఖ్య ఉద్దేశ్యమై ఉన్నది. ఆయన ఎందుకు తిరిగి వస్తున్నాడు?




26


యెహాను 14 : 1 - 3

మీ హృదయములను కలవర పడనియ్యకుడి, నా తండ్రియందు విశ్వాసముంచుచున్నారు. నాయందును విశ్వాసముంచుడి.





27

నా తండ్రియింట అనేక నివాసములు కలవు లేని యెడల మీతో చెప్పెదను. నేను మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను.




28

మీకు స్థలము సిద్ధపర్చిన యెడల నేనుండు స్థలమలో మీరును వుండునట్లు నేను మరల వచ్చి నా యొద్దకు మిమ్మును తీసికొని పోవుదును.




29

నేనున్న స్థలములో మీరుకూడా ఉండాలని నా కోరిక

యోహాను 14 : 1 - 3

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు


30

యేసు వ్యక్తిగతముగా ఈ
దృశ్యమును చిత్రీకరించాడు.



31

మత్తయి 24 : 3౦, 31
మనుష్యకుమారుని సూచన ఆకాశమందు కనబడును. అప్పుడు భూమి మీదనున్న సకల గోత్రముల వారు రొమ్ము కొట్టుకొందురు.



32

అప్పుడు మనుష్యకుమారుడు ప్రభావముతోను మహా మహిమతోను ఆకాశ మేఘారూఢుడై దిగి వచ్చుట చూచెదరు.



33

మరియు ఆయన గొప్ప బూరతో తన దూతలను పంపును. వారు ఆకాశము యొక్క ఈ చివరనుండి ఆ చివర వరకు నలుదిక్కులనుండి ఆయన ఏర్పరచు కొనిన వారిని పోగుచేతురు.



34


ఆకాశము యొక్క ఈ చివరనుండి ఆ చివర వరకు


35

బూర ఎందుకు? దూతలెందుకు?


36

మరణమనబడిన నిద్రనుండి ఏర్పరచబడిన వారిని నిద్రలేపుటకు మరియు వారిని పోగు చేయటకు, యేసు సిద్ధపరచిన స్థలంలోకి, ఆయన యెడల భక్తి చూపిన వారిని చేర్చుటకు యేసు ప్రభువు రాకడ తేటతెల్లముగా వర్ణింపబడెను.



37


1వ థెస్సలోనీకయులు 4 : 13-18 నిద్రించిన మన ప్రియలను గూర్చి ఈ మర్మము మీకు తెలియకుండుట నాకు ఇష్టము లేదు.

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు




38

నిరీక్షణ లేని అన్యుల వలె మీరు దుఃఖ పడకుడి.




39

యేసు మృతి పొంది తిరిగి లేచెనని మనము నమ్మిన యెడల, అదేప్రకారము యేసు నందు నిద్రించిన వారిని దేవుడాయనతో కూడా వెంట పెట్టుకొని వచ్చును.




40

మేము ప్రభువు మాటను బట్టి మీతో చెప్పున దేమనగా - సజీవులమైన నిలిచి యుండు మనము ప్రభువు రాకడ కొరకు.




41

నిద్రించిన వారికంటే ముందుగా ఆయన సన్నిధికి చేరము.




42

అర్భాటముతోను ప్రధాన దూత శబ్ధముతోను పరలోకమునుండి ప్రభువు దిగి వచ్చును
.




43

దేవుని బూరతో మృతులు మొదట లేతురు.



44

ఆమీదట సజీవులమై నిలిచి యుండు మనమువారితో కూడా ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు మేఘముల మీద కొనిపోబడుదుము.




45

కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడా ఉందుము.

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు





46

కాబట్టి మీరు ఈ మాటల చేత ఒకని నొకడు ఆదరించుకొనుడి.

1. థెస్సలొనీకయులు 4 : 13-18



47

ఈ సందర్భంగా మనం గమనించ వలసిన 3 సత్యములు చెప్పబడినవి.



48

1. ప్రభవు మాట ప్రకారము అంటే యేసు ప్రభువు బోధించిన మాటలనే శిష్యులు అపోస్తలులు చెప్పారు.



49

2. క్రీస్తు రెండవ సారి వచ్చినపుడు సజీవులై బ్రతికి యుండువారు చనిపోయిన వారి కంటే ముందు పరలోకము వెళ్ళరు.

క్రీస్తునందు చనిపోయిన వారు అందరు ప్రభు వచ్చు వరకు వేచి యుందురు.



50

3. యేసు ప్రభువు - పౌలు మరణాన్ని నిద్రగా ప్రస్తావించారు. వారికి స్పృహ లేదు - జీవం లేదు చావులో స్పృహ వుండటం అనేది లేదు. వారికిక లోకముతో పాలుపంపులు లేవు.



51

ప్రసంగి : 9 : 5

బైబిలు చాలా స్పష్టంగా చెబుతోంది : బ్రతికి యుండు వారు తాము చత్తురని ఎరుగుదురు, అయితే చచ్చిన వారు ఏమియు ఎరుగరు.



52

చచ్చిన వారికి తెలిసేదేమిటి? ఏమీ లేదు కాబట్టి చచ్చిన వారు బ్రతికిన వారితో వారితో మాట్లాడటం అసంభవం. చచ్చిన వారు జీవించి ఉంటారనే నమ్మకము ఎక్కడనుండి వచ్చింది?



53

యోబు 7 : 9, 10

మరణములో మానవుని స్థితి గురించి బైబిలు ఇలా బోధిస్తుంది. యోబు చాలా తేటగా ఇలా చెప్పాడు. పాతాళమునకు దిగిపోయిన వాడు మరి ఎప్పడును రాడు.

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు



54

అతడిక ఎన్నడును తన ఇంటికి రాడు. అతని స్థలము అతని మరల నెరుగదు.

యోబు 7 : 10


55

ఏదేను వనములో సాతానుకు నమ్మిక వచ్చింది. అవ్వను మోసగించి, తన భర్తను నమ్మించి, నిత్యజీవముకూడ చేసి ఏదేను తోటనుండి బయటకు నెట్టివేయించాడు. సాతాను పామును మధ్యవర్తిగా ఉపయోగించాడు. సాతానుమోసములకు యజమాని



56

ఆదికాండము 3 : 4

ఆమె సాతాను అబద్దము నమ్మింది. (నీవు నిశ్చయముగా చావవు.)



57

ఆదికాండము 2 :17

సత్యమునకు, అబద్దము దేవునికి విరుద్ధము

మీరు నిశ్చయముగా చచ్చేదరు ఇది సమస్య, ఎవరిని నమ్మాలి?




58

మతి తప్పిన ఒక పిచ్చివాడు, చచ్చిన ప్రియులతో మాట్లాడ వచ్చని అంటే, మతులు గతులు తప్పి అనేక పిచ్చివాళ్ళు అవును అది సాధ్యమే అంటారు. అది సాధ్యమా? కాదు.


59

యేసు ప్రభువు బోధల ప్రకారం జీవించి వున్న మనం మరణించిన వాళ్ళతో మాట్లాడటం జరుగదు. ఎందువలన? చచ్చిన వానికేమో తెలియదు ఏదో భ్రమలో నీవు

ఆత్మలతో మాట్లాడవచ్చునని, మాట్లాడానని అనుకోవచ్చు.



60

మరణించిన వారికి ఏమి తెలియక పోతే ఆత్మలు జీవించిన వాళ్ళతో మాట్లాడాయి అంటారు. అది ఏమిటి?

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు



61

ఆత్మల సంగతి బైబిలు స్పష్టం చేస్తుంది.




62

అబద్ధపు ప్రవక్త నోట నుండి క్రూరమృగము యొక్క నోట నుండి కప్పల వంటి అపవిత్రాత్మములు బయలు వెడలగా చూచితిని.




63

అబద్ధపు ప్రవక్త నోట నుండి బయలు వెడలుట, క్రూరమృగము యొక్క నోట నుండి బయలు వెడలుట



64

దయ్యాల ఆత్మలు - పతనమైన దూతల ఆత్మలు గొప్ప సూచిక క్రియలు చేస్తూ భూరాజులు ద్వారా బయలువెడలును.




65

అవి సర్వాధికారియైన దేవుని మహాదినమున జరుగు యుద్ధమునకు లోకమంతట వున్న రాజులను పోగుచేయుటకు వారి యొద్ద నుండి బయలువెళ్లెను.


66

బైబిల్లో వారెవరు ఎక్కడ నుండి వచ్చారు అనెడి సత్యము తేటతెల్లముగా వ్రాయబడింది
.



67

ప్రకటన 12 : 7-9

అప్పుడు పరలోకములో యుద్ధము జరిగెను. ఆ ఘట సర్పము తన దూతలతో మిఖాయేలు మరియు
ఆయన అనుచరులతో యుద్ధము చేసెను.

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు




68

కాని ఘటసర్పము గెలువలేకపోయెను గనుక పరలోకమందు వారికిక స్థలము లేకపోయెను

---




69

అపవాది, సాతాను అను పేరుగల ఆ ఘటసర్పము సర్వలోకమును మోసపుచ్చుచున్న ఆ మహాసర్పము పడద్రోయబడెను.

---




70

అతడు భూమికి నెట్టబడెను అతని అనుచర దూతగణం తనతో గూడా పడద్రోయబడిరి.

---



71

వారు పడిపోయిన దూతలు ప్రియులారా, మోసపోకుడి ఆత్మలతో సంభాషించడం అంటే దయ్యాలతో మాట్లాడటమే, అది భయంకరం వారి ధ్యేయం ఒక్కటే, మరలా నొక్కి చెబుతున్నాను వారి ఏకైక ధ్యేయం మిమ్మల్ని యేసు అనుగ్రహించు నిత్య జీవం నుండి నరకానికి త్రోయడమే జాగ్రత్త,

---



72

ఆత్మలతో మాట్లాడే అనుభవం అమానుషం. నీ వెన్నులో చలిజ్వరం పుట్టించే అనుభవం దానిని నమ్మి చచ్చిన వారు బ్రతికి వస్తున్నారని నమ్మినట్లైతే మోసపుచ్చే మార్గాలకు నీవు తలుపులు బార్లా తెరిచినట్లే, జాగ్రత్త సుమా, అటువంటి అనుభవంలోకి జారిపడకు సుమా


---



73

దయ్యాల ఆత్మలతో సంభాషణను దేవుడు సంపూర్తిగా త్రోసిపుచ్చాడు చిల్లంగితనం చేసే మంత్రగాళ్ళ, కర్ణపిశాచాల వారిని సంప్రదించే వారి గురించి దేవుడు గట్టిగా హెచ్చరించాడు.

---




74

లేవీకాండం 19 : 31

కర్ణపిశాచము గలవారి దగ్గరకు పోకూడదు. సోదేగాండ్రను వెదికి సంప్రధించకూడదు . వారి వలన అపవిత్రత చేసుకొనకూడదు.

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు



75

నేను నీ దేవుడైన యెహోవాను



76

ద్వితీయోపదేశ కాం. 18:10-12
ఇశ్రాయేలీయులు వాగ్దాన భూమిలో ప్రవేశింపక మునుపు దేవుడు నిశ్చయముగా వారితో ప్రమాణము చేశాడు. దయ్యములు వద్ద విచారణ చేయువారు మీ మధ్య వుండకూడదు.



77

చిల్లంగితనము చేయువారు, మేఘ శకునగాండ్రు, జ్యోతిష్కులు ఉండకూడదు.



78

వీటిని చేయు ప్రతివాడును యెహోవాకు హేయము.
ద్వితీయోపదేశ కాం. 18 : 10-12 దేవుని మార్గములోనుండి ప్రజలను తప్పు త్రోవ పట్టించే వారు దేవునికి తెలుసు కనుకనే అట్టి అపవిత్రులను దేవుని ప్రజల మధ్యను ఉండనీయకూడదని
ఆజ్ఞాపించాడు.




79

నిర్గమ 22 : 18
శకునము చెప్పుదానిని బ్రదుకనియ్యకూడదు.


80

సౌలు చనిపోయిన వారితో మాట్లాడుటకు కర్ణపిశాచముల యొద్ద విచారణ చేసెను.



81

1 దినవృత్తాంతములు 10 : 13
సౌలు కర్ణపిశాచముల యొద్ద విచారణ చేయదానిని వెదికినందున సౌలు హతమాయెను.

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు




82

విచారణ చేయుటకు కర్ణపిశాచముల సహాయము కోరెను.



83

సాతాను క్రీస్తు స్వరూపమందు మనకు కనబడుట




84

2 కొరింథీ 11 : 14

సాతాను తానే వెలుగుదూత వేషము ధరించుకొనుచున్నాడు.



85

చనిపోవక ముందు నీకు తెలిసిన వ్యక్తి మాట్లాడటం, అదే చూపు అవే మాటలు నీవు విన్నప్పుడు ఆశ్చర్యపోతావు అని బైబిలు చెప్పుచున్నది. ఇది సాతాను తన అనుచరుల మారువేషము.



86

గతములో జీవించిన వారి వేషము ధరించు కొనివస్తారు. మంచివారు కూడ మోసపోయి సాతాను వలలో చిక్కుకుంటారు. ప్రేమించువారు లేకపాయిన సంతోషముగా సౌఖ్యముగా వున్నాడని భ్రమపరుస్తారు.



87

ఇట్టి దుష్ట కార్యముల గూర్చి బైబిలు బోధిస్తుంది, సాతానుడు క్రీస్తు వేషముతో మోసపుచ్చుతాడు. క్రీస్తు రెండవ రాకడ తెలియని గొప్ప సమూహములు సాతాను వలన మోసపోతారు. అందుచేత వీటి విషయము క్రీస్తే ముందుగా మనకు వెచ్చరించాడు.




88

మత్తయి 24 : 4, 5

ఎవడును మిమ్మును మోసపరచ కుండ చూచుకొనుడి.

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు





89

అనేకులు నా పేర వచ్చి - నేనే క్రీస్తునని చెప్పి పలువురిని మోసపరచెదరు.
అందువలన ఈ విషయము జాగ్రత్తగా నుండిడి.


90

క్రీస్తు ప్రభు కొండమీద ప్రసంగములో ఇదే హెచ్చరిక ఇచ్చెను.



91

మత్తయి 24 : 23 - 25
ఎవ్వడైనను ఇదిగో క్రీస్తు ఇక్కడ ఉన్నాడు, అక్కడ ఉన్నాడు అని చెప్పిన యెడల నమ్మకుడి



92

అబద్ధపు క్రీస్తులును, అబద్ధపు ప్రవక్తలు వచ్చి మోసపరచుటకై గొప్ప సూచక క్రియలను మహత్కార్యములను కనుబరిచెదరు.



93

సాధ్యమైతే ఏర్పరచబడిన వారిని మోసపుచ్చెదరు.




94

ఇదిగో ముందుగా నేను మీతో చెప్పియున్నాను.



95


ఒకవేళ మీతో ఎవ్వరైన చెప్పిన యెడల ఒకరు చెప్పుచున్నారని తెలిసిన యెడల చనిపోయిన నా ప్రియమైన వారు బ్రతికిరి నేను చూసానని చెప్పిన నమ్మవద్దు.



96

చనిపోయిన నా భర్తతో నేను మాట్లాడానని చెప్పిన నమ్మకుడి

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు



97

ఎవరైన - నా కుమారుడు ఆటంకవాదుల చేతిలో చనిపోయిన నా కుమారుని దర్శించాను, మాట్లాడాను నాకు ఎంతో ఆదరణ కలిగింది అని చెప్పిన నమ్మకుడి· క్రీస్తు ప్రభువు ఏమి చెప్పాడు చనిపోయినవారు నిద్రిస్తున్నారు· అయితే దురాత్మలు వారి వేషములో వచ్చి ఏర్పరచబడినవారిని సహితము మోసపరచుటకై యున్నారు· మిలియన్ల ప్రజలు మోసపర్చబడుదురు· ఎందుచేత వారు తలంపులు ఉద్దేశ్యములు అనుభవమునే నమ్ముకుందురు గాని దేవుని వాక్యమును నమ్మరు·


98

ఎర్పరచుకొనబడిన వారు మోసపాలేదు· ఎందుచేత వారి క్రీస్తు ప్రభుని నమ్మారు· వీరు దేవుని వాక్యము నమ్మారు గాని వారి తలంపులు ఉద్ధ్వేశములు అనుభవములను నమ్మలేదు·



99

ఇదియే అంతము




100

మనం దేవుని వాక్యాన్ని నమ్ముదము



101

సాతాను లేక అబద్ధమును నమ్ముదురా?


102

బైబిలు వాక్యనుసారముగ బలపర్చబడినవారు రానున్న మోసము, విపత్తులో ముంచివేయబడకుండ ఉండగలరు సత్యమందు స్థిరమైన బుద్ధిగలవారు, ఇహలోక సంబంధమైన అనుభవములు, చీకుచింతలకు అలజడ్లు పడనవసరము లేదు·


103

రానున్న మరణము విషయము ఆందోళన పడనవసరములేదు· ఒకవేళ డాక్టర్లు చనిపోతాడని చెప్పిన నీవు బ్రతుకవచ్చును·

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు





104

ఆసుపత్రి వారిచ్చిన రిపోర్టు చూచి తన శరీరమును పరిక్షించుకుంటూ గదిలో తిరుగులాడుట వలన ఏమి ప్రయోజనము.



105

లేక క్రీస్తు ప్రభువు వెలుగును వారు చూస్తారు. వారి యొద్ద నుండి వెడలిపోయిన వారి సమాచారము విన్నప్పడు లేక దేవ దూత చేతితో రమ్మని పిలుచునప్పడు ఇవి మనలను మోసపుచ్చి అసత్యములో నడిపించుటకు చేయబడుచున్నవాయని దేవుని వాక్యము ద్వారా గుర్తించగలము.





106

చూచుట ద్వారా విశ్వాసం కలుగుతుంది. నేను నాకన్నులారా చూస్తేనే నమ్ముతాను ఇది మోసపోవుటకు కారణము.



107

దేవుని వాక్యము బైబిలు నమ్మకుండ విచారకరమైన
ఆలోచనలు, తలంపులు అనుభవాలనే నమ్ముకుంటారు. ప్రపంచమంతట విశ్వాసాలు ప్రభలంగా నమ్ముతారు.




108

ఊదాహరణ పునర్జన్మము.
మిలియన్ల ప్రజలు చనిపోయినవాడు తిరిగి ఏదో రూపములో జన్మిస్తాడని నమ్ముతారు . అయితే ఏ రూపములో వుంటాడో తెలియదు. అయితే చాలా మంది జంతువుగా ఆవు, ఎలుక లేక పాములాపుడతాడని నమ్ముతారు.



109

లేకుంటే ఏదో ఒక వ్యక్తిగా గొప్పవాడుగా రాజు, పేద, బిక్షగా, గ్రుడ్డివాడు, చెవుడు, కుంటివాడు బాధకరమైన, దుర్బలమైన జబ్బుతో పుడతాడని నమ్ముతారు.



110

హిందు మతము ఈ విధంగా బోధిస్తుంది. జీవితము కాలచక్రము వంటిదని ఆ చక్రము తిరుగుతు ఉంటుందని దానిలో మనిషి చనిపోవుట తిరిగి జన్మించటము నమ్ముతారు. దీని వెనుక దాగి వున్న నమ్మకము తర్కము తెలియదు. నమ్మకములో వ్యక్తులకు వారి తీర్మాణములు, పరిష్కారాలు వుండవు.

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు




111

జీవితమునకు గమ్యస్థానము లేదు. వ్యక్తిత్వము, సంతోషము, స్నేహభావము ఎంపిక ఇవి అన్నియు చివరలో లభిస్తాయి.




112

చివరకు శాంతికరమైన శూన్యస్థితికి చేరుతారు అక్కడ మనిషిగా, జ్ఞాపకము, జ్ఞానము దేని యందు ఎప్పటికి వంతు లేదు.




113

లేదు, నీవు ఒక వ్యక్తిగా, ఆలోచించలేవు, ప్రేమ, పగ, ద్వేషము స్పర్శ ఏమీ లేదు.



114

నీటి బొట్టు వలె ఆత్మ సముద్రములు కలసిపోవును, దానికి ఇక గుర్తింపు ఉండదు.



115

బౌద్ధమతము అదే సూత్రము బుద్ధుడు అదే బోధించెను. మరణము, పునర్జన్మ లేకుండ కాలచక్రము నుండి బయటకు వచ్చి నీ కర్మఫలము పొందవచ్చును.



116

మనసాక్షి మన కోరికను
ఆపుచేస్తుంది. ఒక వ్యక్తి తన జీవితంలో తనకున్న వాంఛను సంపూర్తిగా నిలుపుకొనవలెను.




117

మన మనస్సు, శరీరము ఈ స్థితికి వచ్చినపుడు సరాసరిగా మరణం పొంది నిర్వాణం చేరుకుంటాడు. ఈ ప్రపంచ కాల గర్భములో ఇతర్లు వలె అణువుగా మారిపోతాడు.




118

ఈ ప్రధానమైన మతములలో మంచి, చెడు సమానమైన శక్తులు. ఇవి నిత్యము శాశ్వతముగా ఉంటాయని నమ్ముతారు.

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు



119

ఇండోనేషియా బాలిద్వీపములో బొరంగ నృత్యము చూడాలి.


120

వారు ఉడకబెట్టిన పెద్ద గ్రుడ్డు
ఆకారములో ఉండే దుస్తులను ధరిస్తారు. ఆరుగురు పదును, విషపూరితమైన కత్తులు పట్టుకొని వారు తయారు చేసిన మత్తుమందుతో తాగుతూ వుంటారు


121

బొరాంగ ముందుకెళ్లితే వారు వెనుకకు వెళ్లుతారు. అతను కేకలువేయుచు తిరుగులాడునపుడు వారందరు అతని వెనుక పరుగెత్తుతారు. వారు బిగ్గరగా కేకలు వేస్తూ చంపుటకు ప్రయత్నిస్తారు.


122

బొరంగ ఆగి మనుష్యుల వైపు చూస్తాడు, వారు ఆగారు, బొరంగ ఒక అడుగు ముందుకు వేస్తాడు, వారు వెనుకకు ఒక అడుగువేస్తారు. ఆరుగురు అతన్ని వెట్టిగా కొరడాలతో కొట్టెదరు. ఒకబాకు తీసి అతని మీదకు విసురుతారు. ఒకనికి తగలవచ్చు. ఆ గ్రామమంత వారి వెనుక వస్తారు. ఆ ఆరుగురుతో పోరాడి, తలలు మీద నీరు పోస్తారు. వారు వారి తలలు విపరీతముగా ఊపుతూ వారి గుడెసలోనికి పోతారు. బొరంగ వేరొక మార్గమున వెళ్లుతాడు. ఇదంత ఏమిటి? ఈ మతసంబంధమై పండుగ బొరంగ దేవునికి గుర్తు ఆరుగురు - దురాత్మలకు గుర్తు మంచి - చెడు మధ్య నిత్యము పోరాటము గలదు.


123

చరిత్ర ఈ విధముగా కాలచక్రములా తిరగాలి, చరిత్ర ఎక్కడికి పోదు. పాపమును రూపుమాపటానికి భూమి మీద, నీతి, శాంతి నెలకొల్పటానికి ఈ మతములో నిత్యము ఉండే దేవుడు లేడు.



124

క్రీస్తు ప్రభువు మనకు ఇచ్చిన జీవము పునరుత్థానమునకు మనము వందనాలు చెప్పాలా, వద్దా? మనకు గొప్ప నిరీక్షణ తెచ్చెను. పాపము ఇక నిలువలేదు. ఈ ప్రపంచ చరిత్ర ముగిసే సమయము వచ్చింది. దేవుడు క్రొత్త భూమిని సృజిస్తాడు. అక్కడ పాపము, జబ్బులు, యుద్ధము,
ఆహార కొరత, బాధలు, మరణం లేని ప్రజలుంటారు.

14 - సమాధి అవతలి నుండి స్వరాలు

## 14 - సమాధి అవతలి నుండి స్వరాలు


125

ప్రకటన 21 : 1-4

అంతట నేను క్రొత్త ఆకాశమును, క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశము, మొదటి భూమియు గతించిపోయెను.


126

సముద్రమును ఇకలేదు



127

అంతట యోహాను అను నేను నూతనమైన యెరూషలేము అను పరిశుద్ధ పట్టణము దేవుని యొద్ద నుండి దిగి వచ్చుట చూచితిని.


128

భర్తకొరకు అలంకరింపబడిన

పెండ్లి కుమార్తె వలె సిద్ధపడెను.


129

పరలోకము నుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని.

ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది.


130

ఆయన వారితో కాపురముండును, వారాయన ప్రజలైయుందురు. దేవుడు తానే వారికి దేవుడై యుండి వారికి తోడైయుండును.


131

ఆయన వారి కన్నుల ప్రతి బాష్ప బిందువును తుడిచివేయును. మరణము ఇక ఉండదు, దుఃఖమైనను, ఏడ్పైనను వేదనయైనను ఇంక ఉండదు.


132

వేదనయైనను ఉండదు, మొదటి సంగతులు గతించిపోయెను.

ప్రకటన 21 : 4

## 14 - సమాధి అవతలి నుండి స్వరాలు



133

ఇప్పుడే క్రీస్తుని స్వీకరించి తిరిగి జన్మించవా?
మరణమైన తరువాతకాదు అది చాల ఆలశ్యము మిలియన్లు సంవత్సరాలు
మానవుడు వివిధ రూపాలలో జన్మించినట్లు నమ్మేవారు అయితే ఇప్పడు ఈరోజే
ఆయనను స్వీకరించుము.




134

మన ప్రభువగు యేసు క్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడునుగాక.




135

ఆయన తన విశేష కనికరము చొప్పన మనలను మరల జన్మింపజేసెను.



136

మృతులలో నుండి యేసు క్రీస్తు తిరిగి లేచుట వలన



137

అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడ బారనిదియునైన స్వాస్థ్యము కలుగునట్లు



138

మీ కొరకు రక్షణ పరలోకమందు భద్రపరచెను.


139

నీవు నిత్యము జీవముతో ఉండగలవు ఇటువంటి నిరీక్షణ నీవు పొందవలెనని నేడే
ఆయన కోరుచున్నాడు.

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు



140

దేవుడు మనకు నిత్యజీవము దయచేసెను. ఈ జీవము
ఆయన కుమారుని యందున్నది.



141

దేవుని కుమారుని అంగీకరించువాడు జీవము గలవాడు. దేవుని కుమారుని
అంగీకరింపనివాడు జీవములేనివాడు.

1 యోహాను 5 : 11, 12

నీకు ఏలా తెలుసు? ఏ విధముగా నిజము దేవుని వాక్యము తేటతెల్లగ చెప్పుచున్నది



142

దేవుని కుమారుని యందు విశ్వాస ముంచు కొనునట్లు ఈ సంగతులను నీకు
వ్రాస్తున్నాను.




143

మీరు నిత్యజీవము పొందునట్లు

1 యోహాను 5 : 13

మీలో ప్రతివారు అడగవలసిన


ప్రశ్న నేను క్రీస్తును కలిగియున్నానా? నీవు ఇప్పడె క్రీస్తును కలిగియుండగలవు.



144


ప్రకటన 3 : 2౦

ఆయన చెప్పుచున్నాడు. ఇదిగో నేను హృదయమనెడి తలుపును తట్టుచున్నాను.



145

ఎవరైన నా స్వరము విని తలుపు తీసిన యెడల



146

నేను లోనికి వచ్చి, నేను అతను కలసి భోజనము చేయుదుము.

ప్రకటన 3 : 2౦

# 14 - సమాధి అవతలి నుండి స్వరాలు



147

నీ హృదయ ద్వారము తలుపు నేడే తెరచి ఆయనను ఆహ్వానించుము.

# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.



1

సంపూర్ణమైన ఆరోగ్యము ఏవిధముగా పొందగలము.


2


మధ్యదార సముద్ర తీరాన ఎత్తైనకొండ మీద పోర్చుగీసువారి ఆశ్రమముగలదు. అచ్చటన్న ప్రకృతి సౌందర్యము చూడ ముచ్చటగా ఉంటాయి. అయితే అక్కడకు వెళ్లటం ఒక సమస్య.
ఒక లావైన త్రాడుకు ఒక పేద్ద గంప కట్టి ఆ గంపలో కూర్చుంటే యాత్రికులను పైకి లాగుతారు.


3

ఒక దినము యాత్రకుడు, గైడు కలసి ఆ గంపలో పైకి వెళ్లె సమయములో ఆ గంప కొండకొమ్మలకు అటు, ఇటు కొట్టుకొంటూ పైకి వెళ్ళుచున్న సమయంలో, భయముతో యాత్రికుడు ఎంత తరుచుగా ఈ త్రాడు మార్చుతారని అడిగాడు?


4

భయపడవద్దు ఎప్పుడు ఈ త్రాడు తెగిపోతాదొ, అప్పడు మారుస్తారని చెప్పాడు.


5

ఈవిధముగానే మనం కూడ మన ఆరోగ్యము విషయము చెస్తాము. ఎప్పడు, మనకు జబ్బు వస్తుందో, అప్పడు ఆరోగ్యం విషయము తలుస్తాము. పాడైన అనారోగ్యమును, బాగు చేయుటకు
ఆ త్రాడు వలె క్రొత్త తాడు కొనివేస్తాడు. ఆరోగ్యము ఒక అవకాశము కాదు. మనము
ఆరోగ్యంగా ఉంటే మనమే నిర్ధారణ చేసుకోవాలి.
ప్రకృతి సంబంధమైన చట్టములు అనుసరిసై మంచి ఆరోగ్యం పొందగలము.


6

స్నేహితుడా నీవు ఆరోగ్యం పాడుచేసుకొనుటను ఇష్టపడుతావా? ప్రజలు ఆరోగ్యంగా నుండుటకు వ్యయం చేస్తున్నారా? ప్రపంచములో జబ్బులు చాల ఖరీదు గలవి. ప్రజలు డబ్బంత జబ్బులు కొరకే ఉపయోగిస్తే ఎంత డబ్బు కేన్‌సర్, ఎయిడ్స్ వ్యాధులకు ఎక్కువ ఖర్చు చేస్తున్నారు.

15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.

# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి·



7

తల్లిదండ్రులను అడగండి· వారు బిడ్డలు ముసలివారు కీళ్ళనొప్పులతో బాధ పడుచున్నారు మంచి ఆరోగ్యము కొరకు డబ్బు వృధా చేయనవసరం లేదు· ఆనారోగ్యం రాకుండ వుండటమె మహా భాగ్యం·



8

ఒక సంవత్సర జీవితం లేక ఒక దినం విలువ ఎంత?
ఎలిజబెత్తు రాణి మరణ శయ్యపై నుండి ఈ విధంగా ఏడ్చింది·
నాకు గల భాగ్యబోగాలు ఒక సమయంలో వున్నవి· ఇప్పుడు డబ్బుతో వాటని కొనలేను· సాధారణమైన, సామాన్యమైన సంవత్సరాలు ఆరోగ్యముగా గడుపు నాకు ఎంతో మేలు·




9

డా· బ్రెస్లాగా (కాలిఫోర్నియ విశ్వవిద్యాలయము)గారు
9 సంవత్సరములు పరిశోధన 7,000 మంది రొగులు మీద
7 ప్రశ్నలు వేసి, వారి ఆరోగ్యం, అలవాట్లన్ను, ఆరోగ్యము గల వారికి తేడాను తెలుసుకున్నారు·




10

ఇతడు అడిగిన ప్రశ్నలివి·



11

నీవు పొగత్రాగుదువా?
నీవు సారా త్రాగుదువా, అయితే ఎన్ని గ్లాసులు త్రాగుతావు?



12

ప్రతి రాత్రి ఎన్ని గంటలు
నిద్ర పోతావు?
నీ బరువెంత?
నీవు ఉదయం టిఫిన్ చెస్తావా?
నీవు మద్యలో చిరుతిండ్లు తింటావా?
ఈ ఏడు ప్రశ్నలకు సరియైన పద్ధతులు నీవు అనుసరిస్తే నీవు ఇతరులకంటే 11·5 సంవత్సరాలు ఎక్కువ కాలం జీవిస్తావు·

# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.




13

నీ జీవితమునకు 11.5 సంవత్సరాలు కలుపబడితే నీ జీవితమునకు - సంతోషము, ఆరోగ్యవంతమైన సంవత్సరాలు పెరిగితే నీవు ఇతరులకు ఏ సలహా ఇవ్వగలవు.

నీ సలహాలు పాటిస్తారా వారు?


దేవుడు, నీ ఆరోగ్యము సంతోషము యెడల ఎంతో శ్రద్ధ గలిగియున్నాడు. ఇది మాకు ఎంతో ఆశ్చర్యకరము.



14

3 యోహాను 1 : 2

నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలో వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను.



15


యోహాను 10 : 10

క్రీస్తు ప్రభువు ఈ విధంగా చెప్పచున్నాడు గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితిని.


16

క్రీస్తు ప్రభువు మనము సంతోషము, ఆనందము.

ఆరోగ్యధాయకమైన జీవితము గలిగి యుండాలని ఆశిస్తున్నాడు. మనం సంపూర్ణమైన జీవితం పొందాలని ఆయన ఆశ.


17

ఇది సాధ్యమా. ఏవిధంగా

ఆరోగ్యవంతులులగా ఉండగలమూ.

చాలా మందికి బైబిలులో ఉన్నట్లుగ గ్రహించరు. మన ప్రభు మనకొరకు ఆరోగ్య సూత్రాలు,

ఆరోగ్య జీవితము మన కొరకు

పెంపొందించెను.


18

ఆహార పద్దతులు, జీవిత విధానము వైద్య పరిశోధకులకు అర్థము కాలేదు. కేన్సర్ వచ్చే అవకాశాలు ఇతర్ల కంటే చాల, చాల తక్కువగా వున్నాయి. ఇది వంశ పారంపర్యముగా వచ్చిందా లేక ఈ నిరొధక శక్తి మీద ఆధారపడిందా?


19


ఆహార పద్ధతులు, పరిశుభ్రత జీవిత విధానము ఇతర్ల కంటే చాల వ్యత్యాసమున్నది. వీటిలో కేన్సర్ ఇతర అనారోగ్యాలు చాలా తక్కువ.

# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.



20

దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి బయటకు విడిపించినప్పుడు వారికి ఆరోగ్యపద్ధతులు వివరించి
చెప్పెను.
తాను చెప్పిన పద్ధతులను అవలంభిస్తే వారికి వాగ్దాన భూమికి హక్కుదారులుగా చేస్తానని చెప్పెను.



21

నిర్గమ 15 : 26
మీ దేవుడైన యెహోవా వాక్కును
శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసినయెడల



22

ఆయన ఆజ్ఞలకు విధేయులై
ఆయన కట్టడలన్నింటిని అనుసరించిన యెడల



23

నేను ఐగుప్తీయులకు కలుగజేసిన రోగములలో ఏదియు మీకు రానివ్వను.



24

నిర్గమ 23 : 25
నీ దేవుడైన యెహోవానే సేవింపవలెను. అప్పుడు ఆయన నీ ఆహారము నీ పానమును దీవించును.



25

నేను నీ మధ్యనుండి రోగములు తొలగించెదను. దీని భావము నీవు అర్ధము చేసుకొనగలవు నీవు దేవుని చట్టములను అనుసరిస్తే నీ అనారోగ్యములన్నీ మార్చి వేస్తాడు.
ఆశ్చర్యమైన సలహా ఏమిటంటే నీకు ఆయన ఉచిత సలహాలిస్తాడు.


26

కీర్తనీయుడు దావీదు మనకిచ్చే సలహా ప్రభు వాగ్దానములు మనము అనుసరిస్తే

# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.



27

కీర్తనలు 105 : 37
వారి గోత్రములలో నిస్సత్తువ చేత ఒక వేళ తొట్రిల్లు వాడొక్కడైన లేకపోవును. నేడు ఉన్న రోగములు ఐగుప్తీయులకు లేవని చెప్పవచ్చు. అది తప్పు.


28

1900 క్రీ.పూ. లోని ఐగుప్తీయుల ఎండిన పీనుగును పరీక్షించుటకు 1975 లో ప్రత్యేక సామర్థ్యముగల ఒక బృందము ఇంగ్లాండులోని మేన్‌చెస్టర్ మెడికల్ స్కూలు మ్యూజియమునకు వెళ్లారు.



29

ప్రస్తుతం మనకున్న రోగములతో అప్పటి పూర్వపు ఐగుప్తీయులు కూడా భాధపడ్డారు.




30

గుండె జబ్బులు, కేన్సర్, రక్తనాళ రోగములు కీళ్లనొప్పులు




31

కాలేయము, ధనుర్వాతం, మూత్ర పిండ రోగము దవుడ కదలక పోవుట


32

మోషే జీవించిన కాలములో
ఐగుప్తీయులు విద్య, సంస్కృతికి పేరు గాంచినది. ఆఫ్రికా దేశములోనున్న మంత్ర వైద్యమునకు సంబంధము గలది


33

1552 క్రీ.పూ. మోషే పుట్టక మునుపు పైపరస్స్ అనే ప్రాముఖ్యమైన వైద్య పుస్తకము వ్రాయబడింది. ఇందులో పుండు, గాయములు, అంటువ్యాదులు, జ్వరములు, ప్రమాదముల వలన గాయములకు (స్వస్వత) మందులు పేర్కోనబడినవి.


34

శరీరము కత్తితో చీల్చబడినప్పడు వేడి రక్తము, గుఱ్ఱం పేడ కలిపి గాయం మీద రుద్ది తే గాయం మానుతుంది. మూయబడిన దవుడ కదులుతుంది. పాము కాటుకు త్రాగేనీరు ప్రతిమ మీదుగా కరచినచోటు వేసై

15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.

## 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.



35

ఖజ్జూర పువ్వులు, కుక్క కాళ్లు నూనె ఉడక బెట్టి కలిపి బట్టతలకు వ్రాసే వెంట్రుకలు మొలుస్తాయి.



36

మోషే ఐగుప్తీయుల విద్యాభ్యాసము చేసి ఉన్నత జ్ఞాన ప్రవీణుడై మోషే రచనలు, ఆరోగ్యము, వ్యక్తిగత శుభ్రత ఆహార పద్ధతులు గూర్చి వ్రాసెను. ఇవి అన్నియ దేవుడు మోషేకిచ్చిన సలహాలు.




37

మధ్యయుగములో ప్రజలు ప్రబలంగా ప్లేగ్ వ్యాధి, కుష్ఠ రోగములు వ్యాపించి బాధించబడ్డారు.




38

ఇశ్రాయేలీయులు ప్రయాణములో దేవుడు మోషేకు ప్రాముఖ్యమైన ఆరోగ్యసూత్రాలు బోధించాడు. ప్లేగు వ్యాది ప్రబలంగా వ్యాపిస్తున్నప్పడు లక్షలాది ప్రజలు సంఘనాయకులు మీద సహాయం కొరకు ఆధారపడేవారు.





39

జార్జి రోసిన్‌గారు ఇలా అన్నారు. నాయకత్వము సంఘం తీసుకొన్నప్పడు వైద్యులు ఏసహాయం చేయలేక పోయారు.





40

పాత నిబంధన కాలములో వచ్చిన అంటువ్యాధులను నిర్మూలము చేయుటకు ఏ పద్ధ తులను తీసుకొన్నారో నేటి సంఘము గ్రహించాలి.




41

వచ్చిన జబ్బులకు చక్కని పరిష్కారము, లేవీకాండములో వ్రాయబడినవి.



42

బైబిలులో చక్కని ఆరోగ్య సూత్రాలు ఉన్నపటికి, వాటిని ఆచరించక పోవుట వలన 60 మిలియన్లు ప్రజలు ప్లేగు వ్యాధికి వాత పడ్డారు.

# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.


43

మన శరీరములు అనారోగ్యములకు శోకకుండ దేవుడు తయారు చేసాడు. జబ్బులు రాకుండ మన శరీరము నిర్మాణమైనది.


44

మనలను సృష్టించిన దేవుడు
ఆరోగ్యవంతులుగా నుండుటకు
ఆయనకు తెలియదా.


45

సుందరమైన కారు కొనుటకు ఒక మనుష్యుడు చాలకాలముగా పని జేసి డబ్బును కూడ బెట్టి కొన్నాడు.


46

ఆ కారును ఏవిధంగా వాడాలి అనే పుస్తకము ఇవ్వబడింది. క్రొత్త కారు ఏవిధంగా జాగ్రత్త తీసుకోవాలి. ఎక్కువ కాలం మన్నుటకు ఏ జాగ్రత్తలు తీసుకోవాలి. అన్నీ పుస్తకంలో వ్రాయబడ్డాయి.


47

చాల ఖరీదైన కారు యజమానికి ఇవ్వబడిన పుస్తకంలో నున్న హెచ్చరికలు సలహాలు చదివివుంటే ఇలా జరిగేది కాదు. అయితే యుజమాని గంటకు 60 మైళ్ళు ప్రయాణాన్ని కొన్ని నిమిషాలలో వెళ్ళగలనని ఆలోచిస్తే కారు వేగముగా వెళ్లాలి, బ్రేక్ నొక్కిన వెంటనే ఆగాలి అగకుంటే కారు టైర్లు అక్కడికక్కడ పగిలిపోతాయి.


48

టైర్లకు సరిపడుగాలి, కారుకు డీజిల్, నీరు గమనించాలి, వీటిని గమనించటానికి సమయం వుందా అని స్టీరింగ్ పట్టి కారు వేగముగా ఎక్కడికి వేళ్లాలంటె అక్కడకు వేళ్లితే ఏమి జరుగుతుంతో మీకు తెలుసు.


49

ఏమి జరుగుతుంతో మీకు తెలుసు. కారు రిపేర్ చేయటానికి ఎక్కువ ఖర్చు అవుతుంది. అదేవిధంగా మన అందమైన శరీరాన్ని కాపాడుకొనక పోతే ఏమవుతుంది .

మనం తప్పక ఆయన ఇచ్చిన హెచ్చరికలు అనుసరించాలి.

# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.


50

ఒకసారి జబ్బుతో ఆసుపత్రికి వెళ్లితే జీవితాంతము కూడబెట్టిన డబ్బంతా ఖర్చు అవుతుంది.


51

మనం తప్పకుండ కొంత సమయము ఏదోనువనము గూర్చి మాట్లాడాలి. ఆదాము, అవ్వలకు దేవుడు మంచి
ఆరోగ్యముగల ఆహారము ఇచ్చాడు. పాపం ప్రవేశంచకమునుపే ఏ
ఆహారము తీనాలి, తినకూడనివి బోధించాడు.



52

ఆదికాండము 1 : 29
భుమిమీద నున్న విత్తనములిచ్చు ప్రతి చెట్టు విత్తనములు, వృక్షఫలములును నీకు ఆహారముగా ఇచ్చియన్నాను.



53


ప్రతి వృక్ష ఫలములు, విత్తనమలు నీకాహారము


54

నవీన భాషలో మనము పండ్లు, గింజలు, ధాన్యములంటాము.


55

ఇది వారి ఆహారము
దేవుడు వారికి జీవవృక్షమును ఇచ్చెను. అది వారికి మంచి
ఆరోగ్యం యవ్వనం ఇస్తుంది.
ఆదాము, అవ్వ పాపము చేసిన తరువాత జీవ వృక్షమువారి వద్దనుండి తీసివేసెను.
తరువాత కూరగాయలు
ఆహారముగా ఇచ్చెను.



56

ఆదికాండము 3 : 18
నీవు పొలములోని పంట తిందువు. అవి, పండ్లు, ధాన్యములు, గింజలు
జలప్రళయం వరకు ఈ ఆహారము తిన్నారు. ఈ ఆహారం తిని వందల, వందలు
సంవత్సరములు జీవించారు.

# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.



57

ఈ భూమిమీద ఎక్కువ కాలము జీవించినవాడు మెతూషెల. మెతూషెల తొమ్మిది వందల అరువది తొమ్మిది యేండ్లు బ్రతికి మృతిబొందెను.


58

జలప్రళయము తరువాత మనుష్యుని జీవిత పరిమాణం తగ్గుతు వచ్చెను. నోవాహు కుమారుడు షేము 600 సం. జీవించెను. అతని మనువడు 239 సం. జీవించెను. అతని ముని మనవడు 175 సం. జీవించెను. దావీదు వచ్చేసరికి 70 సం. జీవించెను. జీవిత పరిమాణం తగ్గుతు బహుగా తగ్గెను.


59

జల ప్రళయము ద్వార వృక్ష జాతి కుదించబడినది. నోవాహు ఓడలో సంవత్సరం పైబడి నివసంచుట ద్వారా ఆహార కొరత ఏర్పడినది. అందు వలన దేవుడు వారిని మాంసము తినుటకు అనుమతించెను. అన్ని కాయగూరలు, అన్ని జంతువులు మంచి ఆహారము కాదు. మనుష్యుడు ఏఏ ఆహారము తినవలెనో దేవుడు చెప్పెను.


60

పవిత్రమైనవి, అపవిత్రమైనవి గలవు ఏఏ జంతువులు తనతో ఓడలోనికి తీసుకొని వెళ్లవలెనో దేవుడు చెప్పెను.




61

పవిత్ర జంతువులలో ప్రతిజాతి పోతులు ఏడును పెంటులు ఏడును, నీ యొద్ద ఉంచుకొనుము.



62

అపవిత్రమైన రెండు పోతులు రెండు పెంటులు, ఓడలోనికి తీసుకొని వెళ్లవలెను.



63

ఏజంతువులు, పవిత్రమైనవి, అపవిత్రమైనవి దేవునికి తెలుసననీ నోవాహు గ్రహించెను.

## 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.



64

ఇశ్రాయేలీలను దేవుడు ఐగుప్త బానిసత్వము నుండి విడిపించబడిన తరువాత మంచి ఆరోగ్యం దీర్ఘాయువుతో నుండాలని ఉద్దేశించెను.
ఎవి పవిత్రమైనవి ఏవి అపవిత్రమైనవి ఏవి పవిత్రమైనవో వాటిని ఆహారముగా సూచించెను.



65

జంతువులలో రెండు డెక్కలు గలదై నెమరు వేయు జంతువును తినవచ్చును.



66

జంతువులలో రెండు డెక్కలు గలదై నెమరు వేయు జంతువును తినవచ్చును.
ద్వితీయోపదేశ కాండము 14 : 6
రెండు ముఖ్యమైన సలహాలు
డెక్కలు చీలి యుండి నెమరు వేయు వాటిని తినవచ్చును.



67

4 - 6 వచనాలలో మనము తినదగిన పవిత్రమైనవి ఎడ్లు, గొఱ్ఱెపిల్ల, మేకపిల్ల, దుప్పి, ఎఱ్ఱ చిన్న జింక, దుప్పి కారుమేక కారు జింక, లేడి, కొండ గొఱ్ఱె అనునవి.



68

అపవిత్రమైన జంతువులను నేటి సమాజము అధికముగా భుజిస్తున్నారు. అవి, ఒంటె, కుందేలు, పంది. రెండు సూత్రాలు జ్ఞాపకముంచుకొనుడి జంతువులకు డెక్కలు చీలి, నెమరు వేయువాటిని తినవచ్చును. కొన్ని నెమరు వేస్తాయి కాని డెక్కలు చీలి వుండవు అవి అపవిత్రము.


69

పంది, సీమ పంది డెక్కలు చీలి వుంటుంది. కాని అది నెమరు వేయదు.
అపవిత్రమైనవి పందిని గూర్చి బైబిలు ఏమి చెబుతుంది.



70


లేవి 11 : 7, 8
పంది రెండు డెక్కలు గలదిగాని అది నెమరు వేయదు గనుక అది మీకు అపవిత్రము.

## 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.



71

వాటి మాంసమును మీరు తినకూడదు. వాటి కళేబరములను ముట్టకూడదు, అవి మీకు అపవిత్రములు దేవుడు అపవిత్రమని చెప్పినవన్నియు పాకీ దొడ్లను శుభ్రం చేసే జంతువులు ఏజంతువులు ఆరోగ్యమైనవి. ఏవి మనకు జబ్బులు అంటువ్యాదులకు మూలము ఆయనకు తెలుసు.



72


కీర్తనలు 84 : 11

యధార్థముగా ప్రవర్తించువారికి ఆయనయే మేలు చేయక మానడు.



73

పంది శుభ్రము చేసే జంతువు, కుళ్లిపోయిన ఆహారం, చెత్త కుండిలో పడ వేసిన చెత్త చెదారము తిన్న కొద్ది సమయంలోనే అరగిపోతుంది. ఆవు ఆహార పద్ధతి వేరు. ఆవు తిన్న

ఆహారం 48 గంటలలో రక్తంగా మారి భలము ఇస్తోంది. తన శరీరములో నున్న మాలిన్యములు శుభ్రపరచుటకు గంటలు పడుతాయి.


74

పంది మాంసము తినడం వల్ల మానవ శరీరంలోనికి క్రిములు ప్రవేశించి అక్కడ నుండి మన ప్రేగులలో చేరి వృద్ధిచెంది ప్రాణాంతకమయ రోగము రావడానికి కారణమౌతుంది.


75

ఈ క్రిములు రక్తములో చేరి ఇతర శరీర భాగము లోనికి ప్రవేశించి అనేక రోగములకు గురి చేస్తాయి. సరియైనరోగ నిర్ధారణ చేయకుండా తినిన ఆహారం విషం అని, కీళ్లనొప్పియని చెపుతారు.


76

మోషే కాలములో ఎండిన పీనుగులను పరిశీలనచేసి, వారు పంది మాంసము తినుట ద్వారా వారి శరీరములో క్రిములు చేరి ప్లేగు వ్యాధితో మరణించినట్లు కనుగొన్నారు. దేవునికి తెలుసు ఏది మంచి అహారము. చేపలు విషయము దేవుడు ఏమి చెప్పాడు.


77

ద్వితి. 14 : 9,10

నీటిలోని జలచరములు మీరు తినదగినవి రెక్కలు, పొలుసు, ముళ్లు గల చేపలు తినవలెను.

15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.

## 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి·




78

రెక్కలు పొలుసులు, ముళ్లు లేని వాటిని మీరు తినకూడదు అవి మీకు హేయము·
ద్వితీ 14 : 9, 10



79

మరల గమనించండి, ఇచ్చట తేట తెల్లగా గుర్తించదగినవి· సులభముగా అర్థము చేసుకొనగలిగినవి·



80

1 పొలుసులుగలవి·



81

2 రెక్కలు గలవి·
ప్రపంచములో అధికముగా పొలుసు, రెక్కలు లేని సముద్ర చేపలు తింటున్నారు·


82

డా· బ్రూస్ హెస్టెడ్ గారు లోమా లిండా విశ్వ విద్యాలయములో పని చేస్తున్న వీరిని ప్రభుత్వం మనుష్యులకు ఏ చేపలు మంచి ఆహారం ఏచేపలు విషపూరితమైనవి· పరిశోధన చేయమన్నారు·


83

ఓడలో పని చేసే వారు ఓడ పగిలిన లేక మునిగిన సమయంలో ఎడారిలో చిన్న గుంటలలో నున్న చేపలు మంచివా లేక విషపూరితమైనవా తెలుసుకొని తినాలి· లేకుంటే చనిపోతారు· మిలటరీ నౌకా సైన్యం వారు ఒకే పద్ధతి అనుసరించాలి· ఇశ్రాయేలీయులకు దేవుడు 3,500 క్రితమే ఎట్టి ఆహారం తినాలో బోధించాడు·



84

నీటిలో నివసించు జలచరములకు పొలుసు, రెక్కలు గలవాటిని తినవచ్చును· మనం తినకూడనివి, తినదగినవి చేసాడు, ఏది తినాలో కూడ మనకు చెప్పాడు·

# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.


85


పక్షులు విషయం బైబిలు ఏమి చెప్పుచున్నది.



86

ద్వితీ 14 : 11, 12

పవిత్రమైన ప్రతి పక్షిని మీరు తిన వచ్చును.



87


అయితే వీటిని మీరు తిన కూడదు.

11, 12 వచనములు



88


దేవుడు తినరానివి ఒక జాబిత ఇచ్చెను పక్షిరాజు, పెద్ద బోరువ, గద్ద, ఎర్రగద్ద, కాకి, కోకిల, డేగ, గుడ్లగూబ, హంస, కొంగ, బాతు, చెరువు కాకి, కుకుడుగువ్వ, గబ్బిలము.



89

ద్వితీ 14, 19

ఎగురు ప్రతి పురుగు మీకు హేయము వాటిని తినకూడదు.



90

లేవి 3 : 17

దేవుడు ఇచ్చిన కట్టడం అది మీ తర తరములకు మీ నివాసస్థలములోను నిత్యమైన కట్టడం.



91

మీరు క్రొవ్వునైనను, రక్తమునైనను తినకూడదు.


# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.


92

నిష్ఠగల యూదులు నేటికిని
ఆచరించుచున్నారు
ఒక జంతువును మెడ కోసినప్పుడు తలక్రిందులుగా వ్రేలాడ తీస్తారు. ఎందుచేత రక్తమంతా కారుటకు తక్కిన రక్తమంత లేకుండుటకు ఉప్పునీటిలో ముంచి వుంచెదరు
.


93

క్రొవ్వు తీసివేయాలి, తినకూడదు. రక్తము క్రొవ్వు తినకూడదు. దేవుడు మనకు ఇచ్చిన ఆచార పద్దతులను అనుసరించాలి.


94

అయిన నవీన పరిశోధనలు దేవుడు తన ఉన్నతమైన జ్ఞానముతో ఇచ్చిన హెచ్చరికలను నవీన పరిశోదనలు బలపర్చుచున్నవి.


95


మన శరీరములో నున్న రక్తములో మలినములు, సూక్ష్మజీవులు, అంటువ్యాధులు ప్రవహిస్తాయి. చాలా జబ్బులు రక్తములో ఉండి శరీరమంత వ్యాపిస్తాయి.


96

మనకు తెలుసు క్రొవ్వు పదార్థాములు విరివిగా పాలు, పాలపదార్థములోను మాంసములో ఉంటాయి. వీటిద్వార రక్త పీడనము అధికముగాను మన రక్తనాళములు జబ్బులు, గుండె జబ్బులు వస్తాయి. ఇవి రాకుండ వుండాలంటే మన సృష్టి కర్తను నమ్మి ఆయన ఇచ్చిన మంచి
ఆహారము భుజించాలి.


97

మంచి ఆరోగ్యము కొరకు వ్యాయామం చేయాలి. దేవుడు
ఆదాము, అవ్వను సృజించిన తరువాత వారికి సేధ్యము చేసి బ్రతకమని చెప్పాడు. అంటే మనిషికి వ్యాయామము ఎంతో అవసరము.



98

ఆదికాండము 2 : 15
దేవుడు నరుని తీసుకొని ఏదేను తోటలోను సేధ్య పరచుటకు దాని కాచుటకు వానిలో ఉంచెను.

## 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.


99

వ్యాయామము అనేక జబ్బులు రాకుండ కాపాడుతుంది. బలహీనమైన శరీరము త్వరగా పాడైపోతుంది.


100

వ్యాయామము మన కండరములను రక్త నాళములను పటిష్టము చేస్తుంది.


101

ఊపిరి తిత్తులు బలముగా వుంటాయి. శ్రమలేకుండా ఊపరి తీసుకొనుటకు వీలౌతుంది.


102

గుండె రక్తమును ఇతర నాళములకు పంపుటకు ప్రాముఖ్యత వహించుచున్నది. శరీరమునకు బలము ప్రాణవాయువు ద్వారా కలుగుచున్నది. ఆదామ, హవ్వలు పాపము చేసిన తర్వాత శరీరిక బలము పొందుటకు వారిని కష్టపడి పని చేయుమని చెప్పెను.




103

ఆదికాండము 3 : 19
నీవు కష్టపడి చెమట కార్చి ఆహారము తిందువు నీవు మన్నే గనుక తిరిగి మన్నై పోదువు నీ నిమిత్తము నేల సపింప బడి యున్నది. ప్రయాసముతోనే నీవు బ్రతుకు దినములన్నియు దాని పంట తిందువు. అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును.


104

మానవుని వ్యాయమములు దేవునికి తెలుసు, మానవ శరీరానికి మాత్రమే కాదు అయితే శరీర వ్యాదులు రాకుండ చేస్తుంది.
సోమరితనము సాతానుకు అది కర్మాగారము.



105

నిర్గమ కాండము 20 : 9
దేవుడు చెప్పాడు  ఆరు దినములు నీవు కష్టపడి నీ పని అంతయు చేయవలెను. ప్రతివారు ఆరుదినములు కష్టపడి పనిచేస్తే అలసి పోయి ఏ సమస్యలోనైన పడిపోతారు.

## 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.




106

మన దేహములు దేవునికి తెలిసేయున్నవి. దేవునికి మనము ప్రాముఖ్యతనిస్తే, మన శరీరములు కూడ జాగ్రత్త తీసుకొంటాము.




107


1 కోరింథీ 6 : 19, 2o

అపోస్తులుడైన పౌలు చెప్పుచున్నాడు. మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నదని మీరెరుగరా.




108

నీవు నీ సొత్తుకాదు, నీవు దేవుని వాడవు.




109

విలువపెట్టి కొన బడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమ పరచుడి.

1 కోరింథీయులు 6 : 19, 2o



110

సృష్టి, రక్షణ ఏర్పాటు ద్వార మానవుడు దేవుని సొత్తు, మనము విలువైన క్రీస్తు సిలువ త్యాగము ద్వార కొనబడ్డాము. అందుచేత మనము ఏమి చేసినను దేవుని మహిమ కొరకు చేయుటయే.




111

కాబట్టి మీరు భోజనము చేసినను పానము చేసినను మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమ కొరకు చేయుడి.





112

1 కోరింథీ 3 : 17


ఎవడైనను దేవుని ఆలయమును పాడు చేసిన యెడల దేవుడు వానిని పాడు చేయును.

# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.





113

దేవుని ఆలయము
పరిశుద్ధమైనది. నీవు
ఆలయమైవున్నారు.
1 కోరింథి 3 : 17
ఏవిధముగా శరీరమును పాడు చేస్తున్నానని చాలా విషయాలు మనము వదలి
వేయమని
పౌలు వ్రాస్తున్నాడు.





114

1 కోరింథి 6 : 9, 1o
మోసపోకుడి, జారులైనను, విగ్రహారాధకులైనను వ్యభిచారులైనను, ఆడంగి తనముగలవారులైనను, పురుష సంయోగులైనను, దొంగలైనను త్రాగుబోతులైనను, దూషకులైనను, దోచుకొనువారైనను పరలోకమునకు వారసులుకాలేరు.




115

దొంగలైనను నీచులైనను, త్రాగుబోతులైనను దూషకులైనను వారసులు కాలేరు.
శరీరమును పాడు చేసుకొను వారు పరలోకమునకు వారసులు కాలేరు.





116

సామెతలు 2o : 1
సోలోమాను చెప్పుచున్నాడు.
ద్రాక్షారసము వెక్కిరింతలు పాలుచేయును. మద్యము అల్లరిపుటించును. దాని వశమైనవారందరు జ్ఞానములేనివారు.




117

ద్రాక్షారసము మిక్కిలి ఎఱ్ఱబడును గిన్నె లోపల తళతళలాడు చుండును. త్రాగుటకు రుచిగా నుండును దానివైపు చూడకుము.




118

పిమ్మట అది సర్పమవలె కరుచును కట్లపామవలె కాటు వేయును.

15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.

## 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.



119


విపరీతమైనవి నీకన్నులకు కనబడును. నీవు వెఱ్ఱిమాటలు పలుకుదువు.


120

ద్రాక్షారసము త్రాగుట 50 శాతము ప్రమాదములు జరుగుచున్నవి.


121

హత్య చేయుట, హత్యకుగురి అవ్వటము త్రాగుడు ద్వారానే 50 శాతం జరుగుచున్నవి.


122

సారా త్రాగుట ద్వారా శరీరములో నున్న విటమిన్లు పాడౌతాయి. ఇంకా ఇతర శీతల పానీయాలు శరీరమునకు హానికరము.


123

సారా త్రాగే వారికి కాలేయ సంబంధమైన రోగములు వస్తాయి. 12 సంవత్సరాల జీవిత పరిమాణము తగ్గిపోతుంది. పది మందికి ఒకరు సారాకు బానిసైపోతున్నారు.


124

అధునిక పరిశోధకలు ఈ విధంగా చెప్పచున్నారు. మనుష్యని మెదడు జీవకణాలు చనిపోవును, రక్త నాళాలు పాడవుతాయి.


125

సారా త్రాగే తల్లికి పుట్టే బిడ్డలకు అంగవైకల్యము వస్తుంది. క్రైస్తవులు సారా త్రాగితే గొప్ప పాపఫలితము నొందుతారు.


126

క్రైస్తవులు సాతాను శోధనలు జయించాలి మనుస్సు స్వాదీనములో ఉంచుకొనవలెను . త్రాగేవారు, మంచి, చెడ్డ భేదములను గ్రహించలేరు.

# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.


127


క్రీస్తు ప్రభువు దాహమడిగినపుడు, సిపాయి చేదు ద్రాక్షారసమునోటికి అందించినపుడు ఆయన అది త్రాగలేదు.


128

క్రీస్తు సిలువమీద అతి తీవ్రమైన నొప్పిని భరించెను. బాధమర్చిపోవుటకు క్రీస్తు ప్రభువు చేదు కలిసిన ద్రాక్షారసమును త్రాగలేదు. చనిపోవువరకు బాధననుభవించెను.


129

సాధారణ దుర అలవాట్లు ద్వార మంచి ఆరోగ్యము పాడవుతుంది. పొగ త్రాగనివారి కన్నా పొగ త్రాగేవారికి ఊపిరి తిత్తుల కేన్సర్‌తో చనిపోతారు. పోగాకు ద్వార కేన్సర్, పొగ త్రాగేవారికి గుండె జబ్బులు వలన 103 శాతం మరణిస్తున్నారు. అప్పడప్పడు పొగ త్రాగేవారికి కూడ ప్రమాదమున్నది.


130

ప్రతి సంవత్సరము 55,000 మందికి ఊపిరి తిత్తులలో వాయిగోళాల వాపుకి గురి అవుతున్నారు.
నికోటిన్ అనే విషపదార్ధము వలన రక్తనాళములు ముడుచుకొని ప్రమాదం సంభవిస్తుంది.


131

గుండెకు రక్తము చేరవేసే రక్తనాళములలో క్రొవ్వు చేరి రక్త ప్రసరణ ఆగిపోతుంది. రక్తం గడ్డకట్టుకొనిపోతే అది చివరకు గుండె నొప్పికి దారి తీస్తుంది.


132

పొగ త్రాగే వ్యక్తి బలహీనతకు లోనై ప్రాణవాయువు మెదడుకు చేరకుండ చేస్తుంది.


133

గర్భంతోనున్న స్త్రీలు పొగ త్రాగుటవలన బిడ్డ రక్తనాళములు పాడవుతాయి. పుట్టిన చిన్న బిడ్డ 27 శాతం చనిపోవుటకు కారణములు పొగ త్రాగుటవలన

15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.

# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.



134

గత సంవత్సరం అమెరికాలో సిగరెట్లు కాల్చుట ద్వార 5,00,000 మంది చనిపోయారు.




135

ప్రభువు చెప్పాడు, నరహత్యచేయుకూడదు. అనేకమంది తినుట, త్రాగుట పొగ పీల్చుట ద్వారా మరణాన్ని కొనితెచ్చుకొంటున్నారు.



136

హత్య చేసుకోడానికి చాల మంది చాకులు, చెంచాలు, ముళ్ల గరిటెలను వాడుతున్నారు. ఒకవేళ కప్పలు, సీసాలు కూడ వాడవచ్చు.



137

కాఫీలో కేఫిన్ అనే విషపదార్థము ఉత్తేజపరచే విషము అని డాక్టరు హెరాల్డ్ షిరాక్, యం.డి.గారు చెప్పారు.
నీవు నీ ఆరోగ్యం వాల్యూం 1 పేజీ 413.



138

టీ, శీతల పానీయాలలో కేఫిన్ విషపదార్థమున్నది. ఈ పానీయాల ద్వారా గుండె, నరాలు, కండరాల జబ్బులు మరియు మూత్రాశయము కేన్సర్ వచ్చును.


139

ఎవరైన ఒకరు తనగదినుండి వేరే స్థలమునకు వెళ్లి కేఫిన్ రక్తనాళమునకు ఇంజక్షన్ 2 గంటలకొకసారి తీసుకొంటే మనము అతన్ని వ్యసనానికి బానిస అంటాము.




140

నిజమైన మీతానుభవమంటే శరీరమునకు హాని పర్చే ఏవస్తువైనను తీసుకొనకుండుట, మంచివి మితముగా వాడవచ్చును.


141


మంచివికానివి ఎక్కువగా వాడతారు. ఇవి ప్రమాధకరమైన సమస్యకు దారి తీస్తుంది. ఆరోగ్యం పాడవుతుంది.

# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.



142

శరీరములోనున్న ఒక పౌను క్రొవ్వు అది శరీరములో ఇమడాలంటే 2/3 మైలు దూరము గల కొత్త రక్తనాళము అవసరము.



143

గుండె రక్తమును రక్తనాళముల గుండా ప్రవహింప చేస్తుంది.

హెరాల్డ్ షిరాక్ యం.డి. నీవు - నీ ఆరోగ్యం వాల్యూం 1 పేజీ. 395


144


అతి బరువు గలవారు అతిగా పనిచేసే వారికి గుండె, మూత్ర పిండాలు ఊపిరి తుత్తుల వ్యాధులు సన్నగా వున్న వారికంటే ఎక్కువగా ఉంటాయి.


145

మనము ఆరోగ్యముగా సంతోషముగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు. మనం నీతిగా ఆనందంగా, బాధ్యత పూర్వకముగా ఉండాలి. మనకు అత్యున్నతమైన జీవితం ఉండాలి. దేవుడిచ్చిన సలహాలు, చట్టాలు అనుసరిస్తే ఎక్కువ కాలం ఆరోగ్యముగా జీవించగలము.


146

విశ్రాంతి - పని నుండి విరామం. మనము పని వత్తిడి నుండి విరాము పొందాలి. క్రీస్తు ప్రభు దినమంత వచ్చిన సమూహములతో పనిచేసి విశ్రాంతి తీసుకొనేవారు.



147

మీరేకాంతముగా అరణ్య ప్రదేశమునకు వచ్చి, కొంచెము సేపు అలసట తీర్చుకొనుడని చెప్పెను. ప్రభు మనకు విశ్రాంతి, విరామము కావాలని చెప్పాడు.



148

అందుచేత మనకు సబ్బాతు ఇచ్చెను. మనము మన సమస్యలు, పని మర్చిపోయి ఆయనతో గడపమని చెప్పాడు.

# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.


149

భారమైన పనినుండి
అరణ్య ప్రదేశమునకు వెళ్ళనవసరంలేకున్న, విశ్రాంతి విరాముగల  స్థలమునకు సంవత్సరమునకు ఒకసారి వెళ్ళాలి. పర్వతాలలో ఎవ్వరు లేని ప్రదేశాలు, చక్కని లోయలు, లోతైన లోయలు, సెలయేరులు
గల స్థలాలు మనస్సునకు ఉల్లాసమునిస్తాయి.


150


పట్టణమునకు జనసమూహమునకు శబ్దము గల రోడ్డులనుండి మంచి స్థలమునకు వెళ్ళి సంతోషముగా, గమత్తుగా గడపాలి.


151

మనము ఇచ్చట కొంత పరలోక అనుభవము పొందాలి. ఈ భూమి నూతన ఛాయగా మారుతుంది. అచ్చట రోగములు, ప్లేగులు ఎన్నటికి వుండవు.



152

నేను అక్కడకు వెళ్ళుదునని అంటావు. నాకు చెడ్డ అలవాట్లువున్నాయి. నేను ఏవిధంగా మానుకోవాలి. మీకు ఒక శుభవార్త దేవుడు నీవు
నీ సొంతగా ఏది చేయవద్దని అంటున్నాడు.



153

ప్రభువు చెప్పచున్నాడు నేను లేకుండా మీరేమి చేయలేరు. మన సొంత శక్తిమీద చెడ్డ అలవాట్లు మానలేము. మన ప్రభువు మన దగ్గరనే వున్నాడు. మనకు సహాయము చేయుటకు సిద్ధముగా నున్నాడు. పౌలుకు తెలుసు ఆ రహస్యము.



154

నన్ను బలపరచునాని యందే నేను సమస్తమును చేయగలను.

# 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి·


155

ఒక సాయంకాలం ఒక స్త్రీ క్రమంగా జరిగే సువార్త కూటాలకు హాజరైనది· పాష్టరుగారు ఆమెను దర్శిస్తూ, ఆమెను తిరిగి దేవుని కుటుంబములో చేరమని మాట్లాడినారు· ఆమె కండ్లు పులకించి సమాధానం చెప్పినది· దేవుని కుంటుంబములో చేరడం నాకు ఇష్టమే· కాని నేను చేరలేను· నేను పొగ త్రాగుతాను  పాష్టరుగారు ఆమెను పేరు పెట్టి పిలచి ఇలా అడిగారు· ఈ దురలవాటునుండి నీవు జయించాలని యేసు కోరుచున్నాడని నమ్ముచున్నావా? ఔను, నేను నమ్ముచున్నాను· కాని నేను జయించలేను· నేను బలహీనురాలుని, ఆయన (పాష్ఠరుగారు) ఇలా అన్నారు· నేను నీ కొరకు ఒక బైబిలు వాక్యం చదువవచ్చునా? పాష్ఠరుగారు

1· యోహాను పత్రిక 5 : 14 వచనం చదివినారు· ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించును· ఇప్పడు పాష్ఠరుగారు మేరిని వాక్యం చదివి అడిగినారు· ఈ పొగ త్రాగేదురలవాటు విడిచి పెట్టగల ధైర్యం నీకుందా? లేదు అని జవాబు చెప్పింది· మంచిది· అయితే బైబిలు ఏమి చెప్పచున్నదంటే ఆయనలో ఈ లాంటి దురలవాటు దూరం చేసుకోగల ధైర్యం మనకున్నది అని అయ్యగారు అన్నారు· అయితే అలాంటి నమ్మకం, ధైర్యం నీకేది? అని అడిగినప్పడు ఆమె అయనలోనే వున్నదని జవాబిచ్చినది·

15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి·

## 15 - గడియారము వెనుకకు త్రిప్పి పెట్టండి.


156

పాస్టరుగారు మరొకసారి, యెహాను 5 : 14 చదివివారు. పొగ త్రాగడం తప్ప, మనము
ఆయన చిత్తానుసారముగా ఏది అడిగినను, మన మొర
ఆలకిస్తాడు మరియ వంక తిరిగి పాస్టరుగారు ఇలా అడిగినారు. ఈ మాటలు నీ బైబిలులో వ్రాయవచ్చునా? మాటలు వ్రాయుటకు నీ బైబిలును ఇస్తావా? లేదు లేదు, నా బైబిలులో వాక్యాలు మార్చడం నాకిష్టంలేదు. అని మేరి అన్నది. నీవు పొగ త్రాగే దురలవాటు మానడం దేవుని చిత్తమేనా? అని అడిగారు పాస్టరుగారు. ఆమె ఔను దేవుని చిత్తాను సారమేనని జవాబిచ్చినది. అయితే ఆయన వాగ్దానం ప్రకారం శక్తినిమ్మని ధైర్యంగా క్రీస్తుని అడగగలవా? ఔను ఆయనకు అడగగలనని వాకు నమ్మకమున్నది. అని ఆమె జవాబిచ్చినది. నాకు మరొక ప్రశ్నవున్నది. ఈ పొగ త్రాగే దురలవాటు విడవడానికి శక్తి కావాలని ఎప్పడు అడుగుతావు? ఈ వారం లోనా, ఈ నెలలోనా, మూడు నెలలోనా? శక్తి నెప్పడు పొందుతావు? ఆ తరువాత పాస్టరుగారు బైబిలు తెరచి యోహాను సువార్త 1 : 12 చదివినారు. తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. క్రీస్తునంగీకరించడమనగా క్రీస్తు శక్తిని పొందడమే యని అర్థము అని చెప్పి పాస్టరుగారు తన ప్రసంగమును కొనసాగించారు. ఇప్పడు, ఈ రాత్రిలో క్రీస్తునందు నమ్మికయుంచుటెట్లో చూచినారు. ఆయన చిత్తాను సారముగా మనమేది అడిగినను యేసు మనకు ఇస్తాడు అని చూచి తెలుసుకున్నాము. కాబట్టి మేరీ, పొగ త్రాగే దురలవాటు మానడం
ఆయన చిత్తమై యున్నదని తెలుసుకొనినావు. ఆయనను అంగీకరించడం ద్వారా ఆయన శక్తిని కూడ పొందగలమని మనము తెలుసుకొనినాము.


157

ఆయన సహాయం ద్వార, నీవు సమృద్ధిగల, ఆరోగ్యకరమైన, ఆనంద జీవితము ఇక్కడ, ఇప్పడు జీవించగలవు. ఈ భూమి కొత్తదిగా చేయబడిన తరువాత కూడ ఆనంద కరమైన నిత్య జీవమునునుభవించగలవు. నీవు యేసు యొద్దకు చేరు. ఆయన నీ యొద్దకు చేరును.

# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట .



1

నీవు తిరిగి ప్రారంభించగలవు.



2

మార్చి 1992 ఒక సువార్త సేవకుడు మాస్కో క్రేమ్‌లిన్ హాలు నందు సువార్తకూటములు నడిపించినాడు. ఒక దినమునందు తన గదిలో కూర్చొని యుండగా అకస్మత్తుగా తలుపు తెరుచుకున్నది.


3

ఒక బలమైన యవ్వనుడు గడ్డము పెరిగి చాలా కరుకుగా కనపడె ఇతడు ఆయన గదిలోనికి దూసుకువచ్చినాడు. తనను కొట్టుటకు వచ్చుచున్నాడు అని అనుకొని ఆ దైవ సేవకుడు ఒక అడుగు వెనక్కి వేసాడు. రష్యా భాష అనువాదకుడు వారిరువురి యొద్దకు వచ్చి అడ్డుకున్నాడు. వెంటనే చాలా బాధలో తనెవరో చెప్పినాడు. తర్జుమా చెయ్యువాడు ఈ విధముగా నుడివెను. ఈయన మాస్కో నందున్న మహా పేరు మోసిన దొంగలలో ఒకడు ఇరువది ఎనిమిది తఫాలు జైలుకు వెళ్లి వస్తున్నాడు. నిస్సాహయత, నిరీక్షణ రహితమయిన తన జీవితమునకు నిరీక్షణ సమాధానము కొరకు ఎదురుచూచుచున్నాడు. అయితే సువార్త సేవకుడు యోహాను 1 : 9 నెమ్మదిగా చదివి వినిపించాడు. మనము మన పాపములు ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును, నీతమంతులు గనుక ఆయన మనపాపములను క్షమించును. కలత చెందిన ఈయ్యనకు సిలువపైన దొంగను గురించి చెప్పి ఆయన ఎవ్విదముగా పాప కమాపణ పొందినది వివరించుచు యేసు ఈ దినమునకూడా అదే రకమయిన రక్షకుడని చెప్పెను. ఆయన పాప క్షమాపణను, విడుదలను, రక్షణను నీకు ఇస్తున్నాడు తీసుకో, ఆనందించు, దేవునికి స్తోత్రము చెల్లించు. పాప భారముతో నున్న ఈ రష్య యవ్వనుడి కన్నీటిధారతో, మోకరించి దేవుని యొక్క పాప క్షమాపణను పొంది యుండెను.


4

ఒక సంవత్సరము తరువాత ఈ సువార్త సేవకుడు మాస్కో పట్టణమును దర్శించెను. ఒక నూతన దేవాలయ కట్టడములో
విశ్వాసులతో దేవుని స్తుతించుచుండగా మారు మనస్సు పొందిన ఈ గజదొంగ పాటలు పాడుచునుండెను.

16 - నూతనమైన జీవనము ప్రారంభించుట .

# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట ·



5

పాత నేరస్తుడి ముఖములో అంతరంగిక శాంతి కనిపించింది·
క్రీస్తును అంగీకరించిన తరువాత, సంతోషం ప్రకాశించింది
బైబిలు అతన్ని పూర్తిగా మార్చి వేసింది· క్రీస్తు లో బాప్తిస్మము పొందాడు· బాప్తిస్మము ద్వారా పూర్తిగా మార్పు వచ్చింది· బాప్తిస్మము ద్వారా క్రొత్త జీవితము పొందాడు·
బాప్తిస్మము జీవితాలను మార్చి వేస్తుంది· క్రీస్తు ద్వారా నూతన జీవితము ఆయన కృప వలన అపోస్తలుడైన పౌలుగా తయారయ్యాడు·

---



6

సౌలు రోమా దేశపు పౌరుడు యెరూషలేములో ఉన్నత ఉపాధ్యాయుల వద్ద విధ్యాభ్యాసము చేసెను· యూదుల మతము పట్ల నిష్టగలవాడు యూదా మతము పక్షమున వాదించువాడు·


---



7

సౌలు పౌలుగా మారిన తరువాత ఆయనే చెప్పాడు· నేను క్రైస్తవులను పూర్తిగా పతనము చెయ్యాలను కొన్నాను·


---




8

(అపోస్తలుల కార్యములు 22 : 4, 5)
ఈ మార్గములో నున్న పురుషలను, స్త్రీలను బంధించి చెరసాలలో వేయించుచు మరణము వరకు హింసించితిని·

---




9

దమస్కులోని వారిని కూడా బంధించి దండించుటకు యెరూషలేమునకు తేవలెనని అక్కడికి వెళ్ళితిని·
అపోస్తలుల కార్యములు 22 : 4, 5

---



10

నేను ప్రయాణము చేయుచు దమస్కునకు సమీపించినప్పుడు మధ్యహ్నాన కాలమందు ఆకాశమునుండి గొప్ప వెలుగు ప్రకాశించగా నేలపైన పడెను·

---




11

(అపోస్తలుల కార్యములు 22 : 7)
సౌలా, సౌలా నీవెందుకు నన్ను హింసించుచున్నావని నాతో ఒక స్వరము పలుకుట వింటిని·

# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట .



12

అందుకు నేను - ప్రభువా, నీవెవ్వడవని అడిగితిని.



13

నేను నీవు హింసించుచున్న నజరేయుడను యేసును అని నాతో చెప్పెను.

అపోస్తలుల కార్యములు. 22 : 7, 8



14

(అపోస్తలుల కార్యములు 22 : 10)

గర్విష్టి అయిన పరిసయ్యుడు నమ్రతతో ప్రభువుని అడిగెను,

ప్రభువా, నేనేమి చేయవలెనని అడుగగా ప్రభువా- నీవు లేచి దమస్కులోనికి వెళ్ళుము

.



15


అక్కడ నీవు చేయుటకు నియమింపబడిన వన్నియు నీకు చెప్పబడను.

అపోస్తలుల కార్యముల 20 : 10


16

వెలుగు యొక్క ప్రమాదము వలన సౌలు చూడలేకపోయెను.


కూడనున్న వారు దమస్కునకు నడిపించిరి.


17

మూడుదినములు పాటు దేవుని ప్రజలను పెట్టిన బాధలు తలంచుకొనుట సౌలునకు సమయము ఇవ్వబడినది.

సౌలునకొచ్చిన హృదయ వేదన అంతింతకాదు.


దేవునితో సంభందము మెరుగు పరచుకొనుటకు సౌలునకు సమయమివ్వబడినది.


18

కటిక చీకటిలో మూడుదినములు గడిపిన పిదప దేవుడు అననీయ అను ప్రవక్తను పంపించెను. అప్పడు అననీయ సౌలుతో ఇట్లనెను.

16 - నూతనమైన జీవనము ప్రారంభించుట .


# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట



19


(అపోస్తలుల కార్యములు 22 : 13)

సౌలా, సహోదరా, దృష్టి పొందుమని చెప్పగా ఆగడియలోనే నేను దృష్టిని పొందితిని.




20

అప్పడతడు మన పిత్రు దేవుడు. ఆయన నోట మాట వినుటకు నిన్ను నియమించియున్నాడు.



21

నీతిమంతుని కనుము. ఆయన నోట మాట వినుము.




22

నీవు కన్నవాటిని, విన్న వాటిని గూర్చియు సకల మానుష్యుల యెదుట ఆయనకు సాక్షివైయుందువు.

అపోస్తలుల కార్యములు 22 : 15


అప్పడు సౌలు తన జీవితములో ముందుకు వెళ్లటకు పాత జీవితమునకు తలుపు మూసినాడు.



23

(అపోస్తలుల కార్యములు 22 : 16)

అననీయ సౌలుతో చెప్పెను. గనుక నీవు తడవు చేయుట ఎందుకు లేచి ఆయన నామమును బట్టి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసి కొనుమని చెప్పెను.



24

దేవుని నామములోనికి పిలువబడుట

అపోస్తలుల కార్యములు 22 : 16


25

ఈ విధముగా సౌలు దేవునిలో మిలితమైపోయినాడు.

బాప్తిస్మము సౌలు జీవితములో ఒక సింహద్వారముగా మారినది.

మతమన్న పేరుపై జరిపిన ఘోరకృత్యములను సౌలు కడగబడవలసియున్నది. తాను పరిశుద్దునిగా మారాలి. తనకు తెలుసు దేవుని యొక్క ఆశ్చర్య కరమైన కృప మరియు ఆయన యొక్క క్షమాపణ కావలెనని.


26

ఆయన బాప్తిస్మము పొందినప్పడు ఆయనకు తెలుసు దేవుడు తనను క్షమించి యున్నాడని దేవుని ప్రజలను హింసించే సౌలు, యేసు కొరకు ఒక శక్తివంతుడైన పౌలుగా మారిపోయెను.


27

నీవెప్పడైనను ఆలోచించితివా నీ కలుషితమైన పాత జీవితమును విడిచిపెట్టి తిరిగి జీవితము నూతనముగా ప్రారంభించవచ్చును.




28

మనకందరికి అట్టి అనుభవము అవసరమని దేవునికి తెలియును, అంచుచేతనే, ఆయనలో జతపర్చబడుటకు దేవుడు బాప్తిస్మము అనే ఒక గురుతు ప్రవేశపెట్టినాడు. నూతన ప్రారంభము క్రీస్తునందు నూతన జీవితము. పాపమునకు మరణించి క్రీస్తునందు నూతన జీవితమును పారంభించుట నీటి అడుగు భాగమునకు ముంచబడుట అనగా నీటి అడుగు భాగమునకు వెళ్ళుట.



29

బాప్తిస్మమిచ్చు యోహానుతో క్రైస్తవ బాప్తిస్మము ఉనికిలోనికి వచ్చినది. యోహాను యూదయ అనే అరణ్య ప్రాంతమునందు కనపడిన వారితో మీరు మారు మనస్సు పొందుడని బోధించెను. ఆయన వర్తమానము వినుటకు యోర్దానునదికి వెళ్ళు ప్రతి దారి ప్రజలతో కిక్కిరిసిపోయినది.



30

(మత్తయి 3 : 5, 6)
బైబిలు, అప్పడు యెరూషలేము వారును, యూదయ వారందరును యొర్థాను నదీ ప్రాంతము వారు అతని యొద్దకు వచ్చిరి.



31

తమ పాపములు ఒప్పకొనుచు, యోర్దాను నదిలో అతని చేత బాప్తిస్మము పొందుచుండిరి.


32

తన వడ్రంగి షాపు మూసివేసి తన తల్లికి నమస్కారము చెప్పి యేసుకూడా యోర్థాను దారి పట్టెను. యోహాను యేసును చూచినవెంటనే గుర్తు పట్టి తన ఉపన్యాసము ఆపివేశాడు.

16 - నూతనమైన జీవనము ప్రారంభించుట .

# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట .



33

(యోహాను 1 : 29)
క్రీస్తు వారిని చూపించుచు యోహాను ఇట్లనెను, ఇదిగో లోక పాపమును మోసికొని పోవు దేవుని గొఱ్ఱెపిల్ల.


34

లోక కళ్యాణార్ధము, ఎందరైతె ఆయనను అంగీకరింతురో వారందరికొరకు వధించబడు నిజమైన గొఱ్ఱెను యోహాను గుర్తించగలిగినాడు. యేసు బాప్తిస్మము కోరినప్పడు. యోహాను బాప్తిస్మమిచ్చుటకు వెనుకాడెను.



35

మత్తయి 3 : 14
క్రీస్తు చెప్పెను. నేను నీ చేత బాప్తిస్మము పొందవలసిన వాడనై యున్నాను.




36

(మత్తయి 3 : 15)
ఇప్పటికి కానిమ్ము, అని యేసు నీతి యావత్తు ఇలాగున నెరవేర్చుట మనకు తగియున్నది. వచ 15 యోహానకు తెలుసు క్రీస్తువారు పాపరహితుడని. పాపపు ఒప్పకోలు అవసరములేదని.



37

యేసు, తన్ను మానవునిగా పోల్చుకొనుట ధృవీకరించుటకు బాప్తిస్మము కొరెను. మనకు చక్కని దారిని చూపించెను.
అందువలన యోహాను క్రీస్తువారిని యోర్ధాను నదిలో ముంచెను. ఎందుకనగా బాప్తిస్మము అనగా ముంచుట అని అర్థము.




38

(మత్తయి 3 : 16, 17)
బైబిలు బోధన : యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్ళలో నుండి ఒడ్డునకు వచ్చెను . ఇదిగో ఆకాశము తెరవబడెను.



39

దేవుని ఆత్మ పావురము వలె దిగి తన మీదికి వచ్చుట చూచెను.



40

మత్తయి 3 : 16, 17 మరియు - ఇదిగో ఈయనే నా ప్రియకుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశమునండి వచ్చెను. పావురాల రెక్కల మీద దేవుని యొక్క ప్రేమను ధైర్య పరచు వాక్యములను యేసు వారికి పంపించెను.



41


యేసు నీటిలోనుండి తన అంగీ అంచులనుండి నీటి చుక్కలు జారుచుండగా యోర్ధాను మట్టి గట్టు మీద నిలబడియుండగా దేవుడు తన కుమారుని ప్రజలకు పరిచయము చేసియుండెను. ఈయన నాకుమారుడు. అభిషక్తుడు, యేసు క్రీస్తువారి బాప్తిస్మము, తన బహిరంగ సువార్త సేవ ప్రారంభమునకు ఒక నాందిపల్కెను. ఎందుకనిన పేతురు ఇట్లనెను.



42

(అపోస్తలుల కార్యములు 10 : 38)

దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను, అభిషేకించెను.



43

ఆయనకు మేలు చేయుచు, అపవాది చేత పీడింపబడినవారి నందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను.

(అపోస్తలుల కార్యములు 10 : 38

యేసు వారు ఎవ్వరికిని బాప్తిస్మము ఇవ్వలేదు కాని, ఆయన శిష్యులు బాప్తిస్మములు ఇచ్చిరని బైబిలు చెప్పుచున్నది.



44


(యోహాను 4 : 1)

యోహాను కంటే యేసు ఎక్కువ మందిని శిష్యులుగా చేసుకొని బాప్తిస్మమిచ్చుచున్న సంగతి పరిసయ్యులు వినిరి.



45


అయినను యేసే బాప్తిస్మమియ్యలేదు గాని ఆయన శిష్యులిచ్చుచుండిరి. క్రీస్తువారు తను పరలోకమునకు వెళ్ళకముందు ఇచ్చిన సువార్త వాక్కు.



46

(మత్తయి 28 : 20 కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులుగా చేయండి. తండ్రి కూమార పరిశుద్ధాత్మనామములోనికి బాప్తిస్మమియ్యిడి.

# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట ·





47

నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించెను· ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను·



48

యేసు క్రీస్తువారు పరమునకు వెళ్లిన తరువాత ఆయన అనుచరులు ఎటువంటి బాప్తిస్మము ఇచ్చిరి అనుకొనవచ్చు· ఎట్టి విధమయిన అనుమానము లేకుండగా వారు యేసు క్రీస్తు వారి పద్ధతిని అనుసరించిరి· ఎందుకనగా వారు క్రీస్తువారి శిష్యులుకాబట్టి·




49

(ఎఫెసీ 4 : 5)
క్రీస్తువారి యొక్క అనుచరులు చాలా నిష్టగలవారు ఎమంటున్నాడంటె ఒక ప్రభువు, ఒక విశ్వాసము, ఒకే బాప్తిస్మము·



50

క్రీస్తువారి సిలువ తరువాత బాప్తిస్మములు గూర్చిన అపోస్తలుల కార్యములో వ్రాయబడినది· సూవారికుడు ఫిలిప్ప బాప్తిస్మములు ఇచ్చుట·



51

ఫిలిప్ప గాజా పోవు మార్గమందు నడచివెళ్ళుచుండెను అప్పడు రాణియైన కందాకి ధనాగార మంత్రి ఐతియోపియుడు దేవుని ఆరాధించుటకు యెరూషలేమునకు వచ్చియుండెను·



52

అతడు తిరిగి వెళ్ళుచు తన రథము మీద కుర్చుండి దేవుని గ్రంథము చదువుచుండెను · ఫిలిప్ప అతని దగ్గరకు పరుగెత్తికొని వెళ్లి నీవు చదువుచున్నది గ్రహించుచున్నావని అడిగెను·




53

అపోస్తులుల కార్యములు 8 : 3౦, 31
అతడు చదువుచున్నది అతనికి అర్ధమయ్యిందా వెంటనే ఆ మంత్రి సమాధానం చెప్పాడు·

# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట .



54

ఎవ్వడైనను నాకు త్రోవ చూపకుండినా నేనెలా గ్రహింపగలను?



55

ఫిలిప్పను రథములోనికి రమ్మని అహ్వానించెను

ఫిలిప్ప ఆయన యెషయ 53 అధ్యాయము చదువుచున్నట్లు చూచెను.

ఐతియోపీయుడు, ఫిలిప్పను ఆ పాఠ్య భాగమును వివరించమని కోరెను.

ఆ అధ్యాయము క్రీస్తువారి జీవితము ఆయన శ్రమలు యెస్సయ్య యొక్క సిలువ వేయుటను తెల్పునది.



56


(అపోస్తలుల కార్యములు 8 : 35)

బైబిలు బోధ అందుకు ఫిలిప్ప నోరు తెరచి ఆ లేఖను అనుసరించి అతనికి యేసును గూర్చిన సువార్త ప్రకటించెను.


57

రథముల కుదుపులలో అహా ఎంత చక్కని బైబిలు పఠనము

ఫిలిప్ప క్రీస్తువారిని ప్రకటించడమేకాదు. బాప్తిస్మము యొక్క ప్రముఖ్యతకూడా చెప్పియుండెను. వారు నీళ్ళున్న ఒక కొలను దగ్గరకు వచ్చినప్పడు ఐతియోపీయుడు ఫిలిప్పతో ఇట్లనెను.



58

(అపోస్తలుల కార్యములు 8 : 37)

ఇదిగో నీళ్లు, నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంక మేమిటని అడిగేను?

అపోస్తలుల కార్యములు 8 : 36



59

అప్పడు ఫిలిప్ప నీవు నీ సంపూర్ణతతో నమ్మిన యెడల ఆ విధముగానే చేయుదుము.




60

ఐతియోపియుడు నేను యేసుక్రీస్తువారు దేవుని కుమారుడిని నమ్ముచున్నాననెను.

16 - నూతనమైన జీవనము ప్రారంభించుట .


# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట



61

**అపోస్తలుల కార్యములు 8 : 38**

రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. అంతట ఫిలిప్ప నపుంసకుడు నీటిలోనికి దిగిరి. అంతట ఫిలిప్ప అతనికి బాప్తిస్మమిచ్చెను. ఫిలప్ప ఐతియోపీయ కోశాధికారిని నీటిలో ముంచెను. క్రీస్తువారు బాప్తిస్మము పొందినప్పుడు బాప్తిస్మమించు యోహాను చేసిన రీతిగా.



62

**(అపోస్తలుల కార్యములు 8 : 39)**

వారు నీళ్లలో నుండి వెడలి వచ్చినపుడు ప్రభువు ఆత్మ ఫీలిప్పను కొనిపోయెను.



63

నపుంసకుడు సంతోషించుచూ తన త్రోవను వెళ్లెను.

**అపోస్తలుల కార్యములు 8 : 39**



64

మన పాత పాపపు జీవితము పాతి పెట్టి క్రీస్తుతో నూతన జీవితము మొదలు పెట్టినప్పడు ఇట్టి మార్పు సంభవించును. ముంచుటఏ పురాతన సంఘులో బాప్తిస్మమిచ్చు పద్ధతి.




65

అయితే నూతన నిభందనలో వేరే విధమైన బాప్తిస్మమునకు తావులేదు. ఫిలిప్పి సంఘములో బాప్తిస్మమిచ్చు తొట్టె చూడగలము, ఇది మొదటి శతాబ్దమునది. ఆదిమ సంఘచరిత్ర మరియు పురాతన వస్తు పరిశోధనలో వ్రాయబడినది.




66

రెండు కూడా ముంచుట అనునదే బాప్తిస్మము. ఇది పండ్రెండు పదుమూడు శతాబ్ద ముల వరకు సాగినది.



67


కార్డినల్ జెమ్స్ గిబ్బన ఇట్లు వ్రాయుచున్నారు. క్రైస్తవ సంఘము ఏర్పడిన పిదప చాలా శతాబ్దముల వరకు బాప్తిస్మము ముంచుట ద్వారా జరిపిరి.


68

అయితే పండ్రెండు శాతాబ్దము నుండి కెతోలిక్కులు సంఘము చిలకరింపు బాప్తిస్మము ప్రారంభించిరి.


69

ముంచుట కన్న చిలకరింపు తేలిక కనుక ఇది అనగా ఈ పద్ధతి ఉనికిలోనికి వచ్చినది .


70


పద్ధతులను సంఘము మార్పులు చేయుటలో అనుకూలమయిన విధముననుసరించుచూ. మన పితరుల విశ్వాసము.
94 సంపాదకము 277 పుట


71

టర్కి దేశములో నున్న బైబిలు స్థలమైన ఎఫ్సెసిన్ నగరమును అందున్న పరిశుద్ధుడైన యోహాను చర్చి కట్టడమును అనేక మంది సందర్శింతురు. ఈ సంఘము శిష్యుడయిన యోహాను జ్ఞాపకార్థముగా నిర్మించినది. ఇందులో ప్రత్యేకమయిన వృత్తాకారమున నున్న బాప్తిస్మములతొట్టి 126 అడగులు వృత్తము 4 అడుగులు లోతు రెండు వైపుల నీటి అడగునకు చేర్చు మెట్లు కలవు.


72

పిసా కతెడ్రల్ యొక్క గంట స్థంబమును గురించి అనేక మంది ప్రజలు వినియున్నారు . ఎక్కువగా వొరిగిన పీసా స్థంబము అని పేరు.


73

కేతెడ్రల్, పీసా వొరిగిన స్థంబముతో పాటు ఈ బాప్తిస్మముల తొట్టివున్నది. చుట్టూ కట్టబడిన పెద్ద కట్టడము వున్నది.


74

ఒక చెరువు 20 అడుగుల పొడవు 48 అడుగుల లోతు 14 వ శతాబ్దములో కట్టబడినది. క్రీస్తువారు ఆరోహణమయిన 13 వ శతాబ్దములకు బాప్తిస్మమిచ్చు పద్ధతి ఇంకను ముంచుటయే అని తెలుపుచున్నది.

16 - నూతనమైన జీవనము ప్రారంభించుట .

# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట ·


75

ఇటువంటి కట్టడములనేకములు కలవు· పెద్దపెద్ద బాప్తిస్మమిచ్చు తొట్టెలతో కూడిన కెతెడ్రలులు 68 అడుగులు గల బాప్తిస్మమిచ్చు తొట్టెలు టర్కి దేశమందు కనిపించినవి· నాలుగు పదునాలుగు శతాబ్దముల మధ్య కట్టబడినది·


76

అయితే బాప్తిస్మ పద్ధతి ఎంత ప్రాముఖ్యము?



77

బాప్తిస్మము పొందుట అంత ప్రాముఖ్యమా?



78

(యోహాను 3 : 5)
యేసు ఇట్లనెను - ఒకడు నీటి మూలమగను· ఆత్మమూలముగాను· జన్మించితేనే గాని·



79

వాడు దేవుని రాజ్యములోనికి ప్రవేశింపలేడని నీతో చెప్పుచున్నాననెను· యోహాను 3 : 5


80

నీటి ద్వారా తిరిగి జన్మించుట అనే విధానమును యేసు విపులపరిచెను· మనం తరువాత వీక్షించగలము· ఇది బాప్తిస్మమని పరలోకము చేరుటకు ఇది ఎంతయినా అవసరమే·


81

యేసు ఈ ప్రత్యేక వాక్యము పదే పదే తెలుపుచున్నాడు·
పదే పదే క్రీస్తువారు చెప్పట గమనార్హము·
మార్కు 16 : 16 చూడుము

# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట ·



82

(మార్కు 16 : 16)

నమ్మి బాప్తిస్మము పొందువాడు రక్షించ బడును·

మార్కు 16 : 16

బైబిలు బాప్తిస్మము పొందుటకు మొదటి మెట్టు యేసుక్రీస్తు నీకొరకు నీ పాపముల కొరకు చనిపోయెను· ఆయన నీ రక్షకుడు నీ ప్రభువు·


83

ఫిలిప్పు క్రీస్తునందు పూర్తినమ్మకము కావలెనని నపుంసకునితో చెప్పెను·

ఐతియోపియుడు నేను ఇప్పుడు బాప్తిస్మము తీసుకొనవచ్చునా అని అడిగెను·



84

(అపోస్తలుల కార్యములు 8 : 37)

నీవు నీ పూర్ణ హృదయముతో నమ్మినట్లయితే నీవు పొందవచ్చును·



85

(మత్తయి 28 : 19)

క్రీస్తువారు తన శిష్యులకు రెండవ మెట్టు చెప్పినారు·

మీరు వెళ్లి సమస్త జనులకు బాప్తిస్మమిచ్చుచూ

బోధించుట బాప్తిస్మము తరువాతి మెట్టు·



86

మత్తయి 28 : 2o

నేను మీతో చెప్పిన సంఘుతులన్ని గైకొనవలెనని·

యేసు వారు బాప్తిస్మము పొందిన పైవిధముగా చెయ్యవలెనని చెప్పిరి·

మత్తయి 28 : 2o


87

బాప్తిస్మమునకు సిద్దపడుచున్న వారికి క్రీస్తువారిని, వారి బోధనలను అంగీకరించవలెను·

# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట ·



88

(మత్తయి 28 : 20)

మీరు వెళ్లి సమస్త భూ జనులను శిష్యులనుగా చెయ్యుడి· తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు· పరిశుద్ధాత్మని యొక్కయు నామములోనికి బాప్తిస్మము ఇవ్వవలెను·

మత్తయి 28 : 19

క్రీస్తు వారిని సమర్థించుకొనవలెను· ఒక వ్యక్తి క్రీస్తువారితో ఐక్యపర్చబడిన పిదప, స్వజాతికముగా క్రీస్తుని పోలి జీవించును·

క్రీస్తు వారికి అయిష్టమయిన పనులు మరేమియు చెయ్యడు·


89

మూడవ మెట్టు· పశ్చాత్తాపము పేతురు నుడివెను·



90

(అపోస్తలుల కార్యములు 3 : 19)

మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారు మనస్సు నొందితిరుగుడి·

మారు మనస్సు అనగా ఒకరి పాపముల నిమిత్తము వొచ్చుగా తలంచి పాప జీవితము నుండి వైతొలగుటయే·


91

ఇట్టి మార్పు ఎవ్వరైతె కల్వరిగిరి చేరుదురో - ఎవ్వరైతె క్రీస్తువారు సిలువపై మన అందరి పాపముల కొరకు మరణించి యున్నారని హృదయ స్పందన చెందునో అట్టివారు·



92

బాప్తిస్మమునకు సిద్ధపాటుగా ఈ మెట్టులను ఒకసారి అవగాహనము చేయుదము·



93

బాప్తిస్మమునకు ముందే ఆ వ్యక్తి క్రీస్తువారిని స్వరక్షకుడని ప్రభవని అంగీకరించవలెను·



94

2. బాప్తిస్మము ముందు, ఆ వ్యక్తి క్రీస్తువారి బోధనలు అర్థము చేసుకొని వాటిని అనుసరించుటకు
నిశ్చయించుకొనవలెను.



95


3. పాపములన్నీ ఒప్పకొని పాపక్షమాపణ పొందవలెను.


96

బహుశా నీజీవిత విధానమును మార్చుకొని మంచి జీవితమును జీవించాలని - అయితే అట్టి విధానము తెలియలేదు. పైనున్న మూడు మెట్ల ద్వారా బాప్తిస్మమునకు సిద్ధపడగలవు. నీవు నిజముగానే మంచి వ్యక్తి అయ్యావు. అంతర్గతముగా, దేవుని శక్తిచేత, నీవు మార్పు చెందగలవు. తిరిగి జన్మించగలవు మరియు మారు మనస్సు పొందగలవు.



97

కొన్ని సార్లు ప్రజలిట్టి ప్రశ్న అడుగుదురు నేను బాప్తిస్మము పొందెటప్పడు నేను సంఘముల ఒక భాగమేనా? నేను క్రీస్తుతో బాప్తిస్మమొందితినా? బైబిలు చెప్పచున్నది. క్రీస్తుతో బాప్తిస్మము పొందుటయే పెంతకోస్తు దినమందు అనేక మంది బాప్తిస్మమొందినప్పడు బైబిలు ఏమని చెప్పచున్నదనగా?



98

(అపోస్తలుల కార్యములు 2 : 41)
కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి. ఆ దినమందు ఇంచు మించు మూడు వేలమంది చేర్చబడిరి.




99

వీరు అపోస్తులుల బోధనయందు, సహవాసయందును ఎడతెగకయుండిరి.

16 - నూతనమైన జీవనము ప్రారంభించుట .

# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట



100

రొట్టె విరుచుట యందును, ప్రార్థన చేయుట యందును.

అపోస్తలుల కార్యములు 2 : 41, 42 ఇక్కడ వాక్యము విపులముగా యున్నది.

మనము బాప్తిస్మము పొందినప్పుడు మనము

ఆధ్యాత్మికముగా దిక్కులేని వారముకాము. మనము ఒంటరివారము కాము,

బాప్తిస్మము పొందినవారు అపోస్తలుల బోధయందును, సహవాసమందును, బైబిలు

నందు నమ్మికగలవారితో బాగస్తులయిరి.



101

కొరింథీయులు 12 : 13


ఒక్క శరీరములోనికి ఒక్క

ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి

28వ వచనము శరీరము సంఘము అని చెప్పచున్నది.

మనుష్యులు-స్త్రీలు క్రీస్తును అంగీకరించినప్పుడు వారి జీవితములు క్రీస్తును

వెంబడించుటకు సమర్పింతురు. వారి సహ విశ్వస్తులతో కలిసి ప్రార్థించుదురు.




102

మత్తయి 28 : 19, 2౦

ఇందు నిమిత్తమై యెసయ్య మత్తయి 28 : 19, 2౦ లు, కాబట్టి మీరు వెళ్లి సమస్త

జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామములోనికి

బాప్తిస్మమియ్యుడి, అని చెప్పెను.



103

నేను ఆజ్ఞాపించిన వాటినన్నింటిని గైకొనవలెనని వారికి బోధించుడి.



104

ఈ రాత్రి యేసు మీ జీవితములను తనకు సమర్పించమని కోరుచున్నాడు,

ఆయన బైబిలును నమ్మువారిలో భాగస్వాములుగా చేరమని ఆయన ఆజ్ఞలను గైకొను

జనులలో ఒక్కరిగా కామని అపోస్తులులను పిలిచిన పిలుపే మమ్ములను

పిలుచుచున్నది



105

(అపోస్తలుల కార్యములు 22 : 16 గనుక, నీవు తడవు చెయ్యుట ఎందుకు? లేచి

ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి

వేసుకొనుమని చెప్పెను.


# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట .


106


ఒక రాత్రి యూదుల నాయకుడు నీకొదేమను యేసు వద్దకు వచ్చెను. యేసు యందు శ్రద్ధ కలిగియున్నట్లు తన స్నేహితులకు తెలియుట తనకు ఇష్టము లేదు.


107

(యోహాను 3 : 2)
క్రీస్తు వారిని కొంచెము పొగడివచ్చి బోధకుడా మాకు తెలుసు నీవు దేవుని యొద్ద నుండి వచ్చిన బోధకుడవని


108

దేవుడతనికి తోడై వుంటేనేగాని నీవు చేయుచున్న సూచక క్రియల నెవడును చెయ్యజాలడని చెప్పెను. యేసు ఈ మనుష్యుని హృదయం తెలుసుకొనగలడు, గనుక ఎక్కడకక్కడ విషయము తెగతెంచి నీకొదేముకు ఎది అవసరమో తెలిపినాడు.


109

(యోహాను 3 : 3)
యేసు జవాబిచ్చి ఇట్లనెను, అత్యవసర విషయము చెప్పెను.


110

ఒకడు క్రొత్తగా జన్మించితేనేగాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పచున్నాననెను.
యోహాను 3 : 3


111

(యోహాను 3 : 4)
నికొదెము మతిభ్రమించి, క్రీస్తు వారినడిగెను, ముసలివాడయిన మనుష్యుడెలాగు జన్మింపగలడు?


112

రెండవమారు తల్లి గర్భమందు ప్రవేశించి జన్మింపగలడా
యోహాను 3 : 4

# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట ·




113

(యోహాను 3 : 5 అప్పుడు యేసు
ఆత్మీయజననము గూర్చి మాట్లాడుచున్నట్లు తెలియపరచుచూ ఇట్లనెను· ఒకడు నీటి మూలముగాను
ఆత్మమూలముగాను జన్మించవలయును·




114

దేవుని రాజ్యములో ప్రవేశింపలేడు·
యోహాను 3 : 5
ఇక్కడ యేసు అధ్యాత్మికమైన తిరిగి జన్మించుటను చెప్పుచు బాప్తిస్మము ద్వారా నీటిలో కడుగబడుటను సూచించునది·




115

నికొదెము, గర్విష్టి అయిన పరిశయ్యుడు దేవుని రాజ్యములో చాలా నిష్టతో కూడిన యూదా మతములో పుట్టిన హేతువు చేతను పరలోకము చేరగలనని ఆశించినాడు·



116

అయితే, పరిశుద్ధాత్మ పూరితమయిన మారు మనస్సు చెంది బాప్తిస్మము పొందితేనే గాని పరలోకము చేరరని యేసు విపులముగా చెప్పెను·




117

ఈ విధముగా ఒక వ్యక్తి క్రీస్తు తండ్రి చేసిన త్యాగము ముద్రించగలడు·



118

ఇది క్రీస్తు నందు నూతన జీవము




119

మత్తయి 3 : 17
క్రీస్తు వారి బాప్తిస్మము నందు, యొక్క శబ్దము ఆకాశము నుండి వచ్చెను· ఇదిగో ఈయనే నాప్రియ కుమారుడు ఈయన యందే నేను ఆనందించుచున్నాను



120

ఇట్టి సమయమందు పరిశుద్ధాత్ముడు పావురము రూపములో యేసు క్రీస్తు యేసు వారిపై దిగి అభిషేకించెను, అప్పడు క్రీస్తు యెసయ్య అని పిలువబడెను·


121

ఈ సందర్భము నందు క్రీస్తు బహిరంగ సేవ మొదలు అయ్యినదని మనము గ్రహించగలము· ఆ విధముగానే బాప్తిస్మము ఒక విశ్వాస జీవితములో క్రీస్తు నందు నూతన జీవితము ప్రారంభించుచూ యేసుని రక్షకునిగా అంగీకరించెను· క్రీస్తు సంఘముతో చేరి, క్రీస్తుతో సంఘము నందు జతపరచబడితినని అందరి ముందు ఓప్పకొనుట·




122

గలతీయులకు 3 : 27
క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించియున్నారు·




123

బాప్తిస్మము, క్రీస్తును ఆయన త్యాగమును అనుసరించుట వానికి వాని విశ్వాసమును చూపును తన విశ్వాసము మూడు గననీయమైన క్రీస్తు త్యాగమందలి మూడు గొప్ప విషయములను అంగీకరించుట సూచించుచున్నది·




124

( రోమా 6 : 3 )
పౌలు అనెను, క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మము పొందిన మనము అందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?
రోమా 6 : 3



125

తరువాత మెట్టునకు వెళ్ళుట ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి బాప్తిస్మము ద్వారా మరణములో పాతిపెట్టబడుటకై (4వ వచనము అయితే మూడవభాగము వున్నది·



126

( రోమా 6 : 4 )
ఈ విశ్వాస కార్యములో కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి ఎలాగు లేపబడెనో

16 - నూతనమైన జీవనము ప్రారంభించుట ·

# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట




127

అలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనవలెను. బాప్తిస్మము పొందిన వ్యక్తి ఆత్మ ద్వారాను, నీటి ద్వారాను జన్మించియున్నాడు.


128

క్రీస్తు ప్రభువు యొక్క మరణము, భూస్థాపన మరియు పునరుత్థానమును నమ్మి భహిరంగముగా తెలియచేయుట.



129

( రోమా 6 : 11 )
అటువలె మీరును పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తు యేసునందు సజీవులుగాను మిమ్మును మీరే యోచుంచుకోనుడి ఇది ఇంత గొప్పదైనదని క్రీస్తులో జీవమని తెలియుచున్నదా?


130

ప్రధానము చేయబడిన జంటకు వివాహము చేయుటలాంటిది, ఇది వారు బహటముగా తెలియచేయుట వారు జీవితాంతము కలసి జీవించెదమని తెలుపుటకొక గొప్ప తరుణము.



131

ఎఫేసీయులకు 4 : 5
జీవిత ప్రబోధన ఎమనగా, ఒక ప్రభువు ఒకే విశ్వాసము, ఒక్క బాప్తిస్మము ఎఫేసీయులకు 4 : 5, అయినను సంఘములో బాప్తిస్మము అనేక విధములుగా ఇచ్చుట పరిపాటయ్యినది.


132

కొంతమంది చిలకరింపు - కొంతమంది నీళ్లు పై నుండి పోయుట, కొంతమంది ముంచుట ద్వారా ఎట్టి పద్ధతి అనుచిత మయ్యినది అని తికమకపడె సమయములో ఒక్కటే బాప్తిస్మమని ఎలా చెప్పగలము.



133


మనము ఒక్కటి మాత్రమే అడుగగలము. క్రీస్తువారు ఏమి చేసిరి?

# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట



134

బైబిలునందు తెల్పిన విధముగా బాప్తిస్మమిచ్చు యోహాను యోర్దను నదిలో బాప్తిస్మములిచ్చు చుండెను. క్రీస్తు వారు బాప్తిస్మము పొందినప్పుడు నీటిలో నుండి బయటకు వచ్చెను.
ఆయన ముంచుట ద్వారా బాప్తిస్మము పొందెను.



135

గ్రీకు మాట బాప్టిజో అనగా నీటిలో ముంచుట. ఇట్టి పద్ధతి బాప్తిస్మమే మరణము, పూడ్చిపెట్టుట క్రీస్తు వారి తిరిగి లేచుటను సూచించుచున్నది.


136

ఒకసారి పౌలు, సీలలు, ఫిలిప్పి పట్టణమునకు వెళ్ళిరి. మాసిదోనియా వ్యక్తి ఆహ్వానమును పౌలు కలలో తెలియపర్చబడినది.


137

వారి ప్రసంగ చాతుర్యము బట్టి ఫిలిప్పి ప్రజలను కల్లోలపరచిరి.


138

ఎంతవరకనగా ప్రజలు గుమ్మిగూడి వారి ప్రాణముతీయ యత్నించిరి. వారి వస్త్రములు చింపి నాయకులు వారిని చితక కొట్టించిరి.


139


జైలుకు తీసుకు వెళ్ళిరి. గట్టి కట్టుదిట్టములో పెట్టిరి. వారు తప్పించుకొనుటకు మార్గము లేదాయెను.


140

మద్య రాత్రి పౌలు సీలలు పాటలు పాడి ప్రార్థన చేయ్యుచుండిరి. అకస్మికముగా భూకంపము కలిగెను. కారాగారా గోడలు దద్ధరిల్లినవి. వెంటనే తలుపులు తెరచుకొని ప్రతివాని గొలుసులు సంకెళ్ళు పడిపోయినవి. చెరిసాల నాయకుడు పరిగిడి వచ్చి తలుపులు తెరచి యుండుట కనుగొని, జైలులోని వారందరు పారిపోయిరని తలంచెను.


141

తన కత్తితో పొడుచుకుని చనిపోవుటకు నిశ్చయించుకొనెను. ఎందుకనగా ఖైదిలు పారిపోయినందున తన మరణశిక్ష తప్పదనుకొనెను.



142

(అపోస్తలుల కార్యములు 16 : 28)
అప్పడు పౌలు-నీవు ఏ హానియు చేసుకొనవద్దు మేమందరము ఇక్కడనే యున్నామని బిగ్గరగా చెప్పెను.



143

చెరసాల నాయకుడు భ్రాంతిచెంది, వీరు పౌలు, సీలలు చెరసాల నాయకుడు నా చేతి క్రింద దెబ్బలు తిని బాధను భరించెను. అయినను వారు ఎటువంటి ద్వేషము చూపలేదు. చెరసాల నాయకునికి తెలుసు వారు అపరాధులుకారని, పరుగున వెళ్లి దీపమును తెచ్చి వారి గదికి వెళ్లి వారి పాదములపైబడి వారిని క్షమాపణ వేడుకొనెను.



144

(అపోస్తలుల కార్యములు 16 : 30, 31)
వారిని వెలుపలికి తీసుకొని వచ్చి-అయ్యలారా, రక్షణ పొందుటకు నే నేమి చేయవలెననెను?




145

అందుకు ఆ ఇద్దరు దైవజనులు చెప్పినదేమనిన ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము. అప్పడు నీవును నీ ఇంటివారును రక్షణ పొందుదురు.


146


చెరసాల నాయకుడు పౌలు, సీలలను తన ఇంటికి చేకుని, రక్తముకారుచున్న కాళ్లను, వీపును కడిగి స్నానము చేయించెను.



147

(అపోస్తలుల కార్యములు 16 : 33 రాత్రి ఆ గడియలోనే అతడు వారిని తీసుకొనివచ్చి, వారి గాయములు కడిగెను.

# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట .




148


వెంటనే అతడును అతని ఇంటివారందరును బాప్తిస్మము పొందిరి.

అపోస్తలుల కార్యములు 16 : 33



149

స్నేహితులారా, బాప్తిస్మము అనుదానికి అర్థము ప్రాముఖ్యత ఇంతకుముందు నీకు తెలియకపోయినట్లయితే ఒకవేళ ఈ ప్రత్యేకమయిన క్రియలో ముంచుట ద్వారా బాప్తిస్మములో క్రీస్తును వెంబడింపకున్నచో అదే ప్రశ్న, ఆహ్వానము నీకును వర్తించుచున్నది. అననీయ, సౌలును అడిగిన ప్రశ్న.




150

(అపోస్తలుల కార్యములు 22 : 16)

గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములు కడిగివేసికొనుమని చెప్పెను.

16 - నూతనమైన జీవనము ప్రారంభించుట .

# 16 - నూతనమైన జీవనము ప్రారంభించుట ·



151

యేసు బాప్తిస్మము పొందినప్పుడు పరలోకము నుండి స్వరము ఇట్లనెను, ఈయనే నాప్రియ కుమారుడు ఈయన యందు ఆనందించుచున్నాను· నీవు నీ బాప్తిస్మ నీటియందు ప్రవేశించినప్పుడు మన ప్రభువు నీ హృదయముతో మాట్లాడి ఇట్లనును· నీవు నాప్రియ కుమారుడవు, నీవు నాప్రియ కుమార్తెవు నీ యందు నేనానందించుచున్నాను· మనము దేవుని యందు ఆనందించుట జీవితమునకు ఎంతో ఆనందము కాగలదు· నీవు బాప్తిస్మము పొందినప్పుడు నీవు దేవునికి చెందినవాడవను తృప్తివుండును· బాప్తిస్మము ఒక వివాహము వంటిది· వివాహమునకు ముందు పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తె ప్రేమలోనున్నారు· వివాహము అతని హృదయములో కాని ఆమె హృదయము నందు కాని ప్రేమ పుట్టించదు· వివాహము అనునది ఆ ప్రేమకు సాక్ష్యము· వివాహము బహిరంగముగా, కుటుంబసభ్యుల ముందు, స్నేహితుల ముందు ఒప్పుకొనుట· బాప్తిస్మము కూడా అట్టిదే, బాప్తిస్మము మన హృదయములలో దేవుని కొరకు ప్రేమ కల్పించదు· మనము బాప్తిస్మము పొందుటకు గల కారణము మనము దేవుని ప్రేమించుచున్నాము గనుక· బాప్తిస్మము అనునది బహిరంగముగా మన కుటుంబసభ్యులు, స్నేహితులు, సంఘము ముందు మనము దేవుని ప్రేమించుచున్నామని క్రీస్తుకు సమర్పించుకున్నామని సాక్ష్యమిచ్చుటయె· బాప్తిస్మము - నీటిలో పాతిపెట్టబడుట· క్రీస్తునందు నూతన వ్యక్తిగా లేపబడుట గతములో చేసిన పాపములు నీటిలో పాతి పెట్టబడును· మరి ఎన్నటికిని అవి జ్ఞాపకములోనికి రావు· బాప్తిస్మమంటే కొంతమంది వెనుతిరుగుతారు· మేము సిద్ధ ముగా ఉన్నామన్న విషయము నమ్మలేము· బాప్తిస్మమంటే - నీవు దేవునికి పూర్తిగా సమర్పించుకొనిన కచ్చితమైన వ్యక్తియని అర్థము·

క్రీస్తు ప్రభు నిన్ను ఈ దినమందే పిలుచుచున్నాడు· నీవు ఆయన అడుగు జాడలలో నడవాలని ఆశీస్తున్నాడు· ఆయన నీ పాపములను క్షమించి, నిన్ను విమోచించి నూతనమైన జీవితము జీవించుటకు పరిశుద్ధాత్మతోడ్పాటు దయచేయును·

ఇదిగో ప్రభువా ఇప్పుడే అని చెప్పగలవా? క్రీస్తును పోలి నడుచుకొనవలెనని - బాప్తిస్మము పొందవలెనని ఆశించుచున్నావా?

అట్టివారు ముందుకు రావాలని ఆహ్వానించుచున్నాను· ప్రార్థనకోరువారు రమ్మని పిలుచుచున్నాను· నీవు ఏమాత్రము సంశయించకుండ రా, ఇప్పుడె రా నేను మీకొరకు ప్రార్థిస్తాను·

# 17 -   వంచనను కనుగొనుట ఎట్లు



1

ప్రపంచములో అతి గొప్ప మోసము.



2

1960వ సంవత్సరాల మధ్య ఒక గొప్ప మోసము జరిగినట్లు నమోదు చేయబడెను. డేవిడ్‌స్టీన్ అనే ఒక తెలివైన ఫ్రెంచి యవ్వనస్థుడు 400 పైగా పేరుగాంచిన వ్యక్తుల యొక్క అనుకరణ చిత్రాలు వేసెను. వీటిలో ఎక్కువగా పికాసో చాగల్స్, రినాయిర్, వాన్ గోగ్స్ అనివారివి యుండెను. తాను వేసిన చిత్రాలపై పైన పేర్కొనబడిన ప్రముఖ చిత్రకారుల పేరుతో సంతకము చేసి, అని వారేవేసిన అసలైన చిత్రాలైనట్లు చెలామణి చేసేవాడు. అవి మోస పూరితమైన కలాఖండాలు. ఆ రూపంలో ఆ చిత్రాలు యదార్థమైనవిగా చెలామణి అయ్యేను.




3

ఇప్పటి వరకు 110 అట్టి దొంగ చిత్రాలు కనుగొనబడి, స్వాధీన పర్చబడెను.
1972లో డేవిడ్
స్టైయిన్ పట్టుకొనబడి, ఫ్రాన్సు
దేశమందలి పారిస్ నగరంలోని సింగ్ సింగ్ చెరసాలలో వేయబడెను. అతడు 198 0లో విడుదల చేయబడెను. అతను చెరసాలలో ఉన్నపుడు తన మనస్సు మార్చుకొని, ఇక నుండి తన పేరు మీదనే చిత్రాలు వేయాలని నిర్ణయించుకొనెను.



4

ఈ రోజున అతడొక ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కళాకారుడు మరియు ఉపన్యాసకుడు అతడు దేనిని గూర్చి ఉపన్యసిస్తున్నాడు? తనకు బాగా తెలిసిన విషయము వంచనను గుర్తించుట ఎట్లు, మీరు కూడా సమ్మతించవచ్చు. నేర్పరులు సహితము సులభముగా కనుగొనలేరని స్టైయిన్ రుజువు పర్చినాడు అతడు ఒక తెలివైన వంచకుడైనప్పటికి చెప్పాలంటే ఇతరులతో పోలిస్తే అనుభవం లేనివాడే.



5

వారందరికీ తాతగారు సాతానుడు వంచించడంలో, మోసగించడంలో, కృత్రిమమైనవి కల్పించడంలో సాతానుకు సమానులు ఎవరూ, లేరు. అయితే సాతానుడు బహిరంగా పని చేయడనుకొండి. ఇతర వ్యక్తుల ద్వారా అధికారము ద్వారా, ఇతర కారణాల ద్వార పనిచేస్తాడు. ఇతడు బహిరంగంగా పనిచేస్తే దేవునికి, దేవుని సత్యానికి, క్రైస్తవులకు నష్టం కొద్దిగానే ఉండేది.
కాని సాతానుడు చాటుగా మాటుగా, వేషధారణ అనే ముసుగులో మతాన్ని తన వశం చేసుకోవాలని ఆశిస్తున్నాడు.

## 17 -   వంచనను కనుగొనుట ఎట్లు


6


చమత్కారంతో అబద్ధాన్ని నిజాన్ని మిళితం చేసి ప్రజలను నిజదైవారాధన నుండి దూరం చేసెను.  ఇది అతనికి కొన్ని వేల సంవత్సరాలుగా నిత్యకృత్యమైయున్నది.


7

దేవుడెన్నడు మనలను గొప్ప వంచకుడి మోసానికి విడిచి
పెట్టడు.  కాలంతమందు జరుగనైయున్న వంచనలను గూర్చి పరిశుద్ధ గ్రంథము
ద్వారా బయలుపరుస్తున్నాడు.


8

పరిశుద్ధ గ్రంథమిట్లు తెలియజేయుచున్నది.  దానియేలు కనిన కలయందు
జంతువులు సముద్రము నుండి
పైకి లేచుట చూచెను.




9

దానియేలు 7 : 2, 3
దానియేలు వివరించి చెప్పినదేమనగా రాత్రియందు
దర్శనములు కలిగినప్పుడు నేను తేరి చూచుచుండగా ఆకాశపు నలుదిక్కుల నుండి
సముద్రము మీద గాలి విసరుట నాకు కనబడెను.



10

అప్పుడు నాలుగు మిక్కిలి గొప్ప జంతువులు మహా సముద్రములో నుండి పై కెక్కెను.
ఆ జంతువులు ఒకదానికొకటి భిన్నములైయుండెను.



11

జంతువులు సముద్రము నుండి వచ్చుట? దీని అర్థమేమైయుండును.


12

పరిశుద్ధగ్రంథము ఈ చిహ్నాలతో కూడిన ప్రవచనమును గూర్చి ఎట్టి వివరణ యిచ్చునో
గమనిద్దాము.  మొట్ట మొదటగా ఈ దర్శనమునందు జలములుండెను.

# 17 - వంచనను కనుగొనుట ఎట్లు



13

ప్రకటన 17 : 15 లో ఈ విధంగా వ్రాయబడెను నీవు చూచిన జలములు ప్రజలను, జన సమూహములను, ఆయా భాషలు మాట్లాడువారిని సూచించును. అదే అధ్యాయములో దేవుడు దానియేలుకు ఈ జంతువులు దేనికి సూచనైయుండెనో తెలియజేసెను.



14

దానియేలు 7 : 17 , 23

ఆ మహాగొప్ప నాలుగు జంతువులు లోకమందు ప్రభుత్వము చేయబోవు నలుగురు రాజులను సూచించుచున్నవి.



15


ఆ నాలుగవ జంతువు లోకములో నాలుగవ రాజ్యమును సూచించుచున్నది.

దానియేలు 7 : 17, 23

ఆ జంతువు ఒక రాజును లేక ఒక రాజ్యమును సూచించుచున్నదని దేవుని వాక్యము తేటతెల్లముగా తెలియజేయుచున్నది.


16

జన సమృద్ధమైన భూభాగము నుండి పైకి వచ్చుచున్న జంతువులు, ఈ లోకానికి రానైయున్న కొన్ని రాజ్యములను సూచించుచున్నవి. దానియేలు వీటిని ఎట్లు వర్ణించెనో దానియేలు గ్రంథము 7 : 3 లో చూడగలము.



17

దానియేలు 7 : 3

అప్పుడు నాలుగు మిక్కిలి గొప్పజంతువులు మహాసముద్రములో నుండి పైకెక్కెను. ఆ జంతువులు ఒకదానికొకటి భిన్నములై యుండెను.



18

దానియేలు 7 : 4

మొదటిది సింహమును పోలినది గాని దానికి పక్షిరాజు రెక్కలవంటి రెక్కలు ఉండెను.

దానియేలు 7 : 4



19

దానియేలు 7 : 5

మరియు అకస్మాత్తుగా ఎలుగుబంటిని పోలిన మృగము పార్శ్వము మీద నిలిచెను.

## 17 - వంచనను కనుగొనుట ఎట్లు




20

తన నోట పండ్ల మధ్య మూడు ప్రక్కటెముకలను పట్టుకొనినది

దానియేలు 7 : 5




21

దానియేలు 7 : 6

అటు పిమ్మట చిరుతపులిని పోలిన మరియొక జంతువును చూచితిని దాని వీపున పక్షిరెక్కల వంటి నాలుగు రెక్కలు ఉండెను.




22

దానియేలు 7 : 7

పిమ్మట రాత్రియందు నాకు

దర్శనములు కలిగినప్పుడు నేను చూచుచుండగా, ఘోరమును భయంకరమునగు నాలుగవ జంతువొకటి కనబడెను.




23


దానికి పెద్ద ఇనుప దంతములను పది కొమ్ములు నుండెను. అది సమస్తమును భక్షించుచు తుత్తునియలుగా చేయుచు మిగిలిన దానిని కాళ్ళక్రింద అణగ ద్రొక్కుచుండెను.




24

అది తనకు ముందుగా నుండి యితర జంతువులకు బిన్నమైనది. దానికి పదికొమ్ములుండెను.

దానియేలు 7 : 7



25

ఎలాంటి జంతువుల ప్రదర్శన, ఈ జంతువులు సామాన్యమైన జంతువులు కావని మీరు గమనించి ఉంటారు. వాటికి కొన్ని ప్రత్యేక లక్షణాలున్నాయి. ఇవి దర్శన భావం గ్రహించడానికి తోడ్పడతాయి.



26

దానియేలు తన దర్శనమునందలి జంతువులను గూర్చి తలంచుచుండగా, రాజైన నెబుకద్నెజరు యొక్క

దర్శనమందలి బంగారు ప్రతిమ జ్ఞాపకము వచ్చియుండవచ్చును, ఈ రెండు దర్శనములందు కూడా ప్రాచీన ప్రపంచపు నాలుగు రాజ్యములు చిహ్నముల ద్వారా వివరించబడెను.

## 17 - వంచనను కనుగొనుట ఎట్లు



27

బబులోనుతో మొదలు పెట్టుబడి, మాదీయ మరియు పారశీక సామ్రాజ్యము, గ్రీసు రాజ్యము, రోమా సామ్రాజ్యము.


28

క్రీస్తు ప్రభువు యొక్క రెండవ రాకడతో మరియు ఆయన స్థాపించనైయున్న నిత్య రాజ్యముతో ముగించబడును.


29

జన సమృద్ధి గల దూర ప్రాంతము నుండి పైకి లేచిన ఆ జంతువులను లేక రాజ్యములను గూర్చి తెలుసుకొనుటకు మన గమనాన్ని ఒక్కసారి వెనక్కి మరలిద్దాము.



30

దానియేలు 7 : 4
మొదటిది సింహమును పోలినది గాని దానికి పక్షిరాజు రెక్కలవంటి రెక్కలుండెను. నేను చూచుచుండగా దాని రెక్కలు తీయబడినవి.



31

అది భూమి మీద నుండి తీయబడి మనుష్యుని వలె రెండు పాదము కలిగి నేలపై నిలువబడెను. మరియు మానవ మనస్సు వంటి మనస్సు దానికియ్యబడెను.
దానియేలు 7 : 4



32

మొదటి ప్రపంచ సామ్రాజ్యమైన బంగారు ప్రతిమ యొక్క శిరస్సు భాగము బబులోను వర్ణించుటకు సింహము వంటి జంతువు కన్నా మరేదైనా కలదా?


33

ప్రాచీన బబులోనీయులు సింహమును తమ సామ్రాజ్యమునకు గుర్తుగా ఉపయోగించెడివారు. పురావస్తు శాస్త్రజ్ఞులు బబులోను శిథిలములనుండి పక్షిరాజు వంటి రెక్కలు గలిగిన సింహము యొక్క ముద్రలు కనుగొనిరి.

17 - వంచనను కనుగొనుట ఎట్లు

# 17 - వంచనను కనుగొనుట ఎట్లు



34

సింహము శక్తికి జయముకు ప్రసిద్ధి చెందినట్లు, రాజైన నెబుకద్నెజరు యొక్క సైన్యముకు జయములు కలిగినవి. బబులోను రాజ్యము ఎంత త్వరగా బలము పొందియున్నదో అది పక్షి రాజు రెక్కలకు సూచనగా వివరించబడినది. గమనించండి, దేవుడు ఇదే ముద్ర లేక గుర్తు అయిన సింహమును, బబులోను రాజ్యమునకు ఉపయోగించెను.



35

యిర్మీయా 4 : 7
పొదలలో నుండి సింహము బయలుదేరి యున్నది. జనముల వినాశకుడు బయలుదేరి యున్నాడు.



36

నీ దేశమును నాశనము చేయుటకు అతడు ప్రయాణమై తన నివాసమును విడిచి యున్నాడు.
యిర్మీయా 4 : 7



37

గర్విష్టి, డాంబికుడైన బబులోను రాజు, తన రాజ్యము నిత్యము నిలుచునని తలంచాడు. తన రాజ్యమును మరొకరి చేత ఆక్రమించబడునేమో నన్న ఆలోచన లేక యుండెను. తన రాజ్య భవనముల గోడలపై, ఇటుకలపై ఇది నిత్యము నిలుచునుగాక అని చెక్కించెను.





38

క్రీస్తు పూర్వము 539, అక్టోబరు 13న, బబులోను సామ్రాజ్యమునకు బంగారు ప్రతిమ యొక్క శిరస్సుకు, దానియేలు కలలోని పక్షిరాజు రెక్కలు కలిగిన సింహము, వంటి జంతువు అప్రతిష్టమైన ముగింపువచ్చెను.




39

ఎలుగుబంటిని పోలిన రెండవ మృగము మరేదో కాదు అజేయమైన మాదీయ-పారశీక రాజ్యము. ఈ రాజ్యము బంగారు ప్రతిమ యొక్క వెండి రొమ్ములు భుజములను సూచించుచుండెను. దానియేలు ఎలుగబంటిని పోలిన జంతువును చూచుచుండగా ఇట్లనెను.



40

దానియేలు 7 : 5
అది యొక్క పార్శ్వము మీద పండుకొని తన నోట పండ్ల మధ్య మూడు ప్రక్కటెముకలను పట్టుకొనినది.

# 17 - వంచనను కనుగొనుట ఎట్లు



41

దానియేలు తెలియజేసిన ఎలుగుబంటిని పోలిన జంతువు దాని నోట పండ్ల మధ్యనున్న మూడు ప్రక్కటెముకలను గూర్చి పరిశుద్ధ గ్రంథమందు భావమును తెలియపర్చబడలేదు.




42

అయినప్పటికిని అనేక బైబిలు పండితులు మూడు ప్రక్కటెములను గూర్చి విశ్వసించునదేమనగా.




43

లిడియా, బబులోను మరియు ఐగుప్త రాజ్యాలను మాదీయ పారశీక సైన్యములు కబళించి వేసెను.




44

పారశీక సామ్రాజ్యము 200 సంవత్సరముల వరకు పరిపాలించెను. క్రూరమైనది మరియు బలమైనదైననూ, దేవుడు దానియేలుకు, దర్శనము ద్వారా, మరొక జంతువు లేక రాజ్యము అరుదెంచునని తెల్పెను.




45

దానియేలు 7 : 6


మరియొక జంతువు చిరుతపులిని పోలినది వచ్చెను. దాని వీపున పక్షి రెక్కలవంటి నాలుగు రెక్కలుండెను.




46


ఆ జంతువుకు నాలుగు తలలుండెను దానికి ఆధిపత్యమియ్యబడెను.

దానియేలు 7 : 6



47

నెమ్మదిగా చలించే ఎలుగుబంటి వంటి జంతువునకు, వడిగా పరుగెత్తగల చిరుతపులి వంటి జంతువునకు పోలిక లేదు. పరియా సైన్యములు అలెగ్జాండరు మహాచక్రవర్తి ధాటికి నిలువలేకపోయిరి.




48

నెబుకద్నెజరు యొక్క దర్శనము ద్వారా బయలుపర్చబడిన ఇత్తడి ఉదరము మరియు తొడలు మూడవ ప్రపంచ సామ్రాజ్యమైన గ్రీకు దేశమును అనగా దానియేలు దర్శనమునందలి చిరుతపులిని సూచించును.


49

ఆ నాలుగు రెక్కలు మహవేగంతో సాధించిన అలెగ్జాండరు యొక్క విజయాలను వర్ణిస్తున్నారు·   అలెగ్జాండరు క్రీస్తు పూర్వము 331లో పరియాలోని అరబేల అను స్థలమందు జరిగిన యుద్ధంలో డెరియస్-3 ని ఓడించెను·   12 సం·ల లోపలె గ్రీసు మహాశక్తివంతమైన ప్రపంచరాజ్యంగా ఎదిగింది·   ఆ చిరుతపులి యొక్క నాలుగు తలలు, గ్రీసు రాజ్యమందలి నాలుగు భాగాలకు సూచనగా ఉన్నది·



50

దానియేలు 8 : 22

నలుగురు రాజ్యాలు ఆ జనములలో నుండి పుట్టుదురు

దానియేలు 8 : 22


51

గ్రీకు చక్రవర్తి నిజంగానే రాజ్యాన్ని విభజించి నాలుగు భాగాలు చేయబడిందని చరిత్ర తెలియజేస్తున్నది·   32 సం·ల వయస్సులో అర్బేల్లా విజయం తర్వాత 7 సం·లకే ముందే పదవి గురించి బంధువులు,

సైన్యాధికారులు పోరాడారు·   చివరిగా అలెగ్జాండరు యొక్క నలుగురు సైనికాధికరులు సామ్రాజ్యంపై ఆధిపత్యాన్ని చేపట్టారు·



52


ఇప్పడు చిరుతపులిని పోలిన వారు లేక గ్రీకులు 4 శిరస్సులు కలిగియుంటిరి· కస్సాండరు, లెసిమకస్, టాలెమి మరియు

సెల్యూకస్·


53

అనేకమంది ప్రజలకు ఒక్క తలలోనె అనేక సమస్యలు ఎదుర్కోంటుంటే, నాలుగు తలలుంటే ఏమవుతుంది?   గందరగోళం ప్రతి శిరస్సు తానే ముఖ్యమైనదిగా ఉండాలని ప్రయత్నించును·   గ్రీకు సామ్రాజ్యంలో సరిగా అదే జరిగింది అలెగ్జాండరు యొక్క

సైనికాధికారులు అత్యాశ, లోభము  గలవారై వారే సామ్రాజ్యాన్ని పరిపాలించాలని తలంచిరి·




54

ప్రతి ఒక్కరు ఒకరి మీద ఒకరు కత్తి దూసుకొంటూ సామ్రాజ్యాన్ని చిన్నాభిన్నము చేసిరి·

అలెగ్జాండరు మహాచక్రవర్తి

పేజీ 494



55

వ్యాకులము మరియు పోరాటము సామ్రాజ్యము నందలి నాలుగు భాగాలలో కొనసాగుచూ, జూన్ 22, 168 క్రీ.పూ పైడ్నా యుద్ధములో అలెగ్జాండరు చక్రవర్తి సామ్రాజ్యము ఆయన మరణించిన 144 సంవత్సరముల తరువాత రాజ్యము నాశనమైనది.


56

క్రూరమైన ఆ నాలుగవ జంతువు మాట ఏమిటి? దానియేలు చెప్పినట్లు అది గ్రీకు సామ్రాజ్యము తరువాత అధికారమునకు వచ్చును.


57

ఈ నాల్గవ రాజ్యము, మిగతా రాజ్యాలన్నింటికన్నా భిన్నమైనదని దేవదూత దానియేలుకు తెలియపర్చెను. ఈ జంతువు మహా బల పరాక్రమములు గలది దానికి పెద్ద యినుప దంతములుండెను. అది సమస్తమును భక్షించును తుత్తునియలుగా చేయుచున్నది.


58

రోమా సామ్రాజ్యమునకు సరిపోవునట్టి వర్ణన అతికష్టంగా దొరుకును.


59

రోమా మిగిలిన మునుపటి సామ్రాజ్యాలన్నిటి కంటే అధిక కఠినత్వము కలది. అది జనుల నందరినీ నాశనము చేయును. లేక ప్రజలందరిని బానిసత్వములోనికి అమ్మివేయును.



60

ఇట్టి భయంకరమైన జంతువు ఇనుప దంతములు కలిగినది ఈ నాల్గవ రాజ్యము బంగారు ప్రతిమలోని ఇనుప పాదాలను పోలియున్నది. దానియేలు ఈ భయంకర జంతువు చేతను ముఖ్యంగా దాని పది కొమ్ముల చేత మోసగించబడెను.



61

దానియేలు 7 : 8

అతడిట్లు చెప్పచున్నాడు. నేను ఈ కొమ్ములను కనిపెట్టగా ఒక చిన్న కొమ్ము వాటి మధ్యనుండి లేచెను.

17 - వంచనను కనుగొనుట ఎట్లు

# 17 - వంచనను కనుగొనుట ఎట్లు



62

దానికి స్థలమిచ్చుటకై ఆ కొమ్ములలో మూడు పెరికి వేయబడినవి. దానియేలు 7 : 8



63

దానియేలు 7 : 24

దేవదూత దానియేలుతో ఈ విధంగా చెప్పెను. ఆ పది కొమ్ములు ఆ రాజ్యము నుండి పుట్టబోవు పదిమంది రాజులను సూచించుచున్నవి.



64

నిస్సందేహముగా దానియేలు యొక్క తలంపులు, బంగారు ప్రతిమ మీద మరల్చబడును. ఆ ప్రతిమ యొక్క పాదాలు ఇనుము మరియు మట్టితో చేయబడినవి . ఇది రోమా దేశపు భాగములను సూచించును.



65

క్రీ.శ. 476 సం. లో ఉత్తర

ఐరోపానందలి అనాగరిక తెగ రోమా సామ్రాజ్యాన్ని పెద్దయెత్తున నాశనం చేసిరి వీటిలో ఏడు రాజ్యాలు నేటికిని ఐరోపాలో ఉన్నాయి.


66

అయితే దానియేలుకు ఆశ్చర్యం గొలిపిన దేమనగా ఈ చిన్న కొమ్ము పదికొమ్ముల మధ్యలో నుండి పైకి లేచినది. దానికి స్థలమిచ్చుటకు మూడు కొమ్ములు దాని ఆధిపత్యమును బట్టి పెరికి వేయబడును.



67


దానియేలు 7 : 8

దానియేలు గమనించినదేమనగా ఈ కొమ్మునకు మానవుల కన్నుల వంటి కన్నులను, గర్వముగా మాట్లాడు నోరును ఉండెను.


68

ఈ చిన్న కొమ్ము దానియేలును కలవరపెట్టెను.

## 17 - వంచనను కనుగొనుట ఎట్లు




69

**దానియేలు 7 : 15**

దానియేలు ఈ విధంగా వ్రాయుచున్నాడు. దానియేలును నేను నా దేహములో మనో దు:ఖము గలవాడనైతిని. నాకు కలిగిన దర్శనములు నన్ను కలవర పర్చుచున్నవి.



70

ఎందుచేత ఈ చిన్న కొమ్ము యొక్క వర్ణన దానియేలును చింతకు గురిచేసినది ?




71

**దానియేలు 7 : 21, 25**

ఎందుచేతననగా ఈ కొమ్ము మహోన్నతుని భక్తులకు వ్యతిరేకముగా యుద్ధము చేసి నెగ్గుచున్నది.




72

మరియు మహోన్నతునికి విరోధముగా మాట్లాడును




73

మరియు మహోన్నతుని భక్తులను నలుగగొట్టును. కాలములను మరియు న్యాయపద్ధతులను మార్చుటకు పూనుకొనును.




74

వారు ఒక కాలము, కాలములు, అర్ధకాలము నుంచబడును.

**దానియేలు 7 : 21, 25**



75


దానియేలు జరుగనైయున్న సంభవములను గమనించినపుడు ఇవి లౌకిక చరిత్రకు కాక దేవుని ప్రజలకు సంభవించునని గుర్తించెను.

# 17 - వంచనను కనుగొనుట ఎట్లు




76

ఈ చిన్న కొమ్ము మహోన్నతుని భక్తులకు వ్యతిరేకముగా యుద్ధము చేసి కొంత కాలము వరకు నెగ్గును. స్పష్టముగా ఇది సాతాను అధికారము కొరకు సాగించే వైరము. దేవుని యెడలను ఆయన ప్రజల యెడలను, మరియు ఆయన సత్యము యెడల సాగించే పోరాటము.




77

దానియేలు 7 : 28
దానియేలు ఈ విధంగా తెలియజేస్తున్నాడు నేను అధికమైన కలతగలవాడనైతిని.




78

అందుచేత నా ముఖము వికారమాయెను. అయితే
ఆ సంగతి నామనస్సు నుంచుకొంటిని.




79

ఎవరు ఈ చిన్న కొమ్ము?




80

పరిశుద్ధ గ్రంథమందు ఇవ్వబడిన వివరణను, చరిత్రయందు పొందుపరచిన చిన్న కొమ్ము యొక్క వివరాలను గమనిద్దాము. దానియేలు నాల్గవ జంతువు లేక నాలుగవ రాజ్యము రోము దేశము అని వర్ణించెను.




81

దానియేలు 7 : 7
ఘోరము, భయంకరము మరియు మిక్కిలి అధికముగా దానికి పదికొమ్ములుండెను.




82

దానియేలు 7 : 24, ఆ పదికొమ్ములు రాబోవు, పదిరాజ్యములను సూచించున్నదని తెలియజేయుచున్నది.

# 17 - వంచనను కనుగొనుట ఎట్లు


83

నాల్గవ రాజ్యపతనము తర్వాత చరిత్ర యందు వేరొక ప్రపంచ రాజ్యము వెలుగులోకి రావలసి యుండగా దానియేలు ప్రవచనమును బట్టి రోమా సామ్రాజ్యము పది చిన్న చిన్న రాజ్యాలుగా విడిపోయెను చరిత్ర దానియేలు ప్రవచనమును స్థిరపరచెను.


84

చరిత్రకారులు రోము దేశము యొక్క విభజన క్రీ.శ 476 లో పూర్తి అయినట్లు తెల్పుచున్నారు. ఇంగ్లీష్ చరిత్ర కారుడైన ఎడ్వర్డు ఎలియాట్ తన గ్రంథము హోరియా ప్రవచనము నందు ఈ విధంగా వ్రాస్తున్నారు ఇట్టి అనాగరిక తెగలు క్రీ.శ 351-476 వరకు రోమా సామ్రాజ్యమునందు కలవు.




85

ఈ దిగువ పేర్కొనబడిన పేర్లు సన్నిహితమైన తెగల పేర్లు మరియు వాటి నవీన భాగ స్వాములు నేటి కాలమందున్న పేర్లు.

అలామన్నీ - జర్మనులు
బర్గాడియనులు - స్విస్
ప్రాంక్ - ఫ్రెంచి
లాంబర్డ్స్ - ఇటాలియన్లు
శాక్షన్స్ - ఆంగ్లేయులు
సూవి - పోర్చుగీసు
విజిగోత్స్ - స్పానిష్
పెరూలి - అంతరించినది
ఆస్ట్రోగోత్స్ - అంతరించినది
వండల్స్ - అంతరించినది


86

ఇవియే దానియేలు చూచిన నాలుగవ జంతువు యొక్క పదికొమ్ములు ప్రవచనము ప్రకారము ఈ చిన్నకొమ్ము మిగిలిన పదికొమ్ముల కంటె ఎక్కువ అధికారమును పొందును. లేక మిగిలిన రాజ్యములకంటె ఎక్కువ అధికారము పొందును.


87

దానియేలు 7 : 24

ఆ పది కొమ్ములు పుట్టబోవు పది రాజ్యములను పదిమంది రాజులను సూచించుచున్నది.



88


ముందుగా ఉన్న రాజులకు భిన్నమగు మరియొక రాజు పుట్టి ఆ ముగ్గురు రాజులను పడద్రోయును.

దానియేలు 7 : 24



89

క్రీ.శ 493 లో పెరూలీ, జీనో చక్రవర్తి వలన తొలగించబడెను




90

మరొక చక్రవర్తి జస్టీనియన్ 534లో వాన్‌డాల్‌లను నిర్మూలము చేసెను. అటు పిమ్మట 358 లో
ఆస్ట్రోగాదుల అధికారమును పడద్రోసెను



91

ఈలాగున దానియేలు ప్రవచించిన మూడుకొమ్ములు మూలముతో సహాపెరికి వేయబడెను.



92

ఆ సమయమందు చక్రవర్తి జస్టీనియన్ రోమా సంఘపు బిషప్‌ను లేక పోపును పశ్చిమ రోమాదేశపు మతనాయకునిగా నియమించినట్లు తాఖీదు జారి చేసెను. దానియేలు సిహితము చిన్నకొమ్ము మిగిలిన ఇతర రాజ్యాలను కంటే భిన్నమైయుండునని ముందుగానే తెలియజేసెను.



93

దానియేలు 7 : 24

ఈ జంతువు భిన్నమైనదా? నిజంగా అది వేరుగానే యున్నది.


94

వేరే రాజ్యాలన్నీ రాజకీయ అధికారము గలవే కాని ఈ చిన్నకొమ్ము అధికారమును తేలికగా సాధించిన ఒక సంఘము.


95

దానియేలు 7 వ అధ్యాయంలోని చిన్నకొమ్ములాగా ప్రవచన సారమైన మధ్యయుగానికి చెందిన రోమా దేశం వైపు తప్పులేదని వేలెత్తి చూపుతుంది. క్రైస్తవులు కోరిన విధంగా ఈ చిన్న కొమ్ముని అధికారాన్ని గుర్తించుటకు వీలుగా దానియేలు మరొక గుణగణాన్ని మనకిచ్చాడు.



96

ఇదిగో ఆ కొమ్మే పరిశుద్ధులతో యుద్ధము చేయుచు వారిని గెలిచెను. దానియేలు 7 : 21



97

దానియేలు 7 : 25

ఈ అధికారము.... మహోన్నతుని భక్తులను నలుగగొట్టును.


98

మధ్యయుగలోనున్న సంఘాలు హింసను అనుభవించుచున్నవా?

దురదృష్టకరంగా అవును

పరిశుద్ధమైన మత యుద్ధాలు, ప్రొటస్టంట్లు, సువార్తీకులు, 30 సం. రాల యుద్ధము చీకటి కొట్టు


99

గుంజలకు కట్టబడి హత సాక్షులుగా మరణించిన వారి జ్వాలలు అన్నీ ఉన్న ఆ చీకటియుగాలు అన్నీ చర్చిని అంటి పెట్టుకున్నవే చారిత్రికంగా అయితే ఇంకా ప్రత్యేకమైన ఒక గుణము ఈ చిన్న కొమ్ములో ఉంది.



100

దానియేలు 7 : 25

ప్రవచనం ముందే జోస్యం చెప్పింది. ఏమనంటే కాలాలు మరియు ధర్మశాస్త్రము మార్చడానికి ఆలోచించును.

పోపు అధికారం ఈ మధ్య యుగంలో దేవుని ధర్మశాస్త్రాన్ని మార్చడానికి పూనుకున్నాడా?



101

అవును అది సబ్బాతును మార్చి చూస్తుంది. సబ్బాతు సంప్రదాయంగా శనివారము నుంచి ఆదివారానికి మార్చ చూస్తుంది.

## 17 - వంచనను కనుగొనుట ఎట్లు


102

చివరిగా మనం చదవబోయే మరో గుణం దేనిని సూచిస్తుందంటే ఈ అధికారం పైచేయిగా ఉండిన కాలము యొక్క దీర్ఘకాలము దేవుని పరిశుద్ధులను హింసిస్తుంది.



103

దానియేలు 7 : 25

వారు ఒక కాలము, కాలములు, అర్ధ కాలము అతని వశమున నుంచబడును. ఇచట మరి ఎక్కువగా బైబిలు సూచనల్ని చూడగలం.



104

ఒక కాలము అనగా ఒక సంవత్సరమునకు సూచనగా ఉన్నది కాలాలు అనగా 2 సంవత్సరాలు లేక 720 ప్రవచన దినాలు అర్ధకాలము. అర్ధ సంవత్సరము లేక 180 దినాలు. కాలాన్ని కూడినపుడు (360 రోజులు) అర్ధకాలము లేక (180 రోజులు) వీటన్నిటిని కూడినట్లైతే 1,260 ప్రవచన దినాలు లేక సంవత్సరాలు వస్తాయి.



105

యెహెజ్కేలు 4 : 6

యెహెజ్కేలు ప్రకారంగా ఒక ప్రవచన దినము ఒక సంవత్సరానికి సమానంగా ఉంది. సంవత్సర మొకటింటికి ఒక దినము చొప్పున నేను నిర్ణయించి యున్నాను. చిన్న కొమ్ము అధికారము 1260 సంవత్సరాలు ఆధిక్యతతో అధికారము చేస్తుంది.



106

పది గోత్రాల్లో అఖరిదైన

ఆస్ట్రోగోతులు క్రీ.శ 538 త్రోసివేయబడిన తరువాత రోమా సంఘానికి మత రాజకీయాలలో అధికారం లభించుటకు దోహదమైంది.



107

ఖచ్చితంగా 1798 లో 1,260 సంవత్సరాల తరువాత కెథోలిక్ సంఘము నెపోలియన్ యొక్క సైన్యాధిపతి అయిన భర్‌తీరియర్‌చే విచ్ఛిన్నమైనది.


108


దానియేలు ప్రవచనం దానియేలు 7 వ అధ్యాయంలో నాలుగవ మృగము యొక్క శిరస్సులో నుండి బయలు వెడలిన చిన్న కొమ్ము గురుంచి మనం చదివిన తరువాత ముఖ్యమైన కొన్ని విషయాలు ఈ అధికారము అంటే ఏమిటో గూర్చి తెలుపుచున్నది. వాటిని ఈ క్రింద చూద్దాం.

# 17 - వంచనను కనుగొనుట ఎట్లు


109

1. కాథలిక్ రాజ్యాలు 10 గా చీలినవి. ఈ చీలిన రాజ్యాలలో ఉత్తర ఐరోపా దేశాల నుండి ఈ చిన్న కొమ్ము లేచును.

దానియేలు 7 : 8


110

2. ఈ చిన్న కొమ్ము అధికారంలోకి లేచుటకు పెరికి వేయబడెను. ఈ మూడు రాజ్యాలు ఏమనగా హెరూలి, ఆస్త్రోగాత్స్ మరియు వెన్డాల్స్. అయితే ఈ మూడు రాజ్యాలు పోపుని వారి సంఘ అధికారిగా అంగీకరించలేదు.

దానియేలు 7 : 8


111

ప్రవచనం ఏం చెప్పుచున్నదంటే వేరే కొమ్ములు బాగా స్థిరపడిన తరువాత వాటి మధ్యనుండే ఈ చిన్నకొమ్ము లేస్తుంది. అంటే అర్థం. క్రీ. శ 476 తరువాతనే ఈ రాజ్య స్థాపన జరుగుతుంది.


112

ప్రవచనం ఏం చెప్పుచున్నదంటే వేరే కొమ్ములు బాగా స్థిరపడిన తరువాత వాటి మధ్యనుండే ఈ చిన్నకొమ్ము లేస్తుంది. అంటే అర్థం. క్రీ. శ 476 తరువాతనే ఈ రాజ్య స్థాపన జరుగుతుంది.


113


వచనము 7 : 21, 25

5. ఆ కొమ్ము మహోన్నతుని భక్తులను నలుగకొట్టును, ఆ చిన్న కొమ్మే పరిశుద్ధులతో యుద్ధము చేసి గెలుచును.


114

దానియేలు 7 : 25

6. ఈ రాజ్యము కాలములను, న్యాయ పద్ధతులను విచారణ చేయ బూనుకొనును. అంటే దేవుని కాలాన్ని, ఆయన ధర్మశాస్త్రాన్ని సంఘం మార్చగలదు.



115

దానియేలు 7 : 25

7. ప్రవచనం ఏం సూచిస్తుందంటే ఈ రాజ్యము 1260 సం.రాలు అధికారికంగా ఏలుందని ఎందుకనగా వారు ఒక కాలము, కాలములు అర్థకాలము అతని వశమున నుంచబడుదురు అని బైబిలు చెప్పుచున్నది.

17 - వంచనను కనుగొనుట ఎట్లు

# 17 - వంచనను కనుగొనుట ఎట్లు


116

ప్రవచన సారంగా ఈ సంగతులన్నీ, జరిగించడానికి, సరియైన కాలంలో, సరియైన స్థలంలో అధికారంలోకి రాబోతున్న ఒకే ఒక్క రాజ్యం అదే కేథోలిక్ సంఘం.


117

దానియేలు ప్రవచనాలను ఇంకొంచెం ముందుకు వెళ్ళి చదివనట్లైతే, ముగింపు దేవుని ప్రజలకి సంతోషమైనదిగా వుంటుంది.


118

రాజ్యాలు రాజకీయంగాను, మతపరంగాను అధికారంలో ఉండడానికి ఏవిధంగా సతమతమౌచున్నవో, దానియేలు దర్శనంలో చూచుడు.


119


ఆయన దృష్టి అకస్మాత్తుగా భూమి నుండి ఆకాశం వైపు మళ్ళింది.



120

దానియేలు 7 : 9, 10

ఇంక నేను, సింహాసనములను వేయుట చూచితిని. మహావృద్ధుడొకడు కూర్చుండెను
.



121

ఆయన వస్త్రము హిమమువలె ధవళముగాను, ఆయన తల వెంట్రుకలు శుద్ధమైన గొఱ్ఱెబొచ్చు వలె తెల్లగా ఉండెను.



122

ఆయన సింహాసనము అగ్నిజ్వాలలవలె మండుచుండెను. దాని చక్రములు అగ్నివలె ఉండెను.




123

అగ్నివంటి ప్రవాహము ఆయన యొద్ద నుండి ప్రవహించుచుండెను.

# 17 - వంచనను కనుగొనుట ఎట్లు


124

వేలకొలది ఆయనకు పరిచారము చేయుచుండిరి.


125

కోట్లకొలది మనుష్యులు ఆయన ఎదుట నిలిచిరి. తీర్పు తీర్చుటకై గ్రంథములు తెరువబడెను.

దానియేలు 7 : 9, 10


126

దానియేలు తండ్రియైన దేవుని చూచాడు, ఇక్కడ ఆయన మాహావృద్ధుడు అని పిలవబడ్డాడు, ఆయన వచ్చి మహిమగల సింహాసనముపై ఆసీనుడైనాడు.


127

దానియేలు 7 : 22

ఈ సంగతిని గూర్చి దానియేలు ఎట్లు వర్ణిస్తున్నాడో గమనించండి

మహావృద్ధుడు వచ్చువరకు ఇప్పుడు తీర్పు తీర్చుటకు న్యాయస్థానము సిద్ధమైనది.


128

దానియేలు 7 : 10

తీర్పు తీర్చుటకై గ్రంథములు తెరువబడెను. పరిశుద్ధులతో యుద్ధము చేసిన ఆ చిన్న కొమ్ముకి పరలోకంలో దేవుడు ఏవిధంగా తీర్పుతీర్చుదున్నాడో దానియేలుకి చూపబడింది. తీర్పు యొక్క ఫలితాన్ని కూడా దానియేలు చూచాడు.


129

దానియేలు 7 : 26

అతని అధికారము నశింపజేయుటకు నిర్మూలము చేయుటకు తీర్పు విధింపబడెను.


130

అంతవరకూ నశింపచేయుటకు, నిర్మూలము చేయుటకు

దానియేలు 7 : 26


131

తండ్రియైన దేవుడు సింహాసనాన్ని అధిష్టించి తీర్పుతీర్చుటకు సిద్ధమౌచుండగా, ఎంతో ప్రత్యేకమైన, సుందరమైన
దృశ్యాన్ని చూచాడు దానియేలు.



132

దానియేలు 7 : 13
రాత్రి కలిగిన దర్శనములను నేనింక చూచుచుండగా
ఆకాశమేఘారూఢుడై మనుష్య కుమారుని పోలిన యొకడు పరలోకము నుండి వచ్చెను.




133

ఆ వృద్ధుడగువాని సన్నిధిని ప్రవేశించి, ఆయన సముఖమునకు తేబడెను.



134

శాశ్వతమైన ఈ న్యాయపీఠము ఎదుటకు తేబడిన, మనుష్యకుమారుడనబడు ఈ వ్యక్తి ఎవరు?




135

మనుష్య కుమారుడు అను పదమును తనకి అన్వయించుకుంటూ ఏసు క్రీస్తు తన శిష్యులతో క్రొత్త నిబంధనలో 40 సార్లు ఉపయోగించారు.




136

మత్తయి 17 : 22, 23
యేసు-మనుష్యకుమారుడు మనుష్యుల చేతికి అప్పగింపబడబోవు చున్నాడని చెప్పాడు
.



137


వారాయనను చంపుదురు, మూడవ దినమున ఆయన లేచును
మత్తయి 17 : 22, 23  యేసు అడిగెను, ద్రోహియైన యూదా వలన అని చెప్పెను.



138

**లూకా 22 : 48**


యూదా, నీవు ముద్దు పెట్టుకొని మనుష్య కుమారుని అప్పగించుచున్నావా? క్రీస్తు తీర్పు సమయంలో న్యాయ పీఠంపై కూర్చున్న ప్రధాన యాజకునికి ఈలాంటి వ్యాఖ్య ఎదురైంది



139

**మత్తయి 26 : 64**

ఇది మొదలుకొని మనుష్యకుమారుడు సర్వశక్తుని కుడి పార్శ్వమున కూర్చుండుట మీరు చూతురు.



140

ఆకాశ మేఘారూడుడై వచ్చుటయు మీరు చూతురు.

**మత్తయి 26 : 64**

ఇచ్చట ఏసు ప్రభు తననితానే మనుష్య కుమారునిగా చెప్పకొనుచున్నాడు. ఇతనే దానియేలు తన దర్శనములో మేఘారూఢుడై వచ్చుట చూచెను.


141

పాపులైనను వారు ఎవరైతే క్రీస్తుని వారి ఉత్తరవాదిగా అంగీకరించారో వారి పక్షముగా క్రీస్తు న్యాయపీఠము ఎదుటకు వచ్చును. మన ఉత్తరవాదిగా, లేక న్యాయవాదిగా ఆయన ఎన్నడు ఒక్క కేసు కూడా ఓడిపోలేదు. వాక్యమేమి చెప్పచున్నదంటే గ్రంధములు తెరువబడెను.



142

**దానియేలు 7 : 10 చివరిభాగం**

తీర్పుతీర్చుటకై గ్రంధములు తెరువబడెను.


143

మంచిదేగాని చెడ్డదేగాని నీ జీవితంలోని ప్రతిక్రియ ఆ గ్రంధమందు వ్రాయబడును, ఇంకనూ దేవుడు మనకెన్ని తరుణాలు ఇచ్చాడు, వాటిలోకి మనమెలా స్పందించామో కూడా రచించబడి యుండును.


144

మనంగాని క్రీస్తుని మన రక్షకుడు, మరియు ప్రభువుగా స్వీకరించినట్లైతే, మన సంగతి తీర్పునకు వచ్చినపుడు, క్రీస్తు ముందుకెళ్ళి, మనం చేసిన ప్రతిపాపము ఆయన మరణంతో కడిగివేసి తను మనల్ని రక్షించెనని చెప్పను.

# 17 - వంచనను కనుగొనుట ఎట్లు


145

ఆ రోజున ఆ పరలోక గ్రంథములో, పాపరహితమై ఆయన జీవితం, పాపపూరితమైన మన జీవితమునకు ప్రతిగా తీసికోబడుతుంది. అయితే మన తండ్రి ఆ గ్రంథాన్ని చూస్తుండగా క్రీస్తు యొక్క పాపరహిత జీవితము మాత్రమే ఆయనకు కనిపిస్తుంది.


146

మనం చేసిన దానికి ఫలితంగా కాక, క్రీస్తు మన కొరకు శిలువమీద చేసిన త్యాగానికి ఫలితంగా మనకి నిత్యజీవితం లభిస్తుంది. ఒకవేళ దానియేలుకి చిన్నకొమ్మునందు
ఆసక్తి కలిగించేమో, రెండవ రాకడకు ముందు తీర్పు గురించి ముందే దానియేలుకి తెలియపరచబడినది.


147

భూమి మీద ఎవరు నిత్య రాజ్యస్థాపన చేయవలెనని నిర్ణయంపట్ల తర్జనభర్జనలు జరుగుచున్న సమయంలోనే రాజ్యము క్రీస్తుకు ఆధిపత్యము ఇవ్వబడినది.




148

దానియేలు 7 : 14
ప్రభుత్వమును, మహిమయు
ఆధిపత్యమున ఆయనకీయబడెను



149

సకల జనులును, రాష్ట్రములను
ఆయా భాషలు మటలాడువారును
ఆయనను సేవింతురు.



150

ఆయన ప్రభుత్వము
శాశ్వతమైనది, అది ఎన్నటికిని తొలిగిపోదు



151

ఆయన రాజ్యము ఎప్పటికిని లయము కాదు. దానియేలు 7 : 14
ఈ రాజ్యము గూర్చి మంచి వర్తమానము చెప్పుచున్నాడు.



152

దానియేలు 7 : 27

అధికారమును, రాజ్య మహాత్త్వము, మహోన్నతుని పరిశుద్ధులకు చెందును· ఆ నిత్యరాజ్యములో దేవుని ప్రజలు, ఆయన పరిశుద్ధులు, కలిసి క్రీస్తుతో వారసులగుదురు·



153

దానియేలు 7 : 18

అయితే మహోన్నతుని పరిశుద్ధులే రాజ్యాధికారము నొందుదురు, వారు యుగ, యుగములు, యుగయుగాంతముల వరకు రాజ్యమేలుదురు·


154

ప్రవచనంలోని ఈ భాగం నెబుకద్నేజరు రాజు కలలో చూచిన చేతులు నరికి వేయబడి, ఆ ప్రతిమ కాళ్లపై పడి వినాశనము చేసెను·




155

దానియేలు 2 : 35

ప్రతిమను విరుగగొట్టిన ఆ రాయి సర్వభూతలమంత మహా పర్వతమాయెను· రెండు సమాంతర ప్రవచనాలలో నెబుకద్నెజరు కలలోని మహా ప్రతిమ·


156

దానియేలు కలలోని మృగము-దేవుడు భూలోక చరిత్రను ప్రాచీన బబులోను నుండి మహా దినమైన ఆయన రెండవ రాకడలో వచ్చి మేఘారూడుగా వచ్చి నీతి రాజ్యాన్ని స్థాపించును·


157

మనం ఇప్పుడు ప్రతిమలోని ఆఖరి భాగమైన మట్టి, ఇనుము కలసిన కాలములో నివసిస్తున్నాము· లోకము, లోక నివాసులకు కాలము ముందుకు పరుగిడుచున్నది· ఆయన గొప్ప ప్రవచనాల ద్వారా ప్రతిఒక్కరికి దేవుడు తన వర్తమానాన్ని ఇవ్వాలని ఆశిస్తున్నాడు·


158

ప్రపంచ చరిత్ర అంతా కేవలం బైబిలులో దానియేలు రెండవ అధ్యాయములో చెప్పబడింది· ఎంతో కాలం క్రితము దానియేలు, దేవుడు ఈ భూమి మీద తన ప్రజలపై తన ప్రేమను చూపిస్తున్నట్లు వ్రాసాడు·

# 17 - వంచనను కనుగొనుట ఎట్లు



159

చూడండి యెరూషలేము శిథిలమైంది, దేవుని ప్రజలు, ఇస్రాయేలీయులు బబులోనులో బందీలుగా ఉన్నారు. పరిస్థితులు భయంకరంగా ఉన్నవి, ఈలాంటి పరిస్థితులలో దేవుడు నేను ఇంకా అదుపులోనే ఉన్నాను అని దానియేలుతో చెప్పచున్నారు.




160

రాజులు, రాజ్యములు రావచ్చును పోవచ్చును. కాని నా ప్రజల కొరకు నేను ఏర్పాటు చేసిన ప్రణాళికను మరువలేను. ఏదో ఒక రోజు ఈ రాజ్యాలన్నీ రాజులందరు పోవలసియున్నది. దానియేలు ప్రవచించిన మృగాలు వాటి నెరవేర్పు త్వరలో ముగియనైయున్నది. ఆదాము అవ్వలు పోగొట్టుకున్న తమ రాజ్యాన్ని స్థాపన చేయటానికి యేసు క్రీస్తు త్వరలో వస్తున్నాడు.



161

మన రక్షకుడు వచ్చినపుడు, ఆ మహిమకరమైన రాజ్యంలో ఈ భూమి మీద తన ప్రజలందరూ భాగస్తులు కావాలని ఆయన కోరుచున్నాడు. ఆ మహిమకరమైన రోజున ఆయనను మన రక్షకుడుగాను, ప్రభువుగాను కీర్తింతుము

# 18 - నిత్యంగా ముద్రించబడినది·



1

మృగము ముద్రను తప్పించుకొనుట ఎలా·


2

ఆదినము ఎంతోశృంగారమైనదినము ప్రత్యేకించబడిన దినము రాజగునెబుఖద్నెజరు ఎంతోఆనందంగాఉండెను·


3

బబులోనురాజ్యములోఉన్న నాయకులను అదిపతులను, ప్రదానులను ఈవిందునకు రాజు ఆహ్వానించెను· తనజీవితంలో అది మరువనిరోజు·


4

ఇంతకుముందు రాజు ఒక ప్రత్యేకమైన కలను కనెను· ఆకలలో ఒకపెద్ద ప్రతిమను చూచెను·


5

ఆ కలను గుర్తుపెట్టుకోలేక పోయారు రాజుగారు కనుక దానియేలు, ఆ కలభావమే కాక అసలు కలను కూడా వివరించాల్సివచ్చింది· నెబుకద్నెజరు కలను గూర్చికాక వేరే ఏది ఆలోచించ లేకపోయాడు·


6

ఆయనే బంగారు తల ప్రపంచంలో ఆయన రాజ్యం శత్రుత్వం లేనిదిగా నిలిచింది· ఇప్పుడు అందరూ అంత గొప్ప బబులోను గతంలో ఎలా ఉందో, ఆయన ఎంత గొప్పవాడో విశదంగా చూడబోతున్నారు ప్రజలు·


7

రాజు తిరస్కారబుద్ధిగలవాడై ప్రతిమనంతటిని బంగారంతో చేయవలసినదిగా తన సేవకులకు ఆజ్ఞాపించాడు·

18 - నిత్యంగా ముద్రించబడినది·

## 18 - నిత్యంగా ముద్రించబడినది.



8

ఈ ప్రతిమ ఒక్క శిరస్సు మాత్రమే కాక పూర్తిగా బంగారంతో చేయబడినది. ప్రతిఒక్కరూ ఈ తళతళలాడుచు కళ్ళు మిరుమిట్లు గొలిపే అందమైన ప్రతిమను చూచి ఆశ్చర్యపోయారు అలా ప్రతిమను చూపుటద్వారా రాజుగారి రాజ్యం చిరకాలం నిలుస్తుందని నమ్మారు.


9

వేలకొలది రాజసంస్థానంలో
ఆధిక్యము వహించిన వారందరూ సమకూడి వచ్చి రాజగు నెబుకద్నెజరు నిలువబెట్టించిన బంగారు ప్రతిమ యొక్క ప్రతిష్టకు విచ్చేసిరి.


10

అకస్మాత్తుగా జన సమూహంలో నిశబ్ధం ఏర్పడింది.  భూరలు ఊదగా రాజుగారి ప్రతినిధి ఈ విధంగా బిగ్గరగా ప్రకటించెను.



11

దానియేలు 3 : 4 - 6
జనులారా, దేశస్థులారా, ఆయా భాషలు మాటలాడు వారలారా, మీకాజ్ఞ ఇచ్చుచున్నాను.



12

ఏమనగా బాకా, పిల్లనగ్రోవి, పెద్దవీణె, సుంఫోనియ, వీణె, విపంచిక సకల వాద్యధ్వనులు మీకు వినబడినపుడు



13

సకల వాద్యధ్వనులు వినబడినపుడు మీరు బంగారు ప్రతిమకు సాగిలపడి నమస్కరించుదురు.



14

రాజైన నెబుకద్నెజరు నిలువ బెట్టించెను.



15

ఎవరైతే సాగిలపడి నమస్కరించరో



16

వారు మండుచున్న అగ్నిగుండములో తక్షణమే వేయబడును.

దానియేలు 3 : 4 - 6


17

సకల వాద్యధ్వనులు మ్రోగెను. ప్రజలంతా సాగిలపడి ఆ ప్రతిమకు మ్రొక్కిరి.


18

విస్తారమైన ఆ జనసమూహమంతా మోకరించి ప్రతిమకు నమస్కరించుచుండగా వారి మధ్యన వారి దేవునికి విధేయులుగా ఉండి, ఆ ప్రతిమకు మొక్కడానికి తిరస్కరించారు. షద్రకు, మేషాకు, అబెద్నెగో లైన యూదులు. రాజుగారికి వార్త చేరింది.




19

రాజాజ్ఞను ధిక్కరించినట్లైతే వారికి కఠిన శిక్షవిధించబడును. ఎవరైన అలా ధిక్కరించినట్లైతే అట్టి వారిని రాజు సముఖమునకు తీసికొని రావలసినదిగా నెబుకద్నెజరు ఆజ్ఞాపించెను.



20

రాజుగారు ఈ ముగ్గురు యూదులు చూచిన వెంటనే గుర్తించారు. వారు మితిమీరిన తెలివితేటలు, అపూర్వమైన తలాంతులు గల యౌవనస్తులు.




21

రాజుగారు క్రితంలో వీరికి అనేకమైన బాధ్యతలను అప్పగించినపుడు వారు, నమ్మకంగాను, సమర్ధవంతంగాను నిర్వర్తించారు. కనుక వారిపట్ల కొంత కనికరంతో మరొక తరుణమిచ్చుటకు రాజుగారు నిర్ణయించుకున్నారు. వారి పేరు పేరు చొప్పున వారిని పిలుస్తూ రాజు ఇలా చెప్పాడు.

18 - నిత్యంగా ముద్రించబడినది.


## 18 - నిత్యంగా ముద్రించబడినది.




22


దానియేలు 3 : 15

మీరు సకల వాద్య సంగీతములు ఇప్పడు వినినపుడు సాగిల పడుటకు సిద్ధముగా ఉండిన యెడల




23

నేను చేయించిన ప్రతిమకు సాగిలపడితిరా సరే, సాగిల పడి నమస్కరింపని యెడల




24

తక్షణమే మండుచున్న వేడిమి గల అగ్ని గుండములో మీరు వేయబడుదురు.

దానియేలు 3 : 15

ఒకసారి రాజుగారి నోట నుండి ఒక శాసనం వచ్చిన తరువాత దానిని అమలుచేయాలి, లేని యెడల ప్రజల ముందు రాజుగారు తలదించుకోవలసిన పరిస్థితి వస్తుంది.



25

షడ్రకు, మేషాకు, అబెద్నెగోలు ఆ అగ్నిగుండం నుండి మండుచున్న జ్వాలలను చూచారు. రాజుగారి ఆలోచన అమలుజరుపుటలో సందేహం లేదు.



26

వారేం చేయాలి ? మీరైతే ఏం చేసేవారు ? దేవుని ఆజ్ఞని తిరస్కరించాలా ? ఓ, ఒక్కసారి ప్రతిమకు మ్రొక్కినందువలన కష్టం ఏం లేదు ఇట్టి పరిస్థితుల్లో అని అనుకోవచ్చు. ఎందుకంటే వారి ప్రాణాలు అపాయంలో ఉన్నవి. ఇట్టి పరిస్థితుల్లో రాజుగారి ఆజ్ఞను గౌరవించుట ప్రాముఖ్యం కాదా?



27

ఈ లాంటి తలంపులు మాత్రం వారి మదిలోకి రాలేదు. ఎందుకంటే వారు బాల్యం నుండి దేవుని ఆజ్ఞలను అనుసరిస్తున్నారు. ఆ ఆజ్ఞలలో ఒక ఆజ్ఞ ఇలా చెప్పుచున్నది.




28

వచనం : నిర్గమకాండం 20 : 4,5 దేని రూపమునైనను, విగ్రహమునైనను నీవు చేసికొనకూడదు.

# 18 - నిత్యంగా ముద్రించబడినది.



29

మీరు వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు.

నిర్గమకాండం 2o : 4


నెమ్మదిగా, వెనుకాడకుండా వచ్చింది వారి సమాధానం.



30

వచనం : దానియేలు 3 : 16 - 18

ఓ నెబుకద్నెజరు, యందును గురించి నీకు ప్రత్యుత్తరమియ్యవలెనన్న చింత మాకు లేదు.



31

ఒకవేళ ఆ పరిస్థితి వస్తే, మేము సేవించుచున్న దేవుడు మండుచున్న వేడిమి గల యీ అగ్ని గుండములో నుండి మమ్మును తప్పించి రక్షించుటకు సమర్థుడు.



32

మరియు నీ వశమున పడకుండ ఆయన మమ్మును రక్షించును.



33

ఒకవేళ ఆయన రక్షింపకపోయినను, రాజా, నీ దేవతలను మేము పూజింపమనియు.




34

నీ బంగారు ప్రతిమకు నమస్కరింపమనియు తెలిసికొనుము.

దానియేలు 3 : 16 - 18

మిగిలిన కథ చాల ఉత్సాహంగా ఉంటుంది. రాజైన నెబుకద్నెజరు అత్యాగ్రహము నొందినందున గుండము ఎప్పటికన్న ఏడంతలు వేడిమిగా చేయుమని ఆజ్ఞ ఇచ్చెను.


35

అప్పుడు రాజు, షద్రకు, మేషాకును, అబేద్నెగోలను బంధించి వేడిమి గల మండుచున్న ఆ గుండములో వేయుడని ఆజ్ఞ ఇచ్చెను. గుండము మిక్కిలి వేడిమిగలదైనందున ఈ ముగ్గురు యౌవనస్తులను విసిరివేసిన ఆ మనుష్యులు అగ్నిజ్వాలలచేత కాల్చబడి చనిపోయిరి.


# 18 - నిత్యంగా ముద్రించబడినది·


36

వెంటనే రాజు దిగ్గున లేచి, అగ్ని గుండ ద్వారం వైపు పరుగెట్టి, తన మంత్రులతో ఇలా అడిగెను· నేను నలుగురు మనుష్యులు అగ్నిలో సంచరించుట చూచాను మరియు నలుగురిలో ఒక రూపము దేవుని కుమారుని పోలియున్నది·


37

మన ప్రభువు ఆ గుండంలో ప్రవేశించాడు· ఆ ముగ్గురు యూదులతో కలసి అగ్ని జ్వాలలల్లో ఉన్నాడు· ఆయన శక్తిమంతుడైన విమోచకుడు·


38

నెబుకద్నెజరు ఆ ముగ్గురు యూదులను అగ్నిగుండంలో నుండి బయటకి రమ్మని ఆజ్ఞాపించగా, ప్రతివానికి ఆశ్చర్యం కొలుపుచు ఆ ముగ్గురు అగ్నిగుండంలో నుండి బయటకి వచ్చిరి· వారి తలలపై వెంట్రుకలు అలాగే ఉన్నవి· మహాగొప్ప బంగారు ప్రతిమ మరువబడింది· ఆనాటి మహావార్త, ఒక రాబోవు సం·రాలకు సరిపోవు వార్త వినడం ఆ ముగ్గురికి అద్భుతమైన ఒక అనుభవంగా మిగిలిపోయింది·


39

వారి దేవుడు వారిని అగ్నిగుండం నుండి రక్షించెను· ఆయనను విశ్వసించిన వారికి ఆయన ప్రేమ, కాపుదల ఉండును· అనడానికి ఎంత గొప్ప సాక్ష్యము? భవిష్యత్‌లో ఎవరో ఒకరు మనకి సాగిలపడమని ఆజ్ఞాపించుట సంభవమా· ఆరాధన గూర్చి, సాగిలపడు నిమిత్తమై మరణాన్ని ఎదుర్కోవలసి వస్తే మనం ఆ ముగ్గురు యూదుల వలె ఉండుట సాధ్యపడగలదా?


40

అవును మీరు చెప్పచున్నారు· మనము ఎవరిని ఎలా ఆరాధించాలని ఆజ్ఞాపించేవారు లేనందున సంతోషించుచున్నాము·
ఎవరో ఆజ్ఞాపించినట్లుగా ఆరాధించకపోతే మరణాన్ని ఎదుర్కోవడం అనేది చాలా భయంకరమైన విషయము·


41

బైబిలు ప్రవచన ప్రకారము చరిత్రలో అతి భయంకరమైన క్లిష్టపరిస్థితులు మనముందున్నాయి· మీకు తెలుసా?



42

ఈ ముగ్గురు యూదుల వలెనే, ఈ భూమి మీద నివసించు ప్రజలకు ఆఖరి గడియలలో పరీక్ష రాబోతుంది· ఈ తరుణమే వారి యొక్క గమ్యాన్ని శాశ్వతంగా నిర్ధేశిస్తుంది·



43

గొప్పవాడైన బబులోను రాజు నెబుకద్నెజరు అందరూ ఆ బంగారు ప్రతిమకు నమస్కారము చేయవలెనని ఆజ్ఞ జారి చేసెను. దేవుని ప్రజలకు అన్యజనులకు వారి నీతి నిజాయితిని పరీక్షించే పరీక్ష. దేవుని ప్రజలు రెండవ

ఆజ్ఞ ప్రకారము విగ్రహారాధన, అబద్ధ దేవతల ఆరాధన చేయకూడదు. ఎవరైతే రాజు ఆజ్ఞను ఉల్లంగించెదరో వారిని అగ్ని గుండములో పడవేయబడుదురు.

చివరి దినములలో ఒక శక్తివంతమైన రాజు రాజ్యమును సంఘమును ఏకము చేసి ప్రపంచాన్ని పరిపాలన చేయవలెనని కృషి చేస్తున్నాడు. ప్రపంచ అంతిమ శ్రమ కలిగినపుడు ఈ ఆరాధన గురించి మరణ శాసనము జారి చేస్తాడు.




44

భూలోక నివాసులకు కావలసిన హెచ్చరికను దేవుడు ప్రకటన గ్రంథంలో ఇచ్చియున్నాడు. అందువలననే దేవుడు ఈ వర్తమానాన్ని చాల ప్రాముఖ్యంగా తలంచి ఈ విధంగా చెప్పాడు.





45

ప్రకటన 13 : 9

ఎవడైనను చెవిగలవాడైతే వినునుగాక,

ఈ వర్తమానం ఆవశ్యకమైనదిగా వినవలసియున్నది.




46

ప్రకటన 14 : 9, 10 ఎవడైనను ఆ క్రూర మృగమునకు గాని దాని ప్రతిమకు గాని నమస్కారము చేసి, తన నొసటియందేమి, చేతి మీద నేమి ఆ ముద్ర వేయించుకొనిన యెడల




47

దేవుని కోపమును మధ్యమును వాడు త్రాగును.





48

ఏమియు కలుపకుండ దేవుని ఉగ్రత పాత్రలో పోయబడిన ఉగ్రతను

18 - నిత్యంగా ముద్రించబడినది.

# 18 - నిత్యంగా ముద్రించబడినది.



49

పరిశుద్ధ దూతల యెదుటను, గొఱ్ఱెపిల్ల యెదుటను అగ్ని గంధకముల చేత వాడు బాధింపబడును.

ప్రకటన 14 : 9, 10


50

ప్రతివాడును ఈ ప్రవచనాన్ని జాగ్రత్తగా చదివి ఆ క్రూరమృగము యొక్క ముద్రతో ఏ సంబంధం లేకుండా జాగ్రత్త పడవలెను.



51

బైబిలు ప్రవచన ప్రకారము లోకాంతమందు, భూనివాసులు అందరూ రెండు గుంపులుగా విడిపోయెదరు. దేవుని యందు నమ్మకముగా ఉండి ఆయన ఆజ్ఞలను గైగొన్నవారు, మరియు ఎవరైతే క్రూరమృగానికి నమస్కరించి దాని యొక్క ముద్రను పొందినవారు.



52


ఎవరైతే క్రూరమృగానికి నమస్కరించక, దాని ముద్రను పొందరో అట్టి వారిపై భయంకరమైన వత్తిడి తేబడుతుంది. నెబుకద్నెజరు రాజు ముందు నిలువబడిన ఆ ముగ్గురు యౌవ్వన యూదులు ఎలాంటి క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కోన్నారో, అంతే ప్రమాణంలో మనకు సంభవించబోవుచున్నది.



53

ప్రకటన 13 : 16, 17

కాగా కొద్దివారుగాని, గొప్పవారు గాని, ధనికులు గాని, దరిద్రులుగాని, స్వతంత్రులుగాని, దాసులు గాని, అందరును, తమ కుడిచేతి మీదనైనను తమ నొసటి యందైనను ముద్రవేయించుకొనునట్లు



54

ఆ మృగము పేరైనను, దాని పేరిటి సంఖ్యయైనను, గలవాడు తప్ప, క్రయ విక్రయములు చేయుటకు మరి ఎవనికిని అధికారము లేకుండునట్లు అది వారిని బలవంతము చేయుచున్నది.

ప్రకటన 13 : 16, 17


55

తుదకు ఎవడైతే మృగానికి, దాని ప్రతిమకు నమస్కరించ తిరస్కరించునో అట్టివానికి మరణ శిక్ష విధించబడును. అనే శాసనంతో కూడిన ఆజ్ఞ ఇవ్వబడును.

# 18 - నిత్యంగా ముద్రించబడినది.




56

ప్రకటన 13 : 15

ప్రకటనలోని రెండవ మృగమును గూర్చి బైబిలు చెప్పుచున్నది. మృగము యొక్క ప్రతిమ మాటలాడునట్లును, ఆ మృగము యొక్క ప్రతిమకు ప్రాణమిచ్చుటకై అధికారము ఇయ్యబడెను.




57


ఆ మృగము యొక్క ప్రతిమకు నమస్కారము చేయని వారిని హతము చేయుటకు

ప్రకటన 13 : 15



58

నీవు కనుక ఆ మృగము యొక్క ప్రతిమకు నమస్కారము చేయని యెడల క్రయ విక్రయములు జరుపము, తుదకు నిన్ను చంపుదును అని మనుష్యుడు అంటున్నాడు.



59

నీవు కనుక ఆ మృగము యొక్క ప్రతిమకు నమస్కారము చేయని యెడల ఉగ్రత పాత్రలో పోయబడిన దేవుని కోపమనెడి మద్యమును త్రాగుదువు అని దేవుడంటున్నాడు.



60

భూమి మీది ప్రతివ్యక్తి ఎప్పుడు ఎదుర్కోని కష్టమైన నిర్ణయమును ఇప్పుడు ఎదుర్కోబోవుచున్నాడు. ఏనిర్ణయంతీసుకోవాలన్నా అవినీతిమంతులపై ఏవిధమైన తీర్పు తీర్చనైయున్నాడు.




61

ప్రకటన 15 : 1

మరియు ఆశ్చర్యకరమైన మరియొక గొప్ప సూచన పరలోకమందు నేను చూచితిని.




62

అదేమనగా, ఏడు తెగుళ్ళు చేత పట్టుకొని యున్న ఏడుగురు దూతలు. ఇవే కడవరి తెగుళ్ళు, వీటితో దేవుని కోపము సమాప్తమాయెను.

ప్రకటన 15 : 1

# 18 - నిత్యంగా ముద్రించబడినది.



63

ఈ ఏడు కడవరి తెగుళ్లలో మూడు ప్రత్యేకించి మృగము యొక్క ప్రతిమకు, దానిని పూజించు వారికి సంభవించును. నిజంగా దేవుడు తన ప్రజలకు హెచ్చరిక ఇవ్వకుండ మాత్రము తన తీర్పును వారిమీదికి రప్పించడు.



64

అదే మన దేవుని గూర్చిన గొప్పతనము మొదటిగా క్రూరమృగమనగా దాని యొక్క ముద్ర అనగా దానిని తప్పించుకోడం ఎలా అని తెలిసికొనే అవకాశం ఇవ్వకుండా మాత్రం దేవుడు మానవుల మీదికి ఆ కడవరి ఏడు తెగుళ్లను రప్పించడు.



65

దేవుని చివరి హెచ్చరిక వర్తమానం తరువాత ప్రవచనం అందరికీ అవగాహన చేయుటకై ప్రవచనాన్ని బయలుపరుచును. ఎవ్వడునూ సిద్ధబాటు లేకుండా ఈ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనడు.

కనుక ఈ శక్తివంతుడైన మృగము ఎవరో, దాని ముద్ర నుండి ఎలా తప్పించుకోవాలో తెలిసికొనుట మనకు చాలా ప్రాముఖ్యము.



66

గ్రంథాన్ని ప్రకటన గ్రంథమునందలి ప్రవచనములో ఉన్న ఆ క్రూర మృగము అధికారాన్ని గూర్చి చదువుదాము.




67

ప్రకటన 13 : 1 - 8

శిష్యుడైన యోహాను ఇలా వ్రాశాడు. నేను సముద్ర తీరమున నిలిచియుంటిని మరియు యొక క్రూరమృగము సముద్రములో నుండి పైకి వచ్చుట చూచితిని.




68

పదికొమ్ములును, ఏడు తలలును గలిగి, దాని తలల మీద పది కిరీటములు కలిగి ఉండెను.




69

మరియు దాని తలలపై దేవదూషణకరమైన పేళ్ళను కలిగి యుండెను.

# 18 - నిత్యంగా ముద్రించబడినది.



70

ఇప్పడు నేను చూచిన ఆ మృగము చిరుతపులిని పోలియుండెను. దాని పాదములు ఎలుగుబంటి పాదముల వంటివి.



71

దాని నోరు సింహపు నోరు వంటిది.



72

దానికి ఆ ఘటసర్పము తన బలమును సింహాసనమును గొప్ప  అధికారమును ఇచ్చెను
.



73

మరియు దాని తలలలో ఒకదానికి చావుదెబ్బ  తగిలినట్లుండుట నేను చూచితిని.



74

అయితే ఆ చావుదెబ్బ మానిపోయెను గనుక భూజనులందరూ మృగము వెంట వెళ్ళుచు
ఆశ్చర్యపడుచుండిరి.



75

ఆ మృగమునకు అధికారము ఇచ్చినందున వారు ఘటసర్పమునకు నమస్కారము చేసిరి.



76

మరియు వారు ఈ మృగముతో సాటి యెవడు అని చెప్పకొనుచు ఆ మృగమునకు నమస్కారము చేసిరి.



77

దానితో యుద్ధము చేయగల వాడెవడు?

## 18 - నిత్యంగా ముద్రించబడినది·



78

డంభపు మాటలను దేవదూషణలను పలుకు ఒక నోరు దానికి ఇయ్యబడెను·



79

మరియు నలువదిరెండు నెలలు తన కార్యము జరుపనధికారము దానికి ఏర్పాటాయెను·

ప్రకటన 13 : 3 - 5



80

గనుక దేవుని దూషించుటకు ఆయన నామమును దూషించుటకు అది తన నోరు తెరచెను·



81

ఆయన గుడారమును మరియు పరలోక నివాసులను



82

పరిశుద్ధులతో యుద్ధము చేయుటకును వారిని జయించుటకును దానికి అధికారమియ్యబడెను·



83

మరియు ప్రతి వంశము మీదను ప్రతి ప్రజమీదను ఆయా భాషలు మాటలాడు వారి మీదను అధికారము దానికియ్యబడెను·



84

భూనివాసులందురును జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు ఆ మృగమునకు నమస్కారము చేయుదురు·



85

జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న గొఱ్ఱెపిల్ల యొక్క జీవగ్రంథమందు ప్రకటన 13 : 6 - 8


86

ఈ ప్రవచనాన్ని పదం పదంగా చూడవలసిన అవసరం ఉన్నది. మరల ఇచ్చట దేవుడు తన ప్రజలకు హెచ్చరిక సూచనగా కొన్ని ప్రవచనమైన గుర్తులను ఇస్తున్నాడు.



87

క్రూరమృగము దేనికి సూచనగా యున్నది? దానియేలు 7వ అధ్యాయంలో ఈ మృగాలు రాజ్యాలకి, ఏలుబడిలో ఉన్న అధికారానికి నిదర్శనంగా ఉన్నాయని నేర్చుకున్నాము. ప్రకటన గ్రంథంలో చూచినట్లయితే దానియేలు యొక్క 4 గొప్ప మృగాలు కలసి చేయబడిన కౄరమృగాన్ని చూస్తున్నాము. అలాంటి మృగాన్ని మీరెప్పుడు చూచి ఉండరు. దానియేలులోని మృగాలు నాలుగు మనకు సూచనప్రాయంగా వున్నవి. ఇప్పుడు ఆ మృగధికారము గురించి తెలుసుకొందుము.




88

సింహం దేనికి ప్రతినిధిగా ఉంది? అవును బబులోనుకు



89

ఎలుగుబంటు? అవును మధ్య పారసి దేశము



90

చిరుతపులి గురించి ఏమిటి? గ్రీకు దేశానికి ప్రతినిధిగా ఉంది.



91

భయంకరమైన పదికొమ్ముల మృగం? మీకు బాగా గుర్తుంది, అవును, అది రోమా రాజ్యానికి ప్రతినిధిగా వుంది.


92

ప్రకటన 13వ అధ్యాయంలోని మృగము ఈ నాలుగు రాజ్యాల అధికారాన్ని అనుసరిస్తుంది. ఇప్పుడు మనం ఒక అతిశయమైన విషయం చూస్తాం. ఈ ప్రవచనంలో చెప్పబడిన అన్ని గుణగణాలు అన్నీ ఒకేఒక అధికారం కలిగియుంటుంది. క్రూరమృగాన్ని గూర్చి యోహాను ఇలా వ్రాశాడు.

18 - నిత్యంగా ముద్రించబడినది.

# 18 - నిత్యంగా ముద్రించబడినది·



93

ప్రకటన 13 : 2


ఆ మహాఘట సర్పము తన బలమును తన సింహాసనమునకు గొప్ప అధికారమును ఇచ్చెను· ఇక్కడ ఘట సర్పము సాతానుకు ప్రతినిధిగా ఉన్నదని బైబిలు చెప్పుచున్నది .



94

ప్రకటన 12 : 7 - 9


అంతట పరలోకమందు యుద్ధము జరిగెను·



95

కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాదియనియు సాతాననియు పేరుగల ఆదిసర్పమైన ఆ మహాఘట సర్పము పడద్రోయబడెను·

ప్రకటన 12 : 7 - 9


96

సాతానుడెప్పడు ప్రత్యక్షంగా కనబడెలా యుద్ధానికి రాడనుకోండి అదృశ్యంగా తెరవెనుక ఉండి, వేరె వారి ద్వారా అధికారంతో మరియు ప్రజలతో పని జరిపించును· సాతానుకి సంఘానికి మధ్య మహాపోరాటాన్ని ప్రకటన గ్రంథం విశదీకరిస్తుంది·



97

ప్రకటన 12 : 3 - 5

అంతట పరలోకమందు ఇంకొక సూచన కనబడెను· ఇదిగో యెఱ్ఱని మహా ఘటసర్పము



98

యేడు తలలను, పదికొమ్ములు, మరియు తలలపై ఏడు కిరీటములను కలిగి ఉండెను·



99

అంతట కనుటకు సిద్ధముగా ఉన్న స్త్రీ యెదుట ఆ ఘటసర్పము నిలుచుండెను·

# 18 - నిత్యంగా ముద్రించబడినది·




100

ఆ స్త్రీ కనగానే ఆమె శిశువును మ్రింగి వేయుటకు




101

సమస్త జనములను ఇనుప దండముతో ఏలనైయున్న యొక మగశిశువును ఆమె కనెను·




102

అంతట ఆమె శిశువు దేవుని యొద్దకును ఆయన సింహాసనము నొద్దకును కొనిపోబడెను·

ప్రకటన 12 : 3 - 5



103

ఈ మగశిశువు ఎవరు? సమాధానం యేసు క్రీస్తు? సాతాను అనబడే ఈ ఘటసర్పం తెరవెనుక నుండి లోకం ద్వారా, అధికారం ద్వారా యేసు క్రీస్తుని నాశనం చేయాలని ప్రయత్నిస్తుంది· అదేవిధంగా జరిగింది· క్రీస్తు జన్మించినపుడు ఏ రాజ్యంతో సాతానుడు పనిచేశాడు?




104

మనం లౌకిక చరిత్రను తిరగేస్తూ ఉండగా, కైజర్ అధికారం క్రింద ఉన్న పాగన్ రోమా కాలములో క్రీస్తు పుట్టెను·



105

క్రీస్తు పుట్టినపుడు హేరోదురాజు, బెత్లెహేములోని 2 సం· వయసున్న మగశిశువులందరిని సంహరించాలని శాసనం చేశాడు·



106

రోమా అధికారియైన పొంతి పిలాతు క్రీస్తును చంపవలసినదిగా అధికారమిచ్చెను·

18 - నిత్యంగా ముద్రించబడినది·

# 18 - నిత్యంగా ముద్రించబడినది.


107

రోమా సైనికులు క్రీస్తును సిలువపై సీలలతో కొట్టారు, మరియు ఆయన సమాధికి రోమా ప్రభుత్వ ముద్రవేసారు. క్రీస్తుని పతనం చేయడానికి సాతానుడు రోమా ప్రభుత్వం ద్వారా కార్యసాధన చేయబూనాడు.


108

ప్రవచనాలు చెప్పినట్లే యేసు సమాధి నుండి పునరుత్తానుడై పరలోకానికి ఆరోహణమైనాడు. ఈ విషయం మీకు బైబిలు ప్రవచనం మీద నమ్మకం కలిగిస్తుందా?


109

ప్రవచనం మరల చెప్తుంది. మత వ్యతిరేకమైన రోమా అధికారం.



110

ప్రకటన 13 : 2

ఆ ఘట సర్పము తన బలమును, తన సింహాసనమును గొప్ప అధికారమును ఇచ్చెను . ఈ రోమా ప్రభుత్వం ఈ ప్రవచనాన్ని నెరవేర్చిందా? ఒకవేళ నెరవేర్చితే, ఎవరికి ఇచ్చింది ?


111

రోమా నగరానికి వారి హక్కు చాటుకొనేందుకు రోమీయులు కాన్‌స్టాంటన్ విరాళము అనే పేరు గల ఒక సాధకాన్ని కొన్ని శతాబ్దాలుగా ఉపయోగించారు. ఈ సాధకమే తదుపరి తప్పు దస్తావేజుగా నిరూపించబడింది. పశ్చిమ రోమా సామ్రాజ్యాన్ని మతపరంగాను, రాజకీయపరంగాను ఏలుటకు సంఘానికి హక్కు ఇవ్వబడింది. వారి రాజ్యాధికారమును పోపు రాజుగా నిరూపించుకొనుటకు ఈ సాధకాన్ని కారణంగా వాడుకొన్నారు.


112

క్రీ.శ. 300 సం.లో కాన్‌స్టాంటైన్ తన రాజధానిని బైజంటియన్‌కి మార్చి ఆ నగరానికి తన పేరుమీదుగా కాన్‌స్టాంట్‌నోపిల్ అని పేరుమార్చాడు.


113

చక్రవర్తి విడచినపుడు ఆయన సింహసనాన్ని రోమా మత ప్రభువుకు ఇచ్చాడు. రోమా మతగురువు సంఘానికి అధికారిగానే గాక సింహాసనం అదిష్టించిన రాజుగా చలామణి అయ్యాడు. మత అధికారం, రాజకీయంగా చూస్తే మతమే ప్రజల్ని ఏలుచున్నది.

# 18 - నిత్యంగా ముద్రించబడినది.



114

రోమా మధ్యలో వాటికన్ నగరం ఉంది, ఈ నగరంలోనే పాత రోమా సామ్రాజ్య సింహాసనమున్నది.



115

ఈ నాటికిని రోమా సంఘము కొనసాగుతుంది. అచ్చట, మతాధికారములోనే గాక రాజకీయ అధికారం కూడా కలిగి ఉంది. దాదాపు అన్ని దేశాలనుండియు రాయబారులను ఈ వాటికన్ నగరానికి పంపుచున్నారు.



116

ప్రవచనం ఒక సంస్థ గురించి లేదా మత శాస్త్ర పద్ధతుల గురంచి మాట్లాడుతుందన్న విషయం మనమనస్సులో ఉంచుకోవడం ముఖ్యం. అది వ్యక్తిగతంగా లేదు.



117

అనేక మంది జనం దేవుని యందు నమ్మక ముంచిన వారు ఉన్నారు గాని ఈ అధికారం గురుంచి బైబిలులో ప్రవచనాలు తెలుపు విషయాలను నీవు నేర్చుకుంటున్నట్లుగా వారికి తెలియదు.



118

ప్రకటన 13లో మనం చదివిన క్రూరమృగము యొక్క ముద్ర అధికారము, దానియేలు 7లో చదివిన చిన్న కొమ్ము అధికారము రెండూ ఒకటే.




119


యోహాను ప్రవక్త ఏమంటు ప్రజలందరిని ఆముద్ర వేయించు కోవలసినదిగా బలవంతముచేయును.




120

ప్రకటన 13 : 16, 17
కాగా కొద్దివారు గాని గొప్పవారు గాని, ధనికులు గాని ధరిద్రులు గాని, స్వతంత్రులుగాని, దాసులు గాని, అందరునూ కుడిచేతి మీదనైనను తమ నొసటి యందైనను ముద్రవేయించుకొనవలెను.

# 18 - నిత్యంగా ముద్రించబడినది·



121

ఆ మృగము పేరైనను దాని పేరిటి సంఖ్యయైనను గలవాడు తప్ప, క్రయవిక్రయములు చేయుటకు మరియెవనికిని అధికారము లేదు·

ప్రకటన 13 : 16, 17


122

దేవుని వాక్యము ప్రకారంగా ఈ ముద్రను పొందడం అంటే దేవునికి అవిధేయులై ఎదురుతిరుగుటే· బైబిలు ఈ ముద్రను పొందని దేవుని బిడ్డల గూర్చి స్పష్టముగా చెప్పుచున్నది·



123

ప్రకటన 14 : 12

దేవుని ఆజ్ఞలను యేసుని గూర్చిన విశ్వాసమును గైకొనుచున్న పరిశుద్ధుల ఓర్పు ఇందులో కనబడును·



124

ఈ లోకంలోని సంభవాలకి కేంద్రం దేవుని ఆజ్ఞలకు విధేయులై ఉండడమే· ఒక గుంపు ప్రజలు క్రూరమృగము యొక్క ముద్రను పొందితే, ఇంకో ప్రక్క యేసు క్రీస్తు నందు విశ్వాసముంచుతూ, దేవుని ఆజ్ఞలను గైకొని దేవునికి నమ్మకంగా నిజాయితీగా బ్రతుకుచున్నారు·



125

దేవుని ప్రజలకు కూడ ముద్ర లభిస్తుంది, కాని అది దేవుని గుర్తు, దేవుని ముద్ర·


126

ఆయనను వెంబడించు వారి నుదుటిపై వేయబడుతుంది ఆ ముద్ర·



127

ప్రకటన 7 : 2

మరియు సజీవుడగు దేవుని ముద్రగల వేరొక దూత సూర్యోదయ దిశ నుండి పైకి వచ్చుట చూచితిని·

# 18 - నిత్యంగా ముద్రించబడినది.



128

అతడు భూమికిని సముద్రమునకును హాని కలుగజేయుటకై అధికారము పొందిన ఆ నలుగురు దూతలతో బిగ్గరగా అరిచి.



129

భూమికైనను, సముద్రమునకైనను చెట్లకైనను హానిచేయవద్దని చెప్పెను.



130

మేము మా దేవుని దాసులను వారి నొసళ్ల యందు ముద్రించు వరకు ప్రకటన 7 : 2, 3




131

నాకు ఆ ముద్ర కావాలి. మీకు వద్దా? దానికన్నా ముఖ్యమైనది లేదు. దేవుని ముద్రతోగాని , క్రూరమృగ ముద్రతోగాని, ఈ లోక చరిత్ర యొక్క పోరాటం ముగుస్తుంది. దేవుని ముద్రకి సాతాను ముద్రకి తేడా తెలిసుకోవాలి. దేవుని ముద్రను మనం కనుగొంటే మృగము యొక్క ముద్ర మనం బలవంతం చేస్తుందని సులువుగా తెలుసుకోవచ్చు. ఏ ముద్రో, ఏ గుర్తో దేవుడే చెప్తాడు.



132

యెహెజ్కేలు 20 : 12
నాకును వారికిని మధ్య విశ్రాంతి దినములను వారికి సూచనగా నేను నియమించితిని.



133

నిర్గమకాండము 31 : 13
మరలా దేవుడు చెప్పుచున్నాడు. ఇశ్రాయేలీయులతో మాట్లాడుము. నేను నియమించిన విశ్రాంతి దినములను తప్పక ఆచరించవలెను.



134

అది మీ తరతరములకు నాకును మీకును గురుతగును.

# 18 - నిత్యంగా ముద్రించబడినది.





135

మిమ్మల్ని పరిశుద్ధపరచు యెహోవాను నేనే అని తెలిసికొనునట్లు
నిర్గమకాండము 31 : 13





136

సబ్బాతు ఆయన గుర్తు అనియు లేదా దేవుని అధికార ముద్ర అనియు దేవుడు చెబుతున్నాడు. మృగాధికారం తన అధికార ముద్ర గురించి ఏం చెప్పచున్నది ?





137

ఈ క్రింది వాక్యము కెథోలిక్‌ల సంగ్రహ గ్రంథం నుండి తీయబడినది. ప్రశ్న : పండుగలు, వినోదాలు ఆజ్ఞాపించుటకు సంఘానికి అధికారమున్నదని ఎలా నిరూపించగలవు?





138

జవాబు : ప్రొటస్టెంట్లు అనుమతితో వారు ఇష్టంగా శనివారం సబ్బాతుని ఆదివారానికి మార్చడమే.





139

వేరే పండుగలు తొలగించి, ఆదివారమే పాటించాలి అనే వివాదం వారి మధ్య మొదలై ఆజ్ఞాపించింది ఆ సంఘం వారే.





140

ముందు ఇవ్వబడిన పండుగ దినాన్ని విందుల్ని తీసివేసి క్రొత్తగా నియమించడానికి సంఘానికి అధికారం ఉందనుటను ఇంకేవిధంగా నిరూపించగలవు?




141

సంఘానికి అంత అధికారమే లేకపోతే శనివారం ఏడవదినం సబ్బాతును తొలగించి మొదటి రోజైన ఆదివారానికి మార్చగలిగేదికాదు.




142

శనివారం సబ్బాతుని ఆదివారానికి మార్చడానికి లేఖన అధికారంలేదు. దేవుని క్రైస్తవ సిద్ధాంతాన్ని తప్పుదారి పట్టించి మార్చడమే.
హెన్రి టుబర్‌విల్లె పుట 58

# 18 - నిత్యంగా ముద్రించబడినది.



143

ఆదివారం, రోమా సంఘము యొక్క మతాధికారపు ముద్ర అని స్వంత సాక్ష్యం. ఆరాధన దినాన్ని శనివారం నుండి ఆదివారానికి మార్చింది అదే అని ఆ సంఘము ఒప్పుకుంటుంది.



144

ఈ కార్యము వారి మత అధికారానికి మరియు శక్తికి ఒక ముద్రగా ఆ సంఘం చెప్పుచున్నది. (సి. యస్. థామస్ గారి నుండి లేఖ అక్టోబరు 28, 1895 దేవుని దినాన్ని భ్రష్టపట్టించి, దానినుండి వారెందుకు తొలగిపోయారో చూపమని రోమా సంఘం వారు ప్రొటస్టంట్లని సవాలు చేస్తున్నారు.




145

బైబిలు సబ్బాతు అంటే దేవుని చేత స్థాపించబడిన దినాన్ని ఆచరించడం.



146


ఆచారం, ఆనవాయితి, మరియు రోమా సంఘము.



147

దానియేలు 7 : 25

ఈ మృగము అధికారముతో కాలములను దేవుని ధర్మశాస్త్రాన్ని మార్చబూనుకుంటుందని దానియేలు ముందే ప్రవచించాడు.



148

దానియేలు 8 : 12

అతడు సత్యమును వ్యర్థపరచి ఇష్టానుసారముగా జరిగించుచు అభివృద్ధినొందెను.


149

సాతానుడు మృగము యొక్క ముద్రను పొందునట్లు ప్రతివానిని బలవంతపరచునని యోహాను ముందే చెప్పెను.

# 18 - నిత్యంగా ముద్రించబడినది.



150

ప్రకటన 13 : 16, 17

కాగా కొద్దివారుగాని గొప్పవారుగాని, ధనికులు గాని దరిద్రులుగాని, స్వతంత్రులుగాని దాసులుగాని, అందరును తమ కుడిచేతి మీదగాని, తమ నొసటియందైనను ఆ ముద్రవేయించుకొనునట్లు చేయును.




151

మరియు ఆ మృగము పేరైనను, దాని సంఖ్యయైనను గలవాడు తప్ప, క్రయవిక్రయములు చేయుటకు మరి ఎవనికిని అధికారము లేదు.

ప్రకటన 13 : 16, 17


152

ఈ ప్రవచనము నెరవేర్చుటకు గాను అధికారముగాక, కడవరి సమయంలో ప్రతివారు ఆ ముద్ర పొందునట్లు ప్రభుత్వ అధికారాన్ని బట్టి అది బలవంతం చేయును.



153

ప్రకటన 13 : 18

బుద్ధిగలవాడు మృగము యొక్క సంఖ్యను లెక్కింపనిమ్ము అది యొక మనుష్యుని సంఖ్యయే.



154

అతని సంఖ్య 666

ప్రకటన 13 : 18


155

మృగము యొక్క సంఖ్య అనగా నేమి?

అని మీరు అడుగవచ్చు చాల మంది ఈ ప్రశ్న అడిగారు కూడా


156


కథోలిక్ సంఘాన్ని జవాబు చెప్పమందాం కాథోలిక్‌ల అధికార భాష లాటిన్. పోపు, కథోలిక్కుల మతసంఘానికి అధికారిగా ఉన్నాడు.

# 18 - నిత్యంగా ముద్రించబడినది·




157

పోపుకు ఉన్న బిరుదుల్లో ఒకటి వైకేరియస్ ఫిలీ డే, అనగా దేవుని కుమారుడని అని అర్థము·



158

ఏదైతే కనిపించే సమాజము, దానికి ఒక పెద్ద కావాలని తలంచారో అట్టి సంఘాన్ని కెథోలిక్‌లు కలిగియున్నారు·



159

లాటిన్ భాషలోని అక్షరాలను బట్టి సంఖ్య విలువను లెక్కించుట ఇక్కడ చూడవచ్చు·

వైకేరియస్

5,1,100,0,0,1,5,0 =112

ఫిలే 0,1,50,1,1 = 53

డే 500,0,1 = 501

-------


666

-------

రోమా సంఘమే ఈ మృగము యొక్క ముద్ర అని మనకి స్పష్టముగా తెలియుచున్నది·


160

దేవుని వాక్యంలోని ప్రవచనాలను ఏవిధంగా ఒక తీర్మానానికి రాగలము? మనకి సమయము ఆసన్నమౌచున్నది· ప్రతి ఒక్కరూ వారంలోని మొదటి దినమైన ఆదివారాన్ని సబ్బాతుగా ఆచరించి దేవుని ఆజ్ఞను ఉల్లంఘించే సమయం ఎంతో దూరంలో లేదు·


161

ఒక క్రొత్త ఆజ్ఞ ఈ విధంగా జారీ చేయబడెను· డెయిస్ డోమీస్, పరిశుద్ధ తండ్రి, జాన్ పౌలు 2 అయిన, పోపు బిషప్పలకు, మతాచార్యులకు, సంఘానికి నమ్మకస్తులైన వారికి, ప్రభువు దినము పరిశుద్ధముగా
ఆచరించు వారికి ఎవరైతె
ఆదివారమే విశ్రాంతినిగాని
ఆరాధన జరుపుటకు గద్దింపుకు గురి అగుదరురో వారికి వ్రాయునది· ఇదంతయు పరిశుద్ధ విశ్రాంతిని చట్టముల ద్వారా ఆదివారానికి మార్చుటకు చేయచున్న తీవ్ర ప్రయత్నము అని గ్రహించితివా?

# 18 - నిత్యంగా ముద్రించబడినది·


162

దానిని నిజం చేయటానికి వారు శాంతియుతంగా చట్ట మార్పిడి చేయవలసినదిగా సలహా ఇవ్వబడింది· అది మీకు సుపరిచితంగా అనిపిస్తుందా? ప్రవచనం ఎప్పటిలాగానే·



163

చాలామంది వేసే ప్రశ్న ఏమిటంటే ఇప్పటికి ఎవరైనా ఆ క్రూరమృగము యొక్క ముద్ర పొందారా? లేదు· ప్రస్తుతానికి ఒక వ్యక్తి కూడ దీనిని పొందలేదు· ప్రతి సంఘంలోను దేవుని నిజాయితీగా అనుసరించే అనుచరులున్నారు·



164


ఈ ఎప్పుడైతే మృగము యొక్క ముద్ర చట్టరీత్యా బలవంతం చేయబడుతుందో అప్పడు ప్రతి వ్యక్తి దేవుని ఆజ్ఞాధారమైన సబ్బాతుని ఆచరించడమూ లేక మృగము యొక్క ఆజ్ఞానుసారమైన మానవ అధికారంతో ఇవ్వబడిన ఆదివారాన్ని ఆచరించడమా? ఏదో ఒకటి ఎన్నుకోవలసి వున్నది· ఆ తరువాతే ఎవరైనా సరే మృగము యొక్క ముద్రను పొందుతారు· ప్రతి ఆత్మకు ఒక క్లిష్టమైన పరీక్ష వస్తుంది· ఏమంటే దేవునికి లోబడాలా లేక మానవునికా? ఏ రోజన్నది కాదు ముఖ్యం, యజమానికే లోబడాలి·



165


రోమా 6 : 16

పౌలు వ్రాస్తున్నాడు : లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురో మీరెరుగరా



166

చావు నిమిత్తముగా పాపమునకు గాని దాసులుగా విధేయులైరి



167

లేక నీతి నిమిత్తముగా విధేయతకా?

రోమా 6 : 16



168

భూమి మీద ప్రతి జీవి ఒక మహా గంభీరమైన సమయాన్ని అతిత్వరలోనే ఎదుర్కోబోతున్నాడు· ఆ మృగము యొక్క ముద్రలేనిదే ఎవడును క్రయవిక్రయములు జరుపరాదు·


# 18 - నిత్యంగా ముద్రించబడినది.


169

మొదట క్రయవిక్రయముల నిలుపుదల, ఆ తరువాత మరణశాసనము. ఎవరైతే మృగము యొక్క ముద్ర పొందుతారో వారికి ఏడు కడవరి తెగుళ్ళు ఈ విషయం ఎందుకు చాల ప్రాముఖ్యమో చూస్తున్నారా? ఎందుకు అది జీవనమరణ సమస్యగా వుంది? ఎందుకు దేవుని మహిమపరచడం ముఖ్యమైనది.


170


దేవుని మహిమపరచి ఆయన ముద్రను పొందినవారికి శుభవార్త ఉన్నది.



171

యెషయా 33 : 16


క్రయవిక్రయములు జరుగక పోవచ్చును గాని తప్పక అతనికి ఆహారము దొరకును, అతని నీళ్ళు అతనికి శాశ్వతముగా ఉండును.



172


కీర్తనలు 91 : 5 - 8

భూమి మీద కురిపించబోవు ఆ ఏడు కడవరి తెగుళ్ళను గూర్చి దేవుడంటున్నాడు. రాత్రివేళ కలుగు భయమునకైనను పగటివేళ ఎగురు బాణమునకైనను నీవు భయపడకుందువు.




173

చీకటిలో సంచరించు తెగులునకైనను, మధ్యహ్నమందు పాడుచేయు రోగమునకైనను భయపడకుందువు.



174

నీ ప్రక్కన వేయిమంది పడినను, నీ కుడిప్రక్కన పదివేలమంది కూలినను అపాయము నీ యొద్దకు రాదు.



175

నీవు కన్నులారా చూచుచుండగా భక్తి హీనులకు ప్రతిఫలము కలుగును.

కీర్తనలు 91 : 5 - 8

ఏమి జరుగునా అని నీవు ఇంకా

ఆలోచిస్తుండగానే

# 18 - నిత్యంగా ముద్రించబడినది.



176

ఎందుకనగా నీవు మహోన్నతుడైన దేవుని నీకు నివాస స్థలముగా చేసికొని యున్నావు.

కీర్తనలు 91 : 9 - 11



177

నీకు అపాయమేమియురాదు. ఏ తెగులును నీ గుడారము సమీపంచదు.




178

నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును.

కీర్తనలు 91 : 9 - 11


ఆయనను అనుసరించుట ఎవరు ఎన్నుకుంటారో వారికి దేవుడు అద్భుతమైన వాగ్దానాలు ఇచ్చుచున్నాడు.



179


దానియేలు 12 : 1

ఆ కాలమందు నీ జనుల పక్షమున నిలుచునట్టి మహా అధిపతియగు మిఖాయేలు



180

అప్పుడు నీ జనులు రాజ్యముగా కూడిన కాలము మొదలుకొని యీ కాలము వరకు ఎన్నటికిని కలుగునంత ఆపద కలుగును.




181

అయితే నీ గ్రంథము నందు దాఖలైనవారెవరో వారు తప్పించుకొందురు.

దానియేలు 12 : 1

మృగముపై జయము పొందిన వారిని యోహానుకు తన
దర్శనమందు కనబరచెను.




182

ప్రకటన 15 : 2


మరియు అగ్నితో కలిసియున్న స్ఫటికపు సముద్రము వంటిది ఒకటి నేను చూచితిని, ఇంకనూ క్రూరమృగముపై జయము పొందినవారిని చూచితిని.

# 18 - నిత్యంగా ముద్రించబడినది·



183

ఆ క్రూరమృగమునకును, దాని ప్రతిమకును, దానిపేరుగల సంఖ్యకును




184

వాటిని జయించిన వారు దేవుని వీణెలు గలవారై, ఆ స్పటిక సముద్రము వద్ద నిలిచియుండుట చూచితిని· ఇప్పటికీ దేవుడు తన అనుచరులను ఆ తప్పడు మతపద్ధతుల నుండి పూర్తిగా ఆయనను అనుసరించమని బ్రతిమాలుచున్నాడు·



185

ప్రకటన 18 : 4
మీరు దాని పాపములో పాలివారు కాకుండనట్లు దానిని విడిచి రండి·



186

దాని తెగుళ్లలో ఏదియు మీకు ప్రాప్తింపకుండునట్లు


187

దేవుని అనుసరించాలంటే ఖర్చువుతుంది· ఏమి చెయ్యాలా అనే ఆలోచన కూడా లేకుండ మరణం తప్పదని తెలిసి కూడా ఎంతో ధైర్యంతో దేవుని కొరకు నిలచిన ముగ్గురు యూదులను ఒకసారి జ్ఞాపకం చేసికొండి·


188

ఈ కుటాల ద్వారా దేవుని యొక్క పరిశుద్ధ ఆత్మ ద్వారా మీతో మాట్లాడుచున్నాడు· మరణమౌబోవుచున్న ఈ లోకాన్ని తన కుమారుని రెండో రాకడకు సిద్ధము కమ్మని ఆయన ఆఖరి పిలుపునిస్తున్నాడు· తనని వెంబడింప ఎంచుకున్న వారందరినీ తనతో పాటు తన గృహానికి తీసికెళ్ళుటకు వచ్చుచున్నాడు· ఈ రాత్రి మీరు ఆ యూదులు లాగా దేవుని కొరకు నిలుచుటకు నిశ్చయించు కుంటున్నారా?

# 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.



1

నీ ధనము సురక్షితంగా వుండగలదని ఎలా నిర్ధారణ చేసుకోగలవు.


2

యేసు ధనమును గూర్చి క్షుణ్ణంగా వివరించారు. ఆయన వివరించిన 38 ఉపమానములలో 16 ఉపమానాలు ధనమును కలిమి ఎలా పొందగలమో వివరించుచున్నాయి.


మత్తయి, మార్కు, లూకా మరియు యోహాను సువార్తలలో ప్రతి పది వచనాలకొక్క వచనం లేక మొత్తం 288 వచనాలలో ఏదాపరికం లేకుండ ధనమును కలిగియుండుట గూర్చిన అంశము ఆశ్చర్యకరంగా వివరించబడింది. బైబిలులో ప్రార్ధనను గురించి దాదాపుగా 300 వచనములున్నవి. మరోక 500 వచనములు అయితే 2000 వచనాలు మాత్రం ధనమును గురించి సంపదను గురించి గట్టిగా తెలియజేయచున్నవి. దేవునికి ధనము అనేది ప్రత్యేకమైన అంశము. మనము ధనమును గూర్చి చింతించ కూడదని ఆయన కోరికయై యున్నది. మన అవసరతలు ఆయనే తీర్చగలడనే నమ్మకం ఆయన మీద వుంచమని ఆయన కోరుచున్నాడు.


3

డబ్బు సమస్యలను గుర్చి చాలా మంది ప్రజలు చింతించుచు సమయమును వృథా చేస్తూ వుంటారు. వస్తువుల కొరకు, కోరికలు తీర్చుకోడానికి మరియు అవసరాలకొరకు ఎలా చెల్లించాలి, సంపాదించాలనుకొంటారు. వారు భవిష్యత్తును గూర్చికుడా చింతించుచుంటారు.


4

ఉద్యోగ విరమణ తరువాత వారు సహజీవనం గడపడానికి సరిపడవున్నదా? వారు వృద్ధాప్యంలో అడుగు పెట్టినప్పడు, దీర్ఘ అనారోగ్యం వాటిల్లి ఏం పని చేయలేరనుకొన్నప్పడు ఏం జరుగుతుంది? ప్రజలు స్థిరమైన, నిలకడగావుండే వాటికొరకు వెదుకుచున్నారు. అయితే ప్రస్తుత కాలమునకు, భవిష్యత్తుకు బద్రత ఎక్కడ పొందగలం.


5

నీవు నేను వర్తమాన కాలం గురించికాని భవిష్యత్తును గూర్చికాని చింతించు సమయాన్ని గడపాలని దేవుని ఉద్దేశం ఏమాత్రం కాదు. మనము ఆయన మీద నమ్మకం ఉంచినట్లైతే మనము జరుగబోయే దేనిని గూర్చి కూడా చింతించనవసరం లేదు.

19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.

## 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.



6

**మత్తయి 6 : 31, 32**
కాబట్టి ఏమి తిందుమో, ఏమి త్రాగుదుమో ఏమి ధరించుకొందుమో అని చింతింపకుడి.



7


ఇవ్వన్నియు మీకు కావలెయునని మీ పరలోకపు తండ్రికి తెలియును మత్తయి 6 : 31, 32
మన కొరకు దేవుడు నిత్య బద్రతగలిగిన ప్రణాళికను చూద్దాము.


8


ఈ ప్రణాళిక పూర్వము గెత్సేమని వనములోనే ప్రారంభమైనది.


9


వివరింప శక్యముకానంత రీతలో ఈ భూగ్రహము సృష్టికర్త హస్తాలలో నుండి అందంగాను పవిత్రతతోను మహిమతోను వెలువడింది.


10

ప్రతి మలుపులోను సృష్టికి ఎంతో నేర్పరియైన చిత్రకారుని దేవుని కన్నులను పలకరించింది. దివ్యమైన సూర్యోదయాలు క్షణంలో అంతరించే సూర్యాస్తమయాలను మీటాయి.


11

నిర్మలమైన సరస్సులు కొండల మధ్య స్థిరంగా నిలిచాయి.


12

రంగు రంగుల రమ్యమైన పుష్పాలు మరియు ఫలమిచ్చు ద్రాక్షలు ఇంద్రియములను ఆనందపర్చాయి.


13

చెట్లు వాని రకముల చొప్పున రుచిగల అందమైన ఫలముల బరువుతో వూగుచున్నవి
.

# 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.



14

గానం చేసే పక్షులు వాటి వినసొంపైన గీతాలతో గానం చేసి ఆకాశ విశాలను, గాలిని నింపాయి. జంతువులు సుందరమైన వనములో నిర్భయంగా ఆడి గంతులు వేయుచున్నవి. ప్రవాహములు సరస్సులు అందమైన రంగురంగుల చేపలతో సజీవంగా వున్నాయి. ఈ దిక్కు నుండి ఆదిక్కు వరకు ఎంత పరవశమో...



15

దేవుడు చేసిన పవిత్రమైన పరిపూర్ణత గల ఈ ప్రపంచమును ఆదామవ్వలు ఎంతో ఆనందించి ముగ్దులైనారు.




16


ఆదికాండము 2 : 8

దేవుని యెహోవా ఒక తోటను నాటించి తాను నిర్మించిన నరుని దానిలో ఉంచెను.



17

ఆలోచించుము నూతనంగా, అందంగా, ఆశ్చర్యంగా రూపు దిద్దిన ప్రపంచంలో దేవుడు ఆ తోట మధ్యలో ఆదామవ్వలకు ఒక గృహమునేర్పర్చెను.



18

ఈ భుమి మీద అన్ని హంగులతో వైభవంగా కట్టబడిన గృహము ఆదామవ్వలకు ఆదిలో ఏదేను తోటలో కట్టబడిన గృహమునకు ఏ మాత్రం సరిపోల్చలేము, సాటికాదు దేవుడు అందమైన ప్రేమగల గృహంతో పాటు ఆదామవ్వలకు ఎంత రుచి గల ఆరోగ్యకరమైన ఆహారమును సరఫరా చేసాడో వివరించాడు.




19

ఆదికాండము 1 : 29

నేను, భూమి మీదనున్న విత్తనములిచ్చు ప్రతి చెట్టును, విత్తనములిచ్చు ప్రతి వృక్షఫలముగల ప్రతి వృక్షమును మీకిచ్చియున్నాను.




20

విత్తనములిచ్చు ప్రతి వృక్షఫలములుగల ప్రతి వృక్షమును మీకిచ్చియున్నాను. అవి మీకాహారమగును.

19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.

# 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.


21

ఆదామవ్వలు, ఇంటికి కిరాయి కట్టనక్కరలేదు. పన్నులు లేవు, దేనిని గూర్చి చింతించనవసరంలేదు. తాళం కప్పలు, తాళపు చెవులక్కరలేదు. దొంగలు దోచుకనేవారు లేరు.

ఆసుపత్రులు లేవు, మందులు లేవు.


22

ఆదామవ్వలు, సంపూర్ణ
ఆరోగ్యమును అంతులేని ఒకరికొకరు విడనాడని ప్రేమను బంధం, అవదులు లేని దేవుని ప్రేమను అనుభవించి
ఆనందించారు. ఈ ఆశీర్వాదాలన్నీ పంచాలని దేవుని కోరికయైయున్నది. అందుకే ఆయన ఇలా అన్నాడు.



23

అది కాండము 1 : 28
మీరు ఫలించి, అభివృద్ధి పొంది విస్తరించి, భూమిని నిండించి దానిని లోపర్చుకొనుడి
.



24

మనము దేవుని యొక్క ఆస్తికి గృహనిర్వాహకులము.


25

దేవుని ఏర్పాటులో ఒక పెద్ద, సంతోషకరమైన, ఆరోగ్యమైన కుటుంభము ఈ భూగ్రహమును స్వంతంత్రించు కొనవలెనని యున్నది. ఈ మానవాళికి దేవుడు పనిని ఏర్పాటు చేసి
ఆ పనిని బట్టి వారు ఫలితాలు సాధించి ఆనందించగలరని దేవునికి తెలుసు.



26


ఆదికాండము 1 : 28
సముద్రపు చేపలను, ఆకాశ పక్షులను, ఏలుడని దేవుడు ఆదామవ్వలకు చెప్పెను.



27

మరియు భూమి మీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు చెప్పెను.

## 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.



28

ఆది కాండము 2 : 15

మరియు దేవుడైన యెహోవా నరుని తీసుకొని ఏదేను తోటను సేద్య పర్చుటకును, దాని కాచుటకును దానిలోవుంచెను.

ఆదికాండము 1 : 28, 2 : 15


29

ఈ లోకములో ఉన్నవన్నియు

ఆయనవైయున్నవి. ఆయన మానవునికి ఈ భూమిమీద గృహనిర్వాహకుడుగా ఉండే బాధ్యతనిచ్చాడు.

దేవుడు స్వంతదారుడు, మనము నిర్వాహకులము దేవుని ఆస్తికి యజమాన్యము చేస్తున్నాము.



30

కీర్తనలు 24 : 1

బైబిలు చెప్పుచున్నది. భూమియు దాని సంపూర్ణతయు, లోకము దాని నివాసులును యెహోవావే.



31

కీర్తనలు 50 : 10, 11

మరలా దేవుడు చెప్పుచున్నాడు, అడవి మృగములన్నియు, వేయి కొండలమీద పశువులన్నియు నావేగదా.



32

కొండలలోని పక్షులన్నిటిని నేనెరుగుదున పొలములోని పశ్వాదులు నా వశమైయున్నవి

. కీర్తనలు 50 : 10, 11


33

ధనము సంపాదించుటకు సామర్థ్యము కలుగ చేయువాడు దేవుడే. నిజముగా మనదంటు ఏమీలేదు. మన సృష్టికర్తగా, మన ధనము మన జీవితిలతాలు దేవునివేనని చెప్పుచున్నాడు.



34

ద్వితియోపదేశ కాండము 8 : 18

కాగా మీ దేవుడైన యెహోవాను జ్ఞాపకము చేసుకొనవలెను. మీరు భాగ్యము సంపాదించుకొనుటకు మీకు సామర్థ్యము కలుగ జేయువాడు ఆయనే.

19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.


# 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.



35


ఏలయనగా తాను పితరులతో ప్రమాణము చేసినట్లు తన నిబంధనను నేటి వరకు నిలిచి యున్నది.

ద్వితీయోపదేశ కాండము 8 : 18



36

వెబ్‌స్టర్సు నూతన ప్రపంచ నిఘంటువు ఇలా వివరించుచున్నది. గృహ నిర్వాహకుడను వాడు ఇతరుల దనంపైన, ఆస్తులపైన బాధ్యత తీసుకొని పెంపార చేయువాడు అని అర్థము. ఈ దినాల్లో ఒక వ్యకి గృహ నిర్వాహకత్వసంబందంలో ప్రయాణించునప్పడు అతని నుండి ఆస్తి స్వంత దారుడు ఏమి కోరుచున్నాడో తెలుసుకోవాలి. ఈలాంటి భావనయే ఆదాము మీద దేవునికి ఉన్నదని బైబిలు వివరించుచున్నది.



37


ఆదికాండము 2 : 16

ఈ తోటలో నున్న ప్రతి వృక్ష పలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును.



38

అయితే మంచి చెడ్డలు తిలివినిచ్చు వృక్ష ఫలములను మీారు తినకూడదు.



39

నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవు.

ఆది కాండము 2 : 16, 17

# 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.



40

దేవుడు మానవుని యొక్క ప్రేమను, విధేయతను పరీక్షించాడు. ఆదామవ్వలు ఆ తోటలోనున్న చెట్ల ఫలములన్నింటిని తిన వచ్చునుగాని ఒక్క ప్రత్యేకమైన చెట్టు పండుమాత్రం తినవద్దని చెప్పినాడు. దేవుని మాటకు విధేయత చూపగలరంటే ఆయన సమస్తానికి సృష్టికి హక్కు దారుడని గ్రహించినప్పడు వారు విశ్వాసంతోవున్న గృహనిర్వాహకులైనట్లె. వారు దేవుని యందు మంచి భక్తిని కొనసాగించినట్లైతే, పరదైసులొ నిత్యం నివసించేవారే. దేవుడు, ఆదామవ్వలు కావాలని వారికి పెట్టిన ఆ చిన్న సామాన్యమైన పరీక్షలో తప్పినారు. వారు అపనమ్మకమైన గృహ నిర్వాహకులైనందున సమస్తాన్ని పొగొట్టుకొన్నారు. శృంగారమైన తోటలో నివాసం, అమరత్వాన్ని ప్రేమను, సంతోషాన్ని కాపుదలను, ప్రశాంతమైన మనస్సుకు, దేవునితో ముఖాముఖిగా మాట్లాడి నడిచే ఆధిక్యతలు పోగొట్టుకొన్నారు.


41

వారు రాజవంశమునుండి బానిసత్వానికి దిగజారినారు. ఈ దుర్ఘటన వెనుక అపవాదియైన సాతాను పూర్ణ సంతృప్తితో వుండి, నిరంతరం ఈ భూమి మీద తిరగబడిన మానవాళిని తన స్వాదీనంలో ఉంచుకొనుటకు ఎదురు చూస్తున్నాడు.


42

ఏది ఏమైన, ఈ లోకంలో సాతాను యొక్క ఏలుబడి కొన్ని శతాబ్దాలు గడిచిన తరువాత క్రీస్తు ప్రవేశము వలన ముక్కలు ముక్కలైయింది.



43

సాతాను యొక్క ఫథకమేమంటే తేలికగా ఆదామవ్వలను మోసం చేసినట్టే దైవకుమారుడైన క్రీస్తుని కూడ మోసం చేయ్యాలనుకొన్నాడు. క్రీస్తు వారు నలభై దినాలు ఉపవాసం చేసి సమయం వచ్చేవరకు సాతానును కనిపెట్టాడు.



44

అంతట ఆయనను ఎత్తైన యొక కొండమీదికి తోడుకొనిపోయి.



45

మరియ ఈ లోక రాజ్యమలన్నింటిని ఆయనకు చూపి.

19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.

## 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.


46

నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసిన యెడల వీటన్నిటిని నీకిచ్చెదనని ఆయనతో చెప్పెను.

మత్తయి 4 : 8, 9


47

ఈ లోక రాజ్యాలను యేసుకు చూపి సాతాను ఆయనకు లోబర్చుకోవాలని నిరీక్షించాడు. కాని సాతాను జయించ లేక పోయాడు. క్రీస్తు వారికిస్తానన్నవి, వాగ్దానము చేసినవి సాతానువి కావు. సాతానుడు ఈ భూమిని మోసం ద్వార, నిజాయితీ లేక దొంగిలించాడు. అయితే యేసు

ఆయన తండ్రితో వున్న ఆ మంచి సంబంధాన్ని ఈ లోక ధనం కొరకు, ఈ లోక ఆకరణ కొరకు అమ్ముకొనలేదు.


48

అఖరిగా సాతానుయొక్క గతి నిరంతరం సిలువ యొద్ద ముద్రింపబడినది. క్రీస్తు సిలువ మరణం ద్వారా సాతానుడు అపజయం పొందాడు. క్రీస్తు యొక్క మరణం ఈ భూమిని తిరిగి రక్షించుటకు సాధ్యపడింది.


49

ఇప్పడు మనకున్న స్థితి, మనకున్న దంతంయు క్రీస్తు యొక్క నిత్యకృప, బహమానం సాధ్యపర్చింది. మనం ఆయనను ప్రేమించినను, ప్రేమించక పోయినను మన జీవితాలు, మన

ఆస్తులు మనకున్న వన్నీ ఆయనవే.


50

ఆయన మన సృష్టికర్త మాత్రమే కాక ఆయన మన విమోచకుడు కూడ. ఆదామవ్వల వలె మనం కూడ దేవుడు మనకిచ్చిన దానంతటికి గృహనిర్వాహకులము. అయితే దేవుడు మనందరి యొద్దనుండి ఏమి కోరుచున్నాడు.


51

1 కోరింథి 4 : 2

గృహ నిర్వాహకులలో ప్రతి వాడును నమ్మకమైన వాడై యుండుట అవశ్యము.

1 కోరింథియులకు 4 : 2


52

దేవుడు మనకిచ్చిన జీవితం బహమానమే. అయితే దానికి మనం గృహనిర్వాహకులము దేవుడు మనకిచ్చిన బహుమానాలలో మహా గొప్పది జీవితమేనని అపోస్తలుడైన పౌలు చెప్పచున్నాడు.

# 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.




53

అపోస్తలుల కార్యములు 17 : 24, 25 జగత్తును అందలి సమస్తమును నిర్మించిన వాడు దేవుడు.




54

ఆయన అందరికిని జీవమును, ఊపిరిని సమస్తమును దయచేయువాడు.



55

మనకు జీవము దేవుని నుండి కలిగినది ఆయనే దానిని భరించును. మన గండె చప్పడు, మనం పీల్చుగాలి మన శరీర కదలికలు అన్నీ మనకు దేవుడిచ్చిన వరమే.



56

పౌలు ఇలా వ్రాయుచున్నాడు. కాబట్టి సహోదరులారా, పరిశద్ధమునకు దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడి.



57

ఇట్టి సేవ మీకు యుక్తమైనదియు మరియు పరిశుద్ధమై దేవునికి అనుకూలమై యున్నది. సజీవ యాగమనగా క్రీస్తునందుండిన మన జీవితాలు నిశ్వార్ధముగా సమర్పించుట అనగా ఆయన నాయకత్వానికి అప్పజెప్పకొనాలి.



58

అపోస్తలుల కార్యములు 10 : 38
క్రీస్తు మేలు చేయుచు సంచరించెను.


59

అయితే మన మాదిరి. ఆయన మాదిరిని బట్టి మనం వెంబడించాలి. నిస్వార్ధమైన సేవ చేయుచు వెంబడించాలి.

19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.

## 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.


60

దేవుడు మనకనుగ్రహించిన సమయానికి మనం గృహ నిర్వాహకలము. కేవలం ధనం మీద గృహ నిర్వాహకులము మాత్రమేగాక సమయం మీద కూడ బాధ్యులమె . మన జీవిత ఫలం సమయాన్ని ఉపయోగించే దానిమీద ఆధారపడి యున్నదని ఒకరు అన్నారు. కీర్తనీయుడైన దావీదు దేవునికి మనవి చేసాడు.


61

మాకు జ్ఞాన హృదయము కలుగునట్లుగా చేయుము. మా దినములు లెక్కించుటకు మాకు నేర్పుము.

కీర్తనలు 90 : 12



62

సమయమును వృథా చేస్తే జీవితమును వృథా చేసినట్టే. ప్రతి స్త్రీ పురుషులకు దేవుడు తానే ఇచ్చిన తలాంతు వృథా అవుతుంది.

ప్రతి వ్యక్తికి ప్రతి దినం సమానంగా గడియలు గంటలను ఇచ్చాడు. దేవుడిచ్చిన ఆ నిమిషాలకు గంటలకు మనం తీసుకొన్న నిర్ణయాలకు దేవునికి లెక్క అప్పగించాలి.


63

సాదారణంగా మనకు దేవుడిచ్చిన సమయాన్ని జ్ఞానయుతంగా గడపాలని / ఉపయోగించాలని దేవుడు కనిపెట్టుచున్నాడు. ప్రత్యేకమైన సమయాన్ని దేవుని కేటాయించాలని కూడ కనిపెట్టుచున్నాడు. అదే విశ్రాంతి / సబ్బాతు దేవుడే మన సృష్టి కర్తయని మన నమ్ముకొని తెలిపే రోజు ఏడవ దినం అదే సబ్బాతు.


64

మనకిచ్చిన సమయం దేవునిదైనప్పడు ఏడవ దినము సబ్బాతు దినాన్ని ఆయనతో సహవాసం కలిగి యుండి ద్యానంతో గడపమని ఆయన అడుగుచున్నాడు. ఆయన వాక్య ప్రకారం విశ్రాంతత కలిగి యుండాలని కోరుచున్నాడు. వారంలో చేయు పనులను ప్రక్కన బెట్టి, ఇహలోకొనుగోలులు ఒత్తిడులను దూరమై ఆయన సృష్టి కర్తయని, విమోచకుడని జ్ఞాపకం చేసుకొనుటకు ఆహ్వానించుచున్నాడు.


65

దేవుడు మనకిచ్చిన తలాంతులను బట్టి మనము ఆయనకు గృహనిర్వాహకులమై యున్నాము. దేవుని గృహ నిర్వాహకులుగా బాధ్యత వహించవలసిన ప్రాముఖ్యమైన తలాంతు లేమిటని నీవు అడగవచ్చును. నాకు తలాంతులున్నవని నేను అనుకొనుట లేదు.

# 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.


66

ఈ రోజు, తలాంతు అనగా మంచిగా పాడే సామర్థ్యం, వాద్యం వాయించే సామర్థ్యం, చిత్రపటానికి రంగు వేసే సామర్థ్యం, వస్త్రాలు కుట్టే సామర్థ్యం, వ్రాసే సామర్థ్యం, కార్యక్రమాన్ని పద్ధతిగా నడిపించగల సామర్థ్యం.


67

ఇవి తలాంతులు అయితే దేవుని మనస్సులో వున్న తలాంతులు అనేకములు. మనం దేవుని గృహ నిర్వాహకులుగా, ఆయున ఇచ్చిన సమస్తానికి మనం భాధ్యులమై యున్నాము. జీవితము, సమయం, సామర్థ్యములు, ఆస్తులు గురించి భాధ్యులమై యున్నాము. ఒక దినాన్న మనలను మనం మెరుగు పర్చుకొనుటకు మన కోరికలు తీర్చుకొనుటకు, వైభవంగా జీవించుటకు, మరియ ఇతరులను ఆశీర్వదించుటకు మనలను అడుగుతాడు. నన్ను వెంబడించండని ఆయన చెప్పాడు. ఆయన నిస్వార్థంగా జీవించాడు.




68

యేసు ఒక్కడే మేలు చేయుచు సంచరించెను అని బైబిలు చెప్పచున్నది. అపోస్తలుల కార్యములు 10 : 38
మనము అనేకులము సంతోషిస్తూ మంచి చేయుదుము.



69

దేవుడు మనకు తలాంతులిచ్చినది కేవలం మానవుల పొగడ్తలకు కాదు లేక దేవుని మన్నన పొందుటకు కాదు. ఆ తలాంతులు మనకిచ్చిన దేవుడు ఇతరులను ఆశీర్వదించుటకు.



70

పౌలు ఇలా వ్రాయుచున్నాడు నీకు కలిగిన వాటిలో పరుని వలన నీవు పొందగినది ఏది?



71

నీవు పొందియుండియు పొందనట్టు నీవు అతిశయింప నేల?


72

దేవుడు మనకిచ్చే ధనమునకు మనము గృహ నిర్వాహకులమై యున్నాము.

# 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.



73

మనము మొదటిగా ఆయన రాజ్యమును మరియు ఆయన నీతిని వెదకాలి.
మత్తయి 6 : 33
దేవుని ఆశీర్వాదములు మనపైన కుమ్మరించాడని కనుగొనగలము.


74

మన సమయాన్ని ఇవ్వడంతో పాటు దేవునికి సమర్పించుకోవడం అనేది మనం పొందిన వస్తు సామాగ్రిలలో, ఆశీర్వాదాలలో కొంత దేవుని కి తిరిగి ఇవ్వడంలో పొందు పర్చబడింది.



75

ఒక దినాన్న, అబ్రహాము యొక్క సహోదరుడు లోతును మరియు త కుటుంబ సభ్యులను శత్రువులు బంధీలుగా తీసుకొని వెళ్లారు. ఈ వార్త అబ్రహాముకు తెలిసినప్పడు లోతును ఆయన ఇంటివారిని రక్షించాలని నిర్ణయం చేసుకున్నాడు. అబ్రహాము జయం కావాలని దేవుని తోడు కావాలని ప్రార్థించాడు. లోతు ఆయన కుటుంబాన్ని రక్షించి శత్రువునుండి తన ఆస్తిని, స్త్రీలను మరియు ప్రజలను తీసుకొని వచ్చెను.


76

అబ్రహాము సొదోమ పట్టణ సమీపమునకు వచ్చినప్పడు రాజు అతని కలుసుకొనుటకు వచ్చి నీవు ధనమంత నీ యొద్ద ఉంచుకొనుమని చెప్పి బానిసలను మాత్రం పంపించుమని బ్రతిమాలెను. అయితే అబ్రహాము రాజు మనవిని తిరస్కరించే దేనిని తీసుకొనుటు ఇష్టపడలేదు రాజు మెల్కీసెదకు సర్వోన్నతుడైన దేవునికి యాజకుడు, అబ్రహాముకు రొట్టెను ఇచ్చి ఆశీర్వదించెను.



77

ఆదికాండము 14 : 20
అప్పడు అబ్రహాము అన్నిటిలో ఇతనికి పదియవ వంతు దశాంశమిచ్చెను.


78

లోతును విడుదల చేసినందుకు, కాపాడినందుకు అబ్రహాము దేవుని యొక్క ఆశీర్వాదాలు ఆయన అన్నిటికి స్వంత దారుడని గ్రహించి దేవునికి అభినందనలు తెలియజేయుటకు ఆశించాడు.


## 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.


79

ఒక నూట యాభై సంవత్సరాలు గడిచిన తరువాత అబ్రహాము యొక్క మనుమడు అదే విధంగా కృతజ్ఞతలు తెలియజేయాలనుకున్నాడు. యాకోబు, తన సహోదరుని యొద్దనుండి పారిపోయేటప్పుడు, అతడు ఒంటరిగా నుండుటకు భయపడినాడు. ఆ సమయంలో దేవుని కాపుదల కొరకు, అమితంగా కనిపెట్టాడు. అయితే తన అన్న ఏశావు జ్యేష్టత్వం దొంగిలించిన కారణం వలన పాపం చేసానని దేవుడు తృణీకరించి క్షమించడేమోనని భయపడినాడు



80

గొప్ప పశ్చాతాప మనసుతో యాకోబు తను చేసిన తప్పలు ఒప్పకొని తరువాత బాగా అలిసినవాడై నేల మీద పండుకొనెను.



81

అప్పడతడు ఒక కలకనెను. అందులో ఒక నిచ్చెన భూమి మీద నిలువబడి యుండెను . దాని కొన ఆకాశమునంటెను.




82

నిచ్చెన మీద దేవుని దూతలు ఎక్కుచు దిగుచునుండిరి.

**ఆదికాండము 28 : 12**

యాకోబు లేచినప్పడు, దేవుడే మాటాడియున్నాడని తెలుసుకున్నాడు ఆయనే నడిపించి కాపుదలనిస్తాడని యాకోబు దేవుని నమ్మాడు.



83

యాకోబు హృదయ ప్రేరితుడై దేవునికి ఈ వాగ్దానము చేసెను. నీవు నాకిచ్చు యావత్తులో పదియవంతు నీకు చెల్లించెదనని మ్రొక్కుకొనెను.


84

దావీదు రాజు కూడ ఈ విధమైన నిర్ణయం తీసుకొన్నాడు దేవుడు అడిగినప్పడు

19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.

## 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.



85

**కీర్తనలు 116 : 12**

యెహోవా నాకు చేసిన ఉపకారములన్నింటికి నేనాయనకేమి చెల్లించుదుమ? దేవుడు నీకిచ్చి జీవితం, మంచి కుటుంబం, ఆరోగ్యం, ఐశ్వర్యము

ఆశీర్వాదాలకు, దేవుడు నీకు అద్భుతమైన మంచితనానికి దేవునికి కృతజ్ఞతలు తెలియపర్చే విధము నేర్చుకున్నావా? కొన్నిసార్లు దేవునికి కృతజ్ఞతలు తెలియజేయటం చాలు అని అనుకున్నావా? దేవుడు మనకు అనుగ్రహించిన మేళ్లకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసే విధము బైబిలులో గృహనిర్వాకత్వపు సిద్ధాంతము ద్వారా తెలిసింది.



86

యాకోబు ఇలా అన్నాడు,

నా పితరుడు, తాతయైన అబ్రహాము చేసినట్లె నేను కూడ నా దేవునికి నేను పొందిన మేళ్ళన్నిటిలో నుండి పదియవ వంతు దేవునికిచ్చెదని చెప్పెను.


87

ప్రప్రథముగా దశమభాగమును తిరిగి ప్రభువు చెల్లించాలని లేవీయకాండ గ్రంథములో వ్రాయబడినది.



88

**లేవీకాండము 27 : 3o**

భూ ధాన్యములలో నేమి వృక్ష ఫలములలో నేమి, భూఫలములన్నిటిలో దశమ భాగము యెహోవా సొమ్ము



89


అది యెహోవాకు ప్రతిష్టమైనది, పరిశుద్ధమైనది

**లేవీకాండము 27 : 3o**


90

మనము దేవునికి దశమ భాగము క్రమముగా సమర్పించుట ద్వార దేవుడు సృష్టికర్తయనియు సర్వ ఆశీర్వాదములకు కారణభూతుడనే సత్యమును మనం స్థిరపర్చుకొనుచున్నాము. దశమ భాగమునే విధముగా ఉపయోగించవలెను?


## 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.



91

సంఖ్యాకాండము 17 : 21

సఖ్యా కాండ గ్రంథము స్పష్టముగా విశదీకరించుచున్నది. ఇదిగో లేవీయులు చేయుసేవకు, అనగా ప్రత్యక్షపు గుడారము యొక్క సేవకు నేను ఇశ్రాయేలీయుల యొక్క దశమ భాగములన్నిటి వారికి స్వాస్థ్యముగా ఇచ్చితిని.




92

గుడారము యొక్క సేవకు ఇచ్చితిని

సంఖ్యా కాండము 18 : 21


93


బైబీలు అంతటిలో దశమ భాగములు దేవుని సేవకు సేవకులు పోషింపబడుటకు ఉపయోగించబడినవని కొనుగొనగలము.



94


క్రొత్త నిబంధనలో, పౌలు ఈ విధంగా విశదీకరించాడు.

ఆలయ కృత్యములు జరిగించువారు, ఆలయము వలన జీవనము చేయుదురని మీరెరుగరా?



95

బలిపీఠమునొద్ద సేవ చేయువారు బలిపీఠముతో పాలివారైయున్నారు



96

అలాగున సువార్త ప్రచురించువారు సువార్త వలన జీవింపవలెనని ప్రభువు నియమించియున్నాడు.

1 కొరింధీ 9 : 13, 14


97

క్రీస్తు ప్రభువు దశమ భాగముల విధానమును అభినందించి ఆ సమయంలోనె మతం విషయంలో సంకుచిత స్వభావము గలిగిన శాస్త్రులను, పరిసయ్యులను గద్ధించారు, ఖండించారు.

# 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.



98

మీరు పుదీనాలోను, సోపులోను, జీలకర్రలోను పదియవ వంతు చెల్లించి ధర్మశాస్త్రములో ప్రధానమైన విషయములను నిర్లక్ష్యము చేసితిరి.



99

న్యాయమును, కనికరమును మరియు విశ్వాసమును విడిచితిరి. వాటిని మానక వీటిని చేయవలసి యుండెను.

మత్తయి 23 : 23


100

కొన్నిసార్లు ఆశ్చర్యం చెందవచ్చు నేను ఏవిధముగా నా రాబడిలో నుండి దశమ భాగము ప్రభువునకు ఇవ్వగలను? అనేకులు ఈ విధముగా ఆశ్చర్యం చెందారు. అయితే ఏదో విధముగా వారు దేవుని నడుపుదల మీదను, ఆయన జ్ఞానం మీదను నమ్మిక యుంచి ఆయనకు పదయవ వంతుచెల్లించుటకు మంచి నిర్ణయం చేసుకొనిరి .



101

వారాలు గడచుకొలది ఆ వ్యక్తులే వారి జీవితములో అద్భుత కార్యములు జరిగినవని ఉద్రేకముతో సాక్ష్యమిచ్చిరి.

ఏదో విధముగా తొమ్మిది-పదివంతుల వారి రాబడి పది - పది వంతులకు అనుకొనిరీతిలో పెరిగింది, అభివృద్ధిచెందినది. ఆర్థిక కాపుదల యొక్క రహస్యం ఇలా ఉంటుంది.


102

దశమ భాగము యొక్క పద్ధతి యూదులదే కదా అని కొందరు అడుగుచున్నారు. అలాంటి వారిని మనం అడగవలసిన ప్రశ్న ఏమంటే, పరలోకపు దీవెనలన్నీ యూదులకు మాత్రమేనా?


103

జీమ్ అను వ్యక్తి తనకు వచ్చే జీతము నుండి దశమ భాగము నమ్మకముగా ఇచ్చుటకు వెనుకాడినాడు. మొదట్లో అలా ఇవ్వడం చాలా కష్టమైంది. ఆ తరువాత ఆయన వ్యాపారంలో

ఆశీర్వదింపబడినట్లు, అభివృద్ధిలోనికొచ్చినట్లు, ఆయన ఆర్థికస్థితికి కాపుదల వున్నట్లు గమనించాడు.

# 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.



104

ఇప్పుడు జిమ్ ఆర్థికంగా జయం పొందటానికి దేవుడే కారకుడని గ్రహించి దేవుని సేవ ముందుకు కొనసాగడానికి సంతోషంగా ఇచ్చుచున్నాడు.




105

దేవుడు ఆయన వాగ్దానాన్ని నిలబెట్టుకొనువాడు, ఉదాహరణకు ఎడ్ అనువాడు తన విశ్వాసమున బట్టి ప్రతి సబ్బాతు దినాన్న
ఆయన వ్యాపారం షాపు మూసినాడు. అయితే సబ్బాతు రోజునే వ్యాపారం బాగా సాగే రోజు. అయిన గాని, దేవుడు ఆరు దినాలలో వ్యాపారం చేసినప్పుడు ఆ లాభం కూడ ఇస్తారు.





106

అలాంటి క్రైస్తవులు ముందే కనుగొన్నారు. మలాకీ గ్రంథములో వాగ్దానం చేయబడిన ఆశీర్వాదములు





107

నా మందిరములో
ఆహారముండునట్లు పదియవ భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసుకొని రండి. దీనిని చేసి నన్ను శోధించమని చెప్పెను.




108

సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగా, నేను మీకు ఆకాశపు వాకిండ్లను విప్పక పోయినట్లైతే




109

మరియు పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదను.
మలాకీ 3 : 10

19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.

## 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.



110

ప్రతిదానిలో పదియవ వంతు
ఆయనకు పరిశుద్ధమైనదని ప్రభువు చెప్పుచున్నాడు. ఆయనె సమస్తానికి యజమాని / హక్కుదారుడని గ్రహించి ఘనపర్చగలమో లెదోయని పరీక్షించుటకు మనకనుగ్రహించిన దానిలో నుండి తిరిగి ఇచ్చే ఆదిక్యతను మనకు ఇచ్చాడు. గృహ నిర్వాహకులముగా
ఆధిక్యతనిచ్చాడు.



111

దశమ భాగము ఇచ్చుటకు నిరాకరిస్తే బైబీలు ప్రకారము మనము నిజంగా దేవుని యొద్ద దొంగిలుచునే యున్నాము .




112

దేని విషయములో నీయొద్ద దొంగిలితిమియని మీరందురు? పదియవ భాగమును ప్రతిష్ఠతార్పణలను ఇయ్యక దొంగిలింతిరి.


113

మన రాబడి అంతటిలో పదియవ వంతును, దశము భాగము దేవునిదైయున్నది. దానిని విరివిగా ఇచ్చుటకు, అంతకంటే అధికముగా దేవునికి ఇచ్చుటకు ఆహ్వానించుచున్నాడు. ప్రతిష్టతార్పణలైతే మీరు మనస్సులో నిశ్చయించుకొనిన విధముగా ఉదారంగా ఇష్టపూర్వకంగా ఇవ్వాలని దేవుడు కోరుచున్నాడు.



114

అయినప్పటికిని బైబీలులో కొన్ని మార్గ సూత్రాలు ఇవ్వబడినవి.
యేసు ఇలా చెప్పెను, ఇయ్యుడి, అప్పడు మీకు ఇవ్వబడును. అణచి, కుదించి, దిగాజారునట్లు నిండుకొలతను ఇయ్యుడి.


115

ఈ భూమి మీద దేవుని పనికి
ఆర్థిక వనరులు సమకూర్చుటకు దేవుని ప్రణాళిక సామాన్యంగాను అందంగాను ఉంటుంది
హృదయపూర్వకముగా తన ప్రజలను ఇవ్వమని ప్రభువడుగుచున్నాడు. అవసరతలను గూర్చి భయపడకుండ, అనుకొనిన దానికంటే ఎక్కువ దేవుడిస్తాడని ధారాళముగా ఇవ్వవలెను.

# 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.


116

వెండి, బంగారము, పశువులు, భూమి, మనం సమస్తము దేవుని దైనప్పడు, నా ధనము ఆయన కెందు కవసరమని
ఆలోచించుచున్నావా? భూమి మీద ఆయన సేవ జరిగించుటకు
దశమభాగములు ఇచ్చు విధానము ఆయన ఏర్పాటైయున్నది



117

దేవుని సంఘము సేవ లాటరీ ద్వార, బింగో ఆటలు ద్వార వస్తువులు అమ్ము ద్వార వచ్చిన ద్రవ్యముతో పోషింపబడాలని దేవుని ఉద్దేశ్యం కాదు కాని, దేవుని సేవ బాధ్యతతో దేవునికి దశమ భాగములిచ్చు విధానమును బట్టి పోషించాలి.



118

ప్రతి మనుష్యుడు అభివృద్ధి పొందినకొలది ఇవ్వవలెను.



119

మీరు పదివేల డాలర్లు సంపాదిస్తున్నట్లైతే మీ ప్రదేశములో మీ డబ్బుకు ఏమని పిలుస్తారో వ్రాయండి



120

నీవు ఒక వంద డాలర్లు దేవునికి ఇవ్వవలెను.



121

మీరు ఒక్క వంద రూపాయలు సంపాదిస్తున్నట్లైతే



122

నీవు పది డాలర్లు దేవునికి తిరిగి ఇవ్వు. ఇంతకంటె మంచి విధానము ఏమైన వున్నదా?

# 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.


123

మనము దేవునికి ఏమిచ్చినను ఆయన మనకు తిరిగి అధికముగా ఇస్తాడు. మనము ఇచ్చిన దానికంటే అధికముగా పొందుచున్నాము. మనము దేవునికి దశమ భాగము తిరిగి ఇచ్చుట ద్వారా మనకు ఆయన చేసిన దానికి అభినందించుచున్నామని అర్థము దీనిని బట్టి మనము
ఆశించుటలేదని, స్వార్థపరులు కాదని తెలియును.


124

మనం ఇతరుల యెడలబాధ్యత కలిగియున్నామని, మన
ఆశీర్వాదములు వారితో పంచుచున్నామని, మనము ప్రేమలోను, అనురాగములోను, క్రీస్తు ప్రభువు వలే మార్పు చెందినట్టు తెలియును. మనము క్రీస్తులో ఎదగడానికి ఇది దేవుని ఏర్పాటు యేసు ఆయన బోధనను వివరించుటకు చక్క చక్కని కథలు చెప్పియున్నాడు.


125

ఇక్కడ ఒక మంచి ఆశాజనకమైన కథ చెప్పబడింది. ఒక తెలివైన, పని తెలిసిన వ్యవసాయకుడు కష్టపడినాడు మహాగొప్ప పంటను కోత కాలంలో సమకూర్చాడు. ఆ పంట విస్తారంగా పండి దానిని దాయుటకు ధాన్యపు గిడ్డంగులు చాలలేదు. గిడ్డంగులు నిండి వుండటం వల్ల ఇంకా సమకూర్చేది ఇంకవుంది. ఆయన ఏమి చేయగలడు? పర్యానులోపడ్డాడు. నిర్ణయం తీసుకొనుటకు గిలగిల తన్నుకున్నాడు. ఎక్కువైన పంట పేదలకివ్వాలా? ఇస్తాడా? అయితే పంటంతా ఆయనదే.



126

ఆయన పొలములో పంటను వ్యవసాయంలో నైపుణ్యంగా జ్ఞానయుతంగాను జాగ్రాత్తగా
ఆలోచించినవారిలో ఒకడు కాదు అభివృద్ధి విషయంలో మొనగాడు కాదు కాని ఆయన ఏం చేయాలో స్వంతంగా ఆలోచించాడు.



127

నేనీలాగు చేతును నా కొట్లు విప్పి, వాని కంటే గొప్ప వాటిని కట్టించి, అందులో నా ధాన్యమంతటిని, నా
ఆస్థిని సమకూర్చుకొందును.



128

నా ప్రాణముతో - ప్రాణమా, అనేక సంవత్సరములకు, విస్తారమైన ఆస్తి నీకు సమకూర్చబడియున్నది, సుఖించుము, తినుము, త్రాగుము, సంతోషించుమని చెప్పకొందుననుకొనెను.

## 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.



129

అయితే దేవుడు - వెఱ్ఱివాడా, యీ రాత్రి నీ ప్రాణము నడుగుచున్నారు.



130

నీవు సిద్ధపర్చినది ఎవని వగునని అతనితో చెప్పెను.



131

దేవునియెడల ధనవంతుడు కాక తన కొరకే సమకూర్చుకొనువాడు అలాగుననే యుండునని చెప్పెను.


132

ఈ ధనవంతుడైన వ్యవసాయకుడు ఎక్కడ నుండి ఈ ఆశీర్వాధములు వచ్చినవో గ్రహించలేదు. ఒక భాద్యత గల గృహనిర్వాహకుడుగా సృష్టికర్తను గుర్తించలేదు. అతడు పేదవారిని ఘోరంగా మర్చిపోయినాడు. దిక్కులేని వారిని, విధవరాండ్రను, నిరాశ్రయులను మర్చిపోయాడు. ఈ వ్యక్తికి గుండెజబ్బున్నది.



133

నీ ధనమెక్కడనుండునో అక్కడనే నీ హృదయము ఉండును అని యేసు చెప్పెను.
మత్తయి 6 : 21
మన ధనమును గూర్చిన యేసు ఆలోచన విషయము ఉండును అని యేసు క్రీస్తు చాలా ఖచ్చితంగా చెప్పచున్నాడు. యేసుకు హృదయం సమర్పించుకొనకపోతె దేవునికి దూరమయ్యే అవకాశమున్నది. దానికి ఫలితంగా నిత్యజీవాన్ని కోల్పోయే నష్టము ఏర్పడుతుంది.



134

ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము?


135


నవీన మానవుడు ఎదుర్కొనే సమస్య ఏమంటే తన జీవితం ఎప్పుడు పని గలిగి యుండుట ద్వార ఆశీర్వాదములు ఎక్కడ నుండి వస్తున్నాయో కొంత సమయం తీసుకొని ఆలోచించక మర్చిపోతున్నాడు.

## 19 - నీవు పెట్టిన పెట్టుబడి నీవు సురక్షితంగా పోగొట్టుకోలేవు.




136

పాపము నుండి ప్రభువు ఎలా విమోచించాడో ఎంత విలువ చెల్లించి కొన్నాడో మానవుడు గ్రహించుటలో విఫలమయ్యాడు. అందుకు ఫలితంగా దేవుని ఘనపర్చుటకు నిర్లక్ష్యం చేస్తు ఇచ్చిన సమయాన్ని వృధా చేయుచు, తలాంతులను ధనమును వృధా చేయుచున్నాడు ప్రతివారు ఈ సంగతులు దినదినం జ్ఞాపకం చేసుకొనే అవసరం చాలా వుంది.




137

మనం ప్రేమించినవి, పట్టుకొన్నవి మన హృదయాలకు అతి ప్రియమైనవి.




138

అవి కేవలం అరువు తీసుకొనినవే, అవి మనవి కానే కావు.



139

మన జీవితాలు వెలుగు మయం కావాలని యేసు వీటిని ఉపయోగించుటకు అనమతించినాడు.



140

ప్రియమైన ప్రభువా మాకు జ్ఞాపకం చేయుము. జ్ఞాపకం చేయుము. ఇవి డోట్టి రాంబో నుండి సేకరించబడినవి ప్రియమైన ప్రభువా నాకు జ్ఞాపకం చేయుము.


141

మనకున్నదంతా దేవుడిచ్చిన బహుమానమే, మనజీవితాలు దేవుని నుండి పొందిన వరమే. మన ఆరోగ్యం దేవుడిచ్చిన బహుమానమే. మనం పీల్చుగాలి కూడ దేవుని బహుమానమే. మనం తినే ఆహారం ధరించే వస్త్రాలు, మనం నివసించే ఇల్లు దేవుడిచ్చిన బహుమానమే. మనం తిరిగి దేవునికిచ్చినప్పడు, ప్రభువా నీవిచ్చిన వాటని బట్టి నీకు మా కృతజ్ఞతలు అని చెప్పతాము. ప్రభువా, నా జీవిత రంగంలోను, నా ఆర్థిక వ్యవస్థలో నిన్నే మొట్టమొదటి వానిగా చేసుకుంటాను. అలా మీరు అనుకుంటే మేము ప్రార్థన చేయునప్పడు మీ చేతులు పైకి ఎత్తండి?

# 20 - సత్యముచే బంధ విముక్తి చెందబడుట




1

దాన్ని ఈనాడు ఎక్కడ కనుగొనగలం?



2

పురాతన గ్రీసు దేశంలో సత్యం కనుగొనాలని అనుకున్న ఒక వ్యక్తి కథ ఉంది·
నగరంలో జ్ఞానియైన ఒక వ్యక్తిని కలిశాడు
ఆర్యా నేను సత్యాన్ని ఎట్లా కనుగొనగలను· సత్యమార్గమునకు నన్ను
నడిపంచగలరా? జ్ఞాని అయిన వృద్ధుడు లేచి నడువసాగెను· యవ్వనస్థుడు ఆయనను అనుసరించెను వారిరువురు నడుము లోతు నీళ్ళలోకి వచ్చినపుడు వృద్ధుడు యవనస్థునితో నీ చేతులు తల మీద పెట్టుమని చెప్పెను·
ఆ వృద్ధుడు యవ్వనస్థుని నీటిలో ముంచెను మూడుసార్లు
వారి సమర్పణ భక్తి, వారి జయాలు ఆమె వ్రాసిన వ్రాతల ద్వార అనేకులకు పంచిరి. ఎలెన్ వైటమ్మగారు జీవితాంతం సమర్పించకొనిన మంచి క్రైస్తవరాలుగా, నిర్విరామమైన / అలసట తీర్చుకొని దైవసేవకురాలిగా, దైవికమైన తల్లిగా జీవించగినారు. ఆమె భర్త ద్వార అమితంగా ప్రేమించబడింది, ఆమె కుటుంబికుల మన్నన పొందినది. అదే విధంగా ఈ లోకములో జీవించుచున్న వేవేల భక్తుల మన్నన పొందినది.



133

ఆగష్టు 6, 1881లో ఆమె భర్తగారైన జేమ్స్ వైట్ గారు మెచ్చిగన్‌లో వున్న బేటల్ క్రీక్‌లో ప్రభువు నందు నిద్రించారు. ఎలెన్ వైటమ్మగారు ఆయన సమాది ప్రక్కన నిలువబడి, వారిరువురు కలసి 35 సంవత్సరాలుగా చేసిన త్యాగపూరితమైన, శక్తివంతమైన సేవను కొనసాగిస్తానని ప్రతిజ్ఞచేసినది


134

ఈనాటికిని, ఎలెన్ వైటమ్మగారు వ్రాసిన అందమైన ఆత్మావేశము కలిగిన వ్రాతలు నిలిచియున్నవి ఆమె ఒంటరిగా నుండి మరొక 34 సంవత్సరాలు దేవుని పనిని కొనసాగించినారు. ఆమె ప్రవక్తిణిగా చేసిన సేవలను వలన కొన్ని దేశాలకు తీసుకొనపోబడింది. ప్రభువు నడిపించిన విధంగా ఆమె


విశ్వాసంతో బోధింస్తూ సలహాలిస్తూ సువార్త సేవను కొనసాగించినది.


135

జూలై 16, 1915వ సంవత్సరంలో ఎలెన్ గౌల్డ్ వైటమ్మగారి కష్టాలకు జీవితానికి అంతం వచ్చినది, ఆమె మరణించే సమయానికి 87 ఏండ్లు వయస్సు. ఆమె మెషిగన్, బేటల్ క్రీక్ ఒక్ హిల్ సమాదుల దొడ్డిలో తన భర్త గారి ప్రక్కనే సమాది చేయబడినారు. ఆమె మరణించి కొన్ని వారాలకు సమాచారం వార్తా పత్రికలలో వెలువడింది.

21 - నక్షత్రాల పైభాగమునుండి వర్తమానాలు

## 21 - నక్షత్రాల పైభాగమునుండి వర్తమానాలు



136

ఆమె అధ్యాత్మిక అహంకారం చూపలేదు మరియు ఆమె అసహ్యాయకరమైన లాభము/ధనం కొరకు
ఆశించలేదు. ఆమె సమర్ధవంతమైన ప్రవక్తిణిగా జీవించి, ఆ పనిని కొనసాగించి అమెరికా వారసులలో మహాగొప్ప మెచ్చుకోదగిన ఘనురాలైంది.
1915 ఆగష్టు 23న ది న్యూయార్క్ ఇండిపెండెంట్ వార్తా పత్రికలలో వెలువడింది.


137

ఔను, ఆమె స్వరము ఆగిపోయింది-ఆమె కల విశ్రాంతిలో వున్నది. అయితే దేవుని కొరకు విశ్వాసంతో మాట్లాడి విలువ కట్టలేని అమె సలహాలు, బుద్ధి చెప్ప వెుచ్చరికలు, ఉపదేశాలు, ప్రోత్సహించు ఆత్మవిశ్వాసమునిచ్చు పద్దతులు అంత్యకాలంలో జయించు దేవుని ప్రజలందరిని నడిపించు దైవ సందేశాలుగా మిగిలినవి.



138

ఆమె వారసత్వం ఈ లోకానికి ప్రేమాయుతమైన వరం అయింది. ప్రేమ గల దేవుడు పంపిన ఆయన వర్తమానాలు ఈ భూనివాసులు అందరు ఆయన రెండవసారి వచ్చేనంతవరకు ప్రతి స్పంధిస్తు వుండవలెనని దేవుని చిత్తమైయున్నది. తదుపరి ఆ చిన్న వెలుగు తగ్గుముఖం పడుతుంది. ఎందుకంటె మనందరం మహిమాన్వితమైన వెలుగులోనికి దేవుని సన్నిధిలో నిలబడి దేవునిని ముఖాముఖిగా చూస్తూ, ఆయనతో సహవాసం కలిగి యుంటాము గనుక.

# 21 - నక్షత్రాల పైభాగమునుండి వర్తమానాలు



139

అది ఒక ఎడారి దాని పేరు బెషువానాలాండ్ దక్షిణాఫ్రికా
దేశంలో ఓ భూబాగం. అక్కడ చిన్న వర్తకం చేసుకొంటూ నిరంతర పర్యాటక జీవితం గడిపే ఓ వ్యక్తి వున్నాడు. అతని పేరు సుకూబా.
చలికాలంలో ఓ రాత్రి తన గూడారంలో నిద్రపోతున్న సుకూబా రవికాంతిని మించిన కాంతిలో ఒక తెలియని వ్యక్తిని చూచాడు.
ఆ అపరిచితుని చేతిలో ఒక పుస్తకం ఎవరి వద్ద నీవు కనుగొంటావో వారు సత్య స్వరూపి యైన దేవుని నిజమైన
ఆరాధికులు అని చెప్పాడు.
సుకుబా అది ఏమిటో ఎలా చదవాలో ఏమీ అర్థం కాని అయోమయంలో పడ్డాడు. సుకుబా మాట్లాడే భాషకు లిపి వుండదు. కాని తనకు కన్పించిన వ్యక్తి దూత ఆ పుస్తకం నీతో మాట్లాడుతుంది నీకు భాషతో అవసరం రాదు అని అభయమిచ్చాడు. ఆపుస్తకాన్వేషణలో  బయలు దేరాడు. సుకుబా.

కుటుంబ సమేతంగా సుకుబా చాలా రోజుల ప్రయాణం తర్వాత బంటు తెగకు చెందిన ఒక రైతును కలిసి తను అన్వేషిస్తున్న పుస్తకం ఎవరి దగ్గర లభ్యమౌతుందోనని అడిగాడు.
బుష్ తెగకు చెందిన అతను బంటు తెగ వారిభాషలో మాట్లాడడం ఆ రైతును ఆశ్చర్యపర్చింది. వెంటనే సుకూబాను ఒక పాస్టరు
గారింటికి తీసుకెళ్లాడు. సుకుబా ఉదంతం విన్న ఫాష్టరు చలించిపోయారు. నీ ప్రయాణం సుఖాంత మయ్యిందన్నారు.
కానీ ఆ రాత్రి సుకుబా మరలా కాంతివంతమైన దూతను చూచాడు నీవు వెదకవలసిన వ్యక్తులు వీరు కారని దూత చెప్పాడు. సబ్బాతు ఆరాధకులు ఫాష్టరు మోయిగార్ని కలవాలి. ఆయన వద్ద 9 పుస్తకాల కలయికతో గోధుమ రంగు గల 4 పుస్తకా వుంటాయని ఆనవాలు చెప్పాడు.
మర్నాడు సుకుబా తనకేవైన గుర్తులు చూపంచమని దేవుని వేడుకొన్నాడు. ఆ ప్రకారమే ఆకాశంలో ఒక మేఘం తనను సమీపించింది. 7 రోజులు ప్రయాణం తర్వాత ఒక గ్రామంలో ఆ మేఘం మాయమైపోయింది.
అక్కడ సుకుబా ఫాష్టరు మెరాయి గారి కోసం వాకబు చేసి ఆయన ఇంటికి వెళ్లాడు
.

సుకుబా తన స్వంత భాషలో ఆత్మ కథను చెప్పిన తర్వాత పాష్టరు మోయి చివికి

21 - నక్షత్రాల పైభాగమునుండి వర్తమానాలు

చిరిగిన ఒక పుస్తకాన్ని లోపలి నుండి తెచ్చారు. అది చూచి సుకూబా ఆనంద పారవశ్యంతో నేను కోరిన పుస్తకం ఇదే అని బిగ్గరగా చెప్పాడు. కాని నాకు తెలిసి 9 పుస్తకాలు వుండాలి. నాలుగే వున్న వేమిటి అని అడిగాడు. అందుకు పాష్టరు గారు వివరణ యిస్తూ చాలా ఏళ్ళక్రితం ఇది తొమ్మిది సంపుటలుగా శ్రీమతి ఎలెను వైట్ గారు రాసారు వాటినే ఇప్పడు 4 సంపుటలుగా
చేసి సంఘమునకు ఉపదేశాలు అనే శీర్షికతో ప్రచురిస్తున్నారు.
అని అన్నారు.
సుకుబూ సందేహాలు తీరిపోయి ప్రవచన వరం కల్గివున్న సబ్బాతు ఆరాధికుల సంఘములో బాప్తిస్మం పొందాడు. అతనితో పాటు తన కుటుంబం క్రీస్తును అంగీకరించారు ఇప్పడు తన స్వజనులకు మిషనరీగా పనిచేస్తున్నాడు. ఇది సత్యం. కేవలం కథ కాదు. దేవుడు సుకుబాను నడిపించిన రీతిగానే మీతో మాటాడుతున్నాడు. ఆశ్చర్య కార్యాలు జరిపిస్తున్నాడు. భవిష్యత్తును ఎదుర్కొనే ధైర్యాన్ని మీకిస్తూ సత్యంలోనికి నడిపిస్తున్నాడు.

సంవత్సరాలు తరబడి బహుశా మీరు సత్యము కొరకు వెదుకుచునే వున్నారు. మీరు ఇలా వెదకు సమయం అంతమైంది దైవికంగా మీరు గమ్యం చేరనంత వరకు నడిపించబడతారు. మీరు సుఖభావలే, ఇదే దేవుని యొక్క ప్రియమైన సంఘమని
ఆశ్చర్యరీతిలో చెప్పతారు. ఇలా దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసుని గూర్చి సాక్ష్యం ఇచ్చే ఈ సంఘములో చేరుటకు
నీ కిష్టము లేదా? అంత్యదినములలో నుండు దేవుని ప్రజలలో చేరుటకు నీ కిష్టము లేదా? నీ సమర్పణను సరిగ్గా పరిశీలన చేసుకో నీ జీవితములో ఇదే మహాగొప్ప నిర్ణయమై యుండగలదు.

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు



1

నిజమైన సంఘం ఏది?


2


అసలు క్రీస్తును ఆరాధించడానికి ఇన్ని సంఘాలు ఎందుకు పుట్టాయి అని ఆలోచించావా? సామాన్య ప్రజలకిది గందరగోళం సృష్టిస్తోంది. ప్రతి సంఘం తమదే సత్య దేవుని సంఘం అంటోంది.
కాని దేన్ని నమ్మాలి? ఏ సంఘం దేవుని సత్యాన్ని బోధిస్తూ ఆరాధిస్తుంది? ఈ ప్రశ్న నీకెప్పుడైనా కల్గిందా?


3

గలిబిలి పెడుతున్న ప్రపంచంలో స్థిరమైన దేవుని వాక్యం సత్యాన్నీ అసత్యాన్నీ నివేదించి చూపించగలదు. స్నేహితుడా
పరిశుద్ధ గ్రంథం అనబడే బైబిల్ నీ ప్రశ్నలకు సరైన జవాబు


4

ఎందుకు ఇన్ని సంఘాలు?
పై ప్రశ్నను మనం కాస్సేపు చర్చిద్దాం




5

ఆమోసు 3 : 7
తన సేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించిన దానిని బయలు పరచకుండా ప్రభువైన యెహోవా యేమియు చేయడు.



6

దైవ వాక్యాన్ని పరిశీలిద్దాం. ఒక విషయం జ్ఞాపకం వుంచుకోవాలి. నా ఆలోచన ఎలా వున్నా అది బైబిలు ప్రకారం వుంటే దాన్ని నమ్ముతాను. అది బైబిలులో లేక పాయినట్లైతే సనేమి నమ్మను. ఈ నిర్ధారణతో చదువుదాం.


7

మన పఠనాన్ని పరిశుద్ధ గ్రంథంలోని చివరి పుస్తకం ప్రకటన నుండి మొదలు పెడదాం ప్రకటన ఆరవ అధ్యాయం నల్గురు గుఱ్ఱపు రౌతులు గురించి మాట్లాడుతోంది

22 - ఎంపిక కోసం అనేక సంఘాలు

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు





8

ప్రకటన 6 అధ్యాయంలో గుఱ్ఱాలు వాటిపై కూర్చున్న వారు - క్రైస్తవ సంఘ చరిత్రకు చిహ్నాలు (గుర్తు) నలుగురూ నాలుగు కాలాల్లో వున్న సంఘాలకు గుర్తు. ఆ కాలాల్లోనే నేడున్న సంఘాలకు పునాది పడిందన్నమాట. ఈ రోజు సంఘాలు అలా పుట్టు కొచ్చాయి.





9

ఇదిగో గొర్రెపిల్ల ఆ ముద్రలలో ఒక దానిని విప్పట నేను చూచితిని




10


ఆ నాలుగు జీవులలో ఒకటి రమ్ము అని ఉరుము వంటి స్వరముతో చెప్పగా వింటిని. క్రైస్తవ చరిత్ర ప్రకటన 6వ అధ్యాయంలో బయలు పరచబడింది




11


ప్రకటన 6 : 2 చూద్దాం

మరియు నేను చూడగా ఇదిగో ఒక తెల్లని గుఱ్ఱము కనబడెను. దాని మీద ఒకడు విల్లు పట్టుకొని కూర్చుండి యుండెను. అతనికి ఒక కిరీట మియ్యబడెను.




12

అతడు జయించుచూ జయించుటకు బయలు వెళ్లెను.



13

అంటే ఆదిమ సంఘం అంటే మొదటి సంఘం తెల్లనిదై అంటే మచ్చలేనిదై అంటే నిష్కళంకమైనదై స్వచ్ఛమైనదై స్వచ్ఛమైన దవళ కాంతితో, స్వచ్ఛమై విశ్వాసంతో ముందుకు దూసుకెళ్లింది. ఎట్లా వెళ్లింది? జయము వెంబడి జయంతో సాగిపోయింది.



14

ఈ సంఘం యేసు ప్రభువు భూమిపై జన్మించి పరలోకాని ఎత్తబడిన తర్వాత శిష్యులు స్థాపించిన సంఘం, పవిత్రమైన సంఘం మనం

ఆ మొదటి శతాబ్ధంలో జీవించి ఉంటే మహాధన్యులమై వుండేవారం

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు





15

శిష్యులు చాలాశక్తితోను, ధైర్యంతోను సంఘాలు స్థాపించారు· కారణం వారు యేసును ప్రత్యక్షంగా చూచారు,
ఆయనతో నడిచారు, ఆయనతో మాట్లాడారు· ఆయన పునరుత్థానం వారు కళ్ళార చూచి తరించారు· ఆయన పరలోకానికి ఎత్త బడటం కళ్ళారా చూచారు
ఆయన మళ్ళీ వస్తానని చెప్పడం విన్నారు· నమ్మారు వారి హృదయాలు సంపూర్ణమైన విశ్వాసంతో నిండివున్నాయి·



16

వారు విన్న దాన్ని చూచిన దాన్ని ప్రపంచానికి సాక్ష్యమిచ్చారు గొప్ప ఆశక్తితోను వారు సువార్త ప్రకటించారు· సంఘాలు స్థాపించారు·




17

కొలస్సీయులకు 1 : 21 - 23
అప్పటికి ఉనికిలో వున్న ప్రపంచ మంతటికి వారు సువార్త ప్రకటించారు· ఇది పౌలు ఇస్తున్న సాక్ష్యం· మరియు గతకాల మందు దేవునికి దూరస్థులను మీ దుష్క్రియల వలన మీ మనస్సులో విరోధ భావముగల వారును·




18

అయినప్పటికినూ ఇప్పడు మిమ్మును సమాధాన పరిచెను అంటున్నాడు పౌలు·




19

ఆయన మాంసయుక్తమైన దేహమందు మరణము ద్వారా మిమ్మును పరిశుద్ధులునుగా చేసెను·



20


నిరపరాధులుగాను, నిర్దోషులుగాను ఆయన సన్నిధిని నిలువ బెట్టుటకు ఆయన మరణం ఉపకరిస్తుంది· అని చెబుతున్నారు పౌలు



21


అయితే ఈ వాగ్ధానం ఎప్పుడు మనకు వర్తిస్తుందంటే
విశ్వాసముతో నిలకడగా వుండి తొలగిపోకుండా స్థిరంగా వున్నపుడు

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు




22

సువార్త ద్వారా మీరు వినిన నిరీక్షణలో నుండి తొలగిపోకుండా వున్నపుడు ఇది మీకు కలుగుతుంది అని  పౌలు చెప్తున్నాడు.





23

ఈ సువార్త ఆకాశము క్రింద జీవిస్తున్న ప్రతివాడికి ప్రకటించబడింది.  అట్లా ప్రకటించిన వాళ్లలో నేను కూడా  పౌలు భాగస్తుడను, అని  పౌలు వక్కానిస్తున్నాడు .




24

యేసు ప్రభువు శిష్యులు,  పౌలు, ఇంకా వీరు ఏర్పరిచిన శిష్యులు, తిమోతి వంటివారు సువార్తను ధాటిగా ప్రకటించినందు వలన వేల సంఖ్యలో ప్రతిదినం ప్రజలు బాప్తీస్మం పొందినట్లు మనం అపోస్తలుల కార్యములు గ్రంథంలో 5 వ అధ్యాయం 14 వ వచనంలో చూడగలరు. స్త్రీ పురుషులు  అనేకమంది యేసు ప్రభువుని విశ్వసించారు.




25


అపోస్తులుల కార్యములు 2 : 47

మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని వారితో చేర్చుచుండెను. సంఘము దేవుని దేహంలో భాగం



26

యేసులోనికి వారు బాప్తీస్మం పొందారు.  ఆయన శరీరంలో భాగస్థులైనారు. ప్రతిశిష్యుడు యేసులో అంటుకట్టబడివుండాలి యేసు నామమును ప్రకటింప వీలులేదని అధికారులు హెచ్చరికలు జారీ చేసినపుడు శిష్యులు విశ్వాసంలో మరింత బలంగా వున్నారు.




27

అధికార్లు ముఖాముఖి హెచ్చరికలు చేసినపుడు శిష్యుడు పేతురు ఇలా సమాధానం చెప్పాడు.  మనుష్యులకు కాదు, దేవునికే మేము లోబడవలెను కదా.



28

అటువంటి పవిత్రమైన స్వచ్ఛమైన విశ్వాసం కలిగి వున్నారు.  కారణం వారు యేసుతో వున్నారు.  యేసులో వున్నారు, యేసు మాటలు విన్నారు యేసు మాటలనే నమ్మారు, నమ్మిన దాన్ని బోధించారు యేసు బోధించిన దాన్నే భోదించెను.

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు



29

అటువంటి విశ్వాసం మనం ఈ రోజు కలిగి వుండాలి యేసు రెండవ రాకడ కొరకు నిరీక్షించే విశ్వాసం సువార్తను నిర్భయంగా ప్రకటించగలిగే విశ్వాసం తోటివారికి, పొరుగువారికి, ప్రపంచానికి సువార్త ప్రకటించాలని యేసు ప్రభువు ఆదేశించాడు. అది నిజమైన స్వచ్ఛమైన విశ్వాసం. అటువంటి విశ్వాసం తెల్లని గుఱ్ఱంపై కూర్చోన్న ఆదిమ సంఘం యొక్క జయించే విశ్వాసం.




30

ప్రకటన 6 : 12 వచనాల్లో చూపించబడిన తెల్లని గుఱ్ఱం, జయించే రౌతు ఆదిమసంఘానికి పోలిక - ఈ సంఘం
100 సంవత్సరాలు నిల్చింది.



31

యేసు రెండవ ముద్రను విప్పట
యోహాను చూచిందేమిటి?




32

ప్రకటన 6 : 4
మరియొక గుఱ్ఱము ఎఱ్ఱనిది. అప్పుడు ఎఱ్ఱని వేరొక గుఱ్ఱము బయలు వెళ్ళెను. మనుష్యులు ఒకనిని ఒకడు చంపుకొనునట్లు భూలోకములో సమాధానము లేకుండ చేయనట్లు ఈ గుఱ్ఱము కూర్చున్న వానికి అధికారమియ్యబడెను.





33

ఆ గుఱ్ఱంపై కూర్చున్న వాని చేతిలో ఖడ్గం వుంది. జనం ఒకనిని ఒకడు చంపు కొవడం - నాశనం చూపిస్తోంది. ఇక్కడ రక్తపు మరకలతో మలినమైన సంఘం (విశ్వాసం) మనం గమనించగలం.



34

క్రీస్తు శకం 1000 వ సంవత్సరంలో క్రైస్తవులు రోమా దేశానికి తరలించబడి నరకబడటం లేదా సింహాల బోనులో వేయబడటం జరిగింది. ఇది చరిత్ర సత్యం రోమా సామ్రాజ్యపు ఆగడం.



35

క్రీస్తు సంఘానికి కష్టకాలం అయినా సంఘం అభివృద్ధి చెందుతూనే వచ్చింది. అప్పటి రోజులలో చరిత్ర రాసిన వ్యక్తి ఒకరు ఇలా వ్యాఖ్యానించారు. క్రైస్తవుని ప్రతి రక్తబిందువు బీజమై (విత్తనం) మొలకెత్తి వేవేలుగా అంకురించింది. (మొలకెత్తింది) తత్ఫలితంగా రోమా సామ్రాజ్యంలోను ప్రపంచంలోను సంచలనాత్మకంగా సువార్త జ్వాల ప్రజ్వరిల్లింది.





36

ఎఱ్ఱని గుఱ్రం రక్తసిక్తమైన క్రైస్తవ సుంఘానికి గుర్తు.
రెండవ ముద్ర క్రీ.శ. 100 -
క్రీ.శ. 323 వరకు గుర్తుగా నిలిచింది.





37

యేసు మూడవ ముద్రను విప్పట క్రైస్తవ సంఘ పరిణామంలో
3వ దశ. అతడు 3వ ముద్రను విప్పినప్పడు రమ్ము - చూడుము అని మూడవ జీవి చెప్పట వింటిని.





38

నేను యోహాను వెళ్ళి చూడగా నల్లని గుఱ్ఱం దానిపైని కూర్చున్న వాని చేతిలో త్రాసు వుంది. ఏముంది.



39

ఈ నల్లని గుఱ్ఱము మత భ్రష్టత్వానికి ప్రతీక విశ్వాసం రాజీ ధోరణిలోనడిచింది.





40

అపోస్తలుల కార్యములు 20 : 29,30 నేను వెళ్ళిపోయిన తర్వాత క్రూరమైన తోడేళ్ళు మీలో
ప్రవేశించునని నాకు తెలియును వారు మందను కనికరింపరు.




41

మరియు క్రైస్తవులను (శిష్యులను) తమ వెంట ఈడ్చుకి పోవలెనని వంకర మాటలు పలికె మనుష్యులు మీలోనే బయలు దేరుదురు.
క్రైస్తవ సంఘానికి చాలా గుడ్డుకాలం - వేదన కాలం.



42

ఈ సమయంలో మత భ్రష్టత్వము సంభవించింది. సత్య దేవుడైన క్రీస్తు ఆరాధనలో - విగ్రహారాధన మిళితమైయింది. దైవారాధనలో - హేయమైన ఆరాధన చొచ్చుకొచ్చింది. దానియేలు ముందే ఈ విషయాన్ని ప్రవచించాడు. దాని. 8 : 12




43

దానియేలు 8 : 12
అతిక్రమము జరిగినందున అనుదిన బలిని నిలుపు చేయుటకై ఒక సేన అతనికి ఇయ్యబడెను. అతడు సత్యమును వ్యర్థపరిచి ఇష్టానుసారంగా జరిగించును.

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు




44

నిజ ఆరాధనను వాడు నేలకు త్రొక్కి వేయమైన అరాధనను ప్రవేశ పెట్టి తద్వారా వర్థిల్లుతాడని వ్రాయబడింది.



45

మొదటి సత్యం భ్రష్టు పట్టి పోయింది. యేసు క్రీస్తునందు విశ్వాసం వుంటే చాలు రక్షణ కల్గుతుంది అనే సిద్ధాతం ప్రబలింది.
క్రీస్తు ద్వారా రక్షణ అనే సిద్దాతం సంఘానికి ద్రవ్యం సమకూర్చితే చాలు అనే సిద్ధాతంతో మరుగున పడింది. ఇలా మత భ్రష్టత్వం వెల్గూనుకొంది. ఈ సమయంలోనే




46

మరొకసారి జ్ఞాపకం చేసుకోండి. గతంలో మనం నేర్చుకొన్నాం, బైబిలు ప్రకారం రక్షణ క్రీస్తు యేసు నందు కృపావరం అని, అది ఉచిత బహుమానం అని పాపం వలన వచ్చు జీతం మరణం, రక్షణ మనం కొనుక్కోవడం అసాధ్యం అయితే క్రీస్తు యేసును బట్టి అది ఆయన కృపను బట్టి మనకివ్వబడిన ఉచితవరం.

రోమా 6 : 23




47

రోమా 5 : 8

మనమింకనూ పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను.





48

అయితే యేసు ప్రభువు ఇచ్చే ఉచిత కానుకను మనం పొందాలంటే, చేయవలసినందల్లా ఏమిటి? ఆయనను మన హృదయంలోనికి ఆహ్వానించడమే




49

ఆయన మన పాపములన్నియు క్షమించును




50

మరియు, పాపము చెయ్యకుండా, వుండుటకు మనకు శక్తినిచ్చును. ఆయన తన అడుగుజాడలలో నడుచుటకు మనకు శక్తినిచ్చును.

22 - ఎంపిక కోసం అనేక సంఘాలు


# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు


51

ఇంత సులువైన రక్షణ, ఇంత సామాన్యమైన క్రీస్తు యొక్క సువార్త, ఈ కాలమందు కళంకముతో మిళితము చెయ్యబడినది. యేసు స్థానములో, విశ్వాసము - విశ్వాసము స్థానములో సంఘ అవసరతలు తీర్చుట అనేడి తప్పడు సిద్ధాంతాలు వచ్చాయి.


52

దేవుని కృపాసనము యొద్దకు మనము నేరుగా వెళ్లి, పాపములు ఒప్పుకుని క్షమాపణకు పొందగలము అని బైబిలు చెప్పచుండగా, పాప క్షమాపణకు మూల్యం (ధనం) చెల్లించాలనే సిద్ధాంతం వచ్చింది.



53

1వ యోహాను 1 : 9
మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును, నీతిమంతుడును, గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.


54

ఇంత స్పష్టంగా బైబిలు మనకు చెబుతుంటే మత భ్రష్టత్వ కాలంలో - మత గురువు యొద్దకు వెళ్లే - అంటే మనుష్యుని యొద్దకు క్షమాపణ కొరకు వెళ్లాలని తప్పడు సిద్ధాంతం తెచ్చారు. రక్షణ ఏర్పాటు ప్రజలకు కష్టతరం చేశారు. ప్రజలు రాజీపడ్డారు. వారికి బైబిలు అందుబాటులో లేకుండా చేశారు.


55

ఈ కాలంలో ఎవరి వద్దనైనా బైబిలు వుంటే అది చట్టవిరుద్ధమని (నేరమని) ఆజ్ఞ జారిచేసారు. బైబిలులో ఏ భాగం కూడా ప్రజల కందకుండా కట్టడి చేసారు. చర్చిలో బిషప్‌లు ఏం చెబితే అదే వేదం, అదే నిజం, అలా ప్రజలు రాజీ పడిపోయారు. ఆ విధంగా దైవారాధన భ్రష్టు పట్టించారు.


56

దేవుని పది ఆజ్ఞలలో - ఎటువంటి విగ్రహాన్ని గాని రూపాన్ని గాని దేవుని స్థానంలో నిలుపరాదని వుంది. అందుకు విరుద్ధంగా, చెక్క బొమ్మలు, రాతి విగ్రహాలు గుడిలో పెట్టి పూజించారు. తద్వారా రెండవ మతభ్రష్టత్వానికి పాల్పడ్డారు.



57


నిర్గమ కాండము 20 : 4, 5
పైన ఆకాశమందు వుండు దేని రూపమునైనను, విగ్రహమునైనను నీవు చేసికొనకూడదు, దానిని ఆరాధింపకూడదు.

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు



58

క్రింద భూమి యందే కాని భూమి క్రింద నీళ్లయందే కాని



59

వాటికి సాగిల పడకూడదు. వాటిని పూజింపకూడదు. కారణం నేను రోషముగల, సజీవుడైన దేవుడను. అని యెహోవా చెప్పెను.



60

నన్ను ద్వేషించు వారికి తండ్రుల దోషములు పిల్లల మీదికి మూడు నాలుగు తరముల వరకు నేను రప్పించెదను.

నిర్గమ కాండము 20 : 4, 5


61


ఈ మత భ్రష్టత్వ కాలంలోనె విగ్రహారాధన, అన్య దేవతల ఆరాధన సంఘంలోనికి ప్రాకింది. నిజ దేవుని తప్ప దేనిని ఆరాధించిన అది. 10 ఆజ్ఞలను మీరినట్లే గనుక అది పాపము.



62

పరిశుద్ధ గ్రంథంలోని మరొక సత్యం త్రోవ తప్పింది.

అది : 4 వ ఆజ్ఞ. ఆరాధన దినం, దాని కాలం గతి తప్పించారు. దానియేలు ప్రవక్త దీని విషయము ముందుగానే ప్రవచించినాడు.



63

నాకు కలిగిన దర్శనములు నన్ను కలవరపరచుచున్నందున దానియేలును నేను నా దేహములో మనోదు:ఖము గలవాడనైతిని.



64

దానియేలు 7 : 15

ఆ రాజు (రోమా సామ్రాజ్య చక్రవర్తి) పేరు కాన్‌స్టంటైన్ నోబుల్ పరిశుద్ధముగా ఆరాధించవలసిన 7వ దిన

విశ్రాంతి దినాన్ని ఆదివారమునకు మార్పుచేస్తూ చట్టం చేసాడు.

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు



65

ఆ రాజు (రోమా సామ్రాజ్య చక్రవర్తి) పేరు కాన్స్టంటైన్ నోబుల్ పరిశుద్ధముగా ఆరాధించవలసిన 7వ దిన


విశ్రాంతి దినాన్ని ఆదివారమునకు మార్పుచేస్తూ చట్టం చేసాడు·


66

సంఘం పారంపర్యాచారాలకు విలువనిచ్చి విశ్రాంతి దినాన్ని మార్చడానికే లోబడింది ఆరాధన గతితప్పింది·

మే నెల 21 వ తేది 1995

సెయింట్ కేతరిన్ కథోలిక్ చర్చి సెంటినియేల్ ఇలా అన్నారు·



67

సాహసోపేతమైన, విప్లవాత్మకమైన మార్పు క్రైస్తవ సంఘంలో తొలి శతాబ్దంలోనే జరిగింది· అది దేవుని పరిశుద్ధ దినాన్ని మానవుడు మార్పు చేస్తూ చట్టం చెయ్యడం


·



68

విశ్రాంతి దినం శనివారం నుండి

ఆదివారానికి మార్చబడింది· ఇది పరిశుద్ధ గ్రంథంలో ఎక్కడా-ఎక్కడా లేదు ఇది కేవలం కథోలిక్ సంఘం యొక్క మదాంధకార అహంకారం·



69

పరిశద్ధ వాక్యాన్ని మించిన అధికారం ఎవరికుంది? పరిశుద్ధ గ్రంథమే ప్రామాణికంగా తీసుకొనే ప్రజలు సెవెంత్-డే-ఎడ్వంటిస్టులు కావాలి శనివారం విశ్రాంతిని పరిశుద్ధ ంగా దేవుని


·

ఆరాధించాలి·



70

ఆదివారము ఆరాధన దినంగా బైబిలులో ఎక్కడ లేదు, లేదు, లేదు, ప్రపంచ మేధావులందరూ దీనిని ఒప్పుకొన్నారు·




71

రోమా చక్రవర్తి కాన్స్టంటైన్

క్రి·శ· 320 లో మార్పు చేసిన తీరు మనం క్షుణ్ణంగా తెలుసుకొన్నాము· దీనిని ఆనాడు ఈనాడు క్రైస్తవులు అంగీకరించిన నిజం


72

ప్రియులారా, దైవగ్రంథంలో వున్నది మాత్రమే మనకు ఆధారం. ఆ ప్రకారం మనం సెవెంత్-డే-ఎడ్వంటిస్టులుగా ఉండాలి. సంఘం సత్యానికి తిలోదకాలిచ్చి రాజధోరణి నవలంభించిన కాలంలో - విగ్రహారాధన పాడచూపి సూర్యునికి సూచనగా నిలిచిన రవివారం - ఆదివారం బైబిలుకి విరుద్ధంగా ఆరాధన దినంగా మార్చారు.


73

కాన్‌స్టంటైన్ పాలన కాలములో నాణాలకు ఒక వైపు క్రీస్తు నామం మరో వైపు సూర్యభగవానుడి బొమ్మ వుండేలా చేసారు.


74

జ్యోతి స్వరూపమైన సూర్యుని పై మక్కువను విసర్జించే ధైర్యం చెయ్యలేక పోయాడు కాన్‌స్టెంటైన్ ఇది ఆశక్తికరమైన సంగతి


75

దేవుడు నీతి ధర్మశాస్త్రంలో (పది ఆజ్ఞలలో) ఈ విషయాన్ని తేటతెల్లంగా చెప్పాడు



76


నిర్గమ కాండము 20 : 11

ఆరుదినములు నీ దేవుడైన యెహోవా ఆకాశమును, భూమియు, సముద్రమును వాటియందున్న సమస్తమును సృజించెను.



77

కాగా, ఏడవ దినమున
విశ్రమించెను దానిని
పరిశుద్ధపరచెను దానిని
ఆశీర్వదించెను.
నిర్గమ కాండము 20 : 11


78

కనుక విశ్రాంతి దినము ఆదిలో వున్నది ఈ విషయం ఆయన పరిస్ఫుటంగా దైవ గ్రంథంలో లిఖింపచేసి తన ప్రజలు
పరిశుద్ధంగా ఆచరించాలని
ఆజ్ఞాపించాడు.

22 - ఎంపిక కోసం అనేక సంఘాలు

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు



79

తర్వాత ఏడవ దినమును

ఆశీర్వదించి పరిశుద్ధపరచెను ఆదికాండము 2 : 3



80

ఏలయనగా తన పనియంతటి నుండి ఆయన విశ్రమించెను.

ఆదికాండము 2 : 3



81

సృష్టికర్తయైన దేవుడు

విశ్రమిస్తే



82

కనుక ఆయన దానిని

ఆశీర్వదించెను.



83

ఆ దినమును ప్రత్యేకించినట్లు తెలుస్తుంది




84

అన్ని దినములను మించి ఒక దినమును పరిశుద్ధపర్చినట్లైతే, దానిని కళంకం చేసే, మార్చే హక్కు మనిషికెక్కడిది? మనుష్యులు కల్పించిన పద్ధతులా? లేక దేవుని చిత్తము నెరవేర్చుటా? అనే ఒక సవాలు మనముందు వుంచబడింది.



85

క్రీ.శ. 323 నుండి క్రీ.శ. 536 వరకూ సంఘం మనుష్యుల పద్ధతులతో, కలుషిత మయ్యింది, రాజీపడింది.


86

ఇక మనం 4 వ కాలంలోకి

ప్రవేశించి పాండురంగు గుఱ్ఱం గురించి తెలుసుకొందాం.

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు




87

ప్రకటన 6 : 7, 8

ఆయన 4వ ముద్రను విప్పినప్పడు 4వ జీవి రమ్ము

అని పిలిచెను.




88

నేను చూడగా పాండుర వర్ణం గల ఒక గుఱ్ఱమును కనుగొంటిని . దానిపై కూర్చున్నవానికి పేరు మృత్యువు. పాతాళలోకము వానిని వెంబడించెను.




89

భూనివాసులలో 4 వ వంతు జనమును చంపుటకు వానికి అధికారమియ్యబడెను.





90

కరవుల వలన చావాలి - క్రూర మృగముల వలన చావాలి.





91

ఈ సమయంలో రాజ్యాధికారం మతాధికారం పెనవేసుకొన్నాయి. రోమా సామ్రాజ్యం అధికారికంగా మత సామ్రాజ్యంగా మారిపోయింది. పవిత్ర మత సామ్రాజ్యం అని పేరు (మార్చుకొంది) పెట్టుకొంది.





92

విగ్రహారాధిక రోమా సామ్రాజ్యం క్రైస్తవ మతాధికారిక రోమా సామ్రాజ్యంగా ముసుగు ధరించింది (మాయ వేషం)




93

ముసుగు ధరించిన విగ్రహారాధిత క్రైస్తవం - చీకటి యుగం. 2వ శతాబ్దపు సంఘ చరిత్ర 2వ పర్వం 2వ అంకం



94

ఈ కాలంలో బైబిలు పూర్తిగా మరుగు చెయ్యబడింది. బైబిలు పూర్తిగా గాని భాగాలు గాని ఎవరైనా కలిగి వుంటే అది చట్టవిరుద్ధం (నేరం) అని శాసించారు.

22 - ఎంపిక కోసం అనేక సంఘాలు

## 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు


95

పారంపర్యాచారాలే తప్ప (నిజం మృగ్యం) అంతకుముందున్న విగ్రహారాధనతో కూడిన క్రైస్తత్వం తప్ప ప్రజలకు నిజ దేవుని వాక్యం చదివి తెలుసుకొనే భాగ్యమేలేదు.



96

ఇక చర్చి అంటే కేవలం రోమన్ కథోలిక్ ఇది చరిత్ర సత్యం - విమర్శ కాదు. ప్రపంచంలో ఎంతో మంది రోమన్ కథోలిక్ అవివాహిత స్త్రీలు (నన్స్) క్రీస్తును ప్రేమిస్తున్నారు సత్యం తెలుసుకోవాలని తహతహలాడుతున్నారు. ఒకటి చాలా ప్రాముఖ్యం, అది ఎమంటే మనం ఏ పరిస్థితిల్లో వున్నాము - ఎక్కడ వున్నాము.


97

మతం పూర్తిగా మలినమైపోయిన సమయం ఎవరైనా నిజం మాట్లాడితే చిత్రహింసలు-చావులు దీని పేరే మృత్యువు ఇది చీకటి యుగం.



98

అందుకే దీనిని చరిత్రలోనే చీకటియుగం అని లిఖించారు. నిజ విశ్వాసం ప్రకటించిన 5 కోట్ల మంది క్రైస్తవులను చిత్రహింసలు పెట్టి చంపారు.



99

ఇక సత్యానికి నిలిచే ధైర్యం ఎవరిది? పూర్తిగా లోబడిన - రాజీపడిన సంఘం.



100

1. సంప్రదాయాలు (పారంపర్యాచారాలు)



101

2. పాప పరిహారం



102


మత గురువుల (పోపుల) క్షమాపణలు డబ్బుచెల్లించి పాపక్షమాపణ కొనుక్కోవడం. వాళ్ల కోసమే కాకుండా, మరణించిన వారి పితరుల క్షమాపణార్థం డబ్బు చెల్లించడం తద్వారా వారికి స్వర్గప్రాప్తం కల్గించామని (భ్రమపడడం) విశ్వసించడం. నరకాగ్ని తప్పించడం.



103

నరకాగ్ని లోకాలకు వెళ్ళి పాపుల నిమిత్తం కాలటం తర్వాత స్వర్గం పొందటం అనే సిద్ధాంతం దేవుని వాక్యంలో ఎక్కడా లేదు.

మితవాదంతో ప్రజా విశ్వాసం వక్రమార్గం పట్టించారు. పునర్జన్మ, నరకయాతన వంటి భయంకర సిద్ధాంతాలతో ప్రజలను భయభ్రాంతులను చేసి డబ్బు గుంజిన రోజులు తదుపరి కాలంలో సత్యాన్వేషకులు - రోమన్ కథోలిక్ ఆగడాలకు పిసిగిన వారు దైవవాక్యం లోని సత్యాలు వెలుగులోకి తెస్తారు. దేవుని వెలుగు చీకటిని చీల్చుకొని ప్రకాశిస్తుంది.



104

సంఘ పరివర్తన కాలంలో క్రీస్తు నందు పరిపూర్ణ విశ్వాసం పునరుజ్జీవింపబడింది.


105

చీకటి యుగాల్లోనుండి వెలుగు రేఖలు చూచిన తొలి ప్రజలు వాల్డెన్సీయులు (నిజారాధికులు)


106

దేవుని వాక్యాన్ని శోధించి సాధించారు. బైబిలు యొక్క ప్రాముఖ్యాన్ని గ్రహించారు.
ఆ దైవ గ్రంథం మళ్ళీ ప్రజల చేతిలోకి రాకపోయి వుంటే,
ఆ ప్రభువు ప్రియమైన ఆహ్వానం మనకు దొరకకుంటే ఈ నాడు మనగతి ఏమిటో?


107

ఇప్పటికీ ఉత్తర ఇటలీ దేశంలో నిజారాధికులు పేతురు నుండి నిజమైన సత్యం తెలుసుకొన్న వారి వంశీకులు) వాల్డెన్సీయులు వున్నారు. ఆ రోజుల్లో ప్రింటింగ్ ప్రెస్‌లు లేవు. ఒకరికి ఒకరు లేఖల రూపంగా బైబిల్ సత్యాలు రాసుకొనేవారు. ఇప్పుడు కూడా అదే సంప్రదాయాన్ని పాటించే వాల్డెన్స్ ఇటలీలో వున్నారు. వారి పిల్లల వస్త్రాలపై దైవ వాక్యాలు వ్రాసి ప్రజలలో ప్రచారం చేస్తూ వుంటారు.

22 - ఎంపిక కోసం అనేక సంఘాలు


108

అయితే ఈ వాల్డెనియులు దేవుని కొరకు వారు నమ్ముకొన్న సత్యము కొరకు తమ ప్రాణాలను కోల్పోయారు. వీరిలో అనేక మంది సిలువపై కట్టి సజీవులుగా కాల్చివేయబడ్డారు.
అయినా వీరిలో బ్రతికి యున్నవారు దేవుని సత్యము కొరకు బ్రతికి యున్నంత కాలము పాటు పడ్డారు.


109

వాల్డన్స్ తర్వాత సంఘ సంస్కర్త లేక క్రైస్తవులకు పునరుద్ధరణకర్త మొట్టమొదటి మహానుభావుడు జాన్‌హస్ అతని స్నేహితుడు జెరోమ్ కలసి పేతురు అపోస్తలులు వ్రాసిన వాక్యం కనుగొన్నారు.
అది అదికాండము 5 : 29 మనుష్యలకు కాదు దేవునికే లోబడవలెను.


110

దేవునికి విధేయులు కావాలనే కోరికతో సత్యం కోసం ధైర్యంగా ప్రజలకు ప్రకటన చేసారు. మనుషులు వారి సిద్ధాంతాలను దైవోపదేశాలని అంటున్నారని ఢంకా భజాయించారు. అందుకు వారిద్దర్ని రోమన్ కాథోలిక్ వారు సజీవంగా కాల్చి - వారి బూడిదను నదులలో కలిపి మధ్యధరా సముద్రంలో కలిసే లాగున చేసారు. వారి బూడిదతో బాటే వారి ఆశయాలు, ఆ సముద్ర విస్తీర్ణంలో వర్ధిల్లాయి


111

తదుపరి - జర్మనీ దేశీయుడు మార్టిన్ లూథర్ కృప ద్వారా దేవుని రక్షణ అనేటి వంటి బైబిలు సత్యాన్ని కనుగొన్నాడు.



112

కొంతమందిలో ఒక ప్రశ్న వుంది చీకటి యుగాలకు ముందున్న బైబిల్ సత్యాలు అన్నింటినీ మార్టిన్ లూథర్ ఎందుకు ఆవిష్కరించలేకపోయాడు? అని



113

యోహాను 16 : 12
నేను మీతో చెప్పవలసినవి ఇంకనూ అనేక సంగతులు కలవు గాని యిప్పుడు మీరు వాటిని సహింపలేరు.



114

బైబిలులో చెప్పబడిన అన్ని సత్యాలు వెలువడటానికి దీర్ఘకాలం పట్టింది. కొన్ని వందల సంవత్సరాల చీకటి యుగాలలో కోల్పోయిన విశ్వాసము (క్రీస్తు నందు) మరలా పునరుద్ధారించబడటానికి వందలాది సంవత్సరాలే పడుతుంది.

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు


115

లూథర్ మరణానంతరం తన స్నేహితులు ఆయన పేరున ఒక చర్చి స్థాపించారు లూథరన్ చర్చి అన్నారు. లూథర్ చెప్పినంతవరకే వారికి తెలిసింది.


116

తర్వాత స్విట్జర్‌ల్యాండ్ దేశంలో, జెనీవా పట్టణంలో జాన్ కాల్విన్ హు అనే బైబిలు విద్యార్థి క్రొత్త సత్యాలు తెలుసుకొన్నాడు .


117

క్రైస్తవులు క్రీస్తు యొక్క కృపాసనం వద్ద కృపా, క్షమా ఉచితంగా పొందడం ఒక్కటే సరిపోదు క్రీస్తునందు ఫలించాలి అని క్రొత్త సత్యాన్ని ఆవిష్కరించాడు


118

కాల్విన్ ఆవిష్కరించిన నూతన సిద్ధాంత క్రైస్తవ పెరుగుదల - దీనినే కొందరు నిత్య శుద్ధీకరణ అని పేర్కొన్నారు. మనము క్రీస్తును అంగీకరించినపుడు, పాపాన్ని జయించే శక్తి ఆయన మనకనుగ్రహిస్తాడు.


119

జాన్‌కాల్విన్ మరణానంతరం
ఆయన అనుచరులు
ప్రెస్బిటేరియన్ చర్చి స్థాపించారు ఒక కాలమందు మరుగైన సత్యం ఒక్కొక్కరి ద్వారా నిలకడగా పునరుద్ధరించబడుతూ వచ్చింది.


120

జాన్‌కాల్విన్ తర్వాత ఉత్తర
ఐరోపాఖండంలోని కొందరు క్రైస్తవులు సుదీర్ఘ బైబిలు పఠనం చేసి బాలలపై నీళ్ళు చిలకరించి, మత దీక్ష నివ్వటం సరికాదని నిర్ధారించారు.



121

యేసు ప్రభువు ఏవిధమైన బాప్తిస్మం తీసుకొన్నాడో అదే మాదిరి ముంచబడటం అది వారి సంపూర్ణ యిష్టం మీదనే చెయ్యాలని ఒక సూత్రాన్ని ఆవిష్కరించారు. వీరిని అనాబాప్టిస్టు సంఘం అని పిలిచారు.

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు


122

బాప్తీస్మంలో పూర్తిగా నీళ్లలో ముంచటం క్రీస్తు మరణం - భూస్థాపితం మరియు పునరుత్థానికి ప్రతీకయని తేల్చి చెప్పారు. ఈ సత్యం చీకటి యుగాలలో మరుగైపోయింది.




123

రోమీయులకు వ్రాసిన
పత్రిక 6:3,4
క్రీస్తు యేసులోనికి బాప్తీస్మము పొందిన మనమందరము ఆయన మరణంలోనికి బాప్తీస్మము పొందితిమని మీరెరుగరా?




124

మనము బాప్తిస్మము వలన మరణములో పౌలు పొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి




125

కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడునో అలాగునే మనము నూతన జీవము పొందిన వారమై నడుచుకొనునట్లు




126

యేసు పొందిన బాప్తీస్మము వలె



127

ఆయన ద్వారా మనం నేర్చుకొంటున్నాము.



128

మన పాపములను ఒప్పు కోవాలి.

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు




129

యేసును స్వరక్షకుడిగా అంగీకరించుట అనాబాప్టిస్టులుగా క్రీస్తు అడుగు జాడలలో నడిచిన అనేక మంది తమ ప్రాణాలు కోల్పోయారు.



130

ఈ సిద్ధాంతపు పునాదిపై బాప్టిస్టు సంఘం




131

మత్తయి 28 : 18, 19

అయితే యేసు వారి యొద్దకు వచ్చి - పరలోకమందును - భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది




132

కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి




133

తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి బాప్తిస్మమిచ్చుచు



134

యేసు ప్రభువు తన సంఘానికి ఈ గురుతర భాధ్యత నప్పగించాడు.
సంస్కరించబడిన నవీన సంఘం ఆ పనిలో నేడు నిమగ్నమై వుంది.



135

గమనించినట్లైతే ఈ విధంగా ఒక్కొక్కటి మరుగున పడిన సత్యాలు బయటకు వస్తున్నాయి. ఈ విధంగా ఒక్కొక్క సంస్కర్త కనుగొన్న బైబిలు సత్యాలు ఆధారంగా రోమన్ కథోలిక్ సంఘానికి ధీటుగా ప్రెసిబిటి సంఘాలు ఉనికిలోనికి వచ్చాయి. అవి లూథరన్, ప్రెసిబిటేరియన్, బాప్టిస్టు మొదలైనవి.

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు


136

చిట్టచివరిగా ఇంగ్లాండ్ దేశంలో జాన్ వెస్లీ బైబిలును క్షుణ్ణంగా పఠించాడు.


137

అతని సహోదరుడు చార్ల్స్ చక్కని పాటలు వ్రాసాడు. అవి చర్చిల్లో పాడటం భావ్యమని భావించారు.

వారు తెలుసుకొనిన సత్యం.

1. నిత్యజీవం యేసు యిచ్చు కృపావరం (ఉచిత బహుమానం)
2. దేవునికి లోబడి వుండాలి (మనుష్యులకు కాదు)
3. క్రీస్తు యేసు లోనికి బాప్టిస్మం పొందాలి
4. క్రీస్తులో ఎదగాలి (ఫలించాలి)
5. వీటన్నింటితో పాటు దైవా వాక్యాన్ని అనుసరించి (నీతిగా) సత్ప్రవర్తనతో బ్రతకాలి

.



138

తర్వాత అనేక భూభాగాల్లో అంటే ఆఫ్రికా దక్షిణ అమెరికా, ఐరోపా, ఉత్తరమెరికా, మొదలైన ప్రాంత వాసులందరు బైబిలు పఠనం ధీక్షగా కొనసాగించారు.
యేసు ప్రభువు రెండవ రాకడను గూర్చి నేర్చుకున్నారు.



139

దక్షిణ అమెరికాకుసంబందించిన విలియం మిల్లర్ యోహాను14వ అద్యాయంలోవ్రాయబడిన యేసుక్రీస్తు వాగ్దానములను చదివెనె. దానియేలు, ప్రకటన, గ్రందములలోవ్రాయబడిన ప్రవచనములను చదివి క్రీస్తుత్వరగావచ్చును అనితెలిసికొనెను.




140

దేనిమీద ఆదారపడెను




141

వాల్డెన్సియన్స్ బైబేలు బోధించిరి




142

**జాన్‌హస్ అన్వేషణా ఫలం**




143

**లూథర్ బోధించిన కృప గురించిన సత్యం**




144

**కాల్విన్ చెప్పిన నిత్యశుద్ధీకరణ విధానం**



145

**అనాబాప్టిస్టుల సిద్ధాంతం**



146

**జాన్‌వెస్లి భోదనలు, పరిశుద్ధ జీవితం ఇవన్నింటిని అవగావానతో అంగీకరిస్తూ యేసు రెండవ రాకడ సిద్ధాంతాన్ని మిల్లర్ ఆవిష్కరించాడు.**


147

**మిల్లర్ గారి అనంతరం యేసు ప్రభువు రెండవ రాకడ ఉద్యమం వేగవంతమైంది. ఆయన యొక్క స్నేహితులు పరిశోధించి మరణానంతరం క్రీస్తు నందు మృతులైన వారు సమాధి నుండి (పునరుత్థానమునకు) పిలువబడేవరకు దీర్ఘనిద్రలో వుంటామనే సత్యాన్ని గ్రహించారు. ప్రియులతో కలిసి ఆనందించే ఆ రోజు ఎంత మహిమాన్వితము.**




148

**ఈ విధంగా ప్రాచీన, ఆదిమ ఎడ్వంటిస్టులు బైబిలు సత్యాలు క్రోడీకరించి (పొగ్రుచేసి) కనుగొన్నారు.**



22 - ఎంపిక కోసం అనేక సంఘాలు

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు





149

1· మరణం కేవలం దీర్ఘనిద్ర





150

2· యేసు ప్రభువు రెండవసారి వస్తున్నాడు·




151


3· మృతులలో నుండి ఆయన
విశ్వాసులను లేపుతాడు· (పునరుత్థానం)




152

అప్పుడు ప్రభువు ఆర్భాటముతోను ప్రధాన దూత శబ్దముతోను, బూర ధ్వనితోను ఆకాశమండలములో నుండి దిగి వచ్చును· క్రీస్తు యేసునందు మృతులైన వారు ముందుగా లేతురు·

1· థెస్సలోనీకయి 4 : 16





153

యోహాను 14 : 15

విలియం మిల్లరుగారి అనంతరం విశ్వాసులు కనుగొన్న మరో సత్యం, యేసు ప్రభువు మాటలు, యోహాను 14 : 15

మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలు గైకొందురు·

మన మాయనను ప్రేవించాము గనుక ఆయన ఆజ్ఞలన్నింటిని గైకొంటాము· ఏదో ఒకటి, రెండూ కాదు అన్నీ· · ·




154

మత్తయి 15 : 9

యేసు ప్రభువు మత్తయి 15 : 9లో చెప్పిన మాటలను గమనించుము  మనుష్యులు కల్పించిన పద్ధతులను దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు· మనుష్యులు కల్పించిన పద్ధదులు దైవోపదేశాలంటారు·




155


మనుష్యులు ఏమి బోధించారనేది సమస్యకాదు· దేవుడు ఏమి చెప్పాడు అనేది ముఖ్యం·

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు


156

ఆరాధన విషయాని కోస్తే దేవుడు ప్రత్యేకంగా యేర్పరచిన విశ్రాంతి దినమందే ఆరాధించవలెను. అది ఒక విశిష్ఠ దినము, దేవుని దినము ఈ ప్రాముఖ్యమైన సత్యమును అన్వేషించి గ్రహించిన వారు సెవెంత్ - డే- ఎడ్వంటిస్టు సంఘముగా ఏర్పరచ బడ్డారు.

యొషయా 58 : 13, 14 ఈ దినమును గూర్చి దేని ప్రత్యేకత (ఆజ్ఞ) గూర్చి వివరించింది.


157

యెషయా 58 : 13, 14


మీరు మీ కష్టమైన పనులు చేయక - నా విశ్రాంతిని ఘనమైనదని, పరిశుద్ధమైనదని ఎంచుకొనిన యెడల


158

విశ్రాంతి దినము మనోహరమైన దినము యెహోవాకు ప్రతిష్ఠిత దినమనియు ఘనమైనదనియు అనుకొని.


159


నీ సొంత వ్యాపారము చేయక, నీ స్వంత ఆశలు తీర్చు కొనక, లోక వార్తలు చెప్పకొనక


160

యెహోవా యందు ఆనందించెదవు.


161

భూమి యొక్క ఉన్నత స్థలము మీద నేను నిన్ను ఎక్కించెదను.


162

నీ తండ్రియైన యాకోబు స్వాస్థ్యమును నీయనుభవములో ఉంచెదను ఇదే యెహోవా వాక్కు.

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు


163

యెహోవా దేవుడు బహు స్పష్టంగా విశ్రాంతి దినాన్న పనులు చెయ్యొద్దని చెబుతున్నాడు, మన స్వంత సరదాలు వ్యాపారాలు మాను కోవాలంటున్నాడు.


164

ఎందుచేతనంటే అది పరిశుద్ధ దినము. విశ్రాంతి దినాన మనం దేవునికే ప్రాధాన్యతనివ్వాలి. అప్పడు మనకు ఆనందం కలుగుతుంది. తద్వారా దేవుడు మనకొరకు ప్రత్యేక దీవెనలు ఇస్తాడు. భూమి యొక్క ఉన్నత స్థలము మీద నేను నిన్ను ఉంచుతానంటున్నాడు. విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించిన వానికి ఆయనిచ్చు దీవెనలు ఎంతమహోన్నతమైనవి



165


సమస్త సత్యములు బైబిలులో చక్కగా చెప్పబడినవి. సాతానుడు వాటిని మసిపూసి మారేడుకాయ చేస్తూ అలాంటిదే మరోక దానిని చూపించి ప్రజలను మోసగిస్తున్నాడు
.


166

దేవుడీలాగు చెబుతున్నాడు. మనము మరణించి సమాధిలో నిద్రిస్తాము. (సైతాను) అపవాది స్వర్గానికో, నరకానికో మధ్యస్థ లోకానికో వెళతామని వాదిస్తున్నాడు.



167

దేవుని బాప్తిస్మం ముంచటం, సాతాను బాప్తిస్మం చిలకరింపు
ఆరోగ్య సూత్రాలు దేవుడిచ్చాడు. సాతానుడు ఆ ఆరోగ్యసూత్రాలను కొట్టివేసాడు. సాతానుడు ప్రతి సత్య సూత్రాన్ని అసత్య సూత్రంగా మారుస్తున్నాడు.



168

ప్రకటన 18 : 2
మహాబబులోను కూలిపోయెను. కూలిపోయెను అని అతడు బిగ్గరగా గొప్ప స్వరముతో పలికెను.



169

అది దయ్యములకు నివాస స్థలం ప్రతి అపవిత్రాత్మకును ఉనికి పట్టును అపవిత్రమును అసహ్యమునైన ప్రతి పక్షికి ఉనికి పట్టును ఆయెను. క్రైస్తవ ప్రవచనం ప్రకారంగా బబులోను అనగా మత గంధరగోళం గలిబిలి - ఇక్కడ దూతపిలుపు - గమనార్హం.

# 22 - ఎంపిక కోసం అనేక సంఘాలు



170

మరియు ఇంకొక స్వరము పరలోకము నుండి ఈ లాగు చెప్పగా వింటిని దానినుండి, నా ప్రజలారా బయటకు రండి·




171

దాని పాపములోనైనను, దాని తెగుళ్లలోనైననూ పాలి భాగస్థులు కాకుండునట్లు దానిలోనుండి (నా ప్రజలారా) బయటకురండి·


172


దేవుని ప్రజలను బయటకు రమ్మని పిలుస్తున్నాడు·

ప్రియులారా· స్నేహితులారా ఇప్పుడు నీకు అందిస్తున్నాడు·



173

రక్షణ పొందుచున్న వారిని ప్రతిదినము ప్రభువు సంఘముతో చేర్చుచుండెను·



174


యూదులమైనను - గ్రీసుదేశస్తులమైనను (అన్యులమైనను· స్వతంత్రులమైనను దాసులమైనను మనమందరము ఒక్క శరీరములోనికి, ఒకే ఆత్మయందు బాప్తిస్మము పొందితిమి·

1 కోరిధీయులకు 12 : 13



175

ఒక్క ఆత్మను పానము చేయుటకు·



176

1 కోరింధి 1 : 8

నశించి పోవువారికి సిలువను గూర్చిన సువార్త వెర్రితనముగా తోచును·



177

రక్షించబడుచున్న మనకు
దేవుని శక్తి


178

మనము ఇప్పటి వరకు నేర్చుకొన్న ప్రకారము యేసు ప్రభువు తన శిష్యులు ఏమి చెయ్యాలని కోరుచున్నాడో దానిని వారికి తెలియపర్చాడు. సత్య విరోధి, అపవాది, సాతాను యేసు క్రీస్తు సంఘంపైన, సత్యం పైన దాడిచేసి భక్తులను హింసలకు, మరణానికి గురిచేసాడు. కాని క్రీస్తు సంఘం సత్యాన్ని విడిచి పెట్టలేదు. వారిని క్రీస్తు సత్యంలోనికి నడిపించాడు. బబులోను అనబడిన మత గలిబిలిలోనుండి వెలుపలికి రమ్మని మనకు హెచ్చరిక చెయ్యటం కూడా నేర్చుకొన్నాము. దేవ దూత పిలుపునందుకొని-

ఆ గలిబిలి గంధరగోళ బబులోను సంఘనుండి నా ప్రజలారా బయటకు రండి.

యేసును ప్రేమించి ఆయన అజ్ఞలు గైకొనుటకు ఆయన యందు విశ్వాసం కాపాడు కొనేందుకు వస్తారా?

మనము బబులోను గలిబిలి, కళంకిత ఆచారాలు వదిలి, సత్యాన్ని, నీతిని నెరవేర్చుటకు, పిలువ బడ్డాము, యేసు నీకు ప్రియడుకాడా? మనలను ఆయనతో గూడా తీసుకు వెళ్ళడానికి మరల యేసు వస్తున్నాడు. ఇప్పడు మనకు గృహాలు సిద్ధం చేస్తున్నాడు. ఆయనతో కలిసి వెళ్ళుదాము.

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి




1

రానున్న ఆ భయంకర 7 తెగెళ్ల నుండి ఏవిధముగా తప్పించుకొనగలవు?


2

ఆ కాలములో ఐగుప్తు దేశము ప్రాచీన నాగరికతకు పేరుగాంచింది. క్రీ. పూ. 1445 లో 215 సంవత్సరాలు ఇశ్రాయేలీయులు భయంకర బానిసత్వములొ ఉన్నారు. ఫరోకాలములో యోసేపు జ్ఞాన విషయంలో మెచ్చుకొన్నారు. తరువాత ఫరోలు చనిపోయారు.


3

క్రొత్త రాజులు ఇశ్రాయేలీలు అధికముగా పెరుగుట వలన భయపడ్డారు. ఐగుప్తుల శత్రువులతో చేరి మమ్ములను ఓడిస్తారని భయపడి కఠినముగా బానిసత్వములోనికి దింపారు.




4

ఐగుప్తులు, ఇశ్రాయెలీలను
శ్రమపెట్టిన కొలది వారు విస్తరించి ప్రబలిరి.



5

ఇశ్రాయేలీయుల యెడల అసహ్యపడిరి.



6

ఇశ్రాయేలీయులు తమ బానిసత్వము విషయమై కుంగిపోయిరి.



7

తమ వెట్టి పనులను బట్టి వారు పెట్టిన మెర దేవుని యొద్దకు చేరెను.

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి



8

కాగా దేవుడు వారి మూలుగును విని అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో తాను చేసిన నిబంధనను జ్ఞాపకము చేసుకొనెను.

నిర్గమ 2 : 24


9

నిన్ను గొప్ప జనముగా చేసి అభివృద్ధిపరిచి నిన్ను విడిపించెదనని దేవుడు అబ్రహాముకు 400 సంవత్సరాల క్రితము చేసిన వాగ్ధానము ఇప్పడు ఇశ్రాయేలీలయును విడుదల చేయుట వలన నెరవేరెను.


10

దేవుడు - మరియు మోషే కలుసుకొన్నది,  ఒక రాజ దర్బారు కాదు, గొప్ప పిరమిడ్ నీడ కాదు, అయితే మిద్యాను అరణ్యములో మండుచున్న పొదవద్ద కలుసుకొన్నారు.



11

నేను ఐగుప్తులోనున్న ప్రజల బాధను నిశ్చయముగా చూచితిని



12

ఐగుప్తీయులు, ఇశ్రాయేలీయులను తమ పనులలో కష్టపెట్టుట ద్వారా దేవునికి మొర పెట్టిగా, నేను వారి మొర వింటినని దేవుడు చెప్పెను.



13

మోషేతో దేవుడు మాట్లాడుచు, నేను వారిని విడిపించుటకు వచ్చితిని .



14

కాగా నీవు రా, నేను నిన్ను ఫరోవద్దకు పంపెదను.



15

ఇశ్రాయేలీయులైన నా ప్రజలను నీవు ఐగుప్తులో నుండి తోడుకొని పోవలెను.

నిర్గమ 3 : 10

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి




16

మోషే ఐగుప్తును విడచి 40 సంవత్సరములైనది. మోషే 40 సంవత్సరములు ఐగుప్తుల భాష మాట్లాడలేదు. ఇంతకాలము ఒంటరిగా గొఱ్ఱెలను మేపెను. మోషే ఐగుప్తులో రాజకుమారుడుగా ఉన్నప్పుడు సర్వభోగములను అనుభవించెను.



17

మోషే ఐగుప్తుల సకల విద్యలను అభ్యసించి, మాటల యందును కార్యలములయందును ప్రవీణుడై యుండెను.


18


అయితే మోషే ఎడారిలో వినయము నేర్చుకొన్నాడు. గొఱ్ఱెల కాపరిగా ఓర్పు, సహనము నేర్చుకొన్నాడు. ఇప్పుడు ఇశ్రాయేలీయులను విడిపించుటకు సిద్ధపడినట్లు దేవుడు గ్రహించాడు. మోషె దేవుని ఉపదేశము అంగీకరించు, అసాధ్యమైన పని అంగీకరించి చేయుటకు అంగీకరించాడు.


19

దేవుని పని మోషే నిర్వర్తించుటకు ఐగుప్తులో బానిసగా నున్న ఆహరోను సహాయముగా మోషేకు దేవుడు ఏర్పాటు చేశాడు. చాల కాలముగా ఐగుప్తుయుల భాష మాట్లాడనందున మోషే తరపున ఆహరోను బదులుగా వాడబడ్డాడు.


20

ఇద్దరు సహోదరులు ఫరో సముఖమనకు వచ్చి మేము దేవుని రాయబారులమని చెప్పారు. దేవుని ఉన్నత శక్తిని ఆయన పేరును చెప్పారు. ఫరో వీరు దేవుని ప్రతినిధులా ఒకడు విధ్యాను గొఱ్ఱెలకాపరీ, ఒకడు హెబ్రీ బానిస, వారి దేవుడు గొప్పవాడు మహోన్నతుడాయని ప్రశ్నించాడు. ఆహరోనుమా దేవుడు మాకు వర్తమానము పంపాడు. మా ప్రజలు మా దేవుని ఆరాధించుటకు మమ్ములను వెళ్ళనిమ్మని అడిగారు.



21

నీ దేవుడెవరు, నేను ఆయన మాటవిని మీ ఇశ్రాయేలలీయులను పంపవలెనా?



22

నేను యెహోవాను ఎరుగను,
ఇశ్రాయేలీయులను పోనీయను. వేల కొలది ఉన్న బానిసలను వదులుకొనుటకు ఫరోకు ఇష్టము లేదు. అహరోను తన ప్రజలను పంపమని వత్తిడి చేసినందున, ఫరో ఇశ్రాయేలీయులకు పని భారమును పెంచెను.

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి


23

ఫరో కంటే దేవుడు గొప్పవాడని తెలుసుకొనునట్లు చేసెను. మోషే, అహరోనులు, దేవుడు మీరు మా ప్రజలను వెళ్ళనీయకపోతె ఐగుప్తియుల మీదకు తెగుళ్లు తెప్పించెదనని చెప్పెను.


24

నేను యెహోవానని దీనిని బట్టి నీవు తెలిసికొందువనెను.


25

ప్రతి తెగులు ప్రారంభించక మునుపు మోషే ఆహరోనులు ఫరోవద్దకు వెళ్లి మా ప్రజలను పొనివ్వమని అడిగిరి. పది తేగుళ్లు వచ్చేవరకు తన హృదయము కఠిన పరచుకొనెను. వారి మాట వినకపోయెను.




26

ఆహరోను మోషే కర్రను నైలునది మీద కొట్టగా నీళ్లు రక్తముగా మారెను చేపలు, కప్పలు చచ్చి కంపుకొట్టెను. ఏడు దినములు నీళ్లులేక ఐగుప్తీయులు బాధపడిరి . ఐగుప్తీయులు నైలునదిని దేవతగా ఆరాధించేవారు. అయిన ఫరో ప్రజలను పంపుటకు నిరాకరించెను.


27

తరువాత కప్పల చేత బాధించెను. మిలియన్లు, కప్పలు ఆహారములోను మంచముల మీద, పిండిలోను విస్తారముగా పుట్టించెను. అయిన ఫరో ప్రజలను పొనియ్యకుండెను.


28

మొదటి మూడు తెగుళ్లు ఐగుప్తీయుల మీద, ఇశ్రాయేలీయుల మీద వచ్చెను. అయితే 7 తెగుళ్లు ఐగుప్తీయుల మీద వచ్చెను. పేలు మనుష్యులు జంతువుల మీద కప్పెను. అయినను ఫరో ప్రజలను వెళ్లనీయలేదు.


29

ఆ దినమున నేను నా ప్రజలు నివసించుచున్న గోషెను దేశమును వినాయించెదను, అక్కడ ఈగల గుంపులుండవు.

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి




30

భూలోకములో నేనే యెహోవాను అని నీవు తెలిసికొందువు.




31

నా ప్రజలను నీ ప్రజల నుండి ప్రత్యేకపరచేదను. రేపు ఈ సూచక క్రియజరుగునని చెప్పెను.



32


బాధకరమైన ఈగల గుంపులు ఫరో యింటిలోనికి వచ్చెను.



33

ఈగల గుంపులు తరువాత భయంకరమైన తెగులు పొలములో నున్న పశువుల మీదికి వచ్చెను. అయితే ఇశ్రాయేలీయుల

పశువులు చనిపోయేనా? మోషే చెప్పినట్లు ఒక్కటైనను చావలేదు





34

ఇశ్రాయేలీయుల పశువులు చనిపోయేనా లేదా తెలుసుకొని రండి అని పనివారిని పంపెను.




35

అయినను అప్పటికిని ఫరో హృదయము కఠినమైనందున జనులను పంపకపోయెను.




36

ఆరవ తెగులు పొక్కుదుద్దురులు మనుష్యులకు జంతువులకు వచ్చెను. అయిన ఫరో ఇశ్రాయేలీయులను వెళ్లనీయలేదు



37

తరువాత తెగులు ధూళి ముందుగా ప్రవచనము చెప్పబడెను.

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి



38

దేవుడు ఇశ్రాయేలీయులకు వాగ్దానము చేసిన విధముగా వారి పశువులు ఒకటైనను చనిపోలేదు. ఐగుప్తీయుల జంతువుల మీద పొక్కులు పొక్కి దద్దుర్లతో చనిపోయెను.



39

భూమి నిజ దేవుని ఆదిపత్యము క్రింద ఉన్నదని ఆయనకు లోబడవలెనని తెలుసుకొని
ఇశ్రాయేలీలను పంపుట ఇష్టపడి మరల తన హృదయము కఠిన పరచుకొనెను.



40

మోషే ఫరోను హెచ్చరించెను. నీవు ఇశ్రాయేలీలను వెళ్లనియ్యకపోతే ఇంకా భయంకరమైన తెగుళ్లకు గురిఅవ్వుదువని చెప్పెను. మిడతల దండ్లు నేలంతా కప్పెను. ఇది చూసి ఫరో సలహాదార్లు
ఇశ్రాయేలీలను పంపివేయమని బ్రతిమిలాడిన వినలేదు.


41

మూడు దినములు కటిక చీకటి కమ్మెను అయినను ఫరో నిజదేవుని నమ్మకుండ హృదయము కఠిన పర్చుకొనెను.


42

ఐగుప్తీయుల మీద చివరి తెగులు మధ్య రాత్రి మరణదూత
పశువులలోను, మనుష్యులోను తొలిపిల్లలు హతమార్చెను.



43

గొఱ్ఱెపిల్ల రక్తము ఇశ్రాయేలీయులు తమ ద్వార బంధనమునకు చల్లిన వారి తొలి బిడ్డలు -
పశువులు గోషెనులో చనిపోలేదు. దేవుడు చేసిన వాగ్దానమును అంగీకరించిన వారు రక్షింపబడిరి.



44

నేను ఆ రక్తము చూచి మిమ్మును నశింపచేయక దాటిపోయెదను.

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి




45

నేను ఐగుప్తు దేశమును పాడుచేయుచుండగా మిమ్ము సంహరించుటకు తెగులు మీ మీదికిరాదు.



46

ఎంత భయంకరమైన దృశ్యము, హెబ్రీయులు వేలకొలది తమ తండ్రి గొఱ్ఱెరక్తము పళ్లెములో హిస్సోపు కుంచెతో ముంచి ద్వార బంధపు
పైకమ్మిమీద వ్రాస్తుండగా
ఐగుప్తీయులు నిలువబడి చూచారు




47

ఐగుప్తుయుల తొలి పిల్లలను
పశువులను వాటిని దేవుడు మధ్యరాత్రి వారిని హతము
చేసెను.




48

ఫరో మొదలుకొని చెరసాలలోనున్న ఖైదీ యొక్క తొలిపిల్ల వరకు యెహోవా హతము చేసెను




49

పశువుల తొలిపిల్లలన్నిటిని



50

దేవుని మాట వినని వారు, ఎవరిని గృహము ద్వార బంధము కమ్మిమీద రక్తము వ్రాయలేదో వారి మీదకు దేవుడు తెగులు రప్పించెను.



51

ఇల్లు ఒకటైన లేకపోయినందున
ఐగుప్తులో మహ ఘోష పుట్టెను. ఫరో హెబ్రీయుల దేవుని జ్ఞాపకము చేసుకొనెను.

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి



52

ఫరో - నేను అతని మాట విని
ఇశ్రాయేలీలను పొనిచ్చుటకు యెహోవా ఎవడు? నిర్గమ 5 : 2 ఇప్పడు ఫరో తగ్గించుకొని తన సలహాదారులను హెబ్రీ సహోదల యొద్దకు వర్తమానము పంపి మీరు త్వరగా ఐగుప్తును విడిచిపోమ్మనెను.



53

దేవుని మాట ప్రకారము ఆ రాత్రి మహఘోష పుట్టెను. దేవుని ప్రజలు ఇశ్రాయేలీలకు విముక్తి కలిగెను. వారు తమ నడుము కట్టుకొని తమ చెప్పలు తొడుగుకొని, కఱ్ఱలు చేత పట్టుకొని దేవుడు ఇచ్చు వాగ్దాన భూమికి ప్రయాణమై బయలుదేరిరి.


54

20వ శతాబ్ధిలోనున్న వారికి ఇది ప్రాముఖ్యమైన కథ. అవును. లేక ఇది ప్రాముఖ్యమైన కథకాదా, లేదు ఇది నిజము. చాల ప్రాముఖ్యమైనది.


55

క్రొత్త నిబందన చూస్తే చాలప్రాముఖ్యమైన ప్రవచనాలు లోకాంతము గూర్చి ఉన్నవి. ఇవి చాల చక్కగా వ్రాయబడ్డవి. తెగుళ్లు వస్తాయి. అయితే ముందు కన్న చాల భయంకరమైనవి చూడగలము.


56

అవును బైబిలు వచనము ప్రకారము ఈ తెగుళ్ల చరిత్రను జ్ఞాపకము తెస్తాయి. ఇవి పది తెగుళ్లు కాదు ఏడు తెగుళ్లు ఇవి ఐగుప్తు నుండి కాదు ప్రపంచములో దేవుని వ్యతిరేకించె వారికి వస్తాయి. దేవుని ప్రజలను ఆయన కాపాడును


57


ఇశ్రాయేలీయులు భయంకరమైన తేగుళ్ల నుండి దేవుడు కృపతో విడిపించెను. అయితే తమ కనులారా ఐగుప్తీయులు భాదించబడటము చూసారు.


58

క్రీస్తు రెండవ రాకడకు ముందు దేవుని ప్రజలు ఏడు తేగుళ్లు ధ్రువికరింపబడుట చూడగలరు. ప్రపంచములో ఎన్నడు కలుగనంత ఆపద కలుగనని దానియేలు చెప్పాడు.


# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి





59


ఆ కాల మందు నీ జనుల పక్షమున నిలుచునట్టి మహా అధిపతియగు మిఖాయేలు వచ్చును.



60

నీ జనులు రాజ్యముగా కూడిన కాలము మొదలుకొని యీ కాలము వరకు ఎన్నటికిని కలుగనంత

ఆపదకలుగును.



61

అయితే నీ జనులలో గ్రంథము నందు దాఖలైన వారేవరో వారు తప్పించుకొందురు.


62

ఈ నిత్య సువార్త సర్వలోకమునకు ప్రకటింపబడవలెను. రెండవ దూత వర్తమానము బబులోను నుండి బయటకు రండి తప్పడు బోధనలు ప్రకారము ఆచరించు వారి నుండి బయటకురండి.



63

ఆ క్రూర మృగమునకు గాని దాని ప్రతిమకుగాని యెవడైనను నమస్కారము చేసి తన నొసటి యందేమి, చేతి మీద నేమి

ఆ ముద్రవేయించుకొనినయెడల



64

దేవుని ఉగ్రతపాత్రలో పోయబడిన దేవుని కోపమను మద్యమును వాడు త్రాగును.



65

చావు తప్పనివారికి భయంకరమైన హెచ్చరికలు బైబిలో ఇవ్వబడినవి వీరు దేవుని ఆజ్ఞలు లేక మానవ కల్పిత ఆజ్ఞలు ఎంచుకొంటారో వారికే వదలి వేయబడింది. దేవుని ఆజ్ఞలను ఉల్లిగించువారు, ఎవరైన క్రూరమృగము ముద్ర వేయించుకొనువారు, దేవుని కోపమను మద్యమును వారు త్రాగును.

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి


66

ఏది ఎప్పడు జరుగుతుందో, అప్పడు మానవ కోటికి తీర్పు గడియ ముగుస్తుంది·




67

అన్యాయము చేయువాడు ఇంకను అన్యాయము చేయనిమ్ము, అపవిత్రుడైనవాడు ఇంకను అపవిత్రుడుగానే యుండనిమ్ము



68

అపవిత్రుడైనవాడు ఇంకను అపవిత్రుడుగానేయుండనిమ్ము, నీతిమంతుడు ఇంకను నీతిమంతుడుగానే యుండనిమ్ము·


69


పరలోకములో క్రీస్తు ప్రభువు ప్రధాన యూజకుడిగా తన పని ముగించెను· నిత్యజీవము - నిత్య మరణమునకు ప్రతి క్రియలు తేబడెను· దేవుని కృపాద్వారము మూయబడెను· ఇప్పడు భూమి మీద నన్ను వారికి గొప్ప ఆపద రానైయున్నట్లు దానియేలు ప్రవచించెను·


70

వినండి, స్నేహితుడా తెగుళ్లు సంభవించినపుడు దేవుడు తన ప్రజలను కాపాడును· అంతము వరకు ప్రజలుంటారు,
ఇశ్రాయేలీయులను ఏవిధముగా బాధలు, కష్టములనుండి కాపాడియున్నడో ఆ విధముగా లోకాంతమున సంభవించు విపత్తు నుండి రక్షిస్తాడు·


71


దుర్మార్గులు దేవుని కోపమను మద్యమును త్రాగుదురు· ఈ ప్రపంచ చరిత్ర త్వరలోనే ముగియనైయున్నది· క్రీస్తు ప్రభువు రెండవ రాకడముందు తన ప్రజలను విడిపించనె యున్నాడు· ప్రకటనీయుడైన యోహాను తన దర్శనమందు రానైయున్న గొప్ప ఆపదను చూచియున్నాడు·



72

నేను ఆశ్చర్యమైన మరియొక గొప్ప సూచన పరలోక మందు చూచితిని·

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి




73

ఏడు తెగుళ్లు చేత పట్టుకొనియున్న యేడుగురు దూతలు, ఇవే కడవరి తెగుళ్లు వీటితో దేవుని కోపము సమాప్తమాయెను.




74

నేను గొప్ప స్వరమును ఆ యేడుగురు దేవదూతలతో చెప్పగా వింటిని.





75

మీరు పోయి దేవుని కోపముతో నిండిన ఆయేడు పాత్రలను భూమి మీద కుమ్మరించుడి.





76

దుర్మార్గుల మీద కుమ్మరింపబడు ఈ భయంకర తెగుళ్లు ఏమిటని నీవు అడుగవచ్చు? ఇది మంచి ప్రశ్న? మనము చదువునప్పుడు మీరు గుర్తిస్తారు. ఐగుప్తీయుల మీదకు వచ్చిన తెగుళ్లను పోలివుంటాయి. ప్రకటనీయుడైన యోహాను ఏమి చెప్పచున్నాడో చూద్దాము.





77

మొదటి దూత తన పాత్రను భూమి మీద కుమ్మరించెను.




78

ఆ క్రూరమృగము దాని ప్రతిమకు నమస్కారము చేయువారికి బాధకరమైన చెడ్డ పుండు పుట్టెను.




79

ఆ క్రూరమృగమునకు నమస్కారము చేయువారి మీద

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి



80

ఒకవేళ ఐగుప్తీయుల ఏడవ తెగుళ్ల వంటివి కావచ్చును· ఒకవేళ యోబునకు వచ్చిన చెడ్డ పుండు వంటిది కావచ్చును·



81

ఇటువంటి తెగుళ్ళు వస్తే పాఠశాలలు మూసివేస్తారు



82


కర్మాగారాలు, కొట్లు తెరువరు



83

ఈ తెగుళ్ళు సోకిన వారు

ఆసుపత్రులకు చికిత్స కొరకు వేలకొలది వస్తారు· డాక్టర్లు, నర్సులు ఇట్టి జబ్బుతో బాధపడతారు· ఇట్టి తెగుళ్ళతో బాధపడే సమయంలో వెరొక విపత్తు సంభవిస్తుంది·




84

రెండవ దూత తన పాత్రను సముద్రములో కుమ్మరింపగా సముద్రము పీనుగరక్తము వంటిదాయెను· అందున్న జీవజంతువులన్నియు



85

ఎంత భయంకరమైన దృశ్యము సముద్రములో నున్న జీవ జంతువులు ప్రజలు సముద్రములో ప్రయాణించువారు తీరమునకు వచ్చునపుడు వెరొక తెగుళ్ళు ప్రారంభమగును·




86


మూడవ దూత తన పాత్రను నదులలోను జలధారులలోను కుమ్మరింపగా అవి రక్తమాయేను·



87

ఆలోచించండి, ఒక వ్యక్తి నీరు త్రాగుటకు సిద్ధపడినపుడు నీరుకు బదులుగా రక్తము ఇవ్వబడును· ఎంత భయంకరమైన పరిస్థితి· ఈ భయంకరమైన ఏడు తెగుళ్ళు దేవుడు నీతిని జరిగించువాడు· దేవదూతలు ఏమి చెప్పచున్నారో?

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి



88

ప్రభు నీవు నీతిమంతుడవు. ఇంతవరకు మమ్ములను తీర్పు తీర్చినావు




89

పరిశుద్ధుల రక్తమును, ప్రవక్తల రక్తమును వారు కార్చియున్నారు.




90

వారి రక్తమును త్రాగనిచ్చితివి. దుర్మార్గులు దాహముతో ఉన్నప్పుడు వారు త్రాగుటకు రక్తము తప్ప నీరు లేకపోయెను. నీతిగా నడుచువారికి నీ వాగ్దానములు నెరవేరెను.



91

అతనికి ఆహారము దొరుకును. అతని నీళ్లు అతనికి శాశ్వతముగా ఉండును.



92

నాలుగవ దూత తన పాత్రను సూర్యుని మీద కుమ్మరింపగా మనుష్యులు అగ్నితో కాల్చుటకు సూర్యునికి అధికారము ఇయ్యబడెను.



93

కాగా మనుష్యులు తీవ్రమైన వేడిమితో కాలిపోయి, యీ తెగుళ్లు మీద అధికారము గల దేవుని నామమును దూషించిరి.




94

దేవుని నామమున దూషించిరి గాని మారు మనస్సు పొందలేదు.

ప్రకటన 16 : 8, 9


ఐదవ దూత తన పాత్రను ఆ క్రూరమృగము యొక్క సింహాసనము మీద కుమ్మరించెను.

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి




95

ఐదవ దూత తన పాత్రను ఆ క్రూరమృగము యొక్క సింహాసనము మీద కుమ్మరింపగా దాని రాజ్యము చీకటి కమ్మెను.




96

తమకు కలిగిన వేదనను బట్టి తమ నాలుకలు కరచుకొనుచుండిరి



97

వారికి కలిగిన వేదనలను బట్టి పుండ్లను బట్టియు పరలోకమందున్న దేవుని దూషించిరి.



98

తమ క్రియలను మాని మారు మనస్సు పొందినవారు కారు
ప్రకటన 16 : 11



99

మనం చదివిన వాక్యములో ఈ తెగుళ్ల ప్రపంచమంతట రావు ఒకరికి ఒక విధముగా మరికొందరికి వేరే విధమైన తెగుళ్లు వస్తాయి. ఐదవ తెగులు ఒకరు భాదింప బడుచుండగా వేరొకరు మొదటి తెగుల్లతో బాధింపబడ్డారు.


ఆరవ తెగులు వచ్చునప్పడు

ఆ మహాగొప్ప యుద్ధము హర్‌మెగిద్దోనులో జరుగును.



100

ఆరవ దూత తన పాత్ర యూఫ్రటీసు మహానది మీద కుమ్మరించెను



101

తూర్పు నుండి వచ్చు రాజులకు మార్గము సిద్ధపరచబడునట్లు దాని నీళ్లు యెండిపోయెను.

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి




102

ఆ ఘట సర్పము నోట నుండి మూడు కప్పల వంటి మూడు అపవిత్రాత్మలు బయలు వెడలెను.




103

క్రూరమృగము నోట నుండి అబద్ధ ప్రవక్త నోట నుండి




104

ఇవి సూచనలు చేయునట్టి దయ్యముల ఆత్మలే



105


జరుగు యుద్ధమునకు లోకమంతట ఉన్న రాజులను ప్రోగుచేయుటకు బయలువెళ్లెను
.



106

దేవుని మహాదినమున జరుగు యుద్ధమునకు లోకమంతట ఉన్న రాజులను ప్రోగుచేయును ఈ విధంగా చెప్పుచున్నది.

ప్రకటన 16 : 12-14 మరియు ప్రకటన 16 : 16



107


యోహాను వ్రాస్తున్నాడు :

హెబ్రీ భాషలో హర్‌మెగిద్దోను చోటుకువారిని ప్రోగుచేయును. ప్రపంచమంత ఈ యుద్ధములో పాలుపొందెదరు.



108

పరలోకము తెరువబడి యుండుట చూచితిని. తెల్ల గుఱ్ఱము ఒకటి కనబడెను.



109

దాని మీద కూర్చుండి యున్నవాడు నమ్మకమైనవాడును, సత్యవంతుడును, ఆయన నీతినిబట్టి విమర్శ చేయుచు యుద్ధము జరిగించుచున్నాడు.

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి



110

పరలోకమందున్న సేనలు శుభ్రమైన తెల్లని నారబట్టలు ధరించుకొని తెల్లని గుఱ్ఱములెక్కి ఆయనను వెంబడించిరి.



111

జనములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడి గల ఖడ్గము బయలు వెడలుచున్నది.



112

సర్వాధికారియగు దేవుని తీక్షమైన ఉగ్రత అను మద్యపు తొట్టి త్రొక్కును.



113

ఏడవదూత తన పాత్ర వాయు మండల మీద కుమ్మరింపగా గొప్ప స్వరము గర్బాలయములో ఉన్న సింహాసనము నుండి వచ్చెను.



114

సింహాసనము నుండి ఈ విధముగా చెప్పెను సమాప్తమైనది



115

అప్పడు మెరుపులు ధ్వనులును ఉరుములును పుట్టెను, పెద్ద భూకంపమును కలిగెను.



116

ప్రతి ద్వీపము పారిపోయెను. పర్వతములు కనబడలేదు.



117

మరియు అయిదేసి మణుగుల

పెద్ద వడగండ్లు ఆకాశము నుండి మనుష్యుల మీద పడెను.

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి



118

తెగుళ్లు వడగండ్లు దెబ్బ మిక్కిలి గొప్పదైనందున మనుష్యులు ఆ దెబ్బను బట్టి దేవుని దూషించిరి.

ప్రకటన 16 : 17-18, 20, 21


119

చాలా మంది విద్యావేత్తలు చెప్పేది ఏమంటే ఒక తలాంతు అనగా 57 పౌనులు భరువు వడగండ్లు వరము గొప్ప నష్టమును తెచ్చును. ఆ కష్టమును వారు ఊహించలేరు.


120

దేవునిని దిక్కరించే ఈ ప్రపంచమునకు బైబిలు చెప్పుచున్నది. ప్రభువు తానే పరలోక సైన్యముతో వచ్చి యుద్ధమును అడ్డగించి తన ప్రజలను విడిపించును.


121

ఒకవేళ నీవు అడగవచ్చు ఈ తెగుళ్లు కుమ్మరించబడునప్పడు ఏవిధముగా దేవుడు మనకు కాపుదల ఇవ్వగలడని, దానికి ఒకేమార్గము కలదు.


122

మీరు చూడండి ఇశ్రాయేలీయులను దేవుడు ఐగుప్తునుండి విడుదల చేసినప్పడు ఎవరైతే గొఱ్ఱెపిల్ల రక్తమును తమ ద్వారములకు పూసిరో ఆ తెగుళ్లు నుండి కాపాడెను . వినాశము మద్య వారికి కాపుదల దయ చేసెను. ఎవ్వరైతే దేవుని కట్టడాలను, చట్టములకు విదేయులైన వారికి సహాయము చేయుటకు కావలసిన పద్దతులిస్తాడు.



123

గొఱ్ఱెపిల్ల రక్తము ద్వార పాప క్షమాపణ గలదని నమ్మిన వారిధికి ఏ తెగుళ్లు రాకుండ కాపాడును.


124

మనము దేవుని పక్షమున ఉండాలా లేక సాతాను పక్షమున ఉండాలనే తీర్మానము మనము చేసుకోవాలి. అంతిమ గడియ సమీపించియున్నది త్వరలోనె ద్వారము మూయబడుతుంది. నీవు దేవుని పక్షమునున్న వాడివైతే క్రీస్తు రక్తము ద్వార కాపాడబడుతావు. విచారకరమైన మాటలు ప్రజలు ఏమి పలుకుదురో యిర్మియా 8 : 20 లో ఉన్నది.

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి



125

కోత కాలము గతించియున్నది. గ్రీష్మకాలము జరిగిపోయెను మనము రక్షణ నొందకయేయున్నాము.


126

ఒక కథ చెప్పబడింది.
ఆస్ట్రేలియా దేశములో పనికి మాలిన సామానుతో ఒక చిన్న గుడిసె అడవి తీరాన కట్టాడు. ఆ చిన్న గుడిసెలో ఒక కట్టెలు కొట్టుకొనేవారు నివసిస్తున్నాడు. ఒక రోజున పని నుండి ఇంటికి తిరిగి వచ్చాడు.


127

తన ఇల్లు కాలిపోయి కుప్పలాపడి యుండుట తాను ఎంతగానో విచారించాడు చెక్కలు, వంట పాత్రలు, కాలి బూడిదై పోయాయి. తన పాత కోళ్లగూడు వద్దకు వచ్చాడు.


128

అక్కడ కుప్ప, కుప్పలుగా బూడిద వున్నది. పాత వైర్లు కాలిపోయాయి, కాలుతో బూడిదె కుప్పను తన్నాడు. కోడి ఈకలుతో కప్పబడిన కుప్పను చూసాడు ఏమి జరిగివుంటుంది?


129

వెంటనే చిన్న, చిన్న కోడిపిల్లలు బయటకు వచ్చాయి. తల్లి రెక్కల క్రింద జాగ్రత్తగా వుండి, బ్రతికి బయటకు వచ్చాయి. బైబిలు చక్కని అర్ధవంతమైన బాషలో వ్రాయబడింది. తేగుళ్లు వచ్చునపుడు ప్రతివారిని రక్షించుటకు దేవుడు సిద్ధ ముగానున్నాడు.



130

మహోన్నతుని చాటున నివసించువాడే సర్వశక్తుని నీడును విశ్రమించువాడు.



131

సర్వశక్తుని నీడను
విశ్రమించువాడు.


# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి



132

ఆయన తన రెక్కలతో నిన్ను కప్పును· ఆయన రెక్కల క్రింద నీకు ఆశ్రయము కలుగును·

---




133

ఆయన సత్యము, కేడెమును డాలునైయున్నది·

కీర్తనలు 91 :1,4 ఆయనను వెంబడించే వారికి ఆయన అభయము ఇచ్చును·


---



134

రాత్రివేళ కలుగు భయమునకైనను పగటివేళ ఎగురు బాణమునకైనను భయపడకుందువు·


---



135

చీకటిలో సంచరించు తెగులునకైనను మధ్యాహ్నమందు పాడుచేయు రోమగమునకైనను నీవు భయపడకుందువు·


---



136

నీ ప్రక్కన వేయి మంది పడినను నీ కుడి ప్రక్కన పదివేల మంది కూలినను అపాయము నీ యొద్దకురాదు·


---



137

నీవు నన్ను కన్ను లారా చూచుచుండగా భక్తిహీనులకు ప్రతి ఫలము కలుగును·

---



138

యెహోవా నీవే నా ఆశ్రయము అని నీవు మహోన్నతుడైన దేవుని నీకు నివాస స్థలముగా చేసికొనియున్నావు·

---



139

నీకు అపాయమేమియు రాదు ఏ తెగులును నీ గుడారమును సమీపంచదు·

# 23 - రానున్న కష్టాలనుండి విముక్తి



140

ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును.
కీర్తనలు 91 : 5-11



141

ఇంత ఆదరణ కన్న వేరే కారణము ఏమిలేదు. తెగుళ్ళు సంభవించినపుడు ఆయన రెక్కల క్రింద ఆశ్రయము నీకు అవసరము లేదా? ఈ భూలోకంలో ఆశ్రయము నీవు ఎక్కడ పొందలేవు. నీ పరలోకపు తండ్రి నిన్ను నీప్రాణమునకు ఏ అపాయము కలగకుండ నిన్ను కాపాడును.


142

నీ జీవితము ఆయనకు సమర్పిస్తే కోడి తన పిల్లలను తన రెక్కల క్రింద కాపాడునట్లు నిన్ను కూడ ఆయన కాపాడును.
తీర్మానము నీది. నీవు దేవునికి తీర్మానము చేసుకొంటావని నేను నమ్ముచున్నాను.
అట్లయితే నిత్యజీవము పొందువరకు
ఆయన నీతోనే ఉంటాడు. ఈ నిర్ణయం ఆయన చేయడు. నీవు ఆ నిర్ణయం చేయాలి ఇక ఆలస్యం చేయవద్దు. ఇప్పుడే ఆ నిర్ణయం చేసుకో.

# 24 - పాపపు సంకెళ్ళు



1

ఇక సాతనుడు శోధించలేడు.


2

ఉత్తర సముద్ర తీరము పరిశోధించుట ఒక గుంపు చలిలో బయలు దేరి ఏమి ఫలింపని దివికి వెళ్ళారు. వీరు తీసుకొని వెళ్లిన ఆహారమంత అయిపోయింది. ఉష్ణగ్రత తగ్గి వణికించు చలి ఆవరించేంది. మంచుగడ్డలతో ఆ ప్రాంతమంత పేరుకు పోయింది. వారు ఇక మనము బ్రతుకుట అసాధ్యమని ఆశవదులుకొన్నారు.


3

చనిపోవుచు ఒక పరిశోధకుడు చిన్న పొగ గమనించాడు. వారిదగ్గరున్న రేడియో సిగ్నలుతో అక్కడ వారితో మాట్లాడారు. వారు సహాయము చేయుటకు బయలుదేరారు ఆ చిన్న పొగ గుర్తించి నపుడు వారి ప్రాణాలు తిరిగి లేచి వచ్చినట్లు బలము పొందారు. వారుపడిన నరక యాతన నుండి బయట పడే మార్గము దొరికింది. వారి కొరకు స్టీమరు పడవ వచ్చి వీరందరిని తమ ఇండ్లకు తీసుకొని వెళతారు, చివరకు గృహము చేరారు.



4

బైబిలు చివర పుస్తకము ప్రకటనలో నీ సహాయము దగ్గరలోనే వున్నది నీవు విడిపింప బడుదువు. చాలా కాలముగా నున్న పాపపు గుండె బరువు పోయింది. సాతాను బంధించబడి మనకు విడుదల గలగుతుంది. మనకు స్వేచ్ఛ, సాతానుకు బంధన మనము మధ్యాకాశములో ఆయనను కలుసుకొంటాము. సాతాను గొలుసులతో బంధించబడును. మేలు చేసిన వారికి జీవపు నారుత్థానము కీడు చేసిన వారికి తీర్పు పునరుత్థానము.



5

నాడు నేడు చేసిన నేరములకు జడ్జిగారు తీర్పుతీర్చిరి. కొందరకు జైలు శిక్ష, కొందరకు జీవిత ఖైదికి అప్పగిస్తారు. కొంత మందిలో 3 లేక 4 గురికి జీవిత ఖైదివేస్తారు. కొన్నిసార్లు 99 సంవత్సరాలు శిక్ష విధిస్తారు. నేరస్తుడు పని వివరణ చేసినను బ్రతికున్నంత కాలము శిక్ష అనుభవించాల్సిందే.


6

జడ్జి తీర్పు చేయువారు ఎవ్వరైనను గొప్ప, పేద అను బేదము లేకుండ వారుచేసిన భయంకరమైన నేరములకు శిక్ష విధించెదరు.

# 24 - పాపపు సంకెళ్ళు



7

ఆ సమయము త్వరలో రానైయున్నదని గుర్తిస్తున్నావా? ఆ నేరస్థునికి వెయ్యి సంవత్సరములు భంధించుటకు త్వరలోనే ఆయన వచ్చును.



8

ప్రకటన 20 : 1 - 3

బైబిలు నుండి ఈ మటలు వినండి పెద్ద సంకెళ్ళను చేతపట్టుకొని ఆగాధము యొక్క తాళపు చెవిగల యొక దేవదూత పరలోకము నుండి దిగివచ్చుట చూచితిని.



9

అతడు ఆదిసర్పము అనగా అపవాదము సాతానును అను ఆఘట సర్పమును పట్టుకొని వెయ్యి సంవత్సరములు వానిని బంధించి ఆగాధములో పడవేసెను.



10

ఇక జనములను మోసపరచ కుండునట్లు అగాధమును మూసి దానికి ముద్రవేసెను.



11

ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు ఇక జనములను మోస పరచుకుండునట్లు చేసెను



12

అటు పిమ్మట వాడు కొంచెము కాలము విడిచి పెట్టబడవలెను.

ప్రకటన 20 : 1 - 3


13


ఈ ప్రపంచములో పేరుగాంచిన నేరస్థుడు భూమిమీద పాపము తేచ్చినవా ? విని ఏవిధముగా పరిష్కారము చేయవలెనో ఆ దేవునికి తెలుసు ఆ సమయము త్వరలోనె వస్తుంది సాతానుడు వెయ్యిఏండ్లు భయంకరమేనా, పాడుపడిన భూమిమీద బంధించబడతాడు.

ఈ కాలము మిలినియముగా గుర్తించగలము.




14

మిల్లీనియము సంవత్సరము అంటే ఏమిటి?



15

ఈ వెయ్యి సంవత్సరములు ఒక మిలీనియమముగా పిలువబడుచున్నది· మిలీనీయము అను లాటిన్ పిదమునకు అర్థము· మిల్లి అంటే ఒకవెయ్యి మరియి అనమ్ అంటే సంవత్సరము·


16

ప్రవచనములో సాతానుడు బంధించపడు సమయము·




17

వెయ్యి సంవత్సరములైన తరువాత విడిపింపిబడును· అయిన తానలో మార్పు రాలేదు· వెయ్యి సంవత్సరముల ప్రవచనము అర్థము చేసుకొనుట ఎప్పడు ప్రారంభమైనది· ఎక్కడ అంతమగును మద్యకాలము ఏమి సంభవించునో పరిశీలన చేయాలి·




18

మొదటి ఈ వాక్యములు మనము అర్థము చేసుకొవాలి·
మిల్లీనియములో రెండు పునరుత్థానములు గలవు·



19


వేయేండ్ల ప్రారంభ కాలములో పునరుత్థానము·



20

నిత్య నరక దండనమునకు చివరి పునరుత్థానము


# 24 - పాపపు సంకెళ్ళు



21

**యోహాను 5 : 25**

ఒకరోజు క్రీస్తు ప్రభు తన శిష్యులకు మరణము గూర్చి చెప్పినపుడు మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఆ గడియ ఇప్పుడే వచ్చియున్నది.




22

మృతులు దేవుని కుమారుని శబ్దము విను గడియ వచ్చుచున్నది దానిని వినువారు జీవింతురు.

**యోహాను 5 : 25**

చనిపోయిన వారు ఆయన స్వరము విని జీవించెదరు. అది చనిపోయిన వారందరు లేతురు. ఈ విషయము మీకు ఆశ్చర్యము కలుగును. చనిపోయిన నీతిమంతులు మాత్రము లేపబడుదురని మీరు తలించారు క్రీస్తు ప్రభు ఈ విషయము వివరంగా అదే అధ్యాయంలో 28, 29 వచనాలలో వ్రాయబడింది.



23

**యోహాను 5 : 28, 29**

దీనికి ఆశ్చర్యము పడకుడి ఒక కాలము వచ్చుచున్నది ఆ కాలమున సమాధులలో నున్న వారందరు

ఆయన శబ్ధము వినెదరు.



24

మేలు చేసిన వారు జీవ పునరుత్థానమునకు బయటకు వచ్చెదరు.



25

కీడు చేసిన వారు తీర్పు పునరుత్థానమునకును బయటకు వచ్చెదరు.

**యోహాను 5 : 28, 29**



26

రెండు పునరుత్థానములు గమనించండి మొదటి పునరుత్థానము మేలు చేసిన వారు రెండవ పునరుత్థానము కీడు చేసిన వారు.


27


మొదటి పునరుత్థానములో ఉన్న వారి విషయము బైబిలు ఏమి చెపుతుంది.



28

ప్రకటన 2౦ : 5

ఇదియే మొదటి పునరుత్థానము



29

ఈ మొదటి పునరుత్థానములో పాలు గలవారు ధన్యులు పరిశుద్ధులునై యుందురు. ఇట్టి వారిమీద రెండవ మరణమునకు  అధికారము లేదు.




30

వీరు దేవునికిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతో కూడ వెయ్యి సంవత్సరము రాజ్యము చేయుదురు.

ప్రకటన 2౦ : 5


31


దీనినుద్దేషించి  పౌలు థెస్సలోనికయులు లో వ్రాసాడు గమనించండి ఏవిధముగా క్రీస్తు ప్రచం రెండవ రాకడ గూర్చి విషదీకరించాడు.



32

థెస్సలోనికయులు 4 : 16, 17

ఆర్భాటముతోను ప్రధానదూత శబ్దముతోను దేవుని భూర తోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును.




33

దేవుని బూరతో మృతులైన వారు మొదట లేతురు.



34

ఆ మీదట సజీవులమై నిలిచి యుండు మనము ఆకాశమండలమునకు మేఘముల మీదకొనిపో బడుదుము.



35

మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము.


16, 17 వచనములు

# 24 - పాపపు సంకెళ్ళు



36

పునరుత్థానము గూర్చి ఎంత గొప్ప వివరణ క్రీస్తు నందు మృతిపొందిన వారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ఆకాశమండలమునకు మేఘములు మీద కొనిపోడడుదురు.





37

క్రీస్తు ప్రభుచేసిన వాగ్ధానము ఆ దినమందు నెరవేరును.
నాయందు విశ్వాసముంచు వాడు చనిపోయినను బ్రదుకును.



38

అవును చనిపోయిన నీతిమంతులు క్రీస్తు ప్రభు రెండవ సారి వచ్చునపుడు లేతురు.





39

యోషయా 26 : 19
సంతోష కరమున విషయము యెషయా వర్ణిస్తున్నాడు. మట్టిలో పడి యున్న వారు మెల్కొని పాడుడి ఎంత ఘనమైన దినమది.




40

చనిపోయిన చిన్న బిడ్డలు తమ తల్లులతో ఏకమవుదురు.
భార్య భర్తలు తిరిగి కలుసుకొందురు. కుమారులు కుమార్తెలు వారి తండ్రిని తల్లిని కలుసుకొందురు. ఎంత చూడ చక్కని దృశ్యమిది.




41

యోహాను 14 : 2
చాలా కాలము క్రిందట చేసిన వాగ్ధానము నెరవెరనైయున్నది. నేను వెళ్ళి మీకు స్థలము సిద్దరచ వెళ్ళుచున్నాను.




42


నేను వెళ్ళి మీకు స్థలమును సిద్ద పరచిన యెడల నేనుండు స్థలములో మీరు ఉండులాగున మరల వచ్చి నాయొద్దకు నుండుటకు మిమ్ములను తీసుకొని పోవుదును
.




43

నేనుండు స్థలములో మీరు ఉండుటకు
యెహాను 14 : 2, 3
రక్షించబడిన వారు ఇక్కడ వెయ్యి సంవత్సరములు గడిపెదరు.


# 24 - పాపపు సంకెళ్ళు



44

ప్రకటన 20 : 6

ఇచ్చట మనము ఏల చేయుదుము యోహాను చెప్పుచున్నాడు. మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులు వీరి మీద రెండవ మరణమునకు అధికారము లేదు.



45

అయితే వీరు దేవునికి క్రీస్తుకును యాజకులై క్రీస్తుతో కూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు. క్రీస్తుతో ఆయన అనుచరులతో సహవాసము కలిగి యుండుట ఎంత మనోహరము. ఈ వెయ్యి సంవత్సరాల కాలము వారేమి చేయనై యున్నారో తెలుసు కుందాము.



46

ప్రకటన 20 : 4


నేను సింహాసనములను చూచితిని వాటి మీద ఆసీనులై యుండువారికి విమర్శచేయుటకు అధికారము ఇయ్యబడెను. జ్ఞాన సంభూతుడు, శక్తివంతుడైన దేవుడు అల్పులైన స్త్రీ-పురుషులు రక్షింపబడని వారికి, పడిపోయిన దూతలకు తీర్పు తీర్చుటకు ఈ గొప్ప కార్యము వారికి అప్పజెప్పి యున్నాడు.



47

1 కొరింథీ 6 : 2, 3


పౌలు వాఖ్యానము : పరిశుద్ధులు లోకమునకు తీర్పు తీర్చుదురని మీరెరుగరా?



48

మనము దేవదూతలకు తీర్పుతీర్చుదమని మీరెరుగరా?

1 కొరింథీ 6 : 2, 3


49

దేవుడు నీతి, న్యాయము గలవాడు సాతానుడు వెయ్యి సంవత్సరములు బంధింపబడును అతడు దేవుడు అన్యాయస్థుడు, అన్యాయపు తీర్పు తీరుస్తున్నట్లు ఆరోపిస్తాడు. ప్రపంచ యావత్తు వెయ్యి సంవత్సరములు నెమ్మదితో నుండును. మనం ఎందుచేత దుర్మార్గులను, చెడ్డ దూతలకు తీర్పు తీరుస్తాము. వీరు క్రీస్తు రాకమునుపే తీర్పు పొందరా?


# 24 - పాపపు సంకెళ్ళు


50

నీవు ఒకరు పరలోకంలో తప్పక ఉంటారన్న నమ్మకంతో ఉన్నప్పడు అతను అక్కడ లేకుంటే నీవు ఏ విధంగా స్పందిస్తావు? ఏ విధంగా నీవు దేవుని న్యాయతీర్పును ప్రశ్నింపగలవు.


51

వెయ్యేండ్ల కాలమందు, తప్పిపోయిన వారి పేర్లు గ్రంథములు తెరువబడును. మనము చేసిన అతి రహస్యమైన పాపములు మనస్సునందు దాగివున్న ప్రతి విషయము బట్టబయలగును. దేవుని న్యాయ విమర్శ ప్రేమ గలదని రుజువగును.



52

ప్రకటన 16 : 7

గ్రంథములు పరిశీలన అనంతరము. అవును ప్రభువు, దేవా, సర్వాధికారి, నీ తీర్పులు సత్యములును, న్యాయములైయున్నవి అని అందురు.


53

క్రీస్తు ప్రభు వచ్చువరకు రక్షణ భాగ్యమున అంగీకరించనివారు ఏమవుదురు? ప్రకటన 19 అధ్యాయములో ప్రభు వచ్చు పర్యము క్రీస్తునంగీకరింపని వారికి ఈ విధముగా వ్రాయబడినది.



54

ప్రకటన 19 : 21

కడమవారు వచ్చిన ఖడ్గముచేత వధింపబడిరి.



55

గుఱ్ఱము మీద కూర్చున్న వారి నోట నుండి వచ్చిన ఖడ్గము

పకటన 19 : 21


56

క్రీస్తు ప్రభువు పరిశుద్ధ దూతలతోను మహిమ ప్రభావముతో వచ్చునప్పడు తప్పిపోయినవారు ఆయన యెదుట నిలువలేరు.


57

క్రీస్తు సమాధి యొద్దకు ఒక దూత వచ్చినప్పడు రోమా సిపాయిలు నిలువలేక చచ్చినవారివలె ఉండిరి.



58

యిర్మీయా 25 : 33

బైబిలు చెప్పుచున్నది ఆ దినము యెహోవా చేత హతులైన వారు ఈ దేశము యొక్క యీ దిశ నుండి ఆ దిశ వరకు కనబడుదురు.



59


ఎవరును వారిని గూర్చి అడగజాలరు, వారిని సమకూర్చరు పాతిపెట్టరు, పెంట వలె వారి శవములు నేల మీద పడియుండును.


60

క్రీస్తు ప్రభువు రెండవసారి వచ్చునప్పడు నీతి మరియు పునరుత్థానులై మార్పుచెందబడి ఆయనను ఎదుర్కొనుటకు మేఘముల మీద కొనిపోబడుదురు.


61


రక్షింపబడనివారు ఆయన మహిమ ప్రభావములతో వధింపబడుదురు, ఆ ఖడ్గము ఆయన నోటనుండి బయలు వెడలును రక్షింపబడినవారు ఇంకా సమాధులలోనే వుందురాయని ఒకరు వేయు ప్రశ్న జవాబు ప్రకటన 20వ అధ్యాయము 5వ వచనములో నున్నది.



62

ప్రకటన 20 : 5

ఆ వెయ్యి సంవత్సరములు గడుచువరకు కడమ మృతులు బ్రతుకలేదు.


63

ఛాయాచిత్రముగా క్రీస్తు ప్రభు వచ్చునపుడు ఏమి జరుగునో ప్రదర్శింపబడును. పెద్ద చాయా చిత్రముగా ప్రదర్శింపబడును.


64


క్రీస్తు వచ్చునపుడు ఈ సంభవములు జరుగును.

# 24 - పాపపు సంకెళ్ళు


65


1· క్రీస్తు తన పరిశుద్ధ దూతలతో తిరిగి వచ్చును·

మత్తయి 25 : 31


66


2· క్రీస్తు నందు మృతులైనవారు మొదట లేతురు·

1 థెస్సలోనికయ 4 : 16


67

రక్షింపబడిన సజీవులు ప్రభువును ఎదుర్కొనుటకు మేఘముల మీద కొనిపోబడుదురు

·


68

రక్షింపబడినవారు ఆయనతో పరలోక గృహము వెళ్లి ఆయనతో అచ్చట వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు·

ప్రకటన 20 : 4


69

రక్షింపబడనివారు ఆయనను మహిమ ప్రభావములు చూడలేక చనిపోవుదురు·

యిర్మీయ 25 : 33


70

చనిపోయిన దుర్మార్గులు వెయ్యి సంవత్సరములు గడుచువరకు వారు బ్రతుకలేదు·

యిర్మీయ 20: 5


71

ఎవ్వరిని మోసపరుచుటకు

నశింపచేయుటకు అవకాశము లేక వెయ్యి సంవత్సరములు బంధించబడెను·


72

నీతిమంతులు పరలోకములో ఉందురు· దుర్మార్గులు అందరు చనిపోయారు, ఎటు, ఎక్కడ చూసిన శూన్యము కన్పిస్తుంది·


73

భూమంతా సాతాను చెరసాలగా మారుతుంది. సాతానుడు బంధించబడి వెయ్యి సంవత్సరములు అగాధములో పడవేయబడును. ఏ విధముగా బంధించబడ్డాడు? ఎవ్వరిని మోసపర్చుటకు అవకాశము లేక ఒంటరిగా వెయ్యి సంవత్సరములు బంధించబడును.


74

ఎవరైతే భూమిపై సాతానుని అనుసరించి జీవించుదురో అట్టి వారు ప్రభువు రాకడ సమయమందు మరణముచే మెత్తబడెదరు లేక వెయ్యేండ్ల పరిపాలన ముగియు వరకు సమాధులలోనే ఉందురు.


75

రక్షించబడిన వారందరూ క్రీస్తుతో వెయ్యేండ్లు ఉందురు.


76

సాతానుడు తన అనుచరులు 6,000 సంవత్సరముల శోధించి తప్పదారి పట్టించెను .


77

ఈ భూమి సాతానుకు చెరసాల యగును. ఈ ప్రపంచాన్ని అతడు ఏ రీతిగా పరిపాలించగలడో చూపాలని, ఆదాము, హవ్వలను మోసపుచ్చి ఆ అధికారమును, వశపర్చుకొనెను. అయితే యిపుడు ప్రతి ఒక్కరు సాతానుడు ఎటువంటి పరిపాలకుడో చూడగలరు.



78

ప్రకటన 20 : 3

ప్రకటన 20 : 3లో వ్రాయబడిన వాక్యమును జ్ఞాపకముంచుకొనుము, మరియు వానిని బంధించి అగాధములో పడవేసి, ఆ అగాధమును మూసి దానికి ముద్ర వేసెను .



79


వెయ్యేండ్ల పరిపాలన పనిపూర్తియగు వరకు అపవాది జనులను మోసగించలేడు.

## 24 - పాపపు సంకెళ్లు



80

అటు పిమ్మట కొంతకాలము వరకు అతడు విడువబడును.
ఆదిమ పరిశుద్ధ గ్రంథపు మాటల్లలో అగాధమైన గుంట అనగా నరకమే. పాత నిబంధనలో కూడా దేవుడు ఈ అందమైన ప్రపంచాన్ని సృజించక మునుపు ఉన్న దుర్భరమైన స్థితిని వివరించడానికి ఇదే మాట వాడెను.



81

**యిర్మీయా 4 : 23**
ఇదే పదము యిర్మీయా గ్రంథములో వాడబడెను. నేను భూమిని చూడగా, అది నిరాకారముగాను, శూన్యముగాను ఉండెను. ఆకాశము తట్టుచూడగా, అచ్చట వెలుగు లేక పోయెను.
**యిర్మీయా 4 : 23**




82

అవును, ఈ ప్రపంచమే ఒక నరకము లేక అగాధమైన గుంట. అది ఒక చీకటి స్థలము. యిర్మీయా ఈ సమయంలో భూమిని గూర్చి ఏమి చెబుతున్నాడో ఇప్పడు గమనించండి.



83

**యిర్మీయా 4 : 24, 25**
పర్వతములను? చూడగా అవి కంపించుచున్నవి. కొండలన్నియు కదులుచున్నవి.



84

నేను చూడగా, నరుడొకడును లేక పోయెను, ఆకాశ పక్షులన్నియు ఎగిరిపోయెను.
**యిర్మీయా 4 : 24, 25**
నరుడొక్కడైనను లేడని చెప్పబడుట నీవు గమనించగలవు.



85

**యిర్మీయా 4 : 26**
యిర్మీయా మరలా అంటున్నాడు, నేను చూచుచుండగా ఫలవంతమైన భూమి ఎడారి ఆయెను.



86

మరియు అందులోని పట్టణములన్నియు, యెహోవా కోపాగ్నికి నిలువలేక ఆయన ఎదుట ఉండకుండా పడగొట్టబడియుండెను.


87


1000 సంవత్సరాలు శూన్యంగా గడుపుతు ఒక భయంకర స్థితి యని నీవు చెప్పలేవా? దేవునిపై తిరుగుబాటు చేసినందు వలన కలిగిన స్థితిని బట్టి గాడాంధకారములో  ఒంటరిగా భూమిపై తిరుగుట తప్ప సాతాను, అతని చెడ్డ దూతలు చేయుటకేమియు లేదు.


88

వెయ్యేండ్ల కాలములో జరుగబోవు సంభవాలను ఒకసారి పునర్విమర్శన చేసుకుందాము.


89


1. ఈ భూమి నిర్మానుష్యముగాను మరియు నాశనకరముగాను ఉండెను.


90


2. ప్రభువు రాకడ యందలి, కాంతి ప్రకాశము వలన, రక్షింపబడని వారందరూ చంపబడి మరణించెదరు.


91

3. రక్షింపబడిన వారందరూ ప్రభువైన క్రీస్తుతో పరలోకము నందు రాజ్యపాలనము చేయుదురు.


92

4. తన యొక్క తిరుగుబాట్లు ప్రతిబింభించునట్లు, నిర్మానుష్యమైన ఈ భూగోళము మీదసాతానుడు బంధించబడెను.


93

సాతానుడు మార్పుచెందగలడా? తిరుగుబాటు చేయుటకై అతడు నడిపించిన దూతల పరిస్థితి ఏమిటి?  వారు సాతానుని మరలా అనుసరించుదురా లేక యిపుడు క్రీస్తుని వెంబడించుదురా? దేవుడు తన కాలమానములో వెయ్యేండ్ల కాలము చేర్చుటకు కారణమేమనగా ఒకవేళ సాతానుడు, అతని దూతలు దేవుని అనుసరించడానికి మరొక అవకాశము కల్పించుటను ప్రపంచానికి రుజువు చేయ తలంచెను.

24 - పాపపు సంకెళ్ళు

## 24 - పాపపు సంకెళ్ళు



94

వారికి అంగీకరించుటకు వెయ్యి అవకాశములున్నను, వారు రక్షణ ప్రణాళికను తిరస్కరించుదురు.



95

వారి ఎంపికను గూర్చి పరిశుద్ధ గ్రంథము ఏమని చెబుతున్నది?




96

ప్రకటన 20 : 7, 8


ప్రకటన 20 : 7, 8 లో సమాధానము యివ్వబడినది.

వెయ్యి సంవత్సరములు గడిచిన తరువాత సాతాను తానున్న చెరలో నుండి విడిపింపబడును.




97

భూమి నలుదిశల యందుండు జనములను మోసపరచుటకై వాడు బయలుదేరును.




98

లెక్కకు సముద్రపు ఇసుకవలెనున్న వారిని యుద్ధమునకు ప్రోగుచేయుటకై

ప్రకటన 20 : 8

బహుశా మీరు విస్మయమొందవచ్చును ఎచ్చట నుండి ఈ ప్రజలు వచ్చుదురో ఎవరు యుద్ధమందు పాల్గొందురోయని




99

ప్రకటన 20 : 5

ప్రకటన 20 : 5 లో చదవబడిన వాక్యమును జ్ఞాపకముంచుకొనుడి. ఆ వెయ్యి సంవత్సరములు గడుచు వరకు కడమ మృతులు బ్రతుకలేదు.



100

అవును, కడమ మృతులు లేక రక్షింపబడక చనిపోయిన వారు వెయ్యేండ్ల కాలము గడిచిన పిదప నరకమునకు వెళ్ళుటకే లేపబడుదురు. ఆదాము మొదలుకొని యేసు ప్రభువు వారి రెండవ సమయము వరకు లేచిన దుర్మార్గుల సంఖ్య విస్తారమైన దృశ్యముగా కనబడును.


101


ప్రకటన 20 : 6

యోహాను ఈ విధంగా చెబుతున్నాడు, వారి లెక్క సముద్రపు ఇసుకవలె యున్నది.

ప్రకటన 20 : 8



102

ఇదే సమయములో నూతన యెరూషలేము పరిశుద్ధ పట్టణము, క్రీస్తు తోను, రక్షింపబడినవారితోను, పరలోకము నుండి భూమికి వెయ్యేండ్ల కాలము ముగియగానే దిగివచ్చును.



103

ప్రకటన 20 : 7, 8

వెయ్యి సంవత్సరములు గడచిన తరువాత సాతాను తానున్న చెరలో నుండి విడిపించబడును.


104

భూమి నలుదిశల యందుండు జనములను మోసపరుటకు వాడు బయలుదేరును.


105

యుద్ధమునకు వారిని ప్రోగుచేయుటకు

ప్రకటన 20 : 7, 8


106

యిప్పుడు అపవాది మరియు అతని చెడ్డ దూతలు దుర్మార్గులను మోసము చేయుటకు మరలా వెళ్ళిరి. అపవాది కొంచెమైనను మారలేదు. రక్షింపబడని వారు మరలా అపవాదిని వారిని ఒక గొప్ప సైన్యమందు చేర్చి తద్వారా నూతన యెరూషలేము పట్టణమును బలవంతముగా ఆక్రమించుకొనునట్లు చేయును. ఇది భూమి మీద చివరి యుద్ధము. ఆ గొప్ప సైన్యము తిరుగుబాట్లు నాయకుని మార్గదర్శకత్వముతో ముందుకు సాగెను.


107

జరుగనైయున్న విషయములను గూర్చి పరిశుద్ధ గ్రంథము తెలియజేయుదానిని చదువుదాము.

# 24 - పాపపు సంకెళ్ళు




108

ప్రకటన 20 : 9

వారు భూమి యంతట వ్యాపించి పరిశుద్ధుల శిభిరమును ప్రియమైన పట్టణమును ముట్టడి చేసిరి.




109

అంతట పరలోకము నుండి అగ్ని దిగివచ్చి వారిని దహించెను.

ప్రకటన 20 : 9



110

యుద్ధము ముగించబడెను. ఊహించనిది జరుగుట ఎంత విచారము, అపవాదికి ఏమి జరుగునని పరిశుద్ధ గ్రంథము తెలియజేయుచున్నది ?




111

ప్రకటన 20 : 10, 14, 15

వారిని మోసపుచ్చిన అపవాది అగ్ని గంధకములు గల గుండములో పడవేయబడెను.




112

మరణమును మృతుల లోకమును అగ్ని గుండములో పడవేయబడెను. ఈ అగ్నిగుండము రెండవ మరణము.




113

ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్లు కనబడని యెడలవాడు అగ్ని గుండములో పడవేయబడును.

ప్రకటన 20 : 10, 14, 15

పేతురు ఈ అగ్నిని దర్శనములో చూచి వ్రాసెను.




114

2 పేతురు 3 : 10 ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును, పంచభూతములు మిక్కుటమైన వేండ్రముతోలయమై పోవును



115

భూమియు దాని మీద నున్న కృత్యములును కాలిపోవును. అపవాది, అతని చెడ్డ దూతలు, పాపులును నిత్య నాశనమగుదురు.


116


నిత్యజీవానికి వెళ్ళిన వారిలో మన బంధువులు, స్నేహితులు లేక మనకి బాగా ఆప్తులై వారందరూ ఉండి, మనము చేరని పక్షములో ఆ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించండి.



117

ప్రకటన 21 : 4

మరియు శుభవార్తమానమేమనగా దేవుడు వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచి వేయును, మరణము ఇక ఉండదు.



118

దు:ఖమైనను ఏడ్పైనను వేదనైనను ఇక ఉండదు. మొదటి సంగతులు గతించి పోయెను.


119

రక్షింపబడినవారికి దేవుడు ఎంతటి నిత్యమహిమను వాగ్దానము చేసెను, తనను ప్రేమించి, అనుసరించువారికి దేవుడు వాగ్దానము చేసిన మహిమను, పరలోక సౌందర్యము మానవ హృదయమునకు గోచరము కాదు. దుర్మార్గులు ఆ ఔన్నత్యమును ఊహించి ఉంటె వారు ఆనందించేవారే కాని దాని వెల ఎంతో ఎక్కువ. వారు క్రీస్తును తమకు ప్రభువుగాను, రక్షకునిగాను ఎన్నుకొనుటకు అయిష్టత చూపారు. నా స్నేహితుడా ఆ దినమందు ఏ సమూహములో నీ వుందువు? ఆ దినము వచ్చినపుడు మార్పుకలుగుట, ఎంతో ఆలస్యమగును. వెయ్యేండ్ల కాలము ప్రారంభమునందు అయినను ప్రభువు వచ్చునపుడు చాలా ఆలస్యమగును. నీవు అకస్మాత్తుగా, హెచ్చరిక లేకుండా, మరణమైనను అది ఆలస్యమగును వెయ్యేండ్ల కాల అంతమందు, పరిశుద్ధులతో నీవు ఒక్కడివిగా ఉండగోరితే ఒకే ఒక్క మార్గము నీ ముందుఉన్నది. అదేమనగా ఈ దినమందె నీ హృదయమును, జీవితమును యేసుకు సమర్పించుము.

24 - పాపపు సంకెళ్ళు

## 24 - పాపపు సంకెళ్ళు


120

నీ హృదయము సంపూర్ణముగా, పరిపూర్ణముగాను సమర్పించినచో, నేను నీ నిమిత్తము ప్రత్యేక ప్రార్థన చేయుదును నీ జీవితములో ఏదైనా సమస్య ఉంటే యిప్పుడే ప్రార్థన కొరకు రమ్ము. ఏదైనా దురలవాటు మీద నీవు విజయం పొందాలంటే ప్రార్థన కొరకు ముందుకు రమ్ము. నీవు ఏదైనా శోధనచే పెనుగులాడుచుంటే ప్రార్థన కొరకు ముందుకు రమ్ము. యేసు నీ మనవి ఆలకించును. యేసు నీకు జవాబు యిచ్చును. నీ కొరకు నేను ఒక నిమిషము వేచి ఉండెదు. కనుక ఇప్పుడేరమ్ము.

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను



1

పరలోకము వాస్తవము


2

ఒక పట్టణంలో నివసిస్తున్న ఒక చిన్న పాపను గూర్చి ఒక కథ చెప్పబడింది· కళ్ళు మిరుమిట్లు గొలిపే కాంతిలో ఆ పట్టణము
ఆకాశమంతా ఎత్తుగా వెలిగించబడింది· ఆ వెలుతురు వల్ల ఆకాశంలో వెలిగే నక్షత్రాలను చూడలేక పోయింది· వేసవి
సెలవుల్లో తల్లి ఆ పాపను ఒక గ్రామానికి తీసుకొని వెళ్లింది·


3

సూర్యాస్తమైన పిదప ఆకాశంలో నక్షత్రాలు వజ్రాలవలె మెరుస్తున్నాయి· అది చూచి
ఆ బాలిక చాలా ఆశ్చర్య పడింది· నక్షత్రాలతో నిండిన ఆకాశాన్ని చూస్తూ పరవశించి పోయింది· ఆమె ఆనందంతో తబ్బిబ్బవుతూ పరలోకానికి ఇవతలనే ఇంత అందంగా ఉంటే ఆకాశానికి ఆవతల ఉన్న పరలోకం ఇంకెంత అందంగా ఉంటుందో అని తల్లితో చెప్పింది·



4

అనేక వందల సంవత్సరాలుగా పరలోకాన్ని గూర్చిన విషయము ప్రపంచంలోని స్త్రీ-పురుషుల యొక్క దృష్టిని ఆకర్షించెను· నిజముగా పరలోకం ఎలా ఉంటుంది? ఇప్పటికిని నిలిచియున్నదా?
అయితే ఎక్కడ ఉన్నది? దేనిని పోలియున్నది?


5

కొందరు ప్రజలు పరలోకమును గూర్చి నమ్మిక యుంచరు· ఇంకొందరు మూడు లేక ఏడు పరలోకాలున్నాయని అంటారు· మరికొందరు మరణించినపుడు పరలోకం వెళతామని అంటూ ఉంటారు·


6

పరగటరి అనేస్థలమునకు ముందువెళ్లి ఆతరువాత పరలోకం వెళ్ల వచ్చుఅని కొందరుఅంటారు·

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను


7

పరలోకం అది నిజస్థలంకాదు మనస్సులోఉన్న ఆలోచనమాత్రమే ననిఅంటారుకొందరు.


8

ప్రతివారు పరలోకమునకు వెళ్ళతారని కొందరు. లేదు కొద్దిమందిమాత్రమే వెళతారని మరికొందరు. ఎన్నినమ్మకాలు! ఎంతఆందోళణ!



9

పరిశద్దగ్రంథం స్పష్టంగా తెలియజేస్తుండగా ఎందుకు ఇన్నివ్యత్యాసమైన నమ్మకాలు, ఆందోళణలు?


10

పరలోకమునుగూర్చి బైబీలు ఎంతబోదుపరుస్తున్నదో మీకుతెలుసా! పరలోకమునుగూర్చి మనంతెలిసికోవాలని దేవునికోరిక. పరలోకము మనకుతెలియక మరుగుపర్చబడిన స్థలంకాదు.


11

పెద్ద పెద్ద భవనాలకు ఎన్నితలుపులున్నా ఒక్కొక్క తలుపునకు సరిపడు ఒక తాళముండును.



12


భవనమ యొక్క యజమానుని యొద్ద ప్రధాన తాళపు చెవి కలదు. ఆ తాళపు చెవి అన్ని ద్వారములకు సరిపోవును.



13


దేవుని యొద్ద ప్రధాన తాళపు చెవి కలదు. అది పరలోకమునకు చెందిన మర్మములను విప్పును. అదియే పరిశుద్ద గ్రంథము. మనం నమ్మదగిన సంగతులకు మూలాధారము. అదృష్టము కొలది మనము మనుష్యుల సిద్ధాంతముల గాని అభిప్రాయములపై కాని ఆధారపడనవసరం లేదు. పరలోకమును గూర్చిన వాస్తవాలు తెలుసుకొనుటకు గందరగోళము చెందనవసరంలేదు.

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను



14


అపోస్తలుడైన పౌలు ఈ సమాచారమును గురించి వ్రాసియున్నాడు.




15

2 పేతురు 1 : 19

మరియు ఇంత కంటే స్థిరమైన ప్రవచన వాక్యమున్నది మనకు. చీకటి గల చోటున వెలుగిచ్చు దీపమైనట్టున్నది. దాని యందు మీరు లక్ష్యముంచిన యెడల మీకు మేలు
.




16

తెల్లవారి వేకువచుక్క మీ హృదయములలో ఉదయించువరకు.

2 పేతురు 1 : 19




17

దేవుడు తన వాక్యము ద్వారా బయలు పర్చెను. పరలోకము ఎక్కడ కలదో, ఏ విధముగా ఉండునో, దాని ముఖ్య ఆలయము ఎక్కడ యుండనో ఎటువంటి ప్రజలు ఉండెదరో, ప్రజలు ఏవిధంగా పోలి ఉందురో రక్షించబడిన వారు ఎక్కడ ఉండెదరో దేవుని ఆలయము దేనిని పోలి ఉండునో



18

దేవుని ప్రధాన తాళపు చెవి అయిన పరిశుద్ధ గ్రంథము తీసుకొని, దేవుని అనుసరించువారికి ఎట్టి భవిష్యత్తు ఆయన సిద్ధపరచెనో తెలుసు కొందాము.




19

పరిశుద్ధ గ్రంథమునందలి

ఆఖరి పుస్తకమైన ప్రకటన గ్రంథమునందు దేవుడు తనను తాను యోహానుకు బయలు

పర్చెను. యోహాను తాను చూచిన దానిని వివరించెను.




20

ప్రకటన 21 : 1, 2


అంతట నేను క్రొత్త ఆకాశము, క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించి పోయెను.

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను



21

సముద్రము ఇక లేదు.



22

అంతట యోహానను నేను, నూతనమైన యెరూషలేము అను పరిశుద్ధ పట్టణము పరలోక మందున్న దేవుని యొద్దనుండి దిగివచ్చుట చూచితిని.



23

తన భర్త కొరకు అలంకరింప బడిన పెండ్లి కుమార్తె వలె సిద్ధపడి.

ప్రకటన 21 : 1, 2


24

పెండ్లి కుమార్తె తన వివాహము కొరకు సిద్ధపడినప్పడు, కొన్ని అందమైన

ఆనందకరమైన

దృశ్యములు కనపర్చబడును.


25

ఈ పరలోక గృహమును, యోహాను ఒక్కడు మాత్రమే చూడలేదు గాని, దేవుని ప్రవక్తలు అన్ని కాలములలో నున్న వారికి తెలియను. వినుము.



26

అపో. కార్యములు 3 : 20, 21

ముందుగా ప్రచురపరచినట్లుగా మీకొరకు నియమించిన క్రీస్తు యేసును ఆయన పంపును.



27

అన్ని విషయములు యధాస్థితికి వచ్చు కాలముల వరకు పరలోకము ఎవరిని స్వీకరించాను?




28

అన్నిటికి కుదురు బాటు కాలములు వచ్చునని తన పరిశుద్ధ ప్రవక్తల నోట పలికించిన దేవుడెవరు?

(అపోస్తలుల కార్యములు 3 : 20, 21

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను





29

దేనిని దేవుడు పూర్వ  స్థితికలుగ జేయబోవు చున్నాడు? ఆదాము హవ్వలు పోగొట్టుకున్న స్థితిని దేవుడు పునరుద్ధరించ బోవు చున్నాడు. వర్ణింప శక్యముగాని రూపున, అందమైన పరిపూర్ణమైన భూమి సృష్టికర్త చేతులలో రూపు దిద్దుకొనెను.



30

సృష్టికర్త యైన దేవుడే ఆదాము, హవ్వలు, గృహమును ఏదేను వనమునందు అలంకరించి రూపుదిద్దెను. దేవుడు వారికి భూమిపై అధికారము నిచ్చెను.



31


వారు పరిపూర్ణమైన ఆరోగ్యము, ప్రేమ, సంతోషము, ఉల్లాసము మరియు దేవునితో ముఖాముఖీ సహవాసము కలిగి యుండిరి. సమస్తము సమాధానము గాను ఐక్యముగానున్నది. వారు దేవుని యొక్క ఉపదేశములకు విధేయులైనట్లయితే వ్యాధులుగాని మరణముగాని వారికి రావు.






32

దేవుని యొక్క ఉపదేశములేమనగా ఏదేను వనమునందలి మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినిన యెడల మరణించెదవు.



33

కాని వారు తినవద్దని చెప్పిన వృక్షఫలములు తినుటకు ఇష్టపడిరి. వారు మోసకారి తిరుగు బాటు చేసిన సాతానుకుయుక్తులను ఆలకించిరిగాని ప్రేమతో సంరక్షించే దేవుని నిర్లక్ష్యము చేసిరి.



34


అటు పిమ్మట తొలిసారిగా వారి జీవితములందు సిగ్గును, భయమును, తప్పుచేసిన భావము కలిగినది. ఈ ప్రపంచ చరిత్రలో అది ఒక మహా దు:ఖకరమైన దినము. వారి యొక్క అవిధేయత వలన వారి ఏదేను తోట గృహమును, భూమి మీద అధికారమును, జీవ వృక్షమునకు ప్రవేశమును సమస్తమును వారు కోల్పోయిరి. జీవ వృక్ష ఫలములు తిను అర్హత కోల్పోయిరి గనుక వారు నిశ్చయముగా మరణించుదురు.



35


ఎంతో కాలము వారికి నత్య జీవము సంతోషము, ప్రేమ మరియు సృష్టి కర్తతో సహవాసము ఉండదు. ఈ ప్రపంచము పాపశాపము చేత నాశనము కాబోవుచున్నది. భూమి దు:ఖము, వేదన, వ్యాధులకు మరియు మరణమునకు నిలయమైనది. త్వరలోనే యజమానులైన ఆదాము హవ్వలు బానిసలైరి.

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను




36

రోమీయులకు 6 : 16 అపోసలుడైన పౌలు ఈ విధంగా అంటున్నాడు· దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా·




37

దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురు

రోమీయులకు 6 : 16

అయితే ప్రేమగల దేవుడనుగ్రహించాడు· అపవాది, ఆదాము హవ్వలను మోసము చేశాడు, దేవుడు వారిని ఎంతో ప్రేమించాడు, తప్పుచేస్తున్న ఆయన బిడ్డలు నిరీక్షణ లేకుండా వారిని విడువలేదు·



38

ఏదేను తోట ద్వారము వద్ద దేవుడు ఆదాము హవ్వకు వాగ్దానము చేశాడు· ఆయన కుమారుడు మానవ రూపమున వచ్చి వారి కొరకు మరణించి, దేవునితో ఉన్న పూర్వస్థితిని, తిరిగి పొందునట్లును, నిత్యజీవము ఇచ్చెదనని చెప్పెను·




39


ఆదికాండము 3 : 15

మరియు నీకును, స్త్రీకిని నీ సంతానము నీకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను·




40

అది నిన్ను తల మీద కొట్టును, నీవు దాని మడిమ మీద కొట్టుదువు·



41


తరములు గడుచుచుండగా నరులు భూమి మీద విస్తరించుచుండిరి అలాగే పాపమూ విస్తరించెను· అయితే మనుష్యులు దేవుని, ఆయన వాగ్దానమును దాదాపు మరచిపోయిరి·




42

ఆది కాండము 6 : 5

ప్రజలు నీచులై మరియు దుర్నీతి గల వారైతిరి· నరుల చెడు తనము భూమి మీద గొప్పదనియు దేవుడుచూచెను·


43

నరుని హృదయములోని ఊహాతలంపులన్నియు ఎల్లప్పడు చెడ్డవి.


44

చిట్టచివరికి భూమిపై మానవాళి జీవితాలను రక్షించుటకై విస్తరించిన దుర్మార్గతను మహాజలప్రళయం ద్వారా నాశనం చేయుట, దేవునికి తప్పనిసరి అయినది. జల ప్రళయము తరువాత మరలా ప్రజలు చెడిపోవుటకు ఎంతోకాలము పట్టలేదు.


45

భూమిపై నున్న పవిత్ర జనులను రక్షించుట కొరకై దేవుడు ఆగ్రహామును అతని కుటుంబమును విగ్రహారాధనతో అపవిత్రమైన కల్దీయుల ఊరు అను పట్టణము నుండి పిలిచెను. ఆ పట్టణములోనె ఉండినట్లయితే నిస్సందేహముగా అబ్రాహాము కుటుంబము పతనమయి ఉండేది.


46

ఆదికాండము 12 : 1, 2
యెహోవా-నీవు లేచి నీ దేశము నుండియు నీ బంధువుల యొద్దనుండియు నీ తండ్రి యింటి నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్ళుము.


47

నిన్ను గొప్పజనముగా చేసి నిన్ను
ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును.
ఆదికాండము 12 : 1, 2


48

అబ్రాహాము దేవుని యొక్క పిలుపుకు లోబడి కల్దీయుల దేశమందలి సుఖభోగములను విడిచిపెట్ట తలంచెను. మరియు ఎక్కడకు వెళ్ళవలెనో అది ఎరుగక బయలు వెళ్ళెను.


49

హెబ్రీయులకు 11 : 9, 10
విశ్వాసమును బట్టి అతడు అన్యుల దేశములో ఉన్నట్టుగా వాగ్దత్త
దేశములో నివశించెను.

25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను



50

ఆ వాగ్దానమునకు సమాన వారసులైన ఇస్సాకు, యాకోబు అనువారును గుడారములలో
నివశించిరి.



51

ఏలయనగా దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునైయున్నాడో, పునాదులు గల ఆ పట్టణము కొరకు అబ్రహాము ఎదురుచూచు చుండెను. ఆదాము హవ్వలు కోల్పోయిన దానిని అబ్రహాముకు అతని సంతానముకు ఇచ్చెదనని దేవుడు వాగ్ధానము చేసెను.


52

అన్ని యుగములందున్న ప్రవక్తలు దీనిని నమ్మి పునరుద్ధరించబడు అన్నింటిని గూర్చి ఎదురుచూచిరి.



53

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 11వ అధ్యాయము, అబ్రాహాము, హనోకు, నోవాహు హేబెలు, ఇస్సాకు, రాహబు, దావీదు, సమూయేలు అనువారు విశ్వాస వీరులు, వీరు ఆదాము హవ్వలు కోల్పోయిన దానినంతటిని మరల దేవుడు పునరుద్ధరిస్తాడని నమ్మిరి
.



54

హెబ్రీయులకు 11 : 13, 16
వీరందరూ ఆ వాగ్ధాన ఫలములను అనుభవింపక పోయినను, దూరము నుండి చూసి, తాము భూమి మీద విశ్వాసము గలవారై మృతి నొందిరి.



55

అయితే వారు వారి శ్రేష్ఠమైన దేశమును, అనగా పరలోక సంబంధమైన దేశమును కోరుచున్నారు. అందుచేత తాను వారి దేవుడనని అనిపించుకొనుటకు దేవుడు వారిని గూర్చి సిగ్గుపడడు.



56

ఆయన వారి కొరకు ఒక పట్టణము సిద్ధపరచియున్నాడు.
హెబ్రీయులకు 11 : 13, 16

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను



57

యేసు రాకడను గూర్చి ప్రవచించిన ప్రవక్తలందరిలో
శ్రేష్టుడైన యెషయా బదులు పులకరించే వర్ణనతో భూమిని ఏవిధంగా మరలా యుద్దా స్థితికి తీసుకుని వచ్చెనో వివరించెను.




58

యెషయా 65 : 17
ఇదిగో నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని సృజించుచున్నాను.




59

మునుపటివి మరువబడును జ్ఞాపకమునకు రావు
యెషయా 65 : 17



60

యెషయా 60 : 18
ఇకను నీ దేశమున బలత్కారమను మాట వినబడదు. నీ సరిహద్దులలో పాడు అను మాట గాని నాశనము అను మాటగాని వినబడదు.




61

రక్షణయే నీకు ప్రాకారములన్నియు ప్రఖ్యాతియే నీ గుమ్మములనియు నీవు చెప్పుకొందువు.



62


ఒక్క సారి ఆలోచించండి అక్కడ బలత్కారము లేదు. అంతా శాంతి సమధానములు . ఇది నిజంగా అద్భుతంకాదా మనలను రక్షించుకొని కాపాడు కొనుటకు ఏవిధమైన ఆయుధములు అవసరము లేదు. బలత్కారులు దొంగలు కాని లేరు. మనం ఎదుర్కొన బడుటగాని, దోచుకొనబడుటకాని లేక బంగారు వీధులలో విర్భయముగా నడచుట అద్భుతమైన అనుభవం కాదా? ఇంతే కాదు ప్రవక్త ఇంకా చెప్పనైనది వినండి .



63

యెషయా 11 : 6
తోడేలు గొర్రెపిల్ల వద్ద వాసము చేయును. చిఱుతపులి మేక పిల్ల యొద్ద పండుకొనును.

## 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను



64

బాలుడు వాటిని తోలును.

యెషయా 11 : 6


65

భూమి మరలా తన సహజమైన సౌందర్యముతో యధాస్థితికి ఎలా వచ్చునో పరిశుద్ధ గ్రంథము చెపుతుంది.




66

యెషయా 33 : 24

నాకు దేహములో బాగులేదని అందులో నివశించువాడెవడును అనడు.

యెషయా 33 : 24

గుండె జబ్బులుగాని, కేన్సరు వ్యాధులుగాని ఎలర్జీ బాధలుగాని ఉండవు. పరిపూర్ణమైన ఆరోగ్యము శాశ్వతంగా ఉండును. ఇది మంచి వర్తమానము కాదా?



67

యెషయా 35 : 5

అప్పుడు గ్రుడ్డివారి కన్నులు తెరవబడును.

యెషయా 35 : 5

నిస్సందేహముగా మునుపటినుంచే గ్రుడ్డివారైనవారు మొట్టమొదటగా క్రీస్తువారి ముఖమును చూడగోరుదురు. ఆహా, అంధులైన వారికి యిది ఎంతటి మహత్తరమైన దినము.



68

యెషయా 35 : 5, 6

చెవిటి వారి చెవులు విప్పబడును

యెషయా 35 : 5



69

అపుడు కుంటివాడు దుప్పివలె గంతులు వేయును

ఇక చక్రాల కుర్చీతో పనిలేదు, ఊత కర్ర లేక చంక కర్రలతో పనిలేదు. ప్రతి ఒక్కరు పరిపూర్ణ దేహములు కలిగియుందురు.

## 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను



70

యెషయా 35 : 6

మరియు మూగవాని నాలుక పాడును

యెషయా 35 : 6

వారు మాట్లడగలుగుటయె కాక పాడగలరు. అది ఎంత

ఆనందకరమైన దినము. కాని ఇంకను ఎంతో అద్భుతమైన వర్తమానము కలదు.



71


యెషయా 35 : 1

అరణ్యమును ఎండిన భూమియు సంతోషించును. అడవి ఉల్లంగిచిన కస్తూరి

పుష్పము వలె పూయము.

యెషయా 35 : 1

క్రొత్త భూమి ఎంతో అందకరమైన స్థలమగును.




72

యెషయా 65 : 21, 22

జనులు యిండ్లు కట్టుకొని వాటిలో కాపురముండెదరు. ద్రాక్ష తోటలు నాటించుకొని


వాటి ఫలములననుభవింతురు.



73

వారు కట్టుకొన్న యిండ్లలో వేరొకరు కాపురముండరు.

వారు నాటుకొన్న వాటిని వేరొకరు అనుభవింపరు.



74

నా జనుల ఆయుష్యవు వృక్షాయుష్యమంతయగును. నేను ఏర్పరచుకొనిన వారు

తాము చేసికొనిన దాని ఫలమును పూర్తిగా అనుభవింతురు.

యెషయా 65 : 21, 22


75

ఖచ్చితంగా తెలియుచున్న దేమనగా పరలోకము యదార్థమైన ప్రజలతో మంచి

వస్తువులలో యుండు నిజమైన స్థలము ఆలాగునా? నిజానికి మనకందరకు ప్రజలు

మనలను ఎరుగునట్లు మనకు స్వంత పేర్లు కలవు.

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను



76

యెషయా 66 : 22, 23

మరియు యెహోవా ఈలాగు

సెలవిచ్చుచున్నాడు· నేను సృజించబోవు క్రొత్త ఆకాశమును క్రొత్త భూమియు

లయముకాక

నా సన్నిధిని నిలిచియుండును·



77

అటువలె నీ సంతతియు నీ నామము నిలిచియుండును·

యెషయా 66 : 22



78

ప్రతి అమావాస్య దినమునుండి మరొక అమావాస్యవరకు ప్రతి

విశ్రాంతి దినమునుండి మరొక

విశ్రాంతి దినము వరకు ఇది సంభవించును·



79


నా సన్నిధిని మ్రొక్కుటకై సమస్త శరీరులు వచ్చెదరు అని యెహోవా సెలవిచ్చుచున్నాడు

·

యెషయా 66 : 23

దేవునికి, ఆయన ప్రజలకు క్రొత్త భూమి సంతోషకరమైన,


ఆహ్లాదకరమైన ప్రదేశము కాగలదు·



80

యెషయా 35 : 1o

యెహోవా విమోచించిన వారు పాటలు పాడుచు తిరిగి సీయోనునకు వచ్చెదరు·



81

వారి తలల మీద నిత్యానంద ముండును·

వారు ఆనంద సంతోషములు గలవారై వచ్చెదరు· దుఃఖమును నిట్టూర్పును

ఎగిరిపోవును·

యెషయా 35 : 1o

ఇది ఉద్రేకము కలిగించు విషయము కాదా?

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను


82

రక్షించబడిన ప్రజలు ప్రతి
విశ్రాంతి దినమున పరిశుద్ధ పట్టణమునందు చేరి దేవునికి స్తుతిగానము చెల్లించి,
సహవాసము కలిగి యుండుట ఎంతటి మహత్తరమైన
ఆనందభరితమైన ఉత్సవము.


83

యేసు ప్రభువు మనకొక్కొకరికి ఒక భవనము నిర్మిస్తున్నానని
సెలవిచ్చియున్నాడు. యెషయా చెప్పినట్లు మనం ఇండ్లు కట్టుకొంటూ ఆనందిస్తాము.
అది చూడగా మనకొక సోంత
దేశమున్నట్లు అందులో మన గృహాలను మనం నిర్మించుకొని, ప్రతి వారాంతముందు
నూతన భూమియందలి దేవుని మందిరమునకు వెళ్ళి, అక్కడ మన భవనమును
వాడుకొందుము.



84

పరిశుద్ధ యెరూషలేము పట్టణము దేవుని యొద్దనుండి పరలోకపు వెలుపలకు వచ్చును
. తిరుగుబాటు చేసి, పాపముతో పడిపోయిన ఈ భూమి ఈ విశ్వమంతటికి
ఆలయముకానున్నది. ఇది మీకు ఆశ్చర్యం కలిగించవచ్చును. అయితే మీకు
ఆశ్చర్యము కలిగించ వచ్చును. ఈ భూమియే పరలోకముగా మార్చబడును.




85

మత్తయి 5 : 5
సాత్వికులు ధన్యులు వారు భూలోకమును స్వతంత్రించు కొందురు. దేవుడు ఈ
భూలోకమును మునుపటి వలె పరిపూర్ణ స్థితికి తీసుకురానైయున్నాడు. ఎంతటి
మహిమ కరమైన క్రొత్త భూమి అది.



86


పరలోకానికి తిరిగి వెళ్ళెముందు, అన్ని యుగములందున్న తన శిష్యులకు మరియు
తనను అనుసరించిన వారికి యేసు ప్రభువు అనుగ్రహించిన వాగ్దానాలు కొన్ని
మీకు గుర్తు ఉండి వుంటుంది.



87


యెహాను 14 : 1 - 3
మీ హృదయమును కలవర పడనియ్యకుడి, దేవుని యందు
విశ్వాసముంచు చున్నారు. నాయందును విశ్వాసముంచుడి.

## 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను



88

నా తండ్రియింట అనేక నివాసములు కలవు, లేని యెడల మీతో చెప్పుదును.



89

నేను వెళ్ళి మీకు స్థలము సద్దపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్దనుండటకు మిమ్మును తీసికొని పోవుదును.



90

నేనుండు స్థలములో మీరును ఉండగలరు.

యెహాను 14 : 1 - 3



91

మత్తయి 6 : 10

యేసు ప్రభువు తన శిష్యులకు బోధించిన మాదిరి పార్థన ఈ విధంగా తెలియ జేయుచున్నది. నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరునుగాక. పోగొట్టుకొన్న వాటిని తిరిగి పొందుచున్నట్లు ప్రార్థించుమని యేసు ప్రభవు అడుగుచున్నాడు.


92

పత్మాసు దేవి యందు యోహాను తన దర్శనము మందు చూచిన ఆ దేదీప్యమానమైన పట్టణము గూర్చి మరింత వివరంగా తెలుసుకుందాము. ఆ పరిశుద్ధ పట్టణము యొక్క వైభవమును వర్ణించడానికి ప్రవక్తకు మాటలు లేవు. పరిశుద్ధ గ్రంథము ఈ విధంగా తెలియ జేయుచున్నది.



93

1 కోరింథీయులకు 2 : 9

అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు.



94

దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో.

1 కోరింథీయులకు 2 : 9

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను




95

1 కోరింథీయులకు 2 : 1ం

మనకైతే దేవుడు వాటిని తన

ఆత్మవలన బయలు పరచి యున్నాడు.



96

మీరు చూడుడి, దేవుడు మనకొరకు వ్రాయబడిన సంగతులను పరిశుద్ధాత్మ ద్వారా ప్రవక్తలకు బయలు పరచి యున్నాడు.



97

స్నేహితులారా, అదే విధముగా యోహానుతోను, యెషయాతోను, మిగిలిన ప్రవక్తలతోను చెప్పబడెను. యెహాను పరిశుద్ధ పట్టణమును గూర్చిన వివరాలు తెలియజేయబడినవి, బైబిలులో వ్రాసి యున్నాడో అవి యదార్థమైనవి, సత్యమైనవి.




98

యోహాను చెబుతున్నాడు, నేనొక క్రొత్త ఆకాశమును, క్రొత్త భూమిని చూచి యున్నాను. అక్కడ సముద్రము లేదు  మరియు పరలోక పట్టణము క్రిందికి దిగి వచ్చుట నేను చుచితిని.




99

ప్రకటన 21 : 1 - 3, 11, 17, 21

అంతట నేను క్రొత్త ఆకాశమును, క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశము మొదటి భూమియు గతించి పోయెను.

సముద్రమును ఇకను లేదు.

ప్రకటన 21 : 1




100

అప్పడు యెహానను నేను నూతనమైన యెరుషలేము అను ఆ పరిశుద్ధ పట్టణము తన భర్తకొరకు అలంకరింపబడిన

పెండ్లి కుమార్తె వలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనండి దిగి వచ్చుట చూచితి.

ప్రకటన 21 : 2




101

అప్పడు పరలోకమునుండి ఒక గొప్ప స్వరము చెప్పట వింటిని. ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ వున్నది.

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను



102

ఆయన వారితో కాపురముండును. వారాయన ప్రజలై యుందురు. దేవుడు తానే వారి దేవుడై యుండి, వారికి తోడై యుండను.
ప్రకటన 21 : 3



103

దాని యందలి వెలుగు ధగధగ మెరయు సూర్య కాంతము వంటి అమూల్య రత్నమును పోలియున్నది.
ప్రకటన 21 : 11



104

అప్పుడు అతడు ప్రాకారమును కొలువగా : 144మూరలు
66 మీటర్లు



105

పండ్రెండుగుమ్మములు పండ్రెండు ముత్యములు కనుక ముత్యపు ద్వారములుండెను.
వచనము 21



106

ప్రకటన 21 : 12, 21, 23
ఆ పట్టణమునకు ఎత్తైన గొప్ప ప్రాకారమును ఇశ్రాయేలీయుల పండ్రెండు గోత్రముల నామములు ఆగుమ్మముల మీద వ్రాయబడిన యున్నవి.



107

--- పట్టణపు రాజవీధి శుద్ధ సువర్ణమయమై పోలి యున్నది. స్వచ్ఛమైన స్ఫటికమును పోలియున్నది.



108

ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను, చంద్రుడైనను దాని కక్కరలేదు. దేవుని మహిమయే దానిలో
ప్రకాశించుచున్నది. గొఱ్ఱెపిల్ల దానికి దీపము.



109

ప్రకటన 22 : 1, 2, 5
మరియు స్ఫటికము వలె మెరయునట్టి జీవజలముల నది దేవుని యొక్కయు గొఱ్ఱెపిల్ల యొక్కయు సింహాసనము నొద్దనుండి ప్రవహించుచుండెను.

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను



110

ఆ నదియొక్క ఈ వలను ఆవలను జీవ వృక్షముండెను. అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును.



111

రాత్రి యికనెన్నడు, ఉండదు. దేవుని యొక్కయు గొఱ్ఱెపిల్ల యొక్కయు సింహాసనము నూతన యెరూషలేము పట్టణమందున్నది.



112

ప్రకటన 22 : 3

అచట ఏడ్పైనను వేదననయైనను ఇక ఉండదు. శాప గ్రస్తమైన దేదియు దానిలో ఉండదు. దేవుని యొక్కయు, గొఱ్ఱెపిల్ల యొక్కయు సింహాసనము దానిలో ఉండును.

ప్రకటన 22 : 3



113

ప్రకటన 21 : 4

దేవుడు వారి కన్నుల ప్రతి బాష్పబిందువును, తుడిచి వేయును.

మరణము ఇక ఉండదు. వేదన ఇక ఉండదు.



114


ఏడ్పైనను వేదైనను ఇక ఉండదు. మొదటి సంగతులు గతించిపోయినవి.

ప్రకటన 21 : 4

పరిశుద్ధ పట్టణము ఎంత

పెద్దదో యని మీరు


ఆశ్చర్యపడగలరు.



115

ప్రకటన 21 : 16

యోహాను ఆ పట్టణము యొక్క ఖచ్చితమైన కొలతలు ఇస్తున్నాడు. ఆ పట్టణము చతురస్ర ఆకారములో యున్నది. దాని పొడవు దాని వెడల్పుతో సమానము.




116

మరియు అతడు దేవ దూత పట్టణమును కోల కఱ్ఱతో కొలువగా పన్నెండు వేల ఫర్లాంగులయ్యెను. మైలు దూరము ఉన్నది.

ప్రకటన 21 : 16

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను



117

ఒక ఫర్లాంగు అనగా మైలులో ఎనిదవ భాగము
12,000 ఫర్లాంగులు అనగా దాదాపు 2400 కి. మీ.
పురాతన పట్టణముల యొక్క కొలతలు, వాటి చుట్టు ఉన్న గోడల దూర కొలత చేత కొలువ బడేవి. అందుచే ఆ పట్టణము సుమారుగా 600 కి. మీ లేక 375 మైళ్ళు ఒక్కొక్క ప్రక్క కలిగి ఉండును.


118

టోక్యో పట్టణము సుమారుగా 3 కోట్ల 50 లక్షల మంది ప్రజలు కలిగి యున్నది.



119

2 కోట్ల జనాభాను మించి యున్న న్యూయార్కు మహా పట్టణము. అనేక పనులు చేయుదుము. మనము మన గృహాములను నిర్మించుకొంటాము. మన తోటలలో మొక్కలు మనమే నాటుకుంటాము.


120

సియోల్, మెక్సికో పట్టణాలు కూడా ఒక్కొక్కటి దాదాపు 3 కోట్ల జనాభా కలిగి యుండెను.



121

ఒక గణిత శాస్త్రజ్ఞుని అంచనా ప్రకారము నూతన యెరూషలేము పట్టణమందు రెండు లక్షల కోట్ల మంది ప్రజలుండవచ్చును. ఇంకో విధంగా చెప్పాలంటే అక్కడ ఉండాలనుకునే వారందరికి స్థలము గలదు.



122

నేరములేవు, వ్యాధులు లేవు, ఆకలి లేదు. జబ్బులు లేవు. నిత్యము సమాధానము ఐక్యతలే. మనము ఎన్నో పనులు చేయగలుగునట్లు సూచిస్తున్నది. మనం కలలుగనే గృహములను నిర్మిస్తాము మన స్వంత తోటలను నాటుకుంటాము.


123

సృష్టికర్తయైన యేసు ప్రభువు సృష్టి రహస్యములను విప్పి చెప్పటకు ఆయన అక్కడ ఉంటారు. మనం ఎల్లప్పడు నూతన విషయాలను నేర్చుకుంటాము. మనం ఎప్పడు కావాలంటే అప్పడు మన యిష్టానుసారంగా ప్రయాణించవచ్చు.

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను



124

మన స్నేహితులతో, మన ప్రియులతో కలిసి కాలం గడుపగలము.
ప్రతి సబ్బాతున దేవదూతలతో కలిసి దేవునికి స్తుతిగానములు చెల్లిస్తాము. మన దేవుడైన యేసు ప్రభువుతో సహవాసము కలిగి యుండు ప్రత్యేక సమయముండును.




125

గలతీయులకు 3 : 29
మీరు క్రీస్తు సంభందులైతే ఆ పక్షమందు అబ్రహాము యొక్క సంతానమై యుండి వాగ్దాన ప్రకారము వారసులై యున్నారు.
గలతీయులకు 3 : 29



126

మరొక విధంగా చెప్పాలంటే, నీవు యేసు క్రీస్తును నీ స్వరక్షకునిగా అంగీకరిస్తే, అబ్రహాముకు దేవుడు అనుగ్రహించెనవన్నీ మీకు కూడ యిస్తాడు. మనం పరిశుద్ధ గ్రంథమును చదువుచుండగా మనకు ఆసక్తి కలిగించు సంగతులు గమనించుడి.




127

మొదటి మూడు అధ్యాయాలు ఏ రీతిగా దేవుడు ఈ ప్రపంచాన్ని మరియు ఆదాము, హవ్వలకు పరలోక గృహము సృష్టించెనో తెలియజేయును. అయితే ఆదాము, హవ్వలు వాటినన్నిటిని పాగుట్టుకున్నారు.




128

పరిశుద్ధ గ్రంథమందలి ఆఖరి మూడు అధ్యాయాలు దేవుని యొక్క రక్షణ ప్రణాళిక ద్వారా ఆదాము, హవ్వల ద్వారా కోల్పోయిన ఒక అందమైన రేపటి దినము నిజమగును.



129

అనేక సంవత్సరముల క్రిందట గొఱ్ఱెలను చేరవేయు పడవ ఉత్తర సముద్రములో పొగమంచుచేత దారి తప్పెను. ఆ పడవ గమ్యం లేకుండా 3 రోజులు ప్రయాణించింది ఆ పడవలోని గొఱ్ఱెలు, 3 రోజుల నాటి మేతను, తినుటకు తిరస్కరించాయి. అవి పడవలో అటూ యిటూ తిరుగుతూ అఱుస్తున్నాయి. అవి బా.. బా.. బా..అని అరుస్తున్నాయి. పడవ నడుపు నావికుడు గొఱ్ఱెల కాపరులు నిశ్చేష్టులైనారు. ఎందుకు ఆశ్చర్యపడ్డారు? మంచుకరిగిపోయింది పడవ స్కాట్లాండు తీరానికి కొద్ది దూరంలో ఉంది గొఱ్ఱెలు తాజాగా ఉన్న పచ్చిక బయళ్ళలోని గడ్డిని చూచి నిలువ ఉన్న గడ్డి తినుటకు తిరస్కరించాయి.

# 25 - శ్రేష్ఠమైనది రావలసియుండెను



130

మనము పరలోకపు సువాసనను పొందినపుడు మన ప్రాధాన్యతను సరిచేసుకుంటాము· నిత్యత్వాన్ని మనం గుర్తించినపుడు ప్రతిది దానియందు ఇమిడి యుండును· మనం ఆ పరలోక తీరం కొరకు ఎదురు చూస్తున్నాము· అక్కడకు చేరాలని తలుస్తున్నాము పరలోకాన్ని గూర్చి బెంగ పెట్టుకున్నారా? అక్కడ ఉండాలని కోరుకుంటున్నారా? నిత్యము క్రీస్తు మహిమలో జీవించాలని మీ హృదయవాంచయైయున్నదా? అవును దేవా నేను నీతో ఉండగోరుచున్నాను· ఎప్పటికి ఎల్లప్పటికి నీతోనే ఉండాలని ఆశపడుతున్నాను అని చెప్పగోరుచున్నావా?



131

ప్రకటన 22 : 17
దేవుడు నీకు ఆహ్వానాన్ని యిస్తున్నాడు· ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నాడు·


132

ఇంతటితో ఆపివేయవద్దు, మనం నమ్మలేని దేవుని యొక్క అద్భుతమైన ఆ రేపటి దినమందు నీవు భాగస్తుడవు కాగలవు· ఆయనను నీ హృదయములోనికి ఆహ్వానించు· పరలోకమే నీ గృహమైయుండును·